T.T.D. Religious Publications Series No. 934
Price : Rs.

ఇటీవలి ప్రచురణలు

వేదాంత పంచదశి-1 వ్యాఖ్యాత : శ్రీ లింగన సోమయాజి

వేదాంత పంచదశి-2 వ్యాఖ్యాత : శ్రీ లింగన సోమయాజి

వేదాంత పంచదశి-3 వ్యాఖ్యాత : శ్రీ లింగన సోమయాజి

యతీంద్రమతదీపిక సంస్కృత మూలం : శ్రీ శ్రీనివాసాచార్య

తెలుగు అనువాదం: డా॥ బి. నరసింహాచార్యులు

ఆళ్వారుల పాశురాల్లో వేంకటేశ్వర వైభవం : ప్రొ॥ ఎస్. జయప్రకాశ్

తిరుమల తిరుపతి వేంకటేశ్వర దివ్యవైభవం: శ్రీ తిరువాయిపాటి రాఘవయ్య

శ్రీ వచనసౌరభం : శ్రీ కోరుకొండభట్టర్ రామానుజ భట్టర్

హైమ్స్ ఆఫ్ ఆళ్వార్స్ ఇన్ ద ప్రైస్
ఆఫ్ లార్డ్ వేంకటేశ్వర (ఆంగ్లం) : శ్రీ ఆర్. రామానుజాచార్య

విశిష్టాద్వైత (ఆంగ్లం) : శ్రీ కె.ఆర్. పరమహంస

ఆర్షవిజ్ఞాన సర్వస్వం సంపాదకుడు : డా॥ ఎస్.బి.రఘునాథాచార్య

**Published by Sri L.V. Subrahmanyam, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams, Tirupati and Printed at T.T.D. Press, Tirupati.**

శ్రీ శఠకోపవాక్సుధ

(నమ్మాళ్వారుల "తిరువాయిమొళి$_Z$")

ప్రథమ సంపుటము

వ్యాఖ్యాత - కె.టి.యల్. నరసింహాచార్యులు

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

శ్రీ శఠకోపవాక్సుధ

(నమ్మాళ్వారుల "తిరువాయిమొళి")

ప్రథమ సంపుటము

ప్రథమ శతకము నుండి పంచమ శతకము వరకు

'సుధామాధురీ' వ్యాఖ్య

వ్యాఖ్యాత

'శ్రీ చరణ రేణువు'

శ్రీమాన్ కె.టి.యల్. నరసింహాచార్యులు

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి.

2012

SRI SATHAKOPAVAKSUDHA - Vol. I
("Tiruvayimoli" of Nammalvars)

"Sudhamadhuri"
Commentary
by
Sri K.T.L. Narasimhacharyulu

T.T.D. Religious Publications Series No. 934
© All Rights Reserved

First Edition : 2012

Copies : 1000

Published by :
L.V. SUBRAHMANYAM, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

D.T.P:
Office of the Editor-in-Chief
T.T.D, Tirupati.

Printed at :
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507

ముందుమాట

ఇది **'శఠకోపవాక్సుధ'** అనే గ్రంథసంపుటి. శఠకోపులు అనే మహాయోగిపుంగవుని నోటినుంచి జాల్వారిన వాగమృతం అన్నమాట.

ఈ శఠకోపులే తమిళ శ్రీవైష్ణవ వాఙ్మయ ప్రపంచ విధాతలైన పన్నిద్దరాళ్వార్లలో ప్రపన్నజనకూటస్థులని పేర్గాంచిన శ్రీ నమ్మాళ్వార్లు.

నమ్మాళ్వార్లు తాను జన్మించిన కురుకాపురి నుంచి ఎక్కడికీ వెళ్ళకుండానే తిరుపతి, కంచి, శ్రీరంగం, కుంభకోణం మున్నగు ముప్పై రెండు దివ్యదేశాలలో వివిధ నామాలతో నెలకొన్న విష్ణు మూర్తులను ప్రత్యక్షంగా దర్శించడమే కాక వారిని నోరారా కీర్తించిన మహానుభావులు. వారు అలా పాడిన మొత్తం వెయ్యిన్నీ నూటరెండు పాశురాలు (పాటలు) "తిరువాయిమొళి" దివ్యప్రబంధంగా ఖ్యాతి నార్జించింది. ఈ తిరువాయిమొళి పదిశతకాలుగా రూపుదిద్దుకొనింది.

శ్రీ గోదాగ్రంథమాల వ్యవస్థాపకులు, ప్రముఖ విద్వాంసులు శ్రీమాన్ కె.టి.ఎల్.నరసింహాచార్యులవారు శ్రీశఠకోపవాక్సుధకు 'సుధామాధురి' అనేపేరుతో తెలుగులో సరళమైనవ్యాఖ్యానం రచించి తమ గ్రంథమాల పక్షాన పది పుస్తకాలుగా ప్రచురించారు.

ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఆ రచనలకు విస్తృత ప్రచారం కల్గించడంకోసం వాటిని స్వీయ ప్రచురణలుగా స్వీకరించి ఐదేసి శతకాలను రెండు సంపుటాలుగా ప్రచురిస్తున్నది. వాటిలో ఇది ప్రథమ సంపుటం. ముముక్షువులు ఈ సద్గ్రంథ సంపుటాలను ఆకళింపు చేసుకుని ధన్యత నొందుదురని మా ఆకాంక్ష.

సదా శ్రీవారి సేవలో...

లంక వెంకట సుబ్రహ్మణ్యం
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తిరువాయ్‌మొళి : కవి

శ్లో. వకుళాభరణం వందే జగదాభరణం మునిమ్,
యశ్శుతేరుత్తరం భాగం చక్రే ద్రావిడ భాషయా.

దక్షిణ దేశమున తామ్రపర్ణీ నదీతీరమున కురుకాపురి కలదు. కారి యను పరమభాగవతోత్తముడు ఆ నగరాధిపతి. నాథనాయిక యను తమ దేవితో ఆ రాజు తిరుక్కురుంగుడి గ్రామమున కేగి తిరుక్కురుంగుడి నంబి అను దేవునకు సాష్టాంగపడి "స్వామీ! మాకు సంతానము ప్రసాదింపు" దని ప్రార్థించెను.

అంత నా దంపతులకు కలియుగాదిని 14వ దినమున ప్రమాదిసంవత్సర వైశాఖమాసమున శుక్ల చతుర్దశినాడు, విశాఖా నక్షత్రయుత కటకలగ్నమందు ఒక శిశువు కలిగెను. వారే నమ్మాళ్వారులు. ఆ శిశువు ప్రాకృతబాలునివలె ఏడ్పును, స్తన్యపానాదులును లేక బాలనూర్యునివలె దినదిన ప్రవర్ధమానుడగుచుండెను.

తలిదండ్రు లాబాలుని అప్రాకృతుడని నిశ్చయించి కురుకాపురిలో ఆదినాథస్వామి ఆలయప్రాకారమునున్న చింత చెట్టు తొఱ్ఱలో వదలివేసిరి. ఆ చెట్టు అంతకుముందే ఆదిశేషుని యంశమున నమ్మాళ్వారుల రక్షణకై యేర్పడియుండెను, అచటనే యా శిశువు తన 16వ వత్సరము వరకు అన్నపానాదులు వదలి భగవద్గుణములను గానము చేయుచు నిమీలితనేత్రుడై జ్ఞానముద్రతో కాలము గడుపసాగెను.

ఒకప్పుడు మధురకవి యను భక్తుడు తీర్థయాత్ర సేయుచు అయోధ్యలోనుండగా దక్షిణదిక్కున గొప్ప జ్యోతి కాన్పించెను. వారు దాని కబ్బురపడి దానిని పరిశీలింపదలచి బయలుదేరి రాత్రులందు ఆ తేజస్సుగల దిశకు ప్రయాణము చేయుచు కొంత కాలమునకు కురుకాపురి చేరిరి. ఆ గ్రామస్థుల నడిగి నమ్మాళ్వారుల విషయమును ప్రభావమును తెలిసికొనిరి. మధురకవి ధ్యానయోగముతో బద్ధ పద్మాసనస్థులై వేంచేసియున్న నమ్మాళ్వారులను సందర్శించి

వారిని మహా ప్రాజ్ఞులని తెలిసికొని శుశ్రూష చేయుచు వారి సన్నిధినే నివసింప సాగిరి.

సర్వేశ్వరుడు నమ్మాళ్వారుల యోగసాధనకును భక్తి ప్రపత్తులకును ప్రీతుడై శ్రీ భూనీళాసమేతుడై సమస్త పరివారముతో గరుడవాహన మారోహించి వచ్చి వారికి సేవ సాయించెను. నమ్మాళ్వారులు ఆ స్వామిని సేవించి వారి దివ్యమంగళ విగ్రహమును, కల్యాణ గుణములను చక్కగా ననుభవించిరి. భగవంతుని నిర్హేతుకజాయమానకటాక్షముచే వారికి దివ్యజ్ఞానము లభించెను. ఆ యనుభవము వాగ్రూపమున బైలుదేరెను. మొదట ఋగ్వేదసారమగు 100 పాశురముల (పద్యముల) తిరువిరుత్తమును, యజుర్వేదసారమగు 7 పాశురముల "తిరువాశిరియము"ను, అధర్వణ వేదసారమైన 87 పాశురములుగల "పెరియతిరువందాది"యు అనుగ్రహించిరి. తరువాత సామవేదసారమైన 1102 పాశురములు గల "తిరువాయ్‌మొళి" అను ఈ చరమప్రబంధమును నిబంధించి లోకసంగ్రహార్థమై తమ శిష్యులు మధురకవి ద్వారా దీనిని ప్రపంచమున వ్యాపింప జేసిరి. "తిరువాయ్‌మొళి" అనగా "భగవత్కటాక్షముచే జనించిన సంపత్కరమగు వాగ్ధోరణి" అని అర్థము.

నమ్మాళ్వారుల ఈ అలౌకికమాహాత్మ్యమును విని పరమ పదవాసులగు నిత్యసూరులును, బ్రహ్మాది దేవతలును కూడ వారివద్దకు వచ్చి చూచి ఆశ్చర్యపడిరి. వీరి కవితామాధుర్యమునకు ముగ్ధులై, తిరుపతి, శ్రీరంగము, కంచి, మొదలగు 32 దివ్య దేశములందున్న పెరుమాళ్ళును వారిని దర్శించుటకు వచ్చిరి. 'మామీద కవిత్వము చెప్పుడు, మామీద కవిత్వము చెప్పుడ'ని ఆ దేవులందరు చింతకొమ్మలను పట్టుకొని నిలువబడి ఆ మహాకవిని ప్రార్థించిరి. అప్పుడావిష్ణు దేవులనందరిని ఆ మహర్షి తమ భగవదనుభవపరీవాహ రూపమగు పాశురములతో, స్తోత్రము చేయగా వారందరును కృతార్థులై సంతోషముతో తమ తమ స్థలములకు మరలిరి.

తర్వాత నమ్మాళ్వారులు 35వ సంవత్సరమున పరమపదమునకు వేంచేసిరి.

తిరువాయిమొళిz వ్యాఖ్యలు వాని తీరుతెన్నులు

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకు డగు శ్రీమన్నారాయణుని స్వరూపరూపగుణవిభూత్యాదులను మృదుమధుర ఫణితితో రాగతాళలయాన్వితముగా శిలలు ద్రవించునట్లు గానము చేసినవారిలో ద్రావిడ దేశమున నవతరించిన ఆళ్వారు భక్తు లగ్రేసరులు. ద్వాదశసూర్యులను బోలిన యీ ద్వాదశ సూరులకు దివ్యసూరు లని నామాంతరము.

వీరి దివ్యవాణీవిలసితమే నాలాయిరదివ్య ప్రబంధసంహిత! భక్తిప్రవత్తులకే గాని జాతి కెంత మాత్రమును ప్రాముఖ్యము లేదని వీరిచరిత్రలు చాటి చెప్పును. వీరి కృతులనే ద్రావిడవేదమని వ్యవహరింతురు. నాల్గువేల పాశురములతో ఈగ్రంథ రాశి యొప్పారును.

శఠకోపమహర్షి యను నామాంతరముగల నమ్మాళ్వారులు ఆళ్వారు లందరిలో గొప్పవారు, వీరి తిరువాయ్ మొళిzకి శ్రీవైష్ణవదివ్యప్రబంధసంతతిలో గల స్థానము విశిష్టము. ఈ చరమదివ్య ప్రబంధమునకును–సంస్కృతమునను, ద్రావిడ మణిప్రవాళశైలితో విరాజిల్లు ఈ గ్రంథవ్యాఖ్యానటీకాటిప్పణ్యాదులకును భగవద్విషయ మని పేరు.

జ్ఞానాధ్యయనానుష్ఠానములచే ద్విజత్వసిద్ధి కలుగునట్లు వేయిపాశురములతో నొప్పారు నీసహస్రగీతి (తిరువాయ్ మొళి) ప్రబంధము అర్థానుసంధాన పూర్వకముగా శ్రవణ మనననిదిధ్యాసనములకు విషయము చేసికొన్న వారికి మాత్రమే వైష్ణవత్వసిద్ధితో పాటు విష్ణుసాయుజ్యరూపముక్తి గూడ కరతలామలక మయితీరు ననుట నిశ్చప్రచము–నిర్వివాదము.

ఇట్టి యీ తిరువాయ్‌మొళికి గల వ్యాఖ్యానము లైదు.

(1) భగవద్రామానుజాచార్యుల యాదేశానుసారము తత్పుత్రస్థానీయులు తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్‌అనువారు ఆరాయిరప్పడి యనువ్యాఖ్యానమును ఆరు

వేలగ్రంథసంఖ్యగా రచించిరి. (గ్రంథమన సంస్కృతభాషలో 32 అక్షరముల సమూహము. ఇదియే అరవమున పడి యనబడును.)

(2) రామానుజులశిష్యులు కూరత్తాళ్వారులు. వీరి సుపుత్రులు పరాశరభట్టారకులు. వీరిశిష్యులు వేదాంతి నామాంతరమున ప్రసిద్ధులయిన వేదరత్నం జీయర్. వీరినే నంజీయర్ అని గూడ నందురు. వీరి వ్యాఖ్య ఒన్బదినాయిరప్పడి. ఇది నవసహస్రగ్రంథాత్మకము.

(3) ఈ నంజీయర్ శిష్యులే "సూక్తిమహార్ణవ" బిరు దాంచితులు నంబిళ్ళ. వీరి ప్రధానశిష్యులు 'వ్యాఖ్యాన వాచస్పతి' పెరియవాచ్చాంబిళ్ళ తిరుప్పల్లాణ్డు మొదలగు 24 దివ్యప్రబంధములకును ఒక్క చేతిమీదుగా వ్యాఖ్యాన మనుగ్రహించిన మహామేధావి. వీరు శ్రీమద్రామాయణమునందలి కొన్ని శ్లోకములకును మహాభారతాదిగ్రంథస్థ కతిపయ శ్లోకములకును "తనిశ్లోకి" యను పేరుతో చాల గొప్పవ్యాఖ్యానము చేసినారు. వీరిరచన యంతయు మణిప్రవాళశైలీభూయిష్ఠమే. తమ యాచార్యులు నంబిళ్ళ యా దేశానుసారము వీరును తిరువాయ్‌మొళిzకి ఇరుపత్తునాలాయిరప్పడి యను వ్యాఖ్యాన మనుగ్రహించి మించినారు. ఇది 24 వేల గ్రంథసంఖ్య గలది.

(4) నంబిళ్ళకు మరొక శిష్యరత్నము వడక్కు త్తిరువీథిప్పిళ్ళ. వీరు తమ గురుదేవుల యాజ్ఞానుసారము శ్రీభాష్యమునకు గతశ్రుతప్రకాశికావ్యాఖ్యాఫక్కికలో ముప్పత్తారాయిరప్పడి యను వ్యాఖ్యను ముప్పదియారు వేల గ్రంథ సంఖ్యలో నిబంధించిరి. ఈ మహావ్యాఖ్యకు'ఈడు' అని నామము. మూలముతో సాటియైనది యని దీనియర్థము.

(5) పెరియవాచ్చాంబిళ్ళశిష్యకోటికి కోటిరస్థానీయులగు వాదికేసరి అళzకియమణవాళజీయర్ అను సుధీమణి ప్రతిపదార్థరూప మనున్నీరాయిరప్పడి యను వ్యాఖ్య నీ గ్రంథమునకు వ్రాసిరి. ఇది 12 వేల గ్రంథసంఖ్యతో నొప్పారుచున్నది.

ఇట్టి యద్భుతవ్యాఖ్యానములతో శోభిల్లు ఈగ్రంథరత్నములోని నూరుదశకముల సారమును 'విశదవాక్చిఖామణి' యని పేరు గడించుకొన్నట్టి మణవాళ మహాముని "తిరువాయ్ మొళి నూత్తందాది" యను ద్రావిడప్రబంధనిర్మాణద్వారమున విశదీకరించిరి.

పైన పేర్కొన్న వాదికేసరిజీయర్ తిరువాయ్‌మొళి దశకసారమును శ్లోకశతకముతో 'ద్రవిడోపనిషత్సంగతి' యను పేర సంస్కృతమున వివరించిరి.

వేంకటనాథుడుగా ప్రసిద్ధి గాంచిన "కవితార్కిక కేసరి" వేదాంత దేశికులు పై తీరుగనే 'ద్రవిడోపనిషత్తాత్పర్యరత్నావళి' యను సంస్కృతగ్రంథము రచించిరి.

'ఈడు'వ్యాఖ్యపై రెండు టిప్పణీగ్రంథములు గూడ గలవు. వీనిలో కఠినపదార్థములు, స్వారస్యార్థములు నుండును. మొదటిది ఆత్తాన్‌జీయర్ నిర్మించిన "అడయవళన్దాన్ అరుమ్బదవిళక్కమ్" కుణక్కగమ్బాక్కమ్ రామానుజజీయర్ గూడ "జీయర్ అరుమ్బదమ్" వ్రాసిరి.

'ఈడు'లో వచ్చు ప్రమాణశ్లోకపాశురాదు లేయే గ్రంథములందలివో వివరించుచు మణవాళమహాముని రచించిన ప్రమాణ త్తిరట్టు (ఆకరగ్రంథనూచిక) విలువ గూడ చాల గొప్పది.

శ్రీభాష్యవిషయములను సంగ్రహముగా విశదీకరించు గ్రంథభాగము తిరువాయ్‌మొళిz మొదటిశతకములోని 1,2, దశకములు.

ఈ యంశమును నిరూపించుచు మరొక వాదికేసరిఅళzకి యమణవాళజీయర్ "శ్రీభాష్యద్రవిడాగమాద్యదశకద్వంద్వైక కంఠ్యము" అను ద్రవిడగ్రంథము రచించిరి.

ద్రవిడ భాషలోని యీ వ్యాఖ్యానాదులు మణి ప్రవాళ శైలీ నిబద్ధములై సులభసుందర మధుర శైలిలో మూల భావమును వివరించును. రత్నాలహారమున

నడుమ పగడములను పొదిగినంత సుందరముగ నుండును గాన ఈవ్యాఖ్యాన భాషకు మణిప్రవాళ మను పేరు సార్థకము

ఇక 'ఈడు' అవతరణవృత్తాంతము :

నంజీయర్ తమ వ్యాఖ్యానమునకు శుద్ధప్రతినెవరు వ్రాయుదురా యని మథనపడుచు కావేరి కద్దరి నున్న నంబూరు వరదరాజు లిందుకు సమర్థులని తెలిసికొనిరి. ఆయనను పిలిపించి వ్రాతను పరీక్షించి "అక్షరాలుముత్యాలకోవవలె చూడ ముచ్చటగ నున్నవి. కాని వీరికి వైష్ణవత్వసిద్ధి లేదాయెగదా" యని విచారించిరి. "అట్టి యోగ్యత తనకు కల్పించి యా వ్యాఖ్యాన ప్రతిలిపి కవకాశము కల్పింపు"డని వరద రాజులు వారిని ప్రార్థించెను. నంజీయర్ వారికి పంచసంస్కారాది దీక్షనొసగి సాధుప్రతి వ్రాయుడని తమగ్రంథ మిచ్చిరి.

ఆ శిష్యుడు కావేరి నీదుకొనుచు అద్దరి చేరుచుండగా శిరస్సున పదిలపరచుకొన్న యీ వ్యాఖ్యాన గ్రంథము ప్రవాహపు దెబ్బకు నీటిలో జారిపడి కొట్టుకొని పోయెను. అపు డాయన చింతాక్రాంతుడై చేయునది లేక తాను విన్న విషయములకు గ్రంథరూపమిచ్చి గురువునకు చూపిరి. నంజీయర్ అందు తా ముపదేశించని విషయములు కొన్ని యుండుట కబ్బురపడి యా వ్యత్యాసమునకు కారణ మడిగి జరిగినది తెలిసికొనెను. తమశిష్యుని యసాధారణ మేధా విశేషమున కబ్బురపడి గురువు 'నంబిళ్ళా' (నా బిడ్డా) యని పలుకుచు వరదరాజులను కౌగిలించుకొనిరి. కన్నబిడ్డలకన్న మిక్కుటమగు మక్కువతో శిష్యులను చూచుకొనుట ఆ నాటి యా గురువులకే చెల్లు! నంబిళ్ళ వ్రాసిన యా వ్యాఖ్యయే ఒన్బదినాయిరప్పడి.

తర్వాత నంబిళ్ళ ఆచార్య స్థానమునుండి తిరువాయ్‌మొళిలోని విశేషార్థముల ననేకుల కనుగ్రహింప సాగిరి. వారి శిష్యులలో ప్రముఖులు పెరియవాచ్చాంబిళ్ళయు, వడక్కు త్తిరువీథిప్పిళ్ళయును. వడక్కు త్తిరువీథిప్పిళ్ళ తాము గురుముఖతః విన్న విశేషార్థముల ఏనాటి కానాడు వ్రాసి భద్రపరచిరి.

నంబిళ్ళగారా గ్రంథము చూచి "అమ్మో! ఇది మహాభారతమువలె సపాద లక్షగ్రంథ పరిమితముగ నున్నది. దీని నెవ్వరును చదువజాలరు" అని పలికి దాని నట్లే యణచి వేసిరి.

కొంతకాలమునకు తిరువాయ్‌మొళి విశేషార్థములు ఆచార్యముఖమున సేవించుచు వడక్కు తిరువీథిప్పిళ్ళ మరల వేరొక వ్యాఖ్యవ్రాసి ఆచార్యులకు సమర్పించిరి. నాతివి స్తరము నాతిసంక్షి ప్తము నగు నావ్యాఖ్యాన ప్రక్రియ కెంతయో యబ్బురపడి నంబిళ్ళ యది శ్రీభాష్యమునకు శ్రుతప్రకాశిక వ్యాఖ్యవలె సర్వజనోపయోగి కాగలదని మంగళాశాసనము చేసిరి.

నంబిళ్ళ గావించుకొన్న భగవద్గుణానుభవమునే (ఈడుభగవదనుభవము) అను ఈ వ్యాఖ్యానద్వారమున బహుళ ప్రచారము గావించి వడక్కు త్తిరువీథిప్పిళ్ళ ఆచార్య కటాక్షపాత్రులై మోక్షపదవి నధిష్ఠించిరి.

దివ్యప్రబంధ సంహితయగు నిట్టి ప్రశస్త గ్రంథమునకు తగుదునమ్మా, యని నేను కూడ నొక వ్యాఖ్య నిర్మింప బూనుకొనుట సాహసమే యనదగును. అయినను పెద్దలు. నాచాపలమును గురుధిక్కారముగ భావింపరని నాదృఢ విశ్వాసము. మా పితృ దేవులు బ్రహ్మవిద్యాప్రదాత ద్రావిడ వేదోపదేష్ట, ఉ.వే. ప్ర. శ్రీమాన్ కొండూరి తిరుమల జగన్నాథాచార్యస్వామివారి జనకాచార్య సంబంధములను గుర్తించియైనను భాగవతోత్తములు నాయీ ధృష్టతను మన్నించి తీరుదురు. ఇందలి గుణములు పూర్వాచార్య వ్యాఖ్యాతలవి. దోషములు కేవల మీ యల్పజ్ఞునివి.

శ్లో. దృష్టం కి మపిలోకేz స్మిన్ న నిర్దోషం న నిర్గుణమ్,
ఆవృణుధ్వమతో దోషాన్ వివృణుధ్వం గుణాన్ బుధాః.

ఇట్లు విన్నవించు సుధీవిధేయుడు,

శ్రీచరణరేణువు.

"శ్రీ శఠకోపవాక్సుధ" పై
కతిపయ పండితాభిప్రాయాలు

డా॥ ఇలపావులూరి పాండురంగారావుగారు, న్యూఢిల్లీ: 11-1-1979

శ్రీచరణపరాయణులు శ్రీమన్నరసింహాచార్యులు గారికి, నమస్సుమనస్సులు:

ఆత్మవిజ్ఞానసంప్రసారణకు మీరు చేస్తున్న కృషి అమోఘం; అభినందనీయం. ముఖ్యంగా భక్తికి పుట్టినిల్లయిన ద్రవిడసారస్వతాన్ని సరళమైన భాషలో తెలుగుల కందించటం ఆనందకరమైన విషయం. అన్నిటికంటె మించినది మీ వినయసంపద. ఇంతటి శేముషిని స్వాధీనపరచుకొని కూడా శ్రీచరణరేణువుగా తన సారస్వతాన్ని శ్రీపాదపద్మాశానికి, అంకితం చేయటం సామాన్యం కాదు. "అమానీమానదో మాన్యో"... అన్న దివ్యనామత్రయం నాకు మీ ప్రవర్తనలో గోచరిస్తున్నది. మీజీవితం ధన్యం! మీరు ధన్యులు!!

శ్రీమాన్ అ.తి.కాం. వేంకటతాతాచార్యులుగారు, కాంచీపురము.

మాతండ్రిగారి వద్ద మీతండ్రిగారు శ్రీభాష్యభగవద్విషయాదులు గురుశుశ్రూషచేసి అధికరించినారు. నావద్ద నీవు సంస్కృతవ్యాకరణాదుల నభ్యసించినావు. తత్సంప్రదాయ వాసనాబలముచే నీవు నేటికి తిరువాయ్‌మొళి z కి సుధామాధురియను లఘువ్యాఖ్య వ్రాయబూనుకొనుట సర్వథా ప్రశస్తము; అభినందనీయము. సులభసుందరమగు నీవ్యాఖ్యతో ఈ చరమదివ్యప్రబంధము భక్తామృతమై, విశ్వజనానుమోదనమై, సర్వార్థదమై ఆళ్వారుల కటాక్షముచే ఆచంద్రార్కము యావదాంధ్రవ్యాప్తిగాంచు గాక యని నామంగళాశాసనములు.

శ్రీమాన్ పి.బి. అణ్ణంగరాచార్యులవారు, కాంచీపురము.

స్వస్తి సౌహార్దసంపదే! పరమకృపాఘనం శ్రీముఖం సేవితమ్. తిరువాయ్ మొళి z దివ్యప్రబంధస్య ఆంధ్ర టీకా శ్రీమది రచితా ఇతి జ్ఞాత్వా దాసః

పరమానందతుందిల స్వాంతోఽ భూత్. ఏతన్మహోద్యమం పురస్కృత్య కృత్స్నం జగత్ శ్రీమత్సు అతితరాం కృతజ్ఞం భవితు మర్హతి.

శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు, మద్రాసు

పూర్వము శ్రీ కందాడై శేషాచార్యులు గారు ద్రావిడ భాషలోని శ్రీవైష్ణవ సంప్రదాయగ్రంథములను వ్యాఖ్యానించి ప్రచురించెడివారు. ఇపుడు వారిస్థానము మీరాక్రమించినారు. ఎడతెగక దివ్యప్రబంధవ్యాఖ్యరచన సాగించుచు ప్రకటించగల్గుట మీ సామర్థ్యమును వెల్లడించుచున్నది.

డా॥ యస్.బి. రఘునాథాచార్య, యమ్.ఏ.పి.హెచ్.డి.
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయము
కో-ఆర్డినేటర్, పబ్లికేషన్సు,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
3-7-1980.

శ్రీమాన్ కె.టి.యల్. నరసింహాచార్యులవారికి నమోవాకములు.

శ్రీగోదాగ్రంథమాల ద్వారా తమరు చేయుచున్న కృషిని గూర్చి చాలావరకు తెలిసికొన్నాను. శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు (విజయవాడ) వారి 'పరకాల విలాసం' ద్వారా మొదట మీ గ్రంథమాలతో పరిచయం. తర్వాత అక్కడక్కడా మీ గ్రంథాలను చూస్తూ, పరోక్షంగా మీ కార్యదీక్షను మిత్రులు ప్రశంసిస్తూంటే వింటూ, "ఇంత కృషి చేస్తున్న మనవారిలో మీకు మీరే సాటి" అని లోలోపల ఎంతో మురిసిపోయేవాడిని.

విద్వాన్ శ్రీరంగందేశికాచార్యగారు
ఆస్థాన పండితులు, అహోబిల మఠము,
మోచంపేట, కడప.

ఉపనిషదుద్యాన కోకిలేత్యాది బిరుదాంకితులు ఉ.వే. ప్ర శ్రీమాన్ కె.టి.యల్. నరసింహాచార్య స్వామి వారు చేయుచున్న కైంకర్యము. భాషాసేవ భగవత్సేవ, దేశసేవకూడ నగును.

ఆంధ్రదేశమునకు-ముఖ్యముగా కడప ప్రాంతముకు-వారి రచనలు-దివ్య ప్రబంధవ్యాఖ్యానములు-మహోపకారములుగా ఉన్నవి. ద్రావిడ దివ్య ప్రబంధసారసాస్వాదనమును తాము చేయుచునే వీరు మన కందరకును పంచిపెట్టుచున్నారు. "ఏకః స్వాదునభుంజీత" అని గదా అభియుక్తోక్తి!

ఆళ్వారుల శ్రీసూక్తులను తేటతెనుగున వ్రాసి ప్రచురించు వీరి యీ సదుద్యమ మద్భుతావహము; సద్యఃఫలప్రదము. వీరి వ్యాఖ్యలు నిర్దుష్టములు; సులభసుందరములు; సూక్ష్మమార్గమున మోక్షసాధకములు. ఇట్లే యీ కవిపండిత చూడామణి నాలాయిరదివ్యప్రబంధ మంతటికిని లఘు వ్యాఖ్యలు నిర్మించి లోకమును తరింపజేయుగాక!

డా. ధనకుధరం వరదాచార్యులుగారు, గుంటూరు-6

ప॥ శ్రీశఠకోపవాక్సుధ విశిష్టము - విశ్వజనానుమోద సం
కాశము - భక్తలోకసురకల్పక - మచ్యుత దివ్య భవ్యశ్రీ
కోశము - సర్వవేదమధుకోశ సహస్ర తరంగయుక్తమై
శ్రీశుని సత్కృపాగరిమ చిందిలజేసి తరింపజేసెడున్.

శ్రీ యన్.సి. రఘునాథాచార్య, వరంగల్

భగవద్భాగవత మంగళాశాసన బలముతో, ఉదారుల సహకార సంపదతో, నడచుచున్న తమదివ్య ప్రబంధ వ్యాఖ్యానిర్మాణ ప్రచురణ రూపమయిన విశిష్టాద్వైత సంప్రదాయసేవ నిష్ప్రత్యూహముగా కొనసాగు గాక!

శ్రీ నల్లాన్ చక్రవర్తుల నరసింహాచార్యులు, పెన్నాడ

దివ్యప్రబంధములకు మీ లఘువ్యాఖ్యలు కాళిదాసకావ్యములకు మల్లినాథసూరి వ్యాఖ్యలనే తలపించుచున్నవి. ప్రత్యేకించి శ్రీ శఠకోపవాక్సుధ (తిరువాయ్‌మొళిZ)కి మీ సుధామాధురీ వ్యాఖ్య అన్వర్థమైయలరారుచున్నది.

ఆత్మకూరి కస్తూరి రంగాచార్యులుగారు, మద్రాసు

భగీరథుని వలె మీరు పూనుకొన్న శఠకోపవాక్సుధామాధురీ రూపమగు నీ కావ్యగంగావతరణము భక్తజన పాథేయమై విరాజిల్లుచున్నది.

శ్రీ పి.వి. రంగారావు. "ఛత్రపతి కాశ్యప్" నల్గొండ

మీరు పంపిన శఠకోపవాక్సుధ అయిదు భాగములును పఠించి బ్రహ్మానందసుధలో తేలియాడినాను. ఆ మహర్షి వాగమృతమును అందరకును రుచి చూపుచు భక్తి సాహిత్యసేవ చేయుచున్న మీ హృదయము సువిశాలము.

శ్రీ సౌమిత్రి రంగాచార్యులు, హన్మకొండ

అలనాడు నమ్మాళ్వారులు ద్రవిడదేశమున వెదజల్లిన భక్తి ప్రపత్తులను మీరాంధ్రదేశమున తెలుగుభాషలో ఈ కలికాలమున వెలయింప బూనుకొన్న తీరు పరమాద్భుతావహము.

జగ్గు వకుళ భూషణకవి, సాహిత్య విద్వాన్;
కవికుల తిలక, బెంగుళూరు
23-2-1981

భగవద్విషయ నామాంతరముగల తిరువాయ్‌మొళికి మీరు రచించిన వ్యాఖ్య సరసార్థములు ప్రబోధించుచు శ్రీవైష్ణవుల కత్యంతపాదేయముగనున్నది.

ఈ వ్యాఖ్య సర్వోపకారము; జ్ఞానవృద్ధికరము; భగవద్గుణములను వివరించుటచే సన్మార్గ ప్రదర్శకమును.

ఆళ్వాz ర్ తిరువడికళే శరణమ్.
శ్రీమతే రామానుజాయ నమః

తనియన్‌లు

శ్లో. శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్,
యతీన్ద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్. 1

కర్త: శ్రీ రంగనాథుడు

తమ యాచార్యులైన తిరువాయ్‌మొళిz ప్పిళ్ళగారి దయకు పాత్రులై, జ్ఞానభక్తివైరాగ్యాదిగుణములకు నిలయులైన రామానుజులయందు భక్తిగల మణవాళమహామునిని సేవింతును.

విశే:- (శ్రీరంగమున గరుడమండపమున మణవాళమహాముని భగవద్విషయ కాలక్షేపము సాయించుచుండిరి. అపుడు శ్రీరంగనాథుడు గూడ దానిని సేవించుటకుగా నొక యర్చకబాలుని రూపమున వచ్చి యీ శ్లోకముతో వారిని నుతించె నట!)

శ్లో. లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్,
అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్. 2

కర్త: కూరేశులని ప్రసిద్ధులైన కూరత్తాళ్వాన్.

మనగురుపరంపర శ్రీమహావిష్ణువుతో నారంభమైనది. నడుమ నాథమునులు యామునాచార్యులు నుందురు. మన యాచార్యులు చివరనుందురు. అట్టి గురుపరంపరకు నావందనము.

శ్లో. యో నిత్య మచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ
వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే,
అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే. 3

కర్త: కూరత్తాళ్వాన్

రామానుజులు శ్రియఃపతి శ్రీచరణనళినయుగళియందే సదా ప్రవణులు. ఇతర విషయములు వారికి తృణప్రాయము. మనయాచార్యుల కాచార్యులును, దయారత్నాకరులును అగు ఆ భగవద్రామానుజాచార్యుల శ్రీచరణములే శరణముగా నాశ్రయింతును.

శ్లో. మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్,
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా. 4

కర్త: ఆళవన్దార్ అను యామునాచార్యులు.

తల్లిదండ్రులు, ఆలుబిడ్డలు, ఐశ్వర్యము మొదలగున వన్నియు మావంశీయులకు ఆళ్వారుల పాదపద్మములే. నమ్మాళ్వారులు మాకులపతి. ప్రపన్నజనకూటస్థులు, జ్ఞానఖని, ప్రప్రథములు, పొగడ పూదండచే నింపు గులుకు శోభతో ప్రకాశించువారగు నట్టి శఠకోప యోగి శ్రీచరణయుగళికి శిరసు వంచి నమస్కరింతును.

శ్లో. భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీ భక్తిసార కులశేఖర యోగివాహాన్,
భక్తాఙ్ఘ్రిరేణు పరకాలయతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్. 5

కర్త: శ్రీ పంచాశరభట్టర్.

1) పూదత్తాళ్వారులు, 2) పొయ్క యాళ్వారులు, 3) పేయాళ్వారులు, 4) పెరియాళ్వారులు, 5) ఆండాళ్ అను గోదాదేవి, 6) తిరుమళిzశ యాళ్వారులు, 7) కులశేఖరాళ్వారులు, 8) తిరుప్పాణాళ్వారులు, 9) తొండరడిప్పొడి యాళ్వారులు, 10) తిరుమంగయాళ్వారులు, 11) భాష్యకారులు, ఉడయవర్ అను నామాంతరములు గల రామానుజులు, 12) నమ్మాళ్వారులు అను శఠకోప మహర్షి: వీరిని సదా సేవింతును.

తిరువాయ్‌మొళిz తనియన్‌లు

శ్లో. భక్తామృతం విశ్వజనానుమోదనం
సర్వార్థదం శ్రీశఠకోపవాఙ్మయమ్,
సహస్రశాఖోపనిషత్సమాగమం
నమామ్యహం ద్రావిడవేదసాగరమ్. 1

కర్త: (రంగ) నాథముని

టీక:– భక్తామృతమ్= భక్తుల కమృతము వంటిదియు, విశ్వజనానుమోదనమ్= విశ్వజనుల కానందప్రదమును; సర్వార్థదమ్= సకల పురుషార్థప్రదమును, సహస్రశాఖా+ఉపనిషత్+సమాగమమ్= వెయ్యిశాఖలు గల సామవేదమునకు సార మగు ఛాందోగ్యోపనిషదర్థమును తెలుపునట్టిదియును; శ్రీశఠకోపవాఙ్మయమ్= నమ్మాళ్వారుల సూక్తి రూపమును అగు; ద్రావిడవేదసాగరమ్= ద్రావిడవేదమయిన తిరువాయ్‌మొళిz అను సాగరమును; నమామి+అహం= సేవించుచున్నాను నేను.

భక్తజనుల కమృతమువంటిదై, సమస్త జనులకు ఆనందప్రదమై, సకలపురుషార్థప్రదమై, సహస్రశాఖలు గల సామవేద సాగర మగు తిరువాయ్‌మొళిz అను శఠకోపవాక్సుధను నమస్కరించుచున్నాను.

విశే:– రత్నాకరమగు సాగరముతో తిరువాయ్‌మొళిzకి పోలిక. శ్లేష (రెండర్థములు) చెప్పబడినది. సాగరమున ప్రభవించిన యమృతము దేవతల కాహారము. ఈ గ్రంథమున నుద్భవించిన భక్తిరసామృతము విష్ణుభక్తలోకమున కాహారము. విశ్వజనులకు సాగరము వలె నిది గూడ రసప్రదమే. సాగరము రత్నప్రదమైనట్లే యిది గూడ సర్వపురుషార్థదము. వివిధశాఖలుగల నదులు సాగరమున నంతర్భవించునట్లే సహస్రశాఖాత్మకసామ వేదసార మగు ఛాందోగ్యోపనిషదర్థము లిందు ప్రతిపాదింపబడును. కాన శఠకోపవాక్సుధ యగు నీదివ్యప్రబంధ రత్నమునకు రత్నాకర మగు సాగరముతో పోలిక చెప్పుట సర్వథా సమంజసము.

తిరువళుzతినా డెన్నుమ్ తెన్ కురుకూ రెన్నుమ్
మరువినియ వణ్పొరున లెన్నుమ్-అరు మఱైక
ళన్దాతి శెయ్తా నడియిణైయే యెప్పొళుzతుమ్
శిన్దియాయ్ నెఞ్జే తెళిన్దు. 2

కర్త: నాథమునికుమారుడు ఈశ్వరముని.

టీక:- తిరువళుzతినాడు+ఎన్నుమ్= తిరువళుతి యను దేశ మనియు; తెన్కురుకూర్+ఎన్నుమ్= అందమైన తిరునగరి యనియు; మరువ+ఇనియ= ఆశపడునట్లు భోగ్యమైన; వణ్= సుందరమగు; పొరునల్+ఎన్నుమ్= తామ్రపర్ణి (నది) అనియు; (అనుసంధించి) అరుమఱైకళ్= దుర్లభవేదార్థములను; అన్దాతి= అంతాది (ముక్తపదగ్రస్తము)గా; శెయ్తాన్= సాధించిన నమ్మాళ్వారుల; అడి+ఇణైయే= (శ్రీ) చరణద్వయమునే; ఎ+పొళుzతుమ్= ఏప్రొద్దు (సర్వకాలములందును)ను; నెఞ్జే= ఓ(నా)మనసా; తెళిన్దు= నిర్మలమై (యుండి); శిన్దియాయ్= చింతిం(ధ్యానిం)పుము.

ఓమనసా, తిరువాయ్మొళిz అను దివ్యప్రబంధరత్నమును చేతనోజ్జీవనార్థమై ప్రసాదించిన నమ్మాళ్వారుల తిరువడికళ్ (శ్రీచరణముల)ను, వారవతరించిన దేశగ్రామాదులను సదా అనుసంధించుటయే నీకు తరణోపాయము సుమా!

మనత్తాలుమ్ వాయాలుమ్ వణ్ కురుకూర్ పేణుమ్,
ఇనత్తారైయల్లా తిఱైఞ్జేన్, తనత్తాలు
మేతు జ్నుఱైవిలే నెన్నై శడకోపన్
పాతఙ్గళ్ యాముడైయ పత్తు. 3

కర్త: యామునాచార్యులపుత్రులు శొట్టనమ్బి.

టీక:- మనత్తాలుమ్= మనస్సుచేతను; వాయాలుమ్= వాక్కుచేతను; వణ్కురుకూర్= దివ్యకురుకాపురిని; పేణుమ్= (స్తుతించు శ్రీవైష్ణవుల) ఆశించు; ఇనత్తారై+అల్లాతు= బృందమం దున్న వారిని తప్ప; ఇఱైఞ్జేన్= ఆశ్రయింపను;

తనత్తాలుమ్= ధనముచేతను; ఏతుమ్= ఎట్టి; కుఱైవు= కొరత; ఇలేన్= లేనివాడను; ఎన్నై= నాస్వామియగు; శడకోపన్పాతఙ్గళ్= శఠకోపమహర్షి (శ్రీ) పాదములే, యాముడైయ= మాకు; పత్తు= పట్టు (ఆశ్రయము)

వివ:- నమ్మాళ్వారులు వేంచేసియున్న తిరునగరిని స్తుతింపనివారిని నేను స్తుతింపను. నమ్మాళ్వారుల శ్రీచరణయుగళి యను మహానిధి నాశ్రయించిన నాకు ఏ సంపదకును కొరత లేదు.

ఏయ్న్ద ఖిపెరుఙ్కీర్తి యిరామానుశమునితన్
వాయ్న్ద మలర్పాతమ్ వణఙ్గుకిన్ఱేన్,-ఆయ్న్ద పెరుమ్,
శీరార్ శడకోపన్ శెన్దమిళ్zవేత న్తరిక్కుమ్,
పేరాత వుళ్ళ మ్పెఱ. 4

కర్త: అనన్దాళ్వాzను

టీక:- ఆయన్ద= దోషరహితమగు; పెరుమ్= గొప్ప; శీర్= కల్యాణగుణ సంపదచే; ఆర్= పూర్ణులగు; శడకోపన్= శఠకోపముని సాధించిన; శెమ్= (సులభ) సుందరమగు; తమిళ్z= ద్రావిడ (రూప)మైన; వేతమ్= (తిరువాయ్మొళి యను) వేదమును; తరిక్కుమ్= ధరించు (హృదయమున ధారణ చేయు) టకు; పేర్+ఆత= చాంచల్యము లేని; ఉళ్ళమ్= ఉల్లము (మనస్సు) ను; పెఱ= పొందుటకై; ఏయ్న్ద= అనురూమైన; పెరుమ్= గొప్ప; కీర్తి= కీర్తిగల; ఇరామానుశమునితన్= రామానుజమునీంద్రుల; వాయ్న్ద= జత కలసిన; మలర్= పుష్పమువంటి; పాతమ్= శ్రీ చరణములను; వణఙ్గుకిన్ఱేన్= ఆశ్రయించుచున్నాను.

నిఖిలహేయప్రత్యనీక సమస్త కల్యాణగుణాత్మకు లగు నమ్మాళ్వారులు ప్రసాదించిన ద్రావిడ వేదమైన యీతిరువాయ్మొళి నా హృదయమున స్థిరముగా నుండుటకై, వారి కత్యంత పరతంత్రులగు ఉడయవర్ అను పేర ప్రసిద్ధులగు భగవద్రామానుజుల నాశ్రయించుచున్నాను.

వాన్దికళుz ఞోలై మతి ళరఙ్గర్ వణ్పుకళ్zమేల్
ఆన్ద తమిళ్zమఱైక ళాయిరముమ్, –ఈన్ద,
ముతల్తాయ్ శడకోపన్ మొయ్మ్బాల్ వళర్త,
ఇతత్తా యిరామానుశన్. 5

కర్త: పరాశరభట్టర్.

టీక:– వాన్= ఆకాశమున; తికళుమ్= ప్రకాశించు; శోలై= తోపులును; మతిళ్= ప్రాకారములును గల; అరఙ్గర్= శ్రీరంగమున శయనించిన రంగనాథుని; వణ్= సుందరమగు; పుకళ్zమేల్= కల్యాణగుణములమీద (ఆధారముగా); ఆన్ద= వ్యాపించియున్న; తమిళ్z మఱైకళ్= ద్రావిడవేదము అయిన; ఆయిరముమ్= వెయ్యి పాశురములను; ఈన్ద=కన్నట్టి (ఈనిన; చెప్పిన); ముతల్తాయ్= మొదటి (కన్న) తల్లి, శడకోపన్= నమ్మాళ్వారులు; ఇతమ్+తాయ్= హితమైన (పెంపుడు) తల్లి; ఇరామానుశన్= (భగవత్) రామానుజులు.

ద్రవిడోపనిషత్సారమై శఠకోపవాక్సుధ యని ప్రసిద్ధి నందిన యీ తిరువాయ్మొళిzకి **"ఋషయో మంత్రద్రష్టారః", "నాఽ నృషిః కురుతే కావ్యమ్"** అన్నట్లు కన్నతల్లి నమ్మాళ్వారులు. వ్యాఖ్యానము వ్రాయించి దీనిని విస్తృత ప్రచారములోనికి తెచ్చినవారు పెంపుడుతల్లియగు ఉడయవరులు (రామానుజులు)

మిక్కవిఱై నిలైయుమ్ మెయ్యాముయిర్ నిలైయుమ్,
తక్క నెఱియుమ్ తడై యాకి–త్తొక్కియలుమ్,
ఊళ్విzనై యుమ్ వాళ్విzనైయు మోతు ఙ్కురుకై యర్కోన్
యాళిzనిశై వేతత్తియల్. 6

టీక:– మిక్క+ఇఱై= గొప్పదగు సర్వేశ్వరుని; నిలైయుమ్= స్థితిని; మెయ్యామ్= నాశము లేని (నిత్యమైన); ఉయిర్= జీవులయొక్క; నిలైయుమ్= స్థితిని (పారతంత్ర్యమును); తక్క= తగి (అనురూపమై)న; నెఱియుమ్= ఉపాయమును;

(శ్రీమన్నారాయణ చరణద్వయము); తడై+ఆకి= ప్రతిబంధకమై; తొక్కు= చేరి; ఇయలుమ్= వర్తించుచున్న; ఊళ్z= అనాదియగు; వినైయుమ్= (అవిద్యాది) కర్మలును, వాళ్z= పరమపురుషార్థమగు, వినైయుమ్= బ్రహ్మానందమును; కురుకైయర్= కురుకాపురీవాసులకు; కోన్= స్వామి (నమ్మాళ్వారులు) ప్రతిపాదించినదై; యాళిzన్= వీణయొక్క; ఇశై= (మధురఝంకార ధ్వనితోగూడిన) గానము గలవేతత్తు= (సామ) వేదము యొక్క; ఇయల్= స్వభావము గల ఈ ప్రబంధము; ఓతుమ్= ప్రతిపాదించును సుడీ.

వివ:– శ్రవణ సుభగవీణాగాన నబ్రహ్మచారి యగు నీ తిరువాయ్మొళిz యను దివ్యప్రబంధమున 1.స్వస్వరూపము 2. పరస్వరూపము 3. ఉపాయస్వరూపము 4. విరోధిస్వరూపము 5. ఫలస్వరూపము అను అర్థపంచకము ప్రతిపాదింపబడుచున్నది.

తనియన్లు సంపూర్ణము.

మొదటి శతకము

మొదటి శతకము

మొదటి దశకము

ఉయర్వర ఉయర్ నల

అవ:– మఙ్గళాచరణ రూపము

సుధామాధురి అను లఘువ్యాఖ్య

"మఙ్గళాదీని మఙ్గళమధ్యాని మఙ్గళాన్తాని కావ్యాని ప్రథన్తే" గదా! ఈదివ్యప్రబంధమునకు "ఆశీ ర్నమస్క్రియా వస్తునిర్దేశో వాఽపి తన్ముఖమ్" అన్నట్లు పరాత్పరవస్తు నిర్దేశ రూపమైన మంగళాచరణము చేయుచున్నారు మహర్షి నమ్మాళ్వారులు:–

*** 1. ఉయర్వఱ వుయర్ నలముడై యవన్ యవ నవన్,**
మయ ర్వఱ మతినల మరుళినన్ యవ నవన్,
అయ ర్వఱు మమరర్క ళతిపతి యవ నవన్,
తుయ రఱు శుడరడి తొళుz తెళెzన్ మననే.

టీక:– ఉయర్వు= శ్రమ; అఱ= లేకుండునట్లు; ఉయర్= సర్వోత్కృష్టమగు; నలమ్= ఆనందమును; ఉడైయవన్= కలవాడు; యవన్= ఎవడో; అవన్= అట్టివాడును; మయర్వు= అజ్ఞానము; అఱ= నశించునట్లు; నలమ్ మతి= భక్తిరూపజ్ఞానమును; అరుళినన్= అను గ్రహించినవాడు; యవన్= ఎవడో; అవన్= అట్టివాడును; అయర్వు= మరపు; అఱుమ్= లేని; అమరర్కళ్= నిత్యసూరులకు; అతిపతి= అధిపతి; యవన్= ఎవడో; అవన్= అట్టివాడును అయిన సర్వేశ్వరునియొక్క; తుయర్= ఆశ్రితుల దుఃఖమును; అఱు= ఛేదించు; శుడర్= ఉజ్జ్వల మగు; అడి= శ్రీపాదద్వంద్వమును; ఎన్మననే= ఓనామనస్సా; తొళుzతు= ఆశ్రయించి; ఎళుz= ఉజ్జీవింపుమా!

వివ:– శ్రియఃపతి అమేయసహజానందస్వరూపుడు. నాయజ్ఞానాదులు నశించినట్లు అవ్యాజముగా తనపై ప్రీతిరూప మగు భక్తిని అనుగ్రహించినవాడు. మరపు లేక నిత్యసిద్ధ మైన పరమాత్మజ్ఞానము గల నిత్యసూరుల కధిపతి. ఆశ్రితుల దుఃఖములు దూరము చేయునట్టి తేజోరూపమైన వాని యుజ్జ్వలశ్రీచరణళినయుగళిని ఓనామనమా ఆశ్రయించి యుజ్జీవింపుమా!

విశే:– నిత్యసూరులను అమరులన్నా రిందు ఆయమరులు (దేవతలు) మరణరహితులు. మరి ఈయమరులు (నిత్యసూరుల) విషయముననో భగవదనుభవ విచ్ఛేదమే మృతి. అది లేనివారుగాన నీనిత్యసూరులమరులు.

యవన్–అవన్= ఎవడో వాడు–ఇట

"సయ శ్చాఽయం పురుషే, యశ్చాఽసా వాదిత్యే, సఏకః" అను శ్రుతిసూక్తి యుదాహరణీయము (సర్వపదార్థములం దున్నవాడు సర్వేశ్వరు డొక్కడే) **అడి=** పాదములు. బిడ్డకు తల్లిస్తనముల వంటివి భక్తునకు భగవంతుని పాదములు.

"ప్రజై ములైయిలే వాయ్ వైక్కుమాప్పోలే" అను ముముక్షుప్పడిసూత్ర మిట ప్రసంగోచితము గదా!

2. మననక మల మఱ మలర్మిశై యెళుzతరుమ్,
మననుణ ర్వళ విలన్ పొఱి యుణ ర్వవై యిలన్,
ఇన నుణర్ ముళుzనల మెతిర్నికళ్z కళిzవినుమ్,
ఇన నిల నెన నుయిర్ మీకు నరై యిలనే.

టీక:– మననకమ్= మనస్సులోని; మలమ్= రాగద్వేషాది (మల) దోషములు; అఱ= పోనుపోను; మలర్= వికసించి; మిశై= జ్ఞానముచే; ఎళzతరుమ్= వృద్ధిపొందెడి; మనన్+ఉణర్వు= మానసజ్ఞానముచే; అళవు+ఇలన్= పరిచ్ఛేదింప నసాధ్యుడును; పొఱి= (చక్షురాది) బాహ్యేంద్రియజన్య మగు; ఉణర్వు= జ్ఞానముచే (తెలిసికొన దగిన), అవై= అట్టి ప్రాకృతపదార్థములవలె; ఇలన్= కానివాడును; ఎతిర్= ఎదుటి

(భవిష్యత్‌కాలమందును), నికళ్z= వర్తమానకాలమందును; కళిzవినుమ్= గడచిన (భూత) కాలమందును; ఇవన్+ఇలన్= తనతో సాటి లేనివాడును; మికునరై+ఇలన్= తనకంటె నధికుడు లేనివాడును; ముళుz= సంపూర్ణమైన; ఉణర్= జ్ఞానస్వరూపుడును; నలమ్= ఆనంద స్వరూపుడునైన ఇనన్= ఇట్టి సర్వేశ్వరుడు; ఎనన్+ఉయిర్= నాకు ప్రాణభూతుడు.

వివ:– మనస్సునందలి రాగద్వేషాదులను యోగాభ్యాసముచే నశింపచేసికొని జీవాత్మస్వభావము నెఱుగవచ్చును. కాని సర్వేశ్వరుని స్వరూపస్వభావములను మాత్రము తెలిసికొనలేరు. చక్షురాదీంద్రియముల కగోచరు డాస్వామి. త్రికాలములందును తనతో సమానుడు గాని తననుమించినవాడు గాని లేనివాడు, పరిపూర్ణజ్ఞానందస్వరూపుడు అయిన యాసర్వేశ్వరుడే నాయంతరాత్మ సుడీ!

విశే:– ఇననిలన్ తనతో సాటిలేనివాడు అనుచోట **"నతత్సమశ్చాఽభ్యధికశ్చ దృశ్యతే"** యను శ్రుతిసూక్తి యుదాహార్యము.

3. ఇల నతు వుడైయని తెన నినై వరియవన్,
నిలనిడై విశుమ్బిడై యురు విన నరు వినన్,
పులనొడు పుల నల నొళిzవిలన్ పరన్ద, అన్
నలనుడై యొరువనై నణుకినమ్ నామే.

టీక:– అతు= ఆదూరస్థపదార్థము; ఇలన్= కలవాడు కాడు; ఇతు= ఈదగ్గరిపదార్థము; ఉడైయవన్= కలవాడు; ఎన= అని; నినైవు+అరియవన్= తలంప నశక్యుడు; నిలన్+ఇడై= భూతలమందును; విశుమ్బు+ఇడె= ఆకాశమందును (ఉన్న); ఉరువినన్= స్థూలపదార్థములు గలవాడును; అరువినన్= సూక్ష్మవస్తువులు గలవాడును; పులన్= ప్రత్యక్షవస్తువులందు; ఒడు= ప్రవేశించియున్నవాడును; పులన్+అలన్= ఆవస్తువు(లందలి దోషములు) లేనివాడును; ఒళిzవు+ఇలన్= ఒక

పదార్థమును విడువకుండునట్లు; పరన్ద= వ్యాపించినవాడును; అ+నలన్+ఉడై= ఆకల్యాణగుణములు గల; ఒరువనై= అద్వితీయుడగు సర్వేశ్వరుని; నామ్= మనము; నణుకినమ్= ఆశ్రయించితిమి.

వివ:- ఈవస్తువు గలవాడు ఆవస్తువు లేనివాడు అన్నచో తదితర వస్తువులు కలవాడుకా డనియే తోచి సర్వేశ్వరుని కొకలోప మేర్పడును. కాన నిట్లు చెప్పుట సరికాదు. అందుచే **"అంత ర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః"** అనునట్లు భూమ్యంతరిక్షములందలి సర్వస్థూలసూక్ష్మ వస్తువులును గలవాడని చెప్పదగి తాను సృష్టించిన సర్వమునందు ప్రవేశించి వ్యాపించియుండి గూడ ఆవస్తువులందలి దోషములు మాత్ర మంటనివాడై సమస్త కల్యాణ గుణాకరుడై యద్వితీయు డగు సర్వేశ్వరుని మనము పొందినాము.

4. నా మవ నివ నువ నవ ళివ ళువ ళెవళ్,
తామవ రివ రువ రతు వితు వుతు వెతు,
వీమవై యివై యువై యవై నల న్తీఙ్గవై,
ఆమవై యాయవై యాయ్నిన్ఱ పవరే.

టీక:- నామ్= మనమును; అవన్= (తమకుదూరస్థుడును; ఇవన్= సమీపించినవాడును; ఉపన్= నడుమ నున్నవాడును; అవళ్= దూరమందలి స్త్రీయు; ఇవళ్= సమీపమందలి స్త్రీయు; ఉవళ్= మధ్యయందలి స్త్రీయు; ఎవళ్= ఏది యని ప్రశ్నింపతగిన స్త్రీయు; తామ్= పూజ్యులును; అవర్= (వారిలో) దూరస్థులును; ఇవర్= దగ్గరివారును; ఉవర్= మధ్యస్థులును; అతు= నపుంసకదూరవస్తువును; ఇతు= సమీపవస్తువును; ఉతు= మధ్యవస్తువును; ఎతు= ఏదియని ప్రశ్నింపదగు వస్తువును; వీమవై= నశ్వరములై; ఇవై= అందలి సన్నిహిత వస్తువులును; ఉవై= మధ్యస్థవస్తువులును; అవై= దూరవస్తువులును; నలమ్+తీఙ్గ+అవై= మంచి చెడ్డవస్తువులును; ఆమ్+అవై= పుట్టబోవువస్తువులును; ఆయ్+అవై= గతించిన వస్తువులును; ఆయ్నిన్ఱ= అయియున్నట్టి వాడు; అవర్= ఆశ్రియఃపతియే.

వివ:- కాలత్రయమందలి మంచివై చెడ్డవై నిత్యానిత్యములై దూర సమీపమధ్యవర్తులై యున్న ఆయావస్తువులకు వాచక మైన స్త్రీ పుం నపుంసకాది సర్వశబ్దములచేతను ఏకబహువచనవాచక సర్వశబ్దముల చేతను ప్రతిపాద్యుడా శ్రియఃపతి మాత్రమే. మరియొక రెంతమాత్రము గాదు.

విశే:- ఇట నీశ్రుతిసూక్తులు-

శ్రు॥ యచ్చ కించి జ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా,
అంత ర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః.

ఈజగత్తులో కనబడువానియందు వినబడువానియందు బహిరంతర్భూతుడై శ్రీమన్నారాయణు డొక్కడే వ్యాపించియున్నాడు.

శ్రు॥ నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానాం ఏకో బహూనాం
యో విదధాతి కామాన్,
తమాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరా స్తేషాం శాన్తి శ్శాశ్వతీ
నేత రేషామ్,

నిత్యులకు నిత్యుడై చేతనులకు చేతనుడై అనేకుల కేకుడై సర్వకామపరిపూరకుడగు నాపరమాత్మను హృదయగుహాంతర్వర్తిగా తెలిసికొన్నవారికి మాత్రమే శాంతి యుండును. ఇతరుల కెంతమాత్రము నుండదు-

అనునవి మననీయము.

5. అవరవర్ తమతమ తఱివఱి వకైవకై,
అవరవ రిఱైయవ రెనవడి యడైవర్ గళ్,
అవరవ రిఱైయవర్ కుఱైవిల రిఱైయవర్,
అవరవర్ వితివళిz యడైయ నిన్ఱనరే.

టీక:– అవర్+అవర్= వారువారు; తమతమతు= తమతమ; అరి+అరి= జ్ఞానభేదముచే కలిగిన; వకైవకై= ప్రకారములచేత; అవర్+అవర్= ఆయా బ్రహ్మాదులు; ఇఱైయవర్= ప్రభువులు; ఎన= అని (తలచి); అడి= (వారి) పాదములను; అడైవర్కళ్= పొందుదురు; అవర్+అవర్= ఆయా, ఇఱైయవర్= నాథులుగా నెంచబడిన బ్రహ్మాదులు; కుఱైవు+ఇలర్= (భక్తుల కభీష్టము లిచ్చుట యందు) తక్కువ కాని వారుగా నున్నారు. (దానికి కారణము); ఇఱైయవర్= స్వామి యగు శ్రియఃపతి; అవర్+అవర్= వారివారి; వితివళిz= విధికి (కర్మకు) అనుగుణముగ; అడైయ= ఫలము పొందుటకు; నిన్ఱనర్= (ఆయా దేవతలకు) అంతర్యామియై యున్నాడు.

వివ:– రాజసతామసాదిగుణప్రాబల్యముచే కొందరు బ్రహ్మరుద్రేంద్రాది దేవతల నాశ్రయించుచున్నారు. వారును తమ్మాశ్రయించిన వారి కోరికలు తీర్చుచున్నారు. ఆయాదేవతలకు అంతర్యామిగానుండి శ్రియఃపతియే అర్థుల కర్మానుగుణముగా వారివారి కోర్కెలు తీర్చుచుండును.

6. నిన్ఱన రిరున్దనుర్ కిడన్దనర్ తిరిన్దనర్,
నిన్ఱిల రిరున్దిలర్ కిడన్దిలర్ తిరిన్దిలర్,
ఎన్ఱుమో రియల్విన రెన నినై వరియవర్,
ఎన్ఱుమో రియల్వాడు నిన్ఱవె న్తిడరే.

టీక:– నిన్ఱనర్= (ప్రాణులు) నిలచుటకు కారణమును; ఇరున్దనర్= కూర్చుండుటకు కారణమును; కిడన్దనర్= శయనింపకారణమును; తిరిన్దనర్= తిరుగుటకు కారణమును; నిన్ఱు+ఇలర్= నిలువలేకుండుటకు ఆధారమును; ఇరున్దు+ఇలర్= కూర్చొనలేకుండుటకు కారణమును; కిడన్దు+ఇలర్= శయనింపలేకుండుటకు కారణమును; తిరున్దు+ఇలర్= తిరుగలేకుండుటకు కారణమును; ఎన్ఱుమ్= ఎప్పుడును; ఓర్+ఇయల్వినర్+ఎన= ఒక మాదిరి స్వభావముగలవాడని; నినైవు+అరియవర్= తలచుట కసాధ్యుడును; ఎన్ఱుమ్= ఎల్లప్పుడును; ఓర్+ఇయల్వు+ఒడు= (ఇట్టివాడని నిర్వచింప నశక్యమగు) ఒక స్వభావముతో; నిన్ఱ= ఉన్న (శ్రియఃపతియే); ఎన్= నాయొక్క; తిడర్= (వేదప్రమాణ) సిద్ధుడు (అయిన స్వామి).

వివ:– ప్రాణుల స్థితిగతిశయనాది సకలప్రవృత్తులకును వాని అభావరూపమగు నివృత్తులకును కారణమై, ఇట్టివాడని తలపరాని వాడై, అమేయస్వభావు డైన యాశ్రియఃపతియే అపౌరుషేయ మగు వేద ప్రామాణ్యముచే సిద్ధుడైన నాస్వామి సుడీ.

7. తిడవిశు మ్బెరివళి నీర్నిల మివైమిశై,
పడర్పొరుళ్ ముళుzవతు మాయవై యవై తొఱుమ్,
ఉడన్మిశై యుయిరెన క్కర న్దెఙ్గుమ్ పరన్దుళన్,
శుడర్మికు శురుతియు ళివై యుణ్డ శురనే.

టీక:– తిడమ్= దృఢమైన; విశుమ్బు= ఆకాశమును; ఎరి= అగ్నియు; వళి= వాయువును; నీర్= నీరును; నిలమ్= భూమియును; (ఇవి కారణములుగా గల్గి); ఇవైమిశై= వీనికి పైన; పడర్= వ్యాపించుచున్న; పొరుళ్= వస్తువులు; ముళుzవతుమ్= మొత్తము; ఆయ్= సృష్టించి; అవై+అవై+తొఱుమ్= ఆయావస్తువు లన్నిటిలో; ఉడన్మిశై= శరీరమున; ఉయర్+ఎన= జీవునివలె; కరన్దు= కరిగి; ఎఙ్గుమ్= అంతట; పరిన్దు= వ్యాపించి; శుడర్= వెలుగుచు; మికు= మిక్కిలి (గొప్ప); శురుతియుళ్= శ్రుతి (వేదము) లో; ఉళన్= ప్రతిపాద్యుడగు శ్రియఃపతి; ఇవై= ఈవస్తువులను; ఉణ్డ= (ప్రళయమును) ఆరగించిన; శురనే= సురుడు (దేవుడు).

వివ:– వృథివ్యాది భూతపంచకమును, వీనినుండి పుట్టిన చరాచరములను సృష్టించి పైవాని యన్నింటియందును శరీరమున నుండు జీవుని వలెనే అగోచరుడై పరమాత్మ వ్యాపించి యుండును నిత్యనిర్దుష్టుడై ప్రకాశించుచుండు నని వేదములందు ప్రతిపాద్యుడైన ఆ శ్రియఃపతియే ప్రళయకాలమున సర్వమును తనగర్భమున నుంచుకొని రక్షించునట్టి పరాత్పరుడు.

8. శుర రఱి వరునిలై విణ్ముతల్ ముళుzవతుమ్,
పరన్ముత లాయవై ముళుzతుణ్డ పరపరన్,
పుర మొరు మూన్ఱెరి త్తమరర్కు మఱివియన్దు,
అర నయ నెన వుల కళిత్త మైత్తుళనే.

టీక:– శురర్= (బ్రహ్మాది) సురులచే; అఱివు+అరుమ్= తెలియరాని; నిలై= స్వభావము గల; విణ్+ముతల్= మూలప్రకృతి మొదలగు; ముళుzవతుమ్= మొత్తము పదార్థములకును; పరన్= పర (శ్రేష్ఠ)మైన; ముతల్+ఆయ్= మొదలు (అయినవాడు) అయి; అవై= ఆవస్తువులను; ముళుzతు= సంపూర్ణముగా; ఉణ్డ= (ప్రళయమున) సంహరించిన; పరపరన్= పరాత్పరుడైన (శ్రియఃపతి; అరన్+ఎన= రుద్రుడని ప్రసిద్ధి కలుగునట్లు; ఒరు= సాటిలేని; మూన్ఱుపురమ్= త్రిపురములను; ఎరిత్తు= దహించి; ఉలకు= లోకములను; అళిzతు= మట్టుపెట్టియు; ఆయన్+ఎన= అజుడు (బ్రహ్మ) అని ప్రసిద్ధి కలుగునట్లు, అమరర్కు= దేవతలకును; అఱివు= జ్ఞానము; ఇయన్దు= ఇచ్చి; ఉలకు= లోకములను; అమైత్తు= సృష్టించి; ఉళన్= (ఆ బ్రహ్మరుద్రుల కంతర్యామిగా) ఉన్నాడు.

వివ:– బ్రహ్మాదుల కగోచరమగు మూలప్రకృతిని, మహదహంకారాది తత్వములను, వీనితోపాటు బ్రహ్మాదులను గూడ సృష్టించి సంహరించుటచేత శ్రియఃపతి ఒక్కడే పరాత్పరుడు.

విశే:– సృష్టిసంహారములను బ్రహ్మరుద్రులు చేయుదు రని ప్రసిద్ధియున్నను ఆయా దేవతల కంతర్యామియై ఆపరాత్పరుడే చేయుచుండుననుటకు–

శ్రు॥ "అంతః ప్రవిష్ట శ్శాస్తా జనానామ్"

అను శ్రుతి ప్రమాణము.

9. ఉళ నెని లుళ నవ నురువ మివ్వురువవుకళ్,
ఉళ నల నెని లవ నరువ మివ్వరువుకళ్,

ఉళ నెన విల నెన వివైకుణ ముడైమైయిల్,
ఉళ నిరు తకైమై యోడొళిzవిలన్ పరన్దే.

టీక:– ఉళన్+ఎనిల్= ఉన్నాడన్నను; అవన్+ఉళన్= ఆదేవుడుఉన్నాడు (అప్పుడు); ఇ+ఉరువుకళ్= ఈ చిత్తు ఆచిత్తు అనునవి; అవన్+ఉరువమ్= వాని స్థూలశరీరములు (గా ఉండును); ఉళన్+అలన్+ఎనిల్= ఉన్నవాడు కాదు (లేదు); ఎనిల్= అన్నను; ఉళన్= కలడు (అప్పుడు); ఇ+ఉరువుకళ్= ఈవస్తువులు; అవన్+అరువమ్= వాని సూక్ష్మశరీరములు (గా నుండును); ఉళన్+ఎన= ఉన్నాడనియు; ఇలన్+ఎన= లేదు అనియు (అను); ఇవై= (భావాభావరూపము లయిన) వీనిని (రెంటిని); కుణమ్+ఉడమైయిల్= గుణములుగా గలవాడు కనుక; ఇరుతకైమై+ఓడు= ఇరు (రెండు) స్వభావములతో; ఉళన్= ఉన్నవాడై; ఒఱివు+ఇలన్= విచ్ఛేదము లేక (అంతటను పూర్ణముగా వ్యాపించి) ఉన్నాడు.

వివ:– భగవంతుడున్నా డనువారికిని ఉన్నాడు; లేడనువారికిని ఉన్నాడు. ఉన్నా డనువారికి సకలవస్తువులలోను అంతర్యామిగా భగవంతుని యస్తిత్వముండును. లేడనువారు ఆదేవుని యంతర్యామిత్వము మాత్రము గ్రహింపలేరు. భగవంతుడు దృశ్యాదృశ్యరూపములతో నుండును. స్థూలసూక్ష్మచిదచి ద్విశిష్టమై పరబ్రహ్మ మగు శ్రియఃపతి అంతట నీరెండురూపములతో వ్యాపించియుండును.

విశే:– ఇట నీశ్రుతిసూక్తి మననీయము–

శ్రు॥ అస న్నేవ స భవతి, అస ద్బ్రహ్మేతి వేద చేత్,
అస్తి బ్రహ్మేతిచే ద్వేద, సన్త మేనం తతో విదురితి".

బ్రహ్మపదార్థము అసత్యము అని వాదించువారు అపండితులు. బ్రహ్మము సత్యము అను వారే పండితులు.

ఈసందర్భమున నీపద్యము గూడ నుద్ధరణీయము–

ప్ర॥ కల డన్వాడు, కలండొ లేడొ యనుటన్గాదే గజేంద్రుండు బా
ధలు పేక్కేండ్లు భరించె నామకరిచేతన్; మున్ను ప్రహ్లాదు డెం
దుల వీక్షింప నిజంబుగా గలఁడనన్ తూర్ణంబుగా వచ్చెఁగొం
గుల బంగారము భక్తితో ఁగొలువ వైకుంఠుండు భావింపగన్.

–శరద్రాత్రి

10. పరన్ద తణ్ పరవైయుళ్ నీర్తొఱుమ్ పర న్దుళన్,
పరన్ద వణ్డమి తెన నిలవిశు మ్బొళిzవఱ,
క్కరన్దశి లిడన్దొఱు మిడన్తికళ్z పొరుడొఱుమ్,
కరన్దె ఙ్గుమ్ పరన్దుళ నివైయుణ్డ కరనే.

టీక:– ఇవై= ఈపదార్థములను; ఉణ్డ= సంహరించిన; శురన్= సురుడు (పరాత్పరుడు); పరన్ద= వ్యాపించియున్న; తణ్= చల్లని; పరవైయుళ్= సముద్రమున నున్న; నీర్ తొఱుమ్= జలపరిమాణువులన్నిటిలో; పరన్ద= విశాలమగు; అణ్డమితు+ఎన= అండమందువలె; పరన్దు+ఉళన్= వ్యాపించియున్నవాడును; నిలమ్= భూమియందును; విశుమ్బు= అకసమందును; కరిన్ద= అతిసూక్ష్మమగు; శిల్+ఇడమ్+తొఱుమ్= అల్పశరీరములలోను; తికళ్= ప్రకాశించుచున్న; పొరుళ్+తొఱుమ్= (ఆత్మ) వస్తువులు అన్నిటి లోను; ఎఙ్గుమ్= అంతట; ఒళిzవు+అర= విచ్ఛేదము లేక (సంపూర్ణముగా) కరన్దు= అదృశ్యుడై పరన్దు+ఉళన్= వ్యాపించియున్నాడు.

వివ:– సంహారకర్తయగు సర్వేశ్వరుడు, సముద్రజలకణములలోను, భూమ్యాది లోకములలోను, అందలి యతిసూక్ష్మమగు ఆచిద్వస్తువులలోను, వానియందుసైతము వ్యాపించియున్న జీవాత్మలందును యితరుల కగోచరుడై యున్నాడు.

* **11.** కరవిశు మ్బెరివళి నీర్ మివై మిశై,
వరనవిల్ తిఱల్ వలి యళి పొఱైయాయ్ నిన్ఱ,
పరనడిమే ఱ్కురుకూ ర్చడకోపన్ శొల్,
నిరనిఱై యాయిర త్తివై పత్తుమ్ వీడే.

టీక:– కరమ్+విశుమ్బు= సూక్ష్మాకాశము; ఎరి= అగ్నియు; వళి= వాయువు; నీర్= జలము; నిలమ్= భూమియు; ఇవైమిశై= వీనిపైనున్న; వరన్= శ్రేష్ఠమైన; నవిల్= శబ్దమును; తిఱల్= దాహక శక్తియు; వలి= బలమును; అళి= శైత్యమును; పొఱై= ఓర్పును; ఆయ్= (తనపద్ధతులుగా గల) వాడై; నిన్ఱ= వేంచేసియున్న, పరన్= (పరాత్) పరుడగు శ్రియఃపతియొక్క; అడిమేల్= శ్రీచరణముల మీద; నిరల్= శబ్దపుష్టియు; నిఱై= అర్థపుష్టియు గల; కురుకూర్= కురుకాపురవాసి యగు; శడకోపన్= శరు(దుష్టు)లను కోపిం(జయిం)చిన నమ్మాళ్వారులు; శొల్= పల్కిన; ఆయిరత్తు= వెయ్యిపాశురములలో; ఇవై= ఈపదియును; వీడు= సమర్పితము.

వివ:– పృథివ్యాది పంచభూతములును వాని గుణములగు రూపరసాదులును శ్రియఃపతిశరీరములు. అట్టివాని శ్రీచరణయుగళియందు భక్తితో వీనిని సమర్పించినారు నమ్మాళ్వారులు. శబ్దశుద్ధియు, అర్థపుష్టియు, అనురూపశయ్యయు, మృదుమధుర సందర్భమును గల శఠకోపవాక్సుధ యగు నా వెయ్యిపాశురములందలి యీపదిపాశురముల నను సంధించు (పఠించు) వారికి పరమపదము సిద్ధము.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

రెండవ దశకము

మీడుమిన్ ముత్తవుమ్

అవ:– మీకు గల సమస్తమును భగవదర్పితము చేసి మోక్షము నందు డనుచున్నారు.

*** 1. వీడుమిన్ ముత్తవుమ్**
వీడు శెయ్‌తు, ఉమ్ముయిర్
వీడుడైయా నిడై,
వీడు శెయ్‌మినే.

టీక:– ముత్తవుమ్= (విరోధివస్తువులను) మొత్తము, వీడుమిన్= విడువుడు; వీడు శెయ్‌తు= విడుచుట చేసి (విడచి); ఉమ్+ఉయిర్= మీఆత్మలను; వీడు+ఉడైయాన్+ఇడై= ఇల్లుగా గలవానికే; వీడు శెయ్‌మిన్= వదలండి.

వివ:– భగవదితర సమస్తవులయెడ సంగము వదలి మీకంతర్యామియగు సర్వేశ్వరునికే మీజీవాత్మను సమర్పింపుడు.

విశే:– ఇట నీ శ్లోకము ప్రసంగోచితము–

శ్లో॥ "యమో వైవస్వతో రాజా యస్తవైష హృది స్థితః,
తేన చే దవివాద స్తేమా గంగాం మా కురూన్ గమః"

నీ హృదయమున సర్వనియామకు డగు ప్రభువున్నాడు. ఆతని ప్రాభవమును–అధికారమును–అంగీకరించి అహంకార మమకార విసర్జన పూర్వకముగా ఆయననే శరణు జొచ్చినచో నీవు గంగాస్నానము చేయనక్కరలేదు. కురుక్షేత్రయాత్ర కసలే పోనక్కరలేదు.

2. మిన్ని న్నిలై యిల
మన్నుయి రాక్కైకళ్,
ఎన్ను మిడత్తు, ఇఱై
యున్నుమి నీరే

టీక:– ఉయిర్= ఆత్మ; మన్= తనకిష్టముగా తలంచిన; ఆక్కైకళ్= శరీరములు; మిన్నిన్= మెరపుకంటెను; నిలై+ఇల= స్థిరము కావు; ఎన్నుమ్= అను; ఇడత్తు= విషయమును; నీర్= మీరు; ఇఱై= కొంచెము; ఉన్నుమిన్= అనుసంధింపుడు.

వివ:– అనాదివాసనా సిద్ధ మగు శరీరాదివిషయములను మెరపువలె చంచలము లని తలచి వానియం దాసక్తి వదలుడు.

విశే:– ఇట నీశ్లోకభావము సరిపడును–

శ్లో॥ "సంపదః స్వప్నసంకాశాః యౌవనం కుసుమోపమమ్,
తటిచ్చంచల మాయుశ్చకస్య స్యాత్ జ్ఞానతో ధృతిః"

సంపదలు స్వప్నముల వంటివి. సుకుమార కుసుమమువంటిది యౌవనము. ఆయువు మెరుపువలె చపలము. ఇట్టివానిని చూచి కూడ మానవులకు జ్ఞానము–మోక్షాసక్తి–గలుగకపోయిన లాభమేమి?

3. నీర్ నుమ తెన్నివై
వేర్ ముతల్ మాయ్‌త్తు, ఇఱై
శెర్‌మిన్, ఉయిర్‌క్కత
నేర్ నిఱై యిల్లే

టీక:– నీర్= మీరు; నుమతు= మీది; ఎన్ను= అనెడి; ఇవై= ఈ యహంకారమమకారములను; వేర్‌ముతల్= వేరంట; మాయ్‌త్తు= (రూపు) మాపి;

ఇఱై= సర్వేశ్వరుని; శేర్మిన్= చేరుడీ; ఉయిర్క్కు= (ఈ) ఆత్మకు; అతన్+ఏర్; దానితో సమానమగు; నిఱై= ఆధిక్యము (సాఫల్యము); ఇల్లే= లేదు.

వివ:– ఆత్మ కనిష్టము చేయు నహంకారమమకారములను సమూలముగా ఛేదించి సర్వేశ్వరు నాశ్రయింపుడు. అంతకంటె ఆత్మహితకర మిక నేమియు లేదు.

4. ఇల్లతు ముళ్ళతుమ్
అల్ల తవనురు,
ఎల్లైయి లన్నలమ్,
పుల్కు పత్తత్తే

టీక:– ఇల్లతుమ్= అనిత్యమగ ఆచేతనమువలెను; ఉళ్ళతుమ్= నిత్యమైన ఆత్మవలెను; అల్లతు= కానట్టి; ఎల్లై+ఇల్= ఎల్లలేని; అ+నలమ్= అట్టి యానందము గల; అవన్= ఆసర్వేశ్వరుని; ఉరు= (స్వ)రూపమును; పత్తు= (ఇతర) సంగములను; అత్తు= విడచి; పుల్కు= ఆశ్రయింపుము.

వివ:– చేతనాచేతనవిలక్షణుడై అమితానందాకరుడైన యాసర్వేశ్వరుని యితర సంగములను వదలి యాశ్రయింపుము.

5. అత్తతు పత్తెనిల్,
ఉత్తతు వీడుయిర్,
శెత్తతు మన్నుఱిల్,
అత్తిరై పత్తే

టీక:– పత్తు= (జీవునకు) ప్రకృతిసంబంధము; ఆత్తతు+ఎనిల్= పోయిన దన్నయెడల; ఉయిర్= ఆత్మ; వీడు= (ఆత్మప్రాప్తిరూప) మోక్షమును; ఉత్తతు= పొంది తీరవలసినది; అతు= ఆమోక్షమును; శెత్తు= వదిలి; మన్ను+ఉఱిల్= (నిరతిశయపురుషార్థము) పొందదలచినచో; అత్తు= (ఇతరము లన్నియు) వదలి; ఇఱై= సర్వేశ్వరుని; పత్తు= ఆశ్రయింపుము.

వివ:– అలౌకికమగు బ్రహ్మానందము ననుభవింపవలె నన్న ప్రకృతి సంబంధము వదలి శ్రియఃపతి శ్రీపాదముల నాశ్రయించినపుడే యది లభించును.

6. పత్తిల నీశనుమ్,
ముత్తవుమ్ నిన్ఱనన్,
పత్తిలైయా, యవన్
ముత్తి లడజ్గే.

టీక:– ఈశనుమ్= సర్వేశ్వరుడును; పత్తిలన్= ప్రీతి కలిగి; ముత్తవుమ్= సర్వస్వమునై; నిన్ఱనన్= ఉన్నాడు; పత్తిలై+ఆయ్= (నీవును) ప్రీతి కలిగి; అవన్= వాని; ముత్తిల్= (సర్వకైంకర్యములందు); ఆడజ్గు= అణగి (అంతర్భవించి) ఉండుమా

వివ:– అంత గొప్పవాడై యుండి గూడ సర్వేశ్వరుడు భక్తులయందు ప్రీతి గలిగియే యుండును. కాన మీరుగూడ నిండుభక్తితో ఆయనకు సర్వవిధకైంకర్యములు ఆచరింపుడు.

7. అడ జ్గెళిzల్ శమ్బత్తు,
అడజ్గ క్కణ్డు, ఈశన్
అడజ్గెళిzలః తెన్ఱు,
అడజ్గుక వుళ్ళే.

టీక:– అడజ్గు= అంతటను; ఎళిzల్= శోభనమగు; శమ్బత్తు= సంపత్తును; అడజ్గ= సంపూర్ణముగా; కణ్డు= అనుసంధించి; అడజ్గు= ఎళిzల్= సంపూర్ణ సుందర మగు; అఃతు= ఆసమ్పత్తు; ఈశన్= మాస్వామిది; ఎన్ఱు= అని తలచి ఉళ్ళే= దానిలో; అడజ్గుక= కలసిపొమ్ము.

వివ:– లీలావిభూతి (ఇతర లోకములు) నిత్యవిభూతి (పరమపదము) అను మహాసంపదలు గల ఆసర్వేశ్వరుని మనమెట్లు పొందెదమని యాలోచింపక వానిలో జేరి మిమ్ము గూడ నాసర్వేశ్వరునిసంపదగా తలచుకొనుడు.

8. ఉళ్ళ మురై శెయల్
ఉళ్ళ విమ్మూన్లైయుమ్,
ఉళ్ళి క్కెడుత్తు, ఇఱై
ఉళ్ళి లొడుఙ్గే!

టీక:– ఉళ్ళమ్= మనస్సు; ఉరై= వాక్కు; శెయల్= శరీరము; ఉళ్ళ= (జీవునికై) ఏర్పడిన; ఇ+మూన్లైయుమ్= ఈమూటిని; ఉళ్ళి= (వీని) ప్రయోజన మాలోచించి; కెడుత్తు= (వీనికి ఇతరవిషయ ప్రావణ్యము) పోగొట్టి; ఇఱై+ఉళ్ళిల్= స్వామివిషయమున; ఒడుఙ్గే= చేరుడీ.

వివ:– సర్వేశ్వరుడిచ్చిన త్రికరణములను ఆతని ధ్యానించుటకును తత్కల్యాణగుణానుసంధానమునకును తత్కైంకర్యమునకును ఏర్పడినవిగా తలచి ఇతర వ్యాపారముల చెంతకు వానిని పోనీయక వీనినే సాధనములుగా చేసికొని భగవంతు నాశ్రయింపుడు.

9. ఒడుఙ్గ వవన్కణ్,
ఒడుఙ్గలు మెల్లామ్
విడుమ్, పిన్ను మాక్కై
విడు మ్పొళుz తెణ్ణే.

టీక:– అవన్కణ్= ఆసర్వేశ్వరునియందు; ఒడుఙ్గ= (ఇంద్రియములను) చేర్చగా; ఒడుఙ్గలుమ్+ఎల్లామ్= (మన) అవిద్యాదులన్నియు; విడుమ్= విడచిపోవును; పిన్నుమ్= తర్వాత; ఆక్కై= శరీరము; విడుమ్+పొళుzతు= ఆత్మను విడచుకాలమును; ఎణ్= ఎదురు చూచుచుండుడు.

వివ:– పూర్వో క్తవిధానమున సర్వేశ్వరునియందు త్రికరణములను లగ్నము చేసినచో భగవత్కైంకర్యవిరోధివిషయములు సమూలముగ నశించును. పిమ్మట నీశరీరావసానకాలమున మనకు భగవత్ప్రాప్తి తథ్యము.

*** 10. ఎణ్బెరు క్కన్నలత్తు,**
ఒణ్పొరు ళీఱిల,
వణ్పుకళ్z నారణన్,
తిణ్ కళzళ్ శేరే.

టీక:– ఎణ్= సంఖ్యలను; పెరుక్కు= దాటినవియు; ఆ+నలత్తు= అంతటి యానందము గలవియు; ఒణ్= తేజోరూపములును అగు; పొరుళ్= (ఆత్మ) వస్తువులును; ఈఱ్+ఇల= అవధిలేని; వణ్= సుందరములగు; పొరుళ్= గుణములును గల; నారణన్= శ్రీమన్నారాయణుని; తిణ్= దృఢమైన; కళzల్= శ్రీచరణములను; శేర్= చేరు (ఆశ్రయింపు) మా.

వివ:– జ్ఞానసందన్వరూపు లైన జీవాత్మలకు, అనంత కల్యాణగుణములకు, నాకరమైన శ్రియఃపతియే సర్వసమాశ్రయణీయుడు, కానశ్రితరక్షాదక్షు డగు వాని శ్రీచరణములనే యవశ్య మాశ్రయింపుడు.

*** 11. శేర్తడ, త్తెన్కురు**
గూర్చడకోపన్ శొల్,
శీర్తుడై యాయిరత్తు,
ఓర్త విప్పత్తే.

టీక:– శేర్= చేరియున్న; తడమ్= (తటాక) ములుగల; తెన్= అందమగు; కురుకూర్= కురుకాపురిలోని; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= సాయించిన;

శీర్= (సర్వేశ్వరుని) కల్యాణగుణములను; తొడై= (మాలగా) గ్రుచ్చిన; ఆయిరత్తు= వేయి పాశురములలో; ఇ+పత్తు= ఈపది(దశకము) ఓర్త= ఆలోచించి పల్కినవి.

వివ:– తటాకములచే నిండి సుందరమైన కురుకాపురిలో వేంచేసియున్న నమ్మాళ్వారులు భగవత్కల్యాణగుణప్రతిపాదకముగా సాధించిన యీగాథా (పాశురముల) దశకము చేతనుల కత్యంతహితకరము.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

(ఆళ్వారుల శ్రీచరణములే శరణము)
(మణవాళమహాముని శ్రీచరణములే శరణము)

మూడవ దశకము

పత్తుడై యడియవర్క్కు

అవ:– పరాత్పరు డగు శ్రియఃపతి సర్వసులభుడు.

* **1. పత్తుడై యడియవ ర్కెళియవన్ పిఱర్కళుక్కరియ విత్తకన్,**
మలర్మకళ్ విరుమ్బు నమరు మ్పెఱలడికళ్,
మత్తుఱు కడై వెణ్ణెయ్ కళవిని లురవిడై యాప్పుణ్డు,
ఎత్తిఱ మురలినో డిణైన్దిరు న్దేఙ్గియ వెళివే.

టీక:– పతు+ఉడై= భక్తిగల; అడియవర్క్కు= దాసులకు; ఎళియవన్= సులభుడును; పిఱర్కళుక్కు= ఇతరులకు (భక్తి లేనివారికి); అరియ= దుర్లభుడును; విత్తకన్= ఆశ్చర్యావహుడును; మలర్+మకళ్= కమలవాసిని యగు స్త్రీ (లక్ష్మీదేవి); విరుమ్బుమ్= ఆశించువాడును; పెఱల్= పొందుటకు; అరుమ్= దుర్లభుడునుఅగు; నమ్= మన; ఆడికళ్= స్వామివారు; మత్తు= కవ్వముచే; ఉఱు= కష్టపడి; కడై= చిలికిన; పెణ్ణెయ్= వెన్నయొక్క; కణవినిల్= దొంగతనము చేత; ఉరవిడై= ఉరమున; ఆప్పు+ఉణ్డు= కట్టబడి; ఉరిలిన్+ఓడు= రోటితో; ఇణైన్దు+ఇరున్దు= చేరియుండి; ఏఙ్గియ= వెక్కి వెక్కి ఏడ్చిన; ఎళివు= సౌలభ్యము; ఎ+తిఱమ్= ఎట్టి ఆశ్చర్యకరము!

వివ:– దర్శనేచ్ఛ గలవారికి సులభుడు; ఇతరులకు దుర్లభుడు సుడీయా శ్రియఃపతి! కనుకనే శ్రీదేవిని గూడ వ్యామోహింపజేయు శీలసౌందర్యసంపద గలవాడని నుతికెక్కినాడు. ఆయన సౌలభ్యమున కీయుదాహరణ యథేష్టము:– యశోదాదేవి కష్టపడి పెరుగు చిలికి జాగ్రత్త చేసిన వెన్నను ఆమె కను మూసి నవనీతచోరు డారగించినాడు. "మగడు తిట్టినందుకుగాదు మరి తోడికోడలు దెప్పినందు" కన్నట్లు వెన్నతిన్నందుకు గాక ఆ మాయలమారి బిడ్డడు అంతకు ముందే మన్నుతిన్నందుకై ఆమె యొడలు మండిపోవుచుండెను. ఇక నేమి, ఆమెకు

గట్టి పట్టు చిక్కినది. చూడు, నీ చిలిపి చేష్టల కెట్లు శిక్షింతునో యని పలికి యామాత తోక త్రొక్కిన త్రాచువలె లేచి వెదకి వెదకి వేసారి చివరకొక చిన్నత్రాడు దొరకగా దానితో ఆపసివానిరొమ్మును ఒకరోటికి చేర్చి కట్టివేసినది! అప్పు డాసర్వలోకేశ్వరుడు వెక్కి వెక్కి యేడ్చినా డట! ఆయేడ్చుట తల్లి తనను కట్టివేసిన దని కాదు. మరి తనను కట్టివేయుటకు త్రాటిని వెదకుటకై అంతబాధ పడినదే అని. ఇట్టి శ్రియఃపతి సౌలభ్యగుణమును నమ్మాళ్వారు లనుభవించి పరవశు లయినా రీగాథలో.

విశే:– ఈ సందర్భమున ఒక రసవత్కవి చెప్పినట్టి యశోద మాతృభావ మావిష్కరించు పద్యరత్న మెంత భావగర్భితము! కవితయన నిట్టిదే గదా–

ప॥ వెన్నలు దిన్న తప్పునకు వ్రేతల మెల్లను నాడు టోటితో
నిన్నటు గట్టి త్రోచిన యనీతి తలంచియొ కాక నేడు నో
వెన్నుడ! యిట్లు నొంచెదవు; విశ్రుతసత్వుడ వీవు, నీకు నీ
చెన్నటి పాపపు ర్వొకటి సేయగ సాలునె యేపు సూపవే!

–హరివంశము

శ్రీకృష్ణుడు కాళియహ్రదమున కాళియాహిపై నెక్కి నృత్యము చేయుచున్నాడు. అప్పుడాస్వామికి మెరుపువలె నొక యూహ తట్టినది. ఉన్నట్లుండి విషము తలకెక్కినవానివలె అభీకరసర్పము పడగలమీదనే మూర్ఛపోయినాడు. అసలే బిడ్డడు పాముతో చెరలాట మాడుచున్నాడని విలవిలలాడుచున్న యశోద కీభీషణసంఘటనచే గుండె యాగిపోయినంత పనియైనది. ఆమె గ్రుడ్ల నీరుగ్రక్కుకొనుచు నిట్లు పలవించినది:–

"ఆయ్యో, నాపిచ్చితండ్రీ, ఎంత పని చేసితివిరా! వెన్నతిన్నావని నిన్ను టోటితో కట్టివేసినందుకు నాకు తగిన శిక్షవేయదలచియే నీవీ క్రూర సర్పముతో

సయ్యాట లారంభించినావు! కనుకనే యిప్పుడు సర్పవిషము నీతల కెక్కించుకొని ప్రాణాంతక మైన నరకవేదన తెచ్చుకున్నావు. కంసుడు పంపిన ఆనేక ఘోరరాక్షసులను చీమలవలె నలిపి వేసిన నీ కీపాము పీచ మడచుట యొక లెక్కా! ఇప్పటికైన నాత్పు సైచి నాయందు దయచూపి ఈపాముమిషము నుండి బైటపడి నాప్రాణములు కాపాడుమురా నాతండ్రీ!"

2. ఎళివరు మియల్వినన్ నిలై వరమ్బిల, పల పిఱప్పాయ్
ఒళివరు ముళుzనలమ్ ముతలిల కేడిల, వీడామ్
తెళితరు నిలైమైయ తొళిzవిలన్ ముళుzవతు మిఱైయోన్,
అళివరు మరుళినో డకత్తన్ పుఱత్తన నమైన్దే.

టీక:– ఇఱైయోన్= స్వామి సర్వేశ్వరుడు; అళివరుమ్= చల్లని; అరుళినోడు= కృపచేత; అకత్తనన్= (భక్తుల) లోపలనుండు వాడై; పుఱత్తనన్= (ఇతరులకు) దూరముగా; ఆమైన్దు= అమరి యుండి; ముతల్+ఇల= ఆది లేనట్టియు; కేడు+ఇల= నాశము లేనట్టియు; ఒళివరుమ్= ప్రకాశించునట్టి; నలమ్= కల్యాణగుణము (లన్నిటిని); వీడు+ఆమ్= మోక్షము అను; తెళి= జ్ఞానమును; తరు= ఇచ్చుచున్న; అతు= ఆ; నిలైమై= స్వభావమును; ముళుzవతుమ్= (ఇవి) యన్నియు; ఒళిzవు+ఇలన్= లేకపోవుట లేనివాడై (సమృద్ధిగా గలిగియుండి); నిలమ్= స్థితియందు; వరమ్బు+ఇల= హద్దు లేని పలపిఱప్పు+ఆయ్= అనేకావతారము లెత్తి; ఎళివరుమ్= సౌలభ్యమును; ఇయల్వినన్= స్వభావముగా గలిగియున్నాడు.

వివ:– ఉచ్చనీచము లనునవి లెక్క సేయకుండ దేవమనుష్యజాతులతో పాటు పశ్వాదిజాతులందు గూడ అవతరించినా డాయాశ్రిత సులభుడు. ఆయా యవతారములందు గూడ సహజకల్యాణగుణ సంపదను సర్వులకు దోచి యిచ్చుచు, అత్యంత భక్తియుక్తులకు మోక్ష మనుగ్రహించుచు నుండు నాసర్వేశ్వరుడు ఇతరులకు సులభముగా నున్నాడుగదా!

3. అమైవుడై యఱనెఱి ముళుzవతు ముయర్వఱ వుయరన్దు,
అమై వుడై ముతల్కెడ లొడి విడై యఱ నిల మతువామ్,
అమ వుడై యమరరుమ్ యావైయుమ్ యాపరుమ్, తానామ్
అమై వుడై నారణన్ మాయైయై యఱిపవర్ యారే.

టీక:– అమై+ఉడై= వ్యవస్థగల; అఱనెఱి= ధర్మమార్గములు; ముళుzవతుమ్= అన్నిటిలో, ఉయర్వు+ఆఱ= తనకంటె నతిశయము లేక; ఉయర్న్దు= ఉత్కృష్టమై; అమై+ఉడై= అమరియున్న; ముతల్= సృష్టి; కెడల్= సంహారము; ఇడై+ఒడివు= అవాంతర సంహారము (అనువానికి); అఱ= మిక్కిలి; నిలమ్+అతు+ఆమ్= కారణభూతుడైన; అమైవు+ఉడై= వ్యవస్థితులైన; అమరరుమ్= బ్రహ్మాది దేవతలను; యావైయుమ్= అచేతనము లన్నిటిని; యావరుమ్= చేతనులందరిని; తాన్+ఆమ్= తనకు శరీరముగా గలవాడైన; అమైవు+ఉడై= ఐశ్వర్యపూర్ణత గల; నారిణన్= శ్రీమన్నారాయణుని; మాయయై= ఆశ్చర్యావహము (అగు అవతారరహస్యములను); అఱిపవర్= తెలిసికొనువారు; యార్= ఎవరు?

వివ:– ఎంతో తపశ్శక్తితో సంసాదించిన సృష్టిసంహారాది క్రియలకు కర్తలగు బ్రహ్మరుద్రాదులకును, చేతనాచేతనములకును నా ధారమై సంపూర్ణైశ్వర్యశీలు డగు శ్రీమన్నారాయణుని యవతారరహస్యములను తెలిసికొన జాలినవా రెవరును లేరు.

4. యారు మోర్ నిలైమైయ నెన వఱి వరియ వెమ్బెరుమాన్,
యారు మోర్ నిలైమయ నెన వఱి వెళియ వెమ్బెరుమాన్,
పేరు మోరాయిరమ్ పిఱపల వుడైయ వెమ్బెరుమాన్,
పేరు మో రురువము ముళతిల్లై యిలతిల్లై పిణక్కే.

టీక:– యారుమ్= (ప్రతికూలురు) ఎంత జ్ఞానులైనను; ఓర్నిలైమైయన్= ఒకవిధమగు స్వభావము గలవాడు; ఎన= అని; ఆఱివు+అరియ= తెలిసికొనుట కసాధ్యుడగు; ఎమ్+పెరుమాన్= నాస్వామియు; యారుమ్= (భక్తులు) ఎంత జ్ఞానహీను లైనను; ఓర్ నిలమైయన్= ఇట్టి విశిష్టస్వభావము గలవాడు; ఎన= అని; అఱివు+ఎళియ= తెలిసికొనుటకు సులభుడైన; ఎమ్+పెరుమాన్= నాస్వామియును; ఓర్+ఆయిరమ్= ఒక వెయ్యి; పేరుమ్= పేరు (తిరునామము)లును; పిఱ= పెర (తక్కిన); పల= పలు(దివ్యమంగళవిగ్రహములును); ఉడైయ= కలిగిన; ఎమ్+పెరుమాన్= మాస్వామియు అయిన వానికి; ఓర్= ఒక పేరుమ్= తిరునామమును; ఓర్= ఒక; ఉరువమ్= విగ్రహమును; ఉళతు+ఇల్లై= ఉన్నదియు కాదు; ఇలతు+ఇల్లై= లేనిదియు కాదు (అవిభక్తులకును ఇతరులకును); పిణక్కు= వివాదము (జరుగుచుండును).

వివ:– ఎంత నేర్చినవా రైనను ప్రతికూలురు ఏవంవిధగుణశీల సంపన్నుడగు ఆభగవంతుని తెలిసికొనజాలరు. అనుకూలులెంత జ్ఞానహీనులైనను స్వామి భక్తరక్షణార్థమై అసంఖ్యదివ్యమంగళ విగ్రహములను అసంఖ్యనామములను దాల్చినవాడని సులభముగనే తెలిసికొందురు. కనీస మొక్క యవతారమును ఒక్క నామమున తెలియని ఆభక్తులుమాత్రమే స్వామి నామరూపములు లేనివాడని అవి కలవాడనునట్టి భక్తులతో జగడమాడుచుందురు.

5. పిణ క్కఱ వఱువకై చ్చమయముమ్ నెఱి యుళ్ళియురైత్త,
కణ క్కఱు నలత్తన నన్దమి లాతి యమ్బుకవన్,
వణ క్కుడై త్తవనెఱి వళిz నిన్ఱు పుఱ నెఱి కళైకట్టు,
ఉణక్కుమిన్ పశై యఱ వవనుడై యుణర్వుకొణ్డుణర్న్దే.

టీక:– ఆఱువకై= ఆరు విధములగు; శమయమ్= సమయ (మత) ములకును; పిణక్కు= వివాదము; అఱ= పోవునట్లు; నెఱి= ధర్మమార్గములను; ఉళ్ళి= ఆలోచించి; ఉరైత్త= సాధించిన; కణక్కు+అఱు= సంఖ్యలేని; నలత్తనన్= అనంతకల్యాణగుణయుతుడై; అన్దమ్+ఇల్= అంతము (నాశము) లేనివాడై; ఆతి= ఆదియై (సర్వకారుణుడై); అమ్= దోషహీనుడైన; పకవన్= భగవంతుని (శ్రియః

పతిని) గురించి; వణక్కు+ఉడై= నమ్రత గల; తవమ్+నెఱివళిz= తపో(భక్తి) మార్గమున; నిన్ఱు= నిలచి; పుఱమ్+నెఱి= బాహ్యవిషయము లనునట్టి; కళై= దుష్టశాఖలను; కట్టు= ఛేదించి; అవన్+ఉడై= ఆతడుపదేశించిన; ఉణర్వు= జ్ఞానమును; కొణ్డు= (తీసి)కొని; ఉణర్న్దు= (సర్వేశ్వరుని సేవించి); పశై= వాసనలు; అఱ= పోవునట్లు; ఉణక్కుమిన్= (ఆదుష్టశాఖలను) ఎండబెట్టండి.

వివ:– సర్వేశ్వరుడు శ్రీకృష్ణుడై భగవద్గీతాముఖముగ దుర్మతఖండన చేసి వేదప్రమాణసిద్ధమతములను మాత్రమే స్థాపించి సకల కల్యాణగుణాకరుడగు తననే శరణు పొందుడని సర్వులకును ప్రతి పాదించెను గాన భక్తులు చెప్పిన విషయమే యాథార్థము.

విశే:– దీనిని గీతాచార్యుడు గూడ "నాభక్తుడు ఎన్నటికిని నశింపడు" అని–

శ్లో॥ "కౌంతేయ ప్రతిజానీహి నమేభక్తః ప్రణశ్యతి".

అని శ్లోకరూపమున తెలియజేసియున్నాడు గదా!

6. ఉణర్ న్దుణర్ న్దిళిzన్దక న్ఱుయర్న్దురు వియన్ద విన్నిలైమై,
ఉణర్ న్దుణర్ న్దుణరిలు మిఱైనిలై యుణర్వరి తుయిర్కాళ్,
ఉణర్ న్దుణర్ న్దురైత్తురై త్తరి యయ నర నెన్ను మివరై,
ఉణ న్దుణర్ న్దురైత్తురై త్తిఱైఇఞ్జుమిన్ మనప్పట్ట తాన్నే.

టీక:– ఉణర్న్దు+ఉణర్న్దు= నిత్యజ్ఞానము కలదై; ఇళిన్దు= క్రింద వ్యాపించి; అరిన్ఱు= పక్కలందు వ్యాపించి; ఉయర్న్దు= పైన వ్యాపించి; ఉరు= అచేతనములకంటె; వియన్ద= విలక్షణమైన; ఇ+నిలమై= ఈ(జీవాత్మ) స్వభావమును; ఉణర్న్దు= (శాస్త్రములు విని) తెలిసికొని; ఉణర్న్దు= (మననముచే) గట్టిపరచుకొన; ఉణరిలుమ్= (యోగాభ్యాసముచే) సాక్షాత్కరించుకొన్నను; ఇఱైనిలై= (ఆ) సర్వేశ్వరునిస్వభావము;

ఉణర్వు+అరితు= తెలిసికొన నసాధ్యము (కాన), ఉయిర్కాళ్= ఓచేతనులారా! అరి= హరి; అయన్= అజుడు (బ్రహ్మ); అరన్= హరుడు; ఎన్నుమ్= అను; ఇవరై= వీనిని. ఉణర్న్దు+ఉరైత్తు= (ప్రమాణములు) పలుమారు పలికి; మనమ్+పట్టతు+ఒన్ఱు= మనస్సులో (ఈశ్వరుడని) స్థిరపడిన ఆ ఒక వస్తువును; ఉణర్న్దు+ఉణర్న్దు= పలుమార్లు ధ్యానించి; ఉరైత్తు+ఉరైత్తు= (వానిమంత్రములు) పలుమారు జపించి; ఇఱైఇఞ్జుమిన్= (వానిని) ఆశ్రయింపుడు.

వివ:– సచ్చిదానందమయు డగు జీవాత్మయొక్క స్వరూపమును శ్రవణ మననదిధ్యాసలచే తెలిసికొన నగునేమో గాని శ్రితరక్షాదీక్షితో వివిధావతారములు తాల్చిన యాశ్రీహరిని తెలిసికొనుట మాత్రము సుకరము గాదు. హరిహర బ్రహ్మల స్వరూపస్వభావములను ప్రతిపాదించు వేదశాస్త్రముల నవలోడనము చేసినవారికి మాత్రమే శ్రియఃపతి యొక్కడే సర్వేశ్వరుడని దృఢముగా తెలియును.

7. ఒన్ఱెనప్పల వెన వఱివరుమ్ వడివినుళ్ నిన్ఱ,
నన్ఱెళిzల్ నారణన్ నాన్ముక నర నెన్ను మివరై,
ఒన్ఱ నుమ్మనత్తు వైత్తుళ్ళి నుమ్మిరు పశై యఱుత్తు
నన్ఱెన నలఞ్శెయ్ తవనిడై నమ్ముడై నాళే.

టీక:– ఒన్ఱు+ఎన= ఒకడనియు; పల+ఎన= అనేకులనియు; అఱివు+అఱుమ్= తెలిసికొనుట కశక్యమయిన; వడివు+ఇన్+ఉళ్= శరీరములందు; నిన్ఱ= నిలచియున్న; నన్ఱు= మంచి; ఎళిzల్= కాంతిగల; నారణన్= శ్రీమాన్నారాయణుడు; నాన్ముకన్= నలుమొగముల బ్రహ్మ; అరన్= హరుడు; ఎన్ఱుమ్= అను; ఇవరై= వీరులను; ఒన్ఱ= ఒకటిగా (పక్షపాతరహితముగా); నుమ్+మనత్తు= మీమనస్సులతో; ఉళ్ళి= ఆలోచించి; నుమ్+ఇరు+పశై; మీయిద్దరి (బ్రహ్మవిష్ణువుల) యందుగల (ఈశ్వరత్వ) బుద్ధిని; అఱుత్తు= ఛేదించి; అవన్+ఇడై= ఆ శ్రీమన్నారాయణునియెడనే; నమ్+ఉడై= మనయొక్క; నాళ్= ఆయుస్సులో; నన్ఱు+ఎన= చక్కగా; నలమ్= స్నేహము; శెయ్వతు= చేయదగినది.

వివ:– త్రిమూర్తుల కంతరాత్మ ఒక్కడా ముగ్గురా యని నిర్ణయించుట అసాధ్యము గాన, దర్శనమాత్రముచేతనే తన పరత్వము తెలియజేయుచు గొప్ప తేజస్సుతో నొప్పు శ్రీమన్నారాయణుని యొక్కయు బ్రహ్మరుద్రులయొక్కయు స్వరూపస్వభావములను శ్రవణమనననిదిధ్యాసనములచే చక్కగా విమర్శించి చూచినచో శ్రియఃపతియే పరతత్వ మని దృఢపడును.

8. నాళుని న్టడునమ పళzమై యఙ్గొడువినై యుడనే
మాళుమ్, ఓర్ కుఱై విల్లై మననక మల మఱక్కళుzవి,
నాళు నన్తిరువుడై యడికళ్ తన్నలఙ్కళzల్ వణఙ్గి,
మాళు మోరిడ త్తిలుమ్ వణక్కొడు మాళ్వతు వలమే.

టీక:– మననకమ్= మనస్సునందలి; మలమ్= మల(దోష)ములు; ఆఱ= పోవునట్లు; కళుzవి= కడిగి; నాళుమ్= ప్రతిదినమందును; తిరు+ఉడై= శ్రీమంతుడగు; నమ్+అడికళ్= మనస్వామియొక్క; నలమ్= భోగ్య(ఆస్వాదనీయ)మగు; కళzల్= (శ్రీచరణములను, వణఙ్గి= ఆశ్రయించినచో); నాళుమ్= ప్రతిరోజును; నిన్టు= (వదలకుండ) నిలచి; అడుమ్= బాధించునట్టి; నమ= మన; పళైzమై= ఆనాదియగు; అమ్+కొడు+వినై= అత్యంతక్రూరపాపములు; ఉడనే= (ఆశ్రయించిన) వెంటనే; మాళుమ్= మాడును (నశించును); ఓర్= ఒక; కుఱైవు= కొరతయును; ఇల్లై= కలుగదు; మాళుమ్+ఓర్+ఇడత్తిలుమ్= శరీరావసాన సమయమునందును; వణక్కు+ఒడు= అణకువతో; మాళ్వతు= (దేహము) వదలుట; వలమ్= శ్రేష్ఠము.

వివ:– శ్రియఃపతి శ్రీపాదశ్రయణముచే తత్కాలముననే భగవత్కైంకర్య విరోధులగు మన పాపము లన్నియు నశించును. అటుపై హాయిగా మన మా భగవంతుని నిత్యకల్యాణగుణపరంపర నవిచ్ఛిన్నముగా ననుభవింపనగును. జీవితకాలమున గాకపోయిన మరణ కాలమందైన వానిని చిత్తశుద్ధితో ధ్యానించి శరణు జొచ్చినచో మనశరీరమలము లన్నియు సంపూర్ణముగా నశించును.

విశే:– శరీరమలము లన నెట్టివో, వాని నెట్లు పరిహరింపనగు నోతులసీదాస మహాకవియొక్క యీపదమున గాంచెదముగాక–

ప॥ మోహజనితమల లాగ వివిధవిధకోటిహు జతన నజాయే,
జనమ జనమ అభ్యాసనిరత చిత అధిక అధిక లపటాఈ॥
నయన మలిన పరనారి నిరఖి మన మలిన విషయసంగ లాగే,
హృదయ మలిన వాసనామానమద జీవ సహజ సుఖ త్యాగే॥
పరనిందా సుని శ్రవణ మలిన భే వచన దోష పర గాయే,
సబ ప్రకార మలభార లాగ నిజ నాథచరన బిసరాయే॥
తులసిదాస! వ్రత దాన ధ్యాన తప సుద్ధిహేతు శ్రుతిగావై,
రామచరనఅనురాగ–నీర–బిను మల అతినాసన పావై॥
–వినయ పత్రిక

మోహజన్య మగు ననేక మలములు పాపరూపముదాల్చి ఎన్ని యుపాయములతో ఎంత ప్రయత్నించినను వదలకున్నవి. అనేకజన్మల నుండి పాపులతో పాపములతో సహవాసమునకే అలవాటుపడియున్నందున ఈనామనస్సు ఆ మలములలో నింకను దిగబడిపోవుచున్నది. పరస్త్రీలను గాంచుటచే నేత్రములు మలినము లైనవి. వాసనాఽహంకారగర్వములతో హృదయమున మాలిన్యము ఘనీభవించినది. ఆనందస్వరూప మగు పరబ్రహ్మను వదలుటచే జీవుడు మలినుడైనాడు. పరనిందలు విని విని చెవులును – పరదూషణలు చేసి చసి వాక్కును – మలినమై పోయినవి. సర్వజగన్నాథుని శ్రీమన్నారాయణుని మరచినందున ఈమలభారము పెచ్చుపెరిగి తడిసిమోపెడై నాప్రాణమునకు మోయరాని మలినవస్త్రములమూటయైనది. ఈపాపముల క్షాళనకువేదములు వ్రతదానతపోజ్ఞానాదులను విధించుచున్నవి. కాని తులసీదాసా! శ్రీరామచరణముల ప్రేమరూపజలముతో క్షాళనచేయనిదే యీమలములు సమూలముగా నశింపవుసుమా!

9. వలత్తన న్టిరిపుర మెరిత్తవ నిడమ్ పెఱత్తున్ది
త్తలత్తు, ఎళుzతిశైముకన్ పడైత్త నల్లులకము న్తానుమ్
పులప్పడ, ప్పిన్ను న్తన్నులక త్తిలక త్తనన్‌తానే
శొలప్పుకి, లివై పిన్నుమ్ వయిత్తుళ వివైయవన్ తుయక్కే.

టీక:– ఎళుz= వృద్ధి యగుచున్న; తిశైముకన్= బ్రహ్మ, పడైత్త= సృష్టించిన; నల్= విలక్షణమగు; ఉలకముమ్= లోకమును తానుమ్= తాను; తున్ది+తలత్తు= (శ్రీ) నాభీతలమున; ఇడమ్ పెఱ= విశాలముగా నున్నాడు; తిరిపురమ్= త్రిపురములను; ఎరిత్తవన్= దహించిన (రుద్రుడు); వలత్తనన్= (ఆశ్రియఃపతియొక్క) దక్షిణ భాగమున నున్నాడు; పిన్నుమ్= మఱియును; పుల+పడ= భక్తులకు సేవ సాయించుటకు; తానే= తానే; తన్+ఉలకిత్తిల్= తన యీలోకమున; అకత్తనన్= అవతరించినాయున్నాడు; శొల+పుకిల్= (వీనిని) వివరించుట కారంభించినచో; ఇవై= ఈగుణములు; పిన్నుమ్= ఇంకను; వయిత్తు+ఉళ= లోలోననే యుండును; ఇవె= ఇవి; అవన్= వాని; తుయక్కు= వ్యామోహకక్రియలు.

వివ:– బ్రహ్మ–అతడు సృష్టించిన లోకములు–రుద్రుడు; వీరి స్వరూపస్థిత్యాదుల కాధారభూతుడు శ్రియఃపతియే. ఆవ్యాజకృపచే భక్తి రక్షణార్థమై యీలోకములున పలుతావుల పలురీతుల నవతరించిన యాసర్వేశ్వరుని కల్యాణగుణము లనంతములు;అమేయములు. ఆవైష్ణవమాయయే యితరులు ఆ కల్యాణగుణముల మహిమ నెరుగక పోవుటకు కారణము.

విశే:– ఇట నీగీతాశ్లోక మనుసంధేయము

శ్లో॥ దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే.

నిజము! ఆయనంత కల్యాణగుణరాశిని భజించినవారే గదా ఆయన మాయను తరింపగలరు!

శ్లో॥ తుయక్కఱు మతియిల్ సన్‌జ్ఞానత్తు ళమరరై త్తుయక్కుమ్,
మయక్కుడై మాయైకళ్ వానిలుమ్ పెరియన వల్లన్,
పుయఱ్కరు నిఱత్తనన్ పెరునిల ఙ్కడన్ద నల్లడిపోతు,
అయర్పిల నలత్తువన్ తళుzవువన్ వణఙ్గువ నమర్న్దే.

టీక:– తుయక్కు= సంశయము; అఱ= లేని; మతియిల్= మతిలో పుట్టిన; నల్= శ్రేష్ఠమైన; జ్ఞానత్తుళ్= జ్ఞానముగల; అమరరై= దేవతలను; తుయక్కుమ్= కలత చెందించెడి; మయక్కు+ఉడై= భ్రమింపజేయు శక్తి గల; మాయైకళ్= మాయలను; వానిలుమ్= ఆకసముకంటె; పెరియనవల్లన్= పెద్దవిగా జేయువాడును పుయల్= కారుమేఘము వంటి; కరు నిఱత్తనన్= నల్లని తిరుమేను గలవాడును నగు శ్రియః పతియొక్క; పెరు= విశాలమగు; నలమ్= భూమిని; కడన్ద= కొలిచిన; నల్= విలక్షణమగు; అడి+పోతు= పాదపద్మములను; అమర్న్దు= అమరియుండి; అయర్పు+ఇలన్= మరపు లేనివాడనై; అలత్తువన్= పలుకుదును; తళుzవువన్= ఆలింగనము చేసికొందును వణఙ్గువన్= నమస్కరింతును.

వివ:– దివ్యజ్ఞానశోభితులగు బ్రహ్మాదిదేవతలను గూడ మోహింపజేయు నీలఘనశ్యాముడగు నాశ్రియఃపతి యొక్క సకలలోకములను కొలిచిన శ్రీచరణకమలముల ననన్యప్రయోజనుడనై త్రికరణశుద్ధిగా సేవింతును.

***11. అమరర్ కళ్ తొళుzతెళz వలైకడల్ కడైన్దవన్ తన్నై,**
అమర్ పొళిzల్ ఙ్కురుకూర్చడకోపన్ కుత్తేవల్‌కళ్,
అమర్శువై యాయిరత్తవత్తిను ళివైపత్తుమ్ వల్లార్,
అమరరో డుయ ర్విఱ్చె న్టఱువర్‌తమ్ పిఱవి యఱ్కిఱైయే.

టీక:– అమరర్‌కళ్= దేవతలు; తొళుzతు+ఎళz= సుఖించునట్లు; అలైకడల్= అలలతో (ఎగిరిపడుచున్న) సముద్రమును; కడైన్ద+అవన్‌తనై న్= చిలికిన సర్వేశ్వరునిగూర్చి పలికిన; అమర్= ఒప్పునట్టి; పొళిzల్+వళమ్= తోటలతో నిండిన;

కురుకూర్= తిరునగరి యందలి; శడకోపన్= నమ్మాళ్వారులయొక్క; అమర్= ఒప్పారిన; ఆయిరత్తు+అవత్తిన్+ ఉళ్= వెయ్యిపాశురములు గల ఈప్రబంధమున; ఇవైపత్తుమ్= ఈపదియును; వల్లార్= అభ్యసించినవారు; అమరర్+ఓడు= నిత్యసూరులతో; ఉయర్విల్= ఉన్నతమైన మోక్షమునకు; శెన్ఱు= వెళ్ళి; తమ్పిఱవి= తమసంసారరూపమగు; అమ్+శిఱై= క్రూరమగు చెరను; అఱువర్= ఛేదించుకొందురు.

వివ:– బ్రహ్మాదుల యోగక్షేమార్థమై శ్రియఃపతి క్షీరసాగరమును మథించెను. అట్టివానిని గూర్చి సమస్తవిభవాకరమగు కురుకాపురిని వసించు నమ్మాళ్వారులను గ్రహించిన సుధామాధురీ ధురీణ మగు నీదివ్యప్రబంధములోని యీపదిపాశురముల ననుసంధించువారు సంసారమను మొసలియొక్క భీకరదంష్ట్రలనుండి బయటపడి పునరావృత్తిరహిత పరమపదమును జేరి నిత్యసూరులతో గలసి బ్రహ్మానందామృత మనుభవింతురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

(ఆళ్వారుల శ్రీచరణములే శరణము)
(మణవాళమహాముని శ్రీచరణములే శరణము)

నాల్గవ దశకము

అఞ్జిఱైయ మడైనారాయ్

అవ:– ఆళ్వారులు **"స్త్రీపాయ మితరం జగత్"** అన్నట్లు (సర్వేశ్వరు డొక్కడే పురుషుడు. ఇతర జగత్తంతయు స్త్రీ ప్రాయమే) తమపై నాయికాభావ మారోపించుకొని తమకు కనుపించిన వివిధపక్షులకు తమవిరహబాధను తెల్పి స్వామిని తోడ్కొని రమ్మని శ్రియఃపతివద్దకు వానిని దూతగా పంపుచున్నారు–

*** 1. అఞ్జిఱైయ మడనారా యళియత్తాయ్, నీయుమ్ నిన్**
అఞ్జిఱైయ శేవలుమా యావా వెన్ఱెన క్కరుళి,
వెఞ్జిఱై ప్పుళ్ళుయర్తా ర్కెన్విడు తూతాయ్ చ్చెన్ఱక్కాల్,
వన్శిఱైయి లవన్ వైక్కిల్ వైప్పుణ్డా లెన్శెయ్యుమో.

టీక:– అమ్= అందమగు; శిఱైయ= రెక్కలు గల; మడమ్+నారాయ్= (విధేయమగు) ఓ (పెంటి) సారసపక్షీ; నీయుమ్= నీవును; నిన్= నీ; అమ్+శిఱైయ= చక్కని రెక్కలు గల; శేవలుమ్+ఆయ్= మగపక్షియును; ఆ+ఆ+ఎన్ఱు= అయ్యోఅయ్యో అని; ఎనక్కు= నావిషయమై; అరుళి= కనికరించి; వెమ్= క్రూరమైన; శిఱై= ఱెక్కలు గల; పుళ్= (గరుడ) పక్షిని; ఉయర్తార్క్కు= ధ్వజముగా నెత్తిన శ్రియఃపతికి; ఎన్= నాచే; విడు= విడువబడిన; తూతు+ఆయ్= దూతవై; శెన్ఱక్కాల్= పోయినచో; వన్= (మౌనమును) క్రూరమగు చెరలో; అవన్= ఆసర్వేశ్వరుడు; వైక్కిల్= (నిన్ను) ఉంచినచో, వైప్పు+ ఉణ్ణాల్= (నీవు) ఉంచబడినచో; ఎన్+శెయ్యుమ్= ఏమి బాధ కలుగును!

వివ:– ఓ సారపక్షీ! నావలె నీవును ఆ శ్రియఃపతి వియోగముతోనే రాత్రి యంతయు నిదుర లేనట్లున్నావే?

"సమానశీలవ్యసనేషు సఖ్యమ్" అన్నట్లు నాబాధ కండ్లార చూచుచున్న నీవు ఱెక్కలతో క్షణములో నెగిరిపోయి కనికరించి సర్వేశ్వరునికి నాదుఃస్థితి

తెలియజేయుమా! శరణాగతత్రాణ బిరుదాంకితు డగు నాస్వామి ఆశ్రితవిరోధిశిక్షణకే గరుత్మంతుని వాహనముగా గొన్నాడు గదా! ఒకవేళ ఆయన నామాట పెడచెవిని బెట్టినను నీవు నాకై యీయవమానమును సహింపక తప్పదు సుమా!

విశే:– మేఘసందేశ కావ్యమున యక్షుడు తనభార్యవద్దకు ఆచేతమైన మేఘమునే దూతగా పంపెను. మరి ఈఆళ్వారులు రెక్కలు గల పక్షులను దూతగా నెంచుకొనుట కొంతయుచితమే యగును గదా. పక్షులకు గమనసాధనమగు ఱెక్కలు జ్ఞానభక్తులను గూడ సూచించును. ఇట భక్తిజ్ఞానసంపన్నుడగు నాచార్యుడేపక్షీ! దీనరక్షణకై కంకణము కట్టుకొన్నను భగవంతుడు పురుషకార భూతుడగు సదాచార్యముఖముననే సులభుడు.

సాక్షాత్తుగా సీతాదేవి యంతటి పతివ్రత గూడ రామసమాగమము కల్గించుమని ఆచార్యునిగా హనుమంతుని వరించుట శ్రీమద్రామాయణ మూలమున మన మెరిగినదే గదా!

ఇట్టి అంతరార్థములు గల గాథారత్నము లెన్నోయీ ద్రావిడవేదసాగరమున గలవు. అవి ఈడు మొదలగు మధుర ద్రావిడ వ్యాఖ్యానముల నధ్యయనము చేసిన సదాచార్యుల కటాక్షముచే గ్రహించి యనుభవించి తరింపదగినవి. శ్రీశఠకోపవాక్సుధా మాధురిని కేవలము రుచి చూచుటకు మాత్రమే యీ లఘువ్యాఖ్య యుపకరించును.

2. ఎన్ శెయ్యతామరైక్కణ్ పెరుమానా ర్కెన్ తూతాయ్,
ఎన్శెయ్యు ముర్రైత్తక్కా లినక్కుయిల్ కాళ్ నీరలిరే,
మున్శెయ్త ముzళువినైయాల్, తిరువడిక్కీళ్zక్కుత్తేవల్
మున్శెయ్య ముయలాతే నకల్వతువో వితియినమే.

టీక:– ఇనమ్+కుయిల్కాళ్= గుంపుగ నున్న ఓకోకిలలారా, నీరల్+ఇరే= మీరు; ఎన్= నా; శెయ్య= ఎఱ్ఱని; తామరై+కణ్= తామర (పూవుల) వంటి కన్నుల

గల; పెరుమానార్క్కు= స్వామికి; ఎన్= నా తూతు+ఆయ్= దూతగా (వెళ్ళి); ఉరైత్తక్కాల్= (నాస్థితి) విన్నవించినచో; ఎన్శెయ్యుమ్= ఏమి చెరు పగును; మున్= మునుపు; శెయ్తు= చేసిన; ముళుzవినైయాల్= గొప్ప పాపములచేత; తిరువడి+కీళ్= శ్రీపాదములయందు; కుత్తేవల్= కైంకర్యము; శెయ్య= చేయుటకు; మున్= మునుపు; మయలాతే= యత్నింపక; ఇని= ఇప్పుడును; అకల్ పతువో= దూరముగనుండుటయే; విది= విధి (లిఖితమా యేమి?)

వివ:– ఓకోకిలలారా, తన సుందర నేత్రమాధురితో నన్ను వశపరచుకొనిన సర్వేశ్వరునివద్దకు నాదూతలుగా వెళ్ళి నాసందేశము చెప్పినచో మీకేమైన బాధ కలుగునా; మీరు దయతో స్వామివద్దకు వెళ్ళి "పూర్వజన్మపాపములు అడ్డువచ్చినందున మీశ్రీపాదకైంకర్యవంచితయైన యాళ్వారునాయకి గతియేమి" యని నాస్వామిని ప్రశ్నింపుడు.

3. వితియినాల్ వెడై మణక్కుమ్ మెన్నడైయ వన్నజ్గాళ్,
మతియినాల్ కుఱళ్మాణా యుల కిరన్ద కళ్వర్క్కు,
మతియిలేన్ వల్వినైయే మాళాతో వెన్ఱు, ఒరుత్తి
మతి యెల్లా ముళ్ కలజ్గి మయజ్గుమా లెన్నీరే.

టీక:– వితియినాల్= భాగ్యముచే; పెడై= ఆడుపక్షితో; మణక్కుమ్= కూడియుండు; మెల్+నడైయ= మెల్లని నడక (మందయానము) గల; అన్నమ్+కాళ్= అంచలారా; మతియినాల్= బుద్ధిచేత; కుఱళ్మాణాయ్= పొట్టి మాణవుకుడై; ఉలకు= లోకములను; అళన్ద= కొలిచిన; కళ్వర్క్కు= కపటియైన సర్వేశ్వరునిగురించి; మతి+ఇలేన్= బుద్ధిలేని నాయొక్క; వల్= క్రూరమైన; వినైయే= పాపము; మాళాతో+ఎన్ఱు= నశింపదని; ఒరుత్తి= ఒకతె; మతి+ఎల్లామ్= బుద్ధియంతయు; ఉళ్= లోపల; కలజ్గి= కలత నంది; మయజ్గుమ్= మోహించియుండును; ఎన్నీర్= అని విన్నవింపుడు.

వివ:– పుణ్యాతిశయముచే మీయాడుపక్షులతో ముచ్చటగ జత గూడియున్న యోహంసలారా! మీరు నాకుగా శ్రమించి సర్వేశ్వరునివద్దకు వెళ్ళి "వామనావతారముతో లోకములను వశపరచుకొన్న మీఆశ్చర్యచేష్టితములకు పరవశ యగు నొక మగువ ఎంతకాల మనుభవించినను తరుగని తన పాప మెన్నటికి నశించి తా నాయన శ్రీచరణసన్నిధి నెప్పుడు చేరి తత్కైంకర్య శ్రీని లభింపగలనా? యని మోహావిష్టయై యున్న" దని మనవి చేయుడు.

4. ఎన్నీర్మై కణ్డిరఙ్గి, యితు తకా తెన్నాత
ఎన్నీలముకిల్వణ్ణ ర్కెన్శొల్లి యాన్ శొల్లుకేనో,
నన్నీర్మై యినియవర్కణ్ తఙ్గాతె న్నొరువాయ్ శొల్,
నన్నీలమకన్టిల్కాళ్ నల్కుతిరో నల్కీరో.

టీక:– ఎన్+నీర్మై= నాస్వభావమును; కణ్డు= కని; ఇరఙ్గి= కృపచేసి; ఇతు= ఈయవస్థ; తకాదు= తగదు; ఎన్నాత= అని తలపని; ఎన్= నాయొక్క; నీలముకిల్వణ్ణర్క్కు= నీలమేఘవర్ణము గల యా సర్వేశ్వరునకు; యాన్= నేను; ఎన్శొల్లి= ఏమి (పాశురము) పలికి; శొల్లుకేనో= ముచ్చటింతును; నల్= మంచి; నీర్మై= ప్రాణము; ఇని= ఇక (మీద), అవర్కణ్= వారివద్ద; తఙ్గాతు+ఎన్ఱు= నిలువదని; ఒరువాయ్శొల్= ఒక్క మాటను; నల్నీలమ్= మంచినీల(వర్ణ)ము గల; మకన్టిల్ కాళ్= క్రౌంచపక్షులారా! నల్కుతిరో= చెప్పెదరా? నల్కీరో= చెప్పరా?

వివ:– తన్నెడబాసి నేను చిరకాలము జీవింపజాల నని నాస్వామి గట్టిగా ఎరుగును. ఇట్టి సుకుమారి నింత బాధించుట తగదను ఊహయే ఆయనకు రాలేదు గదా; ఇట్టివానికి నేనెట్టి సందేశ మంపినను లాభ ముండునా? అయినను; ఓక్రౌంచపక్షులారా; "త్వద్విరహవ్యథతో ఆళ్వారునాయకి ప్రాణము లిక నిలువ" వని యొక్క మాట యాసర్వేశ్వరుని చెవిలో వేసి పుణ్యము కట్టుకొనుడు.

5. నల్కిత్తాన్ కాత్తళిక్కుమ్ పొళిzలేళుzమ్ వినైయేఱ్కే,
నల్కత్తా నాకాతో నారణనై క్కణ్డక్కాల్,

మల్కు నీర్పునల్ పడప్పైయిరై తేర్ వణ్ శిఱు కురుకే,
మల్కునీర్ కణ్ణోర్కోర్ నాశక ఙ్గొణ్డరుళాయే.

టీక:– పొళిzల్+ఏళుzమ్= ఏడు లోకములను; తాన్= తానే; నల్కి= ప్రేమించి; కాత్తు= ఆనిష్టములు పోగొట్టి; అళిక్కుమ్= ఇష్టములిచ్చు; నారణనై= శ్రీమన్నారాయణుని; కణ్డక్కాల్= చూచినచో; వినైయేఱ్కేయో= పాపి నగు నన్ను నైన; తాన్= తాను; నల్కల్+ఆకాతు= ప్రేమింపగూడదు (అని ఆయనకు చెప్పి); మల్కు= ప్రవహించుచున్న; నీర్పునల్= జలప్రదేశములందున్న; పడప్పై= తోటలందు; ఇరై= ఎర (ఆహారము)ను; తేర్= వెదకుచున్న; వణ్= సుందరముగ; శిఱు= చిరు (చిన్న); కురుకే= నీటికోడీ; మల్కు= ప్రవహించుచున్న; నీర్= బాష్పములు గల; కణ్ణోర్క్కు= కన్నులుగల నాకు; ఓర్వాశకమ్= ఒకమాటను; కొణ్డు= కొని తెచ్చి; ఆరుళాయ్= కృప జేయుమా!

వివ:– జలసమృద్ధనన్యప్రాంతముల నాహారాన్వేషణ చేయు ఓనీటికోడీ! శ్రీమన్నారాయణుని నీవు నీసంచారకార్యక్రమమున సేవింపగల్గినచో పాపి యయిన నాయపరాధము క్షమింపు మని నా ప్రార్థనగా నాయనవద్ద విన్నవించి తిరుగు ఆయన యిచ్చు సమాధానము నాకు దయతో వచ్చి తెలియజేయుమా! చేతనుల సమస్తాపరాధములను సహించి అనిష్టనివారణమును నిష్టప్రాప్తియును కల్గించు పరమదయా వంతుడు గదా నాస్వామి! అట్టివాడు నీవలన నామొఱ విన్నచో తప్పక నన్ను కరుణించును.

విశే:– ఆండాళ్తల్లి యనన్యసాధ్యవిరహార్తయై యానతిచ్చిన నాయ్చ్చియార్ తిరుమొళిలోని యీపాశురార్థ మిట నవశ్యమననీయము–

పా॥ కొమ్మైములైక ళిడర్ తీరక్కోవిన్ఱ ఙ్కోర్కుత్తేవల్
ఇమ్మైప్పిఱవి శెయ్యాతే యినిప్పోయ్ చ్చెయ్యుమ్ తవన్దానెన్
శెమ్మైయుడైయ తిరుమార్వినిల్ శేర్త్తా నేలుమ్ ఒరునాన్ఱు
మెయ్మ్మై శొల్లి ముకమ్ నోక్కి విడైతాన్ తరుమేల్ మిక నన్ఱే.

ఉప్పొంగుచున్న నావక్షోజములతీపు మాపునట్టి మందమున గోవిందుని సేవ చేయకుండ నేను జీవించి లాభమేమి? ఆయన నన్ను తన వక్షఃస్థలమునకు హత్తుకొనవలెనే గాని అంతకు మించిన భాగ్యము నాకేమి యుండును? అట్లు చేయలేకపోయిన మానె ''అమ్మాయీ, నీవన్న నాకిష్టము లేదు, నీదారి నీవుచూచుకొనుము'' అని మొగమోటమి లేకుండ పల్కినను లెస్సయే గదా!

6. అరుళాత నీరరుళి యవరావి తువరామున్,
అరుళాళిz ప్పుట్కడవీ రవర్వీతి యొరెనా ళెన్ఱు,
అరుళాళిz యమ్మానై క్కణ్డక్కా లితు శొల్లి
అరుళ్, అళిz వరి వణ్డే యాము మెన్పిళైzత్తోమే.

టీక:– ఆళిz= గుండ్రని; వరి= గీతలు గల; వణ్డే= తుమ్మెదా; అరుళ్+ఆళిz= దయగల చక్రముగల; అమ్మానై= స్వామిని; కణ్డక్కాల్= చూచినచో; అరుళాత= వారియెడ దయలేని; నీర్= మీరు; ఆరుళి= దయచేసి; అవర్= ఆయాళ్వారులయొక్క; ఆవి= ప్రాణము; తువరామున్= పోవుటకు ముందే; అరుళ్+ఆళిz= ఆళ్వారున్న వీథి యందు; ఒరునాళ్= ఒకనాడైనను; కడవీర్+ఎన్ఱు= నడపింతురని; ఇతు= ఈమాట; శొల్లి= పలికి; అరుళ్= కనుకరింపుము; యాముమ్= మేము; ఎన్= ఏమి; పిళైత్తోమ్= తప్పు చేసితిమి.

వివ:– అందమైన యోభ్రమరమా! నీవు నాయెడ కనికరించి యా శ్రియఃపతి వద్దకు వెళ్ళి యిట్లు విన్నవింపుము– "ఆళ్వారు నాయకిని చూచుటకు మీకిష్టము లేకపోయిన మానె ఆమె జీవించియుండగనే గరుడవాహనమున నేభక్తుని రక్షించుట కైన బయలుదేరునప్పుడు ఈయాళ్వారున్న వీథిగుండ మీవాహనమును నడపింపుడు'' ఇందుకు స్వామిసమ్మతింపనిచో "దయగల చక్రము దాల్చి సకలజీవులను రక్షింపగంకణము కట్టుకొన్న మీయెడ మేమేమి తప్పుచేసినా" మని నామాటగా స్వామివారినడుగుము.

7. ఎన్పిళైzకోప్పతుపోల ప్పనివాడై యీర్కిన్ఱ,
ఎన్పిళైzయేనినై న్దరుళి యరుళాత తిరుమాలార్క్కు
ఎన్పిళైzత్తాళ్ తిరువడియిన్ తకవిను క్కెన్ఱొరు వాయ్శొల్,
ఎన్పిళైzక్కు మిళజ్కిళియే యాన్ వళర్త్త నీయలైయే.

టీక:– ఎన్బు+ఇళైzక్కుమ్= ఎముకలను చూర్ణము చేయు; ఇళమ్+కిళియే= ఓలేత చిలుకా; యాన్= నేను; వళర్త= పెంచినదానవేగదా, నీయలైయే= నీవు; ఎన్బు= ఎముకలలో; ఇళైz= దారమును; కోప్పతుపోల= గ్రుచ్చునటుల; పని= చల్లని; వాడై= గాలి; ఈర్కిన్ఱ= బ్రద్దలు చేయుచున్నది (ఇంతలో); ఎన్+పిళైzయే= నాతప్పునే; నినైన్దు+అరుళి= తలచి; అరుళాత= (నాయెడ) ననుకరింపని; తిరుమాలార్క్కు= శ్రియఃపతికి; తిరువడియిన్= స్వామి యగు మీయొక్క; తకవినుక్కు= కృపకు; ఎన్= ఏమి; పిళైzత్తాళ్+ఎన్ఱు= తప్పు చేసిన దని; ఒరు= ఒక; వాయ్= మాట; శొల్= పలుకుమా.

వివ:– నిన్ను పెంచి పెద్ద చేసినను నాపై కక్ష తీర్చుకొనుటకో యన్నట్లును నావియోగవ్యథను పెంచుటకో యన్నట్లును నా యెముకలు చూర్ణ మగునట్లు పంచమరాగ మాలాపించునోచిలుకా! నీకూతతో పాటు చల్లగాలి గూడ నాశరీరమును మంటలకే పాల్పరచుచున్నదే?

విశే:– "ఎప్పుడు తప్పులు వెదకెడు నప్పురుషుని గొల్వగూడ" దన్నట్లుగా నా తప్పులనే వెదకుచు నన్ను కనికరింపని నానాథుని వద్దకు నీవు వెళ్ళి– "పరమదయాశాలి వగు నీదయకు వ్యతిరేక మగు నపరాధము ఆళ్వారునాయకి యేమి చేసిన దయ్యా" అని ఒక మాట నడిగి రాక తప్పదు సుమా.

విశే:– ఎన్చిళైzయే నినై న్దరుళి నాతప్పునే తలచిఅన్నపుడు.....

శ్లో॥ "అవిజ్ఞాతా సహస్రాంశు ర్విధాతా కృతలక్షణః,
గభస్తినేమి సత్వస్థః సింహో భూతమహేశ్వరః".

–అని సహస్రనామస్తోత్రమున బల్కినట్లు 'స్వామిసహస్రనామములను త్రికరణశుద్ధిగ నుచ్చరింపని నాతప్పును తలచికొని నానాథు డిట్లు చేసెనేమో' యను ఆళ్వారులయూహాపోహము వ్యంజితము.

8. నీయలైయే శిఱు పూవాయ్, నెడుమాలార్ క్కెన్తూతాయ్,
నోయెనతు నువలెన్న నువలాతే యిరు న్దొళిzన్దాయ్,
శాయలొడు మణిమామై తళర్న్దేన్ నాన్, ఇని యువతు
వాయలకి లిన్నడిశిల్ వైప్పారై నాడాయే.

టీక:– శిఱుపూవాయ్= లేజిలుకా; నెడుమాలార్క్కు= ఆశ్రితవ్యామోహముగల సర్వేశ్వరుని వద్దకు; ఎన్+తూతు+ఆయ్= నాకు దూతగా వెళ్ళి, ఎనతు= నా నోయ్= (విరహ)బాధను; నువల్+ఎన్న= పల్కుమనగా; నువలాతే= పలుకకుండ; ఇరున్దు+ ఒళిzన్దాయ్= ఉండియున్నదానవు; నీయలైయే= నీవే గదా; నాన్= నేను; శాయల్+ఒడు= కాంతితోగూడ; మణి= (మణివలె)శ్లాఘ్యమయిన; మామై= అందమును; తళర్న్దేన్= పోగొట్టుకొంటిని; ఇని= ఇక; ఉనతు= నీ; వాయ్+అలకిల్= నోటిలో; ఇన్+అడిశిల్= మధురమగు ప్రసాదమును; వైప్పారై= పెట్టువారిని; నాడాయ్= వెదకుకొనుము.

వివ:– ఓశుకమా, నిన్నింత పెంచి పెద్ద చేసితినే, ఇట్టి నీవు సర్వేశ్వరునివద్దకు వెళ్ళి నాబాధను చెప్పు మన్న చెప్పలేకపోతివి గదా. ప్రియవిరహబాధచే నాశరీరము చిల్లులు పడిపోయినది. ఇక నేను జీవింపకపోవుట తథ్యము. ఇక నీకాహారము పెట్టువారిని వెదకికొనుము.

9. నాడాత మలర్ నాడి నాడోఱుమ్ నారణన్తన్,
వాడాత మలరడిక్కీళ్zవైక్కవే వకుక్కిన్ఱు,
వీడాడి వీత్తిరుత్తల్ వినైయత్త తెన్శెయ్వతో,
ఊడాడు పనివాడా యురైత్తీరా యెనతుడలే.

టీక:– ఊడు= (నానాథునకును నాకును) నడుమ; ఆడు= ఆడునట్టి; పని= చల్లని; వాడై= గాలీ; నాడాత= వెదుక వీలుకాని; మలర్= పూవులను; నాడి= వెదకి; నాళ్+తోఱుమ్= ప్రతిదినమును; నారణన్తన్= శ్రియఃపతియొక్క; వాడాత= వాడని; మలర్= పుష్పమునుబోలి (సుకుమార మగు); అడి+కీళ్z= (శ్రీ)పాదములక్రింద; వైక్కవే= సమర్పించుటయే; వకుక్కు+ఇన్ఱు= ఈయాత్మ యేర్పడినది; వీడాడ= (ఇట్లుండ) వానితో వియోగమునంది; (అనుభవించు) వీత్తిరుత్తల్= గొప్పదగు; వినైయత్తతు= భాగ్యహీనత; ఎన్= ఏమి; శెయ్వతో= చేయబోవునో (అని); ఉరైత్తు= (నానాథునకు) విన్నవించి (ఆయన విననిచో); ఎనతు= నా; ఉడల్= ఒడలిని; ఊరాయ్= బ్రద్దలు (ముక్కలు) చేయుము.

వివ:– నాకును శ్రియఃపతికిని దూతగా తిరుగు ఓవాయువా, దుర్లభపుష్పములు వెదకి సర్వేశ్వరుని పాదపూజ చేయుటకై నేను జన్మించినాను. ఇట్టి నేను మిమ్ము వదలి యీబాధ యేల పడవలసివచ్చినదని, ఇట్టి దౌర్భాగ్యము నాకేల కలిగిన దని అడిగి తెలిసికొని రమ్ము, ఆయన బదులు పలుకనిచో వచ్చి నన్ను చంపివేయుము. నాబాధ తీరిపోయి నేను సుఖపడగలను.

10. ఉడ లాళిzప్పిఱప్పువీ డుయిర్ ముతలా ముత్తుమాయ్,
కడలాళిz నీర్తోత్తి యతనుళ్ళే కణ్వళరుమ్,
అడ లాళిz యమ్మానై క్కణ్డక్కా లితు శొల్లి,
విడ లాళిz మడనెఞ్జే వినై యోమొ న్టామళవే.

టీక:– ఆళిz= గంభీరమగు; మడమ్+నెఞ్జే= విధేయ మగు ఓనా మనసా; ఉడల్= శరీరములందు; ఆళిz= చక్రపరివర్తనమువలె సంభవించు; పిఱప్పు= జన్మము; వీడు= మోక్షము; ఉయిర్= ఆత్మ; ముతలాయ్= (ఇవి) మొదలైన; ముత్తుమ్= (తక్కినవానిని) అన్నింటిని; ఆయ్= సృష్టించుటకై; ఆళిz= లోతగు; నీర్= నీరుగల; కడల్= సముద్రమును; తోత్తి= సృష్టించి; అతన్+ఉళ్ళే= దానిలో; కణ్వళరుమ్= శయనించినట్టి; అడల్= (యుద్ధమునకు)ఉన్ముఖమగు; ఆళిz= చక్రముగల; అమ్మానై=

స్వామిని; కణ్డక్కాల్= చూచినచో; ఇతు=ఈబాధను; శొల్లి= చెప్పి; వినైయోమ్= పాపులమగు మేము; ఒన్ఱామ్+ఆళవు= వానితో చేరునంతవరకు; విడల్= విడువకుండుము.

వివ:- నావశమున నుండు మనస్సా, జగత్సృష్టికి ముందు మహాసముద్రము సృష్టించి అందు పంచాయుధములతో పవ్వళించియుండు మాప్రభువును సేవించుము. నాబాధ వానికి తెలియజేసి వాని శ్రీచరణములను నేను చేరువరకు నీవు వానిని వదలవద్దు. నన్నుగూర్చి యాతనికి పురుషకారము చేయుచునే యుండుము.

విశే:- పక్షులు ఆచార్యస్వరూపులని ఆచార్యకటాక్ష మున్నవారే భగవంతుని జేరుట కర్హులని యీదశకమున కంతరార్థము.

*** 11. అళవి యన్ఱ వేళుzలకత్తవర్ పెరుమాన్ కణ్ణనై,**
వళవయల్ శూళ్z వణ్ కురుకూర్చడకోపన్, వాయ్న్దురైత్త,
అళవి యన్ఱ వన్దాతి యాయిరత్తు ళిప్పత్తిన్,
వళవురైయాల్ పెఱ లాకుమ్ వానోఙ్గు పెరువళమే.

టీక:- అళవి+అన్ఱ= అవధి లేని మహిమ గల; ఏళ్z+ ఉలకత్తవర్పెరుమాన్= ఏడులోకములకు నిర్వాహకుడై; కణ్ణనై= ఆశ్రితసులభుడగు కృష్ణుని; వళమ్= సమృద్ధమగు; వయల్= చేలతో; శూళ్z= చుట్టబడిన; వణ్= సుందరమగు; కురుకూర్= కురుకాపురియందలి; శడకోపన్= నమ్మాళ్వారులు; వాయ్న్దు= సమీపించి; ఉరైత్త= అనుగ్రహించిన; అళవి+అన్ఱ= (ఎన్నటకు)అశక్యమగు లక్షణములు గల; అన్దాతి= వెనుక పాశురమునకంతము ముందు పాశురమున కాదిగా (ముక్తపదగ్రస్తలక్షణము)గల; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో; ఇప్పత్తిన్= ఈపది పాశురములయొక్క; వళవు+ఉరైయాల్= మధురోక్తిచే; వాన్= పరమపదమున; ఓఙ్గు= వృద్ధినందు; పెరువళమ్= మహాసంపదను; పెఱల్+ఆకుమ్= పొందనగును.

వివ:- అపరిచ్ఛేద్య ప్రభావుడై సర్వజగత్ప్రభువై భక్తుల కత్యంత సులభుడగు శ్రియఃపతి వైభవమును ప్రతిపాదించు నట్టి సర్వశుభాశ్రయ కవితాలక్షణములతో గలసియుండుటచే మధుర మగు నీదశకమునధ్యయనము చేయువారు నిరతిశయ మోక్షానందసామ్రాజ్యపట్టాభిషిక్తులగుదురనుటలో సందియ మేమాత్రము లేదు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

ఐదవ దశకము

వళవేళుzలకిన్ ముతలాయ

అవ:- వకుళభూషణనాయకి వడు విరహబాధ చూడలేక స్వామియావెవద్దకు వచ్చెను. అపుడావె తనగుణహీనతయు వాని కల్యాణగుణపరిపూర్ణతయు చూచి- "అయ్యో, ఇట్టివాని కైంకర్యము నేను ఎట్లు చేయగలను? నాస్వామిని చెడగొట్టుటకంటె నేను చెడిపోవుటయే మేలుగదా" అని విచారించుచున్నది.

*** 1. వళవేళుzలకిన్ ముతలాయ వానో రిఱైయై, యరువినైయేన్,**
కళవేళ్z వెణ్ణెయ్ తొడు వుణ్డ కళ్వా వెన్బన్ పిన్నైయుమ్,
తళవేళ్z ముఱువల్ పిన్నైక్కాయ్ వల్లా నాయర్ తలైవనాయ్,
ఇళవే తేళుzన్తళుzవియ వెన్దా యెన్బర్ నినైన్దునైన్దే.

టీక:- వళమ్= సమృద్ధములైన; ఏళుz+ఉలకిన్= సప్తలోకములకును; ముతల్+ఆయ= మొదటి(మూల)కారణ మయిన; వానోర్= నిత్యసూరులకు, ఇఱైయై= స్వామి వగు నిన్ను; అరు= క్రూరమగు; వినైయేన్= పాపము గల నేను; నినైన్దు= తలంచి; నైన్దు= మనస్సుకరగి; కళవు= దొంగతనము; ఏళ్z= ప్రసిద్ధమగు నట్లు; వెణ్ణెయ్= వెన్నను; తొడువుణ్డ= దొంగిలించిన; కళ్వా= ఓదొంగా; ఎన్బన్= అని పల్కెదను; పిన్నైయుమ్= ఇంకను; తళవు= మొల్లపూవు; ఏళ్z= స్ఫురించునట్టి; ముఱువల్= మందహాసము గల; పిన్నైక్కు+ఆయ్= నప్పిన్న (పిరాట్టి; ప్రభ్వి) యను నీళాదేవికొరకై; వల్= బలిష్ఠమైన; ఆనాయర్= గొల్లలకు; తలైవన్+ఆయ్= నిర్వాహకుడవై; ఇళమ్= లేత యగు; ఏఱ్+ఏళుzమ్= ఎద్దుల నేడిటిని; తళుzవియ= కౌగిలించుకొనిన; ఎన్తాయ్= మాస్వామీ; ఎన్బన్= అని పల్కెదను.

వివ:- సకలజగత్కారణుడ వైన నీవు నిత్యసూరులకు నాథుడ వగు సర్వేశ్వరుడవే. ఇట్టివాడవైన నీవు చేసిన నవనీతచౌర్యమును-సుందరమందహాసము

గల నప్పిన్న పిరాట్టి కాశపడి గొల్లకులమున నవతరించి బలసిన సప్తవృషభములను చంపిన దివ్యచేష్టలను-అను సంధించి పరవశుడనై నిన్ను కీర్తింతును.

2. నినైన్దు నైన్దుళ్కరై న్దురుకి యిమైయోర్ పలరుమ్ మునివరుమ్,
పునైన్దకణ్ణి నీర్ శాన్దమ్ పుకైయోడేన్ది వణఙ్గినాల్,
నినైన్ద వెల్లా ప్పొరుళ్ కళుక్కుమ్ విత్తాయ్ ముతలిల్ శిఱైయామే,
మనఞ్జెయ్ ఞాన త్తున్ పెరుమై మాశూణాతో మాయోనే.

టీక:- మాయోనే= ఆశ్చర్యావహుడ వగు స్వామీ; పలరుమ్= అనేకులగు; ఇమైయోర్= బ్రహ్మాదులును; మునివరుమ్= మహర్షులును; నినైన్దు= (మీగుణములు) తలచి; నైన్దు= (దానిచే) శరీరము శిథిలమై; ఉళ్= మనస్సు (గూడ); కరైన్దు= పట్టు తప్పి; ఉరుకి= కరగి; పునైన్ద= కట్టిన; కణ్ణి= (పుష్ప)మాలను; నీర్= జలమును; శాన్దమ్= చందనమును; పుకై+ఓడు= పొగ (ధూపము)తో; ఏన్ది= ధరించి; వణఙ్గినాల్= నీకు నమస్కరించినను; నినైన్ద= తలచిన; ఎల్లా+ పొరుళ్కళుక్కుమ్= అన్ని వస్తువులకును; ముతలిల్= మొదటి స్వరూపమున; శిఱైయామే= మార్పు లేనట్లు; విత్తు+ఆయ్= విత్తు (కారణము) అయి; మనమ్= మనస్సున; శెయ్= పుట్టినట్టి; ఞానత్తు= (సంకల్పరూప) జ్ఞానముగల; ఉన్= నీ; పెరుమై= మహత్త్వము; మాశూణాతో= మాసిపోదా;

వివ:- జాతిగుణాదులచే నుచ్చదశలో నుండిన బ్రహ్మాదిదేవతలును సనకసనందనాది మహర్షులును భక్తియుక్తులై నిన్నారాధించినను స్వరూపమునందెట్టి మార్పును లేక స్వసంకల్పమాత్రావక్లుప్త జగజ్జన్మాదిక స్థితి ప్రవృత్తివై నిత్యశుద్ధుడవై యున్న నీఘనత కొరవడుట తప్పదు గదా! ఇట్టిస్థితిలో నతినీచుడ నైన నీకైంకర్యము చేసినచో నీమహత్త్వము ఇంకను మాసిపోవు నని వేరుగా చెప్పవలెనా!

3. మాయోనికళాయ్ నడైకత్త వానోర్ పలరుమ్ మునివరుమ్,
నీయోనికళైప్పడై యెన్ను నిఱై నాన్ముకనై ప్పడైత్తవన్,
శేయో నెల్లా వఱి వుక్కుమ్ తిశైక ళెల్లా న్తిరువడియాల్
తాయోన్, ఎల్లా వెవ్వుయిర్కుమ్ తాయోన్ తానోరురువనే.

టీక:– మాయోనికళాయ్= గొప్ప జన్మము గలిగి; నడై= సృష్ట్యాది కర్మలను; కత్త= నేర్చిన; పలరుమ్= పలు; వానోర్= దేవతలును; మునివరుమ్= మునులు నయిన; యోనికళై= జంతువులను; నీ= నీవు; పడై= సృష్టింపుము; ఎన్ను= అని; నాఱై= జ్ఞానపూర్తిగల; నాన్+ముకనై= చతుర్ముఖుని; పడైత్తవన్= సృష్టించినవాడును; ఎల్లా+అఱివుక్కుమ్= అన్ని జ్ఞానములకును; శేయోన్= దూరమై యుండువాడును; తిశైకల్+ఎల్లామ్= దిక్కులన్నిటిని; తిరువడియాల్= చరణముచే; తాయోన్= కొలిచినవాడును; ఎల్లా+ఎవ్వుయిర్క్కుమ్= వివిధములగు అన్ని ఆత్మలకును; తాయోన్= తల్లివంటివాడును అగు; తాన్= తాను; ఓర్= అద్వితీయ మగు; ఉరువన్= స్వభావము గలవాడు.

వివ:– సమస్తభూతములకును మూలమయిన బ్రహ్మకు సైతము మూలమై అవాఙ్మనో గోచరమహిముడై, ఉచ్చనీచములు లేక సర్వులను ప్రేమించి రక్షించు నాసర్వస్వామియొక్క సౌశీల్యసంపద అపారము.

విశే:– ఇట నీశ్రుతి యుదాహరణీయము–

శు॥ సదేవ సోమ్యేద మగ్ర ఆసీ దేక మేవాద్వితీయమ్

ఆనారాయణు డొక్కడే ఆదిలో అద్వితీయుడై వర్తిల్లెను. ఇట తులసీదాసు వర్ణించిన యాభగవంతుని సౌశీల్యసంపదయు నుదాహరణీయము.

ప॥ సుని సీతాపతి సీలసుభాఉ
మోదనమన తన పులక నయన జలసో వర ఖేహర ఖాఉ॥

సిసు పనతేం పితు, మాతు, బంధు, గురు, సేవక సచివ సఖాఉ,
కహత రామ విధు బదన రిసోహైం సపనేహుం లఖ్యోన కాఉ॥

సీతాపతి యగు శ్రీరామచంద్రుని సౌశీల్యసంపద విన్నపుడు ఎవరి మనస్సానందతరంగితము కాదో, ఎవరి శరీరమున పులకాంకురము లెగయవో, ఆ దుష్టుడు వీథులవెంట దుమ్ము గొట్టుకొనుచు తిరుగవలసినదే కాని వాని పాపమునకు నిష్కృతి లేదు. శ్రీరాముని బాల్యకాలమునుండి దర్శించిన ఆతని తల్లి తండ్రి గురుజనము, సేవకులు, మంత్రులు, మిత్రులు అందరును ఒకేమాట– "మాలో ఒక్కరును మా శ్రీరామచంద్రుని ముఖమున క్రోధము నెన్నడును చూడ లేదు" అని.

4. తానోరురువే తని విత్తాయ్ త్తన్నిల్ మూవర్ ముతలాయ,
వానోర్ పలరుమ్ మునివరుమ్ మత్తుమ్ మత్తుమ్ ముత్తుమాయ్
తానోర్ పెరునీర్ తన్నుళ్ళే తోత్తి, యతనుళ్ కణ్వళరుమ్,
వానోర్ పెరుమాన్ మామాయన్ వైకున్ద నెమ్బెరుమానే.

టీక:– తాన్= (జగత్తుకు మూలకారణము) తానే అయినవాడును; ఓర్= అద్వితీయుడును; తని= (నిమిత్తాంతరము లేక) ఒంటరియైనవాడును (ఇట్టి); ఉరు= అందమయిన; విత్తాయ్= కారణమై; తన్నిల్= తనతోగూడ; మూవర్= బ్రహ్మవిష్ణురుద్రులను; ముతల్+ఆయ= మొదలుగా గల; పలరుమ్= అనేకులగు; వానోర్= దేవతలను; మునివరుమ్= ఋషులను; మత్తుమ్= తక్కిన మానవులను; మత్తుమ్= మిగిలిన; పశుపక్ష్యాదులను; ముత్తుమ్= ఇవి యన్నిటిని; ఆయ్= సృష్టించుటకై; తాన్= తాను; తన్నుళ్ళే= తనస్వరూపమున; ఓర్= గొప్ప; పెరునీర్= మహాజలమును; తోత్తి= సృష్టించి; అతన్+ఉళ్= దానిలో; కణ్వళరుమ్= కనులు మూసికొని (పవళించి) యుండువాడును; వైకున్దన్= వైకుంఠవాసియు; వానోర్పెరుమాన్= నిత్యనిర్వాహకుడును; మామాయన్= గొప్ప ఆశ్చర్యభూతుడును అగు సర్వేశ్వరుడే; ఎమ్బెరుమాన్= మాకు స్వామి.

వివ:– జగత్తుకు సర్వకారణములు తానే యయి ఆబ్రహ్మస్తంబ పర్యంతము లీలావిభూతికి నాయకుడగు మాస్వామియొక్క సౌశీల్యమునకు తగినట్లు నేను సమస్త కైంకర్యములు చేసెదను.

5. మానేయ్ నోక్కి మడవాళై మార్పిల్ కొణ్డాయ్ మాతవా,
కూనే శిత్తైయ పుణ్డైవిల్ నిఱత్తిల్ తెఱిత్తాయ్ కోవిన్దా,
వానార్శోతి మణివణ్ణా మతుశూతా, నీయరుళాయ్, ఉన్
తేనే మలరు న్తిరుప్పాతమ్ శేరుమాఱు వినైయేనే.

టీక:– మాన్+ఏయ్= లేడిని బోలిన; మడమ్+వాళై= యువతియగు లక్ష్మీదేవిని; మార్పు+ఇల్= వక్షమున; కొణ్డాయ్= కలిగిన; మాతవా= ఓమాధవుడా; కూనే= గూను; శిత్తైయ= నశించునట్లు; ఉణ్డైవిల్= ఉండవంటి (గుండ్రని) విల్లుయొక్క; నిఱత్తిల్= విధముగా (ఉపమావాచకపదము); తెరిత్తాయ్= (కుబ్జను) నిలువుగా తీర్చిన; కోవిన్దా= ఓ గోవిందుడా; వాన్= ఆకసమున; ఆర్= నిండిన; శోతి= జ్యోతి గల; మణివణ్ణా= మణినీలవర్ణుడా; మతుశూతా= మధుసూదనహంత వగు శ్రీకృష్ణా; వినైయేన్= పాపినగు నేను; ఉన్= నీ; తేనే= తేనె వంటి మలరుమ్= వికసించిన; తిరు+పాతమ్= శ్రీపాదములను; శేరుమ్+ఆఱు= పొందునట్లు; నీ= నీవు; అరుళాయ్= అనుగ్రహింపుము.

వివ:– లక్ష్మీచరణద్వంద్వ పంకసంకలితోరస్కుడవై ఆశ్రితరక్షణార్థమై మానవావతార మెత్తినావు గదా స్వామీ! ఆశ్రితులదోషములను వారివిరోధులకు సంక్రమింపజేయు సామర్థ్యవంతుడా, పరితోవ్యాప్తమగు నిర్మలరమణీయదివ్యరూపము ధరించిన గోపాలుడవు నీవే గదా! నీపాద పద్మావాప్తినాకనుగ్రహింపుము.

విశే:– ఇట–

శ్లో॥ లక్ష్మీచరణలాక్షాంక సాక్షాత్ శ్రీవక్షవత్సనే,
క్షేమంకరాయ సర్వేషాం శ్రీరంగేశాయ మంగళమ్.

శ్రీచరణరేణువులను వక్షస్సీమను శిరసావహించినట్లుగా ధరించిన సర్వులకును క్షేమమునే కల్గించు శ్రీరంగానాథునకు మంగళాశాసనము– అను శ్లోకభావము సదానుసంధేయము గదా!

6. వినైయేన్ వినైతీర్ మరున్దానాయ్ విణ్ణోర్తలైవా కేశవా,
మనైశే రాయర్ కులముతలే మామాయనే మాతవా,
శినైయేయ్ తళైzయ మరామరఙ్గ ళేళుz మెయ్తాయ్ శిరీతరా,
ఇనైయా యినైయ పెయరినా యెన్ఱు నైవ నడియేనే.

టీక:– వినైయేన్= పాపినగు నాయొక్క; వినై= పాపములను; తీర్= తీర్చునట్టి; మరున్దు+ఆనాయ్= మందయినవాడా; విణ్ణోర్= నిత్యసూరులకు; తలైవా= నిర్వాహకుడా; కేశవా= బ్రహ్మరుద్రుల కాధారభూతుడా; మనై= ఇండ్లలో; శేర్= చేరి; ఆయర్= గొల్లలకు; కులమ్+ ముతలే= వంశకర్తయైనవాడా; మామాయనే= మహాశ్చర్యవ్యాపారయుక్తుడా; మాతవా= ఓశ్రియఃపతీ; శినై+ఏయ్= కొమ్మలతోచేరిన; తళైzయ= ఆకులు గల; మరామరఙ్గళ్+ఏళుzమ్= సాలవృక్షము లేడింటిని; ఎయ్తాయ్= (ఒక్కబాణముతో) ఏసిన (కొట్టిన) వాడా; శిరీతరా= (వీర) శ్రీని ధరించినవాడా; ఇనైయాయ్= ఇట్టి స్వభావము గలవాడా; ఇనైయ= ఇట్టి; పెయరినాయ్= పేరులు గలవాడా; ఎన్ఱు= అని (పలికి); అడియేన్= దాసుడ నైన నేను; నైవన్= ద్రవీభూతమనస్కుడనగుచున్నాను.

వివ:– మనపొత్తుకు విరోధులగు మాపాపములను పోగొట్టిన మహోదారుడా! ఆశ్రితులున్న చోటికి దిగి వచ్చి సర్వసులభుడవై వారు చెప్పిన పనులు చేయు శ్రియఃపతీ! నీస్వభావమును నీబహుసహస్ర సంఖ్యాకనామములను అనుసంధించి నామనస్సు కరిగిపోవుచున్నది.

విశే:– కేశవుడు అనుచో

శ్లో॥ "క ఇతి బ్రహ్మణో నామ ఈశోఽహం సర్వదేహినామ్,
ఆవాం తవాంగసంభూతౌ తస్మా త్కేశవనామవాన్"

" 'క' అనగా బ్రహ్మ, సర్వదేహధారులకు ఈశుడను నేను. మేమిద్దరము నీదేహసంభూతులము. కాననే నీవు కేశవుడవైనావు" అని ఒకప్పుడు ఈశ్వరుడు శ్రీమహావిష్ణువుతో విన్నవించెను గదా!

సహస్రనామానుసంధానఫలము నీశ్లోకము లిట్లు వాయెత్తి వాకొనుచున్నవి–

శ్లో॥ భక్తిమాన్ యస్సదోత్థాయ శుచి స్తద్గతమానసః,
సహస్రం వాసుదేవస్య నామ్నా మేతత్ ప్రకీర్తయేత్॥

శ్లో॥ యశః ప్రాప్నోతి విపులం యాతి ప్రాధాన్య మేవ చ,
అచలాం శ్రియ మాప్నోతి శ్రేయః ప్రాప్నోత్యనుత్తమమ్॥

ఉషఃకాలమున నిద్ర లేచి నిత్యము భక్తియుక్తుడై ఈవిష్ణుసహస్రనామస్తోత్రము కీర్తించినవాడు గొప్ప కీర్తిని, మంచి గణ్యతను, స్థిరమగు సంపదను, అను త్తమగతిని పొందును– అని భీష్మపితామహుడు విష్ణుసహస్రనామస్తోత్రాంతమున ఆనతిచ్చిన శ్లోకములు గదా యిని!

7. అడియేన్ శిఱియ ఞానత్తనఱితలార్కు మరియానై,
కడిశేర్ తణ్ణన్తుళాzయ్కణ్ణి పునైన్దాన్ తన్నై కణ్ణనై,
శెడియా రాక్కై యడియారై చ్చేర్తల్ తీర్క్కున్తిరుమాలై,
అడియేన్ కాణ్బా నలత్తువ నితనిల్ మిక్కో రయర్వుణ్డే.

టీక:– శిఱియాఞానత్తన్= అల్పజ్ఞానము గల; అడియేన్= దాసుడనైన నేను; అఱితలార్క్కుమ్= మిక్కిలి జ్ఞానవంతులకును; అరియానై= తెలిసికొన నశక్యుడును; కడి= పరిమళము; శేర్= చేరియున్న; తణ్= చల్లని; అమ్= సుందరమైన; తుళాzయ్కణ్ణి= తులసీమాలచే; పునైన్దాన్తన్నై= అలంకృతుడును; కిణ్ణనై= అతిసులభుడును; శెడి= (కర్మములను) చెట్లచే; ఆర్= నిండిన; ఆక్కై= శరీరసంబంధమును; శేర్త్తల్= చేరుటను; తీర్క్కుమ్= తీర్పు (పోగొట్టు) నట్టి; తిరుమాలై= శ్రియఃపతిని; అడియేన్= దాసుడను; కాణ్బాన్= చూచుటకు; అలత్తువన్= పలుకు (అలమటించు)చున్నాను; ఇతనిల్= ఇంతకంటె; మిక్కు= మించిన; ఓర్= ఒక; అయర్వు= అజ్ఞానము; ఉణ్డే= కలదా?

వివ:– అజ్ఞానినై నీచాతినీచుడ నైన నేను బ్రహ్మాదులకు గూడ వాచామగోచరుడయి, పరిమళత్తులసీమాలాంకృతుడై భక్తులకు సంసారబంధస్థితి మోక్షహేతువై, సర్వస్మాత్పరుడగు శ్రియఃపతిని (ఈనేత్రములతో) సేవింపనాశించుటకంటె మూర్ఖత మరేమి?

8. ఉణ్డాయులకేళ్z మున్నమే, యుమిళ్zన్దు మాయైయాల్ పుక్కు
ఉణ్డాయ్ వెణ్ణెయ్ శిఱుమనిశ రువలైయాక్కై నిలైయెయ్తి,
మణ్డాన్ శోర్న్ద తుణ్డేలుమ్ మనిశర్కాకుమ్ పీర్, శిఱితుమ్
అణ్డా వణ్ణ మణ్ణరైయ నెయ్యూణ్ మరున్దో మాయోనే.

టీక:– మాయోనే= ఆశ్చర్యావహుడా; మన్నమే= మునుపు; ఉలకు+ఏళ్z= ఏడు లోకములను; ఉణ్డాయ్= అరగించితివి; ఉమిళ్zన్దు= (ఆలోకములను) వెలికి గ్రక్కి; శిఱుమనిశర్= క్షుద్రమానవుల; ఉవలై= హేయములైన; ఆక్కై= శరీరములయొక్క; నిలై= స్థితిని; ఎయ్తి= పొంది; మాయైయాల్= కపటముచే; పుక్కు= ప్రవేశించి; వెణ్ణెయ్= వెన్నను; ఉణ్డాయ్= భుజించితివి; మనిశర్క్కు= మనుజులకు; ఆకుమ్= అయ్యెదు; వెణ్ణెయ్= వెన్నను; పీర్ శిఱితు= కొంచెము గూడ; అణ్డావణ్ణమ్= చేరునట్లు; ఊణ్= ఆరగించుట; మణ్తాన్= మన్ను; శోర్న్దతు+ఉణ్డేలుమ్= మిగిలియున్నను; మణ్= (ఆ)మన్ను; కరైయ= కరుగుటకు; మరున్దో= మందా (యేమి?)

వివ:– క్షుద్రమైన మనుష్యుడుగా నవతరించి గోకులమందలి వెన్ననునలుసంత గూడ మిగులకుండ నారగించితివి గదా! లోకములను ప్రళయకాలమున భుజించి తర్వాత వెలికి పంపునప్పుడు కడుపులో మిగిలియున్న మన్ను జీర్ణించుకొనుటకై ఆవెన్నను మందుగా భుజించితివా ఏమి?

విశే:– ఈమృదుక్షణసంఘటనకు విశ్వరూపప్రదర్శనను గూడజోడించిన పోతనామాత్యుని భక్తహృదయమును, కావ్యశిల్పకళాకుశలతను ఈపద్యములలో తిలకించి ఆనందపులకితుల మగుదుము గాక!

శ్రీకృష్ణుడు మన్ను తిన్నాడని తోడిబాలురు చెప్పగా యశోద యాతని కఠినముగా శిక్షింపబూనెను. అపుడా మాయలమారి ఇచ్చిన సమాధానము–

ప॥ అమ్మా!మన్ను దినంగ నేశిశువునో, యాఁకొంటినో, వెట్టినో,
నమ్మంజూడకు వీరిమాటలు; మదిన్ నన్నీవు గొట్టంగఁదా
రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు; కాదేనిన్ మదీయాస్యగం
ధమ్మాఘ్రాణము చేసి నావచనముల్ దప్పైన దండింపవే!

ఇట్లు పల్కి యాబాలుడు తననోరు తెరచి చూపగా నామె యందు–

ప॥ ఆలలితాంగి గనుంగొనె
బాలుని ముఖమందు జలధి, పర్వత, వన, భూ
గోళ, శిఖి, తరుణి, శశి, ది
క్పాలాదికరండ మైన బ్రహ్మాండంబున్.

అపుడామె ఆశ్చర్యవిహ్వలయై యిట్లు తలపోసెను–

ప॥ కలయో! వైష్ణవమాయయో! యితరసంకల్పార్థమో! సత్యమో!
తలఁపన్ నేరకయున్నదాననొ! యశోదాదేవిఁగానో! పర

స్థలమో బాలకుఁడెంత? యీతనిముఖస్థంబై యజాండంబు ప్ర
జ్వలమై యుండుట కేమి హేతువొ? మహాశ్చర్యంబు చింతింపఁగన్

ఇట్లు దిక్కు తోచక వెఱగు పడుచున్న యశోద సందిగ్ధావస్థను తొలగించుటకై యాబాలుడు వైష్ణవమాయను ప్రయోగించి యామెను యథాస్థితికి తెచ్చెను.

9. మాయో న్తీయ వలవలై ప్పెరుమా వఞ్జవ్పేయ్ వీయ,
త్తూయ కుళzవియాయ్ విడప్పా లముతా వముతు శెయ్తిట్ట
మాయన్, వానోర్ తనిత్తలైవన్ మలరాళ్ మైన్ద వెవ్వుయిర్కుమ్
తాయోన్, తమ్మా నెన్నమ్మా నమ్మామూర్తియై చ్చార్న్దే,

టీక:– తీయ= దురభిప్రాయముతో; అలవలై= పిలచుచు; పెరు= అమితమై; మా= గొప్ప; వఞ్జమ్= వంచన గల; పేయ్= రక్కసి(పూతన); వీయ= చచ్చునట్లు; తూయ= నిర్దుష్టమగు. కుళzవియాయ్= బిడ్డయై; విడమ్+పాల్= విషము గలసిన పాలను; ఆముతు+ఆయ్= అమృతము వలె, అముతుశెయ్తిట్ట= ఆరగించిన; మాయన్= ఆశ్చర్యస్వభావుడై; వానోర్= నిత్యసూరులకు; తని+తలైవన్= అధినాయకుడై; మలర్+ఆళ్= కమల (వాసిసి) స్త్రీ (లక్ష్మీదేవి)కి; మైన్దన్= వల్లభుడై, ఎ+ఉయిర్క్కుమ్= సకలజీవులకును; తాయోన్= తల్లివంటివాడై; తమ్మాన్= తనకు తానే స్వామియై; ఎన్నమ్మాన్= మాకును స్వామియై యొప్పారు, అమ్మామూర్తియై= దివ్యదేహదారియగు సర్వేశ్వరుని; శార్న్దు= చేరినచో; మాయోమ్= చెడిపోము.

వివ:– కంసుని పంపున కపటవేషము దాల్చి కృష్ణుని మాయోపాయమున చంపవచ్చిన పూతన "రారా, తండ్రీ" అని పిలచి ఆపసికూనకు తనస్తన్యము నిచ్చెను. ఇది యెరిగి దాని పాలతోపాటు దాని ప్రాణము గూడ నొక్క గ్రుక్కలో పీల్చివైచిన ఆసకలలోకేశ్వరు నాశ్రయించినచో మనకు లోప మనునదే కలుగదు సుడీ!

10. శార్న్ద విరు వల్ విన్నై కళుమ్ శతిర్త్తుమాయ ప్పత్తరుత్తు,
త్తీర్న్దుతన్బాల్ మనమ్ వైక్కు త్తిరుత్తి వీడు తిరుత్తువాన్,
ఆర్న్ద ఞానచ్చుడ రాకి యకల జ్కీళ్zమే లళవిఱన్దు,
నేర్న్ద వురువా యరువాకు మిపత్తి నుయిరామ్ నెడుమాలే.

టీక:– ఆర్న్ద= సంపూర్ణమైన; ఞానమ్+శుడర్+ఆకి= జ్ఞాన ప్రకాశమూర్తియై; అకలుమ్= చుట్టు ప్రక్కలందును; కీళ్z= క్రిందను; మేల్= పైనను (ఉన్న); అళవు+ఇఱన్దు= సంఖ్యలేని; నేర్న్ద= (అతి) సూక్ష్మమగు; ఉరువు+ఆయ్+అరవు+ ఆకుమ్= చిత్తు ఆచిత్తు వేతనము; ప్రకృతి) లును; ఇవత్తు= వీనికి; ఉయిర్+ఆమ్= అంతరాత్మయు నగు; నెడుమాల్= సర్వేశ్వరుడు; శార్న్ద= (నాతో) చేరిన; ఇరు= (పుణ్యపాపరూపము లగు) రెండు; వల్= క్రూరమగు; వినైకళ్= కర్మములను; శతిర్త్తు= పోగొట్టి; మాయామ్= అజ్ఞానముచే గలిగిన; పత్తు= సంసారసంబంధమును; అఱత్తు= ఛేదించి; తీర్న్దు= కృతకృత్యుడై; తన్పాల్= తనయందు; మనమ్= మనస్సును; వైక్క= ఉంచునట్లు; తిరుత్తి= బాగుచేసి; వీడు= మోక్షపదవిని (గూడ) తిరుత్తువాన్= బాగు చేయ బూనుకొన్నాడు.

వివ:– సమస్తచేతనాచేతనముల కంతరాత్మయై స్వయంప్రకాశుడగు సర్వేశ్వరుడు నానీచగుణములదెన దృష్టి యిడకుండ తన సంశ్లేషవిరోధులగు నాపాపములను పోగొట్టినాడు. ఆపాపములచే వచ్చిన సంసారము వదలించి తనయందు ప్రాపకబుద్ధిని కల్గించి నాకొఱకై మోక్షపదవిని బాగుచేయుచున్నాడు.

***11. మాలేమాయప్పెరుమానే మామాయనే యెన్ఱెన్ఱు,**
మాలే యేఱి మాలరుళాల్ మన్ను కురుకూర్చ్చడకోపన్,
పాలేయ్ తమిళz రిశైకారర్ పత్తర్ పరవు మాయిరత్తిన్,
పాలే పట్ట వివై పత్తుమ్ వల్లా ర్కిల్లై పరివతే.

టీక:– మలే= సర్వాధికుడా; మాయన్+పెరుమానే= ఆశ్చర్యగుణాకరుడవైన స్వామీ; మామాయనే= మహాశ్చర్యస్వభావుడా; ఎన్ఱు+ఎన్ఱు= అని పలికి; మాలే+ఏఱి= భ్రమను చెంది; మాల్= సర్వేశ్వరుని యొక్క; అరుళాల్= దయచే; మన్ను= స్వస్థచిత్తుడై చేరి; కురుకూర్= కురుకావాసి యగు; శడకోపన్= శఠకోపులు; పాల్+ఏయ్= పాలవలె భోగ్యమైన; తమిళzర్= ద్రావిడభాషాకోవిదులును; ఇశైకారర్= గానవిద్యాప్రవీణులును;

వత్తర్= భక్తులును; పరవుమ్= కొనియాడెడు; ఆయిరత్తిన్పాలేపట్ట= వేయిపాశురములకు లోబడిన; ఇవైపత్తుమ్= ఈపది పాశురములను; వల్లార్క్కు= అభ్యసించినవారికి; పరివతు= క్లేశము; ఇల్లై= లేదు.

వివ:– శ్రియఃపతియొక్క వాత్సల్యసౌశీల్యాదిగుణములను, అత్యాశ్చర్యకర దివ్యచేష్టలను అనుభవించి పరవశులైన నమ్మాళ్వారుల భవ్యవాక్సుధాప్రవాహ మీదివ్యప్రబంధము. ద్రావిడభాషాపండితులగు సంగీత సాహిత్యవిశారదులు కొనియాడెడి యాగ్రంథమందలి ఈపది పాశురములు ననుసంధించువారు భగవద్విశ్లేషము నెప్పుడును చెందురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

(ఆళ్వారుల శ్రీచరణములే శరణము)
(మణవాళమహాముని శ్రీచరణములే శరణము)

ఆరవ దశకము

పరివతి లీశనై ప్పాడి

అవ:- పరిత్వసౌలభ్యసౌశీల్యాదులగు ఉత్తమోత్తమ గుణములతో నొప్పారియుండియు గూడ శ్రియఃపతి ఆశ్రితపక్షపాతి యయినందున సర్వులకును సులభమాశ్రయణీయుడు అనుచున్నారు-

*** 1. పరివతి లీశనై ప్పాడి,**
విరివతు మేవ లుఱువీర్,
పిరివకై యిన్ఱి నన్నీర్తూయ్,
పురివతువుమ్ పుకై పూవే.

టీక:- పరివతు+ఇల్= క్లేశము లేని; ఈశనై= ఆసర్వేశ్వరుని; పాడి= మంగళాశాసనము చేసి; విరివతు= స్వరూపవికాసమును; మేవల్= పొందుటయందు; ఉఱువీర్= అపేక్షగల భక్తులారా! పిరివకై+ఇన్ఱి= (ఆస్వామిని) ఎడబాయుట లేక (సదా); నల్+నీర్= పరిశుద్ధజలమును; తూయ్= సమర్పించి; పురివతువుమ్= (తర్వాత) సమర్పింపవలసినవి; పుకై= దూపమును; పూవే= పుష్పములును.

వివ:- ఓభక్తులారా! దుఃఖాదు లంటని అమలుడగు సర్వేశ్వరునకు మంగళాశాసనము చేయుచు మోక్షేచ్ఛ గలిగి భక్తితో చేతికి దొరకిన పుష్పము; ధూపము; దీపము; జలము తెచ్చి వానికే ప్రేమతో సమర్పింపుడు. ఇంత తక్కువ వస్తువు నాకర్పించినారే యని చూడక కేవలము మనభక్తినే గొప్పగా తలచి సర్వేశ్వరుడు మన కైంకర్యమును వాత్సల్యముతో నంగీకరించును.

విశే:- ఈప్రకరణమునకు సరిపడు నుద్ధరణము లివి-

శ్లో॥ "పత్రం పుష్పం ఫలం తోయం యోమే భక్త్యాప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః."

భక్తితో నర్పించిన పత్రము, పుష్పము, ఫలము, జలము మున్నగు వానిని నేను ప్రీతితో స్వీకరింతును.

శ్లో॥ "అన్య త్పూర్ణా దపాం కుంభా దన్యత్పాదావనేజనాత్,
అన్య త్కుశలసంప్రశ్నాత్ నచేచ్ఛతి జనార్దనః"

జలపూర్ణ కుంభముతో నభిషేకించుట-కుశలప్రశ్నచేయుట-కంటె జనార్దనుడు భక్తులనుండి యేమియు నపేక్షింపడు.

ఈసందర్భమున అడవిలో యజ్ఞము చేయుచున్న మునీశ్వరుల వద్దకు వారి భార్యలాహారము కొనిపోవుచుండగా దారిలో కనిపించి బాలకృష్ణుడు వారు యజ్ఞార్థము కొనిపోవుచున్న ఆపదార్థములను తానారగించుట, ఈసంగతి విని యజ్ఞభోక్తయగు సర్వేశ్వరుడు తమకు కనిపింపకపోయెనే యని వారిభర్తలు విచారించుట యను ఉదంతము గూడ స్మరణీయము.

2. మతువార్ తణ్ణన్తుళాzయాన్,
ముతు వేతముతల్వనుక్కు,
ఎతువే తెన్పణి యెన్నా
తతువే యోట్చెయ్యు మీడే.

టీక:- మతువు+ఆర్= (తేనె)నిండిన; తణ్= చల్లని; అమ్= అందమైన; తుళాzయాన్= తిరుతుళాయ్‌మాల గల; ముతు= అనాదియైన; వేతుమ్= వేదములయందు; ముతల్వనుక్కు= ప్రతిపాద్యుడగు సర్వేశ్వరునకు; ఎతు= (తగిన కైంకర్యము)ఏది; ఎన్= నేను; పణి= (చేయదగిన) పని(కైంకర్యము); ఎతు= ఏది; ఎన్నాతు= అని తలపకుండ; అతువే= దాని నాశించుటయే; ఆళ్+శెయ్యుమ్= కైంకర్యము చేయుటకు; ఈడు= తగినది.

వివ:- సర్వవేదప్రతిపాద్యుడును పరత్వసూచకతులసీమాలాలంకృతుడును నగు సర్వేశ్వరునికి సేవ చేయదగిన గుణములు నాకు లేవని విచారింపకుడు. కైంకర్యాసక్తియే మన కాయోగ్యత కలిగించును సుడీ!

3. ఈడు మెడుప్పుమి లీశన్,
మాడు విడా తెన్మననే,
పాడు మెన్నా పవన్పాడల్,
ఆడు మెనజ్గ మణజ్గే.

టీక:– ఈడుమ్= (పక్షపాతముచే దుష్టులను) వదలుటయును; ఏడుప్పుమ్= (శిష్టులను) స్వీకరించుటయును; ఇల్= లేని; ఈశన్= శ్రియఃపతియొక్క; మాడు= పక్కను; ఎన్+మనన్= నామనస్సు; విడాతు= విడువదు; ఎన్+నా నానాలుక; అవన్+పాడల్= వాని స్తోత్రములను; పాడుమ్= పాడును; ఎన్= నా; అజ్గమ్= శరీరము; అణజ్గు= (దయ్యము పట్టినట్లు) పరవశమై; ఆడుమ్= (నాట్యము) ఆడును.

వివ:– తనసేవ చేయగోరు భక్తులు దుర్గుణములు లెక్కింపక సర్వులకును తన కైంకర్యశ్రీ నిచ్చెడి సర్వేశ్వరునకు, నా మనో వాక్కాయము లితరము మరచి కైంకర్యము చేయును.

4. అణ జ్గెన వాడు మెనజ్గమ్
వణజ్గి వళిz పడు మీశన్,
పిణజ్గి యమరర్ పితత్తుమ్,
కుణ జ్కెళుz కొళ్కై యినానే.

టీక:– అమరర్= నిత్యసూరులు; పిణజ్గి= వివాదపడి; పితత్తుమ్= చెప్పుచున్న; కెళుz= గుణసమృద్ధికి; కొళ్కైయినాన్= పాత్రమైన; ఈశన్= సర్వేశుని; అణజ్గు+ఎన= పిశాచము వలె; ఆడుమ్= నృత్యము చేయు; ఎన్+ఆజ్గమ్= నాదేహము; వణజ్గి= నమస్కరించి వళిzపడుమ్= అనుసరించును.

వివ:– నిత్యసూరులు వివాద మాడుకొనుచు స్తుతించుచున్న గుణసమృద్ధి గల సర్వేశ్వరుని నాశరీరము పరవశమై యాశ్రయించును.

5. కొళ్కై కొళామై యిలాతాన్,
ఎళ్కలి రాక మిలాతాన్,
విళ్కై విళ్ళామై విరుమ్బి,
ఉళ్కలన్దా ర్కోరముతే.

టీక:– కొళ్కై= స్వీకరించుటయు; కొళామై= స్వీకరింపకుండుటయు; ఇలాతాన్= లేనివాడును; ఎళ్కల్= ఉపేక్షయు; ఇరాకమ్= రాగమును; ఇలాతాన్= లేనివాడును అగు శ్రియఃపతి (చేతనుల యొక్క) విళ్కై= విడుచుటయు (ఎడబాయుటయు); విళ్ళామై= చేరియుండుటయు; విరుమ్బి= చూచి; ఉళ్కలన్దార్క్కు= తనలో చేరినవారికి; ఓర్= ఒక; అముతే= అమృతము వంటివాడు (అగును).

వివ:– గుణవంతులను ప్రీతితో చూచి గుణహీనుల నుపేక్షింపడు సర్వేశ్వరుడు. ఏమాత్ర మాశపడినను అందరకు తన కైంకర్యము చేయుట కవకాశము కల్గించును. ఇట్టివా డైయుండియు వేరు కోరికలతో తన్నా శ్రయించువారికి గూడ నాయాకోరికలను తీర్చును. మోక్షార్థులకు మాత్రమే తనయంతరంగకైంకర్య మనుగ్రహించును.

విశే:– ఈభావమున కీశ్లోక ముపష్టంభకము:–

శ్లో॥ "ఐహలౌకిక మైశ్వర్యం స్వర్గాద్యం పారలౌకికమ్,
కైవల్యం భగవంతం చమంత్రోఽయం సాధయిష్యతి."

ఈభగవన్మంత్రము ఇహలోకసుఖాదులను పరలోకసుఖాదులను సమకూర్చుట మాత్రమే గాక కైవల్యమును–అంతయేల–సాక్షాత్తుగ భగవంతుని సైతము–సాధించి యిచ్చును. అతని మంత్రమునకే యింత మహిమ యుండగా నాతనిమాట వేరు చెప్పనేల?

6. అముత మమరర్గ ట్కీన్ద,
నిమిర్ శుడ రాళిz నెడుమాల్,

అముతిలు మాత్త వినియన్,
నిమిర్ తిరై నీళ్కడ లానే.

టీక:– అమరర్కట్కు= దేవతలకు; అముతమ్= అమృతమును; ఈన్ద= ఇచ్చినవాడై; నిమిర్= పెరుగుచున్న; శుడర్= తేజస్సుగల; ఆళిz= చక్రము గలిగి; నిమిర్= ఎగురుచున్న; తిరై= నీటితెరలు (అలలు) గల; నీళ్= విశాలమగు; కడలాన్= సాగరశాయి యగు; నెడుమాల్= సర్వేశ్వరుడు; అముతిల్= అమృతముకంటె; ఆత్త+ఇనియన్= మిక్కిలి ప్రియుడు.

వివ:– తేజస్వంత మగు సుదర్శనము తాల్చి క్షీరసాగరశయనుడై మిక్కిలి భోగ్యుడై బ్రహ్మానందప్రదుడగు సర్వేశ్వరుని మోక్షము వదలి క్షుద్రమగు అమృతము యాచించిన యింద్రాదుల దౌర్భాగ్య మెట్టిదో గదా!

7. నీళ్ కడల్ శూళిzలఙ్గైక్కోన్,
తోళ్కళ్ తలై తుణి శెయ్తాన్
తాళ్కళ్, తలైయి ల్వణఙ్గి,
నాళ్ కడలైక్కళిzమినే

టీక:– నీళ్= పొడవగు; కడల్= సముద్రముచే, శూళ్= చుట్టబడిన; ఇలఙ్గై= లంకకు; కోన్= ప్రభు వగురావణుని; తోళ్కళ్= భుజములను; తలై= శిరస్సులను; తుణిశెయ్తాన్= త్రుంచిన దశరథరాజ కుమారునియొక్క; తాళ్కళ్= శ్రీచరణములను; తలైయిల్= శిరములతో; వణఙ్గి= వంగి (నమస్కరించి); నాళ్కడలై= కాల (మనెడు) సముద్రమును; కళిzమిన్= కడవుడు (దాటుడు).

వివ:– విశాలసాగర మేఖలాపలయిత యగు లంకాపురికి ప్రభువగు రావణునిభుజములను శిరస్సులను త్రెంచిన శ్రీరామచంద్రుని శ్రీచరణములను శిరస్సులతో నమస్కరించి కాలమను మహాసాగరము నుత్తరింపుడు.

8. కళిzమిన్తొణ్డీర్కళ్ కళిzత్తు
త్తొళుzమి, నవనైత్తొళుతాల్,
వళిzనిన్ఱ వల్వినై మాళిzనై మాళ్విత్తు,
అళిzవిన్ఱి యాక్క న్తరుమే.

టీక:– తొణ్డీర్కళ్= ఓభాగవతులారా! కళిzమిన్= సంసారేచ్ఛవదలుడు; కళిzత్తు= వదిలి; అవనై= ఆశ్రియఃపతిని; తొళుzమిన్= ఆశ్రయింపుడు; తొళుzతాల్= ఆశ్రయించినచో; వళిz= (మోక్ష) మార్గమున; నిన్ఱ= (అడ్డముగా) నిలచిన; వల్= క్రూరమైన; వినై= పాపములను; మాళ్విత్తు= పోగొట్టి; అళిzవు+ఇన్ఱి= నాశము లేని; ఆక్కమ్= మోక్ష సంపదను; తరుమ్= ఇచ్చును.

వివ:– ఓభక్తులారా! మీరు సంసారమం దాశ వదలి సర్వేశ్వరు నాశ్రయించినచో ఆతడే మోక్ష విరోధులగు మీపాపములు పటాపంచలు చేసి నిత్యకైంకర్యము నిచ్చును.

9. తరుమ వరుమ్బయ నాయ
తిరుమకళార్ తని క్కేళ్వన్,
పెరుమై యుడైయ పిరానార్,
ఇరుమై వినై కడివారే.

టీక:– తరుమమ్= ధర్మములకు; ఆరుమ్+పయన్+ఆయ= గొప్పఫలమైన; తిరుమకళార్= లక్ష్మీదేవికి; తని+కేళ్వన్= అద్వితీయనాయకుడై; పెరుమై+ఉడైయ= ఆధిక్యము గల; పిరానార్= సర్వేశ్వరుడు; ఇరుమై= ఇరు తెగల; వినై= కర్మలను; పడివార్= పోగొట్టును.

వివ:– శ్రియఃపతియై సర్వోత్కృష్టుడైన లక్ష్మీసహితుడుగా నుండియే పాపపరిహారము చేసి మనకు మోక్ష మిచ్చును.

10. కడివార్ తీయ వినైకళ్,
నొడియారు మళవై క్కణ్,
కొడియా వడు పుళ్ళయర్త,
వడివార్ మాతవనారే.

టీక:– అడు= (విరోధులను)నశింపజేయు; పుళ్= గరుత్మంతుని; కొడియా= ధ్వజముగా; ఉయర్త్త= ఎత్తిన; వడివు+ఆర్= సుందరవిగ్రహము గల; మాతవనార్= శ్రియఃపతి; తీయ= (మన) చెడ్డ; వినైకళ్= పాపములను; నొడి= ఒక్కక్షణము; ఆరుమ్+అళవైక్కణ్= నిండులోపలనే; కడివార్= పోగొట్టుదురు.

వివ:– తనశ్రితరక్షాదీక్ష ప్రసిద్ధమగు నట్లు గరుడధ్వజ మెత్తిన మాధవుడు భక్తుల పాపాగ్నిని ఒక్కక్షణముననే చల్లార్చును.

*** 11. మాతవన్పాల్ శడకోపన్,**
తీతవ మిన్ఱి యురైత్త,
ఏతమి లాయిర త్తిప్పత్తు,
ఓతవల్లార్ పిఱవారే.

టీక:– శడకోపన్= నమ్మాళ్వారులు; మాతవన్పాల్= శ్రియఃపతి విషయమున; తీతు= (ఆశ్రితదోషముల నెన్నుట యను) దోషమును; అవమ్= (ఆశ్రితుల నుపేక్షించుట యను) తప్పును; ఇన్ఱి= లేకుండ; ఉరైత్త= పల్కిన; ఏతమ్+ఇల్= నిర్దుష్టముగు; ఆయిరత్తు= వెయ్యి పాశురములును; ఓతవల్లార్= అధ్యయనము చేయువారు. పిఱవార్= సంసారమున జన్మింపరు.

వివ:– సర్వేశ్వరుడు శ్రియఃపతి; కాననే తన ఆశ్రితులను దోషములు కారణముగా ఉపేక్షింపడు. ఈమహాగుణప్రతిపాదక మగు నీపది పాశురముల పఠించువారు సంసారమున జన్మింపరు.

ఇట నొక కవివర్యుని సూక్తి–

ప॥ "ఎన్నడియా రతుశెయ్యా
రన్న విధంబుగను దెల్పి యాశ్రితు డగు నా
కున్నను దోషమ్ములు, హరి
మన్నించెడి రీతి జేయుమా శ్రీగోదా!"

–శ్రీగోదాత్రింశన్మాల

–ప్రకరణోచితము కాక మానదు గదా!

ఆళ్వార్ తిరువడికళే శరణమ్.
జీయర్ తిరువడికళే శరణమ్.

ఏడవ దశకము

పిఱవిత్తుయ రఱ

అవ:– సర్వేశ్వరసమాశ్రయణ మత్యంతసుఖావహమనుచున్నారు కవి–

*** 1. పిఱవిత్తుయ రఱ ఞానత్తుళ్ నిన్ఱు,**
తుఱవిచ్చుడ ర్విళక్కమ్ తలైప్పెయ్‌వార్,
అఱవనై యాళిzప్పడై యన్దణనై,
మఱవియై యిన్ఱి మనత్తు వైప్పారే.

టీక:– పిఱవి+తుయర్= జన్మ మొదలగు దుఃఖములు; అఱ= పోవుటకు; ఞానత్తుళ్= ఆత్మసాక్షాత్కారమున; నిన్ఱు= నిలచి; తుఱవి= (ప్రకృతిసంబంధము) వదలి; శుడర్= తేసస్స్వరూపమగు ఆత్మయొక్క; విళక్కమ్= అవిర్భావమును; తలై+పెయ్‌వార్= పొందువారు (కైవల్యార్థులు); అరవనై= ధార్మికుడై; ఆళిz+పడై= చక్రమును ఆయుధము గల; అన్దణనై= పరమపవిత్రుడగు సర్వేశ్వరుని; మఱవియై+ఇన్ఱి= మరపు లేక; మనైత్తువైప్పార్= ధ్యానింతురు (అట్టివారును శ్రియః పతినే ధ్యానించిన మంచిది).

వివ:– జన్మజరామరణాది సాంసారికదుఃఖనిర్ముక్తులై తేజోరూపమైన ఆత్మానుభవరూపకైవల్య మాశించిన కైవల్యార్థులు గూడ పరమపవిత్రుడైన శ్రియః పతి నాశ్రయించినచో మేలు ఫలము నందగలరు.

విశే:– ఇట నీ 'తిరుప్పల్లాణ్డు'పాశురార్థము ప్రసంగోచితము–

పా॥ ఏడునిలత్తిల్ ఎడువతన్ మున్నమ్ వన్దు ఎఙ్గళ్ కుళాzమ్ పుకున్దు
కూడు మనముడైయార్‌కళ్ వరమ్బొళిzవన్దొల్లై క్కూడుమినో
నాడు నకరముమ్ నన్గరియ నమో నారాయణాయ వెన్ఱు
పాడు మనముడై ప్పత్త రుళ్ళీర్ వన్దు పల్లాణ్డు కూరుమినే.

ఓకైవల్యార్థులారా! మీరుదేహము వదలక ముందే ఆలోచించి నిర్ణయించుకొనుడు, మీఆత్మానుభవము వదలి అందరకు చక్కగ తెలియునట్లు వచ్చి మాగోష్ఠిలో కలసి పొండు. నారాయణమంత్రోచ్చారణకు మీమనస్సంగీకరించుచో వెంటనే వచ్చి మాతో కలసి మాస్వామికి మంగళ గీత మాలాపించి ధన్యులు కండు

విశే:– పరమపవిత్రుడు అనుచో–

శ్లో॥ "పవిత్రాణాం పవిత్రం యోమంగళానాంచ మంగళమ్,
దైవతం దేవతానాం చ భూతానాం యోఽవ్యయఃపితా"

– అను విష్ణుసహస్రనామస్తోత్రం శ్లోకభావము మననీయము. పవిత్ర వస్తువులలో పవిత్ర మాశ్రీమహావిష్ణువు; మంగళముల కెల్ల మంగళము; దేవతలకు దైవతము; సమస్తభూతజాతమునకు ఆదిపిత. అట్టి శ్రీమహావిష్ణువును అనేకసహస్రనామములతో కీర్తించి ధన్యులు కండు.

2. వైప్పా మరున్దా మడియరై, వల్వినై
తుప్పా మ్బులనైన్దుమ్ తుఞ్జక్కొడా నవన్,
ఎప్పా లెవర్కుమ్ నలత్తా లుయర్ న్దుయర్న్దు,
అప్పా లవ నెఙ్గ ళాయర్ కొళుzన్దే.

టీక:– ఎప్పాల్= సర్వలోకములందలి; యవర్‌క్కుమ్= బ్రహ్మాదిసర్వచేతనులకంటె; నలత్తాల్= ఆనందముచే; ఉయర్న్దు+ఉయర్న్దు= మిక్కిలి అతిశయించి; అప్పాలవన్= వాఙ్మనస్సుల కగోచరుడును; ఎఙ్గళ్= మాకును; ఆయర్= గోపకులకును; కొళుzన్దు= చిగురువంటివాడు (నిర్వాహకుడు)ను; వల్= క్రూరమైన; వినై= (పాప) కర్మ (లకు కారణమైన); తుప్పామ్= బలిష్ఠమైన; పులన్+ఐన్దుమ్= పంచేంద్రియములచే; అడియార్= దాసులకు; తుఞ్జ+కొడాన్= దుఃఖించునట్లు చేయని

వాడును అగు; అవన్= ఆసర్వేశ్వరుడు; వైప్పామ్= నిధివలె పురుషార్థమగును; మరున్దామ్= మందు అగును.

వివ:– ఆనందాదికల్యాణగుణసంపన్నతచే బ్రహ్మాదుల నతిశయించి అవాఙ్మనోగోచరు డగు శ్రియఃపతి తనవారికి పంచేంద్రియములచే కలిగెడు పాపములను నిర్మూలించి సకలపురుషార్థముల నిచ్చును.

విశే:– ఆనందమే పరబ్రహ్మస్వరూప మనుట కీక్రింది శ్రుతివాక్యములు గమనింతము–

శు॥ "ఆనన్దోబ్రహ్మేతివ్యజానాత్, ఆనందా ద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే;
ఆనందేన జాతాని జీవన్తి; ఆనన్దం ప్రయం త్యభిసంవిశ న్తీతి"

ఆనందమే పరబ్రహ్మ, ఆనందమువలననే ఈభూతజాతము జన్మించును. జాతమైన ఆ భూతజాల మంతయు ఆనందముచేతనే జీవించును. ఆనందముననే అంత మగును.

3. ఆయర్ కొళుzన్దా యవరా ఱ్పుడై యుణ్ణుమ్,
మాయప్పిరానై యెన్మాణిక్కచ్చోతియై,
తూయ వముతై ప్పరుకి, యెన్
మాయప్పిఱవి మాయప్పిఱవి మయ ర్వఱుత్తేనే.

టీక:– ఆయర్= గొల్లలకు; కొళుzన్దాయ్= ప్రధానుడై; అవరాల్= ఆగొల్లలచే; పుడై+ఉణ్ణుమ్= దెబ్బలు తినెడు (పుడై= పొడ?); మాయమ్+పిరానై= ఆశ్చర్యకరుడైన స్వామియైన; ఎన్మాణిక్కమ్+శోతియై= నాకొరకై ఇంద్రనీలమణివలె ప్రకాశించుచున్న కాంతితో నొప్పారిన; తూయ+అముతై= పరిశుద్ధ మగు అమృతమువంటి శ్రియః పతిని; పరుకి+పరుకి= నిరంతరముగా అనుభవించి ఎన్= నాయొక్క; మాయమ్=

ప్రకృతిసంబంధమగు; పిఱవి= జన్మచే కలిగిన; మయర్వు= అజ్ఞానమును; అఱుత్తేన్= ఛేదించితిని.

వివ:– భక్తపరాధీనతచే గోకులమున నవతరించి నవనీత చోరుడై దెబ్బలు తినెడు సౌశీల్యవంతుడును అపూర్వసౌందర్య నిధానమును అగు శ్రియఃపతియొక్క దివ్యమంగళవిగ్రహ కల్యాణగుణ పరంపను నిరంతరానుభవముచేయుటచే నాయజ్ఞాన మంతయు నిర్మూలనమైనది.

4. మయ ర్వఱ వెన్మనత్తే మన్నినాన్దన్నై,
ఉయ ర్విన్నైయే తరు మొణ్శుడర్క ళ్తైయై,
అయ ర్విలమరర్క ళాతిక్కొళుzన్దై, యెన్,
ఇఱై విన్నై యెన్శొల్లి యాన్ విడువేనో.

టీక:– మయర్వు= (నా)అజ్ఞానము; అఱ= నశించినట్లు; ఎన్మనత్తే= నామదిని; మన్నినాన్తనై= అమరియుండువాడును; ఉయర్+విన్నై= (నాకు) జ్ఞానభక్త్యాదులను; తరుమ్= ఇచ్చువాడును; ఒణ్= విలక్షణమగు; శుడర్కళ్తైయై= తేజోరాశిరూపుడును; అయర్వు= మరపు; ఇల్= లేని; అమరర్కిళ్= నిత్యసూరులకు; అతి+కొళుzన్దై= ఆది కారణమును; ఎన్+ఇఱై విన్నై= నన్ను వశ్యునిగా చేసికొన్నవాడును అగు సర్వేశ్వరుని; యాన్= నేను; ఎన్ శొల్లి= ఏమి పల్కి; విడువేన్= విడువగలను.

వివ:– ఆసర్వేశ్వరుడు నాయజ్ఞానము పోవునట్లు నామనస్సున నిత్య నివాసము చేయుచున్నాడు, తననిత్యోజ్జ్వల కల్యాణగుణ స్వరూపాదులు చక్కగ తెలియునట్లు నాకు భక్తిచింతారత్నము ననుగ్రహించినాడు. నిత్యసూరులతో కలసిమెలసియున్నట్లుగనే నన్ను గూడ వెన్నంటియున్నాడు నిర్మలుడు నిర్వికల్పుడు నగునిట్టి శ్రీమన్నారాయణుని నేనేమి దోషము నారోపించి వదలిపెట్టి యుండగలను!

5. విడువేనో వెన్విళక్కై యెన్నావియై,
నడువేవ న్దుయ్యక్కొళ్కిన్ఱ నాతనై,

తొడువే శెయ్ తిళవాయ్చ్చియర్ కణ్ణినుళ్,
విడువే శెయ్తు విళిzక్కు మ్బిరానైయే.

టీక:– ఎన్‌విళక్కై= నాదీపమువంటివాడును; ఎన్+ఆవియై= నా ప్రాణమును; నడువే= నడుమ; వన్దు= వచ్చి; ఎన్నై= నన్ను; ఉయ్య+కొళ్‌కిన్ఱ= ఉజ్జీవింపచేయుచున్న; నాతనై= నాథుడును; తొడువే= కపట (వ్యాపార)ములను; శెయ్‌తు= చేసి; ఇళమ్+ఆయ్చ్చియర్= లేత గొల్లపడుచుల; కణ్ణిన్+ఉళ్= నేత్రములలో; విడువేశెయ్‌తు= విడిచి (తాను కనుపించి); విళిzక్కుమ్= (వారిని)కటాక్షించుచున్న; పిరానై= ఉపకారకుడగు సర్వేశ్వరుని; విడువేనో= నేను విడువగలనా!

వివ:– గోకులమున గోపకుల కంటబడక గోపికలకు మాత్రమే గోచరుడై నవనీతచౌర్యము మొదలగు దుడుకు పనులతో వారిని కటాక్షించినవాడు గదా సర్వేశ్వరుడు, అన్యమనస్కుడనైనప్పుడు నా మనస్సున జొచ్చి యజ్ఞానముతోపాటు నాయహంకారాదులు గూడ తొలగించిన నానాథుని నేనెట్లు వదలగలను!

విశే:– అంతగా తమతో కలసిపోయిన యాగోపీజనవల్లభునితో నొక గోపయువతి తన హృదయావేదన నిట్లు వెళ్ళబోసికొనుచున్నది–

ప॥ సిరికి నుదారచిహ్నములు సేయు భవచ్చరణారవిందముల్
సరసిజనేత్ర! మాతపముసంపదఁజేరితి మెట్టకేలకున్,
మరలఁగ లేము; మామగలమాట నొల్లము; పద్మగంధముల్
మరఁగిన తేటు లన్యకుసుమంబులచెంతకుఁజేరనేర్చునే!
– ఆంధ్రమహాభాగవతము

6. పిరాన్ పెరునిల జ్కీణ్ణవన్, పిన్నుమ్
విరాయ్ మలర్‌త్తుళాzయ్ వేయ్న్ద ముడియన్,
మరామర మెయ్‌త మాయవన్, ఎన్నుళ్
ఇరా నెనిట్పిన్నై యానొట్టువేనో.

టీక:– పిరాన్= ఉపకారకుడై; పెరునిలమ్= గొప్పభూమిని; కీణ్ణవన్= విడదీసినవాడును; పిన్నుమ్= గుచ్చిన; విరాయ్= పరిమళము గల; మలర్= వికసించిన; తుళా(జా)య్= తిరుత్తుళాయి(తులసి)చేత; వేయ్న్ద= చుట్టబడిన; ముడియన్= శ్రీకిరీటము గలవాడును; మరామరమ్= సాలవృక్షములను; ఎయ్‌త= పడగొట్టిన; మాయవన్= ఆశ్చర్యభూతుడు నగు స్వామి; ఎన్= నా; ఉళ్= మనస్సును; ఇరాన్+ఎనిల్= ఉండను అన్నచో; యాన్= నేను; ఒట్టువేనో= ఒప్పుకొందునా?

వివ:– ఆదివరాహమై మహాప్రళయమున అండభిత్తికి అంటుకొనియున్న గొప్పభూమిని విడదీసినవాడును; శ్రీరామావతారమున సప్తసాలవృక్షముల నొక్క బాణముతో పడగొట్టినవాడును సుమా శ్రియఃపతి! తులసీమాలా పరివేష్టితకిరీటము గలిగి దివ్యమంగళవిగ్రహమున నొప్పారు నాస్వామి దివ్యచేష్టలు నన్ను వశపరచుకొన్నవి. ఇప్పుడు నన్నాయన విడిచి పోయెద నన్నను నే నంగీకరింపను,

7. యానొట్టి యెన్ను ళిరుత్తువ మెన్ఱిలన్,
తానొట్టి వన్దెన్ఱని నెఞ్జై వఞ్జిత్తు,
ఊనొట్టి నిన్ఱె న్నుయిరి ఱ్కలన్దు, ఇయల్
వానొట్టుమో విని యెన్నై నెకిళ్zక్కవే.

టీక:– యాన్= నేను; ఒట్టి= అపేక్షించి; ఎన్+ఉళ్= నాహృదయమున; ఇరుత్తువమ్= (సర్వేశ్వరుని) ప్రతిష్ఠించెదను; ఎన్ఱు= అని; ఇలన్= (నేనుతలచి) యుండలేదు; తాన్= తానే; ఒట్టివన్దు= ఆశించి వచ్చి ఎన్= నా; తని= ప్రత్యేకమైన; నెఞ్జై= మనస్సును; వఞ్జిత్తు= వంచించి; (వశపరచుకొని); ఊన్= శరీరమున; ఒట్టి నిన్ఱు= అమరియుండి; ఎన్+ఉయిరిల్= నాయాత్మలో; కలన్దు= కలసియున్న; ఇయల్‌వాన్= ఇట్టి స్వభావము గలవాడు, ఇని= ఇక మీద; ఎన్నై= నన్ను; నెకిళ్కz= ఉపేక్షించుటకు; ఒట్టుమో= అంగీకరించునా?

వివ:– నాయిష్టము లేకుండగనే నాస్వామి నన్నపేక్షించి వచ్చినా యీ హేయదేహమున ప్రవేశించినాడు. ఇట్లు నాయాత్మతో క్షీరోదక న్యాయమున కలసిపోయినవాడు నన్నిక నెన్నటికిని వదలిపోడు.

8. ఎన్నై నెకిళ్zక్కిలు మెన్నుడై నన్నెఞ్జమ్
తన్నై, యకల్విక్క త్తాను జ్కిల్లా నిని,
పిన్నై నెడు మ్బణైత్తోళ్ మకిళ్z పీడుడై,
మున్నై యమరర్ ముళుz ముతలానే.

టీక:– పిన్నై= నప్పిన్నపిరాట్టి (నీళాదేవి) యొక్క; నెడుమ్= పొడవయిన; పణై= (చెట్టు) మొదలువంటి; తోళ్= భుజమును; ముకిళ్z= సంతోషించి (యనుభవించుట యను); పీడు+ఉడై= ఉత్కర్షగలిగి; మున్నై= పూర్వికులకు; అమరర్= నిత్యసూరుల; ముళు(ఱు)= సర్వ (పురుషార్థ)ములకును; ముతలానే= కారణము ఐన స్వామి; ఎన్నై= నన్ను; నెకిళ్(జ్)క్కిలుమ్= వదలించినను; ఎన్నుడై= నాయొక్క; నల్= మంచి; నెఞ్జమ్తన్నై= మనస్సును; ఆకల్విక్క= విడిపించుటకు; ఇని= ఇక; తానుమ్= తానును; కిల్లాన్= సమర్థుడు కాడు.

వివ:– నీళాదేవితో నానందసాగరమున నోలలాడుచుండు నిత్యసూరి నాథుడగు శ్రియఃపతి నన్ను గుణహీనునిగా నెంచి తననుండి నాశరీరమును వదలించినను; తనకే సర్వవిధముల శేషభూతమైయున్న నామనస్సును మాత్రము తననుండి విడదీయజాలడు.

9. అమరర్ ముళుz ముత లాకియ వాతియై,
అమరర్ క్కముతీన్ద వాయర్ కొళుzన్దై,
అమర వళుzమ్బత్తుళాzవి, యెన్నావి
అమర త్తళుzవిత్తిని యకలుమో.

టీక:– అమరర్= నిత్యసూరులయొక్క; ముళుz= స్వరూపస్థిత్యాదుల నన్నిటికిని; ముతల్+ఆకియ= కారణమైన వాడును; ఆతియై= సర్వకారణుడును; అమరర్= ఇంద్రాదులకు; అముతు= అమృతమును; ఈన్ద= ఇచ్చినవాడును; ఆయర్= గోపకులకు; కొళుzన్దై= కారణ (అయినశ్రియఃపతి) మును; ఎన్+ఆవి= నాయాత్మ;

అమర= అమరి; ఆళుzమ్బ= చేరునట్లు; తుళాzవి= వెదకి; అమర= చక్కగా; తుళుzవిత్తు= కలసియుండెను; ఇని= ఇక (ఆస్వామి); అకలుమో= (నన్ను)వదలునా!

వివ:– నిత్యవిభూతికిని లీలావిభూతికిని నార్వాహకుడును అమృత ప్రదానముచే దేవతల కర్థికల్పకమైన వాడును, గోపకులమం దవతరించి తనసౌలభ్యసౌశీల్యములను క్రియారూపముగా చాటినవాడును గదా సర్వేశ్వరుడు. అట్టివానితో బాగుగా కలసిపోయి తుద్గుణానుభవైకప్రవణ ప్రవీణ మగు నాయాత్మను ఇక నాశ్రియఃపతినుండి ఎవరును విడిపించజాలరు.

10. అకలి లకలు మణుకి లణుకుమ్,
పుకలు మరియన్ పొరువల్ల నెమ్మాన్,
నికరిల వన్పుకళ్z పాడియిళై ప్పిలమ్,
పకలు మిరవు మ్పడిన్దు కుడైన్దే.

టీక:– ఆకలిల్= సామాన్యులు వదలినచో; అకలుమ్= (తానును) వదలి వేయువాడును; అణుకిల్= (భక్తులు) సమీపించినచో; ఆణుకుమ్= (వారితో) కలసియుండువాడును; పుకలుమ్= (సామాన్యులు) పొందుటకు; అరియన్= దుర్లభుడును; పొరువల్లన్= (ఆశ్రితులను); తనవద్దకు చేర్చుకొనువాడును; ఎమ్మాన్= నాకు స్వామియును; నికర్+ఇల్= సాటి లేనివాడును అగు; అవన్= ఆస్వామియొక్క; పుకళ్z= గుణములను; పకలుమ్+ఇరముమ్= రేబవళ్ళు; పడిన్దు= అమరియుండి; కుడైన్దు= విమర్శించి; పాడి= గానము చేసి (నను); ఇళైప్పు+ఇలమ్= శ్రమలేనివార మైయుందుము.

వివ:– ధనాదులగు నితరప్రయోజనములకై తాత్కాలికముగా తన్ను చేరువారిని తానును వదలివేయును. కాని అనన్యప్రయోజనులగు భక్తుల నేనాడును వదలియుండలేడు శ్రియఃపతి. భక్తసులభుడయిన అట్టి మాస్వామివారి కల్యాణగుణములను మిక్కిలి విమర్శించియు రాత్రింబగళ్ళు పాడియు తృప్తి నందజాల నైతిని.

***11. కుడైన్దు వణ్డుణ్ణుమ్ తుళాzయ్ ముడియానై,**
అడైన తెన్ కురుకూర్చడకోపన్,
మిడైన్ద శొల్తొడై యాయిర త్తిప్పత్తు,
ఉడైన్దు నోయ్‌కళై యోడువిక్కుమే.

టీక:– వణ్డు= తుమ్మెదలు; కుడైన్దు= ప్రవేశించి; ఉణ్ణుమ్= మధుపానముచేయు; తుళాzయ్= తులసిమాలను; ముడియానై= శిరసున దాల్చిన సర్వేశ్వరుని; అడైన్ద= ఆశ్రయంచిన; తెన్= సుందరమగు; కురుకూర్= కురుకాపురిలోని; శడకోపన్= నమ్మాళ్వారుల; మిడైన్ద= సాంద్రమై (నిండి) యున్న; శొల్‌తొడై= శ్రీసూక్తిమాలికి యగు; ఆయిరమ్+ఇప్పత్తు= వెయ్యిపాశురములలోని ఈపది పాశురములును నోయ్‌కళై= మహావ్యాధులను; ఉడైన్దు= ఛేదించి; ఓడువిక్కుమ్= పారిపోవునట్లు చేయును.

వివ:– ఆధిరాజ్యసూచక మగు తులసీమాల గల సర్వేశ్వరురు నాశ్రయించి నట్టి నమ్మాళ్వారులు సాయించిన మధురపదార్థమిశ్రిత మగు నీపాశురములు సమస్తవ్యాధులను పోగొట్టును.

శ్లో॥ "సకృదేవ ప్రపన్నాయ తవా స్మీతి చ యాచతే,
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేతద్వ్రతం మమ."

–భగవద్గీత

నేను నీవాడ నని ఒక్కసారిగా ప్రపత్తి చేసిన సర్వభూతములకును అభయ మిత్తును. ఇదియే నావ్రతము.

– ఇది గీతాచార్యుని శ్రీసూక్తి

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

ఓడు మ్పుళ్ళేఱి

అవ:– సమస్తకల్యాణగుణామృతసాగరుడగు సర్వేశ్వరుడు ఆకృత్రిమ వాత్సల్యముతో ఆశ్రితులతో సంశ్లేషించును– అనుచున్నారు

*** 1. ఓడు మ్పుళ్ళేఱి,**
శూడు న్తణ్డుళాzయ్,
నీడు నిన్ఱు, అవై
ఆడు మమ్మానే.

టీక:– ఆమ్మాన్= స్వామి శ్రియఃపతి; పుళ్= పక్షి (రాజును); ఏఱీ= ఎక్కి; ఓడుమ్= వేగముగ ప్రయాణము చేయును; తణ్= చల్లని; తుళాzయ్= తులసిమాలను; శూడుమ్= ధరించును; నీడు= చిరకాలము; నిన్ఱు= వసించి; అవై= వారి (తనభక్తుల)తో, ఆడుమ్= కలసి ఆడును.

వివ:– గరుడుని కోరిక తీర్చుటకును, నిత్యసూరులకు సేవ సాయించుటకును స్వామి ఆవాహన మారోహించి సంచరించును. తాను ధరింపనిదే నిలువలేని తులసీమాలను దాల్చును. ఇట్లు భక్తులతో నిత్య సంశ్లిష్టుడై యుండును.

విశే:– ఆసర్వేశ్వరుడు సమస్తకల్యాణగుణసాగరు డనుట కీశ్లోకముపష్టంభకము–

శ్లో॥ వశీ వదాన్యో గుణవాన్ ఋజు శ్శుచిర్మృదు ర్దయాళుర్మధుర స్థిరస్సముః,
కృతీ కృతజ్ఞః త్వమసి స్వభావతః సమస్తకల్యాణ గుణామృతోదధిః

–స్తోత్రరత్నము

ఆస్వామి స్వభావముతోనే వశి, వదాన్యుడు, గుణవంతుడు, ఋజువర్తనుడు, మృదువు, దయాళువు, మధురుడు, స్థిరుడు, సముడు, కృతి, కృతజ్ఞుడు– కాననే సమస్తకల్యాణగుణామృతోదధి యయినవాడు.

గరుత్మంతుడు స్వామికి చేయు కైంకర్యముయొక్క స్వరూప మీశ్లోకమున కాంచెదమా–

శ్లో॥ దాస స్సఖా వాహన మాసనం ధ్వజో
యస్తే వితానం వ్యజనం త్రయీమయః;
ఉపస్థితం తేన పురోగరుత్మతా
త్వదంఘ్రిసమ్మర్ద కిణాంకశోభినా,

–స్తోత్రరత్నము

గరుత్మంతుడు స్వామి ఏకార్యమున నన్ను నియోగించునో యని ఎప్పుడును వేచియుండును. సర్వేశ్వరునకు దాసుడు, ప్రియసఖుడు, వాహనము, ఆసనము, ధ్వజము, వ్యజనమునై స్వామిపాదసమ్మర్ద సంభూత కిణాంకములచే శోబిల్లు చుండును సుడీ త్రయీమయుడగు ఆగరుడుడు!

2. అమ్మావాయ్, పిన్నుమ్
ఎమ్మాణ్బు మాణాన్,
వెమ్మా వాయ్కీణ్డ,
శెమ్మా కణ్ణనే.

టీక:– అమ్మాన్+ఆయ్= స్వామి యైన వాడును; వెమ్= క్రూరమైన; మా= గుఱ్ఱము (రూపముతో వచ్చిన కేశి యను రక్కసుని) యొక్క; వాయ్= నోటిని; కీణ్డ= చీల్చిన; శెమ్= ఎఱ్ఱని; మా= విశాలమగు; కణ్ణనై= కన్నులు గల సర్వేశ్వరుడు; పిన్నుమ్= మరియు; ఎమ్+ఆణ్బుమ్= సుందరసర్వావతారుడు; ఆనాన్= ఆయెను.

వివ:– ఆశ్రిత రక్షణార్థమై మాస్వామి అందమైన అవతారములు ధరించెను. తనను మ్రింగవచ్చిన కేశియను రాక్షసుని చంపి యాశ్రితవిరోధులను పోగొట్టి వారియెడ ప్రీతిచే నెఱ్ఱని నేత్రములతో విరాజిల్లెను.

3. కణ్ణావా నెన్ఱుమ్,
మణ్ణోర్ విణ్ణోర్కు,
తణ్ణార్ వేఙ్గడ
విణ్ణోర్ వెఱ్పనే.

టీక:– మణ్ణోర్= భూమియందు నివసించువారికిని; విణ్ణోర్క్కు= ఊర్ధ్వలోకములలో వసించెడి దేవతలకును; ఎన్ఱుమ్= ఎల్లపుడును; కణ్+ఆవాన్= నేత్రముగా నుండు స్వామి; తణ్= శైత్యముచే ఆర్= నిండిన; వేఙ్గడమ్= వేంకటాచలమును; విణ్ణోర్= నిత్యసూరులు (వసించు); వెఱ్ప్పన్= పర్వతమునవేంచేసియున్నాడు.

వివ:– అల్పజ్ఞులగు మానవులతోపాటు సర్వజ్ఞులగు దేవతలకు సైతము జ్ఞాన మనుగ్రహించుచు పరమపదమున నుండు స్వామి సంసారుల నుద్ధరించుటకై తనవిరహము సహింపలేని నిత్యసూరులు గూడ వచ్చి తన్ను సేవించు వేంకటాచలమున కుదురుకొన్నాడు.

పా॥ ఒళి వణ్ణమ్ వళై శిన్దై యుఱక్కత్తోడివై యుల్లామ్
ఎళిమైయా లీట్టెన్నై యీడళిzయ పోయినవాల్
కుళి రరువి వేఙ్గడ త్తెన్కోవిన్దన్ కుణమ్ పాడి
అళియత్త మేకఙ్గా ళావి కాత్తిరుప్పేనే.

–నాయ్చ్చియార్తిరుమొళిz

గోదాదేవి ప్రియవిశ్లేషాసహయై ఇట్లు పలవించుచున్నది– ప్రియ వియోగక్లేశముచే నాశరీరశోభ క్షీణించినది. ఒడలు పాలిపోయినవి. కంకణములు

వదులయినవి మనస్సు శిథిల మయినది. నిద్రకును నాకును చుక్కెదు రయినది సహనము నశించినందున నేను పడు కష్టము మీ కెట్లు స్పష్టపరుపగలను! విశ్లేషకాలమున నాపతియొక్క కల్యాణగుణములను కీర్తించుచు ప్రాణము లెట్లో నిలుపుకొనవలె నన్నను మనోధైర్యము నశించిన యీసమయమున నాకిది సాధ్యపడునా!

4. వెఱ్ఱై యొ న్నెడుత్తు,
ఒఱ్ఱ మిన్నియే,
నిఱ్ఱు మమ్మాన్ శీర్,
కఱ్ఱన్ వైకలే.

టీక:– ఒన్ఱు= ఒక; వెఱ్ఱై= పర్వతమును; ఎడుత్తి= ఎత్తి; ఒఱ్ఱమ్= ఆయాసము; ఇన్నియే= లేకయే; నిఱ్ఱుమ్= నిలచెడి, అమ్మాన్= స్వామియొక్క; శీర్= కల్యాణగుణములను; వైకల్= ప్రతిదినమమును; కఱ్ఱన్= అభ్యసింతును

వివ:– దేవేంద్రుడు గోపకులను కోపించి ఏడు రాత్రులు వారిపై శిలావర్షము కురిపించెను. అపు డేడేండ్ల బాలుడైన శ్రీకృష్ణుడు చిటికెనవ్రేలితో గోవర్ధనాద్రిని గొడుగువలె నెత్తి పట్టి గోగోపగోపికల నామహోపద్రవము నుండి కాపాడెను. కరుణావరుణాలయు డగు నట్టి యాస్వామి కల్యాణగుణపరంపరను ప్రతినిత్యము స్మరించుకొనుచు మధుర గానముచేయుచు సంచరింతును.

విశే:– ఈసందర్భమున మధురకవియాళ్వారులు తమ యాచార్యులు నమ్మళ్వారులపై పలికిన యీపాశురార్థము మదిలో పొడకట్టి గిలిగింత పెట్టక మానదు–

పా॥ నావినాల్ నవిత్తు ఇన్బ మెయ్‌తినేన్
మేవినే నవన్ పొన్నడి మెయ్‌మ్మైయే,

తేవుమ త్తరియేన్ కురుకూర్ నమ్బి
పావి నిన్ఱు ఇశై పాడి త్తిరివనే.

–కణ్ణినుణ్ శిరుత్తామ్బు

దీని యనువాద మిది–

ప॥ నాల్క నిండారఁబాడి యానంద మంది
తిని, తదంఘ్ర్యబ్జములు పట్టితిని, తదన్య
దేవు నెఱుగను; శఠకోపదివ్యగీత
సరసగానమ్ము సేయుచు దిరుగుచుందు.

5. వైకలుమ్ వెణ్ణెయ్,
కైకల న్దుణ్డాన్
పొయ్ కలవాతు, ఎన్,
మెయ్ కలన్దానే.

టీక:– వైకలుమ్= సదా; వెణ్ణెయ్= వెన్నను; కైకలన్దు= చేతులతో కలిపి; ఉణ్డాన్= ఆరగించిన కృష్ణుడు; పొయ్‌కలవాతు= అబద్ధము లేక; ఎన్= నా; మెయ్= శరీరమున; కలన్దాన్= కలసియుండెను.

వివ:– గోపస్త్రీలు ఇతరు లెరుగకుండ దాచి యుంచిన వెన్నను ఆచూకీ తీసి చేతులతో మర్దించి భక్షించిన సర్వేశ్వరుడు వెన్న రాచుకొని ఘుమఘుమ లాడుచున్న దేహముతో వచ్చి నాశరీరమున గలసి యందే నివాస మేర్పరచుకొని యున్నాడు.

ఈసందర్భమునకు ఈశ్లోక మెంతో నప్పియున్నది గదా!

శ్లో॥ యాన్నాథ నామ నవనీత మచూచుర స్త్వం
తచ్ఛాదనాయ యది తేమతి రావిరాసీత్,

కిం ముగ్ధ! దిగ్ధ మమునా కరపల్లవం తే
గాత్రం ప్రమృజ్య నిరగాః కిల నిర్విశంకః!

–సుందరబాహుస్తవము

ఓకృష్ణా! వెన్న దొంగిలించిన నీకు అది యితరుల కగుపింపజేయకుండుటకు మార్గమే పొడసూపలేదా! ఇది చాల నచ్చెరవు కల్గించు మాట! చేతనున్న వెన్నను ఇతరులకు కనిపించకుండ చేయవలె నని ఒడలికి రాచుకొని పొరుగింటినుండి బైటకు వచ్చితివి గదా! వెన్న పూసికొన్న ఒడలు చూచియు ఆసువాసనను బట్టియు నీవు నవనీతచౌర్యము చేసియే వచ్చుచున్నా వని యితరులు గ్రహింపజాల రని అనుకొంటివా! ఎంత అమాయకుడవు!

6. కల న్దెన్నావి,
నలజ్కొళ్ నాతన్,
పులన్కొళ్ మాణాయ్,
నిల జ్కొణ్డానే.

టీక:– కలన్దు= కలసియుండి; ఎన్+ఆవి= నాయాత్వయొక్క; నలమ్= (శేషత్వ మను)మంచితనమును; కొళ్= అంగీకరించిన; నాతన్= (నా)నాథుడు; పులన్= ఇంద్రియములను; కొళ్= ఆకర్షించు; మాణ్+ఆయ్= వామనమాణవకుడై; నిలమ్= భూమినని; కొణ్డాన్= (కై)కొనెను.

వివ:– సర్వజనాకర్ష మగు వామనావతార మెత్తి మహాబలివద్ద నున్న భూమిని తనవశము చేసుకొన్న నాథుడు తన యాదిద్యచేష్టలను నాకు కనుపరచెను. వెంటనే ఆయనను నాహృదయపద్మమున బంధించుకొన్నాను. ఈవిధముగా నన్నాయన తన దాసునిగా చేసికొనెను.

విశే:– ఇట వామనావతారగాథ కొంత–

ఉపేంద్రుడై యవతిరించిన శ్రియఃపతి బలిచక్రవర్తి చే నపహరింప బడిన రాజ్యము దేవేంద్రునకు వప్పగింప నిశ్చయించుకొన్నాడు.

శ్రు॥ "అష్టవర్షం బ్రాహ్మణ ముపనయీత"

అన్నట్లుగా గర్భాష్టకముననే యుపనీతుడైన యామాణవకుడు బలివద్ద కేగి యిట్లన్నాడు–

ప॥ స్వస్తి! జగత్త్రయీభువనశాసనకర్తకు, హాసమాత్రవి
ధ్వస్తనిలింపభర్తకు, నుదారపరదవ్యహర్తకున్, మునీం
ద్రస్తుతమంగళాధ్వరవిధానవిహర్తకు, నిర్జరీగళ
న్యస్తసువర్ణసూత్రపరిహర్తకు దానవలోకభర్తకున్.

ఈస్వస్తివాచనమున కాచక్రవర్తి యబ్బురపడి–

ప॥ వడుగా! యెవ్వరివాఁడ? వెవ్వఁడవు? సంవాసస్థలంబెయ్య? ది
య్యెడకున్ నీవరుదెంచుటన్ సఫల మయ్యెన్ వంశముం జన్మమున్;
కడు ధన్యాత్ముఁడ నైతి, నీమఖము యోగ్యం బయ్యె, నాకోరికల్
కడతేరెన్, సుహుతంబు లయ్యె శిఖులున్, కల్యాణ మిక్కాలమున్.

అని ప్రస్తుతించి వలసినవి కోరుకొను మన్నాడు.

అందు కీకపటవటువు సమాధాన మిది–

ప॥ ఒంటివాఁడ నాకునొకటిరెం డడుగుల
మేర చాలు– సొమ్ముమేఉర యొల్ల.

గొప్ప వస్తువులు కోరుకొమ్మని బలియెంత ప్రార్థించినను అతడు తన పట్టు వీడలేదు. చివరకు విధిలేక ఆచక్రవర్తి జలధారాపూర్వకముగా మూడడుగుల నేలను బ్రహ్మప్రీత మ్మని యాబుడుతనికి ధార వోసెను.

ఇక నేమి–

పు॥ ఇంతింతై, వటుఁడింతయై, మఱియుదానింతై, నభోవీథిపై
నంతై, తోయదముండలాగ్రమున కల్లంతై, ప్రభారాశిపై
నంతై, చంద్రుని కంతయై, ధ్రువుని పైనంతై, మహార్వాటిపై
నంతై, సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై.

ఈవిధముగా వామనుడు విజృంభించి త్రివిక్రముడై ఆకసమునకు పెరిగి విశ్వరూపము దాల్చుచుండగా–

పు॥ రవిబింబం బుపమింపఁబాత్ర మగు–ఛత్రంబై, శిరోరత్నమై,
శ్రవణాలంకృతియై, గళాభరణమై సౌవర్ణకేయూరమై,
ఛవిమత్కంకణమై, కటిస్థలి నుదంచద్ఘంటయై, నూపుర
ప్రవరంబై, పదపీఠమై, వటుఁడు దాబ్రహ్మాండమున్ నిండుచోన్.

ఇది తలచుకొన్ననే యొడలు పులకరించుచున్నదే! మరి ప్రత్యక్షముగ దీని ననుభవించిన వారి మానసిక పరిస్థితి యెట్లుండునో ఆళ్వారులంతటి వారే వర్ణింపగలరు గాని మన కేమి చేత నగును!

7. కొణ్డా నేళ్zవిడై,
ఉణ్డా నేళ్zవైయమ్,
తణ్డామ ఇశ్శెయ్తు, ఎన్
ఎణ్డా నానానే.

టీక:– ఏళ్z+విడై= సప్తవృషభముల (ప్రాణముల)ను; కొణ్డాన్= (తీసి)కొన్నవాడును; ఏళ్z+వైయమ్= సప్తలోకములను; ఉణ్డాన్= ఆరగించినవాడును అగు స్వామి; తణ్= చల్లని; తామమ్= (పరం) ధామమున (గల ప్రీతిని); శెయ్తు= (నాయెడ) చేసి (చూపి) తాన్= తాను; ఎన్= నా; ఎన్= మనోరథప్రకారము; ఆనాన్= ఆయెను.

వివ:– మహాప్రళయమున సప్తలోకాల నారగించుట, నీళాదేవిని చెట్టబట్టుటకై సప్తవృషభముల నొక్క యంపకోల నేయుట మొదలగు దివ్యచేష్టలు చూచి నేనా

శ్రియఃపతియొక్క దాస్యము కోరగా ఆయన నామనోరథము నీడేర్చి తానాశ్రిత వాత్సల్యజలధి యని నిరూపించుకొన్నాడు.

8. ఆనా నానాయన్,
మీనో డేనముమ్,
తా నానా నెన్నిల్,
తా నాయ శఙ్గే.

టీక:– ఎన్నిల్= నాయందు; తాన్+ఆయ్= తాను చేసిన; శఙ్గు= సంగముచే; తాన్= తాను; ఆనాయన్= గొల్లవాడై; ఆనాన్= అవతరించెను; మీన్+ఓడు= మత్స్యావతారముతో గూడ; ఏనముమ్= వరాహమును అయి; ఆనాన్= అవతరించెను.

వివ:– నాయందు గల వాత్సల్యముచే తనదివ్యచేష్టితములచే నన్ను పరవశింపజేయుటకే స్వామి శ్రీకృష్ణమత్స్యవరాహాదు లగు నవతారములు తాల్చెను.

9. శఙ్గు శక్కరమ్,
అఙ్గైయి ఱ్కొణ్డాన్,
ఎఙ్గుమ్ తానాయ,
నఙ్గళ్ నాతనే.

టీక:– ఎఙ్గుమ్= అన్ని (జతులలోను); తాన్+ఆయ= తానవతరించినవాడై; నఙ్గళ్= మన; నాతన్= నాథుడు స్వామి; అమ్= సుందరమైన; కైయిల్= (శ్రీ)హస్తములందు; శఙ్గుశక్కరమ్= శంఖ చక్రములను; కొణ్డాన్= ధరించెను.

వివ:– నన్నాకర్షించుటకై నాప్రభువు శంఖచక్రాదిదివ్యాయుధములను మొత్తము తాల్చియే తాను సమస్తావతారములను ధరించెను.

10. నాతన్, ఞాలఱ్కొళ్
పాతన్, ఎన్నమ్మాన్,

ఓతమ్పోల్ కిళర్,
వేత నీరనే.

టీక:– నాతన్= సర్వప్రభువును; ఞాలమ్= భూమిని; కొళ్= ఆక్రమించిన; పాతన్= శ్రీపాదములు గలవాడును; ఎన్+అమ్మాన్= నాకు స్వామియునగు శ్రియఃపతి; ఓతుమ్+పోల్= సముద్రమువలె; కిశర్= పొంగుచున్న; వేతన్= వేదప్రతిపాద్యమగు; నీరన్= ఆర్జవగుణము గలవాడు.

వివ:– త్రివిక్రమావతారముతో లోకాలను కొలిచిన శ్రియఃపతియొక్క యమితకల్యాణగుణములను ఉప్పొంగుచున్న సముద్రమువలె భగవద్విషయవర్ణనలో నొడలు మరచిన వేదములే చెప్పవలెను గాని నేనేమి చెప్పగలను!

*** 11. నీర్పురై వణ్ణన్,**
శీర్ శడకోపన్,
నేర్త లాయిరత్తు,
ఓర్త లివైయే.

టీక:– నీర్పురై= జలమువంటి; వణ్ణన్= స్వభావము గల సర్వేశ్వరుని; శీర్= కల్యాణగుణములు వివరంచు; శడకోపన్= నమ్మాళ్వారులు; నుర్తల్= సాయించిన; ఆయిరత్తు= వెయ్యి (పాశురముల)లో; ఇవై= ఈదశకమును; ఓర్తల్= విమర్శించి (పలికి) నట్టివి.

వివ:– అతిశీతలనిర్మలజలమువంటి నీలదేహము గల శ్రియఃపతిని చేతను లనుసంధించి యనుభవించి యుజ్జీవించుటకై ఆళ్వారులామహామహుని వాత్సల్యాది దివ్యగుణముల నిందు వర్ణించినారు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

ఇవైయు మవైయు మువైయుమ్

అవ:– సర్వేశ్వరు డాళ్వారులను కలసికొనుటకై సమీపించినాడు. అదియనుభవించి సంతృప్తులై వారుత ద్రసానుభవసారము మన కందించుచున్నారు.

*** 1. ఇవైయు మవైయు మువైయు మివరు మవరు మువరుమ్,**
యవైయుమ్ యవరుమ్ తన్నుళ్ళే యాకియు మాక్కియుమ్ కాక్కుమ్,
అవైయుళ్ తని ముత లెమ్మాన్ కణ్ణపిరా నెన్నముతమ్
శువైయన్ తిరువిన్ మణాళ నెన్నుడై చ్చూళzలూళానే.

టీక:– ఇవైయుమ్= సమీపమందున్నవియు; అవైయుమ్= దూరమందున్నవియు; ఉవైయుమ్= నడుమనున్నవియు (అగు ఆచేతనములు); ఇవరుమ్= సమీపమున నుండువారును; అవరుమ్= దూరమున నుండు వారును; ఉవరుమ్= మధ్య నుండువారు నగు చేతనవస్తువులును; యవైయుమ్యవరుమ్= సమస్తచేతనాచేతనవస్తువులును; తన్నుళ్ళే= తనలో; ఆకియుమ్= చేర్చుకొనియు (సంహరించియు); అక్కియుమ్= (తర్వాత) సృష్టించియు; కాక్కుమ్= రక్షించువాడును; అవైయుళ్= ఆవస్తువులలో వ్యాపించి యుండువాడును; తనిముతల్= అద్వితీయకారణమును; అమ్మాన్= స్వామియు; కణ్ణపిరాన్= ఆశ్రితసులభుడు అయిన ఉపకారకుడును; ఎన్+అముతమ్= నాకు భోగ్యభూతుడును; శువైయన్= రసికాగ్రగణ్యుడునైన; తిరువిన్ మణాళన్= శ్రీదేవికి పతి (శ్రియఃపతి); ఎన్నుడై= నాయొక్క; శూళzల్+ఉళాన్= ఇరుపార్శ్వములందు నున్నాడు.

వివ:– చేతనాచేతనాత్మక మగు సమస్తలోకములను ప్రళయవేళలో చంపి తన చిరుబొజ్జలో నుంచుకొని, తిరిగి సకాలమున సృష్టించి, వానిలో అంతర్యామిగా నుండి రక్షించెడు పరమకారుణాకరుడు గదా స్వామి. అతిసులభుడు; నాకు

భోగ్యుడు; పరమరసహృదయుడు నగు నాశ్రియఃపతి నన్ను స్వాధీనపరచుకొనుటకై నాయిరుప్రక్కల వసించుచు నన్ను బెసకనిచ్చుటలేదు.

విశే:- శూళzలూళానే: ఇరుపార్శ్వములందున్నాడు అనుచో-

శ్లో॥ "ఏష దత్త్వాచ విత్తాని ప్రాప్యచానుత్తమం యశః,
లోకనాథః పురా భూత్వాసుగ్రీవం నాథ మిచ్ఛతి."
-వాల్మీకిరామాయణము

కనబడినవారి కెల్ల ధనాదులను భూరిదానము చేసి దిగంతవిశ్రాంత యశోవిశాలుడయిన శ్రీరామచంద్రుడు త్రిలోకనాథుడు గదా. అంతటివాడయి యుండి గూడ రావణాపహృత యగు సీతాదేవిని తిరిగి పొందగోరి సుగ్రీవుని తననాథునిగా చేసికొన వలసినవాడైనాడు. ఎట్టి శోచనీయస్థితి!

-అను శ్లోకార్థము స్మృతికి వచ్చును గదా!

2. శూళzల్ పలపల వల్లాన్, తొల్లైయజ్కాలత్తులకై
కేళzలొన్టాకి యిడన్ద కేశవ నెన్నుడై యమ్మాన్,
వేళzమరుప్పై యొశిత్తాన్ విణ్ణవర్ క్కెణ్ణలరియాన్,
ఆళzనెడు జ్కడ ఱ్ఱేర్న్దా నవనెన్నరుక లిలానే.

టీక:- పలపల= వివిధములగు; శూళzల్= అవతారములను; వల్లాన్= (తాల్ప)సమర్థుడును; తొల్లై= ప్రాచీనమగు; అమ్= అందమైన; కాలత్తు= కాలమున; కేళzల్+ఒన్టు+ఆకి; ఒన్టు= సాటిలేని; కేళzల్= (ఆది)వరాహము; ఆకి= అయి; ఉలకై= లోకములను; ఇడన్ద= (అండభిత్తినుండి) వేరుచేసినవాడును; వేళzమ్= (కువలయాపీడ) గజముయొక్క మరుప్పై= దంతములను; ఒశిత్తాన్= విరచినవాడును; విణ్ణవర్క్కు= దేవతలకు (గూడ) ఎణ్ణల్+ఆరియాన్= తలంపనశక్యుడును; ఆళzమ్= లోతుగల; నెడుమ్= విశాలమగు; కడల్= సముద్రమున; శేర్న్దాన్= పవళించినవాడునుఅగు; అవన్= ఆశ్రియఃపతి; ఎన్+అరుకల్= నాసమీపమున; ఇలాన్= ఉన్నాడు.

వివ:- సర్వేశ్వరుడు దేవసంరక్షణార్థమై క్షీరాబ్ధినివాసి యయినాడు. అంత దూరము పోలేని వారికై రామకృష్ణాద్యవతారముల నెత్తినాడు, శ్రీకృష్ణుడై కులపర్వతమును బోలిన కువలయాపీడగజమునకు శృంగభంగము చేసినాడు. ఆదివరాహమై సాగరనిమగ్న యగు భూదేవి నవలీలగా బంతివలె బైటకు తెచ్చినాడు. దేవతలకు గూడా నెరుగరాని దివ్యాత్మవిభూతులు గల స్వామి తన యాదివ్యచేష్టలు కేవలము నాకొక్కనికే ప్రదర్శించి నన్నుద్ధరింప బూనుకొనెనా యనునట్లు నాసమీపముననే వేంచేసి యున్నాడు.

3. అరుకలి లాయ పెరుమ్శీ రమరర్క ళాతి ముతల్వన్,
కరుకియ నీల నన్మేనివణ్ణన్ శెన్దామరైక్కణ్ణన్,
పొరుశిఱై ప్పుళ్ళు వన్దేఱుమ్ పూమకళార్ తనిక్కేళ్వన్,
ఒరు కతియిన్ శువైత న్దిట్టాళిzవిలనెన్నో డుదనే.

టీక:- అరుకల్= వినాశము; ఇల్= లేనిదియు; ఆయ= నిత్యమును; పెరుమ్= అమితము అగు; శీర్= కల్యాణగుణములతో నొప్పారి; అమరర్కళ్= దేవతలకు; ఆతి= ఆదికారణమై; ముతల్వన్= ప్రధానుడై; కరుకియ= నల్లని; నీలమ్= నీలరత్నమువలె; నల్= శ్రేష్ఠమైన; మేనిఇ= దివ్యశరీరమునయొక్క; వణ్ణన్= కాంతి గలిగి; శెమ్= ఎఱ్ఱని (శెమ్=చెన్ను); తామరై= తామర(పూరేకుల)వంటి; కణ్ణన్= కన్నులు గలిగిన స్వామి; పొరు= (చక్కగా)అమరిన; శిఱై= రెక్కలు గల; పుళ్= పక్షి (గరుడుని) మీద; ఉనన్దు= మనసుపడి; ఏఱుమ్= ఎక్కువాడై; పూమకళ్+ఆర్= పుష్పపుత్రిక యగు ప్రభ్విికి (లక్ష్మీదేవికి) ; తని+కేళ్వన్= ప్రత్యేకించిన వల్లభుడు (శ్రియఃపతి); ఎన్+ఓడు+ఉడన్= నాతోగూడనుండి; ఒరుకతియిన్= ఒక గతి(మార్గము)చే; శువై= భోగ్యతను; తన్దిట్టు= ఇచ్చి; ఒళzవు+ఇలన్= (నన్ను) వదలక యున్నాడు.

వివ:– నిర్దుష్టామేయ కల్యాణగుణసంపన్నుడును. నిత్యసూర్యధినేతయును; సుందరవిగ్రహుడును, గరుడవాహనారూఢుడును నగు శ్రియఃపతి సర్వ నిత్యసూరులందును చూపవలసిన వాత్సల్యము నాయొక్కని యెడనే చూపి నన్ను భగవద్గుణామృత రసాబ్ధిలో ముంచి తేల్చుచున్నాడు.

4. ఉడనమర్ కాతల్ మకళిర్ తిరుమకళ్ మణ్మక ళాయర్
మడమకళ్, ఎన్ఱివర్ మూవరాళు ములకముమ్ మూన్ఱే,
ఉడనవై యొక్కవిళుzజ్గియాలిలై చ్చేర్న్దవ నెమ్మాన్,
కడల్మలి మాయప్పెరుమాన్ కణ్ణ నెన్నొక్కలైయానే.

టీక:– తిరుమకళ్= లక్ష్మీదేవియు; మణ్మకళ్= భూదేవియు; ఆయర్మకళ్= నప్పిన్నపిరాట్టియు; ఎన్ఱు= అని ప్రసిద్ధులైన; ఇవర్= ఈ మూవర్+ఆళుమ్= ముగ్గురును; ఉడన్= సదా; అమర్= లగ్నమైన; కాతల్= (సర్వేశ్వరునిపై) వ్యామోహముతో; మకళిర్= వల్లభలైయుందురు. ఉలకముమ్+ మూన్ఱు= మూడు లోకములును; ఆళుమ్= (ఆస్వామి) పాలింపదగినవి; (అయి ఉండును) అవై= వానిని; ఉడన్= వదలక; ఒక్క= ఒకేసారిగా; విళుzజ్గి= మ్రింగి; ఆల్+ఇలై= మర్రిఆకున; శేర్న్దవన్= పవళించిన; ఎమ్మాన్= నాస్వామియు; కడల్= సాగరముకంటె; మలి= గొప్ప; మాయమ్= ఆశ్చర్యచేష్టలు గల; పెరుమాన్= గొప్పవాడునగు; కణ్ణన్= కృష్ణుడు; ఎన్+ఒక్కలైయాన్= నానడుమున వేంచేసి యున్నాడు.

వివ:– ఆశ్రియఃపతికి శ్రీభూనీళాదేవులు దివ్యపట్టమహిషులు; పృథివ్యాది సకలజగత్తులు లీలోపకరణములు. సృష్టి స్థితి సంహారాదులు కేవలలీలలు. ఇట్టి యద్భుత చేష్టావహుడగు శ్రీకృష్ణుడు యశోదాదేవి యొక్క నడుమునను న్నట్లే నానడుమున గూడ సమరియుండి నన్ను కాపాడుచున్నాడు.

విశే:– శ్రీభూనీళాదేవు లాసర్వేశ్వరుని పట్టమహిషు లనుటకు–

శ్రు॥ అన్యేశానా జగతో విష్ణుపత్నీ,
శ్రు॥ హ్రీశ్చ తేలక్ష్మీశ్చ పత్న్యౌ,
శ్రు॥ నీళాం దేవీగ్ం శరణ మహం ప్రపద్యే.

అను శ్రుతిసూక్తులు ప్రమాణము.

5. ఒక్కలై వైత్తు ములైప్పాలుణ్ణెన్ఱు తన్దిడ వాఙ్గి,
శెక్కమ్ శెకవన్ఱవళ్ పాలుయిర్ శెకవుణ్డ పెరుమాన్,
నక్కపిరానో డయను మిన్దిరను మ్ముతలాక,
ఒక్కవున్తోత్తియ వీశన్ మాయ నెన్నెఞ్జి నుళానే.

టీక:– నక్కపిరాన్+ఓడు= నగ్నమూర్తియగు రుద్రునితో గూడిన; (నగ్నమ్= నక్కమ్); ఆయనుమ్= అజుడును; ఇన్దిరనుమ్= ఇంద్రుడును; ముతల్+ఆక= వీరు మొదలగు పదార్థములను; ఒక్క= ఒక్క (ఏక)కాలముననే; తోత్తియ= సృష్టించిన; ఈశన్= సర్వేశ్వరుడును; ఒక్కలై వైత్తు= నడుమున నుంచుకొని; (పూతన)ములై+పాల్= (తన) స్తనములందలిపాలను; ఉణ్+ఎన్ఱు= త్రాగుము అని; తన్దు+ఇడ= ఇయ్యగా; వాఙ్గి= స్వీకరించి (వానిని త్రాగి); శెక్కమ్శెక= మిక్కిలిఎర్రని (అధరముతో); ఆన్ఱు= ఆస్థితిలో; అవళ్పాల్= ఆరక్కసికి చెందిన; ఉయర్= ప్రాణము; శెక= పోవునట్లు; ఉణ్డ= ఆరగించిన; పెరుమాన్= సర్వాధికుడును; మాయన్= ఆశ్చర్యావహుడును నగు మాధవుడు; ఎన్+నెఞ్జిన్+ఉళ్ళాన్= నాహృదయమున నున్నాడు.

వివ:– చంపగా వచ్చిన తనతల్లి యశోదవలెనే తన్ను నడుమున నెత్తికొని స్తన్యము నియ్యగా, అమాయకుడుగా నున్న యాసుందరవదనారవిందుడు – పాలుగారు నామాయలమారి పసిబాలుడు – ఆరక్కసిపాలతో పాటు దాని ప్రాణవాయువును గూడ పీల్చివేసెను. అట్టివాదివ్యబాలుని యద్భుతచేష్టలు! ఆబ్రహ్మస్తంబపర్యంతము సర్వచరాచర జగత్తును సృష్టించి పాలించు నాశ్రియః పతియే నాహృదయమును సదా ఎడబాయకుండ నున్నాడు.

విశే:– మాయలమారియగు నాకొంటె కృష్ణుని చిలిపిచేష్టల నొక కవియిట్లు సత్యభామ వాక్కున పలికించెను–

ప॥ గట్టివ చేతలుం బసలు కల్లదనంబులు నీవు పుట్టగాఁ
బుట్టిన; వెందు లేని పలుబోకలమాయలు నీకు వెన్నతోఁ
బెట్టిన వౌ టెఱింగియును బేలతనంబున నిన్ను నమ్మినా
గుట్టున తేజమున్ మిగులఁ గోల్పడిపోతి; నికేమి సేయుతున్!

–పారిజాతాపహరణము

6. మాయ నన్నెఞ్జినుళ్ళాన్ మత్తుమ్ యవర్క్కు మతువే,
కాయముమ్ శీవను న్దానే కాలు మెరియు మవనే,
శేయ నణియన్ యవర్క్కుమ్ శిన్దైక్కు జ్కోశరమల్లన్,
తూయ న్ఱుయక్క న్మయక్క నెన్నుడై త్తోళిణైయానే.

టీక:– కాయముమ్= దేవాదిశరీరములను; శీవముమ్= (వానిలోని) జీవాత్మలను; తానే= తనకు శరీరముగా గలవాడును; కాలుమ్= (గాలి) వాయువును; ఎరియుమ్= అగ్నిని; అవనే= దేహమైనవాడును; శేయన్= (ఆభక్తులకు)దూరస్థుడును; అణియన్= (భక్తులకు)సమీపస్థుడును; యవర్క్కుమ్= ఎట్టి జ్ఞానవంతులకును; శిన్దైక్కుమ్= (శిన్దై= చింత; చింతించునది గాన మనస్సు గూడ తమిళమున చింతయే యగుట విశేషము) మనస్సుకు గూడ; కోశరమ్+అల్లన్= గోచరము కానివాడును; తూయన్= విశుద్ధుడును; మయక్కన్= సంశయజనకుడును; ఎన్+నెఞ్జిన్+ఉళ్ళాన్= నాయెదలో నివసించువాడును; మాయన్= ఆశ్చర్యభూతుడును నగు శ్రియఃపతి; ఎన్+ఉడై= నాయొక్క; తోళ్+ఇణైయాన్= భుజయుగమున వేంచేసియున్నాడు; మత్తుమ్యవర్క్కుమ్= మిగిలినవారందరకును; అతువే= అట్లుచేయునా?

వివ:– నాస్వామి దేవాదిసకలదేహములకును పృథివ్యాదిభూతములకును నంతరాత్మ యైనవాడు. ఆశ్రితసులభు డైనట్లే ఆయన యానాశ్రితదుర్లభుడు గూడ.

ఆభక్తుల మనస్సుకు గూడ నగమ్యుడై వారికి విపరీతసంశయజ్ఞానములు కలిగించువాడైన యాసర్వేశ్వరుడు సదా నాహృదయసదనవాసి. అట్టి యాస్వామిగరుడారూఢు డయినట్లే నాభుజయుగ్మమున నిశ్చింతగా నాసీనుడై యున్నాడు. ఇట్టి యలభ్యలాభము నాకు గలిగినట్లు మరెవరికి గలుగును?

7. తోళిణైమేలుమ్ నన్మార్పిన్ మేలుమ్ శుడర్ముడిమేలుమ్,
తాళిణైమేలు మ్పునైన్ద తణ్ణన్తుళాz యుడై యమ్మాన్,
కేళిణై యొన్ఱు మిలాతాన్ కిళరుమ్ శుడ రొళి మూర్తి,
నాళణై న్దొన్ఱు మకలా నెన్నుడై నావి నుళానే.

టీక:– తోళ్+ఇణై మేలుమ్= భుజద్వయమునను; నన్+మార్పు+మేలుమ్= శ్లాఘ్యవక్షఃస్థలమును; శుడర్ముడిమేలుమ్= ఉజ్జ్వలకిరీటమునను తాళ్+ఇణై+మేలుమ్= పాదద్వంద్వమునను; పునైన్ద= సమర్పింపబడిన; తణ్= చల్లని; అమ్= అందమగు; తళాzయ్+ఉడై= తులసీమాల గల; అమ్మాన్= స్వామియు; కేళిణై= ఉపమానము; ఒన్ఱుమ్= ఒకటియు; ఇలాతాన్= లేనివాడును; కిళరుమ్= వృద్ధిపొందుచున్న; శుడర్+ఒళి= గొప్ప తేజస్సు గల; మూర్తి= మూర్తితో; నాళ్= ప్రతిదినమును (నాళ్= నాడు) అణైన్దు= చేరి యుండి; అకలాన్= (నన్ను) విడువకుండువాడును అగు సర్వేశ్వరుడు; ఎన్+ఉడై= నాయొక్క; నావిన్= నాలుకయందు; ఉళాన్= (నివసించి) యున్నాడు.

వివ:– నిరవధికోజ్జ్వల నిరుపమానదివ్యసౌందర్యశ్రీ విరాజితుడగు సర్వేశ్వరుడు, తన దివ్యమంగళ శ్రీవిగ్రహమున నీరంధ్రముగా తిరుత్తుళాయి మాలికలు దాల్చి క్షణము గూడ నన్నెడబాయకుండ నాజిహ్వారంగసీమను నర్తనమాడుచున్నాడు. కాననే నేనిట్టి దివ్యకవిత సులభసుందరముగ చేయగలుగుచున్నాను!

8. నావినుళ్ నిన్ఱు మలరుమ్ ఞానక్కలైకళు క్కెల్లామ్,
ఆవియు మాక్కైయుమ్ తానే అళిzప్పోడళిప్ప వన్ఱానే,

పూవియల్ నాత్తడ న్దోళన్ పొరుపడై యాళిzశఙ్గేన్దుమ్,
కావి నన్మేని క్కమలక్కణ్ణ నెన్కణ్ణి నుళానే.

టీక:– నావిన్+ఉళ్నిన్ఱు= జిహ్వపైనుండి; మలరుమ్= వికసించునట్టి; ఞానమ్+కలైకళుక్కు= జ్ఞానసాధనము లగు విద్యలకు; ఎల్లామ్= అన్నిటికి; ఆవియుమ్= ప్రాణమైన; యర్థమునకు; ఆక్కైయుమ్= శరీరమగు శబ్దమునకు; తానే= తానే (నిర్వాహకుడు) అయి; అళిzప్పు+ఓడు= సంహారముతో గూడ; అళిzప్పవన్= సృష్టించువాడును; తానే= తానేయై; పూ+ఇయల్= పూలతో నలకరింపబడిన; నాల్= నాలుగు; తడమ్= విశాలమగు; తోళన్= భుజములు గలవాడై; పొరు= యుద్ధమునకు (తగిన); పడై= ఆయుధము లగు; ఆళిz= చక్రమును; శఙ్గు= శంఖమును; ఏన్దుమ్= పూని; కావి= నల్లకలువవంటి; నల్= మంచి; మేని= (తిరు)మేనను; కమలమ్+కణ్ణన్= కమలనేత్రములును గల శ్రియఃపతి; ఎన్+కణ్ణిన్+ఉళ్ళాన్= నానేత్రములలో ఉన్నాడు.

వివ:– సాంగచతుర్వేదప్రతిపాద్యుడు–ఆవేదముల స్వరూపస్థిత్యాదులకు; సకలలోకముల ఉత్పత్తివినాశాదులకు కారణభూతుడు– సుడీ ఆశ్రియఃపతి! సుమసుకుమార చతుర్భుజములతో ఆశ్రితరక్షణకై శంఖచక్రాద్యాయుధములు తాల్చినవాడు గదా స్వామి! నీలోత్పలశరీరుడును కమలదళాక్షుడును అగు ఆసర్వేశ్వరుడు తన యేవంవిధమధుర దివ్యమంగళ విగ్రహసంస్థానమును నాకు గోచరింప జేసి నానేత్రముల యందే సదా వెలుగొందుచున్నాడు!

9. కమలక్కణ్ణ నెన్ కణ్ణి నుళ్ళాన్ కాణ్బ నవన్ కణ్గళాలే,
అమలఙ్గ ళాక విళిzక్కుమ్ ఐమ్బులను మవన్ మూర్తి,
కమల త్తయ నమ్బి తన్నై క్కణ్ణుతలా నొడున్దోత్తి,
అమల త్తెయ్ వత్తో డులక మూక్కి యెన్నెత్తి యుళానే.

టీక:– కమలమ్+కణ్ణన్= కమలనేత్రుడు; ఎన్+కణ్ణిన్+ఉళ్ళాన్= నాకండ్లకగుపించెను; కాణ్బన్= (నేను) సేవించితిని; అవన్కణ్గళాలే= ఆ స్వామి

తననేత్రములతో; అమలఙ్గళ్+ఆక= (నా) దోషములు నశించునట్లు; విళిzక్కుమ్= కటాక్షించును; ఐమ్+పులనుమ్= పంచేంద్రియములను; అవన్మూర్తి= వాని శరీరమే; కమలత్తు= పద్మభవుడగు; అయన్= అజుడను పేరు గల; నమ్బితన్నై= (జ్ఞాన) పూర్తి గల బ్రహ్మను; కణ్ణు+తలాన్+ఒడుమ్= లలాటనేత్రుని (రుద్రుని)తో గూడ; తోత్తి= సృష్టించి; అమలమ్= సత్వగుణము గల; తెయ్వమ్+ఓడు దేవునితో గూడ; ఉలకమ్+ఆక్కి= లోకములను సృష్టించి (శ్రియఃపతి); ఎన్+నెత్తి+ఉళాన్= నాముఖమున వేంచేసియున్నాడు.

వివ:– బ్రహ్మరుద్రేంద్రాది సమస్తదేవతలతోపాటు లోకములుసైతము సృష్టించిన శ్రీమహావిష్ణువు నానేత్రగోచరు డయి యజ్ఞానాది దోషములు విచ్ఛిన్న మగునట్లు నన్ను కటాక్షించెను. అపు డాస్వామిని కన్నులార సేవించి సకలేంద్రియములచే వాని ననుభవించితిని. అట్టి యాప్రభు విప్పుడు నాముఖముననే విరాజిల్లుచున్నాడు.

విశే:– ఎన్కణ్ణినుళ్ళాన్ అనుచో–

శు॥ న సందృశే తిష్ఠతి రూప మస్యన చక్షుషా పశ్యతి కశ్చనైనమ్,
హృదా మనీషా మనసాఽ భిక్లృప్తోయ ఏనం విదు రమృతా స్తే భవన్తి.

మనయెదుట భగవంతునిరూపము నిలువదు. ఈ మాంసచక్షువులతో ఎవరును ఆయనను చూడజాలరు. అను శ్రుతియును–

మనయెదుట భగవంతునిరూపము నిలువదు. ఈమాంసచక్షువులతో ఎవరును ఆయనను చూడజాలరు. అను శ్రుతియును–

శ్లో॥ దివి సూర్యసహస్రస్య భవేద్యుగప దుత్థితా,
యదిభా స్సదృశీ సా స్యాత్ భాసస్తస్య మహాత్మనః.

–భగవద్గీత

ఆకసమున సహస్రసూర్యులొక్కసారి యుదయించిన నెంత ప్రకాశముండునో భగవంతునితేజస్సంత యుండును.

10. నెత్తియుళ్ నిన్నెన్నై యాళుమ్ నిరైమల ర్పాతజ్గళ్ శూడి,
కత్తైత్తుళాzయ్ ముడి క్కోల క్కణ్ణపిరానై త్తొళుzవార్,
ఒత్తైప్పిఱై యణిన్దానుమ్ నాన్ముకను మిన్దిరనుమ్,
మత్తై యమరరు మెల్లామ్ వన్దెన తుచ్చి యుళానే.

టీక:– నెత్తియుళ్ నిన్ను= (నా) ముఖమున నుండి; ఎన్నై= నన్ను; ఆళుమ్= పరిపాలించు; నిరై= అందమైన; మలర్= పుష్పమువంటి; పాతజ్గళ్= శ్రీపాదములను; శూడి= (తమ శిరస్సులందు) ధరించి; కత్తై= గుచ్చబడిన; తుళాzయ్= తులసిని; ముడి= కిరీటమున దాల్చిన వాడును; కోలమ్+కణ్ణన్+పిరాన్= సుందరుడు; ఉపకారియు; అగు కృష్ణుని; ఒత్తై+పిఱై+ఒకచంద్రకళను; అణిన్దానుమ్= శిరసున దాల్చిన రుద్రుడును; నాన్+ముకనుమ్= చతుర్ముఖుడును; ఇన్దిరనుమ్= ఇంద్రుడును; మత్తై= మిగిలిన; అమరరుమ్+ఎల్లామ్= దేవత లందరును; తొళుzవార్= ఆశ్రయింతురు (అట్టి స్వామి) వన్దు= వచ్చి; ఎనతు+ఉచ్చి+ఉళాన్= నాశిరసున నున్నాడు.

వివ:– బ్రహ్మరుద్రాదిదేవత లందరు నా ముఖమున వేంచేసియుండి నన్ను లోగొనినాచే దాస్యము చేయించుకొనుచున్న ఈ శ్రీచరణ పద్మములను తమ శిరస్సులందుంచుకొని తులసీమాలాలంకృత దివ్య దేహుడగు శ్రీకృష్ణు నాశ్రయింతురు. నాశిరసున నిలచియున్న సర్వేశ్వరు డిట్టివాడు గదా!

*** 11. ఉచ్చియుళ్ళే నిఱ్కు న్దేవతేవఱ్కు క్కణ్ణపిరాఱ్కు,**
ఇచ్చెయు టెల్ల వుణర్తి వణ్ కురుకూర్చ్చడకోపన్,
ఇచ్చొన్న వాయిరత్తు ళ్ళివైయు మోర్ పత్తెమ్బిరాఱ్కు
నిచ్చలుమ్ విణ్ణప్పమ్ శెయ్యనీళ్ కళzల్ శెన్ని పొరుమే.

టీక:– ఉచ్చియుళ్ళే= నాశిరసున; విఱ్కుమ్= వేంచేసియున్న; తేవతేవఱ్కు= దేవాధిదేవుడగు; కణ్ణపిరాఱ్కు= శ్రీకృష్ణునకు; ఇచ్చై= తమఇచ్ఛను; ఉళ్= (సర్వేశ్వరుని) హృదయమున; శెల్ల= తోచునట్లు; ఉణర్త్తి= తెలియజేసి; వణ్+కురుకూర్+శడకోపన్= సుందరకురుకాధిపతి నమ్మాళ్వారులు; శొన్న= సాయించిన; ఇ+ఆయి+రత్తుళ్= ఈ వెయ్యిలోని; ఓర్= విలక్షణములగు; ఇవైపత్తుమ్= ఈపదిపాశురములును; ఎమ్+పిరాఱ్కు= మాస్వామికి; విణ్ణప్పమ్ శెయ్య= విన్నపము చేసినచో; నీళ్= దీర్ఘమగు; కళzల్= శ్రీచరణములు; శెన్ని= (వారి) శిరస్సులందు; నిచ్చలుమ్= నిచ్చలు; పొరుమ్= అమరియుండును.

వివ:– తమ శిరస్సున వేంచేసియున్న శ్రియఃపతిపై భక్తితో ఆళ్వారులు సాయించినవి సాటిలేని యీ పది పాశురములు. వీనిని శ్రియఃపతికి విన్నవించువారి శిరస్సుల నాసర్వేశ్వరుని శ్రీచరణ రేణువు లెప్పుడును వదలి యుండవు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

పదవ దశకము

పొరు మానీళ్ పడై

అవ:- సర్వేశ్వరుడకారణముగనే తనతో సంశ్లేషించె ననుచున్నారు-

*** 1. పొరు మానీళ్ పడై యాళిz శఙ్గ త్తొడు,**
తిరుమా నీళ్ కళz లేళుzలకు న్దొళz,
ఒరు మాణి క్కుఱు ళాకి నిమిర్న్ద, అ
క్కరుమాణిక్క మెన్నణ్ణుళ తాకుమే.

టీక:- పొరు= యుద్ధోన్ముఖములును; మా= గొప్పవియు; నీళ్= సమృద్ధిపొందుచున్నవియు; పడై= ఆయుధము లయినవియు నగు; ఆళిzశఙ్గత్తొడు= శంఖచక్రములతో గూడిన (దివ్యమంగళవిగ్రహమును); తిరు= సౌందర్యశ్రీని గలిగి; మా= పూజ్యమై; నీళ్= పొడవైన; కళzల్= శ్రీచరణద్వయిని; ఏళుzలకుమ్= సప్తలోకవాసు లందరును; తొళz= ఆశ్రయించునట్లు; ఒరు= ఒక(సాటిలేని); మాణి+కురుళ్+ఆయ్= బ్రహ్మచారివామనుడై; నిమిర్న్ద= (త్రివిక్రముడై) వృద్ధి నందిన; అ+కరుమాణిక్కిమ్= ఆశ్లాఘ్యనీలమాణిక్యము (శ్రియఃపతి); ఎన్+కణ్+ఉళతు+ ఆకుమే= నానేత్రములం దగుపించును.

వివ:- నముచి మొదలగు శత్రువులపై కోపగించి తమరూపములను పెంచుకొని యుద్ధమునకు సిద్ధమైన శంఖచక్రాదిదివ్యాయుధములు గల దివ్యవిగ్రహసౌందర్యమునకు అతిసుందర శ్రీపాదమును గలిగినవాడై సర్వజీవాత్మలు తన్ను ఆశ్రయింప వీలుగా స్వామి వామనరూపము ధరించెను. త్రివిక్రముడై విజృంభించి ఇంద్రనీలశ్యాముడైన శ్రియఃపతి అట్టి యతిమానుషసౌందర్యముతో నాకు తనదర్శన మనుగ్రహించెను.

విశే:- తిరు మానీళ్ కళzల్ సుందరదీర్ఘ శ్రీపాదము అనుచో-

శ్లో॥ కదా పున శ్శంఖరథాంగకల్పక
ధ్వజారవిందాంకుశవజ్ర లాంఛనమ్,
త్రివిక్రమ, త్వచ్చరణాంబుజద్వయం
మదీయమూర్ధాన మలంకరిష్యతి.

-స్తోత్రరత్నము

"ఓత్రివిక్రమస్వామీ, శంఖచక్రములు, కల్పకము, ధ్వజము, పద్మము, అంకుశము, వజ్రము- ఈలాంఛనములు గల నీపాదపద్మద్వయి నామూర్ధము నెప్పుడలంకరించునో గదా!" యను శ్రీసూక్తియును-

శ్లో॥ తస్యాంచ త్వత్కృపావ న్నిరవధిజనతావిశ్రమార్హావకాశం
సంకీర్ణం దాస్యతృష్ణాకలితపరికరైః పుంభి రానందనిఘ్నైః,
స్నేహో దస్థానరక్షావ్యసనిభి రభయం శార్ఙ్గ చక్రాసిముఖ్యైః
ఆనందై కార్ణవం శ్రీర్భగవతి! యువయో రాహు రాస్థానరత్నమ్.

- శ్రీగుణరత్నకోశము

ఐశ్వర్యఖని వగు నోజగన్మాతా, ఆ పరమపదముననున్న మీఆస్థాన మండపము చేతనకోటిపై మీకు గల యంత సువిశాల మయినది. భగవత్కైంకర్యానందముతో కాలక్షేపము చేయు ముక్త పురుషులతో నది క్రిక్కిరిసి యుండును. భయమున కవకాశము లేకున్నను అచట సుదర్శన పాంచజన్యాది దివ్యాయుధములు సదా భగవద్రక్షణకై అప్రమత్తముగనుండును. ఆ మంటప మిట్టి యభయంకర మైన దని వేదాంతములు వర్ణించుచున్నవి.

-అను శ్లోకార్థమును ప్రకరణోచితములు గదా!

2. కణ్ణుళ్ళే నిఱ్కు జ్ఞాతన్మైయాల్ తొళిzల్,
ఎణ్ణిలుమ్ వరు మెన్నిని వేణ్డువమ్,

మణ్ణుమ్ నీరు మెరియు నల్వాయుమ్,
విణ్ణుమాయ్ విరియ మెమ్బిరానైయే.

టీక:– కాతన్మైయాల్= భక్తితో; తొళిzల్= ఆశ్రయించినచో; మణ్ణుమ్= భూమికిని; నీరుమ్= నీటికిని; ఎరియుమ్= అగ్నికిని; నల్= నుంచి; వాయుమ్= వాయువుకును; విణ్ణుమ్= ఆకాశమునకును; ఆయ్= అంతరాత్మయై; విరియుమ్= వ్యాపించుచున్న; ఎమ్+పిరాన్= నాస్వామి; కణ్+ఉళ్ళే= (మన)నేత్రములలో; నిఱ్క్కుమ్= వసించును ఎణ్ణిలుమ్= (ఈశ్వరుడున్నాడని)తలచినను; వరుమ్= వచ్చును; ఇని= ఇక మీద; ఎన్= దేనిని; వేణ్డువమ్= కోరెదము? (మనకిక కావలసిన దేమి కలదు?)

వివ:– సర్వలోకాధిపతి శ్రియఃపతి–తనపై భక్తి చూపువారికిని, తన యస్తిత్వ మంగీకరించువారికిని, అత్యంత సులభుడై యుండును. ఇట్లుండ మన కిక కావలసిన దేమి?

3. ఎమ్బిరానై, యెన్నైతన్నైతన్నైక్కుమ్
తమ్బిరానై, తణామరై క్కణ్ణనై,
కొమ్బురావు నుణ్ణేరిడై మార్పనై,
ఎమ్బిరానై త్తొళాయ్ మడనెఞ్జమే.

టీక:– మడమ్= విధేయమైన; నెఞ్జమే= (నా)మనసా!; ఎమ్+పిరానై= మాస్వామియు; ఎన్నైతన్నైతన్నైక్కుమ్= నాతండ్రితాత ముత్తాత మొదలగు మావంశస్థులందరకును; తమ్బిరానై= స్వామియును; తణ్= చల్లని; తామరై+కణ్ణనై= పద్మనేత్రుడును; కొమ్బు= ప్రబ్బలితీగెవలెను; అరావు= సర్పమువలెను; నుణ్= సూక్ష్మముగు; నేర్= అనురూపమయిన; ఇడై= నడుము గల శ్రీమహాలక్ష్మిని; మార్పనై= వక్షఃస్థలమును గల; ఎమ్బిరానై= నాస్వామిని; తొళాzయ్= ఆశ్రయింపుమా!

వివ:– ఓమనసా! నాభాగ్యాతిశయముచే నాకు విధేయ మయినావు గదా నీవు. శ్రీమహాలక్ష్మీసమేతుడై తన శీతలదృష్టితో నన్ను కటాక్షించుచున్న నీకులదైవము నాశ్రయించి ఉజ్జీవింపుము.

4. నెఞ్జమే నల్లై నల్లై యున్నై ప్పెత్తాల్
ఎన్ శెయ్యో, మిని యెన్న కుఱైవినమ్,
మైన్దనై మలరాళ్ మణవాళనై,
తుఞ్జుమ్పోతుమ్ విడాతు తొడర్ కణ్డాయ్.

టీక:– నెఞ్జమే= ఓమనసా; నల్లై నల్లై= (నీవు చేసిన పని) చాలమంచిది; ఉన్నై= నిన్ను; పెత్తాల్= (అనుకూల మైన దానినిగా) పొందినచో ఎన్= ఏపని; శెయ్యోమ్= చేయుము? ఇని= ఇక; ఎన్న= ఎట్టి; కుఱైవు+ఇనమ్= కొంత కల్గినవారమైనాము? మైన్దనై= భోగ్యుడై; మలరాళ్= (పుష్పప్రసూత యగు స్త్రీ) లక్ష్మీ దేవికి; మణవాళనై= వల్లభుని; తుఞ్జుమ్+పోతుమ్= (నేను) ఎడబాసినను; విడాతు= విడువకుండ; తొడర్కణ్డాయ్= (మన స్వామిని) అనువర్తింపుమా!

వివ:– ఓ నామనమా! మిక్కిలి మంచిపని చేసినావు. నీవు నాకు సహకరించుచున్నంతకాలము నా కేపనియు నసాధ్యము కాదు. నా కేకొఱతయు నుండదు. ఒకవేళ నే నెప్పుడైన శ్రియఃపతి నెడబాయవలసి వచ్చినను నీవు మాత్ర మాస్వామి నెడబాయక అంటుకొనియే యుండుము.

5. కణ్డాయే నెఞ్జే కరుమఙ్గళ్ వాయ్క్కిన్ఱు, ఓర్
ఎణ్డాను మిన్ఱియే వన్దియలు మాఱు,
ఉణ్డానై యులకేళుz మోర్ మూవడి
కొణ్డానై, క్కణ్డు కొణ్డనై నీయుమే.

టీక:– నెఞ్జే= ఓమనసా; కరుమఙ్గళ్= కర్మ (కార్య)ములు; వాయ్క్కిన్ఱు= ఫలించునపుడు; ఓర్= ఒక; ఎణ్+తానుమ్= తలపు గూడ; ఇన్ఱియే= లేకయే; వన్దు=

వచ్చి; ఇయలుమ్+ఆఱు= ఫలించు విధమును; కణ్డాయే= చూచితివి గదా! ఉలకు+ఏళుzమ్= సప్తలోకములను; ఉణ్డానై= భుజించునట్టి; ఓర్= ఒక; మూ+అడి= మూడుఅడుగులచే; కొణ్డానై= (ఆలోకాలను) స్వీకరించినవానిని; నీయుమ్= నీవును; కణ్డుకొణ్డన= చూచితివి గదా!

వివ:– ఓమనసా! ఇతరాపేక్ష లేకయే సర్వమును ప్రళయమున నారగించినాడు మొదట స్వామి. తర్వాత త్రివిక్రమావతారుడై మూడడుగులతో నాక్రమించి వానిని రక్షించినాడు. అట్టి శ్రియఃపతి దివ్య చేష్టితములు మన మనుభవించినవే గదా! కాలము కలసి వచ్చినపుడనుకోకుండగనే మన యాశ లీడేరును.

6. నీయుమ్ నాను మిన్నేర్ నిఱ్కిల్ మేల్ మత్తోర్,
నోయుమ్ శార్కొడాన్ నెఞ్జమే శొన్నేన్,
తాయు న్దన్దైయుమా యివ్వులకినిల్,
వాయు మీశన్ మణివణ్ణ నెన్దైయే.

టీక:– నెఞ్జమే= మనసా; నీయుమ్= నీవును; నానుమ్= నేనును; ఇన్నేర్= ఇట్లు; నిఱ్కిల్= ఉన్నచో; తాయుమ్= తల్లివలె (ప్రియుడును); తన్దైయుమ్= తండ్రివలె (హితైషియును); ఆయ్= అయి; ఇ+ఉలకినిల్= ఈలోకమున; వాయుమ్= అవతరించిన; ఈశన్= ఈశ్వరుడును; మణివణ్ణన్= నీలమణివర్ణుడును అగు; ఎన్దై= నాస్వామి; మేల్= ఇకమీద; మత్తు= ఏవిధమగు; నోయుమ్= ఉపద్రవమును; శార్కొడాన్= పొందనీయడు; శొన్నేన్= (ఇది నీకు) చెప్పినాను.

వివ:– ఓమనసా! మనమిద్దర మిట్లు మనస్వామిని సదా యాశ్రయించి యున్నచో సర్వప్రాణులను తల్లిదండ్రులవలె పోషించు నాశ్రిత సులభుడగు నాసర్వేశ్వరుడు మన కేబాధలును కలిగింపడు. నామాట గట్టిగ నమ్ముము.

విశే:– నెఞ్జమే శొన్నేన్ మనసా, నీకు చెప్పినాను అనునెడ–

శ్లో॥ ఇదంతే నాఽతపస్కాయ నాఽభక్తాయ కదాచన,
సచాఽశుశ్రూషవే వాచ్యం నచ మాంయోఽభ్యసూయతి.
–భగవద్గీత

ఈరహస్యము తపోవిహీనునకు, భక్తిరహితునకు, శుశ్రూషావంచితునకు, అసూయాళువుకు నీవు చెప్పరాదు– అని పల్కిన గీతాచార్యుని సూక్తి మననీయము గదా.

7. ఎన్దైయే యెన్ఱు మెమ్బెరుమా నెన్ఱుమ్,
శిన్దైయుళ్ వైప్పన్ శొల్లువన్ పావియేన్,
ఎన్దైయేమ్బెరుమా నెన్ఱు, వానవర్
శిన్దైయుళ్ వైత్తుచ్చొల్లుమ్ శెల్వనైయే.

టీక:– వానవర్= నిత్యసూరులు; ఎన్దై= నాస్థితికి కారణమైనవాడు; ఎమ్+పెరుమాన్= నాకు పరమశేషి అని; శిన్దైయుళ్ వైత్తు= ధ్యానించి; శొల్లుమ్= స్తుతింపదగిన; శెల్వనై= ఐశ్వర్యము గల మాధవుని; పావియేన్= పాపినగు నేను; ఎన్దైయే= నాకు స్థితిహేతుభూతుడు; ఎన్ఱుమ్= అని; ఎమ్+పెరుమాన్+ఎన్ఱుమ్= నాకు పరమశేషి అని; శిన్దైయుళ్= మదిలో; వైప్పన్= ఉంచెదను; శొల్లువన్= (వాక్కుతో) పల్కెదను.

వివ:– పరిశుద్ధహృదయులగు నిత్యసూరులు తమకు సర్వవిధ బంధువునిగా తలచి యాశ్రీమన్నారాయణుని ధ్యానించి స్తుతింతురు. అట్టి పవిత్రాతిపవిత్రుడగు శ్రియఃపతిని పాపమయమనస్సుతో స్మరించుటయే గాక నాఅపవిత్రవాక్కుతో వాని నామములు పల్కి దూషించిన వాడనే మయినాను.

8. శెల్వనారణ నెన్ఱ శొల్కేట్టలుమ్,
మల్కు జ్కణ్పని నాడువన్ మాయమే,

అల్లునన్ పకలు మిడైవీ డిన్ఱి,
నల్కి యెన్నై విడాన్ నమ్బి నమ్బియే.

టీక:– శెల్వమ్+నారణన్= శ్రీమన్నారాయణుడు; ఎన్ఱు= అను; శొల్= తిరునామము; కేట్టలుమ్= విన్నపుడే; కణ్= నేత్రములనుండి; నీర్= ఆనందబాష్పము; మల్కమ్= ప్రవహించును; నాడువన్= (వెంటనే) నేను (వానిని) సమీపింతును; మాయమే= ఏమాశ్చర్యమో?; నమ్బి= పూర్ణుడగు స్వామి; నల్= మంచి; అల్లుమ్= రాత్రియందును; పకలుమ్= పగటియందును; ఇడైవీడు+ఇన్ఱి= ఎడతెగకుండ; నల్కి= ప్రీతి చూపి; ఎన్నై= నన్ను; నమ్బి= (దాసునిగా) నమ్మి; విడాన్= విడువడు.

వివ:– శ్రీమన్నారాయణనామము విన్నపుడే నానేత్రములనుండి యానందబాష్పములు కారును. అంతట నిండియున్నను నాస్వామిని ఎచ్చట నున్నాడని వెదకి పట్టుకొనగలను? (ప్రహ్లాదుని యంతటి దృఢాభినివేశము నాకు లేదు గదా) సమస్తైశ్వర్యములు నక్షయముగా నమరిన యాశ్రియఃపతియును నన్ను తన దాసునిగా నమ్మినాడు. కాననే నాయం దమిత వాత్సల్యముతో రేబవళ్ళు నన్నొక క్షణమైనను వదలక యున్నాడు; ఇదేమాశ్చర్యము?

విశే:– ఈపాశురార్థము నెంత మధురముగా పద్యబద్ధము చేసినారో యొక మహాకవి యగు పరమభాగవతశిఖామణి!

ప॥ కన్నుందమ్ములనుండి సమ్ముదమునం గన్నీ రదే కారు, శ్రీ
మన్నారాయణదివ్యనామ మది యేమాత్రంబు విన్పించినన్
మన్నాథుం దరిసించి చేరునెడ బ్రేమం జేర్చి రేయింబవల్
నన్ను న్మన్ననజేయు, నమ్మి విడఁడేనా, డేమి యాశ్చర్యమో!

– శఠకోపగీతామృతము

*** 9. నమ్బియై త్తెన్కుఱుఙ్గుడి నిన్ఱ, అ**
చ్చెమ్బొనే తికళుzన్దిరుమూర్తియై,
ఉమ్బర్ వానవ రాతియ ఇ్యోతియై,
ఎమ్బిరానై యెన్ శొల్లి మఱప్పనో.

టీక:– తెన్= దక్షిణదిశయందలి; కుఱుమ్+కుడినిన్ఱ= తిరుక్కురుంగుడి యను దివ్యదేశమున వేంచేసియున్న; నమ్బియై= సర్వైశ్వర్యపూర్ణుడును; అ+శెమ్+పొన్+ఏ=మంచి పచ్చ బంగారమువలె; తికళుzమ్= ప్రకాశించు; తిరుమూర్తియై= దివ్యసుందరవిగ్రహుడును; ఉమ్బర్= మేలైన; వానవర్= తేజోరూపుడును అగు; ఎమ్+పిరానై= నాస్వామిని; ఎన్+శొల్లి= ఏమాటను చెప్పి; మరప్పనో= మరచెదను!

వివ:– సమస్తైశ్వర్యపరిపూర్ణుడై నిత్యసూరులతో గూడ తిరుక్కురుంగుడియందు వేంచేసి యుండి తనదివ్యసౌందర్యశ్రీతో నన్ను వశపరుచుకొన్న యాస్వామి నేసాకుతో మరువగలను?

10. మఱప్పుమ్ ఞానముమ్ నానొన్ఱుణర్న్దిలన్,
మఱక్కు మెన్ఱు శెన్దామరై క్కణ్ణొడు,
మఱ ప్పర వెన్నుళ్ళే మన్నినా న్ఱనై,
మఱప్పనో విని యా నెన్మణియైయే.

టీక:– మఱప్పుమ్= మరపు అని; ఞానముమ్= జ్ఞానము అని; ఒన్ఱుమ్= ఒకటి (ఏది)యు; నాన్= నేను; ఉణర్న్దు+ఇలన్= (ఇట్టి జ్ఞానమును కల్గించి) ఎరుగును; మఱక్కుమ్+ఎన్ఱు= నేను మరచిపోదు నని; శెమ్+తామరై+కణ్+ఒడు= ఎర్రతామరలవంటి నేత్రములతో; మఱప్పు+అర= (నా)మరపు నశించునట్లు; ఎన్+ఉళ్ళే= నామదిలో; మన్నినాన్= తన్నై= అమరియుండి; ఎన్+మణియై= మణివంటి నా స్వామిని; ఇని= ఇకమీద; యాన్= నేను; మఱప్పనో= మరచెదనా!

వివ:– ఆచేతనమువలె జ్ఞాన మిట్టిదని మర పిట్టిదని యెరుగని అజ్ఞానికి నాకు జ్ఞాన మిచ్చి దానిని మరచిపోకుండ తనయద్భుత రూపముతో నామనస్సున నిత్యనివాసము చేయు శ్రియఃపతిని నే నెట్లు మరువగలను.

విశే:– ఇట నీశ్లోకభావము మననీయము–

శ్లో॥ ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా.

–భగవద్గీత

ఇట ఈశ్రుతిసూక్తి గూడ ప్రకరణోచితమే యగు గదా–

శ్రు॥ పద్మకోశప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్
అధోనిష్ట్యా వితస్త్యాంతే నాభ్యాము పరితిష్ఠతి;
తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః.

పద్మకోశమువంటి హృదయము నాభికి పైభాగమున అధోముఖముగ నుండును. తచ్ఛిఖామధ్యమున పరమాత్మ వెలుగుచుండును.

*** 11. మణియై వానవర్ కణ్ణనై త్తన్నతో**
రణియై, త్తెన్కురుకూర్చ్చడకోపన్, శొల్
పణిశై యాయిరత్తు ళ్ళివైపత్తుడన్,
తణి విలర్ కఱ్ఱరేల్ కల్వివాయుమే.

టీక:– మణియై= రత్నద్యుతిశోభితుడును; వానవర్= నిత్యసూరులకు; కణ్ణన= నిర్వాహకుడును; తన్నతు+ఓర్+అణియై=తనకు తానే అలంకారమును అగు శ్రియఃపతి నుద్దేశించి; తెన్= సుందరమైన; కురుకూర్+శడకోపన్= తిరునగరిలో విరాజిల్లు నమ్మాళ్వారులు; శొల్= శ్రీసూక్తులతో; పణి= పని (కైంకర్యము); శెయ్=

చేసిన; ఆయిరత్తుళ్= వేయి (పాశురముల)లో; ఇవైపత్తుమ్= ఈపదియును; ఉడన్= (ప్రీతితో) గూడి; తణివు+ఇలర్= అశ్రద్ధ లేనివారై; కఱ్ఱర్+ఏల్= అభ్యసించినచో; కల్వి= ఆవిద్య; వాయుమ్= ఫలము నిచ్చును.

వివ:– నిత్యసూరినియామకుడై అద్వితీయుడై నాకత్యంతసులభుడగు శ్రియఃపతిని గూర్చి నమ్మాళ్వారులు వాచికకైంకర్యముగా సాయించిన యీ పదిపాశురములను పాడెడు వారికి ఈపాశురములే సర్వఫలములను ఇచ్చును.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరువడికళే శరణమ్!

ద్వితీయ శతకము

శ్రీమతే రామానుజాయ నమః

ద్వితీయ శతకము

మొదటి దశకము

వాయుమ్ తిరై యుకళుమ్

అవ :- ఇందు ఆళ్వారులు నాయికయై తాము పడునట్టి విరహావస్థనే కానిపించు చేతనాచేతనములపై నారోపించి వాని బాధ చూచి తాము గూడ బాధ పడుచున్నారు:-

***1. వాయుమ్ తిరై యుకళుమ్ కానల్ మడనారాయ్,**
ఆయు మమరులకు న్దుఞ్జిలుమ్ నీ తుఞ్జాయాల్,
నోయు మ్పయలైమైయుమ్ మీతూర వెమ్మేపోల్
నీయుమ్ తిరుమాలాల్ నెఞ్జమ్ కోట్పట్టాయే.

టీక :- వాయుమ్= సమీపించుచున్న; తిరై= అలలు; ఉకుళుమ్= పొరలుచున్న; కానల్= సయుద్రతీరమందలి; మడమ్+నారాయ్= బింకము గల సారసపక్షి! ఆయుమ్= (నీ) తల్లియు; అమర్+ఉలకుమ్= నిత్యసూరిలోకమును; తుఞ్జిలుమ్= నిద్రించినను; నీ= నీవు; తుఞ్జాయాల్= నిద్రించవేమి?; నోయుమ్= (మనో) వ్యాధియు; పయలైమైయుమ్= పాలిపోవుటయును; మీతూర= బైటపడునట్లు; ఎమ్మేపోల్= మావలె; నీయుమ్= నీవును; తిరుమాలాల్= శ్రియఃపతిచే; నెఞ్జమ్= హృదయమును; కోళ్పట్టాయే= పోగొట్టుకొంటివా యేమి?

వివ:- అలలు చెలరేగు సముద్రతీరమున సంచరించుచున్న ఓ సారసపక్షీ! నీ తల్లియు నిద్రలేని నిత్యసూరులును నిద్రపోయినను నీవు మాత్రము నిద్రించకున్నావు. నీ శరీరము గూడ పాలిపోయినదేమి? నీవు గూడ మావలెనే సర్వేశ్వరుని ప్రేమించి తద్విరహముచే నిట్లు చెడిపోతివా యేమి?

విశే:– నిత్యసూరులు నిద్రలేనివా రనుటను:– "తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః" అను శ్రుతిసూక్తి విరించును. అట్టివారికి గూడ ఒకప్పుడు ప్రమాదముచే కునుకు పట్టినను పట్టవచ్చునేమో గాని ఈ యాళ్వారులు భగవద్విరహార్తిచే నిద్రయను మాటే యెరుగ రనుట ఎట్టి పరాకాష్ఠ !

శ్రియఃపతిని దర్శించినవారికిని, దర్శించనివారికిని నిద్రపట్టకపోవుట సమానమే యనుచున్నారు విశిష్టాద్వైతదర్శనజ్యోతిఃస్తంభము శ్రీపిళ్ళ లోకాచార్యులవారు ముముక్షుప్పడిలో:–

సూ. "కణ్ణారక్కణ్డు కళిzవ తోర కాతలుత్తార్క్కు ముణ్డో
కణ్కళ్ తుఞ్జుతల్" ఎన్దిరపడియే కాణ్బతర్క్కు
మున్బురక్కమిల్లై; కణ్డాల్ "సదా పశ్యంతి" యాకైయాలే
ఉరక్కవిల్లై.

సూ. పళుzతే పల పకలుమ్ పోయిన వెన్ఱు ఇళzన్దనాళుక్కు
క్కూప్పిడుకిరవనుక్కు ఉరఙ్గవిరకిల్లై.

సూ. "అన్ఱు నాన్ పిరన్దిలేన్ పిరన్దపిన్ మఱన్దిలేన్" ఎన్నా నిన్ఱార్కళిఱే.

'కండ్లార సేవించినగాని తృప్తి చెందని విలక్షణప్రేమలో మునిగిన వారలకు కంటికి కునుకుండునా? అన్నట్లుగా సర్వేశ్వరుని సేవించుటకుమునుపు నిద్ర యుండదు. 'నిత్యసూరులు కనుమూత పడకుండ చూచుచునే యుందురు'– అన్నట్లుగా చూచిన తర్వాత నిద్ర యుండదు.

'అయ్యో, వ్యర్థముగా రోజులు గతించి పోయినవే' అన్నట్లు గత జలసేతుబంధనము చేయువానికిని నిద్రించుట కవకాశము లేదు. 'ఆనాడు అనగా భగవద్దర్శనమునకు పూర్వము నేను పుట్టినట్లు కానేకాదు. పుట్టిన పిమ్మట అనగా భగవద్దర్శనమైన పిమ్మట ఆ సంగతి మరవనేలే' దని గదా తిరుమంగయాళ్వారులు సాయించినారు!

2. కోట్పట్ట శిన్దైయైయాయ్ క్కూర్వాయ వన్ఱిలే,
శేట్పట్ట యామఙ్గళ్ శేరా తిరఙ్గుతియాల్,
ఆట్పట్ట నెమ్మేపోల్ నీయు మరవణై యాన్
తాట్పట్ట తణ్డుళాzయ్ త్తామ జ్కాముత్తాయే.

టీక:– కూర్+వాయు= క్రూరముగా (జాలి కలుగునట్లు) కూయు చున్న; అన్ఱిలే= ఓ గోరువంకా! కోళ్పట్ట= (మాధవునిచే) అపహరింపబడిన; శిన్దైయై+ఆయ్= మనస్సు గలదానవై; శేళ్పట్ట= పొడవైన (దీర్ఘమైన); యామఙ్గళ్= జాములందు; శేరాతు= ప్రక్క మీద చేరక; ఇరఙ్గుతియాల్= దుఃఖించుచున్నావు; ఆళ్పట్ట= దాస్యము పొందిన; ఎమ్మేపోల్= మావలెనే; నీయుమ్= నీవును; అరవణైయాన్= ఆదిశేషుడు శయ్యగా గల శ్రియఃపతి యొక్క; తాళ్పట్ట= శ్రీచరణములకు సంబంధించిన; తణ్= చల్లని, తులసి యొక్క, తామమ్= దామము (మాల)ను; కాముత్తాయే= కామించితివా?

వివ:– ఓ గొరవంకపక్షీ! రాత్రి యంతయు నిద్రించక హృదయ విదారకముగ రొద చేయుచు దుఃఖించుచు నీవు గూడ శేషశాయికి దాసుల మగు మావలెనే వాని శ్రీపాదములందలి తులసీమాలిక నాశించి దానిని పొందలేక యీ యవస్థకు గురి యయితివా యేమి!

3. కాముత్తకైయఱవో డెల్లే ఇరాప్పకల్,
నీము త్తక్కణ్డుయిలాయ్ నెఞ్జురుకి యేఙ్గుతియాల్,
తీముత్తైన్నిలజై యూట్టినాన్ తాళ్నయన్ద,
యాముత్తతుత్తాయో వాళిzకనై కడలే.

టీక:– కాముత్త= ఆశించిన; కైయఱవోడు= వస్తువు పోవుటచే; రా+పకల్= రేబవళ్లు; ముత్త= మొత్తము; నీ= నీవు; కణ్తుయిలాయ్= నిద్రింపవు; నెఞ్జు= (నీ) మనస్సు; ఉరుకి= కరగి; ఏఙ్గుతియాల్= కేకలువేయుచున్నావు. తెన్+ఇలఙ్గై= దక్షిణ దిశ యందలి ఈ పట్టణము; ముత్త= అంతయు; తీ= అగ్నికి; ఊట్టినాన్= ఆహుతి

చేసినవాని; (దశరథరాజకుమారుని) తాళ్= శ్రీపాదములను; నయన్ద= ఆశించిన; యామ్= మేము; ఉత్తతు= పొందినదానిని; ఉత్తాయో= (నీవును) పొందినావా? ఎల్లే= ఏమాశ్చర్యము! కనై= (హోరుమని) మ్రోగుచున్న; కడలే= ఓసముద్రుడా! వాళిz= సుఖముగానుండును.

వివ:– ఓ సాగరుడా! రేబవళ్ళు నిద్రవదలి బొబ్బలు పెట్టుచు న్నావేమి? లంకను తన క్రోధాగ్నిచే కాల్చిన శ్రీరామచంద్రమూర్తి శ్రీపాద మూలము నాశించి భగ్నాశుడవై మావలెనే నీవు గూడ నిట్లు భగవద్వియోగార్తితో కుందుచున్నావా యేమి? ఇంక కుందకుము, నీ కోరిక త్వరలోనే ఫలించును.

4. కడలుమ్మలైయుమ్ విశుమ్బుమ్ తుళాz యెమ్పోల్,
శుడర్కొళిరాప్పకల్ తుఞ్ఞైయాల్ తణ్ వాడాయ్,
అడల్కొళ్ పడై యాళిz యమ్మానై క్కాణ్బాన్ నీ,
ఉడలమ్ నోయుత్తాయో పూళిzతో ఊళిzయే.

టీక:– తణ్= చల్లని; వాడాయ్= ఓ వాయువా; ఎమ్+పోల్= నావలెనే; శుడర్కొళ్= చంద్రసూర్యులను తేజస్సుగల; ఇరా+పకల్= రేబవళ్ళయందు; (ఒకప్పుడును) తుఞ్ఞైయాల్= నిద్రింపకనేయున్నావు. అడల్కొళ్= బలము గల; పడై= ఆయుధమగు; ఆళిz= చక్రము గల; అమ్మానై= ప్రభువును; కాణ్బాన్= కాంచుటకై; కడలుమ్= సముద్రములందును; మలైయుమ్= పర్వతములందును; విశమ్బుమ్= ఆకాశమందును; తుళాzయ్= (ఆస్వామిని) వెదకి; ఊళిzతోర్+ఊళిz= కాలమంతయు; ఉడలుమ్= ఒడలు (శరీరము)న్నంతవరకు; నీ= నీవు; నోయ్= వ్యాధిని; ఉత్తాయ్= పొందితివా?

వివ:– ఓ మలయమారుతమా! నావలె నిద్ర యెఱుగక యీదుఃస్థితిని తెచ్చుకొంటివా యేమి? చక్రధరుని సేవింప నాశించి సముద్రములు–నదులు, కొండలు–కోనలు, గుట్టలు–మిట్టలు సర్వత్ర ఆ స్వామిని వెదకి వెదకి వేసారి, నీ కోరిక తీరనందుననే యీ వియోగవ్యథకు పాలుపడితివా యేమి?

5. ఊళిzతోఱూళిz యులకుక్కు నీర్ కొణ్డు
తోళిzయరుమ్ యామమ్పోల్ నీరాయ్ నెకిళ్zకిన్ఱ
వాళిzయ వానమే నీయు మ్మతుశూతిన్,
పొళిzమైయిల్ పట్టవన్కణ్ పాశత్తాల్ నైవాయే.

టీక:– ఊళిzతోఱ్+ఊళిz= కల్పకల్పమందును; ఉలకుక్కు= లోకములను నింపుటకై; నీర్= నీరు; కొణ్డు= కైకొని; తోళిzయరుమ్= మా చెలులును; యామమ్+పోల్= మేమును వలె; నీర్+ఆయ్=నీరయి; నెకిళ్zకిన్ఱ= కరిగిపోవుచున్న; వానమే= (ఓ)మేఘమా! నీయుమ్= నీవును; మతుశూతన్= మధుహంత యగు సర్వేశ్వరుని; పొళిzమైయిల్= వీర్యగుణమునకు; పట్టు= చిక్కి (ఆకృష్టుడవై); అవన్కణ్= వానియందు; పాశత్తాల్= ప్రేమపాశముచే; నై వాయే= దుఃఖము పొందితివా యేమి? వాళిzయ= (నీకు) మంగళము!

వివ:– ఓ మేఘమా! లోకములన్నియు జలమయమయిపోవునట్లు నీరయి కరిగిపోవుచున్న నీ వా శ్రియఃపతి దివ్యచేష్టితములకు చిక్కి వానియందు మిక్కిలి వ్యామోహము పెంచుకొని అది లభించనందున మా దురవస్థనే పొందితివా యేమి?

6. నైవాయ వెమ్మేపోల్ నాణ్మతియే నీ యిన్నాళ్,
మైవా నిరుళzకత్తాయ్ మాళాzన్దు తేమ్బుతియాల్
ఐవా యరవణై మే లాళిzప్పెరుమానార్,
మెయ్ వాశకజ్గేట్టున్ మెయ్నీర్మై తోత్తాయే.

టీక:– నాణ్+మతియే= ఓ బాలచంద్రుడా; నీ= నీవు ఇ+నాళ్= ఈ దినమున; మై= కాటుకవలె; వాన్= ఆకాశమందలి; ఇరుళ్= చీకటిని; ఆకత్తాయ్= పోగొట్టకపోతివి; మాళాzన్దు= ప్రకాశము లేక; తేమ్బుతియాల్= క్షీణించిపోవుచున్నావు; నైవాయ= నొచ్చియున్న; ఎమ్మేపోల్= మావలెనే; ఐ+వాయ్= ఐదు నోళ్ళుగల;

అరవు+అణై మేల్= శేషశయ్య మీద; (పవ్వళించిన) ఆళిz= చక్రము గల; పెరుమానార్= గొప్పవాని (శ్రియఃపతి) యొక్క; మెయ్= సత్యమైన; వాశకమ్= వాచికము (వాక్కు)ను; కేట్టు= విని; ఉన్= నీ; మెయ్= శరీరమందలి; నీరై ్మ= అందమును; తోత్తాయే= పోగోట్టుకున్నావా?

వివ:– ఓ బాలచంద్రుడా! నీ పని వెలుతురు వెదజల్లి చీకటులు పోగొట్టుట కదా! నీ విపు డా పని చేయకపోగా సహజకాంతిని కోలుపోయిన దశ నందినా వేమి? అయ్యో, నీ కెంత కష్టము వచ్చిపడినది! నీ యీ బాధకు కారణమేమి? ఒకవేళ నీవు గూడ మావలెనే సర్వేశ్వరు డసత్యమాడడని నమ్మి యాతనిపై మరులు గొని నీకున్న యందము గూడ చెడగొట్టుకొంటివా యేమి? ఎంత అమాయకుడవు! ఎంత మతిలేనివాడవు!!

విశే:– గోదాదేవి నాయ్చ్చియార్ తిరుమొళిలో తన విరహార్తిని వెల్లడించిన తీరుగూడ సహృదయైకసంవేద్యము–

పా॥ కోవై మణాట్టినీయున్ కొళుzఙ్గని కొణ్డెమ్మై
ఆవి తొలైవియేల్ వాయళzకర్ తమ్మై యఙ్ఞుతుమ్
పావియేన్ తోన్ఱి ప్పామ్బణైయార్ క్కుమ్ తమ్పామ్బుపోల్
నావు మిరణ్డుళవాయ్త్తు నాణిలియేనుక్కే.

ఓ బింబ(దొండ) లతాదేవీ! నీ యెర్రని పండ్లతో శ్రీకృష్ణుని అధరమును స్మరింపజేసి నన్నెందుకు హింసించుచున్నావు? ఇట్టి కన్యావధ మానుకొనుము. నేను జన్మించిన తర్వాతనే శేషశాయి తన శయ్యయగు శేషాహివలె తాను గూడ రెండు నాలుకలు గలవాడు (నన్ను రక్షింపజాలనివాడు) అయినాడు. ఈ మోస మాయనగూడ నా యొక్కతెకు మాత్రమే చేయుచున్నాడు. ఇది నా దౌర్భాగ్యము గాక మరేమి?

7. తోత్తోమ్మడ నెఞ్జ మెమ్బెరుమాన్ నారణఱ్క్కు ఎమ్
ఆత్తామై శొల్లి యళుzవోమై నీ నడువే
వేత్తోర్వకైయి ఱ్కొడితా యెనై యూళిz,
మాత్తాణ్మై నిత్తియో వాళిzకనై యిరుళేz.

టీక:– ఎమ్+పెరుమాన్=మా స్వామి నారణఱ్కు= నారాయణునకై; మడమ్+నెఞ్జమ్= విధేయమగు మనస్సును; తోత్తోమ్= పోగొట్టుకొని; ఎమ్= మా; ఆత్తామై= వియోగక్లేశమును; శొల్లి= ముచ్చటించుకొనుచు; అళుzవోమై= దుఃఖించుచున్న (మమ్ముద్దేశించి); నీ= నీవు; నడువే= నడుమవచ్చి; వేత్తోర్= శత్రువులు; వకైయిల్= చేయు పద్ధతికంటె; కొడితాయ్= క్రూరచేష్ట కలిగి; ఎనై+ఊళిz= ఎల్ల కాలమును; మాత్తాణ్మై= (మమ్ము) హింసించుటకై; నిత్తియో= నిలచియుంటివి; ఇరుళే= ఓ చీకటీ; వాళిz= (నీకు) సుఖము (అగుగాక.)

వివ:– ఓ చీకటీ! మేమే మా మనస్సునకు, ధార పోసుకొని పరస్పరము మా కష్టము చెప్పుకొని దుఃఖించుచుండగా నీ విప్పుడు మా నడుమజేరి ఇట్లు పరస్పరముఖావలోకము లేకుండజేసి బాధించుచున్నావు. పోనిమ్ము. మేము గాక పోయిన మానె; నీవైన సుఖసంతోషములతో నుండుము. అంతే చాలును.

విశే:– ఇట వాలిమరణము విన్న శ్రీరామచంద్రుడు దుఃఖముతో నిశ్చేష్టుడైన తీరు స్మరణీయము :–

శ్లో॥ ఇత్యేవమార్తస్య రఘుప్రవీరః
శ్రుత్వా వచో వాలిజఘన్యజస్య;
సంజాతబాష్పః పరవీరహంతా
రామో ముహూర్తం విమనా బభూవ.

8. ఇరుళిzన్ తిణివణ్ణమ్మానీర్ క్కళిzయే పోయ్
మరళు త్తిరాప్పకల్ తుఞ్జిలుమ్ నీ తుఞ్జాయాల్

ఉరుళుమ్ శకట ముతైత్త పెరుమానార్
ఆరుళిన్ పెరు నశైయా లాళాzన్దు నొన్దాయే.

టీక:– తిణి= దట్టమైన; ఇరుళిన్= చీకటియొక్క; వణ్ణమ్= వర్ణము గల; మా= గొప్ప; నీర్= జలముగల; కళిzయే= ఓ ఉప్పుకాలువా! పోయ్= మిక్కిలి; మరుళ్+ఉత్తు= అజ్ఞానము గలిగి; ఇరా+పవల్= రేబవళ్ళు; తుఞ్జిలుమ్= గడచినను; నీ= నీవు; తుఞ్జాయాల్= నిద్రింపవు; ఉరుళమ్= దొర్లుచున్న; శకటమ్= బండిని; ఉతైత్త= తన్నిన; పెరుమానార్= స్వామియొక్క; అరుళిన్= కృపయందు; పెరు= మిక్కిలి; నశైయాల్= ఆశలో; ఆళాzన్దు= మునిగి; నొన్దాయే= బాధపడుచున్నావా యేమి?

వివ:– కారుచీకటివంటి నల్లని ఓ ఉప్పుకాలువా, శకటాసురసంహారియగు శ్రీకృష్ణునియొక్క దయను గోరి అది లభింపనందున నీవును మతిపోయి నిద్రపట్టక సదా బాధపడుచున్నావా, యేమి?

9. నొన్దారా క్కాతల్ నోయ్ మెల్లావి యుళ్ళులర్ త్త
నన్దా విళక్కమే నీయు మళియత్తాయ్,
శెన్దామరై త్తడజ్గణ్ శజ్గనివా యెమ్పెరుమాన్
అన్దామత్తణ్దుళాz యాశైయాల్ వేవాయే.

టీక:– నన్దా= ఎడతెగక (విలుగు); విళక్కమే= దీపమా! అళి యత్తాయ్= (ఎల్లరచే) కరుణింపదగిన; నీయుమ్= నీవును; నొన్దు= బాధ పడి; ఆరా= ఆరని; కాతల్= ఆశయను; నోయ్= వ్యాధి; మెల్= మెల్లని; అవి= ప్రాణమును; ఉళ్+ఉలర్త్త= లోపల నెండింపజేయునట్లు; శెమ్= ఎఱ్ఱని; తామరై= తామరపూవు వలె; తడమ్= విశాలమైన; కణ్= కన్నులు గలవాడును; శెమ్= ఎఱ్ఱని; కవి= పండువలె భోగ్యమైన; వాయ్= అధరము గలవాడును; ఎమ్+పెరుమాన్= మా స్వామి(యు అయిన వాని) యొక్క; అమ్= అందమైన; తణ్= చల్లని; తుళాzయ్తామమ్= తులసీ దామము మాలయందు; ఆశైయాల్= ఆశచే; వేవాయే= మండుచుంటివా యేమి?

వివ:– ఎప్పుడు నొక్కతీరుగా వెలుగుదీపమా ! ఎంతకాల మనుభవించినను తీరని యాశ యను వ్యాధి నీ ప్రాణమును మిక్కిలి బాధించుచున్నది కాబోలు. శ్రియఃపతియొక్క సుందరపద్మలోచనములను, మధురబింబాధరమును, తులసీమాల యందమును సేవించుట కాశపడి యది లభింపనందున నిట్లు హృదయతాపము వెల్లడియగునట్లు వెలుగుచున్నావా యేమి?

10. వేవారా వేట్కై నోయ్ మెల్లావి యుళ్ళులర్త్త,
ఓవా తిరాప్పక లున్బాలే వీళ్zత్తొళిzన్దాయ్,
మావాయ్ పిళన్దు మరుతిడైపోయ్ మణ్ణళన్ద,
మూవా ముతల్వా విని యెమ్మై చ్చోరేలే.

టీక:– వేవు+ఆరా= మండించి ఆరని; వేట్కైనోయ్= ఆశయను వ్యాధి; మెల్+ఆవి= మృదు వగు నా ప్రాణమును; ఉళ్+ఉలర్ త్త= లోన నెండింపజేయునట్లు; ఇరా+పకల్= రేయింబగళ్లు; ఓవాతు= ఎడబాయక; ఉన్బాలే= నీయందు; వీళ్zత్తు+ఒళిzన్దాయ్= దొరకునట్లు చేసితివి. మా= గుఱ్ఱము అయిన కేశి యను రక్కసుని; వాయ్= నోటిని; పిళన్దు= చీల్చినవాడవును; మరుతు= మద్ది చెట్ల యొక్క; ఇడై= మధ్యను; పోయ్= చేరి ఉన్నవాడవును; మణ్= భూమిని; అళన్ద= కొలిచినవాడవును; మూవా= నవయౌవనవంతుడవును; ముతల్వా= కారణభూతుడవును నగు శ్రీపతీ! ఇని= ఇక మీద; ఎమ్మై= మమ్ము; శోరేల్= వదలకుము.

వివ:– జగత్కారణుడవైన స్వామీ! కృష్ణావతారమున నీవు చేసిన కేశిసంహారము, యమళార్జున భంజనము మొదలగు దివ్యచేష్టలను, ముల్లోకములను కొలిచిన నీ త్రివిక్రమాపదానమును, కల్యాణగుణసంపన్న దివ్యమంగళవిగ్రహ సౌందర్యలావణ్యములను, నాకు జూపి దివానిశము నీయందాశను నాకు కల్గించి నన్ను బాధించుచున్నావు. ఇక నైన నన్ను విడువక స్వీకరింపుమా!

*** 11. శోరాత వెప్పొరుట్కు మాతియామ్ శోతిక్కే**
ఆరాత కాతల్ కురుకూర్ చ్చడకోపన్
ఓరాయిరమ్ శొన్న వవత్తు ళివై పత్తుమ్
శోరార్ విడార్ కణ్ణీర్ వైకున్దమ్ తిణ్ణనవే.

టీక:–శోరాత= కొరత లేక; ఎ+పొరుట్కుమ్= అన్ని వస్తువులకును; ఆతియామ్= కారణమై; శోతిక్కే= పరంజ్యోతియగు సర్వేశ్వరునకే; ఆరాత= (ఎంత యనుభవించినను) తృప్తి కలుగని; కాతల్= ఆశ గల; కురుకూర్= కురుకాపురి కధిపతి; శడకోపన్= నమ్మాళ్వారులు; ఓర్+ఆయిరమ్= ఒక వెయ్యి (పాశురములు= ఇంపైన స్వరము, సంగీతము గలవి) గా; శొన్న= సాయించిన; అవత్తుళ్= వానిలో (ఆ దశకములలో); ఇవై పత్తుమ్= ఈ పదియును; శోరార్= వదలకుండ అనుసంధించువారు; వైకున్దమ్= వైకుంఠమును; విడార్కణ్ణీర్= విడువరు సుడీ; తిణ్ణన్= (ఇది) నిశ్చయము.

వివ:–సర్వలోకమూలమై, పరంజ్యోతిఃస్వరూపు డగు శ్రియఃపతి యెడ మిక్కిలి భక్తి గల నమ్మాళ్వారులు అనుగ్రహించిన యీ పది పాశురములను విడువకుండ నధ్యయనము చేయువారు. తప్పక పరమపద మందుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

తిణ్ణన్వీడు

అవ:– శ్రీకృష్ణుడే జగదీశ్వరుడు అని ఉపదేశించుచున్నారు:–

*** 1. తిణ్ణన్ వీడుముతల్ ముళుzతుమాయ్**
ఎణ్ణిన్ మీతియ నెమ్బెరుమాన్,
మణ్ణుమ్ విణ్ణుమెల్లా ముడ నుణ్డనమ్
కణ్డన్ కణ్ణల్ల తిల్లై యోర్ కణ్ణే.

టీక:– వీడుముతల్= మోక్షము మొదలగు, ముళుzతుమ్= మొత్తము (పురుషార్థముల)ను; ఆయ్= (ఇచ్చువాడు) అయి; ఎణిన్= అసంఖ్యేయ మగు, మీతియన్= కల్యాణగుణగణములు గలిగి; ఎమ్ పెరుమాన్= నాకు స్వామియై; మణ్ణుమ్= ఆకాశమును; ఎల్లామ్= (ఇవి) అన్నియు; ఉడన్= ఏకకాలమున; ఉణ్డ= భుజించిన; నమ్కణ్ణన్= మన శ్రీకృష్ణుడు; ఓర్+కణ్= (మరి) ఒక రక్షకుడు; ఇల్లై= లేడు; తిణ్ణన్= (ఇది నిశ్చయము).

వివ:– మోక్షాది సర్వపురుషార్థ ప్రదాతయును, వాఙ్మనస్సులకు సైత మందని కల్యాణగుణవంతుడును, సర్వరక్షకుడును నా స్వామియునైన శ్రీకృష్ణుడే జగదీశ్వరుడు, మరొక రెవరును ఎంతమాత్రమును కారు.

2. ఏపావ మ్పరమే యేళుzలకుమ్,
ఈపావ ఇ్కెయ్ తరుళా లళిప్పారార్,
మాపావమ్ విడ వరఱ్కు ప్పిచ్చై పెయ్,
కోపాల కోళరియే ఱన్టియే.

టీక:– మా= గొప్ప; పావమ్= పాపము (బ్రహ్మహత్య) విడ= విడిచిపోవునట్లు; అరఱ్కు= రుద్రునకు; పిచ్చై= బిచ్చమును, పెయ్= ఇచ్చిన; కోపాళ కోళరి+ఏఱు=

గోపాలుడను బలము గల శ్రేష్ఠసింహము (శ్రీకృష్ణుడు) అన్టియే= తప్ప; ఏళుz+ఉలకుమ్= సప్తలోకములను; ఈపావమ్= నశించిన పాపములకలవిగా; శెయ్‌తు= చేసి; అరుళాల్= కృపచే; అళిప్పార్= రక్షించువారు; ఆర్= ఎవరు? ఏపావమ్= ఏమిపాపమో; పరమే= ఇట్లు చెప్పుట నాకు భరము (భారము)గా నున్నదే.

వివ:– తన తండ్రి చతుర్ముఖుని కపాలము ఛేదించినపుడు ఆ కపాల మాతనిచేతి కంటుకొనుటయే గాక అందుచే బ్రహ్మహత్యా పాపము గూడ నాతనికి చుట్టుకొనెను. బ్రహ్మశాపానుసార మా కపాలముతోనే రుద్రుడు భిక్షాటనము చేయసాగెను. అపుడు తన స్వేదజలము నా కపాలమున చిమ్మి బ్రహ్మహత్యా మహాపాతకమునుండి యాతని రక్షించిన గోపకిశోరసింహ మాత డొక్కడే సప్తలోకములను పాపపంకమునుండి యుద్ధరింపగలడు.

3. ఏఱనై ప్పూవనై ప్పూమకళ్ తన్నై,
వేఱిన్ని విణ్ తొళzత్తన్నుళ్ వైత్తు,
మేల్ తన్నై మీతిడ నిమిర్న్దు మణ్‌కొణ్డ,
మాల్‌తనిల్ మిక్కుమోర్ తేవు ముళతే.

టీక:– ఏఱనై= వృషభవాహను డగు రుద్రుని; పూవనై= కమలమున బుట్టిన బ్రహ్మను; పూమకళ్‌తన్నై= కమలనివాసినియగు లక్ష్మీ దేవిని; వేఱ్+ఇన్టి= భేదము లేక; తన్నుళ్= తనలో; వైత్తు= ఉంచి; విణ్= పరమపదవాసులు; తొళz= ఆశ్రయించునట్లు; తన్నై= ఊర్ధ్వలోకమును; మీతిడ= అతిక్రమించునట్లు; నిమిర్న్దు= పెరిగి; మణ్= భూమిని, కొణ్డ= కొలిచిన; మాల్‌తనిల్= శ్రియఃపతికంటె; మిక్కుమ్= మేలైన; ఓర్‌తేవుమ్= ఒక దేవతయును; ఉళతే= కలదా?

వివ:– నిత్యసూరులు తన సౌశీల్యముచే ముగ్ధులై, తన్ను స్తుతించునట్లు తన కత్యంతప్రియురాలగు త్రిజగదధీశ్వరి లక్ష్మీదేవితోపాటు గుణహీనులగు బ్రహ్మరుద్రా దులను సైతము తన దేహమున నిలుపుకొన్నాడు. సర్వలోకములను

తన శ్రీపాదములచే నాక్రమించుకొని మించినాడు. ఇట్టి శ్రియఃపతిని మించిన సర్వేశుడు లేడు.

4. తేవు మెప్పొరుళు మ్పడైక్క
పూవిల్ నాన్ముకనై ప్పడై త్త,
తేవ నెమ్బెరుమాను క్కలాల్
పూవు మ్పూశనై యుమ్ త్సగుమే.

టీక:– తేవుమ్= దేవతలను; ఎ+పొరుళుమ్= (ఇతర) సర్వవస్తువులను; పడైక్క= సృష్టించుటకై; పూవిల్= (బొడ్డుతామర)పూవున; నాన్+ముకనై= చతుర్ముఖుని; పడైత్త= సృష్టించినట్టి; తేవన్= పరదేవతయగు; ఎమ్+పెరుమానుక్కు+అల్లాల్= నా స్వామికి తప్ప మరొకరికి, పూవుమ్= పూవులున్ను, పూశనైయుమ్= పూజనయును, తకుమే= తగునా?

టీక:– చరాచరాత్మక మగు ఈ బ్రహ్మాండమును సృష్టించుటకై ముందుగా చతుర్ముఖుని తన నాభికమలమున కన్నట్టి నల్లనయ్య నా స్వామికంటె పుష్పాదులతో పూజలందుకొనదగిన వేరొక పరదైవము లేనే లేదు.

5. తకుమ్ శీర్ త్తన్ తని ముతలి నుళ్ళే
మికు న్తేవు మెప్పొరుళు మ్పడైక్క ,
తకుమ్ కోల త్తామరైక్కణ్ణ నెమ్మాన్
మికుమ్ శోతి మేలఱివార్ యవరే.

టీక:– తకుమ్= తగిన; శీర్= కల్యాణగుణములు గలవాడును; తన్= తన; తని= అద్వితీయమగు; ముతలినుళ్ళే= సంకల్పమున; మికుమ్= ఉత్కృష్టులగు; తేవుమ్= దేవతలను; ఎప్పొరుళుమ్= అన్ని వస్తువులను; పడైక్క= సృష్టించుటకు; తకుమ్= తగిన; కోలమ్= అందమగు; తామరై+కణ్ణన్= తామరపూవుల వంటి

నేత్రములు గల; ఎమ్మాన్= మా స్వామియే; మికుమ్+శోతి= పరంజ్యోతి; మేల్= వానికంటెపైవాడున్నాడని; అఱివార్= తలచువారు; యార్= ఎవరు?

వివ:– "ఆకారసదృశప్రజ్ఞః ప్రజ్ఞయా సదృశాగమః". తన దివ్య మంగళవిగ్రహస్వరూపమునకు తగిన కల్యాణగుణములు గూడ గలిగియుండినవాడు శ్రియఃపతి.కాననే ఆయన తన సంకల్పమాత్రముచేతనే చరాచరాత్మకసృష్టికార్యము నవలీలగా నిర్వహించుచున్నాడు. ఆయన సర్వేశ్వరత్వమునకు నిదర్శనములు ఆయనకు సహజసుందరమగు కమలసుందరనయనములే. అట్టి మాధవుడైన మాధవుడే సకల వేదప్రతిపాద్యుడగు పరంజ్యోతిస్స్వరూపుడు. ఏవంవిధసకలసద్గుణఖని యగు వానిని మించిన యీశ్వరు డొక డున్నా డనుటకు ప్రమాణ మెచ్చటను లభింపదు.

విశే:–'సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్' అను నానుడి సుప్రసిద్ధము. ఎంత సుందరుని కయినను కన్నులు తేలిపోయినచో నాతని యందగా దనలేము. కావునే "చెంపకు చేరెడేసి కన్నులు" అను సామెత రూఢి కెక్కినది. ధనుర్దాసును భగవద్రామానుజులవా రాకర్షించినది గూడ శ్రీరంగనాథుని నేత్రసౌందర్యమూలముననే గదా !

ఇందుకు శ్రుతిప్రమాణములకుగూడ కొదువ లేదు. తమ పూర్వాశ్రమగురువు యాదవప్రకాశుడు "యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ" అను శ్రుతికి 'దేవుని కన్నులు కోతి పిఱ్ఱవలె నెఱ్ఱనివి' అను నీచార్థమును కల్పించి చెప్పగా రామానుజులు మిక్కిలి దుఃఖితు లైరి. 'సూర్యునిచే వికసింపజేయబడిన ఎఱ్ఱతామరపూవులను బోలినవి ఆ భగవంతుని నేత్రములు" అని హృద్యమగు నర్థము చెప్పిరి.

శ్రీరామచంద్రుని సౌందర్యవర్ణన చేయుచు హనుమంతుడు సీతాదేవితో "అమ్మా, రాముడు కమలపత్రాక్షుడు. సర్వప్రాణిమనోహరుడు" అని విన్నవించిన శ్లోకార్థ మిది:–

శ్లో॥ "రామః కమలపత్రాక్షః సర్వసత్వమనోహరః"

కమలనేత్రుడగు నారాయణు డొక్కడే పరబ్రహ్మ పరంజ్యోతి అనుట కీ శ్రుతిసూక్తి ఉపష్టంభకము :–

శ్రు. "నారాయణః పరం బ్రహ్మ తత్వం నారాయణః పరః.
నారాయణః పరో జ్యోతి రాత్మా నారాయణః పరః."

వానికంటె గొప్పవాడు మరొకడు లేడనుట కీ స్తోత్రరత్న శ్లోక రత్నము సైతము ప్రమాణము :–

శ్లో॥ స్వాభావికానవధికాతిశయేశితృత్వం
నారాయణస్త్వయి న మృష్యతి వైదికః కః?
బ్రహ్మా శివః శతమఖః పరమస్వరాడి
త్యేతేఽపి యస్య మహిమార్ణవవిప్రుషస్తే.

ఓ నారాయణా! బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు వీరికంటె గొప్పవాడగు ముక్తాత్మ, వీరందరును నీ మహిమసముద్రబిందువులు. అట్టి నీవే సర్వేశ్వరుడవు. స్వతస్సిద్ధము, నిరతిశయము అగు నీ ప్రాభవమును అవై దికుడు మాత్రమే అంగీకరింపడు. (ప్రతి యొక్క వైదికుడును నిన్ను అంగీకరించి తీరును.)

6. యవరుమ్ యావైయు మెల్లా ప్పొరుళుమ్,
కవ ర్విన్ఱి త్తన్ను ళొడుఙ్గ నిన్ఱ,
పవర్ కొళ్ ఞానవెళ్ళ చ్చుడర్ మూర్తి
అవ రెమ్మాళిz యెమ్బళ్ళియారే.

టీక:– యవరుమ్= సమస్తచేతనులును; యావైయుమ్= సమస్తా చేతనములను; ఎల్లా+పొరుళుమ్= సమస్తదార్థములును; కవర్వు+ఇన్ఱి= ఇరుకు లేకుండ; తన్నుళ్= తనలో; ఒడుఙ్గ= అణగునట్లు; నిన్ఱ= నిటిచియున్న; పవర్కొళ్= విశాల మయినట్టి; ఞానమ్+వెళ్ళమ్= జ్ఞానసమృద్ధిని; శుడర్= ప్రకాశించు; మూర్తి=

(దివ్య) మూర్తికల్గిన; అవర్= ఆ శ్రియఃపతి; ఎమ్= మనకు రక్షణహేతువగు; ఆళిz= మహాసముద్రమును; అమ్= అందమైన; పళ్ళియార్= పడకగా కలిగియున్నాడు.

వివ:– చేతచేతనాత్మకసకలలోకములను తన దివ్యమంగళవిగ్రహమున నుంచుకొని ప్రళయమహాసముద్రమున జగద్రక్షణచింతతో యోగ నిద్రాముద్రితుడయియున్న మా స్వామియే సుడీ సర్వేశ్వరుడు!

7. పళ్ళియా లిలై యేళుzలకుమ్ కొళ్ళుమ్,
వళ్ళల్ వల్వయిత్తు ప్పెరుమాన్,
ఉళ్ళుళా రఱివా రవ్వన్,
కళ్ళమాయ మనకురుత్తే.

టీక:– ఆలమ్+ఇలై= మఱ్ఱి ఆకును; పళ్ళి= పడకగా కలిగి; ఏళుz + ఉలకుమ్= ఏడులోకములను; కొళ్ళుమ్= అణగునట్లు; వళ్ళక్= విశాలమై; వల్= బలిష్ఠ మగు; వయిఱు+పెరుమాన్= ఉదరముతో సర్వాధికుడైన; అవన్తన్= ఆ మాధవుని; కళ్ళమ్= కనుపించనిదియును; మాయమ్= ఆశ్చర్యకరము నగు; ఉళ్+ఉళ్= లోపలనుండు; మనమ్+కరుత్తు= మనోభావమును; అఱివార్= తెలిసికొనదగినవారు; యార్= ఎవరు (కలరు)

వివ:– తన విశాలోదరమున సర్వలోకముల నుంచుకొని వటదళమున శయనించిన సర్వేశ్వరుని యాశ్చర్యకర మగు అగాధసంకల్ప మిట్టి దని యెరుగ నెవరి తరము?

8. కరుత్తిల్ తేవు మెల్లా ప్పొరుళుమ్
వరుత్తి త్త మాయప్పిరానై యన్ఱి, యారే
తిరుత్తి త్తిణ్ణిలై మూవులకుమ్, తమ్ముళ్
ఇరుత్తి క్కాక్కు మియల్వినరే.

టీక:– కరుత్తిల్= సంకల్పముచేత, తేవుమ్= దేవతలను; ఎల్లా+పొరుళుమ్= అన్ని పదార్థములను, వరత్తిత్త= సృష్టించిన, మాయమ్= ఆశ్చర్యావహశక్తి గల; పిరానై+అన్ఱి= ఈశ్వరుని తప్ప; మూ+ఉలకుమ్= మూడు లోకములను; తిణ్= గట్టి; నిలై= స్థితి కలుగునట్లు; తిరుత్తి= దిద్ది; తమ్+ఉళ్= తమయందు; ఇరుత్తి= ఉంచుకొని; కాక్కుమ్= రక్షించెడి; ఇయల్వు+ఇనర్= స్వభావము గలవారు; ఆర్= ఎవరు?

వివ:– సంకల్పమాత్రముచే దేవాదిసర్వవస్తువులను సృష్టించి వాని నొకటితో నొకటి కలసిపోకుండ కట్టుదిట్టము చేసి తనలో నుంచుకొని రక్షించిన విచిత్రశక్తియుక్తుడైన శ్రీమన్నారాయణు డొక్కడే జగద్రక్షకుడు. మరెవరును కారు.

9. కాక్కు మియల్వినన్ కణ్ణపెరుమాన్
శేర్క్కై శెయ్తు తన్నున్దియుళ్ళే,
వాయ్త్తతిశైముక నిన్దిరన్ వానవర్
ఆక్కినాన్ తెయ్వ వులకుకళే.

టీక:– కాక్కుమ్= కాపాడుటయే; ఇయల్వు+ఇనన్= స్వభావముగా గల, కణ్ణన్= శ్రీకృష్ణు డైన; పెరుమాన్= సర్వేశ్వరుడు; శేర్కై= (జగత్) సంహారము; శెయ్తు= చేసి, తన్+ఉన్ది+ఉళ్ళే= తన నాభియందు; వాయ్త్త= సమర్థుడైన; తిశైముకన్= (చతుర్దిక్కు లందు నాల్గు ముఖములు గల) నలువను; ఇన్దిరన్= ఇంద్రుని; వానవర్= దేవతలను; తెయ్వమ్+ఉలకుకళ్= దేవతలలోకములను; ఆక్కినాన్= సృష్టించెను.

వివ:– లోకావనార్థమై–

శ్లో॥ "ఏష నారాయణః శ్రీమాన్ క్షీరార్ణవనికేతనః,
నాగపర్యంకముత్సృజ్య హ్యాగతో మథురాం పురీమ్"

అన్నట్లు గోకులమున శ్రీకృష్ణుడై యవతరించిన శ్రీమన్నారాయణుడు జగత్తును రక్షించుటతో నాగక దానిని ప్రళయకాలమున రూపు మాపును. తర్వాత

తిరిగి దేవమనుష్యాదిసమస్తప్రాణికోటిని తత్తద్వాస స్థానము లగు లోకములను సృష్టించును. కాన ఆతడే సర్వేశ్వరుడు సుడీ.

10. కళ్ వా వెమ్మైయు మేళుzలకుమ్, నిన్
ఉళ్ళేతోత్తియ ఇఱైవ వెన్ఱు,
వెళ్ళేఱన్ నాన్ముక నిన్దిరన్ వానవర్
పుళ్ళూర్ తికళz పణి న్దేత్తువరే.

టీక:– కళ్వా= (ఇతరులకు తెలియకుండనట్లు తన మహిమను దాచుకొన్న) వంచకుడా! ఎమ్మైయుమ్= మమ్ములను; ఏళుz+ఉలకుమ్= సప్తలోకములను; నిన్+ఉళ్ళే= నీ సంకల్పముచే; తోత్తియ= సృష్టించిన; ఇఱైవ= ఓ స్వామీ; ఎన్ఱు= అని పలుకుచు; వెళ్= వెలి (తెల్లని) ఏఱు+అన్= వృషభము గల రుద్రుడును; నాన్+ముకన్= చతుర్ముఖుడును; ఇన్దిరన్= ఇంద్రుడును; వానవర్= దేవతలును, పుళ్= గరుడుని; ఊర్త్తి= వాహనముగా గల మాధవునియొక్క; కళzల్= శ్రీపాదములను, పణిన్దు= సేవించి; ఏత్తువర్= స్తుతింతురు గదా!

వివ:– శ్రీమన్నారాయణుడే బ్రహ్మరుద్రేంద్రాది సమస్తదేవతలకు అధిదేవుడు. ఆతడే సకలజగన్మూలము; సర్వనియంత. ఆ గరుడ వాహనుని శ్రీపాదముల సేవించుచు తద్గుణగానముచే నొడలు మరచిన యా బ్రహ్మరుద్రేంద్రాదుల వాక్యములే యందులకు ప్రమాణము.

విశే:– శ్రీకృష్ణుని శక్తిసామర్థ్యములను తెలిసికొనదలచి గోవులను గోపాలకులను ఒక సంవత్సరముపాటు దాచి యుంచిన బ్రహ్మ లజ్జితుడై ఆ యమేయ మహామహిమాన్వితుని స్తుతించిన తీరు– 'విద్యావతాం భాగవతే పరీక్షా' అని ప్రథగాంచిన మహాభాగవతముననే తిలకింతమా –

శ్లో॥ "పశ్యేశ! మేఽనార్య మనస్త ఆద్యే
పరాత్మని త్వయ్యపి మాయిమాయిని,

మాయాం వితత్యేక్షితు మాత్మవైభవం
హ్యహం కియానైచ్ఛమివార్చిరగ్నౌ"

శ్లో॥ "అతః క్షమస్వాచ్యుత! మే రజోభువో
హ్యజానతస్త్వత్పృథగీశమానినః,
అజానతో పాన్థ తమోంధచక్షుష
ఏషోఽనుకంప్యో మయి నాథవానితి."

అనంతుడగు నో యీశ్వరా! మాయావులకు మాయావి యగు నీ విషయమునగూడ నిట్లు మాయను ప్రయోగించిన నన్ను క్షమింపుము, నీ సర్వేశ్వరత్వము, సర్వవ్యాపకత్వము, సర్వనియంతృత్వము తెలిసికొన నేపాటివాడను! రజోగుణ ప్రాచుర్యముచే కన్ను గానక నిన్నీ విధముగ నింతకాల మవమానించి బాధించినందుకు నన్ను మనసార క్షమింపుము. ఈ గర్వాంధుడు త్వద్దయాపాత్రుడు సుమీ!

ఇట్లే దేవేంద్రుడు గోవర్ధనమును పూజింపనేల యని క్రుద్ధుడై గోగోపకులపై రాళ్ళవాన కురిపించెను. కృష్ణుడు గోవర్ధన పర్వత మెత్తి వారిని రక్షింపగా భంగపడి యా సర్వాత్ము నీ రీతి స్తుతించి తాను చేసిన పనికి క్షమాభిక్ష వేడెను గదా!

కం॥ నావంటి వెఱ్ఱివారికి
శ్రీవల్లభ, నీవు శాస్తి సేసితివేనిం
గావరము మాని పెద్దల
త్రోవన్ జరుగుదురు బుద్ధి తోచిన నీశా !

శా. నీసామర్థ్య మెఱుంగ, మేఘములచే
నీ ఘోషమున్ భీషణో

గ్రాసారంబున ముంచితిన్ మఖము నా
కై వల్లవుల్ సేయ రం
చో సర్వేశ ! భవన్మహత్త్వమున నా
యుద్యోగ మిట్లయ్యె; నీ
దాసున్ నన్నుఁగృతాపరాధుఁ
గరుణన్ దర్శింపవే మాధవా!

–ఆంధ్ర మహాభాగవతము.

ఇక శివుని విషయ మరయుదము – తన భక్తుడగు బాణాసురుని రక్షింప గంకణము కట్టుకొన్న పరమశివు డా పని చేయజాలక శ్రీకృష్ణుని ప్రార్థించిన విధానము పోతనార్యుని సుధామధురవాణి యిట్లు వర్ణించినది :–

తే.గీ. "కాలకంఠుఁడు బాణుపైఁగరుణ గలడు
గాన నఖిలాండపతిఁ గృష్ణుఁగదియవచ్చి,
పురుషసూక్తంబు చదివి సంపుటకరాబ్జు
డగుచుఁబద్మాయతాక్షు నిట్లని స్తుతించె.

తే.గీ. అవ్యయుండ వనంతుండ వచ్యుతుండ
వాదిమధ్యాంతశూన్యుండ వఖిలధృతివి,
నిఖిలమం దెల్ల వర్తింతు నీవు దగిలి
నిఖిల మెల్లను నీయందు నెగడుఁ గృష్ణ !

*11. ఏత్త వేళుzలకు జ్కొణ్డ కోల
క్కూత్తనై, క్కురుకూర్చ్చడకోపన్ శొల్,
వాయ్త్త వాయిరత్తు ళ్ళివై పత్తుడన్,
ఏత్త వల్లవర్ క్కి ల్లైయోరూనమే,

టీక:– ఏత్త= (దేవతలు) స్తుతింపగా; ఏళుzలకుమ్= సప్తలోకములను; కొణ్డ= కొలిచిన; కూత్తనై= ప్రవర్తన గల సర్వేశ్వరుని గూర్చి; కురుకూర్+శడకోపన్= తిరునగరి కధిపతి నమ్మాళ్వారులు; శొల్= అనుగ్రహించిన; వాయ్త్త= తగిన; ఆయిరత్తుళ్= వేయి యందలి; ఇవై= ఈ; పత్తు= పదిని; ఉడన్= (ప్రీతితో) గూడ; ఏత్తవల్లవర్క్కు= అనుసంధించువారికి; ఓర్+ఊనమ్= ఒక న్యూనతయు; ఇల్లై= లేదు (రాదు)

వివ:– సర్వలోకములను తన శ్రీచరణముచే పరాక్రమించి యాక్రమించిన సర్వేశ్వరుని ప్రతిపాదించునట్టి యీ దశకమును శ్రద్ధతో అధ్యయనము చేయువారికి దేవతాంతరములందు పరత్వబుద్ధి ఒకప్పుడును గలుగదు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

ఊనిల్వాళుzయిరే

అవ : ఇందు ఆళ్వారులు తామనుభవించిన భగవద్వియోగార్తి శమించునట్లు సర్వేశ్వరుడు తమతో సంశ్లేషించిన విధమును వ్యక్తీకరించుచున్నారు.

***1. ఊనిల్ వాళుzయిరే నల్లైపో ఉన్నై ప్పెత్తు**
వానుళార్ పెరుమాన్ మతుశూత నెన్నమ్మాన్,
తానుమ్ యాను మెల్లామ్ తన్నుళ్ళే కలన్దొళిzన్దోమ్
తేను మ్బాలుమ్ నెయ్యుమ్ కన్నలుమముతు మొత్తే

టీక:– ఊనిల్= దేహమున; వాళ్z= సుఖముగానున్న; ఉయిర్= ఓ మనసా! నల్లైపో= (నీవు) చాల మంచిదానవు (సుమా) (ఎందుకన); ఉన్నై= నిన్ను; పెత్తు= పొంది; వాన్+ఉళార్= (పరమపదవాసులగు) నిత్యసూరులకు; పెరుమాన్= స్వామియైన; మతుశూతన్= మధురాక్షసాంతకుడైన; ఎమ్+పెరుమాన్= మా అధిపతియును; యానమ్= నేనును– తేనుమ్= తేనెయును; పాలుమ్= పాలును; నెయ్యుమ్= నేయియును; కన్నులుమ్= శర్కరయును; అముతమ్= అమృతమును; ఒత్తు= సమానముగా చేరిన; ఎల్లామ్= ఈ యన్ని రసములను, తన్+ఉళ్ళే= తనలో కలసికొనునట్లు; కలన్దు+ఒళిzన్దోమ్= కలసియుంటిమి.

వివ:– ఓ చిత్తమా, నేను నీ సహకారముచే సదా నిత్యసూరిసేవ్యమానుడై మధు వను రాక్షసుని మట్టుపెట్టిన మా స్వామితో జేరి సర్వమధురరసములను ఆస్వాదించి, సంతృప్తిగా అనుభవించినాను. ఇట్టి రసానుభూతికి సర్వవిధములుగా సహకరించిన నీ మంచితనము ప్రశంసించుటకు తగిన మాటలే నాకు కరవైనవి.

2. ఒత్తార్ మిక్కా రై యిలైయాయ మామాయా
ఒత్తా యెప్పొరుట్కు ముయిరాయ్; ఎన్నై ప్పెత్త

అత్తాయాయ్ తన్నైయా యఱియాతన వఱివిత్త
అత్తా, నీ శెయ్తన వడియే నఱియేనే.

టీక:– ఒత్తార్= (తనతో) సములును; మిక్కారై= (తనను)మించిన వారును, ఇలైయాయ= కలవాడుకాని వాడవును; మామాయా= గొప్ప యద్భుతావహుడవును; ఎ+పొరుట్కుమ్= (మానవాది) సర్వ పదార్థములకును; ఒత్తాయ్= సజాతీయుడయి (అవతరించిన) వాడవును; ఉయిర్+ఆయ్= ప్రాణభూతుడవై; ఎన్నై= నన్ను; పెత= సృష్టించిన; అ+తాయ్+ఆయ్= విలక్షణమైన మాతవంటి వాడవును; అఱియాతన= తెలియని విషయములను; తెరివిత్త= (ఆచార్యుని వలె) తెలియజేసిన; అత్తా= ఉపకర్త వునగు మా స్వామీ! నీ= నీవు; శెయ్తన= చేసిన వానిని (ఉపకారములను) అడియేన్= దాసుడనైన నేను; అఱియేన్= తెలిసికొనజాలను.

వివ:– స్వామీ! నీవు నాకు చేసిన మహోపకారము లసంఖ్యములు గదా. వానిని నే నెట్లు లెక్కింపగలను? నాకు తల్లివలె ప్రియమును, తండ్రివలె హితమును కల్గించినవాడవు నీవు. అంతే గాదు–ఆచార్యునివలె నాకు వేదవేద్యు నెరుకపరచినవాడవు నీవు. రామకృష్ణాద్యవతారముల నెత్తి ధర్మసంస్థాపన చేసినవాడవు నీవు. కాననే పురుషోత్తముడ వైన నీవు పరమాత్మశబ్దవాచ్యుడ వై నావు. ఇట్టి నిన్నెట్లు పొగడగలను?

విశే:– ఒత్తార్ మిక్కారై= తనతో సమానులుగాని మించినవారుగాని లేరనుటకు–

శ్రు. "న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే" అను శ్రుతి ప్రమాణము.

అఱియాతన అఱివిత్త= తెలియని విషయములను తెలియజేసిన ఆచార్యుడు అనుచోట–

"సహి విద్యాతస్తం జనయతి తచ్ఛ్రేష్ఠం జన్మ"– అను శ్రుతి యుదాహరణీయము.

తల్లిదండ్రులు దేహజన్మ మీయగా ఆచార్యుడు విద్యాజన్మము నిచ్చును. దేహజన్మముకంటె విద్యాజన్మము శ్రేష్ఠజన్మము గదా!

3. అఱియా క్కాలత్తుళ్ళే యడిమైక్క ణన్బు శెయ్‌విత్తు,
అఱియా మామాయ త్తడియేనై వైత్తాయాల్,
అఱియామై క్కుఱళాయ్ నిల మ్మావలి మూవడి యెన్ఱు,
అఱియామై వఞ్జిత్తా యెనతావియుళ్ కలన్దే.

టీక:– ఆఱియామై= ఎవరికిని నెరుగరాని; కుఱళ్+ఆయ్= గుజ్జు రూపము గలవాడవై; నిలమ్= నేలను; మావలి= మహాబలీ! మూ+అడి= మూడడుగులు; (ఇమ్ము) ఎన్ఱు= అని (పలికి); అఱియామై= (శుక్రునిమాట ఆ బలిచక్రవర్తి) విననట్లు; వఞ్జిత్తాయ్= వంచించినవాడా (నా స్వామీ) ఎనతావి+ఉళ్= నా మదిలో; కలన్దు= కలసి; అఱియా= అజ్ఞానకారణ మగు; మా= గొప్ప; మాయత్తు= సంసారమున నున్న; అడియేనై= దాసుడనైన నన్ను; అఱియా= అయోగ్య మయిన; కాలమ్+ఉళ్= కాలమున; అడిమై+కణ్= కైంకర్యమున; అన్బు= ప్రీతిని; శెయ్‌విత్తు వైత్తాయ్= చేయించి యుంచినావు గదా! ఆల్= ఆశ్చర్యము.

వివ:– నీ సర్వేశ్వరత్వము నితరు లెరుంగకుండ గుప్తపరచుకొని బలి చక్రవర్తికడ కేగి త్వత్సౌందర్యవాక్చాతుర్యాది వైశిష్ట్యముచే వానిని బుట్టలో పెట్టుకొన్నావు. అంతే గాదు "వచ్చినవాడు విష్ణువు, నీ సంపద హరించుటకే యింత చిన్నకోరిక కోరినాడు"– అని పలికి హితైషియగు శుక్రాచార్యుడు బోధించిన మాట సాగనీయకుండ చేసి మూడడుగుల నేలను తీసికొను మిషతో వాని సర్వస్వము సపహరించినావు గదా మాణవకస్వామీ! అట్టి నీవే యిప్పుడు నా యెదలో నడుగు పెట్టి యీ మాయప్రపంచమున దిక్కు తోచక పరిభ్రమించుచున్న నాకు నీ కైంకర్యాసక్తిని కల్గించినావు గాదా! ఇంతకు మించిన భాగ్యమేది?

4. ఎన తావియుళ్ కలన్ద పెరు నల్లుతవి కై క్కమ్మాఱు,
ఎనతావి తన్దొళిzన్దే నిని మీళ్వ తెన్ఱ తుణ్డే,

ఎనతావి యావియుమ్ నీపొళిzలేళుz ముణ్డ వెన్దాయ్,
ఎనతావి యార్ యానార్ తన్ద నీ కొణ్డాక్కినైయే.

టీక:– పొళిzల్= లోకములు; ఏళుz= ఏడిటిని, ఉణ్డ= ఆరగించిన; ఎన్దాయ్= ఓ నా స్వామీ; ఎనతావియుళ్= నా యాత్మలో; కలన్ద= కలసి యుండుటయును; పెరు= గొప్ప; నల్= మంచి; ఉతవి= ఉపకారమునకు; కైమ్మాఱు= ప్రత్యుపకారముగా; ఎనతావి= నా యాత్మను; తన్దు+ఒళిzన్దేన్= సమర్పించివేసినాను; ఇవి= ఇక (మీద); మీళ్వతు+ఎన్ఱతు= (ఈవిషయమునుండి) మరలుట యనునది; ఉణ్డే= కలదా? నీ= నీవు; ఎనతు+ఆవి= నా యాత్మ; యార్= ఎవరిది? యాన్= నేను; ఆర్= ఎవరివాడను; తన్ద= సృజించిన; నీయే= నీవే; కొణ్డాక్కిన= (నన్ను) స్వీకరించినావు.

వివ:– ఓ సర్వలోకసంహారకుడా, నీవు నన్ను వదలకుండ కలసియుండుట యను మహోపకారమునకు ప్రత్యుపకృతిగా నా యాత్మను తిరిగి నావద్దకు రాకుండ నీకే సమర్పించివేసినాను. కాని యిపు డాలోచించిన మీదట ఇట్లు నేను చేయుట అర్థరహితమని తేలినది. ఈ జగత్తుతోపాటు నాకు గూడ నీవే యంతరాత్మవు గదా. ఇట్టి యెడ నావి యని నేను తలచు వస్తువులు సైతము నీవే గాని నావి కావు. కాన నీకు నా యాత్మ నిచ్చు అధికారము నాకెక్కడిది? నీ విచ్చిన వస్తువును నీవే తీసికొన్నా వన్న మాట. నాదేమున్నది!

ఇట ఈ స్తోత్రరత్నశ్లోకార్థము ప్రకరణోచితము:–

శ్లో॥ వపురాదిషు యోఽపి కోఽపి వా
గుణతోఽసాని యథా తథావిధః;
తదహం తవ పాదపద్మయో–
రహ మద్యైవ మయా సమర్పితః.

స్వామీ, దేహాత్మవివాదము నట్లుండనిమ్ము. ఈ ఆత్మ, అణువా, విభువా, జ్ఞానియా అను చర్చ కూడ వలదు; ఈ ఆత్మయొక్క స్వరూపస్వభావము లెట్టివైనను నేడే దీనిని నీ శ్రీచరణమూలమున సమర్పించుకొనుచున్నాను.

5. ఇనియార్ ఞానఙ్గళాz లెడుక్క లెళాzత వెన్దాయ్,
కనివార్ వీట్టిన్బమే యెన్గడ ఱ్పడా వముతే,
తనియేన్ వాళ్ముzతలే పొళిz లేళుz మేన మొన్ఱాయ్,
నునియార్ కోట్టిల్ వైత్తా యునపాతమ్ శేర న్దేనే,

టీక:– యార్= ఎట్టివారి; (జ్ఞానవంతుల) ఞానఙ్గళాల్= జ్ఞానములచే నైనను; ఎడుక్కల్+ఎళాzత= తెలిసికొన నశక్య మైన; ఎన్దాయ్= ఓ ప్రభూ! కనివార్= భక్తియుతులకు; వీడు+ఇన్బమ్= మోక్షసుఖ స్వరూపుడా! ఎన్= నావిషయమున; కడల్= సముద్రమున; పడా= ప్రభవించని; అముతే= అమృతము వలె భోగ్యమైన వాడా! తనియేన్= అసహాయు డగు నాయొక్క; వాళ్z= సుఖమునకు; ముతలే= కారణమైన వాడా! పొళిzల్+ఏళుమ్= లోకసప్తకమును, ఒన్ఱు= సాటిలేని; ఏనమ్+ఆయ్= వరాహమై; సునియార్= వాడియైన; కోట్టిల్= దంతము (కొమ్ము)న; వైత్తాయ్= ఉంచినవాడా! ఇని= ఇక; ఉనపాతమ్= నీ శ్రీచరణములను; శేర్న్దేన్= చేరినాను.

వివ:– భక్తిలేని ఎంత జ్ఞానవంతులకును నీ వగోచరుడవు. కాని భక్తులకు పరమసులభుడవు. భక్తి లేని నాకు స్వతస్సిద్ధముగనే భోగ్యమవు. పరమసుఖప్రదుడవు. వరాహావతారమున కొమ్మున సమస్త లోకములను సునాయాసముగా తాల్చి కాపాడిన స్వామీ! నన్నుద్ధరించిన నీ శ్రీచరణములే శరణముగా పొందుచున్నాను.

విశే:– శ్లో."ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహం స చ మమ ప్రియః"

"జ్ఞానికి నేను మిగుల ప్రియుడను, అట్లే ఆతడు నా ప్రీతికి పాత్రుడు అను గీతావాక్యము తథ్యము.

6. శేర్న్దార్ తీవినైక ట్కరు నఞ్జై త్తిణ్మతియై,
తీర్న్దార్ తమ్మనత్తు ప్పిరియా తవ రుయిరై,
శోర్న్దే పోకల్ కొడా చ్చుడరై యరక్కియై మూ
క్కీర్న్దాయై, అడియే నడైన్దే న్ముతల్ మున్నమే.

టీక:– శేర్న్దార్= (తన్ను) చేరినవారి; తీ= క్రూరమగు; వినైకట్కు= పాపములకు; అరు= అపూర్వ మగు; నఞ్జై= విషమువంటి వాడవును; తిణ్= గట్టి; మతియై= జ్ఞానవంతుడవును; తీర్ న్దార్తమ్= నిన్ను పొందినవారి; మనత్తు= మనస్సును, పిరియాతు= ఎడబాయక; అవర్= వారికి; ఉయిరై= ఆత్మయై యుండువాడవును, శోర్న్దే పోకల్ కొడా= (వారిని) కరిగిపోవునట్లు వదలకుండువాడవును; శుడరై= ఉజ్జ్వలుడవును; అరక్కియై= రక్కసి యగు శూర్పణఖ యొక్క; మూక్కై= ముక్కును; ఈర్న్దాయై= ఛేదించిన వాడవును అగు నిన్ను; అడియేన్= దాసుడ నైన నేను; ముతల్ మున్నమే= మొట్టమొదటనే; అడైన్దేన్= పొందినాను.

వివ:– ఓ స్వామీ, నిన్ను నేను ప్రప్రథమముననే ఆశ్రయించితిని సుమీ! నీవు చాల గొప్పవాడవు. ఆశ్రితుల పాపపటలిని ఛేదించి వారికి తానే ఉపాయము (ఫలప్రదాత) ఉపేయము (ఫలము) అను తత్వజ్ఞానము నిచ్చినావు.నిన్ను స్మరించువారి మనస్సును వదలకుండ నుండి శూర్పణఖ గర్వము హరించినట్లు వారి సర్వ దుఃఖములను పోగొట్టి ప్రకాశించుచున్నావు. ఇట్టి నీవు నన్ను రక్షింపక వదలవు గదా!

7. మున్నల్ యాళ్zపయిల్నూల్ నరమ్బిన్ ముతిర్శువైయే
పన్నలార్ పయిలు మ్బరనే పవిత్తిరనే,
కన్నలే యముతే కార్ముకిలే యెన్ కణ్ణా,
నిన్నలా లిలేన్కా ణెన్నై నీ కుఱిక్కొళ్ళే.

టీక:– మున్+నల్= అనాదియు విలక్షణము నగు; యాళ్z= వీణయొక్క; నరమ్బిల్= నరమున (తీగలో) పుట్టిన; పయిల్= అభ్యసింపదగిన; నూల్= (గాన) శాస్త్రలక్షణముల గల; ముతిర్= ముదిరిన; (పక్వమయిన) శువైయే= రసమువలె భోగ్యభూతుడా! పల్+నలార్= వివిధజ్ఞానవంతులు; పయిలుమ్= (సదా) అనుభవించినను; పరనే= (ఆ యనుభవమునం దిముడని) మహిమ గలవాడా! పవిత్తిరనే= పవిత్రుడా! కన్నలే= చెరకురసము వంటివాడా! అముతే= అమృతమును బోలినవాడా! కార్ముకిలే= వర్షామేఘము వంటివాడా! ఎన్కణ్ణా= నా స్వామి కృష్ణుడా! నిన్+అలాల్= నీవద్ద తప్ప; ఇలేన్+కాణ్= ఉండను సుమా! ఎన్నై= (ఇట్టి) నన్ను; నీ= నీవు; కుఱి+కొళ్= కటాక్షింపుము.

వివ:– ఇంద్రియజన్యము లగు నపారసుఖములను భక్తుల కిచ్చు పరమభోగ్యుడవు నీవు. వారిని పాపవినిర్ముక్తులను చేయుటయే నీ స్వభావము, అట్టి నిరతిశయ దివ్యసౌందర్య శ్రీ విరాజితుడ వగు కృష్ణస్వామీ! నిన్నెడబాసి యిక నొక క్షణమేని జీవింపజాలను. ఇక నైన నన్నంగీకరింపుమా!

8. కుఱిక్కొళ్ ఞానఙ్గళా లెనై యూళిz శెయ్తవముమ్,
కిఱిక్కొణ్డిప్పిఱప్పే శిల నాళి లెయ్తినన్ యాన్,
ఉఱి క్కొణ్డ వెణ్ణెయ్పా లొళిత్తుణ్ణు మమ్మాన్పిన్,
నెఱి క్కొణ్డ నెఞ్జనాయ్ ప్పిఱవిత్తుయర్ కడిన్దే.

టీక:– ఉఱి= ఉట్టిమీద, కొణ్డ= పెట్టిన; వెణ్ణెయ్= వెన్నను; పాల్= పాలను; ఒళిత్తు= కనుమరగి; ఉణ్ణుమ్= ఆరగించు నట్టి; అమ్మాన్= నా స్వామి శ్రీకృష్ణుడు; పిన్= పూర్వపు (చరమశ్లోకార్థ మైన) నెఱి= (ప్రపత్తి అను) ఉపాయమును; కొణ్డ= స్వీకరించిన; నెఞ్జన్+ఆయ్= మనస్సు గలవాడనై; పిఱవి+తుయర్= సంసారదుః ఖమును; కడిన్దు= పోగొట్టి; కుఱి= యమనియమాదులచే; కొళ్= సంపాదింప దగిన; ఎనై+ఊళిz= చిరకాలము; శెయ్= చేయదగిన; తవముమ్= తపఃఫలములను;

కిఱి=(భగవత్) అను గ్రహమును; కొణ్డు= పొంది; ఇ+పిఱప్పే= ఈ జన్మయందే; శిలనాళిల్= కొద్ది రోజులలోనే; యాన్= నేను; ఎయ్ తినన్= పొందినాను సుడీ.

వివ:– వ్రజభూమిలో గోపికలు దాచి యుంచిన వెన్న, పాలు వారి కనుగప్పి యారగించిన శ్రీకృష్ణుడు కురుక్షేత్ర సంగ్రామమున దిగ్భ్రమలో తన్నాశ్రయించిన యర్జునుని కుపదేశించిన చరమ శ్లోకార్థము ప్రపత్తియే గదా! ఆ భగవచ్ఛరణాగతియే మన కుపాయముగా నమ్మి సంసారజంబాల పటలవినిర్ముక్తుడనై మహాయోగులు సైతము చిరతపస్సుచేనైన సాధింపజాలని పురుషార్థము నీ జన్మలోనే యచిర కాలముననే భగవత్కటాక్షముచే లభింపగంటిని. ఆహా! ఇదెట్టి ఘనవిజయము!

9. కడివార్ తణ్ణ న్తుళాzయ్క్కణ్ణ న్విణ్ణవర్ పెరుమాన్,
పడి వాన మిఱన్ద పవిత్తిరన్ శీర్,
శెడియార్ నోయ్కళ్ కెడ ప్పడిన్దు కుడై న్దాడి,
అడియేన్ వాయ్మడుత్తు ప్పరుకి క్కళిత్తేనే.

టీక:– కడి= తేనె; వార్= ఓడుచున్న; తణ్= చల్లని, అమ్= అందమగు; తుళాzయ్= తిరుత్తుళాయి (తో నలంకృతుడై) విణ్డవర్= నిత్యసూరులకు; పెరుమాన్= స్వామియై; వానమ్= పరమపదమునగూడ; పడి= (తనకు) సామ్యము; ఇఱన్ద= లేనట్టి; పరమన్= సర్వోత్కృష్టుడును; పవిత్తిరన్= (పవిత్రములకును పవిత్రుడు నగు) కణ్ణన్= శ్రీకృష్ణుని; శీర్= కల్యాణగుణములందు; శెడియార్= అజ్ఞానాదులచే నిండినట్టి; నోయ్కళ్= వ్యాధులు; కెడ= నశించిపోవునట్లు పడిన్దు= సమీపించి; కుడైన్దు= (వానిలో) ప్రవేశించి; ఆడి= మునిగి; వాయ్మడుత్తు= ఆరని దప్పికతో; పరుకి= పానముచేసి; అడియేన్= దాసుడనైన నేను; కళిత్తేన్= ఆనందించితిని.

వివ:– పరమభోగ్యుడును, దేవాధిదేవుడును పరమపదమున గూడ తనకు సాటి రాగలవారు లేని పరాత్పరుడును గదా నా స్వామి. పరమపావను

డగు అట్టి శ్రీకృష్ణపరమాత్ముని అనంతకల్యాణగుణ తీర్థపరంపరయందు మునిగి దానిని తృప్తితీర పానము చేసి బ్రహ్మానంద రసాస్వాద మత్తచిత్తుడనైనాను. అహో! ఎట్టి సుకృతిని నేను!!

విశే:– ముక్తపురుషుడు చతుర్భుజు డగు శ్రీమన్నారాయణుని సన్నిధిని అర్చిరాది మార్గమున చేరి–

శ్రు॥ "హిరణ్యశ్మశ్రుః, హిరణ్యకేశః, ఆప్రణఖాత్సర్వ ఏవ సువర్ణః"

అను శ్రుతిసూక్తి ననుసరించి పాదాదికేశాంతము సువర్ణమయుడై–

శ్రు॥ "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ; బ్రహ్మణా విపశ్చితేతి"

అనునట్లు వారి యా సాయుజ్యమున ఆ పరబ్రహ్మముతో సర్వ భగవత్కామములను అనుభవించి బ్రహ్మానందము నందును గదా – అను విషయ మిచట స్మరణీయము.

10. కళిప్పు జ్కవర్వు మత్తు ప్పిఱప్పు ప్పిణి మూప్పిఱప్పత్తు,
ఒళి క్కొణ్డ శోతియుమా యుడ న్కూడువ తెన్నుకొలో,
తుళిక్కిన్ఱ వాని న్నిలమ్ శుడరాళిz శఙ్గేన్ది
ఆళిక్కిన్ఱ మాయప్పిరా నడియార్కళ్ కుళాzఙ్గళైయే.

టీక:– కళిప్పుమ్= (విషయ) సంతృప్తియు; కవర్వుమ్= దుఃఖమును; అత్తు= ఛేదించి; పిఱప్పు= జన్మమును; పిణి= వ్యాధిని; మూప్పు=ముప్పును (ముదిమిని); ఇఱప్పు= మరణమును; అత్తు= వదలి; ఒళి+కొణ్డ= ప్రకాశించుచున్న; శోతియుమ్+ఆయ్= తేజోరూపదివ్యదేహధారినై; తుళిక్కిన్ఱ= వర్షించుచున్న; వాన్= ఆకాశమును; ఇ+నిలమ్= ఈ భూమిని; అళిక్కిన్ఱ= రక్షించుచున్న; శుడర్= ఉజ్జ్వల మగు; ఆళిz= సుదర్శన చక్రమును; శఙ్గు= పాంచజన్యశంఖమును; ఏన్ది= ధరించినట్టి; మాయమ్+పిరాన్= ఆశ్చర్యమయు డగు స్వామియొక్క; అడియార్కళ్= దాసులయొక్క;

కుళాzఙ్గళై= గుంపులను; ఉడన్= ఒద్దికతో; కూడువతు= చేరుట ఎన్నుకొలో= ఎప్పుడో గదా!

వివ:– సంసారసుఖదుఃఖములు ఛేదించి జన్మజరామరణాదులను దూరము చేసికొని దివ్యదేహదారినై, దివ్యాయుధధారినై, సర్వలోకరక్షకుడైన సర్వేశ్వరుని భక్తులయొక్క భాగవతగోష్ఠిలో చేరి నే నెపుడు పరమానంద మందుదునో గదా!

విశే:–ఇట నీ కులశేఖరసూక్తి మననీయము:–

శ్లో॥ "మజ్జన్మనః ఫలమిదం మధుకైటభారే!
మత్ప్రార్థనీయ మదనుగ్రహ ఏష ఏవ;
త్వద్భృత్యభృత్య పరిచారక భృత్యభృత్య
భృత్యస్య భృత్య ఇతి మాం స్మర లోకనాథ!"

ఓ మధుకైటభారీ! నా జన్మకు ఫలమిదే. నేను నిన్ను కోరదగినది, నీవు నా కనుగ్రహింపదగినది – ఈ వర మొక్కటి మాత్రమే. ఓ జగన్నాథా! నేను నీ భృత్యుల భృత్యులకు దాసానుదాసుడ నను సంగతి మాత్రము నీవు మఱువవలదు.

తిరుమలలోని భక్తాంఘ్రిరేణు వను బిరుదు గొన్న తొండరడిప్పొడియాళ్వారుల యీ పాశురార్థముగూడ ప్రకారణోచితమే–

పా॥ పళుzతిలా వెళుzక లాత్తుప్పల శతుప్పేతి మార్కళ్
ఇళిzకుల త్తవర్ క ళేను మెన్ముడియార్ క ళాకిల్;
తొళుzమినీర్ కొడుమిన్ కొళ్మి నెన్ఱు నిన్నోడు మొక్క
వళిzపడ వరుళినాయ్పోల్ మతిళ్ తిరువఙ్గత్తానే.

సప్తప్రాకార పరివృత శ్రీరంగమున శయనించిన రంగనాథా! "చతుర్ముఖబ్రహ్మసృష్టినుండి గూడ దోషహీనులై చతుర్వేదాధ్యయన మొనర్చిన

ద్విజవర్యులారా! మా దాసులు నిహీనకులజులైనను వారిని సేవింపుడు. మీకు తెలిసిన విశేషార్థములను వారి కుపదేశింపుడు. వారి నుండి జ్ఞాతవ్యవిషయములు భక్తితో శుశ్రూష చేసి నేర్చుకొనుడు. నన్నారాధించినట్లే వారిని సైత మారాధించి సద్గతి నందుడు" అని కృపతో ఆనతిచ్చితివి గదా!

***11. కుళాzజ్గొళ్ పేరరక్కన్ కులమ్ వీయ మునిన్దవనై,**
కుళాzజ్కొళ్ తెన్గురుగూర్ చ్చడగోపన్ తెరి న్దురైత్త,
కుళాzజ్కొళా యిరత్తు ళ్ళివైపత్తు ముడ న్బాడి,
కుళాzజ్గళా యడియీరుడ న్గూడిని న్ఱాడుమినే.

టీక:– కుళాzమ్+కొళ్= గుంపులు (గానున్న పరివారము) గల పేర్= గొప్ప; అరక్కన్= రక్కసుని (రావణుని); కులమ్= కులము; వీయ= నశించునట్లు; మునిన్దవనై= కోపించిన సర్వేశ్వరుని; కుళాzమ్+కొళ్= శ్రీవైష్ణవసమూహశ్రీగల; తెన్= సుందర మగు; కురుకూర్= కురుకానగరికి అధిపతి; శడకోపన్= నమ్మాళ్వారులు; తెరిన్దు= పరిశీలించి; ఉరైత్త= పలికిన; కుళాzజ్గొళ్= తిరువాయ్ మొళుల (దశకముల) సమూహము గల; ఆయిరత్తుళ్= వెయ్యి పాశురములకు చెందిన; ఇవైపత్తుమ్= ఈ పదిని; ఉడన్= భక్తితో; పాడి= పాడి; అడియార్= ఓ భాగవతులారా; కుళzజ్గళాయ్= గుంపులుగా కలసి; ఉడన్= సామరస్యముతో; కూడినిన్ఱు= కలసియుండి; ఆడుమిన్= నాట్యమాడుడీ!

వివ:– పరమభాగవతులగు ఓ భాగవతోత్తములారా! లంకాధిపతిని సమూలముగా మట్టుపెట్టిన సర్వేశ్వరుని దివ్యకల్యాణగుణ సమూహమును పరిశీలించి నమ్మాళ్వారు లనుగ్రహించిన యీ పది పాటలను రసోత్తరముగా గానము చేసి నిత్యసూరుల సమూహమున చేరి బ్రహ్మానంద సబ్రహ్మచారు లగుడు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవ దశకము

ఆ డి యా డి

అవ:– ఇందు ఆళ్వారులు నాయిక. స్వామి నాయకుడు. నాయిక పడు విరహతాపమును ఆమె తల్లి స్వామి కిట్లు విన్నవించుచున్నది. ఇది యంతయు ఆళ్వారుల భావనాప్రపంచము!

***1. ఆడి యాడి మకజ్గరైన్దు ఇశై**
పాడి ప్పాడి క్కణ్ణీర్ మల్కి, యెజ్గుమ్
నాడి నాడి నరశిజ్గా వెన్ఱు
వాడి వాడు మివ్వాణుతలే.

టీక:– వాళ్+నుతల్= అందమైనముఖముగల యీ బాల; ఆడి+ఆడి= నృత్య మాడియాడి; అకమ్= మనస్సు; కరైన్దు= కరిగి; ఇశై= (మంచి) స్వరముతో; పాడి+పాడి= మధురముగా పాడి; కణ్= కన్నులలో; నీర్= నీరు; మల్కి= నిండి; ఎజ్గుమ్= అంతటను; నాడి నాడి= వెదకి వెదకి; నరశిజ్గా+ఎన్ఱు= నరసింహా యని పలికి; వాడి వాడుమ్= మిక్కిలి వాడిపోవును.

వివ:– ఓ స్వామీ! ఈ సుందరముఖి నిన్ను వదలి నిలువలేక నీ గుణచేష్టాదుల నెన్ని యదే పనిగ యదే నృత్యము చేయును. కొంతసేపటి కా పనికి శక్తి చాలక దుఃఖించును. నీ గుణవిశేషములను పాటలు గట్టి యింపుగా పాడును.ఆశ్రితపర తంత్రుడవైన నీవు తన్ను రక్షించుట కే దిక్కునుండి వచ్చుచున్నావో యని బాష్పపూర్ణనేత్రయై దిక్కు తోచక అన్నిదిక్కులను కలయ బరీక్షించును. నీ వెక్కడను గనరానందున నా యీ బిడ్డ వసవాడిపోవుచున్నది. అయ్యో, నేనేమి చేయుదును? నీవే కరుణింపకున్న నా బిడ్డ గతి యేమి, నా గతి యేమి?

విశే:– పాడి పాడి= మధురముగాపాడి అన్నచోట

శ్లో॥ మధురా మధురాలాపా కిమాహ మమ భామినీ!
మద్విహీనా వరారోహా హనుమాన్ కథయస్వ మే!

అను శ్రీమద్రామాయణవాక్యము గుర్తురాక మానదు. సీతాదేవిని దర్శించి వచ్చిన హనుమంతుని శ్రీరామచంద్రుడు ఉత్కంఠాపూర్వకముగ ప్రశ్నించును. మధురాలాపయగు నా సఖి మధురమధురముగా నాకేమి చెప్పి పంపినది. నేను లేక యామె యెట్లు కుందుచున్నదో త్వరగా చెప్పవయ్యా!

నీర్ మల్కి= కన్నీరునిండి అన్నప్పుడు మారుతి యశోక వనమున సీతాదేవిని దర్శించి యామెను అనునయపూర్వకముగ ప్రశ్నించిన యీ సన్నివేశము కనులయెదుట బొమ్మకట్టును:-

శ్లో. "కిమర్థం తవ నేత్రాభ్యాం వారి స్రవతి శోకజమ్,
పుండరీకపలాశాభ్యాం విప్రకీర్ణమివోదకమ్"

తామరపూరేకులనుండి జలబిందువులు జారుచున్నట్లుగా తల్లీ, నీ కన్నుగవనుండి దుఃఖబాష్పము లేల వెలువడుచున్నవి? దయతో నానతిమ్ము.

ఎఱ్ఱమ్ నాడి నాడి-అంతట కలయ వెదకి అనగానే- ఆంజనేయులు చెట్టుకొమ్మల మాటుననుండి పైరీతిగ పల్కిన మాటలను విని సీతాదేవి ఆశ్చర్యాన్వితయై 'యీ మానుషవాక్కిచటి కెట్లు వచ్చినదా' యని తాను కూర్చున్న శింశుపావృక్షమునం దంతట దృష్టి సారించి ఉదయకాలసూర్యునివలె వెలుగొందుచున్న యాతని కనుగొనెను, అను భావము నిచ్చు నీశ్లోకము మదిలో మెదలును:-

శ్లో॥ "సా తిర్యగూర్ధ్వం చ తథాప్యధస్తాత్,
నిరీక్ష్యమాణా తమచింత్యబుద్ధిమ్,
దదర్శ పింగాధిపతేరమాత్యం
వాతాత్మజం సూర్యమివోదయస్థమ్"

2. వాణుత లిమ్మడవరల్ ఉమ్మై
క్కాణుమాశై యుళ్ నైకిన్ఱాళ్, విఱల్
వాణ నాయిరన్దోళ్ తుణిత్తీర్, ఉమ్మై
క్కాణనీ రిరక్క మిలీరే.

టీక:- వాళ్= సుందరమగు; నుతల్= నుదురుగల; ఇ+మడమ్+వరల్= మృదుస్వభావ యగు నీ బాలిక; ఉమ్మై= మిమ్ము; కాణుమ్= కాంచవలె నని; ఆశైయుళ్= ఆశతో; నైకిన్ఱాళ్= వాడిపోవుచున్నది; విఱల్= బలిష్ఠ దగు; వాణన్= బాణాసురుని; ఆయిరమ్ తోళ్= వెయ్యి భుజములను; తుణిత్తీర్= ఛేదించిన స్వామీ; ఉమ్మై= మిమ్ము; కాణ= సేవించుటకు; నీర్= మీరు; ఇరక్కమ్= దయ; ఇలీర్= లేనివారైనారు గదా!

వివ:- ఓ శ్రియఃపతీ! మీ వియోగబాధ సహింపలేని యీ బాల అతిమృదుల స్వభావ. ఈ సుందరవదన నా మాట గూడ లెక్కింపదు. మీపై మరులు గొని మీ సేవ లభింపక కంటికి కడివెడు నీరుగా దుఃఖించుచున్నది. ఇట్టి భక్తురా లయి త్వదేకశరణ్య యగు నీమెకు దర్శన మిచ్చుటకు గూడ నీకు కష్ట మైపోయినదా? బాణాసురుని వేయిభుజములు నరకిన నీకు ఈమె చేసిన పాపములు రూపుమాపుట ఒక లెక్కయా?ఇంకను కరుణింప వేమి?

విశే:- ఆళ్వారునాయకివలెనే భగవత్కామముతో వియోగార్తికి పాలయి దుఃఖించిన మీరాదేవి శ్రీకృష్ణసందర్శమునకై పడు హృదయవ్యథయు కడుంగుడు హృదయవిదారకము; తోడ్తో హృదయాకర్షకము గూడ. ఈమె ఉత్తరభారత గోదాదేవిగా ప్రసిద్ధురాలు. ఆమె వియోగగీతిక ఒకటి మచ్చుకు:

దరస బిను దూఖణ లాగే నైన్
జబసే తుమ బిచుడే ప్రభు మోరేకబహుఁ నపాయో చైన్,
సబద సుణత మేరీఛతియాఁ కాంపైమీతే లాగై బైన్,
బిరహ కథా కాన్నూఁకహుఁ సజనీ బహ గఈ కరవత్ ఐన్,

కల నపరత పల హరిమగ జోవత భయీ ఛమాసీ రైన్
మీరాకే ప్రభు కబరే మిలోగే దుఃఖ మేటణ సుఖ దైన్,

స్వామీ, నీ దర్శనవిహీనము లైన కన్నులు లొత్తులుపడి నొప్పి పుట్టుచున్నవి. నీవు నన్ను వదలి వెళ్ళినప్పటినుండి నాకెక్కడ నున్నను తోచుటలేదు. ఎక్కడ ఏ సడి వినవచ్చినను నది నీదే యని తోచి నా గుండె దడదడలాడుచున్నది. సఖీ! నా విరహవేదన ఎవరికి చెప్పుకొందును? ప్రక్కపై ఇటునటు పొరలుచునే తెల్లవారిపోయినది. ఒక్క క్షణము గూడ నా ప్రక్కను హరి లేనిదే గడచుట లేదు. ఇది నాపాలికి ఆరునెలల వర్షాకాల మైనదే! కాననే కన్నీటితోనే కాలము గడచుచున్నది. నా దుఃఖము పోకార్చి సుఖసముద్రమున నన్నోలలాడించుటకు ఓ మీరాప్రభూ! నన్నెపుడు కలసికొందువు?

3. ఇరక్క మనత్తో డెరియణై,
అరక్కు మెళుzకు మొక్కు మివళ్,
ఇరక్క మెళీzరిత త్కెన్శెయ్ కేన్
అరక్క నిలఙ్గై శెత్తీరుక్కే.

టీక:– ఇరక్కమ్= ఖేదపడునట్టి; మనత్తోడు= మనస్సుతో; ఇవళ్= ఈమె (ఆళ్వారునాయకి) ఎరి+అణై= అగ్నికి దగ్గరగా నున్న; అరక్కుమ్= లక్కతోను; మెళుzకుమ్= మైనముతోను; ఒక్కుమ్= సమానముగా (మృదువుగా ఉన్నది); ఇరక్కమ్= దయను; ఎళీzర్= (మీరు నాయెడ) వెలువరించకున్నారు. అరక్కన్= రక్కసుని (రావణాసురుని) ఇలఙ్గై= లంకాపురిని; శెత్తీరుక్కు= ధ్వంసము చేసిన మీవద్ద; ఇతర్క్కు= దీనిని (ఈమె విషయమును) గూర్చి ఎన్= ఏమి; శెయ్కేన్= (విన్నపము) చేసికొందును?

వివ:– లంకాపురిని సమూలముగా మట్టు పెట్టిన యో స్వామీ ! మిమ్మెడ బాసిన యీ బాల మీ వియోగక్లేశము భరింపజాలక అగ్నివద్ద నున్న

లక్కవలెను, మైనమువలెను కరగి విలవిలలాడుచున్నను మీకు సుంతయయిన కరుణ కలుగలేదు గదా! అయ్యో ! ఇందుకు నేనేమి సేతును!

4. ఇలఙ్గై శెత్తవనే యెన్నుమ్, పిన్నుమ్
వలఙ్గొళ్ పుళ్ళుయర్త్తాయెన్నుమ్, ఉళ్ళమ్
మలఙ్గ వెవ్వుయిర్క్కుమ్, కణ్ణీర్ మిక
క్కలఙ్గి క్కైతొళుzమ్ నిన్ఱివళే.

టీక:– ఇవళ్= ఈ బాల; పిన్నుమ్= ఇంకను; ఇలఙ్గై= లంకను; శెత్తవనే= మట్టుపెట్టినవాడా; ఎన్నుమ్= అని పల్కును. వలమ్+కొళ్= బలము గల; పుళ్= పక్షి (గరుత్మంతు)ని; ఉయర్త్తాయ్= ధ్వజముగ దాల్చినవాడా! ఎన్నుమ్= అని పల్కును. ఉళ్ళమ్= (తన) యుల్లము; మలఙ్గ= (కరిగి) వ్యాకుల మగునట్లు; వెమ్+ఉయిర్క్కుమ్= వేడి నిటూర్పు వదలును; కణ్+నీర్= కన్నీరు; మిక= పెరుగునట్లు; కలఙ్గి నిన్ను= వ్యాకులతతో నుండి; కైతొళుzమ్= (నిన్నే) సేవించును.

వివ:– ఓ స్వామీ లంకాపురీవిధ్వంసీ – గరుడధ్వజా – అని ఈ బాల నిన్ను పిలుచును. అపుడును నీవు రాక పోవుటచే వేడినిట్టూర్పు గాడ్పులు వదలుచునే నీ యనంతనామములు కీర్తించుటకైనను శక్తి చాలక మాట పెగలక దుఃఖించును. నీకు అంజలి తక్క మరేమియు చేయజాలకున్నది.

5. ఇవ ళిరాప్పకల్ వాయ్ వెరీఇ, తన
కువళై యొణ్కణ్ణనీర్ కొణ్డాళ్, వణ్డు
తివళు న్దణ్ణన్దుళాzయ్ కొడీర్, ఎన
తవళ వణ్ణర్ తకవుకళే.

టీక:– ఇవళ్= ఈ నాయకి; ఇరా+పకల్= రేబవళ్ళును; వాయ్వెరీఇ= వాగుచు; తన= తన; కువళై= కువలయము (నల్ల కలువ) వంటి; ఒణ్= అందమైన,

కణ్ణ= కనులలో; నీర్‌కొణ్డాయ్= బాష్పములతో నున్నది; వణ్డు= తుమ్మెదలు; తివళుమ్= తిరుగునట్టి తణ్= చల్లని; అమ్= అందమగు; తుళాzయ్= తిరుత్తుళాయి మాలను; కొడీర్= (మీరు) ఈయరు. తవళమ్+వణ్ణర్= ధవళ (శుద్ధ) స్వభావముగల మీయొక్క; తకవుకళ్= తగవులు (కృపాదులు); ఎన= ఎట్టివి?

వివ:– ఓ ప్రభూ! ఈ బాలిక రేబవళ్ళు మీ తిరునామములనే పల్కుచు మీ తిరుమేన ధరించిన తిరుత్తుళాయి మాలకే యాశపడి అది లభించక కుమిలిపోవుచున్నది. ఇంత జరుగుచున్నను మీ రామె కా మాల యీయరేమి?

6. తక వుడై యవనే యెన్నుమ్, పిన్నుమ్
మిక విరుమ్బు మ్బిరా నెన్నుమ్, ఎన
తకవుయిర్ క్కముతే యెన్నుమ్, ఉళ్ళమ్
ఉక వురుకి నిన్ఱుళ్ళుళే.

టీక:– ఉళ్ళమ్= మనస్సు; ఉక= నశించిపోవునట్లు; ఉరుకినిన్ఱు= కరిగి పోయి; తకవు= దయ; ఉడైయవనే= కలవాడా! ఎన్నుమ్= అని పల్కును; పిన్నుమ్= తర్వాత; మిక= మిక్కిలి; విరుమ్బుమ్= ఆశించుచున్న; పిరాన్= ఉపకారకుడా! ఎన్నుమ్= అని అనును; ఎనతు= నా; అకమ్ ఉయిర్‌క్కు= లోపలనుండు జీవునికి; అముతే= అమృతమువంటివాడా; ఎన్నుమ్= అనియు అనును; ఉళ్+ఉళే= (ఇట్టి యవస్థ) ఈమె కపారముగా నుండును.

వివ:– ఓ స్వామీ, ఈ పిల్ల మీ విరహముతో మిక్కిలి కృశించుచు ఓ కరుణాసాగరా! ఓ ఆశ్రితవ్యామోహీ! ఓ నా అతృప్తామృతమా! అని యెల్లపుడును పల్కుచుండును. ఈమె పడు బాధ వాచామగోచరము.

7. ఉళ్ళు ళావి యులర్ న్దులర్న్దు, ఎన
వళ్ళలే కణ్ణనే యెన్నుమ్, పిన్నుమ్

వెళ్ళనీర్ క్కిడన్దా యెన్నుమ్, ఎన
కళ్వితా న్పట్ట వఞ్ఞనైయే.

టీక:– ఉళ్+ఉళ్= ఉల్ల ములోపలి; ఆవి= ప్రాణము; ఉలర్న్దు+ఉలర్న్దు= మిక్కిలి వాడి వరుగైపోయి; ఎన= నాకు; వళ్ళలే= మహోపకారీ ! కణ్ణనే= కన్నయ్యా; ఎన్నుమ్= అని పల్కును. పిన్నుమ్= ఇంకను; వెళ్ళమ్+నీర్= సముద్రజలమున; కిడన్దాయ్= పవళించిన స్వామీ; ఎన్నుమ్= అనియు చెప్పును; ఎనకళ్వి= నాకు (తన స్వభావమును) దాచిన (యీమె) తాన్+పట్ట= తాను పడిన (చేసిన) వఞ్ఞనై= వంచన (కపటము) (ఇట్టిది సుమా.)

వివ:– తన దుఃఖము నాకు గూడ వ్యక్తము చేయక మురుగుపరచిన నా యీ బిడ్డ నీ గుణచేష్టితములను మోహించి నిన్ను పొందలేక పోయినది. తన లోపలనుండి జీవుడు ఎండిపోవునట్లుగా గుండెలు పగిలిపోవున ట్లాక్రోశించుచు – స్వామీ! ఉపకారీ! కృష్ణా! క్షీరాబ్ధివాసా! అని పలుమారు నీ నామములనే పలుకుచున్నను నీకు దయ రాలేదు. అయ్యో, నీది యెట్టి రాతిగుండె!

విశే:–ఇట శ్రీరామచంద్రుడు సీతావృత్తాంతము విని హనుమతో పల్కిన మాటలు స్మరణకు వచ్చును:–

శ్లో. చిరం జీవతి వైదేహీ యది మాసం ధరిష్యతి,
న జీవేయం క్షణమపి వినా తామసితేక్షణామ్.

హనుమా! నా యర్ధాంగి యెదురు చూచుచు ఒక నెల దినములు నాకై జీవించు నని చెప్పినావు, మంచిదే! కాని నే నామెను వదలి ఇక ఒక క్షణకాల మేని జీవింపజాలను సుమా!

8. వఞ్ఞనే యెన్నుమ్ కైతొళుzమ్, తన
నెఞ్ఞమ్ వేవ నెడితుయిర్కుమ్, విఱల్

కఞ్జనై వఞ్జనై శెయ్‌తీ, రుమ్మై
త్తఞ్జమెన్ఱివళ్ పట్టనవే.

టీక:– వఞ్జనే= వంచకుడా; ఎన్ఱుమ్= అని పల్కును; కైతొళుzమ్= అంజలి సమర్పించును; నెఞ్జమ్= (తన) మనస్సు; వేవ= మాడిపోవునట్లు; నెడి= నిట్టూర్పు; తుయిర్కుమ్= వదలును; విఱల్= బలిష్ఠ దగు; కఞ్జనై= కంసుని; వఞ్జనై+శెయ్‌తీర్= కపటముచే చంపిన స్వామీ! ఉమ్మై= మిమ్ము; తఞ్జమ్= రక్షకము; ఎన్ఱు= అని (నమ్మిన) ఇవళ్= ఈ పుత్రిక; పట్టన= పడ్డ వేదన; ఏ= ఎట్టిదో (వర్ణింపనలవిగానిది సుడీ!)

వివ:– ఓ కంసాంతకా ! ఈ నా బిడ్డ నీ గుణములచే నన్ను వంచించిన వాడా యని పిలిచి నీ కంజలి చేయుచున్నది. నిన్ను కన్నులార సేవింపజాలనందున మహాదుఃఖముతో గాఢనిశ్వాసములు వదలుచున్నది. నిన్నే రక్షకుడ వని త్రికరణశుద్ధిగా నమ్మిన యీమె యిట్టి మహాదుఃఖమును అనుభవించి తీరవలసినదేనా?

9. పట్టపో తెళుzపోతఱియాళ్, విరై
మట్టలర్ తణ్ణుళాz యెన్నుమ్, శుడర్
వట్టవాయ్ నుతినేమియీర్, నుమ
తిట్ట మెన్‌కొలివ్వేళైzక్కే.

టీక:– పట్టపోతు= సుర్యాస్తమయకాలమును; ఎళుzపోతు= ఉదయ కాలమును; అఱియాళ్= (ఈమె) ఎరుగదు; విరై= పరిమళమును; మట్టు= తేనెయును; అలర్= వ్యాపించియున్న; తణ్= చల్లని; తుళాzయ్= తులసి (కావలెను); ఎన్నుమ్= అని పల్కును; శుడర్= మిక్కిలి ప్రకాశించు; పట్టమ్= వట్రువ యైన; వాయ్= ముఖమును; నుతి= వాడియైన; నేమియీర్= చక్రమును గల స్వామీ ! ఇ+ఏళైzక్కు= ఈ చపలబాలికను గూర్చి; నుమతు= మీ; ఇట్టమ్= ఇష్టము (తలంపు); ఎన్+కొల్= ఎట్టిదో? (తెలియజేయుము)

వివ:– ఓ చక్రధారీ, మీ పొందు గోరి యితరము లన్నియు విస్మరించి తెల్ల వారినదో ప్రొద్దు గ్రుంకినదో గూడ యెరుంగకుండ మీ దివ్యదేహసంలగ్న మగు భోగ్యమైన తులసీమాలనే యనుసంధించుచున్న యీ బాలికవిషయమై మీ తలం పేమో మాకు తెలియజేసి యీమె ప్రాణములు కాపాడుడు.

10. ఏళైz పేతై యిరాప్పకల్, తన
కేళిz లొ ణ్కణ్ణనీర్ కొణ్డాళ్, కిళర్
వాళ్zవై వేవ విలఙ్గై శెత్తీర్, ఇవళ్
మాళైz నోక్కొన్ఱుమ్ వాట్టేన్మినే.

టీక:– ఏళైz= చపలయగు; పేత్తై= ఈబాల; ఇరా+పకల్= రాత్రింబగళ్ళు; తన= తన; కేళ్z+ఇల్= సాటి లేని; ఒణ్= అందమైన; కణ్ణ= నేత్రములనుండి; నీర్‌కొణ్డాళ్= బాష్పములు రాల్చుచున్నది. కిళర్= వృద్ధి యగుచున్న; వాళ్వైz= ఐశ్వర్యమును; వేవ= నశించునట్లు; ఇలఙ్గై= లంకను, శెత్తీర్= నశింపజేసిన స్వామీ ! ఇవళ్= ఈమెయొక్క; మాళైz= జింకనేత్రములవంటి; నోక్కు+ఒన్ఱుమ్= చూపు ఒక్కటియును; వాట్టేన్మిన్= వాడిపోకుండునట్లు చూడుము.

వివ:– మీ కల్యాణగుణాకృష్టురాలై నా మాట పెడచెవిని బెట్టిన యీ ముద్దరాలు తన నేత్రములనుండి సంతతధారగా బాష్పవారి స్రవింపజేయుచున్నది. లంకైశ్వర్యము మట్టు పెట్టిన ప్రభూ! ఈమె నేత్రసౌందర్యము చెడిపోకుండ జూచు బాధ్యతమాత్రము నీదే సుమా! ఇది నశించినచో సృష్టిలోని అందమే నశించిపోవును.

విశే:– ఇట నీ పాశురభావము సువ్యక్తము చేయు నీ శఠకోపగీతామృతపద్యము నాస్వాదించి ధన్యుల మగుదము:–

తే.గీ. చపలబాలిక యీమె విశాలలోల
నేత్రములనుండి జొటజొట నీరు గారు;

నిహతలంకేశ! యీ యేణనేత్ర కింక
దృష్టిసౌందర్యమును వాడనీయ కయ్య!

***11. వాట్టమిల్ పుకళ్వాzమనని, యిశై**
కూట్టి వణ్ శడకోపన్ శొల్, అమై
పాట్టో రాయుర త్తిప్పత్తాల్, అడి
శూట్టలాకు మన్దామమే.

టీక:– వాట్టమ్+ఇల్= మాలిన్యము లేని; పుకళ్z= కల్యాణగుణా కరుడగు; వామనని= వామనస్వామి నుద్దేశించి; వణ్= ఉదారులగు; శడకోపన్= నమ్మాళ్వారులు; ఇశై= గానముతో; కూట్టి= కూర్చి శొల్= పల్కిన; అమై= లక్షణయుక్తమైన; ఓర్=అద్వితీయమైన; పాట్టు= పాశురముల (మధుర స్వరముతో నొప్పారిన పాటల) యొక్క; ఆయిరత్తు= వేయింటిలో; ఇ+పత్తాల్= ఈ దశకముచే అడి= (ఆ వామనమూర్తి) శ్రీపాదములందు; అమ్= సుందరమైన; తామమ్= దామము (మాలిక) శూట్టల్+ఆకుమ్= సమర్పింపనగును.

వివ:– నిర్దుష్టగుణాభిశోభిత మగు వామనావతారమును విషయముగా చేసికొని శఠకోపదివ్యసూరి యనుగ్రహించిన సమస్తలక్షణోపేత మైన యీ గాథాదశకము ననుసంధించువారికి భగవత్కైంకర్యమను మహా పురుషార్థ మతిసులభముగా లభించును.

విశే:– వాల్మీకి మహర్షిని బోలిన మహాకవి యీ శఠకోపయోగి. శ్రీమ ద్వాల్మీకిరామాయణమును బోలినదే యీ దివ్యప్రబంధమును. కాననే వాల్మీకి ప్రథమసర్గములో వర్ణించిన మహాకావ్యలక్షణములన్నియు నీ శఠకోపవాక్సుధకు గూడ నన్వయించును:–

శ్లో. ఉదారవృత్తార్థపదైర్మనోరమైః
తథాస్య రామస్య చకార కీర్తిమాన్;

సమాక్షరైః శ్లోకశతైర్యశస్వినో
యశస్కరం కావ్యముదారధీర్మునిః.

మనోహరమును ఉదారవృత్తార్థపద భరితమును సమాక్షరమును నగు శ్లోకశతముతో యశస్వి యగు శ్రీరామచంద్రుని చరిత్రమును ఉదారబుద్ధిగల వాల్మీకిమహర్షి మహాకీర్తి ప్రదకావ్యముగా రచించెను.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

అ న్దా మ త్త న్బు

అవ:–విరహదుఃఖాక్రాంత యైన ఆళ్వారునాయకి చేసిన ఆర్తనాదము విని పశ్చాత్తప్తుడై వచ్చి స్వామి సేవ సాయించెను. అపు డాళ్వారు లాస్వామి స్వరూపరూప గుణసంపదను, దివ్యాయుధభూషణాదులను సేవించి యా రూపమాధురి ననుభవించి యిట్లు పల్కుచున్నారు.

***1. అన్దామ త్తన్బు శెయ్ తెన్నావి శేరమ్మానుక్కు,**
అన్దామ వాళ్ముzడి శఙ్గాళిz నూలారముళ,
శెన్దామరై త్తడఙ్గణ్ శెఙ్గనివాయ్ శెఙ్గమలమ్,
శెన్దామరై యడిక్కళ్ శెమ్బొ న్నిరుపుడమ్బే.

టీక:– అమ్= అందమగు; తామత్తు= పరంధామవాసులందు; చేయ (చూప) దగిన; అన్బు= ప్రీతిని; శెయ్‌తు= నాయెడ చేసి; ఎన్= నా; ఆవి= మదిలో; శేర్= చేరిన; అమ్మానుక్కు= స్వామికి; అమ్= సుందరమగు; తామమ్= తులసీదామమును; వాళ్z= ధగధగలాడు; ముడి= కిరీటమును; శఙ్గు= పాంచజన్యమును; ఆళి= చక్రమును; నూల్= యజ్ఞోపవీతమును; ఆరమ్= హారమును; ఉళ= ప్రకాశించుచున్నవి; తడమ్= విశాలమగు; కణ్= నేత్రములు; శెమ్+తామరై= ఎఱ్ఱతామరపూవుల వలె నున్నవి; శెమ్= ఎఱ్ఱని; కని= (దొండ) పండువంటి; వాయ్= అధరమును; శెమ్+కమలమ్= ఎఱ్ఱదామర వలె నున్నది. అడికళ్= శ్రీపాదములను; శెమ్+తామరై= రక్తతామరసములను బోలియున్నవి; తిరు+ఉడమ్బు= దివ్యశరీరము; శెమ్+పొన్= పచ్చనిబంగారమువలె నున్నది.

వివ:– విశుద్ధ లగు నిత్యసూరులపై ప్రీతి వహించినట్లే సర్వేశ్వరుడు నన్ను చూచి గుణహీనుడనగు నా హృదయపుండరీకమున ప్రవేశించినాడు.

ఆహా! ఆ స్వామివారి శంఖచక్రాదిదివ్యాయుధములును, కిరీటహారాది దివ్యభూషణములును, లోచనాది దివ్యావయవములును ప్రకాశించుతీరు పరమాద్భుతముగ నున్నది సుమా!

విశే:–ఇట నీ శ్లోకభావసామ్యము స్మరణీయము:–

శ్లో॥ ధ్యేయ స్సదా సవితృమండలమధ్యవర్తీ
నారాయణస్సరసిజాసనసంనివిష్టః;
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయవపుర్ధృతశంఖచక్రః.

సూర్యమండలమధ్యభాగమున పద్మాసనోసవిష్టుడై భుజములందు కేయూరములు, చెవులందు మకరకుండలములు, శిరసున కిరీటము – ధరించి పుటము పెట్టిన సువర్ణమయదివ్యదేహముతో శంఖచక్రములను చేతులందు దాల్చిన మనోహారి యగు శ్రీమన్నారాయణుడు ధ్యానింపదగినవాడు సుడీ!

2. తిరువుడమ్బువాన్ శుడర్ శెన్దామరైక్కణ్ కైకమలమ్
తిరువిడమే మార్వ మయనిడమే కొప్పూళ్z,
ఒరువిడము మెన్నై పెరుమా ఱ్కరనేయో,
ఒరు విడ మొన్నిన్ని యెన్నుళ్ కలన్దానుక్కే.

టీక:– ఒరు+ఇడముమ్+ఒన్ఱు= ఒక యవయవము గూడ; ఇన్ని= తప్పకుండ; ఎన్+ఉళ్= నా యెదలో; కలన్దానుక్కు= కలసియున్న; ఎన్దెపెరుమాఱ్కు= నా స్వామికి, తిరు+ఉడమ్బు= దివ్య విగ్రహము; వాన్= మిక్కిలి; శుడర్= తేజోరూపముగను; కణ్= నేత్రములు; శెమ్+తామరై= ఎఱ్ఱతామరల వలెను; కై= కరములు; కమలమ్= కమలముల వలెను; మార్వమ్= వక్షస్థ్సలము; తిరు+ఇడమ్= శ్రీ (మహాలక్ష్మి) కి వాసస్థానముగను; కొప్పూళ్z= నాభి; అయన్+ఇడమ్= అజునకు

(బ్రహ్మకు) స్థానముగను; ఒరు+ఇడమ్= మిగిలిన ఒక అవయవము; అరన్= హరునకు స్థానముగను ఉన్నవి.

వివ:– నా స్వామి నా హృదయమున సర్వావయవములతో ప్రవేశించి నెల కొన్నాడు. స్వామి దివ్యవిగ్రహమున కమలనేత్రములు, పద్మ హస్తములు, పంకజనాభి చక్కగా శోభిల్లుచున్నవి. వక్షఃస్థలము లక్ష్మికిని, నాభి బ్రహ్మకును, గుహ్యము రుద్రునకును నివాసముగా నొప్పారుచున్నవి. ఈ విధముగా అనన్యప్రయోజనులగు మహాలక్ష్మ్యాదులకును ప్రయోజనాంతరపరులగు బ్రహ్మాదులకును వాసస్థాన మగు సర్వేశ్వరు డిపుడు నా హృదయమును తన నివాసముగా చేసికొనెను.

3. ఎన్నుళ్ కలన్దవన్ శెఙ్కనివాయ్ శెఙ్కమలమ్
మిన్నుమ్ శుడర్ మలైక్కు క్కణ్ పాతమ్కైకమలమ్,
మన్ను ముళుz వేళుzలకుమ్ వయిత్తి నుళ,
తన్నుళ్ కలవాత తెప్పొరుళుమ్ తానిల్లైయే.

టీక:– ఎన్+ఉళ్= నా హృదయమున; కలన్దు= కలసిపోయి; మిన్నుమ్= ఉజ్జ్వలుడై; శుడర్= తేజోరూపమగు; మలైక్కు= పర్వతము వంటి స్వామికి; శెమ్= ఎర్రని; కని= నున్నవి; వాయ్= అధరము; శెమ్+కమలమ్= ఎర్రతామర వలె నున్నది; కణ్= నేత్రములును; పాతమ్= పాదములును; కై= కరములును; కమలమ్= పద్మములవలె నున్నవి; మన్నుమ్= ప్రవాహతోనిత్యములై; ముళుz= సంపూర్ణము లగు; ఏళు+ఉలకుమ్= సప్తలోకములును; వయిత్తిల్= ఉదరమున; ఉళ= ఉన్నవి; తన్+ఉళ్= తనలో; కలవాతతు= కలవనిది (సంబంధించనిది) ఎ+పొరుళుమ్+తాన్= ఏ వస్తువును; ఇల్లై= లేదు.

వివ:– ఉజ్జ్వలుడై తేజోమయపర్వతము వలె ప్రకాశించు నా స్వామి యధరము అరుణకమలమువలె నున్నది. నేత్రహస్తపాదసము దాయశోభ సైతము

కమలషండము ననుకరించుచున్నది. సప్తలోకములను తన చిరుబొజ్జలో దాచుకొన్న నా స్వామికి సంబంధించని వస్తువే లేదు. సర్వలోకాధారభూతుడైన యిట్టి సర్వేశ్వరుడు తన దివ్యావయవసౌందర్యముతో నా హృదయపద్మమున విరాజిల్లుచున్నాడు సుమా!

4. ఎప్పొరుళుమ్ తానాయ్ మరతకక్కున్ఱ మొక్కుమ్,
అప్పొళుzతై త్తామరైప్పూ కణ్ పాతమ్ కైకమలమ్,
ఎప్పొళుzతుమ్ నాళ్ తిఙ్గ ళాణ్డాళిzయూళిz తొఱుమ్,
అప్పొళుzతై క్కప్పొళుzతెన్నారా వముతమే.

టీక:– ఎ+పొళుzతుమ్= సర్వకాలములందును; ఎ+నాళ్= సర్వ దినములందును; ఎ+ఆణ్డు= సర్వవత్సరములందును; అ+పొళుz తైక్కు+ అ+ పొళుzతు= అప్పటి కప్పుడు; ఆరా+అముతమ్= ఎంత త్రావినను తృప్తి నీయని అమృతమువంటివాడును; ఎ+పొరుళుమ్= సర్వవస్తువులును; తాన్+ఆయ్= తనకు శరీరముగా గలవాడును; మరకతమ్+కున్ఱమ్+ఒక్కుమ్= మరకతపర్వతము వలె సుందరుడు నగు స్వామియొక్క; కణ్= నేత్రములు; అ+పొళుzతై= అప్పుడే వికసించిన; తామరై+పూ= తామరపూవుల వలె నున్నవి; పాతమ్= తిరువడికళును; కై= శ్రీహస్తములను; అ+పొళుzతై – కమలమ్= అప్పుడే వికసించిన పద్మముల వలె నున్నవి.

వివ :– తత్క్షణోన్మీలితారుణకమలసుందర శ్రీకర శ్రీపాదాది దివ్యావ యవవిరాజితుడగు నా సర్వేశ్వరుడు సర్వభూతాంతరాత్మయై నా కనుక్షణమును ఎంత త్రావినను తృప్తి నీయని అమృతమువలె పరమభోగ్యముగ నున్నాడు.

5. ఆరా వముతమా యల్లావి యుళ్ కలన్ద
కారార్ కరుముకిల్పో లెన్నమ్మాన్ కణ్ణనుక్కు
నీరావాయ్ శెమ్బవళమ్ కణ్ పాతమ్ కైకమలమ్
పేరార నీణ్ముడినా ణ్పిన్ను మిళైzపలవే

టీక :- ఆరా= తృప్తి నీయని; అముతమ్+ఆయ్= అమృతమువలె భోగ్యుడై; అల్= గుణహీనుడ నైన నాయొక్క; ఆవి+ఉళ్= మనస్సులో; కలన్ద= కలసి యుండి; కార్= వర్షాకాలమున; ఆర్= పూర్ణ మైన; కరుముకిల్ పోల్= కాలమేఘమును పోలిన; ఎన్+అమ్మాన్= నా స్వామి; కణ్ణనుక్కు= కన్నయ్యయొక్క; వాయ్= అధరముతో; శెమ్ పవళమ్= ఎఱ్ఱని పగడము; నేరా= సమానము కాదు; పేర్= పొడవగు; ఆరమ్= హారమును; నీళ్= దీర్ఘ మగు; ముడి= కిరీటమును; నాణ్= కటిసూత్రమును. పిన్నుమ్= ఇంకను; ఇళైz= ఆభరణములు; పల= పలు విధములుగా నున్నవి.

వివ :- అసమాన సౌందర్య లావణ్యములతో అనేక దివ్యాభరణసంపద గల కాలమేఘాకారుడగు శ్రీకృష్ణుడు గుణహీనుడైన నా హృదయమందు చేరినాడు.నే నెంత కాల మాస్వాదించి యనుభవించినను తన యనుభవమునం దాశనే కలిగించెడు అపర్యాప్తామృతమైన నా స్వామి పరమానందస్వరూపుడు గదా !

6. పలపలవే యాపరణమ్ పేరుమ్ పలపలవే
పలపలవే శోతి వడివు పణ్ పెణ్ణిల్,
పలపలక ణ్డుణ్డు కేట్టుత్తు మోన్దిన్బమ్,
పలపలవే ఞానముమ్ పాణ్బణైమే లాత్కోయో.

టీక :- పామ్బు+అణై - మేల్+ఆర్క్కు= (ఆ) శేషశాయియొక్క; పణ్బు= స్వభావమును; ఎణ్ణిల్= లెక్కించినచో; ఆపరణమ్= (దివ్య) ఆభరణములు; పలపల= వివిధములు; పేరుమ్= ఆ స్వామి (తిరు) నామములును; పలపల= అనేకములు; శోతి= తేజోరూప మగు; వడివు= దివ్యవిగ్రహములును; పలపల= పలురీతులవి. కణ్డు= చూచియు; ఉణ్డు= భుజించియు; కేట్టు= వినియు; ఉత్తు= స్పృశించియు; మోన్దు= ఆఘ్రాణించియు (వీనిచే గలిగిన) ఇన్బమ్= (గొప్ప) సుఖము; పలపల= అనేక విధములయినది; ఞానముమ్= జ్ఞానములును; పలపల= అనేకవిధములుగ నుండును.

వివ :- అనంతదివ్యనామములతో దివ్యభూషణములతో దివ్యగుణములతో శోభిల్లుచుండువా డా స్వామి. సమస్తేంద్రియలభ్య మైన యతీంద్రియజ్ఞానసుఖాదులు గల్గి పరిపూర్ణు డైన యా భోగిభోగశయనీయశాయి నా మనమున ప్రవేశించి నాయందు బద్ధాదరుడై యచ్చటనే నెలకొని యున్నాడు. ఇక నాకేమి కొదువ?

విశే :-ఇరామానుశనూ త్తందాదిలోని యీ పాశురార్థ మిట ప్రకరణోచితము గదా!

ఇరుప్పిడమ్ వైకున్దమ్ వేఙ్గడమ్ మాలిరుమ్శోలై యెన్ఱుమ్
పొరుప్పిడమ్ మాయను క్కెన్బర్ నల్లోర్, అవైతన్నొడుమ్ వ
న్దిరుప్పిడమ్ మాయ నిరామానుశ, నెన్మనత్తిన్ ప
న్దిరుప్పిడమ్ ఎన్దనిదయత్తుళ్ళే తనక్కిన్బుఱవే.

సర్వేశ్వరుడు శ్రీవైకుంఠమునను, శేషాద్రియందును, వనాద్రి (తిరుమాలిరుంజోలై) యందును నివసించు నందురు. తద్దివ్యదేశవాసి సర్వేశ్వరుడు రామానుజహృదయకమలవాసి. అట్టి భగవద్రామానుజులవారు నా హృదయపద్మాధిష్ఠితులై యుండగా నా కేమి కొరత? ఆ దివ్యదేశములును ఆయా యధిపతులును నాయందే యున్నారుగదా!

7. పామ్బణైమే ఱ్పాఱ్కడలుళ్ పళ్ళి యమర్న్దతుపుమ్
కామ్బణై తోళ్ పిన్నై క్కా యేఱుడనేళ్z శెత్తరుపుమ్
తేమ్బణైయ శోలై మరామర మేళెzయ్తతుపుమ్
పూమ్బిణైయ తణ్డుళాzయ్ ప్పొన్ముడియ మ్పోరేఱే.

టీక :- పూ= అందమైన; పిణైయ= చేరిక గల; తణ్= చల్లని; తుళాzయ్= తిరుత్తుళాయి మాలతో; పొన్= ప్రకాశించు; ముడి= కిరీటముతో; అమ్= స్పృహణీయమైన; పోర్+ఏఱు= మదించిన వృషభమువంటి సర్వేశ్వరుడు;

పాల్+కడలుళ్= పాలసముద్రమున. పామ్బు+అణైమేల్= శేషుడను పడకమీద; పళ్ళి+అమర్న్దతువుమ్= అమరికతో పవ్వళించుటయును; కామ్బు+అణై= వెదురుబొంగులవంటి; తోళ్= భుజములు గల; పిన్నైక్కు+ఆయ్= నప్పిన్నపిరాట్టికొరకై (పిరాన్×పిరాట్టి) ఏఱ్+ఏళుz= వృషభములను ఏడిటిని; ఉడన్= ఒకేసారి; శెత్తతువుమ్= మట్టు పెట్టుటయును; తేన్= తేనె గల; పణైయ= కొమ్ములు గలిగిన; శోలై= తోటలుగా నున్న; మరామరమ్+ఏఱ్z= సాలవృక్షము లేడిటిని; ఎయ్తతువుమ్= కొట్టుటయును (నా కొరకే).

వివ :– పరత్వసూచకతులసీమాలాలంకృతదివ్యకిరీటముతో శోభిల్లు సర్వేశ్వరుడు, క్షీరాబ్ధిలో శేషశయ్యపై పవ్వళించుటయు రామకృష్ణాద్యవతారములలో ఆయా దివ్యచేష్టితముల నొనర్చుటయు నవి తలచికొని నేను బ్రహ్మానందపడుటకుగాను చేసినవి మాత్రమే గాని వేరుకాదు. కృష్ణుడై నప్పిన్నపిరాట్టిని వివాహమాడుటకు సప్తసాలములను పడగొట్టినది కూడ నాకు వినోదము కూర్చుటకే.

8. పొన్ముడియ మ్పొరేత్తై యెమ్మానై నాత్తడన్దోళ్
తన్ముడివొ న్ఱిల్లాత తణ్డుళాzయ్ మాలైయనై
ఎమ్ముడివు కాణాతే యెన్నుళ్ కలన్దా నై
శొన్ముడివు కాణేనాన్ శొల్లువ తెన్శొల్లీరే.

టీక :– పొన్ముడి= ప్రకాశించు కిరీటము గల; అమ్= అందమైన; పోర్+ఏత్త= యుద్ధసమర్థ డగు; ఏమ్మానై= నా స్వామియును; తడమ్= గొప్ప; నాల్ తోళ్= చతుర్భుజములతో (నొప్పారి); తన్= తన (మహిమకు) ముడివు+ఒన్ఱు+ఇల్లాత= నాశము ఎట్టిదియును లేని; తణ్తుళాzయ్మాలైయనై= చల్ల నితులసిమాల గలవాడును; ఎన్= నా; ముడివు= ముగింపు (అంతమును) కాణాతే= చూడకుండ; ఎన్నుళ్= నాయందు; కలన్దానై= కలసియున్నవాడును నగు; శ్రియఃపతిని; యాన్= నేను; శొల్ముడివు= చెప్పి ముగించువిధానమును; కాణేన్= ఎరుగ జాలను; శొల్లువతు= వాని మహిమ కొనియాడువిధము; ఎన్= ఏది! శొల్లీర్= (మీరు) చెప్పుడు.

వివ :– ఆ స్వామి దివ్యమంగళవిగ్రహస్వరూపమును; దివ్యగుణ సంపదను సంపూర్ణముగా పేర్కొనుమాట యట్లుండ నది తలంచుటకు గూడ నసాధ్యవిషయము. ప్రొద్దు పొడిచినదాదిగా ప్రొద్దు గ్రుంకువరకు అపరాధములనే చేయుచున్న నా హృదయమందు నిస్సంకోచముగా పీఠము వేసికొని కూర్చొనియున్న యా సర్వేశ్వరుని సౌశీల్యమును నే నెట్లు వర్ణింపగలను? ఓ జనులారా మీకు తెలిసిన చెప్పుడు. తర్వాత నేను వర్ణింప యత్నింతును.

9. శొల్లీ రెన్నమ్మానై యెన్నావి యావితనై
ఎల్లైయిల్ శీ రెన్కరుమాణిక్క చ్చుడరై
నల్ల వముతమ్ పెఱ ఱ్కరియ వీడుమాయ్
అల్లి మలర్విరై యొ త్తాణల్ల న్బెణ్ణల్లనే.

టీక :– ఎన్+అమ్మానై= నాస్వామియును; ఎన్+అవి= నాయాత్మకు ఆవితనై= అంతరాత్మయును; ఎల్లై+ఇల్= ఎల్ల+ఇల్= ఎల్ల (హద్దు) లేని; శీర్= కల్యాణగుణసంపన్నుడు నగు; ఎన్కరుమాణిక్కమ్+శుడరై= నానీలమణివంటి జ్యోతిస్స్వరూపుని; శొల్లీర్= వివరించి పల్కుడు (ఆ సర్వేశ్వరుడు) నల్ల= గొప్ప; అముతమ్= అమృతమును బోలినవాడు; పెఱఱ్కు= పొందుటకు; అరియ= దుర్లభ మగు; వీడుమ్+ఆయ్= మోక్షము నిచ్చువాడు అయి; అల్లి మలర్= తామరపూవు నందలి; విరై= పరిమళముతో; ఒత్తు= ఒప్పియున్నవాడు; ఆణ్+అల్లన్= (సామాన్య) పురుషులవంటివాడు కాడు; పెణ్+అల్లన్= (ఇతర) స్త్రీలవంటి వాడును కాడు.

వివ :– సర్వేశ్వరుడు మోక్షప్రదుడు. పరమభోగ్యభూతుడు. వానితో నే వస్తువును పోల్చి చెప్పలేము. కాన నో శ్రీవైష్ణవులారా! నాకు స్వామియు నంతరాత్మయు నైన యా శ్రియఃపతియొక్క అపరిమిత కల్యాణగుణపరంపరను మీరందరు నాతో నేకీభవించి స్తుతించుడు. వాని నామస్మరణము, తత్కల్యాణగుణసంకీర్తనము మాత్రమే కలిసంతరణ మార్గములు సుడీ!

మహాభక్తకవి సూరదాసు పాడిన యీ గీతము దీని కుపష్టంభకము:-

ప॥ సోయి రసనా జో హరిగుణ గావై, నైనన్ కీ ఛబి
యహై చతురతా జ్యోంమకరంద ముకుందహి ధ్యావై,
నిర్మల చితతౌ సోయీ సాయీ కృష్ణ బినా జియ ఔర్ న భావై,
స్రవననకీ జొయ హై అధికా ఈ సుని హరికథా సుధారస ప్యావై,
కర తే ఈ జే స్యామ హి సేవై చరనని చలి బృందావని జాతై,
సూరదాస జై యే బలి తాతే జో హరిజూంసో ప్రీతి బఢావై ॥

హరిగుణగానము చేయు రసన (జిహ్వ) యే రసన. ముకుంద మకరందమును పానముచేయుటయే నేత్రముల చరితార్థత. కృష్ణుని తప్ప మరొకరిని భావింపకుండుటయే నిర్మలచి త్తముయొక్క సార్థకత. హరి కథాసుధారసము తనితీర గ్రోలుట మాత్రమే భగవంతుడు మనకు చెవులిచ్చినందుకు మహాఫలము. ఆ శ్రీకృష్ణపరమాత్మను సేవించుటకై బృందావనయాత్ర చేయుటయే పాదముల ప్రయోజనము. ఈ విధముగా శ్రీహరిపై గాఢానురాగము పెంచుకొన్నవారికి మాత్రమే సూరదాసు ఆత్మార్పణము చేసికొన్నాడు.

10. ఆణల్ల న్బెణ్ణల్ల నల్లా వలియు మల్లన్,
కాణలు మాకా నుళ నల్ల నిల్లై యల్లన్,
పేణు జ్గాత్పేణు మురువాకు మల్లనుమామ్,
కోణై పెరితుడై తైమ్బెమ్మానై క్కూఱుతలే.

టీక :- ఆణ్+అల్లన్= (ఇతర) పురుషులవంటివాడు కాడు, పెణ్+అల్లన్= (ఇతర) స్త్రీలవంటివాడును కాడు. అల్లా= (ఎందుకును) ఉపయోగింపని; అవియుమ్= నపుంసకుడును; అల్లన్= కాడు; కాణలుమ్= (కండ్లతో) కాంచుటకును; ఆకాన్= (వీలు) కానివాడు; ఉళన్+అల్లన్= (శత్రువులకు) ఉన్నవాడు కాడు; ఇల్లై+అల్లన్= (భక్తులకు) లేనివాడు కాడు; పేణుమ్+కాల్= (ఆశ్రితులు) ఆశించినచో; పేణుమ్= (వారు) కోరిన; ఉరువు+ఆకుమ్= రూపము గలవా డగును; అల్ల నుమ్+ఆమ్= (భక్తిరహితులకు) రూపరహితుడును అగును (ఇట్టివాడగు); ఎమ్+పెమ్మానై= నా స్వామిని; కూఱుతల్= పేర్కొనదలచినచో; పెరితు= మిక్కిలి; కోణై+ఉడైత్తు= ప్రయాసకరముగా ఉండును.

వివ :- సర్వేశ్వరుడు స్త్రీపున్నపుంసకాది సమస్త వస్తువిలక్షణుడు. బాహ్యేంద్రియాగోచరుడు, కేవల మనోనేత్రగోచరుడు.భక్తి రహితులకు దుర్లభుడు. కోరిన యవతారముల నెత్తి భక్తులను రక్షింప సమర్థుడు. అట్టి శ్రియఃపతిమహిమను చెప్పదలచుట మిక్కిలి ప్రయాసకరము. అపహాస్యాస్పదము.

విశే :- ఇట నీ శ్రుతిసూక్తి మననీయము:-

శ్రు॥ నైవ స్త్రీ న పుమానేష న చైవాయం నపుంసకః,

ఈ పరమాత్మ సర్వలింగాతీతుడు గదా !

***11. కూఱుత లొన్ఱారా క్కుడక్కూ త్త వమ్మా నై,**
క్కూఱుతలే మేవి క్కురుగూర్ చ్చడగోపన్,
కూఱిన వన్దాతి యోరాయిరత్తు ళిప్పత్తుమ్,
కూఱుతల్ వల్లా రుళరే ఱ్కూడువర్ వైకున్దమే.

టీక :- ఒన్ఱు= ఒకటి (గుణము) కూఱుతల్= వివరించినను; ఆరా= ముగియ నట్టి; కుడుమ్+కూత్త= *కుంభ నృత్యము మొదలగు సౌశీల్యగుణములు గలిగిన; అమ్మానై= స్వామిని; కూఱుతల్= వర్ణించుటకై; మేవి= పూనుకొని;

*భుజములపై రెండు కుండలు శిరస్సున ఒక కుండ ఉంచుకొని అవి కదలకుండ చేతులతో మరి రెండు కుండలను మీదకు విసరుచు ఒక చేతిలోని కుండ నింకొక చేతిలోనికి తెచ్చుకొనుచు నృత్యము చేయుటను కుంభనృత్యము అందురు.

కురుకూర్+శడ కోపన్= కురుకాపురీ నివాసులగు నమ్మాళ్వారులు; కూఱిన= పల్కిన; అన్దాతి= అంతాదిరూప మగు; ఓర్= విలక్షణ మగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఇ+పత్తుమ్= ఈ దశకమును; కూఱుతల్ వల్లార్= అధ్యయనముచేయ సమర్థులైనవారు; ఉళర్+ఏల్= ఉన్నచో; వైకున్దమ్= పరమపదమును; కూడువర్= చేరుదురు.

వివ :- ఎంత కాల మనుసంధించినను ముగియనట్టి సౌశీల్యాదిగుణములు గల సర్వేశ్వరుని ప్రతిపాదించు నీ దశకమును అనుసంధించువారు మోక్షము నంది నిత్యసూరుల సహవాసభాగ్యము నొందుదురు.

విశే:- ఇట నీ శ్రుతి ప్రకరణోచితము:-

శ్రు॥ తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః.

ఆ విష్ణువు పరమపదమున నివసించి తత్పదములనే నేత్రాంజలులతో పానము చేయుచుండువారు గదా నిత్యసూరులు!

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

వైకున్దామణివణ్ణనే

అవ :- ఇందు సర్వేశ్వరుడు తనతో సంశ్లేషించి యానందించు విధము ఆళ్వారులు సాయించుచున్నారు :-

***1. వైకున్దా మణివణ్ణనే యెన్పొల్లాత్తిరుక్కుఱళా వెన్నుళ్ మన్ని,**
వైకుమ్ వైకల్తోఱు మముతాయ వానేఱే,
శెయ్కున్దా వరున్తీమై యున్నడియార్కు త్తీర్తశురర్కు త్తీమైకళ్,
శెయ్కున్దా, వున్నై నాన్పిడి త్తెన్కొళ్ శిక్కెనవే.

టీక:- వైకున్దా= ఓ వైకుంఠవాసీ; మణివణ్ణనే= మాణిక్యమువలె చల్లని స్వభావముతో ప్రకాశించువాడా! ఎన్= నాకు; (సేవనిచ్చిన) పొల్లా= అందములేని; (ఇట్లనుట దృష్టిదోష పరిహారార్థమని పూర్వాచార్యుల వ్యాఖ్య;) తిరు+కుఱళా= శ్రీ వామనుడా! వైకుమ్= నడచుచున్న; వైకల్తోఱుమ్= కాలమంతయు; ఎన్+ఉళ్= నాయందు; మన్ని= అమరియుండిన; అముతాయ= అమృతమువంటివాడా! వానేఱే= నిత్యసూరినిర్వాహకుడా! శెయ్కుమ్= చేయబడి; తా+అరుమ్= విడువనశక్యమైన; ఉన్+అడియార్క్కు= నీ దాసుల; తీమై= పాపములను; తీర్తు= తీర్చి; తీమైకళ్= ఆ పాపములను; అశురర్క్కు= అసురులమీదికి; శెయ్= పోవునట్లు; (చేసిన) కున్దా= పరిశుద్ధుడా! నాన్= నేను; ఉన్నై= నిన్ను; శిక్కెన= దృఢముగ; పిడిత్తు= పట్టి (ఆశ్రయించి) తిని; కొళ్= స్వీకరింపుము.

వివ:- దివ్యసుందరవిగ్రహుడవై పరమభోగ్యుడ వైన ఓ శ్రియఃపతీ! ఆశ్రితుల పాపపటలిని పటాపంచలు చేయు పరమపవిత్రుడా! నిన్ను దృఢముగా నాశ్రయించినాను. ఇది నమ్మి నన్ను కనికరింపుము.

2. శిక్కెనచ్చిఱితోరిడము మ్ఱుఱప్పడా త్తనుళ్ళై, ఉలకుకళ్
ఒక్కవే విళుzజ్గి ప్పుకున్దాన్, పుకున్దతట్పిన్

మిక్కజ్ఞానవెళ్ళచ్చుదర్ విళక్కాయ్‌త్తుళక్క త్తముత మాయ్, ఎఙ్గుమ్
పక్కనోక్కఱియా నెన్ పైన్దామరైక్కణ్ణనే.

టీక:– ఓర్+ఇడమ్= ఒక ప్రదేశమును; శిఱితు= కొంచెము కూడ; పుఱప్పడా= వదలకుండ; ఉలకుకళ్= లోకములను; తన్+ఉళ్ళే= తనలో; ఒక్కవే= ఒకేసారి (గుటుక్కున) విళుzఙ్గి= మ్రింగి; శిక్కెన= దృఢముగా; పుకున్దాన్= (నాలో) ప్రవేశించినాడు; పుకున్దతర్+పిన్= (అట్లు) ప్రవేశించిన తర్వాత; మిక్క= మిక్కుట మగు; ఞానమ్+వెళ్ళమ్= జ్ఞానపూర్తి యను; శుడర్= తేజస్సుగల; విళక్కు+ఆయ్= జ్యోతిస్స్వరూపుడై; తుళక్కు= (భయజన్య) కంపము (ఆళ్వారులు తన్ను వదలిపోదురేమో యనుభీతి;) అత్తు= నశించినవాడై; అముతమ్+ఆయ్= అమృతస్వరూపుడై; ఎన్= నాయెడ (లగ్నమైన); పైమ్= సుందరమైన; తామరై= తామరపూల వంటి; కణ్ణన్= నేత్రములు గల సర్వేశ్వరుడు; ఎఙ్గుమ్= ఎల్లెడలను; పక్కమ్= ప్రక్కలందును; నోక్కు= చూచుటగూడ; ఆఱియాన్= తెలియనివాడై యున్నాడు.

వివ:– జగద్రక్షణ మొదలగు వ్యాపారములను ఒక్కడే ఒక్క చేతితో ఏమరుపాటు లేక నిర్వహించుచు గూడ అత్యంతవాత్సల్యముచే నాయెదను ప్రవేశించిన సర్వేశ్వరుడు పార్శ్వ ములందు నిలబడి తన కుపచారములు భయభక్తులతో సల్పుచున్న శ్రీభూనీళాది దివ్య మహిషులను గూడ కన్నెత్తి చూడడు. నాయోగక్షేమములమీదనే దృష్టి యిడును. సర్వేశ్వరుడు భక్తపరాధీనుడనుటకు గజప్రాణావనోత్సాహియై హుటా హుటిని బైలుదేరిన యాసంరంభ ముదాహరణీయము. ఇప్పట్టు నతి రమణీయముగ చిత్రించిన పోతనార్యుని భగవత్కవిత ఎంత భోగ్య మయినది!

ప॥ అల వైకుంఠపురంబులో నగరిలో నా మూలసౌధంబు దా
పల మందారవనాంతరామృతసరఃప్రాంతేందుకాంతోపలో
త్పలపర్యంకరమావినోదియగు నాపన్నప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము పాహి పాహి! యనఁగుయ్యాలించి సంరంభియై.

ప॥ సిరికింజెప్పడు శంఖచక్రయుగమున్ జేదోయి సంధింప దే
పరివారంబును జీరఁ దభ్రగపతిన్ బన్నింపఁ దాకర్ణికాం
తరధమ్మిల్లముఁ జక్కనొత్తఁడు వివాదప్రోత్థిత శ్రీకుచో
పరిచేలాంచల మైన వీడడు గజప్రాణావనోత్సాహియై.

ప॥ తన వేంచేయు పదంబుఁబేర్కొన దనాథస్త్రీజనాలాపముల్
వినెనో? మ్రుచ్చులు దొంగిలించిరొ ఖలుల్ వేదిప్రపంచంబులన్ ?
దనుజానీకము దేవతానగరిపై దండెత్తెనో ? భక్తులం
గని చక్రాయుధుఁ డేడి చూపుఁ దని ధిక్కారించిరో దుర్జనుల్ !

3. తామరై కణ్ణనై విణ్ణోర్ పరవుమ్ తలైమకనై, త్తుళాzయ్‌విరై
ప్పూమరువుకణ్ణి యెమ్బిరానై పొన్మలైయై
నామరువినన్గేత్తి యుళ్ళివణఙ్గి నామ్మకిళ్zన్దాడ, నావలర్
పామరువి నిఱ్క త్తన్దపానై మ్మ యేయ్‌వళ్ళలే.

టీక:– తామరై+కణ్ణనై= కమలనేత్రుడును; పరవుమ్= (తన్ను) స్తుతించునట్టి; విణ్ణోర్= నిత్యసూరులకు; తలైమకనై= నిర్వాహకుడును; విరై= పరిమళము; పూ= పూవులు; మరువు= అమరియున్న, తుళాzయ్+కణ్ణి= తిరుత్తుళాయిమాల గల; ఎమ్+పిరానై= మా స్వామియును; పొన్+మలైయై= బంగారుకొండవంటి వాడునునగు శ్రియఃపతిని; నామ్= మనము; మరువి= చేరి; నఙ్గు= చక్కగా; ఏత్తి= స్తుతించి; ఉళ్ళి= ధ్యానించి; వణఙ్గి= సేవించి; నామ్= మనము; మకిళ్zన్దు= ఆనందించి; ఆడ= నృత్యముచేయునట్లు; నా= నాలుకపై; అలర్= అమరియున్న; పా= పాటలు; మరువి= (మాయందు) చేరి; నిఱ్క= నిలుచునట్టుల; తన్ద= కృపచేయునట్టి; పానై మ్మ= స్వభావము గల శ్రియఃపతియే; వళ్ళల్= ఔదార్యశీలుడు.

వివ:– శ్రియఃపతి పద్మాక్షుడు, నిత్యసూరినాథుడు, పరిమళపుష్పమిళిత తులసీమాలికాధారి; సువర్ణపర్వతోజ్జ్వలుడు, అట్టివానిని చేరి నోరార పాడి ఆనందముతో నాట్యమాడుటకు తగిన భగవత్కవిత నా కనుగ్రహించినాడు.

కాన ఆ స్వామి యిచ్చిన రసవత్కవితను ఆయన గుణగణములను పాడుటకు మాత్రమే – ఆయనను మంగళశాసనము చేయుటకు మాత్రమే–వినియోగింతును.

4. వళ్ళలే, మతుశూదనా, వెన్మరతకమలైయే, ఉనైనినైన్
దెళ్కఱన్దవెన్దా యున్నై యెజ్జనమ్ విడు కేన్,
వెళ్ళమే పురై నిన్పుకళ్zకుడైన్దాడిప్పాడిక్కళిత్తుకన్దుకన్దు
ఉళ్ళనోయ్క ళెల్లామ్ తురన్దుయ్న్దు పోన్దిరున్దే.

టీక:– వళ్ళలే= ఉదారుడా! మతుశూదనా= మధురాక్షససూదనా; ఎన్+మరతకమ్+మలైయే= మరకతమణివలె రమ్యముగ నాకు సేవసాయించిన స్వామీ! ఉనై= నిన్ను; నినైన్దు= అనుసంధించి (పేర్కొని); ఎళ్కల్+తన్ద= (ఇతరములు) త్యజించు స్వభావమును; ఇచ్చిన; ఎన్దాయ్= స్వామీ; వెళ్ళమ్+మేపురై= సముద్రమువంటి; నిన్= నీ; పుకళ్z= గుణములను; కుడైన్దు= ప్రవేశించి; ఆడి= నృత్యముచేసి; పాడి= (నోరార) కీర్తించి; కళిత్తు= సంతోషించి; ఉకన్దు+ఉకన్దు= మిక్కిలిప్రీతితో; ఉళ్ళమ్= మదిలోని; నోయ్కళ్+ఎల్లామ్= వ్యాధులన్నియు; తురన్దు= వదలి; ఉయ్న్దు= ఉజ్జీవించి; పోన్దు= (సంపారులను) వదలి; ఇరున్దు= (భయరహితుడనై) యుండి; ఉన్నై= నిన్ను; ఎజ్జనమ్= ఎట్లు; విడువేన్= విడిచెదను?

వివ:– ఇతరవిషయములందు విరక్తి కల్గించి నన్ను త్వదేకశరణ్యునిగా చేసికొనిన ఉదారమూర్తీ, నీ యసంఖ్యేయ కల్యాణగుణజాలముననుభవించుటచే నహంకార మమకారాదులను పరిత్యజించి నిర్భయతను గడించిన నేను నిన్నిపుడెటుల విడిచెదను?

5. ఉయ్న్దుపోన్దెన్నుల ప్పిలాతవెన్దీవినై కళై నాశ ఞ్జెయ్తుఉన
తన్దమి లడిమైయుడై న్దేన్విడువేనో,
ఐన్దు పైన్దలైయాదరవణై మేవిప్పాఱ్కడల్ యోకనిత్తిరై
శిన్దై శెయ్త వెన్దాయునై చిన్దై శెయ్తుశెయ్తే.

టీక:– పాల్+కడల్= పాలకడలియందలి; ఐన్దు= ఐదువిధములై; పై= పరపైన; తలై= తలలతో; ఆడు= ఆడుచున్న; అరవణై= శేషశయ్యపై; మేవి= అమరికతో(పవ్వళించు) యోకమ్+నిత్తిరై= నిద్రయను జగద్రక్షణోపాయమును; శిన్దైశెయ్త= ధ్యానించుచున్న; ఎన్దాయ్= నా స్వామీ; ఉన్నై= నిన్ను; శిన్దైశెయ్తు శెయ్తు= సదా చింతించి; ఉయ్న్దు= ఉజ్జీవించి; పోన్దు= సంసారులను వదలి; ఉలప్పు+ఇలాత= అంతము లేని; వెమ్= తీక్ష్ణమైన; తీ= అగ్నివంటి; ఎన్= నా; వినైకళై= పాపములను; నాశమ్ శెయ్తు= నశింపజేసి; ఉనతు= నీ; అన్దమ్+ఇల్= అంతము లేని; అడిమై= ఐశ్వర్యములను; విడువేనో= విడచెదనా?

వివ:– పాలకడలిలో పాపరేనిపై పరుండియుండి ప్రపంచ పరిరక్షణను పచరించు నుపాయమును పర్యాలోచించు నో శ్రియఃపతీ! నిన్ను సదా ధ్యానించి నా పాపములు పోకార్చుకొని నీకే సర్వవిధకైంకర్యములను చేయ సిద్ధుడనైన నేను నిన్నిక నెట్లు వదలగలను?

6. ఉన్నైచ్చిన్దై శెయ్తు శెయ్తున్నెడు మామొళిz యిశై పాడి, యాడి, ఎన్
మున్నైత్తీవినైకళ్ ముళుz వేరరిన్దనన్ యాన్
ఉన్నైచ్చిన్దైయినాలికళ్z విరణియ నకల్మార్వఙ్కీణ్డ, ఎన్
మున్నైక్కోళరియే ముడియాత తెన్ననక్కే.

టీక:– ఉన్నై= నిన్ను; శిన్దై శెయ్తు= చింతించి చింతించి; నెడు= గొప్ప దగు; ఉన్= నీవిషయమయిన; మొళిz= (నేను పల్కిన తిరువాయి మొళి(జి)యను శ్రీముఖ) సూక్తిని; మా= (మహా) మంచి; ఇశై= రాగముతో; పాడి= (పాటలుగా) పాడి; ఆడి= (నాట్యము)ఆడి; ఎన్= నా; మున్నై= అనాదియైన; తీ వినైకళ్= తీక్ష్ణపాపములను; ముళుz= సంపూర్ణముగా; యాన్= నేను; వేర్+అరిన్దనన్= పేరుతోగూడ త్రెంచివేసినాను; ఉన్నై= నిన్ను; శిన్దైయి నాల్= మనస్సుతో; ఇకళ్zన్ద= అనాదరించిన; ఇరణియన్= హిరణ్య కశిపుని; అకల్= విశాల మగు; మార్వమ్= వక్షఃస్థలము, కీణ్డ= చీల్చినవాడవై; ఎన్= నాకు (సమానుడగు ప్రహ్లాదునియొక్క)

మున్నై= ఎదురుగా (సేవ సాయించిన) కోళ్z= పరాక్రమవంతుడగు, అరియే= (నర) హరీ! ఎనక్కు= నాకు. ముడియాతతు= అసాధ్య మయినది; ఎన్= ఏది?

వివ:– నిన్ను సర్వవిధముల దూషించి హిరణ్యకశిపుని నరసింహుడవై నీ వాడిగోళ్ళ కెరజేసిన స్వామీ; ఆశ్రిత పక్షపాతి వగు నిన్ను ధ్యానించి త్రికరణశుద్ధిగా మంగళాశాసనము చేసి నా పాపములను సంపూర్ణముగా పోగొట్టుకొన్నాను. ఇక నా కీ లోకమున నసాధ్యవిషయ మేది కలదు?

7. ముడియాత తెన్నైనక్కే లినిముళుz వేళుz లకుముణ్డాన్, ఉకన్దు వన్దు
ఆడియేనుళ్వుకు న్దానకల్వాను మల్ల నిని
శెడియార్ నోయ్‌క ళెల్లామ్‌తుర న్దైమర్ కీళ్zమేలెళుz పిఱప్పుమ్
విడియా వెన్నరక తైన్టుమ్‌శేర్ తల్ మాఱినరే.

టీక:– ఏళుzలకుమ్= సప్తలోకములను; ముళుz= మొత్తముగా, ఉణ్డాన్= ఆరగించిన సర్వేశ్వరుడు; ఉకన్దు= ప్రీతిగలవాడై. అడియేన్= నాయొక్క; ఉళ్= మదిలో; వన్దు= వచ్చి; పుకున్దాన్= ప్రవేశించెను; ఇని= ఇకమీద; అకల్ వానుమ్+అల్లన్= వదలిపోవువాడును కాడు; కీళ్z= క్రింద; మేల్= మీద; ఏళుzపిఱుప్పుమ్= ఏడు జన్మలయందును; ఎమర్= నావారు; శెడియార్= చెట్ల (వలె పెరిగిన పాపములచే కలిగిన) నోయ్‌కళ్= బాధలను; ఎల్లామ్= అన్నిటిని; తురన్దు= పోగొట్టి; విడియా= విడువని (అంతములేని) వెమ్= క్రూరమగు; నరకత్తు= నరకమును; ఎన్టుమ్= ఎప్పుడును; శేర్‌తల్= పొందుటను; మాఱినర్= తప్పించుకొన్నారు; ఇని= ఇకమీద; ఎనక్కేల్= నాకు; ముడియాతతు= అసాధ్యమయినది; ఎన్= ఏమి (ఉన్నది)?

వివ:– లోకా లేడిటిని కుక్షిలో దాచుకొన్న సర్వేశ్వరుడు – వచ్చి నాలో చొచ్చినాడు. ఆతడు ఇక నన్ను వదలునను భయము లేదు. నన్నొక్కనిని మాత్రమే కాదు నా సంబంధులందరి పాపములను పోకార్చి వారి దుఃఖములను రూపుమాప కంకణము కట్టుకొన్నాడు నా స్వామి. ఇక నా కసాధ్యమేది కలదు?

8. మాఱిమాఱిప్పల పిఱప్పుమ్పిఱ న్దడియైయడైన్దుళ్ళన్దేఱి
ఈఱి లిన్బ త్తిరువెళ్ళమ్‌యా న్మూళ్zకినన్
పాఱిప్పాఱియశురర్ తమ్ పల్‌కుళాzఙ్గళ్ నీఱెళzప్పాయ్ పఱవై యొన్టు
ఏఱివీ త్తిరున్దాయున్నైయెన్నుళ్ నీక్కేలెన్దాయ్

టీక:– పలపిఱప్పుమ్= (దేవామానవాదు లగు) అనేక జన్మలలో; మాఱి మాఱి= పెక్కు మార్పులతో; పిఱన్దు= పుట్టి; అడియై= నీ శ్రీచరణములను; అడైన్దు= పొంది; ఉళ్ళమ్= మనస్సు; తేఱి= (కలక) తేరి; ఈఱ్+ఇల్= అంతులేని; ఇన్బమ్= ఆనంద మను; ఇరువెళ్ళమ్= పెద్ద సముద్రమున; యాన్= నేను; మూళ్zకినన్= మునిగినాను; అశురర్‌కళ్= అసురులయొక్క; పల్= పలు; కుళాzఙ్గళ్= గుంపులను; పాఱి+పాఱి= పొడిపొడి చేసి; నీఱ్+ఎళz ధూళియగునట్లు; పాయ్= (శత్రుసేనలో) జొఱబడుచున్న; ఒన్టు= విలక్షణుడైన; పరవై=గరుత్మంతునిమీద; వీఱు= (నీ మహిమ) ప్రకటితమగు నట్లు; ఏఱి+ఇరున్దాయ్= వేంచేసియున్న; ఎన్దాయ్= నా స్వామీ! ఉన్నై= నిన్ను; ఎన్+ఉళ్= నా యెదనుండి; నీక్కేల్= తొలగింపజేయకు సుమీ!

వివ:– నీ శత్రువులను చీల్చి చెండాడునట్టి గరుడునిపై పరాత్పరత్వము ప్రస్ఫుట మగున ట్లారూఢుడవై యున్న ఓ శ్రియఃపతీ! అసంఖ్య జన్మ లెత్తి యెత్తి చివర కీ మానుషజన్మమున నీ నిర్హేతుకకటాక్షముచే నీ శ్రీచరణరేణువు నైతిని. ఇక నా దుఃఖము లన్నియు నశించిపోయినవి, ఇంతకు మించిన యానంద మేది కలదు?

విశే:– ఇట నీ శ్లోకము ప్రస్తావోచితము:–

శ్లో. దుర్లభో మానుషో దేహో దేహినాం క్షణభంగురః,
తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠప్రియదర్శనమ్.

ఎనుబదినాలుగు లక్షల జీవరాసులలో మానవజన్మ లభించుట దుర్లభము. అది లభించియు విష్ణుభక్తుడయిన వాని జన్మమే జన్మము. విష్ణుప్రీతికి

9. ఎన్దాయ్‌తణ్ తిరువేఙ్గడత్తుళ్ నిన్ఱాయ్ ఇలఙ్గైశెత్తాయ్, మరామరమ్
పైన్దాళేళుzరువ వొరువాళి కోత్తవిల్లా,
కొన్దార్ తణ్ణన్దుళాzయినా యము తేఉన్నై యెన్నుళ్ళే కుళైzత్త, వెమ్
మైన్దా, వానేఱేయిని యెఙ్గు పోకిన్ఱతే.

టీక:– ఎన్దాయ్= స్వామీ! తణ్= చల్లని; తిరువేఙ్గడత్తుళ్= వేంకటాద్రిపై; విన్ఱాయ్= వేంచేసియున్నవాడా; ఇలఙ్గై= లంకను; శెత్తాయ్= హతమార్చిన వాడా; పై= విశాల మయిన; తాళ్= మొదలు గల; మరామరమ్+ఏఴ్= సాలవృక్షము లేడిటిని; ఉరువ= రంధ్రము పడునట్లు; ఒరు= ఒక; వాళి= బాణమును; కోత్త= ఎక్కిడిన; విల్లా= విల్లుదాల్చినవాడా. కొన్దు= గుత్తులచే; ఆర్= నిండిన; తణ్= చల్లని. అమ్= చక్కని; తుళాzయినాయ్= తులసీ మాలాధారీ! అముతే= భోగ్యభూతుడా! ఉన్నై= నిన్ను; ఎన్+ఉళ్ళే= నాలో; కుళైzత్త= ఘనీభవింపజేసిన; ఎమ్= మా; మైన్దా= పరమసుందరుడా; వానేఱే= నిత్యసూరినిర్వాహకుడా! ఇని= ఇక; ఎఙ్గు= ఎచటికి; పోకిన్ఱతు= పోబోవుచున్నావు.

వివ:– స్వామీ! నాకొఱకే నీవు తిరుమలపై వేంచేసియున్నావు. అనేక దివ్యావతారములలో నీవు కావించిన దివ్యచేష్టితములు నా యనుభవమునకు తెచ్చి నన్ను నీ దాసునిగా చేసికొని నా హృదయమం దింతవరకు స్థిరముగా నున్నావు. ఇట్టి నీ విక నన్ను వదలి యెందు పోగలవు? అట్లు పోవ నీకు శక్యమగునా?

10. పోకిన్ఱ కాలఙ్గళ్ పోయకాలఙ్గళ్ పోకుకాలఙ్గళ్, తాయి తన్నైయుయి,
రాకిన్ఱాయున్నైనానడైన్దే న్విడువేనో,
పాకిన్ఱ తొల్‌పుకళ్zమూవులకుక్కుమ్ నాతనే పరమా, తణ్వేఙ్గడ
మేకిన్ఱాయ్ తణ్దుళాzయ్ విరైనాఱు కణ్ణియనే.

టీక:– పోకిన్ఱకాలఙ్గళ్= వర్తమానకాలమునను; పోయకాలఙ్గళ్= భూతకాలమును; పోకుకాలఙ్గళ్= భవిష్యత్కాలమునను; తాయ్= తల్లిగా; తన్నై= త్రండిగా; ఉయిర్= ఆత్మగా; ఆయ్= అయి; నిన్ఱాయ్= (నాలోనున్న) స్వామీ! పాకిన్ఱ= వ్యాపించియున్న; తొల్= అనాదియైన; పుకళ్z= కీర్తిగల; మూ+ఉలకుక్కుమ్= మూడు లోకములకును; నాతనే= నాథుడా; పరమా= పరమపురుషా; తణ్= చల్లని; తుళzయ్= తులసియొక్క; విరై= పరిమళము; నాఱు= వ్యాపించుచున్న; కణ్ణియనే= మాలికగల శ్రియఃపతీ! ఉన్నై= నిన్ను; అడైన్దేన్= పొందినవాడనైన; నాన్= విడువేనో= విడచెదనా?

వివ:–త్రికాలములందును నాకు సర్వవిధరక్షకుడవై తిరుమలపై నిపుడు వెలసియున్న సర్వలోకేశ్వరా! ని న్నాశ్రయించి నీ గుణామృత పానమత్తుడనైన నేను నిన్ను వదలి యెట్లుందును?

విశే:–ఇట నీ యాంధ్రమహాభగవత పద్యరత్నము ప్రకరణోచితము గదా!

సీ. మందారమకరంద మాధుర్యమునఁ దేలు
మధుపంబు వోవునే మదనములకు?
నిర్మలమందాకినీ వీచికలఁదోగు
రాయంచ చనునె తరంగిణులకు?
లలితరసాలపల్లవఖాదియై చొక్కు
కోయిల చేరునే కుటజములకు?
పూర్ణేందుచంద్రికా స్ఫురితచకోరకం
బరుగునే సాంద్రనీహారములకు?

నంబుజోదర దివ్యపాదారవింద
చింతనామృతపానవిశేషమత్త
చిత్త మే రీతి నితరంబు చేరనేర్చు?
వినుతగుణశీల! మాటలు వేయు నేల?

భగవంతునితో భక్తునకుగల సంబంధములను తెలుపు శ్లోకమిది:–

శ్లో. పితా చ రక్షకః శేషీ భర్తా జ్ఞేయో రమాపతిః,
స్వామ్యాధారో మమాత్మా చ భోక్తా చాద్యమనూదితః.

సర్వేశ్వరుడు మనకు పిత, రక్షకుడు, శేషి, భర్త స్వామి. ఆధారభూతుడు, భోక్త.

***11. కణ్ణి త్తణ్ణన్తుళాzయ్ ముడిక్కమల త్తడమ్పెరుమ్,**
కణ్ణనై, ప్పుకళ్zనణ్ణి త్తెన్కురుకూర్ చ్చడకోపన్ మాఱన్శొన్న,
ఎణ్ణిఱ్చోర్విలన్దాతి యాయిరత్తు ళ్ళివైయుమోర్ పత్తిశైయొడుమ్.
పణ్ణిఱ్పాడవల్లారవర్ కేశవన్ తమరే,

టీక:– కణ్ణి= మాలగా కట్టిన; తణ్= చల్లని; అమ్= అందమగు; తుళాzయ్= తులసీమాలాలంకృత మగు; ముడి= కిరీటమును; కమలమ్+తడమ్= కమలమువలె విశాలమై; పెరుమ్= దీర్ఘమైన; కణ్ణనై= నేత్రములును గల సర్వేశ్వరుని; పుకళ్z= గుణములను; వణ్ణి= అనుభవించి; తెన్= ఇంపైన; కురుకూర్= కురుకాపురాధిపతి యగు; మాఱన్= శత్రువులను నిరసించు; శడకోపన్= నమ్మాళ్వారులు; ఎణ్ణిల్= (భగవంతుని) అభిప్రాయమున; శోర్వు+ఇల్= (ఒకటి గూడ) తగ్గక; అన్దాతి= అంతాదిరూపమగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఓర్= సాటిలేని; ఇవైపత్తుమ్= ఈ దశకమును; ఇశైయొడుమ్= స్వరముతో (గూడిన), పణ్ణిల్= గానముతో; పాడవల్లార్+అవర్= పాడగలవారు; కేశవన్తమర్= సర్వేశ్వరున కాత్మీయు లగుదురు.

వివ:– సర్వేశ్వరుని స్వరూపగుణ విభూత్యాదులను నమ్మాళ్వారులు యథావస్థితముగా ననుభవించి, ఆ యనుభవామృతము నీ గీతామృతరూపముగ తమ శ్రీముఖ కమలమునుండి వినిస్సృతము చేసినది గదా యీ తిరువాయిమొzళి. దీనిని స్వరయుక్తముగా గానము చేయగలుగువారు సాక్షాత్తుగా ఆ శ్రియఃపతికే అత్యంతప్రీతి పాత్రులగుదురనుటలో సందియమేల?

విశే:– శ్రీమద్రామాయణమును రాగతాళలయాన్వితముగా స్వరభావ యుక్తముగా శ్రీరామచంద్రుని రాజసభలో గానము చేసినపుడు ఆ రస్యతకు ఆ

కొలువున నున్న భూపాలురు దాల్చిన యలంకారము లందలి మణులే కరగి నీరుగారినవట. ఆ భావముగల యీ పద్యము ఇట మననీయము.

చం. కొలువున నున్న రాజవరకోటుల దివ్యమణీవిభూషణా
వళులు కరంగి నీరయి ప్రవాహగతిం బ్రవహించె నన్నచో
సలలిత జానకీతనయ చారుసుధారస సారగాన భం
గులకుఁగఱంగు టెంత యతికోమలసభ్యజనాంతరంగముల్.

మరి సాక్షాత్తుగా ప్రపన్నజనకూటస్థ లగు నమ్మాళ్వారులు చేతనోజ్జీవనార్థమై నిర్హేతుక కృపతో ననుగ్రహించిన యీ దివ్యప్రబంధమును స్వరరాగతాళయుక్తముగా గానము చేసిన నెట్టి మహాఫలమిచ్చునో వేరుగ వివరింపనక్కరలేదు గదా!

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

కేశవన్తమర్

అవ: ఆళ్వారులిందు తనతో పాటు తనవారి నందరి నుద్ధరించి నందుకు కృతజ్ఞతాపూర్వకముగ సర్వేశ్వరుని ద్వాదశనామముల ననుసంధించుచున్నారు:-

***1. కేశవన్తమర్కీళ్zమే లెమ రేళెzళుzపిఱప్పుమ్,**
మాశతి రితు పెత్తునమ్ముడై వాళ్వుzవాయ్క్కిన్ఱవా
ఈశ నెన్క రుమాణిక్కమెన్ శెజ్కోలక్కణ్ణన్ విణ్ణోర్
నాయకన్ ఎమ్బిరానెమ్మాన్నారాయణనాలే.

టీక:- ఈశన్= సర్వేశ్వరుడై; ఎన్= నాకు (ప్రత్యక్షమైన) కరుమాణిక్కమ్= నీలమాణిక్యమును బోలినవాడై; ఎన్= (నన్ను) వశపరచుకొన్న; శెమ్= ఎర్రని; కోలమ్= అందమైన; కణ్ణన్= నేత్రములు గలిగి; విణ్ణోర్= నిత్యసూరులకు; నాయకన్= నాయకుడై; ఎమ్+పిరాన్= నాకుపకారియై; ఎమ్మాన్= నా స్వామి యగు; నారాయణనాలే= శ్రీమన్నారయణునిచే; కీళ్z= క్రిందయు; మేల్= మీదయు; (ఉన్న) ఏళ్z+ఎళుzపిఱప్పుమ్= ఏడేడు (పదునాల్గుపురుషాంతరములుగా) ఎమర్= నాతోచేరినవారు; కేశవన్తమర్= శ్రియఃపతికిభక్తులు (అయిరి) ఇతు= ఈ; మా= గొప్ప; శతిర్= అతిశయమును; పెత్తు= పొంది; నమ్ముడై= మనయొక్క; వాళ్వుz= (శ్రీవైష్ణవ) శ్రీ; వాయ్క్కిన్న= వృద్ధి యగుపద్ధతి; ఆ= ఆశ్చర్యము (గదా)

వివ:- నాకు సేవ సాయించిన స్వామి నీలమణివర్ణుడు. తన సుందర లోచనములతో నన్ను వశపరచుకొన్నాడు. నిత్యసూరి పరిషన్ని షేవ్యమాను డగు నా స్వామివలన నాకు సంబంధించిన ఏడేడు పదునాల్గు పురుషాంతరముల వారును స్వామివారి నిర్హేతుక కటాక్షముచే శ్రియఃపతికి భక్తులై నారు. నా సంబంధులను గూడ తరింపజేసిన యీ శ్రీవైష్ణవసంపదయొక్క మహత్తును నేనెట్లు వాకొనగలను?

2. నారణన్ మొళుz వేళుzలకుక్కుమ్నాతన్ వేతమయన్
కారణమ్ కిరిశై కరుమ మివై ముతల్వనెన్నై,
శీరణ జ్గమరర్ పిఱర్ పలరుమ్ తొళుz తేత్తనిన్ఱు
వారణతైమరు ప్పొశిత్త పిరా నెన్మాతవనే.

టీక:- నారణన్= నారాయణుడై; ముళుz= మొత్తము ఏళుz+ఉలకుక్కుమ్= ఏడు లోకములకును; నాతన్= స్వామియై; వేతమయన్= వేదప్రతిపాద్యుడై; కారణమ్= (క్రియలకు) సాధనములును; (నెయ్యి మొదలగునవి) కిరిశై= క్రియలు; (యాగాదులు) కరుమమ్= (క్రియల) ఫలములు; (స్వర్గాదులు); ఇవై= వీనికి; ముతల్వన్= కారణభూతుడును; శీర్= దివ్యగుణములు గల; అణజ్గు= ప్రకృతిసంబంధవర్జితులగు; అమరర్= నిత్యసూరులను; పిఱర్= పరులు (ఋషులు) మొదలగు; పలరుమ్= అందరును; తొళుz= ఆశ్రయించి; ఏత్త= స్తుతించునట్లు; నిన్ఱు= ఉండి; వారణతై= (కువలయాపీడ) గజము యొక్క; మరుప్పు= దంతమును; ఒశిత్త= విఱిచిన; పిరాన్= ఉపకారియగు; మాతవన్= లక్ష్మీపతి; ఎన్నై= నా ప్రభువుసుడీ!

వివ:- సకలలోకరక్షకుడై, యాగాదులకు కారకుడై స్వర్గాది సమస్త పురుషార్థప్రదుడై; సర్వపదార్థ నిర్వాహకుడై; శ్రీకృష్ణుడై కువలయాపీడమును సంహరించినవాడై. సకలవేద ప్రతిపాద్యుడై శ్రియఃపతి యైన శ్రీమన్నారాయణుడే నా స్వామీ!

3. మాతవ నెన్ఱతే కొణ్డెన్నైయినియిప్పా ఱ్పట్టతు,
యాతవజ్గళుమ్ శేర్కొడే నెన్ఱెన్నుళ్ పుకున్దిరున్దు,
తీతవమ్ కెడుక్కుమముతమ్ శెన్తామరై క్కణ్ కున్ఱమ్
కోతవమిలెన్ కన్నఱ్కట్టి యెమ్మానెన్ కోవిన్దనే.

టీక:- ఎన్= నాకొరకై; కోవిన్దన్= గోవిందుడై; (కృష్ణుడై యవతరించి); ఎమ్మాన్= నాకు స్వామియైనవాడు; మాతవన్+ఎన్నతే= మాధవుడు అన్న నా పలుకునే;

కొణ్డు= పరిగ్రహించి; ఎన్నై= నన్ను; ఇని= ఇకమీద; ఇ+పార్పట్టతు= రాబోవుకాలమంతయును; అవఙ్గళ్= దోషములు; యాతు= దేనితోను; శేర్కొడేన్= చేరనీయను;ఎన్ఱు= అని తలచి; ఎన్నుళ్= నాలో; పుకున్దు= ప్రవేశించి; ఇరున్దు= ఉండి; తీతు= బుద్ధి పూర్వకకృతపాపములును; అవమ్= స్వయముగా వచ్చిన పాపములును; కెడుక్కుమ్= పోగొట్టునట్టి; అముతమ్= భోగ్యుడను; శెమ్= ఎఱ్ఱని; తామరై= పద్మములవంటి; కణ్= నేత్రములను గల్గి; కున్ఱమ్= పర్వతపరిమాణ దివ్యదేహుడగు శ్రియఃపతి; కోతుమ్= బుద్ధిపూర్వకదోషమును; అవమ్= అబుద్ధి పూర్వకదోషమును; ఇల్= లేనివాడై; ఎన్= నాకు; కన్నల్ కట్టి= కలకండ (వలె భోగ్యమై యున్నాడు.)

వివ:– కృష్ణావతార మెత్తి గోవిందుడై మాధవుడను బిరుదు నావల్లనే పొందినవాడు నా స్వామి. ఇకమీద పాపములను నా దరికి రానీయను. ఈ లక్ష్మీపతి బుద్ధిపూర్వకముగను అబుద్ధిపూర్వకముగను నేను చేసిన పాపము లన్నిటిని రూపుమాపి నాకెట్టి దుఃఖమును కలుగకుండ కాపాడుచుండును.

విశే:– లక్ష్మీపతియే నా స్వామి యనుటలో నొక స్వారస్యమున్నది. బిడ్డ తప్పుచేసినను తండ్రికి నచ్చజెప్పి తల్లి బిడ్డను తండ్రిచే రక్షింపజేయునట్లే సర్వలోకమాతయగు లక్ష్మీదేవి చేతనలు అపరాధములు చేసినను తన పతికి నచ్చజెప్పి వారికి హితమే చేయించును. శ్రీగుణరత్న కోశములోని యీ పద్య మీ భావమును హృద్యముగవ్యక్తము చేయును:–

శ్లో. మాతర్లక్ష్మి! యథైవ మైథిలజనస్తేనాధ్వనా తే వయం
త్వద్దాస్యైకరసాభిమానసుభగై ర్భావై రిహాముత్ర చ;
జామాతా దయితస్తవేతి భవతీసంబంధదృష్ట్యా హరిమ్
పశ్యేమ ప్రతియామ యామ చ పరీవారాన్ ప్రహృష్యేమ చ

తల్లీ, లక్ష్మీ! మిథిలానగర జనులవలె మేముకూడ నీకు హితులమే కాననే నీ కైంకర్యముపై మా కాసక్తి మెండు. కనుకనే నీ భర్త శ్రీరంగనాథుని మా

యల్లునిగా భావించి యుభయ విభూతులందును ఆతనినే సేవించి శరణు జొచ్చెదము. మీ యుభయుల కైంకర్యము చేసి మిగుల నానందించెదము.

4. కోవిన్దన్ కుడక్కూత్తన్ కోవల నెన్ఱెన్ఱే కునిత్తు
త్తేవుమ్ తన్నైయుమ్ పాడియాడ త్తిరుత్తి, యెన్నై క్కొణ్డెన్
పావన్దన్నై యుమ్ పాఱక్కైత్తెమ రేళెzఱుz పిఱప్పుమ్
మేవుమ్ తన్మైయమాక్కినాన్ వల్ల నెమ్బిరా న్విట్టువే.

టీక:– వల్లన్= (సర్వ) సమర్థుడును; విట్టు= (విష్ణు) సర్వవ్యాపకుడును; ఎమ్+పిరాన్= నా స్వామియునైన మాధవుడు; కోవిన్దన్= ఆవుల గాపాడువాడు; కుడమ్+కూత్తన్= కుంభనృత్య నిపుణుడు; కోవలన్= గోపాలుడు (గొల్లవాడు) ఎన్ఱు+ఎన్ఱే= అని (ఈ తిరునామములను) పలికి; కునిత్తు= నృత్యముచేసి; తేవుమ్= పరత్వమును; తన్నైయుమ్= సౌలభ్యమును; పాడి= పాడి; ఆడ= నృత్యము చేయునట్లు; తిరుత్తి= తీర్చి (దిద్ది); ఎన్నై= నన్ను; కొణ్డు= అంగీకరించి; ఎన్= నా; పావమ్తన్నైయుమ్= పాపములను; పాఱ= తుండుతుండుగా; కైత్తు= ఛేదించి; ఎమర్= నావారు; ఏళ్zఱ+ఏళుzపిఱప్పుమ్= ఏడేడుతరములవరకును; మేవుమ్= తనను పొందునట్టి; తన్మైయమ్= స్వభావముగలవా రగునట్లు; అక్కినాన్= చేసినాడు.

వివ:– గోవిందుడైన యా సర్వేశ్వరుడు తన పరత్వ సౌలభ్యాది సమస్త గుణములను నేను కీర్తించునట్లు న న్నుగ్రహించి నా పాపములు పోరార్చెను. అంతేగాదు–నా శరీరబంధువులు గూడ తన్నే యాశ్రయించి తరించిన ట్లనుగ్రహించెను

5. విట్టిలఙ్గు శెఞ్శోతితామరై పాతమ్ కైకళ్కణ్కళ్
విట్టిలఙ్గుకరుఇళ్ళుదర్ మలై యేతిరువుడమ్బు,
విట్టిలఙ్గుమతియమ్ శీర్శఙ్గుశక్కరమ్పరుతి
విట్టిలఙ్గుముడియమ్మాన్ మతుశూతనన్ తనక్కే.

టీక:– విట్టు= (అంతట) వ్యాపించి; ఇలఙ్గు= ప్రకాశించునట్టి; ముడి= కిరీటము గల; అమ్మాన్= స్వామియగు; మతుశూత నన్ తనక్కు= మధుసూదనునకు;

పాతమ్= శ్రీచరణములును; కైకళ్= శ్రీహస్తములును; కణ్కళ్= నేత్రములును; విట్టు= వికసించి ఇలఙ్గు= ప్రకాశించుచున్న; తామరై= పద్మములవలెనున్నవి; తిరు+ఉదమ్బు= దివ్యదేహము; విట్టు= వ్యాపించి; ఇలఙ్గు= ప్రకాశించుచున్న; కరుమ్= నల్లని; శుడర్= కాంతిగల; మలైయే= పర్వతము వలె నున్నది. శీర్= అందమైన; శఙ్గు= శ్రీపాంచజన్యము; విట్టు= వ్యాపించి. ఇలఙ్గు= ప్రకాశించుచున్న; మతియమ్= చంద్రునిబోలి యున్నది. శక్కరమ్= శ్రీసుదర్శనము; పరుతి= (ధగధగమను) సూర్యునివలె (నున్నది).

వివ:– నా ప్రభువు మధుసూదనుడు విచ్చిన పద్మములవంటి దివ్యావయవములు గలిగి నీలపర్వతమువంటి దివ్యదేహముతో నొప్పారుచున్నాడు. చంద్రసూర్యులవలె ప్రకాశించు శంఖచక్రములతో; తేజోమయ దివ్యభూషణధారియై నా హృదయమున ప్రవేశించి యుచటనే కుదురుకొనియున్నాడు. ఆహా; ఏమి నా భాగ్యము. ఇట్టి స్వామి కనిపించినందున కదా నేటికి నా జన్మ తరించినది!

విశే:– ఇప్పట్టున ఆండాళ్ తల్లి వర్ణించిన పాంచజన్యమును గూడ సేవించుకొనుట మన విధి గదా!

పా. శెఙ్గమల నాణ్ మలర్ మేల్ తేనుకురు మన్నమ్పోల్
శెఙ్గట్కరుమేని వాసుతేవనుడైయ,
అఙ్గైత్తల మేరి యన్న వశమ్ శెయ్యుమ్
శఙ్గరైయా వున్శెల్వమ్ శాల వళzకియతే.

(నాయ్చ్చియార్ తిరుమొళి)

అపుడే వికసించిన కమలముపై కూర్చొని మధువు త్రావు రాజహంసను తలపించున్నట్లున్నావు నీవు. నీలమణిని బోలిన యా పద్మాక్షుని కరతలమున శయనించు నో శంఖరాజమా, నీ విభవము లోకోత్తరము గదా !

6. మతశూతనై యన్ఱిమత్తిలే నెన్ఱెత్తాలుమ్ కరుమ మిన్ఱి,
తుతిశూళ్zన్ద పాడల్కళ్ పాడియాడ నిన్ఱూళిzయూళిz తొఱుమ్,
ఎతిర్శూళzల్పు క్కెనై త్తోర్పిఱప్పుమెనక్కే యరుళ్కళ్ శెయ్య
విది శూళ్zన్దతా లెనక్కేలమ్మాన్ తిరివిక్కిరమనైయే.

టీక:– మతుశూతనై+అన్ఱి= మధుసూదనుని తప్ప; మత్తు= మరొక దైవమును; ఇలేన్= ఆశ్రయించినవాడను కాను; ఎన్ఱు= అని తలచి; ఎత్తాలుమ్= తక్కిన యేపురుషార్థముచేతను; కరుమమ్= కర్మము (ప్రయోజనము) ఇన్ఱి= లేక; తుతి= స్తుతిచే; శూళ్zన్ద= వ్యాపించియున్న; పాడుల్కళ్= పాటలను (పాశురము) పాడి= గానముచేసి; ఆడ= ఆడినట్లు; ఊళిzఊళిzతొఱుమ్= ప్రతి కల్పమునను; అనైత్తు= అనేకములై; ఓర్= అద్వితీయము లైన; విఱప్పుమ్= జన్మలందును; ఎతిర్= ఎదురుగా; శూళzల్పుక్కు= తిరిగివచ్చి; ఎనక్కే= నాకొరకే; అరుళ్కళ్= ఉపకారములను; శెయ్య= చేయునటుల; తిరివిక్కిరమనై= త్రివిక్రముని; విది= భగవత్కృప; శూళ్zన్దతాల్= (నన్ను) చుట్టుకొన్నది.

వివ:– మధుసూదనునే పరమప్రాప్యునిగా విశ్వసించి యితరసంగములు వీడి తన గుణానుభవము చేయునటుల నన్ను తీర్చిదిద్దుటకే యా సర్వేశ్వరుడు పాటుపడుచుండును. కాననే నేను కాపాడుటకై యనేక ప్రయత్నములు చేసెను. నిర్హేతుక భగవత్కృపచే త్రివిక్రము డొక్కడే నాకు ప్రాప్యుడని నా కిప్పటికి జ్ఞానము కలిగినది.

7. తిరివిక్కిరమన్ శెన్దామరైక్క ణెమ్మా నెన్శెఙ్గనివాయ్
ఉరువి ఱ్పొలిన్దవెళ్ళై ప్పళిఙ్గు నిఱత్తన నెన్ఱెన్ఱు ఉళ్ళి,
ప్పరవి ప్పణిన్దు పల్లూళిzనిన్ పాతపఙ్గయమే,
మరువిత్తోళుz మ్మనమే తన్దాయ్ వల్లైకా ణెన్వామననే.

టీక:– తిరివిక్కిమన్= త్రివిక్రముడు; శెమ్= ఎఱ్ఱని; తామరై+కణ్= తామరలవంటి కన్నులతో; ఎమ్మన్= నన్ను వశపరచుకొన్న స్వామి ! శెమ్= ఎఱ్ఱని;

కవి= పండువలెనున్న; వాయ్= అధరముయొక్క; ఉరువిల్= రూపమాధురిలో; పొలిన్ద= సమృద్ధమై (చేరియున్న); వెళ్ళై= స్వచ్ఛములైన; పళిఙ్గు= స్ఫటికమువంటి (దంతములయొక్క); నిఱత్తనన్= సౌందర్యముగలవాడు; ఎన్ఱు+ఎన్ఱు= అని పలికి; ఉళ్ళి= ధ్యానించి; పరవి= స్తుతించి; పణిన్దు= నమస్కరించి; పల్= వివిధము లగు; ఊళిz+ఊళిz= యుగములందును; నిన్= నీ; పాతపఙ్గయమే= శ్రీపాదపద్మములనే; మరువి= అమరికతో; తొళుzమ్= ఆశ్రయించున దగు; మనమే= మనస్సునే; తన్దాయ్= అనుగ్రహించినావు గదా; ఎన్+వామననే= నా వామనుడా: వల్లైకాణ్= (నీవు) సమర్థుడవు.

వివ:– త్రివిక్రముడు నన్ను వశపరచుకొన్న స్వామి. తీర్చిదిద్దినట్లున్న తెల్లని పలువరుసతో ఆయన ముఖము సుప్రసన్నముగా నుండును. ఓ వామనమూర్తీ! యుగయుగములందును నీ పాదపద్మ కైంకర్యశ్రీపై నా మనస్సు సదా లగ్నము చేయుచుండుటకు తగిన యాసక్తిని గూడ నీవే నాకు కల్పించినావు గదా!

8. వామననెన్ మరతకవణ్ణన్ తామరైక్కణ్ణినన్,
కామనై ప్పయన్దాయ్, ఎన్ఱెన్ఱున్ కళzల్ పాడియేపణిన్దు,
తూమన త్తననాయ్ ప్పిఱవి త్తుళzతి నీఙ్గ ఎన్నై
త్తీమన జ్కెడుత్తా యునక్కెన్ శెయ్‌కే నెన్ శిరీతరనే.

టీక:– వామనన్= ఓ వామనా; ఎన్= నాకు సులభుడైన; మరతక వణ్ణన్= మరకతరత్నమువంటి కాంతితో శోభిల్లువాడా! తామరై+కణ్ణినన్= పద్మనేత్రుడా! కామనై= కాముని (మదనుని) పయన్దాయ్= పుట్టించినవాడా; ఎన్ఱు+ఎన్ఱు= అని వేరువేరుగా పలికి; ఉన్= నీ; కళz= శ్రీచరణములను; పాడి= కీర్తించి; పణిన్ఱు= నమస్కరించి; తూ= పరిశుద్ధమైన; మనత్తననాయ్= మనస్సుగల వాడనై; పిఱవి= జన్మతో నేర్పడు; తుళzతి= దుఃఖములు; నీఙ్గ= పోవునట్లు; ఎన్నై= నా; తీమనమ్= చెడుమనస్సును; కెడుత్తాయ్= చెడగొట్టిన; ఎన్= నా; శిరీతనే= శ్రీధరుడా; ఉనక్కు= నీకు; ఎన్= ఏమి (ఉపకారము) శెయ్‌కేన్= చేసెదను?

వివ:– వామనుడు, కమలనేత్రుడు, మన్మథమన్మథుడు మొదలగు నీ దివ్య నామముల ననుసంధింప వీలగునట్లుగా శత్రువులైన నా మనోదోషములను పోగొట్టిన శ్రీధరుడా! ఇందుకు నీకు నేనేమి ప్రత్యుపకారము చేయగలను?

9. శిరీతరన్ శెయ్యతామరైక్కణ్ణ నెన్ఱెన్ఱి రాప్పకల్ వాయ్
వెరీఇ, అలమర్న్దు కణ్‌కళ్ నీర్‌మల్‌కి వెవ్వుయిర్ త్తుయిర్త్తు
మరీఇ య తీవినై మాళ విన్బమ్ వళర వైకల్ వైకల్
ఇరీఇ, ఇన్నై యెన్ను ళై వైత్తనై యెన్నిరుడీ కేశనే.

టీక:– ఎన్+ఇరుడీకేశనే= ఓ నా హృషీకేశుడా; శిరీతరన్= శ్రీధరుడు; శెయ్యతామరై+కణ్ణన్= ఎర్రదామరలవంటి నేత్రసౌందర్యము గలవాడు; ఎన్ఱు+ఎన్ఱు= అని యని; ఇరా+పకల్= రేబవళ్ళు; వాయ్‌వెరీఇ= ప్రలాపముచేసి; అలమర్న్దు= ఇటునటు తిరిగి; కణ్‌కళ్= కండ్లనుండి; నీర్= బాష్పమును; మల్‌కి= కార్చి; వె+ఉయిర్‌తు+ఉయిర్త్తు= పెద్దనిట్టూర్పు వదలి; మరీఇయ= ఇట్లు అమరియున్న; తీవినై= దుఃఖములు; మాళ= పోవునట్లును; ఇన్బమ్= సుఖము; వళర= వృద్ధిపొందునట్లును; వైకల్‌వైకల్= సర్వకాలమందును; ఎన్నుళ్= నాలో; ఉన్నై= నిన్ను; ఇరీఇ= స్థాపించి; వైత్తనై= ఉంచితివి సుమా!

వివ:– ఓ హృషీకేశా! ఇంతకాలము నీ విరహముచే ననుభవించిన సకల దుఃఖములను పోగొట్టి మహాసుఖము ననుభవించునట్లిపుడు నా మదిలో వేంచేసియున్న నీకు నే నేమి ప్రత్యుపకృతి చేయగలను?

విశే:– స్వామి కమలనేత్రసుందరుడు అనుచోట నీ శ్లోకము సరిపడును:–

శ్లో. తథాఽ పరాహ్ణే ప్రవికాసి పంకజం
వక్షఃస్థలేన శ్రియముద్వహన్ హరిః;
విస్తారి పద్మాయతపత్రలోచనో
మమాస్తు మాంగల్యవివృద్ధయే హరిః.

లక్ష్మీదేవిని వక్షఃస్థలమున దాల్చిన శ్రీహరి విస్తారితపద్మముల వలె విశాల లోచనములు గలవాడు. అట్టి యా హరి నా మాంగల్యవృద్ధిని గల్గించునుగాక!

10. ఇరుడీకేశ నెమ్బిరా నిలజ్జైయరక్కర్ కులమ్,
మురుడు తీర్ త్తపిరానెమ్మా నమరర్ పెమ్మా నెన్నెన్ఱు,
తెరుడి యాకిల్ నెఞ్జే వణఙ్గు తిణ్ణ మఱి యఱిన్దు,
మరుడియేలుమ్ విడేల్ కణ్డాయ్ నమ్బి పఱ్పనాపనై యే.

టీక:– నెఞ్జే= ఓ మనసా; తెరుడి= (నీవు) జ్ఞానము కల దానవు; ఆకిల్= అయినచో; ఇరుడీకేశన్= హృషీకేశుడు (ఇంద్రియముల కధినాథుడు); ఎమ్+పిరాన్= నా కుపకారకుడు; ఇలజ్జై= లంకలోని; అరక్కర్కులమ్= రాక్షసకులములోని; మురుడు= క్రూరుడైన రావణుని; తీర్త= వధించిన; పిరాన్= సర్వలోకోపకారకుడు; ఎమ్మాన్= నా స్వామి; అమరర్ పెరుమాన్= నిత్యసూరులకు నాథుడు; ఎన్ఱు+ఎన్ఱు= అని పలుమార్లు పలికి; వణఙ్గు= (ఆ స్వామినే) ఆశ్రయింపుము; తిణ్ణమ్= దృఢముగా; అఱి= తెలిసికొనుము; అఱిన్దు= తెలిసికొని; మురుడియేలుమ్= భ్రమపడి కూడ; నమ్బి= ఉపకారి యగు; పఱ్పనాపనైయే= (ఆ) పద్మనాభునే; విడేల్= విడువకుము.

వివ:– ఓ మనసా! హృషీకేశుడు, రావణాంతకుడు మొదలగు వాని నామములను చక్కగా నెరిగి అవి యుచ్చరించు యోగ్యత నాకు లేదు అని భ్రమపడక ఆ పద్మనాభునే పట్టిన పట్టువీడక ఆశ్రయింపుము.

11. పఱ్పనాప నుయర్వఱ వుయరుమ్ పెరున్దిఱలోన్
ఎఱ్పరనెన్నై యాక్కిక్కొణ్డెనక్కే తన్నైత్తన్ద
కఱ్పకమ్ ఎన్నుముతమ్ కార్ ముకిల్ పోలుమ్ వేఙ్గడనల్
వెఱ్పన్, విశుమ్బోర్ పిరా నెన్నై తామోతరనే.

టీక:– పఱ్పనాపన్= నాభియందు పద్మముగలవాడును; ఉయర్వు= (తనకంటె ఇతర వస్తువులకు) అతిశయము; అఱ= లేకుండునట్లు; ఉయరుమ్= వృద్ధినందుచున్న; పెరుమ్= గొప్ప; తిఱలోన్= బలవంతుడును; ఎన్+పఱన్= నాయందాసక్తి గలవాడును; ఎనక్కే= నాకే; తన్నై= తనను; తన్ద= ఇచ్చిన; కఱ్పకమ్= కల్పవృక్షమువంటివాడును; కార్= వర్షాకామందలి; ముకిల్ పోలుమ్= మొయిలు (మేఘము) వంటివాడును; వేఙ్గడమ్= వేంకటాద్రి యను; నల్= విలక్షణ మగు; వెఱ్పన్= తిరుమలపై వేంచేసినవాడును; అగు; విశుమ్బోర్= పరమపదనివాసులకు; పిరాన్= స్వామి యైన; తామోతరన్= దామోదరుడే; ఎన్దై= నా స్వామి!

వివ:– పరమభోగ్యుడై ఆశ్రితావనదీక్షాదక్షు డగు శ్రియఃపతి వేంకటాద్రిపై నిత్యసూరిసహితుడై వేంచేసియుండి నన్ను లోగొన్నాడు. అంతేగాదు! తన సర్వవిధకైంకర్యములను నా కనుగ్రహించి నాపై మిక్కిలి వ్యామోహముతో నున్నాడు.

12. తామోతరనై త్తనిముతల్వనై ఞాల ముణ్డవనై,
మోతర మఱియ వొరువర్ క్కెన్నేతొళుz మవర్కళ్,
తామోతర నురువాకియ శివఱ్కుమ్ తిశైముకఱ్కుమ్,
ఆమోతర మఱియ వమ్మానై యెన్నాళిzవణ్ణనైయే.

టీక:– తనిముతల్వనై= అద్వితీయకారణమై; ఞాలమ్= భూమిని; ఉణ్డవనై= భుజించిన; తామోతరనై= దామోదరువి; తరమ్= ప్రభావమును; అఱియ= ఎరుగుటకు; ఒరువర్క్కు= ఒక్కరికైన; ఆమో= (సాధ్యము) అగునా? ఎన్ఱు= అని (నిశ్చయించి) తొళుzమ్+అవర్కళ్= ఆశ్రయించువారై; తామోతరన్= దామోదరునకు; ఉరువు+ఆకియ= శరీరముగా నున్నట్టి; శివఱ్కుమ్= శివునకును; తిశైముకఱ్కుమ్= చతుర్దిక్కులందు ముఖముగల (బ్రహ్మకును) ఎన్= నాకును (సేవసాయించిన) ఆళిzవణ్ణన్= సముద్ర (నీల) వర్ణము గల; ఎన్+అమ్మానై= నా స్వామియొక్క; తరమ్= మహిమను; అఱియ+ఆమో= తెలిసికొన సాధ్యమా?

వివ:– జగత్తును సృష్టించుటతోపాటు సంహారము గూడ చేయగల అద్వితీయకారణుడైన దామోదరుని మహిమను తెలిసికొనుట యెవ్వరికి సాధ్యము? చివరకు ఆ బ్రహ్మరుద్రులు గూడ నా స్వామి మహిమ నెరుగజాలరుగదా !

విశే:– దామోదరుడన ప్రశస్తమైన పుష్పదామములు రొమ్మున దాల్చిన స్వామి యని సామాన్యార్థము. కాని తల్లిచేత దామము (త్రాటి)తో గట్టబడిన ఉదరము గలవాడని వ్యంగ్యార్థము. ఈ రెండవ యర్థమును కణ్ణినుణ్ శిరుత్తామ్బు అను దివ్యప్రబంధమున మధురకవి ఆళ్వారులు దివ్యసుందరముగ విశదీకరించినారు.

శ్లో॥ "దామ్నా చైవోదరం బద్ధ్వా ప్రత్యబధ్నాదులూఖలే"

'త్రాటితో ఉదరమున తుంటరికృష్ణుని యశోద బంధించెను' అనుటకు పై శ్లోకము ప్రమాణము. మరొక భక్తకవిశేఖరు డీ విషయమునిట్లుమత్కరించినాడు:–

శ్లో॥ వర మిమముపదేశమాద్రియధ్వం
నిగమవనేషు నితాంతచారఖిన్నాః;
విచినుత భవనేషు వల్లవీనాం
ఉపనిషదర్థములూఖలే నిబద్ధమ్.

భగవత్తత్త్వానేషణకై వేదారణ్యములందు సంచరించి మిక్కిలి ఖేదపడి తుదకు నిరాశనే పొందిన మహర్షులారా! నాయీ మధురమగు నుపదేశము మీ రికనైన చెవినిడుట లెస్స. గోపికల యిండ్లకు మీరు వెళ్ళి వెదకినచో ఉపనిషత్తుల కర్థము (ప్రతిపాద్యము) అయిన విషయము (శ్రీకృష్ణాపరమాత్మ) తల్లిచే రోటగట్టబడినది – సులభముగా లభించును సుడీ!

13. వణ్ణమామణిచ్చోతియై యమరర్ తలైమకనై,
క్కణ్ణనై నెడుమాలైత్తెన్ కురుకూర్ చ్చడకోపన్,
పణ్ణియ తమిళ్zమాలై యాయిరత్తుళ్ళివై పన్నిరణ్డుమ్
పణ్ణిఱ్పన్నిరునామప్పాట్టణ్ణళ్ తా ళణైవిక్కుమే.

టీక:– వణ్ణమ్= (మంచి) వర్ణము (కాంతి) గల, మా= గొప్ప; మణి+చోతియై= నీలమణివంటితేజస్సుతో నొప్పారి; అమరర్= నిత్య సూరులకు;

తలమకనై= నిర్వాహకుడై; కణ్ణనై= ఆశ్రితసులభుడైన నెడుమాలై= (ఆశ్రితులయెడ) మిక్కిలి వ్యామోహవంతుని (శ్రియఃపతి) విషయముగా; తెన్= సుందరమగు; కురుకూర్= కురుకాపురీనాథుడగు; శడకోపన్= నమ్మాళ్వారులు; పణ్ణియ= చేసిన (రచించిన) తమిళ్zమాలై= తమిళమున మాలగా గ్రుచ్చిన; ఆయిర్త్తుళ్= వెయ్యిలో; పణ్ణిల్= గానముచేయదగిన; పన్నిరునామమ్+పాట్టు= (కేశవాదులగు) పండ్రెండుదివ్యనామములుగల పాశురములగు; ఇవై= ఈ; పన్నిరణ్డుమ్= పదియురెండును; అణ్ణల్= సర్వేశ్వరుని; తాళ్z= శ్రీచరణములను; అణైవిక్కుమ్= పొందించును.

వివ:– సర్వేశ్వరుని సమస్త కళ్యాణగుణములను, ఆబాల స్త్రీవృద్ధము అను సంధానము చేసికొని యుజ్జీవించునట్లుగా పరమకారుణికులగు నమ్మాళ్వారులు ద్రావిడ భాషలో మాలగా కట్టిన తిరువాయ్ మొళిzయను నీ పరాంకుశ వాక్సుధలో కేశవాది ద్వాదశనామ విషయముగా అనుగ్రహించిన యీ దశకము ననుసంధించువారు తప్పక శ్రియఃపతియొక్క శ్రీచరణరేణువులుగా తగిన భాగ్యము నందుకొనగలరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

అణైవతరవణైమేల్

అవ:– సర్వేశ్వరుని మోక్షప్రదత్వమును అనుభవించిన ఆళ్వారులు ప్రీతితో "ఓ చేతనులారా! వాని నా శ్రయించినచో మీరుగూడ జన్మజరామరణాదిదుః ఖవినిర్ముక్తులై యా స్వామిని పొందగలుగుటలో సందేహము లేదు". అట్లు చేయుడు అనుచున్నారు.

***1. అణైవ తరవణైమే ఱూమ్పావై యాకమ్**
పుణర్వతు, ఇరువరవర్ ముతలుమ్ తానే,
ఇణై వనా మెప్పొరుట్కుమ్ వీడుముతలామ్
పుణై వన్పిఱవిక్కడల్ నీన్దువార్ క్కే

టీక:– అణైవతు= (సర్వేశ్వరుడు) చేరుట; అరవు= ఆదిశేషుడను; అణై మేల్= శయ్యమీద; పుణర్వతు= కౌగిలించుకొనుట; పూ= సుందరి యగు; పావై= శ్రీమహాలక్ష్మి యొక్క; ఆకమ్= దివ్యదేహమును; అవర్= అట్టి ప్రసిద్ధులగు; ఇరువర్= (బ్రహ్మరుద్రులు) ఇరువురకును; తానే= తానే; ముతలుమ్= మొదలై యుండును; ఎ+పొరుట్కుమ్= సర్వపదార్థములకును; ముతల్+ఆమ్= కారణమగు; పిఱవి= జన్మము (సంసారము) అను; కడల్= సాగరమును; నీన్దువార్క్కు= (ఈది) దాటువారికి; పుణైవన్= తెప్పయగును

వివ:– ఆదిశేషశయానుడగు సర్వేశ్వరునకు శ్రీమహాలక్ష్మి అనపాయినిగా నుండును. బ్రహ్మరుద్రుల యుత్పత్తి కాతడే మూలము. సంసారసాగరమును దాటగోరువారి కాతడే నావ యగును. కాన నా స్వామియే సర్వులకు సమాశ్రయణీయుడు.

2. నీన్దుమ్ తుయర్ప్పిఱవి యుట్పడ మత్తెవ్వైయుమ్
నీన్దుమ్ తుయరిల్లా వీడుముతలామ్,
పూన్దణ్ పునల్పొయ్కై యానై యిడర్కడిన్ద
పూన్దణ్డుళాzయెన్ తనినాయకన్ పుణర్ప్పే.

టీక:– పూ= పూవులను; తణ్= చల్లని; పునల్= జలము గల; పొయ్కై= సరస్సునందలి; ఆనై= గజేంద్రునియొక్క; ఇడర్= దుఃఖమును; కడిన్ద= పోగొట్టినవాడై; పూ= అందమైన; తణ్= చల్లనితులసీమాల గలవాడై; ఎన్= నాకు; తని= అద్వితీయ మగు; నాయకన్= నాయకుడగు శ్రియఃపతియొక్క; పుణర్పు= సంబంధము; నీన్దు= ఈయదగిన; ఎ+ఎవై= అనేకవిధము లగు; తుయర్= దుఃఖములును; ఇల్లా= లేని; వీడు= మోక్షమునకు; ముతల్+అమ్= కారణ మగును.

వివ:– మంచిపూవులతోను చల్లని నీటితోను నిండిన కొలనులో ప్రవేశించి మొసలిబారిని బడిన గజేంద్రుని రక్షించినవాడు శీతల తులసీ మాలాంకృతు డగు నా స్వామి. అట్టి యా శ్రియఃపతి నాశ్రయించినచో మన దుఃఖము లన్నియు మొదలంట విచ్ఛిన్నమగును.

3. పుణర్క్కు మయనా మళిzక్కుమరనామ్
పుణర్ త్తతన్నున్దియో డాకత్తు మన్ని;
పుణర్ త్తతిరువాకి త్తన్మార్విన్ తాన్శేర్
పుణర్ప్పన్ పెరుమ్పుణర్ ప్పెఱ్గుమ్ పులనే.

టీక:– తన్= తనను; పుణర్త= సృజించిన; ఉన్దియోడు= నాభిలో గూడ; ఆకత్తు= తిరుమేనియందు; మన్ని= అమరియుండి; పుణర్క్కుమ్= లోకములు సృష్టించునట్టి; అయన్+ఆమ్= బ్రహ్మ కంతర్యామియై; మార్విల్= తనవక్షమున; పుణర్త్త= చేరియున్న; తిరు+ఆకి= శ్రీ (శ్రీలక్ష్మీదేవి) కలవాడై; తాన్శేర్=

తనకుచితమైన; పుణర్ప్పన్= వ్యాపారములుగల సర్వేశ్వరుని యొక్క; పెరుమ్= గొప్ప; పుణర్ప్పు= వ్యాపారములు; ఎఙ్గుమ్= అంతటను; పులన్= ప్రత్యక్షగోచరము (గనేయుండును)

వివ:– సృష్టిసంహారకర్త లగు బ్రహ్మరుద్రుల కంతర్యామియై శ్రీమహాలక్ష్మీవల్లభుడైన సర్వేశ్వరుడు కావించిన యతిమానుషచేష్ట లతి ప్రసిద్ధములు గదా! వానిని కూరత్తాళ్వారులను ప్రపన్నశిరోమణి అతి మానుషస్తవమను పేర చక్కగా నిబంధించినారు. మచ్చుకొక శ్లోకము:

శ్లో. గోవర్ధనో గిరివరో యమునానదీ సా
బృందావనం చ మధురా చ పురీ పురాణీ;
అద్యాపి హంత సులభాః కృతినాం జనానా
మేతే భవచ్చరణచారజుషః ప్రదేశాః!

అహో! ఏమి భవ్యమైన గోవర్ధనగిరి! ఆ యమునానది దివ్యత్వమెంత యుత్కృష్టము! ఆ బృందావన మెంత యుదాత్తరమణీయము! అతిపురాతనమైన యా మధురాపురీరామణీయక మెంత స్పృహణీయము. స్వామి శ్రీచరణరేణువులు సోకిన ప్రదేశములు గదా యివి! ఈ దివ్య దేశముల పుణ్యవిశేష మెట్టిదో గదా! వింత యేమన ఇంతటి కలికాలమున గూడ ఆ కృష్ణస్వామి మెట్టిన యా ప్రదేశములలో మనము గూడ సంచరింపదగిన యవకాశములు మిక్కుటముగ గలవు సుడీ!

4. పులనైన్దుమేయుమ్ పొఱి యైన్దు నీఙ్గి,
నలమన్ద మిల్లతోర్ నాడు పుకువీర్,
అన మన్దు వీయ వశురరై చ్చెత్తాన్,
పల మున్దు శీరిల్ పడిమి నోవాతే.

టీక:– పులన్= ప్రత్యక్షవిషయములు (శబ్దస్పర్శరూప రసగంధములు) ఐన్దు= ఐదింటిని, మేయుమ్= గ్రహించుచున్న; పొఱి= ఇంద్రియములు; (త్వక్; చక్షుఃశ్రోత్ర జిహ్వాఘ్రాణములు) ఐన్దు= ఐదింటికి (వశముగాక) నీఙ్గి= తొలగి; నలమ్= ఆనందమునకు; అన్దమ్= అంతము; అల్లతు= లేని; ఓర్= సాటిలేని; నాడు= పరమపదమును; పుకువీర్= ప్రవేశింపదగినవారా; అలమర్న్దు= వ్యాకులత చెంది; వీయ= నశించునట్లు; అశురరై= అసురులను; శెత్తాన్= సంహరించినవానియొక్క; మున్దు= ముందే; పలమ్= ఫలమువలె భోగ్యమైన; శీరిల్= కల్యాణగుణములందు; ఓవాతు= ఎడతెగక; పడిమిన్= ప్రవేశింపుడు.

వివ:– పంచకర్మేంద్రియములకు పంచజ్ఞానేంద్రియములకు వశ్యమైన యీ తుచ్ఛసంసారము వదలి మోక్షమునందు ఇచ్ఛగించు శ్రీవైష్ణవులారా! అసురవిధ్వంసి యగు శ్రియఃపతియొక్క మధురగుణపరంపర నెల్లప్పుడు ననుసంధింపుడు.

5. ఓవాత్తుయర్ ప్పిఱవి యుట్పడమత్తెవ్వైయుమ్,
మూవా త్తనిముతలాయ్ మూవులకుమ్ కావలోన్,
మావాకి యామైయాయ్ మీమీకి మానిడమామ్,
తేవాతితేవప్పెzరుమా నెన్తీర్ త్తనే.

టీక:– ఓవా= ఎడతెగని; తుయర్= దుఃఖములు గల; పిఱవి+ఉళ్+పడ= జన్మము మొదలగు; మత్తు= మిగిలిన; ఎ+ఎవైయుమ్= తక్కిన యన్నిటికిని; మూవా= ఆలస్యము లేని; తని ముతల్+ఆయ్= అద్వితీయ కారణుండును; మూ+ఉలకుమ్= మూడులోకములకును; కావలోన్= కావలికాయువాడు (రక్షకుడు) ను; తేవాతితేవర్= బ్రహ్మరుద్రులకు గూడ దేవతలైన నిత్యసూరులకు; పెరుమాన్= స్వామియును; ఎన్= నాకు (సంసారము ఛేదించిన); తీర్తన్= తీర్థభూతుడునగు సర్వేశ్వరుడు; మా+ఆకి= గుఱ్ఱమై (హయగ్రీవుడై); ఆమై+ఆయ్= కూర్మమై; మీన్+ఆకి= మీనమై; మానిడమ్+ఆమ్= మనుష్యుడై (అవతరించును).

వివ:– ఈ సంసారీరము యొక్క సృష్టి స్థితిలయములకు కారణమైన మాధవుడు జగదవనమునకై మత్స్య, కూర్మ, వామన, రామ, కృష్ణ, హయగ్రీవాదులగు ననేకావతారములను ధరించెను.

6. తీర్త్తనుల కళన్దశేవడిమేల్ పూన్దామమ్,
శేర్త్తి యవైయే శివన్ముడిమేల్ తాన్కణ్డు,
పార్త్తన్ తెళిన్దొళిzన్ద పైన్తుళాzయాన్ పెరుమై,
పేర్త్తుమొరువరాల్ పేశ క్కిడన్దతే.

టీక:– తీర్తన్= తీర్థభూతుడగు కృష్ణునియొక్క; ఉలకు= లోకములను; అళన్ద= కొలిచినట్టి; శే= అందమైన; అడిమేల్= శ్రీచరణములమీద; పూమ్+తామమ్= పుష్పమాలికలను; శేర్తి= చేర్చి (సమర్పించి) అవైయే= ఆ మాలికలనే; శివన్ముడిమేల్= రుద్రుని శిరస్సునందు; తాన్= తాను; కణ్డు= కని; పార్తన్= పార్థుడు (అర్జునుడు); తెళిన్దు+ఒళిzన్ద= నిశ్చయించిన; పైమ్+తుళాzయాన్= అందమైన తులసీమాల దాల్చిన మాధవుని యొక్క; పెరుమై= మహిమ; పెర్తుమ్= మరియు; ఒరువరాల్= ఒకరినే; పేశ= నిష్కర్షించు (పలుకు) నట్లు; కిడన్దతే= ఉన్నదా?

వివ:– కురుపాండవ యుద్ధమున పాశుపతాస్త్రసిద్ధికై రుద్రుని పూజను అర్జునుడు చేయ తలపెట్టెను. "ఆ పూజను నా పాదములందు చేసిన చాలు నీ కిష్టార్థ సిద్ధి లభించు" నని శ్రీకృష్ణుడు అర్జునునితో పలికెను. అట్లే చేసి ఆ రాత్రి అర్జునుడు కృష్ణుని శ్రీపాదములపై సమర్పించిన పుష్పములను స్వప్నమున శివుని శిరమున గాంచెను. అపుడు పార్థునకు శ్రీకృష్ణుడే పరతత్త్వమని నిశ్చయజ్ఞానము కల్గెను.

విశే:– ఈ ప్రకరణమున కుచిత మీ స్తోత్రరత్నశ్లోకము :–

శ్లో॥ వేదాపహారగురుపాతకదైత్యపీడా
ద్యాపద్విమోచనమహిష్ఠఫలప్రదానైః,

కోఽన్యః ప్రజా పశుపతీ పరిపాతి కస్య
పాదోదకేన స శివః స్వశిరోద్ధృతేన.

వేదములను బ్రహ్మకు జగత్సృష్టికై విష్ణువిచ్చెను. వానిని మధుకైటభులను రాక్షసు లపహరించి సముద్రమున దాగిరి. హయగ్రీవుడై విష్ణు దవతరించి వారిని చంపి వేదములు మరల బ్రహ్మ కిచ్చెను. బ్రహ్మ కపాలక్షేత్రమున తండ్రియగు బ్రహ్మతలను ద్రుంచిన శివుని మహాపాపము నుండి విముక్తుని చేసెను. అంధకాసురాది రాక్షసులవలన శివునకు గల్గిన గొప్ప యాపదలను గూడ విష్ణువే తీర్చెను.

ఇట్టి బ్రహ్మయు శివుడును నా ఇతరుల బాధలు తీర్పగలుగు వారు? వామనుడు త్రివిక్రముడై లోకములను పాదములతో చేయగా శివుడు దానిని శిరసా ధరించెను. ఇట్టి వీరు మన బాధ లెట్లు తీర్చగలరు?

7. కిడన్దిరున్దు నిన్ఱళన్దు కేళzలాయ్ కీళ్zవు
క్కిడన్దిడుమ్, తన్నుళ్ కరక్కు ముమిళుzమ్,
తడమ్ పెరున్దోళార త్తళుzవుమ్ పారెన్నుమ్
మడన్దైయై, మాల్శెయ్కిన్ఱ మాలార్ కాణ్బారే.

టీక:– కిడన్దు= (పాలకడలిని) పవ్వళించియు; ఇరున్దు= (పరమపదమున) నుండియు; కేళzల్+ఆయ్= శ్రీవరాహమై; కీళ్z= క్రింద; పుక్కు= ప్రవేశించి; ఇడన్దు+ఇడుమ్= (భూమిని) మడతలు విడదీసియు; తన్+ఉళ్= తనలో; కరక్కుమ్= దాచియుంచియు; ఉమిళుzమ్= బయలుపరచియు; తడమ్= విశాలములై; పెరుమ్= దీర్ఘములైన; తోళ్= భుజములు; ఆర= నిండునట్లు; తళుzవుమ్= కౌగిలించుకొనియును; పార్+ఎన్నుమ్= భూమియను; మడన్దైయై= (స్త్రీ) పట్టమహిషి విషయమై; మాల్= సర్వేశ్వరుడు; శెయ్కిన్ఱ= కృపచేసిన; మాల్= వ్యామోహమును; ఆర్= ఎవరు; కాణ్బార్= చూచెదరు? (తెలిసికొందురు).

వివ:– శ్రీ వైకుంఠవాసి సర్వేశ్వరుడు ప్రళయకాలమున మహాసముద్రమున మునిగి యండభిత్తి కంటియున్న యీ జగత్తును ఆదివరాహమై యుద్ధరించి కాపాడెనుగాక నీ జగత్తుకు శ్రియఃపతియే యధిపతి.

8. కాణ్బారా రెమ్మీశన్ కణ్ణనైయెన్ కాణుమాఱు,
ఊణ్పేశి లెల్లా వులకు మోర్తుత్తాత్త
శేణ్పాల వీడో వుయిరో మత్తెప్పొరుట్క్కుమ్,
ఏణ్పాలు.. శోరాన్ పరన్దుళనా మెఙ్గుమే.

టీక:– ఎమ్+ఈశన్= నా కృష్ణస్వామిని; కాణ్బార్= కాంచిన (తెలిసికొన్న) వారు; ఆర్= ఎవరు? కాణుమ్+ఆఱు= తెలిసికొనువిధము; ఎన్= ఎట్టిది? ఊణ్= ఆహారమును; ఓర్= ఒక; తుత్త= కబళమునకు; ఆత్తా= చాలదు; శేణ్+పాల= శ్రేష్ఠస్వభావము గల; వీడు= పరమపదమందును; ఉయిర్= మోక్షమందిన జీవాత్మలయందును; మత్తు= మిగిలిన; ఎ+పొరుట్కుమ్= సర్వపదార్థములందును; శోరాన్= విడువనివాడై; ఎఙ్గుమ్= అంతట; పరన్దు= వ్యాపించి ఉళన్+ఆమ్= ఉన్నవాడై యుండును.

వివ:– ప్రళయకాలమున నా స్వామి కీ జగత్తు ఒక కబళముపాటి కాదు. చేతనా చేతనాత్మక సర్వపదార్థములందు నిండియున్న యట్టి శ్రియఃపతి మహిమ నెవ్వ రెరుగగలరు?

9. ఎఙ్గుముళన్కణ్ణ నెన్ఱమకనైక్కాయ్న్దు,
ఇఙ్గిల్లైయాలెన్ ఱిరణియన్ తూణ్పుడైప్ప,
అఙ్గప్పొళుzతే యవన్వీయత్తోన్ఱియ, ఎన్
శిఙ్గప్పిరాన్ పెరుమై యారాయుమ్ శీర్మైత్తే.

టీక:– కణ్ణన్= శ్రీకృష్ణుడు; ఎఙ్గుమ్= అంతటను; ఉళన్= ఉన్నాడు; ఎన్ఱ= అని పల్కిన; మకనై= కుమారుని (ప్రహ్లాదుని) కాయ్న్దు= కోపగించి; ఇఙ్గు= ఇచట; ఇల్లై= లేదు; ఎన్ఱు= అని (పల్కి) ఇరణియన్= హిరణ్య (కశిపుడు) తూణ్= స్తంభమును; పుడైప్ప= కొట్టగా; అఙ్గు= అచట; అ+పొళుzతే= స్తంభమును; పుడైప్ప= కొట్టగా; అఙ్గు= అచట; అ+పొళుzతే= అప్పటికప్పుడే; అవన్= ఆ యసురుడు; వీయ= నశించునట్లు; తోన్ఱియ= అవతరించిన; ఎన్+శిఙ్గమ్+పిరాన్= నానరసింహస్వామియొక్క; పెరుమై= మహిమ; ఆరాయుమ్= విమర్శింపదగిన; శీర్మైత్తే= స్వభావము గలదా? ఆల్= ఆశ్చర్యము.

వివ:– సర్వేశ్వరుడంతట వ్యాపించియున్నాడని కుమారుడు చెప్పగా నా మాటకు క్రుద్ధుడై హిరణ్యకశిపుడు తానే నిర్మించి శోధించియుంచిన యొక స్తంభమున నీశ్వరు డుండుట యసంభవ మని తలచి యా స్తంభము నరచేత గ్రుద్దగా నపుడే యందుండి యవతరించి యా రక్కసుని పీచమణచిన మా లక్ష్మీ నరసింహస్వామి మహిమ నొప్పుకొననివారు ఆరాక్షసుని దురవస్థనే పొందుదురు.

విశే:– ఇట నీ యాంధ్రమహాభాగవతోక్తి మననీయము:–

కం. ఇందుఁగలఁడందు లేఁడని
సందేహము వలదు; చక్రి సర్వోపగతుం;
దెందెందు వెదకి చూచిన
నందందే గలఁడు దానవాగ్రణి! వింటే.

ఈ గీతాశ్లోకద్వయముగూడ నిప్పట్టున ననుసంధేయమే:–

శ్లో॥ యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున;
న తద స్తి వినా యత్ స్యాత్ మయా భూతం చరాచరమ్

శ్లో॥ అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవానఘ!
విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్॥

గీతాచార్యుడర్జునునితో ననుచున్నాడు– "నేను సర్వభూతములకు బీజమును. నేను లేని చరాచర భూతజాల మేదియు లేదు. పెక్కు మాటలేల? ఈ జగత్తున నంతట నే నేకాంతమున వ్యాపించియేయున్నాను.

10. శీర్మైకొళ్ వీడుశువర్క్కనరకీఱా
ఈర్మైకొళ్ తేవర్నడువామ త్తెప్పొరుట్కుమ్;
వేర్ ముతలాయ్ విత్తాయ్ ప్పరన్దు తని నిన్ఱ,
కార్ ముకిల్పోల్ వణ్ణనెన్కణ్ణనైనాన్ కణ్ణేనే.

టీక:–శీరై ్మకొళ్= మహిమ గల; వీడు= మోక్షమును; శువర్క్కమ్= స్వర్గమును; నరకమ్= నరకమును; ఈఱా= వీనిని అంతముగా గలవియును; ఈర్మైకొళ్= ఆర్ద్రతగల; తేవర్= దేవతలను; నడువా= నడుమ గలవియునగు; మత్తు+ఎ+పొరుట్కుమ్= (ఆది యందలి) ఇతరవస్తువులకును; వేర్= సహకారికరణుడును; ముతల్+ఆయ్= నిమిత్తకారణుడును; విత్తు+ఆయ్= ఉపాదానకారణుడునై; పరన్దు= వ్యాపించి; తని= ప్రత్యేకముగా; నిన్ఱ= ఉన్నవాడును; కార్= వర్షాకాలమందలి; ముకిల్పోల్= మేఘమువంటి; వణ్ణన్= కాంతిగల; ఎన్= నా; కణ్ణనై= స్వామిని; కణ్డేనే= కంటిని

వివ:– స్వర్గాది సర్వఫలప్రదుడును, దేవాది సమస్తవస్తువులకు నాధారపీఠమును, సకల జగన్మూలమును, సర్వవిలక్షణుడును, నీలఘనశ్యాముడును నగు శ్రియఃపతిని సేవించి యనుభవింప గంటినిగదా! నా కేమి లోప మిక!

11. కణ్డలఙ్గళ్శెయ్య కరుమేని యమ్మానై
వణ్డలమ్బుమ్ శోలైవళుzతివళనాడన్;
పణ్డలైయిట్చొన్న తమిళాzయిర త్తిప్పత్తుమ్వల్లార్,
వెణ్డలైయిల్ వీత్తిరు న్దాళ్వ రెమ్మావీడే.

టీక:– శెయ్య= సుందరము లగు; తలఙ్గళ్= విశాలనేత్రములును; కరు= నీల మగు; మేని= దివ్యవిగ్రహమును గల; అమ్మానై= స్వామిని; పణ్డు= తుమ్మెదలు; అలమ్బుమ్= సంచరించు; శోలై= తోటలు గల; వళుzతివళనాడన్= వళుz తివళనాడనెడి దేశమునందున్న (నమ్మాళ్వారులు) పణ్తలైయిల్= శ్రేష్ఠగానముతో (నిర్మించి) శొన్న= పల్కిన; తమిళ్z= ద్రావిడవేదరూపమగు; ఆయిరత్తు= వేయిపాశురములలో; ఇ+పత్తు= ఈ పదింటిని; వల్లార్= అభ్యసించువారు; విణ్తలైయిల్= మేలైన మోక్షమున; వీత్తు+ఇరన్దు= విలక్షణులైయుండి; ఎ= సర్వవిధములుగను; మా= గొప్ప; వీడు= పరమపదమున; ఆళ్వర్= అనుభవింతురు.

వివ:–అద్వితీయ లావణ్య సౌందర్య విగ్రహోద్భాసి యగు సర్వేశ్వరుని విషయముగా సమస్తవైభవాస్పదమగు 'తిరువళుzతినాడు అను దేశమున వేంచేసియున్న నమ్మాళ్వారు లనుగ్రహించిన ద్రవిడభాషారూప మయిన యీ పది పాశురములను గానము చేయువారు ఈ సంసారము వదలి భగవత్సాయుజ్యరూప మోక్షమునొంది బ్రహ్మానంద మనుభవింపగలరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

ఎమ్మావీట్టుత్తిఱముమ్

అవ:– నాకు కావలసినది మోక్షము కాదు. ఎచటనున్నను నీ పారతంత్ర్యమే నేను కోరుకొనునది. కాన దాని ననుగ్రహింపు మనుచున్నారు :–

1. **ఎమ్మావీట్టు త్తిఱముమ్ శెప్పమ్, నిన్**
శెమ్మా పొతపఱ్ఱు త్తలై శేర్తు, ఒల్లై
కై మ్మాతున్బమ్ కడిన్దపిరానే
అమ్మా వడియేన్ వేణ్డువతీతే.

టీక:– ఎ= సర్వప్రకారములచే; మా= ఉత్కృష్టమైన; వీడు= మోక్షముయొక్క; తిఱముమ్= ప్రకారమును; శెప్పమ్= చెప్పము (అడుగము) నిన్= నీ; శెమ్= ఎర్రని; మా= మంచి; పాత పఱ్ఱు= పాదపద్మములను; తలై= (నా) తలపై; ఒల్లై= శీఘ్రముగా; శేర్తు= చేర్పుము; కైమ్మ= గజేంద్రాళ్వారులయొక్క; తున్బమ్= దుఃఖమును; కడిన్ద= పోగొట్టిన; పిరాన్= ఉపకారియైన; అమ్మా= ఓ స్వామీ! ఆడియేన్= దాసుడ నైన నేను; వేణ్డువతు= కోరునది; ఈతే= ఇదే (ఇది మాత్రమే) సుమీ!

వివ:– గజేంద్రుని రక్షించిన ఓ శ్రీపతీ! అతి సుందరము లగు నీ దివ్య పాదారవిందములు నా శిరస్సుపై చేర్చవలె నను కోరిక యొక్కటే నాకున్నది. ఉత్కృష్టమగు నీ పరమపదముగూడ నేను కోరను.

విశే:– ఇట నీ ముకుందమాలా శ్లోక ముదాహరణీయము:–

శ్లో॥ **దివి వా భువి వా మమాస్తు వాసో**
నరకే వా నరకాంతక! ప్రకామమ్;
అవధీరితశారదారవిందౌ
చరణౌ తే మరణేఽపి చింతయామి

దీని పద్యానువాదమిది :–

ప. **పరగ భూలోకమే యైన స్వర్గమైన**
నా నివాసము నిజముగా నరకమైన;
దనుజమర్దన! నీదు పాదాంబుజములు
మరణకాలమునందును స్మరణజేతు.

2. **ఈతే యానున్నై క్కొళ్వ తెఞ్ఞాన్ఱుమ్, ఎన్**
మైతోయ్ శోతి మణివణ్ణ వెన్దాయ్,
ఎయ్తా నిన్కళzల్ యానెయ్త, ఞాన
క్కైతా కాలక్కళిzవు శెయ్యేలే.

టీక:– ఎన్= నాకు ప్రేమ కల్గించిన; మై= కాటుక; తోయ్= చేరినట్లున్న; శోతి= కాంతి గల; మణి= మాణిక్యమువంటి; వణ్ణమ్= సౌందర్యముగల; ఎన్దాయ్= ఓ నా స్వామీ! ఉన్నై= నిన్ను; యాన్= నేను; ఎఞ్ఞాన్నుమ్= ఎల్లప్పుడు; కొళ్వతు= ప్రార్థించుట; ఈతే= ఇదే; ఎయ్తా= పొందనశక్యమగు; నిన్= నీ; కళzల్= తిరువడికళును; యాన్= నేను; ఎయ్త= పొంద నిమ్ము (అనుగ్రహింపుము) ఞానమ్+కై= జ్ఞానమను కరమును; తా= ఇమ్ము; కాలమ్+కళిzవు= కాలవిలంబము; శెయ్యేల్= చేయకుము.

వివ:– ఓ శ్రియఃపతీ! నేను నీ శ్రీపాదములను శీఘ్రముగా చేరునట్లు నాకు భక్తి కల్గింపుము. ఇది తప్ప నా కే కోరికయును లేదు. కాలవిలంబము సహింపజాలను.

3. **శెయ్యేల్ తీవినైయెన్ఱరుళ్ శెయ్యుమ్, ఎన్**
కైయ్యార్ శక్కర క్కణ్ణపిరానే;
ఐయ్యార్ కణ్డ మదైక్కిలుమ్, నిన్కళzల్
ఎయ్యాతేత్త వరుళ్శె య్యేనక్కే.

టీక:– తీవినై= ఘోరపాపములు; శెయ్యేల్= చేయకుము; ఎన్ఱు= అని సంకల్పించి; ఎన్= నాయెడ; అరుళ్= కృప; శెయ్యుమ్= చేయువాడును; కై= కరమున; ఆర్= అమరిన; శక్కరమ్= చక్రము గలవాడును; కణ్ణన్= కృష్ణుడైనవాడును నగు; పిరానే= ఉపకారీ! ఆర్= నిండుగా; ఐ= శ్లేష్మము; కణ్డమ్= కంఠమును; అడైక్కిలుమ్= అణచినను; నిన్= నీ; కళల్z= శ్రీచరణములను; ఎయ్యాతు= శ్రమలేక; ఏత్త= స్తుతించునట్లు; ఎనక్కే= నాకొకనికే; అరుళ్శెయ్= కృపచేయుము.

వివ:– చక్రధారీ! శ్రియఃపతీ! నాయం దనుగ్రహము కలిగియుండుట చేతనే నీ దివ్యసౌందర్యమును నాకు చూపినావు. అంతే గాదు, తత్సాగరమున నన్ను మగ్నము చేసి నా సంసారేచ్ఛను పోగొట్టి భక్తపరాధీనుడ వని ఋజువు చేసికొన్నావు. ఇపుడు నా ప్రాణావసానసమయమున గూడ నిన్ను స్తుతించున ట్లనుగ్రహింపుము.

4. ఎనక్కే యాట్చె య్యెక్కాలత్తు మెన్ఱు, ఎన్
మనక్కే వన్దిడై వీడిన్ఱి మన్ని;
త్తనక్కే యాక వెనై క్కొళ్ళుమీతే
ఎనక్కే కణ్ణనై యాన్కొళ్ శిఱప్పే.

టీక:– ఎ+కాలత్తుమ్= సర్వకాలములందును; ఎనక్కే= నాకే; ఆళ్= కైంకర్యమును; శెయ్= చేయుము; ఎన్ఱు= అని సంకల్పించి; ఎన్= నా; మనక్కే= మదిలోనే; వన్దు= వచ్చి; ఇడైవీడు+ఇన్ఱి= నడుమ నెడబాయకుండ; మన్ని= అమరియుండి; తనక్కే= తనకే; ఆక= శేషభూతుడుగా; ఎనై్న= నన్ను; కొళ్ళుమ్= అంగీకరించుట (యను); ఈతే= ఇదే; యాన్= నేను; కొళ్= అపేక్షించు; శిఱప్పు= ప్రయోజనము.

వివ:– తన యవ్యాజకరుణచే నా యెదలో చేరి యొక క్షణమేని నన్నెడబాయక వసించినాడు స్వామి. నన్ను దాసునిగా చేసికొన్న యట్టి శ్రియఃపతిని తన శ్రీచరణ కైంకర్యమును సదా నా కనుగ్రహింపుమనియే నేను ప్రార్థింతును.

5. శిఱప్పి ల్వీడు శువర్క్కనరకమ్
ఇఱప్పి లెయ్తుక వెయ్తఱ్క, యానుమ్
పిఱప్పిల్ పల్ పిఱవి ప్పెరుమానై
మఱప్పొన్ఱిన్ఱి యెన్ఱుమ్ మకిళ్వేzనే.

టీక:– శిఱప్పిల్= మిక్కిలి మహిమ గల; వీడు= మోక్షము; శువర్క్కమ్= స్వర్గము; నరకమ్= నరకము; (వీనిని) ఇఱప్పిల్= మరణదశలో; ఎయ్తుక= పొందినను సరే; ఎయ్తఱ్క= పొందక పోయినను సరే; పిఱప్పు= జన్మించుటకు హేతువు. ఇల్= లేకపోయినను; పల్= పలు; పిఱవి= అవతారములు గల; పెరుమానై= సర్వేశ్వరుని; యానుమ్= నేనును; ఒన్ఱు= ఒకవిధమైన; మఱప్పుమ్= మఱపును; ఇన్ఱి= వదలి; ఎన్ఱుమ్= సదా; మకిళ్zవేన్= అనుభవించెదను.

వివ:– స్వామీ, నాకు మోక్షము రానీ, మరణము రానీ, స్వర్గమా రానీ, దేనికిని చింతింపను. జన్మింపకపోయినను బాధపడను. అనేకావతారములు దాల్చిన నీ దివ్యమంగళ విగ్రహ కల్యాణగుణవిభూతి ననుభవించుట ఒక్కటే నేను మిక్కుటముగ కోరునది.

విశే:– ఇట నీ శ్లోకము యుక్తియుక్తము :–

శ్లో. వపురాదిషు యోఽపి కోఽపి వా
గుణతోఽసాని యథా తథావిధః;
తదహం తన పాదపద్మయో
రహమద్యైవ మయా సమర్పితః.

వివ:– నేను ఏ శరీరము నెత్తినను భయపడను. ఎట్టి గుణము లబ్బినను లెక్క సేయును. కావుననే భవిష్యత్తులో ఎప్పు డెట్టి దుర్బుద్ధి పొడమునో యను భయము చేత నన్ను నీ కిపుడే సమర్పించుకొనుచున్నాను.

6. మకిళ్zకొళ్ తెయ్వ ములోక మలోకమ్
మకిళ్z శోతి మలర్న్ద వమ్మానే;
మకిళ్z కొళ్ శిన్దైశొ ఱ్చెయ్కై కొణ్డు ఎన్ఱుమ్
మకిళ్వzత్తున్నై వణఙ్గ వారాయే.

టీక:- మకిళ్z= సుఖముగల; తెయ్వమ్= దేవతలు; ఉలోకమ్= అచేతనులు; లోకమ్= చేతనులు; మకిళ్zకొళ్= సంతోషము గల; శోతి= జ్యోతిస్వరూపులు (చంద్రసూరులు వీనిని) మలర్న్ద= సృజించిన; అమ్మానే= స్వామీ! మకిళ్zకొళ్= సంతోషముగల; శిన్దై= తలంప సాధనమగు మనస్సును; శొల్= పలుక సాధన మగు వాక్కును; శెయ్కై= చేయసాధనమగు శరీరమును; కొణ్డు= సాధనముగా గొని; ఎన్ఱుమ్= ఎల్లప్పుడును; మకిళ్zవు+ఉత్తు= ఆనందము పొంది; ఉన్నై= నిన్ను; వణఙ్గ= ఆశ్రయించునట్లు; వారాయ్= విచ్చేయుమీ!

వివ:- పరమ దయతో జగత్సృష్టి గావించిన స్వామీ! మనో వాక్కాయములతో సదా నీ సేవ చేయునట్లు నాయెదుట నుండి నీ దివ్య దర్శనము నను గ్రహించుచుండుము.

7. వారా యున్దిరుప్పొత మలర్క్కీళ్z
పేరాతేయాన్వన్దడై యుమ్పడి
తారాతాయ్, ఉన్నై యెన్ను ళై వైప్పిలెన్ఱుమ్
ఆరాతాయ్, ఎనక్కెన్ఱుమెక్కాలే.

టీక:- ఉన్నై= నిన్ను; ఎన్+ఉళ్= నా మదిలో; ఎన్ఱుమ్= సదా; వైప్పిల్= ఉంచినచో; ఎనక్కు= నాకు; ఆరాతు+ఆయ్= చాలు నను తృప్తి కల్గింపనివాడై; ఎన్ఱుమ్= సర్వదా; ఎ+కాల్= ఏకాలమునను; ఉన్= నీ; తిరు= సుందరమగు; మలర్= పూవువంటి పాతమ్= శ్రీపాదములయొక్క; కీళ్z= క్రింద(భాగము)ను; పేరాతే= వదలకుండ; యాన్= నేను; వన్దు= వచ్చి; అడైయుమ్పడి= ఆశ్రయించునట్లు; తారాతాయ్= (అవకాశము) ఈయని స్వామీ! వారాయ్= రమ్ము.

వివ:- స్వామీ! నీ భోగ్యతను నాకు కనుపరచి ఇదివరకు నిన్ననుభవించుటకై నన్ను దరిజేర రానీయకున్నావు గదా నీవు. ఇపుడు సర్వదేశ దశాకాలములందును నీ శ్రీపాదములను వదలకుండ ఆశ్రయించి యుండునట్లు నాముందు వేంచేసి సేవ సాయింపుము.

8. ఎక్కాల త్తెన్దైయా యెన్నుళ్ మన్నిల్, మ
త్తెక్కాల త్తిలుమ్ యాతొన్ఱుమ్ వేణ్డెన్;
మిక్కా ర్వేతవిమల ర్విళుzఙ్గుమ్, ఎన్
అక్కారక్కనియే యున్నై యానే.

టీక:- మిక్కార్= గొప్పవారై; వేతమ్= వేదప్రతిపాద్యులగు; విమలర్= విశుద్ధులగు నిత్యసూరులచే; విళుzఙ్గుమ్= అనుభవింప దగినవాడవై; కనియే= ఫలమువంటి శ్రియఃపతీ! ఎ+కాలత్తు= ప్రతికాలమునను; ఎన్దైయాయ్= నాకు స్వామియై; ఎన్నుళ్= నా హృదయమున; మన్నిల్= నిత్యవాసము చేసినచో; (చేయుము) ఎ+కాలత్తిలుమ్= ఏకాలమందును; మత్తు= ఇదితప్ప; యాతు+ఒన్ఱుమ్= ఏవస్తువును; ఉన్నై= నిన్ను; నాన్= నేను; వేణ్డేన్= వేడను (కోరను).

వివ:- సర్వదా నాకు ప్రభువగు శ్రియఃపతీ! నిత్యసూరిభోగ్యుడవగు నీవు సదా నా మనస్సునందు నిశ్చలముగా విరాజిల్లియుండును, ఇంతకుమించి నిన్నేమియు కోరను.

9. యానే యెన్నై యఱియకిలాతే
యానే యెన్ఱనతే యెన్దిరున్దేన్,

యానే నీయెన్నుడై మైయుమ్ నీయే
వానే యేత్తు మెమ్వానవ రేఱే.

టీక:– వానే= పరమపద వాసులందరిచే; ఏత్తుమ్= స్తుతింపబడు; ఎమ్= మన; వానవర్= నిత్యసూరులకు; ఏఱే= స్వామీ. యానే= నేను; ఎన్నై= నన్ను; అఱియకిలాతే= తెలిసికొనక; యానే= నేను స్వతంత్రుడను; ఎన్ఱనతే= ఇవి నా వస్తువులు; ఎన్ఱు= అని తలచి ఇరున్దేన్= (అహంకార మమకారములతో) నుంటివి; యానే= నేను; నీ= నీకు పరతంత్రుడను; ఎన్+ఉడైమైయుమ్= నావస్తువులును; నీయే= నీవే.

వివ:– నిత్యసూరిపరిషత్ సంసేవ్యమానుడవగు శ్రియఃపతీ! నీ శేషభూతుడనై యుండికూడ నిన్నింతకాలము తెలిసికొనజాలక అహంకారమమకారములు నన్ను చెడగొట్టగా నశించిపోయినాను. ఇకనైన నన్నుద్ధరింపుమా!

10. ఏఱేలేళుzమ్ వెన్ఱేర్ కొళిలఙ్గైయే,
నీఱే శెయ్త నెడు ఇళ్ళుదర్చోతి,
తేఱేలెన్నై యున్పొన్నడిచ్చేర్త్తు, ఒల్లై
వేఱేపోక వెఙ్ఙాన్ఱుమ్ విడలే.

టీక:– ఏఱ్= ఎద్దులు; ఏళ్z= ఏడింటిని; వెన్ఱు= జయించి; ఏర్ కొళ్= సుందరమగు; ఇలఙ్గై= లంకను; నీఱ్= భస్మముగా; శెయ్త= చేసిన; నెడుమ్= మిక్కిలి; శుడర్= తేజస్సు గల; శోతి= ఉజ్జ్వల దివ్యదేహధారీ; స్వామీ; ఎన్నై= నన్ను, తేఱేల్= (నేనే రక్షించుకొన) సమర్థుడ నని తలపక; ఉన్= నీ; పొన్+అడి= సుందర శ్రీచరణములందు; ఒల్లై= త్వరగా; శేర్త్తు= చేర్చుకొని; వేఱేపోక= వేరువిషయములను తలచునట్లు, ఎఙ్ఙాన్ఱుమ్= ఎప్పుడును. విడల్= విడువకుసుమీ!

వివ:– రామకృష్ణాద్యవతారములతో దుష్టశిక్షణ చేసిన స్వామీ ! నన్ను వదలిపెట్టకుము. నా సంసారేచ్ఛ వదలించి నీ శ్రీపాదములందు చేర్చుకొని నీ నిత్యకైంకర్యము నాచే చేయించుకొనుము. ఇది నీ అనుగ్రహము లేనిదే అసాధ్యము.

11. విడలిల్ శక్కరత్తణ్ణలై మేవల్,
విడలిల్వణ్ కురుకూర్ చ్చడకోపన్ శొల్,
కెడలి లాయిరత్తుళ్ళివై పత్తుమ్,
కెడలి ల్వీడు శెయ్యుమ్ కిళర్ వార్క్కే.

టీక:– విడల్+ఇల్= (ఆశ్రితులను) విడువని; శక్కరత్తు= చక్రము గల; అణ్ణలై= స్వామిని; మేవల్= ఆశ్రయించి విడవల్= విడువకుండెడి; వణ్= సుందరమైన; కురుకూర్= కురుకాపురాధిపతి; శడకోపన్= (శఠవాయువును కోపించిన) నమ్మాళ్వారులు; శొల్=పల్కిన; కెడల్+ఇల్= (తన్ను పఠించువారికి) కీడు రాకుండ కాపాడునట్టి; ఆయిరత్తుళ్= వెయ్యి పాశురములలో; ఇ+పత్తుమ్= ఈ పదియును; కిళర్ వార్క్కు= ఆదరముతో అనుసంధించునారికి; కెడల్+ఇల్= దోషము లేని; వీడు= మోక్షమును; తరుమ్= ఇచ్చును.

వివ:– చక్రధారియగు స్వామిని గట్టిపట్టుతో నాశ్రయించిన నమ్మాళ్వారులు అనుగ్రహించిన సర్వపాపహర మగు నీ సహస్రగీతి ననుసంధించువారు భవ్యమగు మోక్షము నందెదరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

కిళరొళియిళమై

అవ:- తిరుమాలిరుఞ్జోలలో వేంచేసియున్న సర్వేశ్వరుని పరత్వమును ఆళ్వారు లిందనుభవించుచున్నారు.

***1. కిళరొళి యిళమై కెడువతన్ మున్నమ్,**
వళరొళి యాయోన్మరువియ కోయిల్,
వళరళ మ్పొళిzల్శూళ్zమాలిరుఞ్శోలై,
తళర్విలరాకి ల్చార్వతుశతిరే,

టీక:- కిళర్= వృద్ధినందుచున్న; ఒళి= తేజస్సుకు కారణమైన; ఇళమై= పడుచుదనము; కెడువతన్ మున్నమ్= చెడిపోవుటకు ముందే; వళర్= వృద్ధినొందుచున్న; ఒళి= కాంతిగల; మాయోన్= ఆశ్చర్యభూతు డగు సర్వేశ్వరుడు; మరువియ= అమరియున్న; కోయిల్= దివ్యస్థానమై; వళర్= పెరుగుచున్న; ఇళమ్= లేత; పొళిzల్= తోటలతో; శూళ్z= చుట్టబడిన; మాల్+ఇరుమ్+శోలై= శ్రీదేవిపై వ్యావోహముచెందిన; స్వామియుండుతోటను; (తిరుమాలిరుఞ్జోల యను దివ్యమోహమును) తళర్వు= ఆయాసము; ఇలర్+ఆకి= లేనివారై; శార్వడు= ఆశ్రయించుట; శతిర్= పురుషార్థము.

వివ:- ఓ భక్తులారా; ఓ భాగవతులారా; మీ శరీరము దృఢముగా నున్నపుడే సమస్త కల్యాణగుణాకారుడగు సుందరబాహుస్వామి యని ప్రసిద్ధిగాంచిన శ్రియఃపతికి నివాసస్థాన మగు తిరుమాలిరంజోల యను సురమ్యపర్వతము నాశ్రయించి యా స్వామిని స్మరింపుడు. మీ శరీరము దృఢముగా నున్నప్పుడే యీ పని చేయుడు.

విశే:- ఇట నీ శ్లోకమను సంధేయము :-

శ్లో॥ సరసిజనయనే సశంఖచక్రే
మురభిది మా విరమస్వ చిత్త! రంతుమ్,
సుఖితరమపరం న జాతు జానే
హరిచరణస్మరణామృతేన తుల్యమ్.

(ముకుందమాల)

దీని భావమిందు సంగృహీతము :-

గీ. చారుపద్మవిలోచను, శంఖ చక్ర
సాధనోపేతు, మురవైరి సంస్మరింపు
మంబుజాతాక్షు ధ్యానామృతంబుకన్న
హెచ్చు కాదెద్ది చిత్తమా! యిది గ్రహింపు.

2. శతి రిళమడవార్ తాళ్చిzయై మతియాతు,
అతిర్ కురల్శఙ్గ త్తళzకర్త జ్కోయిల్,
మతి తవళ్z కుడుమి మాలిరుఞ్శోలై
పతియతు వేత్తి యెళుzవతుపయనే.

టీక:- శతిర్= చతురలు; ఇళమ్+మడవార్= సుందరులు అగు స్త్రీలు; తాళ్zచ్చియై= (మీయందు చేయు) ప్రావణ్యమును; మతియాతు= తలంచక; అతిర్= శబ్దించుచున్న; కురల్= కంఠము గల; శఙ్గత్తు= శ్రీపాంచజన్యము దాల్చిన; అళzకర్= (అందగాడు) అను తిరునామముగల శ్రియఃపతికి; తామ్+కోయిల్= అసాధారణ వాసస్థానమై; మతి= చంద్రుడు; తవిళ్z= దోగాడుచు పోవుచున్న; కుడుమి= శిఖరము గల; మాలిరుఞ్జోలై= తిరుమాల రుఞ్జోలయను; అతు= ఆ; పతి= దివ్యదేశమును; ఏత్తి= స్తుతించి; ఎళుzవతే= ఉజ్జీవించుటయే; పయన్= పురుషార్థము (జన్మసాఫల్యము) సుదీ!

విశే:- స్త్రీల సౌందర్యము చేష్టలను చూచి మోహింపక అత్యున్నతుడగు సుందరబాహుస్వామికి వాసస్థానమైయున్న అళzకర్ కోయిల్ అనబడు

తిరుమాలిరుంజోల యను దివ్యదేశమును మనోవాక్కాయములచే నాశ్రయించి యుజ్జీవింపుము. ఇదియే మనకు పరమప్రయోజనము.

3. పయ నల్ల శెయ్‌తు పయ నల్లై నెఞ్జే,
పుయల్‌మళైzవణ్ణర్ పురిన్దుఱై కోయిల్,
మయల్ మికు పొళిzల్ శూళ్z మాలిరుఞ్శోలై,
అయన్మలై యడైవ తతు కరుమమే.

టీక:– నెఞ్జే= మనసా; పయన+అల్ల= ఫలము నీయని వానిని; శెయ్‌తు= చేసి; (నచో) పయన్= ప్రయోజనము; అల్ల= లేదు; పుయల్= వర్షించుచున్న; మళైz= మేఘమువంటి; వణ్ణర్= కాంతిగల స్వామి; పురిన్దు= ఆశించి; ఉఱై= నిత్యవాసము చేయుచున్న; కోయిల్= కోవెలయై; మయల్= (చీకటిచే) మోహింపజేయు; పొళిzల్= తోటలతో; శూళ్z= చుట్టబడిన; మాలిరుంజోలై= తిరుమాలిరుంజోలకు ప్రక్కనున్న; మలై= కొండను; అడైవతు+అతువే= ఆశ్రయించు టనునదియే; కరమమ్= కర్మము (కర్తవ్యము).

వివ:– ఓ మనసా! సారము లేని యర్థకామాదిపురుషార్థములను వదలి నీలమేఘాభరమ్యవిగ్రహుడగు సుందరబాహుస్వామికి వాసస్థానమై పుష్పఫలజలచ్ఛాయాదిసమృద్ధి గల తోపులతో నొప్పారు తిరుమాలిరుంజోల కంటియున్న పర్వతము నాశ్రయించుటయే స్వస్వరూపోచితవ్యాపారము.

4. కరుమవన్ పాశ జ్గళిzత్తుళzన్టుయ్యవే,
పెరుమలై యెదుత్తాన్ పీడుఱై కోయిల్,
వరుమళైz తవళుzమ్మాలిరుఞ్శోలై,
తిరుమలై యతునే యడైవతు తిఱమే.

టీక:–కరుమమ్+పన్; వన్= క్రూరములైన; కరుమమ్= కర్మములను; పాశమ్= బంధమును; కళిzత్తు= పోగొట్టి; ఉళzన్టు= (కైంకర్యార్థమై) సంచరించి;

ఉయ్యవే= ఉజ్జీవించుటకే; పెరు= గొప్ప; మలై= (గోవర్ధన) పర్వతమును; ఎదుత్తాన్= ఎత్తినవాడు (శ్రీకృష్ణుడు) పీడు= (తన) మహిమ; ఉఱై= ప్రకాశించునట్లు వసించుచున్న; కోయిల్= స్థానమై; వరు= వచ్చుచుండు; మళైz= మేఘములు; తవళుzమ్= దోగాడుచున్న; మాల్= పెరిగినదియు; ఇరుమ్= వ్యాపించి యున్నదియు నగు; శోలై= తోపులు గల; తిరుమలై+అతువే= ఆ తిరుమాలిరుంజోల పర్వతమునే; అడైవతు= ఆశ్రయించుట; తిఱమ్= (చేయదగిన) పద్ధతి.

వివ:–సంసారబంధములనుఛేదించుకొని తన్నాశ్రయించి మనచే కైంకర్యము చేయించుకొనుటకే కరుణాసాగరుడగు శ్రియఃపతి వచ్చి యిట వేంచేసియున్నాడు. కాన ఇట్టి అత్యున్నతసుందర పర్వతము నాశ్రయించుటయే చేతనులమగు మన కందరకు విధి.

5. తిఱ ముడై వలత్తాల్ తీవినై పెరుక్కాతు,
అఱముయలాళిz ప్పడైయవన్ కోయిల్,
మఱువిల్వణ్ శేనైశూళ్z మాలిరుఞ్శోలై,
పుఱమలైశార ప్పోవతు కిఱియే.

టీక:–తిఱుమ్+ఉడై= సమూహము గల (మిక్కిలి) వలత్తాల్= బలముచే; తీ= క్రూరమగు; వినై= పాపములను; పెరుక్కాతు= పెంచక; అఱమ్= (ఆశ్రితరక్షణమను) ధర్మమున; ముయల్= ప్రయత్నించుచున్న; ఆళిz= చక్రమును; పడైయవన్= ఆయుధముగా గల సర్వేశ్వరునకు; కోయిల్= వాసగృహమై; మఱు= (బురద) మొదలగు దోషములు; ఇల్= లేని; వణ్= సుందర మగు, శునై= (నీటి) సొనలు (సెలయేరులు) శూళ్z= చుట్టుకొనియున్న; మాలిరుంజోలై= తిరుమాలిరుంజోలయొక్క; పుఱమలై= బైటికొండను (లోయలను); శార= చేరుటకు; పోవతు= పోవుట; కిఱి= (మంచి) యుపాయము.

వివ:– ఓ జనులారా! సంసారసుఖ విషయిక పాపకృత్యము లాచరించుట మానివేయుడు. సుదర్శనాయుధునకు వాసస్థానమై రమ్యసానుప్రదేశములతోడ

విరాజిల్లు చుండు తిరుమాలిరుంజోల కొండ నాశ్రయించుటయే మనకు స్వరూపానురూపము.

విశే:–చక్కని సెలయేళ్ళతో ఆ దివ్యదేశము నిండారియున్న దనుటకు సుందర బాహుస్తవమునందలి యీ శ్లోకమణి యుదాహరణీయము :–

శ్లో. క్వచిత్ త్వరితగామినీ క్వచన మందమందాలసా
క్వచిత్ స్ఖలితవిహ్వలా క్వచన ఫేనిలా సారవా;
పతత్యపి కిల క్వచిద్రవజతి నూపురాహ్వా నదీ
సుసుందరభుజాహ్వయం మధు నిపీయ మత్తా యథా.

(సుందరబాహుస్తవము.)

వివ:–ఆ పర్వతమున నూపురగంగ యను సెలయేరు పారుచుండును. ఆ నది ద్రుతమందాది వివిధగతులతో నడచుచుండును. అది యొకచో విహ్వల యగును, ఒకచో నురుగులు గ్రక్కుచుండును; ఒకచో అట్టహాసము చేయును. ఇట్లా నది సుందరబాహుస్వామి యను మధువు నొడ లెరుగక త్రావి మత్తుమత్తుగా సంచరించుచు ఆ వృక్షషండమయాద్రి నాశ్రయించుకొని సాగిపోవుచుండును.

6. కిఱియెన నినైమిన్ కీళ్zమై శెయ్యాతే
ఉఱి యమర్ వెణ్ణె యుణ్డవన్ కోయిల్,
మఱి యొడు పిణై శేర్ మాలిరుఞ్శోలై,
నెఱి పడవతువే నినైవతు నలమే.

టీక:– కీళ్zమై= (తుచ్ఛ) విషయాసక్తిని; శెయ్యాతే= చేయకుండ; ఉఱి= ఉట్టిపై; అమర్= అమరియున్న; వెణ్ణెయ్= వెన్నను; ఉణ్డవన్= ఆరగించిన (తుంటరి) వానికి; కోయిల్= స్థానమై; పిణై= జింకలు; మఱియొడు= (తమ) పిల్లలతో గూడ; శేర్= చేరియున్న; మాలిరుంజోలై= తిరుమాలిరుంజోలయొక్క; నెఱి= మార్గము; పడ= (మదిలో) నిలచునట్లు; అతువే= ఆ మార్గమునే; నినైవతు= తలచుకొనుట; నలమ్= పురుషార్థము; (ఇదియే) కిఱి= (మంచి) ఉపాయము; ఎన= అని; నినైమిన్= తలచుడు.

వివ:– ఓ భక్తులారా, మీరు తుచ్ఛసంసారసుఖేచ్ఛను వదలి నవనీత చోరుడగు శ్రీకృష్ణుడు నివసించుచుండు తిరుమాలిరుంజోలకు పోవు మార్గమును సదా తలచుకొనుచుండుటయే స్వస్వరూపమునకు తగిన యుపాయ మని నమ్ముకొని యుండుడు.

విశే:– ఇట నీ శ్లోకభావ ముదాహరణీయము:–

శ్లో. ఘుష్యతే యస్య నగరే రంగయాత్రా దినే దినే,
తమహం శిరసా వన్దే రాజానం కులశేఖరమ్!

"శ్రీరంగయాత్రకు మా ప్రయాణము కాన మాతో వచ్చువారు సిద్ధము కండు" అని నగరమున ప్రతిదినమును చాటింపువేయించుచుండు కులశేఖర మహారాజునకు నా వందనము.

7. నల మెన నినైమిన్ నర కళుzన్దాతే
నిల మున మిడన్దా న్నీడుఱై కోయిల్,
మల మఱుమతి శేర్ మాలిరుఞ్శోలై
వల ముఱై యెయ్తి మరువుతల్ వలమే.

టీక:– నరకు= (సంసార) నరకమున; అళుzన్దాతే= మగ్నులు గాకుండ; నిలమ్= భూమిని; మునమ్= మునుపు; ఇడన్దాన్= (వరాహావతారమున అండభిత్తినుండి వేరుపరచి) ఎత్తిన; (సర్వేశ్వరుడు) నీడు+ఉఱై= నిత్యనివాసము చేయుచున్న; కోయిల్= దివ్యదేశమై; మలమ్+అఱు= మలము (మాలిన్యము) లేని; మతి= చంద్రుడు; శేర్= చేరియున్న; మాలిరుంజోలై= తిరుమాలిరుంజోలను; వలమ్= యోగ్య (వర)మైన; ముఱై= పద్ధతిచే; ఎయ్తి= పొంది; మరువుతల్=

నిత్యనివాసముచేయుటయే; వలమ్= శ్రేష్ఠము (దీనిని); నలమ్= పరమ ప్రమోజనము; ఎన= అని; నినైమిన్= తలచుడు.

వివ:– ఈ నరకప్రాయసంసారము వదలి వరాహావతారములో భూమి నుద్ధరించిన సర్వేశ్వరుడు నిత్యనివాసము చేయునట్టి చంద్రమండమువరకు పెరిగినట్టి తిరుమాలిరుంజోలయందు మిక్కిలి యాదరముతో వాసము చేయుటయే యుత్కృష్టపురుషార్థము.

8. వలఞ్శెయ్తు వైకల్ వలమ్ కళిz యాతే
వల ఞ్శెయ్యు మాయ మాయవన్ కోయిల్,
వలఞ్శెయ్యుమ్ వానోర్ మాలిరుంశోలై,
వలఞ్శెయ్తు నాళుమ్ మరువుతల్ వళzక్కే.

టీక:– వలమ్= సామర్థ్యమును; శెయ్తు= చేసి (సంపాదించి); వైకల్= ఎల్లపుడును; వలమ్= (ఆ) బలమును; కళిzయాతే= (సంసారమునకై) పోగొట్టుకొనక; వలమ్శెయ్యుమ్= (ఆ పర్వతమున) ప్రదక్షిణముగా సంచరించుచున్న; మాయన్= ఆశ్చర్యభూతుడైన; ఆయవన్= గోపాలు డగు శ్రియఃపతికి; కోయిల్= స్థానమును; వానోర్= నిత్యసూరులు; వలమ్శెయ్యుమ్= ప్రదక్షిణము చేయునట్టి; మాలిరుఞ్జోలై= తిరుమాలిరుంజోలను; నాళుమ్= ప్రతిదినమును; వలమ్ శెయ్తు= ప్రదక్షిణము చేసి; మరువుతల్= పొందియుండుటయే; వళzక్కు= న్యాయము.

వివ:– ఓ చేతనులారా! భగవత్కైంకర్యయోగ్య శరీరమునెత్తి దానిని సంసారమున పాడు చేయకుండ నిత్యసూరులతోగూడ సర్వేశ్వరుడు సంచరించుచున్న తిరుమాలిరుంజోలకు ప్రదక్షిణము చేయుచుండుట మనకు యోగ్యకైంకర్యమని నమ్మియుండుడు.

9. వళzక్కిన నినైమిన్ వల్వినై మూళ్zకాతు,
అళzక్కొడి యట్టా నమర్ పెరుఞ్గోయిల్,

మళzక్కళిత్తి నఞ్శే ర్మాలిరుఞ్శోలై,
తొళzక్కరుతువతే తుణివతు శూతే.

టీక:– వల్= క్రూరము లైన, వినై= పాపములందు; మూళ్కzతు= మునిగి యుండక; అళzమ్= పిశాచియగు; కొడి= పూతనయను స్త్రీని; అట్టాన్= సంహరించిన (కృష్ణుడు), అమర్= నిత్యవాసము చేయుచున్న; పెరుమ్= గొప్ప; కోయిల్= స్థానమై; మళzమ్= బాల్యావస్థలో; కళిఱు+ఇనమ్= ఏనుగులగుంపులు; శేర్= చేరిన; మాలిరుంజోలై= మాలిరుంజోలను; తొళz= ఆశ్రయింపవలెనని; కరుతువతు= తలచుటకు; శూతే= నిశ్చయించుటయే; శూతు= (సంసారమును) జయించుటకు హేతువు (ఇదియే); వళzక్కు= న్యాయము; ఎన= అని; నినైమిన్= తలచుడు.

వివ:– మీ దుఃఖమును పోగొట్టుకొన దలచినచో నికమీద పాపము చేయక గుంపులు గట్టిన యేనుగులు చూడ ముచ్చటగా సంచరించుచున్న తిరుమాలిరుంజోల నాశ్రయింప నాశించుటయే మంచి యుపాయము.

10. శూతెన్ఱు కళవుమ్ శూతు ఞ్శెయ్యాతే,
వేతము న్విరుత్తా న్విరుమ్బియ కోయిల్,
మాతుఱు మయిల్శేర్ మాలిరుఞ్శోలై,
పోతవిళ్zమలైయే పుకువతు పొరుళే.

టీక:– శూతు= (ధనసంపాదన కిదే) ఉపాయము; ఎన్ఱు= తలచి; కళవుమ్= దొంగతనమును, శూతుమ్= జూదమును; శెయ్యాతే= చేయకుండ; వేతమ్= వేదమును; మున్= మునుపు; విరుత్తాన్= ప్రకాశింపజేసిన శ్రియఃపతి; విరుమ్బియ= (నివాసముగా) ఆశించిన; కోయిల్= స్థానమై; మాతు= (తన) ఆడుపక్షితో; ఉఱు= చేరియున్న; మయిల్= మయూరములు; శేర్= సంచరించుచు; మాల్= పెరిగి; ఇరుమ్= నలుదెసల వ్యాపించిన; శోలై= తోటలును; అవిళ్z= వికసించియున్న; పోతు= పుష్పములును గల; మలై= తిరుమాలిరుంజోల పర్వతమునే; పుకువతు= ప్రవేశించుట; పొరుళ్= పురుషార్థము.

వివ:- జనులారా! తుచ్ఛధనసంపాదనకై పాపాచరణము చేయబోకుడు. బహుప్రకారపశుపక్ష్యాది సమృద్ధమై రమ్యమైన తిరుమాలిరుంజోలలో నివసించుటయే మీకు పరమపురుషార్థము సుడీ!

విశే:- ఇట ప్రసంగోపాత్త మగు నీ శ్లోక ముదాత్తరమణీయమై యీ భావమునే పోలియున్నది :-

శ్లో. శిఖరిషు విపినేష్వప్యాపగాస్వచ్ఛతోయా
స్వనుభవసి రసజ్ఞో దండకారణ్యవాసాన్,
తదిహ తదనుభూతో సాభిలాషోఽద్య రామ!
శ్రయసి వనగిరీంద్రం సుందరీభూయ భూయః.

ఇపుడు వనాద్రి యనబడు నీ పర్వతమున సుందరబాహుస్వామివై విరాజిల్లుచున్నావు. అవునా?

***11. పొరుళె న్ఱివ్వులక మ్బడైత్తవన్ పుకళ్zమేల్,**
మరుళిల్ వణ్ కురుకూ ర్వణ్శడకోపన్,
తెరుళ్ కొళ్ళ చ్చొన్న వోరాయిరత్తు ళిప్పత్తు,
అరు ళుడై యవన్ తాళణై విక్కు మ్ముడిత్తే.

టీక:- పొరుళ్= (సంసారులను) వశపరచుకొనుట యను) ప్రయోజనము; (జరుగును) ఎన్ఱు= అని, ఇవ్వులకమ్= ఈ లోకమును; పడైత్తవన్= సృజించిన సర్వేశ్వరుని; పుకళ్zమేల్= కీర్తివిషయమై; మరుళ్= అజ్ఞానము; ఇల్ లేని వణ్= అందమగు; కురుకూర్= తిరునగరికి స్వామియై, వణ్= ఉదారులగు; శడకోపన్= నమ్మాళ్వారులు; తెరుళ్= తత్త్వజ్ఞానము; కొళ్ళ= (చేతనులలో) కలుగునట్లు; ఓర్= అద్వితీయము లగు; ఆయిరత్తుళ్= వేయిలో. ఇప్పత్తు= ఈ పది పాశురములును; ముడిత్తు= (సంసారమును) పోగొట్టి; అరుళ్+ఉడైయవన్= దయావంతుడగు శ్రియః పతియొక్క; తాళ్= శ్రీపాదములను; అణైవిక్కుమ్= చేర్చును.

వివ:- సంసారులకు కరపాదాదుల నిచ్చి వానిచే వారు చేయు కైంకర్య మంగీకరించి వారికి మోక్ష మిచ్చు తలపుతో శ్రియఃపతి యీ లోకమును సృష్టించెను. అట్టి జగదుపకారి విషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన యీ పది పాశురముల ననుసంధించువా రీ ఘోరసంసారమును గడచి శ్రియఃపతి శ్రీచరణములనే చేరుకొందురు.

దైవ మిచ్చిన కాలుసేతులు మొదలగు వాని నేమి చేయవలెనో వివరించు నీ పద్యరాజము ఆబాలగోపాలమునకు తెలుగునాట ప్రసిద్ధము :-

సీ. కమలాక్షు నర్చించు కరములు కరములు;
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ;
సురరక్షకునిఁజూచు చూడ్కులు చూడ్కులు;
శేషశాయికి మ్రొక్కు శిరము శిరము;
విష్ణు నాకర్ణించు వీనులు వీనులు,
మధువైరిఁదవిలిన మనము మనము;
భగవంతు వలగొను పదములు పదములు;
పురుషోత్తమునిమీది బుద్ధి బుద్ధి;
దేవదేవునిఁజింతించు దినము దినము;
చక్రహస్తునిఁబ్రకటించు చదువు చదువు;
కుంభినీధవుఁజెప్పెడు గురుఁడు గురుఁడు;
తండ్రి హరిఁజేరు మనియెడి తండ్రి, తండ్రి.

(ఆంధ్ర మహాభాగవతము)

ఇట నీ ముకుందమాలాశ్లోకమును సందర్భోచితమే గదా !

శ్లో. జిహ్వే! కీర్తయ కేశవం మురరిపుం చేతో! భజ శ్రీధరం
పాణిద్వంద్వ! సమర్చయాచ్యుతకథాః శ్రోత్రద్వయ! త్వం శ్రుణు,
కృష్ణం లోకయ, లోచనద్వయ! హరేర్గచ్ఛాంఘ్రియుగ్మాలయం,
జిఘ్ర, ఘ్రాణ! ముకుందపాదతులసీం మూర్ధ! న్న మాధోక్షజమ్.

ఓ జిహ్వ, మురారి యగు కేశవుని కీర్తింపుము. ఓ నా చిత్తమా, శ్రీధరుని భజింపుము. ఓ పాణిద్వంద్వమా, మాధవు నర్చింపుము. ఓ చెవులారా! రసవత్తర మగు నచ్యుతకథలను ఆసక్తితో వినుడు. ఓ లోచనద్వయమా! శ్రీకృష్ణు నాలోకింపుడు. ఓ పాదయుగమా! విష్ణువు నాలయమునకు పయనింపుము. ఓ ఘ్రాణమా, ముకుంద పాద పద్మార్పిత తులసిని మూర్కొనుము. ఓ శిరమా! అధోక్షజు నమస్కరింపుము.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తృతీయ శతకము

శ్రీమతే రామానుజాయ నమః

తృతీయ శతకము

మొదటి దశకము

ముడిచ్చోతి

అవ : తిరుమాలిరుఞ్జోల యను తిరుమల యందు వేంచేసియున్న సుందరబాహుస్వామియొక్క సర్వావయవముల సౌందర్యము నిం దనుభవించుచున్నారు :-

* **1. ముడిచ్చోతియా యునతు ముకచ్చోతి మలర్ న్ద తువో,**
అడిచ్చోతి నీనిన్ఱ తామరైయా యలర్ న్దతువో,
వడిచ్చోతి యాడై యొడుమ్ వల్కలనాయ్, నిన్ పైమ్పొఱ్
కడిచ్చోతి కలన్దతువో తిరుమాలే కట్టురైయే!

టీక :- ఉన్= నీ, ముకమ్+శోతి= ముఖజ్యోతి; (కాంతి) ముడి+శోతి+ఆయ్ = కిరీటకాంతి (రూపము) గా; మలర్న్దతువో= వ్యాపించినదా? అడి= (శ్రీ) పాదముల; శోతి= కాంతి; నీ= నీవు; నిన్ఱ= నిలచి (వేంచేసి) యున్న; తామరైయాయ్= (పీఠ) పద్మమై; అలర్న్దతువో= వ్యాపించినదా?; పై= అందమై; పొన్= స్పృహణీయమైన; నిన్= నీ; కడి= కటి (నడుము) యొక్క; శోతి= శోభ; పడి= సహజమైన; శోతి= తేజస్సు గల; ఆడై+ఒడుమ్= (పట్టు) పుట్టముతో గూడ; పల్= పలు; కలన్+ఆయ్= ఆభరణములై; కలన్దతువో= వ్యాపించినదా?; తిరుమాలే= శ్రియఃపతీ, (లక్ష్మీదేవియందు వ్యామోహము గలవాడా); కట్టురై = పలుకుము.

వివ :- ఓ శ్రియఃపతీ! నీ ముఖతేజస్సు లలాటమందిమిడి యుండకుండ ఫాలభాగము చుట్టు నాక్రమించి కిరీటరూపమును దాల్చినదా? నీ శ్రీచరణశోభ నీవు వేంచేసియున్న ఆసన పద్మమురూపమును ధరించినదా? నీ దివ్య దేహకాంతి

నీవు ధరించిన భూషణపీతాంబర రూపమునుస్వీకరించినదా? అత్యాశ్చర్యకరమైన నీ దివ్యమంగళ విగ్రహశోభను ఇదమిత్థమని నిర్ణయింపలేకున్నాను. నీవే తెలియజెప్పుము.

2. కట్టురైక్కిల్ తామరై నిన్కణ్ పాతమ్ కై యొవ్వా,
శుట్టురైత్తనన్ పొన్నున్నికు మేనియొళి యొవ్వాతు,
ఒట్టురైత్తివ్వులకున్నై ప్పుకళ్వెzల్లా మ్పెరుమ్పాలుమ్,
పట్టురైయాయ్ప్పు ఱ్కెన్నే కాట్టుమాల్ పరఞ్శోతి!

టీక :– పరఞ్జోతి= గొప్ప జ్యోతిస్స్వరూపుడా; కట్టురైక్కిల్= పేర్కొన్నచో; తామరై= పద్మము; నిన్= నీ; కణ్= కన్నులతోను; పాతమ్= (శ్రీ) పాదములతోను; కై= (శ్రీ) హస్తములతోను; ఒవ్వా= సమానము కాదు; శుట్టు= పుటము వేయబడి; ఉరైత్త= ఒరసిన; నల్+పొన్= మంచి బంగారము, ఉన్= నీ; తిరుమేని= దివ్యదేహముయొక్క; ఒళి= కాంతితో; ఒవ్వాతు= సమానముగాదు; ఇ+ఉలకు= ఈ లోకము, ఒట్టు= పోలికగా, ఉరైత్తు= పలికి, ఉన్నై= నిన్ను; పుకళ్వుz= స్తుతించుట; ఎల్లామ్= అంతయును; పెరుమ్బాలుమ్= మిక్కిలి; పట్టురై= (బుద్ధికి) తోచినట్టు; (చెప్పునట్టి) పుళ్కెన్నే= దోషమునే; కాట్టుమ్= చూపించును.

వివ :– స్వామీ, లోకమందు మిక్కిలి గొప్ప వనబడు పద్మము సువర్ణము మొదలగు శ్రేష్ఠ పదార్థము లన్నియు అతి సుందరోజ్జ్వలములగు నీ దివ్య మంగళావయవములతో పోలవు. వానిని నీవు సమానముగా జెప్పి జనులు చేసెడి స్తోత్రమంతయు వారి వారి యూహాపోహలను బట్టి చేసినదే గాని యథార్థము గాదు. క్షుద్రమగు నాయా వస్తువులను నీ దివ్య సుందర విగ్రహమునకు సాటియని పేర్కొనుట నీ దివ్యదేహమునకు కళంకము నాపాదించుటయే యగునుగదా!

3. పరఞ్శోతి, నీ పరమాయ్ నిన్నికళ్z న్దుపిన్, మత్తోర్
పరఞ్శోతియిన్మైయిఱ్పడియోవి నికళ్z కిన్ఱ;

పరఞ్శోతి నిన్నుళ్ళే వదరులకమ్ వదై త్త, ఎమ్
పరఞ్శోతి కోవిన్దా! వణ్బురైక్క మాట్టేనే

టీక :– పరమ్+ఆయ్= (పరాత్)పరుడవైన; నీ= నీవే; పరఞ్జోతి= నిరతిశయ తేజస్స్వరూపుడవు; నిన్+ఇకళ్zన్దుపిన్= నిన్ను తప్ప; మత్తు= వేరైన; ఓర్+పరఞ్జోతి= ఒక దివ్య తేజస్సు, ఇన్మైయిల్= లేకపోవుటచే, పడియోవి= ఉపమానము లేకనే; నికళ్zకిన్ఱ= ఉన్న; పరఞ్శోతి= పరఞ్జ్యోతి శబ్దవాచ్యుడా; నిన్నుళ్ళే= నీ సంకల్పమందు; పడర్= వ్యాపించియున్న; ఉలకమ్= లోకములను; పదైత్త= సృష్టించిన; ఎమ్ పరఞ్శోతి= నాకు సేవ సాధించిన గొప్ప తేజస్స్వరూపుడా, కోవిన్దా= ఆశ్రితసులభుడా; పణ్బు= నీయొక్క విధమును; ఉరైక్క= వర్ణించుటకు; మాట్టేన్= సమర్థుడనుగాను.

వివ :– ఓ శ్రియఃపతీ! నిఖిలహేయ ప్రత్యనీకుడవైన నీతో పోల్చదగిన వస్తువెందును 'న భూతో న భవిష్యతి'. జగత్తుకు అది కారణమైన నీవు దేవతలందరిలో గొప్పవాడవు. కాన దేవాధిదేవుడవని కీర్తింపబడుచున్నావు. ఇంతటి వాడవై యుండిగూడ ఎంత తక్కువవాడు నిన్ను శరణుజొచ్చినను వానిని వదలకుండ రక్షించుటకే నీవు కంకణము కట్టికొని యున్నావు గదా! ఇట్టి నిన్ను పరిమిత వాక్కు గల నేనెట్లు కొనియాడగలను?

విశే :– ఇప్పట్టున నీ రామాయణసూక్తి మననీయము.

శ్లో॥ సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే,
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ

నీవాడను అని పలికి ఒక్కసారి నన్ను శరణుజొచ్చిన వానికెంత నీచునకైనను అభయమిత్తును అని శ్రీరామచంద్రు డభయ మిచ్చెనుగదా!

4. మాట్టాతే యాకిలు మిమ్మలర్ తలైమాఙ్గాలమ్, నిన్
మాట్టాయమలర్ వురైయుమ్ తిరువురువ మనమ్ వైక్క;

మాట్టాత వలశమయ మదికొడుత్తాయ్ మలర్తుళాzయ్,
మాట్టేనీమనమ్ వైతాయ్ మాఞాలమ్ వరున్దాతే

టీక:– మలర్= పుష్పము; (నాభీకమలమును); తలై= (తనకు) ఉత్పత్తి స్థానముగాగల; ఇ= ఈ; మా= మహా (గొప్ప); ఞాలమ్= లోకము; నిన్= నీ; మాట్టాయ= నిధివలె (శ్లాఘ్యమై); మలర్పురైయుమ్= పుష్పమువలె (మృదునై) ఉన్న; తిరు+ఉరువమ్= (దివ్య) దేహమును; మనమ్= మనస్సునందు, వైక్క= ఉంచుటకు; మాట్టాతే+ఆకిలుమ్= శక్తి లేకుండ ఉన్నపుడును; మాట్టా= (నిన్ను స్మరింప) యోగ్యతలేని; పల= పలు; శమయమ్= సమయ (మత)ములందు; మతి= మతిని, కొడుత్తాయ్= ఇచ్చినావు; నీ= నీవు; మలర్= వికసించిన, తుళాzయ్మాట్టే= తులసియందే; మనమ్= మనస్సును, వైత్తాయ్= ఉంచినావు (ఇందుచే); మా= గొప్ప; ఞాలమ్= లోకము; వరున్దాతే= బాధపడదా?

వివ:– ఓ శ్రియఃపతీ, ఈచేతనులు స్పృహణీయమైన నీ దివ్యమంగళ విగ్రహము యొక్క కల్యాణగుణ పరంపర ననుసంధించుట కసమర్థులైయున్న పరిస్థితియందు నీ వనేక మతములను కల్పించి వారికున్న ఆ సుంత జ్ఞానమును గూడ చెడగొట్టి నీవుమాత్రము వినోదము చూచుచుంటివి. ఇక ఇప్పుడీ అమాయక చేతనులు నిన్నాశ్రయించు మార్గమెట్టిదో తెలియుటలేదు గదా!

5. వరున్దాత వరుమ్ తవ త్త మలర్కతిరిన్ శుడరుడమ్బాయ్,
వరున్దాత ఞానమాయ్ వరమ్బిన్ఱి ముళుzతి యన్ఱాయ్,
ఒరుఙ్గాలమ్ నిగళ్zకాల ఙ్కళిzకాలమా యులకై,
ఒరుఙ్గాక వళిప్పాయ్శీ రెఙ్గులక్క ఓతువనే.

టీక :– వరున్దాత= శ్రమలేక; వరుమ్= వచ్చెడి; తవత్త= పూర్ణముగా, మలర్= వికసించుచున్న; కతిరిన్= కిరణములుగల; శుడర్= తేజోమయమైన; ఉడమ్బాయ్= దివ్యదేహము గలవాడవై; వరున్దాత= అనాయాసముగా (లభించిన); ఞానమాయ్= జ్ఞానముతో; వరమ్బు= అవధి, ఇన్ఱి= లేక; ముళుzతు= (సర్వ

పదార్థములందును) సంపూర్ణముగా; ఇయన్ఱాయ్= వ్యాపించియుండి, వరుమ్+కాలమ్= రాబోవు కాలమునకును, నికళ్zకాలమ్= గడచుచున్న కాలమునకును; కళిzకాలమ్+ఆయ్= గడచిన కాలమునకును (భూతభవిష్యద్వర్తమానకాలములకు) నిర్వాహకుడవై; ఉలకై= లోకమును, ఒరుఙ్గాక= ఒక విధముగా, అళిప్పాయ్= రక్షించునట్టి నీయొక్క; శీర్= (దివ్య) గుణములను, ఎఙ్గు= ఎక్కడ (ఎట్లు?); ఉలక్క= పూర్ణముగా; ఓతువన్= పేర్కొనగలను.

వివ:– స్వభావసిద్ధమై నిరవధిక తేజోమయమైన దివ్యమంగళవిశిష్టుడవగు నోస్వామీ, సదా సర్వలోకములను సమస్త చేతూచేతనములను అవలీలగా హేలగా రక్షించునట్టి నీ కల్యాణగుణములను సంపూర్ణముగా వర్ణింపదగిన శక్తి నా వాక్కుకు లేదు సుమా!

6. ఓతువా రోత్తెల్లా మెవ్వులక త్తెవ్వైయుమ్,
శాతువాయ్ నిన్ పుకళిzన్ఱకై యల్లాల్ పిఱితిల్లై;
పోతువాళ్z పునన్తుళాzయ్ ముడియినాయ్ పూవిన్మేల్
మాతువాళ్zమార్పివాయెన్ శొల్లియావ్వాళ్zత్తువనే.

టీక:– ఎ+ఉలకత్తు= సమస్తలోకములందలి; ఎ+ఎవైయుమ్= అనేకవిధములైన, ఓతువార్ అధ్యేతలయొక్క; ఓత్తు+ఎల్లామ్= వేదములన్నియును, శాతువాయ్= మంగళకరములైన; నిన్= నీ; పుకళిzన్= గుణములను, తకై+అల్లాల్= స్పృశించుటయేగాక; పిఱితు= వేరు, ఇల్లై= లేదు; పోతు= పుష్పములుగల; పునమ్= పుడమిపైనున్నట్లు వలె; వాళ్z= సుందరములగు; తుళాzయ్= తులసిమాల గల; ముడియినాయ్= కిరీటముగలవాడవై; పూవిన్+మేల్= పుష్పమున వాసముచేయుచున్న; మాతు= మాత (మహాలక్ష్మి); వాళ్z= నిత్యము నివసించు; మార్పినాయ్= వక్షముగల స్వామీ, ఎన్= ఏమి; శొల్లి= (అని) పల్కి; యాన్= నేను; వాళ్zత్తువన్= స్తుతింతును.

వివ:– వేదములన్నియు ఒక్క ముఖముగా కలసికూడ నీ దివ్యమంగళ విగ్రహ కల్యాణగుణసంపదను వర్ణించుటకై మహోత్సాహముతో ముందుకు

వచ్చిగూడ నీ యనంతగుణములందు కొన్ని వివరించుటతోనే అలసిపోవును. అపౌరుషేయములైన వేదముల మాటయే యిట్లుండ నాబోటి యల్పుడు శ్రియః పతి యగు నిన్నెట్లు వర్ణింపగలడు?

విశే :– ఇట –

శ్రు. : "యతో వాచో నివర్తన్తే; అప్రాప్య మనసా సహ"

అను శ్రుతి యుదాహార్యము. నిజము, వేదసూక్తములు గూడ కనీసము మనస్సుతోనైన ఆ పరమపురుషుని సమీపింప జాలవుగదా!

7. వాళ్zత్తువార్ పల రాక నిన్ను ళ్ళే నాన్ముకనై,
మూళ్zత్తనీరులకెల్లా మ్పడై యెన్ఱు ముతల్ పడైత్తాయ్,
కేళ్zత్తశీరరన్ముతలా క్కిళర్ తెయ్వమాయ్ క్కిళర్న్దు
శూళ్zత్తమరర్ తుతిత్తాలున్ తొల్పుకళ్zమాశూణాతే.

టీక :– వాళ్zత్తువార్= (నీకు) మంగళ మాలాపించువారు; పలర్= పలువురు; ఆక= ఉందురుగాక; నిన్నుళ్ళే= నీ సంకల్పమున; నాన్ముకనై= నలుమొగముల వానిని; (బ్రహ్మను) నీర్= నీటిచే; మూళ్zత్త= చుట్టబడిన; ఉలకు= లోకము; (లు) ఎల్లామ్= అన్నింటిని; పడై= సృష్టింపుము; ఎన్ఱు= అని, ముతల్= మొదట; పడైత్తాయ్= సృష్టించినావు; కేళ్zత్త= వర్ధిల్లుచున్న; శీర్= జ్ఞానముగల; అరన్= హరుడు; ముతలా= మొదలైన; కిళర్= వర్ధిల్లుచున్న (శక్తిగల); అమరర్= అమరులగు; (చావులేని) తెయ్వమ్+ఆయ్= దేవతలందరును; కిళర్న్దు= ఉద్యక్తులై; శూళ్zత్తు= చుట్టుకొని (వ్యాపించి); తుతిత్తాల్= స్తుతించినచో; ఉన్= నీ; తొల్= తొలి (అనాది); పుకళ్z= గుణములు; మాశూణాతే= మాసిపోవా?

వివ :– జ్ఞానవంతులను సమర్థులునైన బ్రహ్మరుద్రేంద్రాదులు గూడ సకలభువన స్రష్ట వైన నీ గుణములలో కొంతభాగ మైనను కొని యాడలేరు. తమతమ శక్తికి బుద్ధికి తగినట్లు వారు నుతించినను సర్వేశ్వరుని సుగుణసంపద

వారు స్తుతించినంత మాత్రమేగాని యంతకుమించి లేదు అని లోకులు తలంచు ప్రమాదముగూడ నున్నది. కాన వారి స్తుతిచే నీ గుణములకు లోపముగూడ కలుగు నవకాశమున్నది.

విశే :– ఇట –

శ్లో॥ స్వాభావికానవధికాతిశయేతృత్వం
నారాయణస్త్వయి న మృష్యతి వైదికః కః?
బ్రహ్మా శివః శతమఖః పరమః స్వరాడి–
త్యేతేపి యస్య మహిమార్ణవ విప్రుషస్తే

– అను స్తోత్రరత్నశ్లోక ముదాహార్యము.

బ్రహ్మరుద్రేంద్రాదులు గూడ నీమహిమార్ణవము నందలి బిందు మాత్రమే గదా! అంత గొప్పవారే నుతింపజాలని నిన్ను నేనెట్లు నుతింప గల నని ఆళ్వారులు పలుకుట యెంత హృద్యముగా నున్నదో!

8. మాశూణాచ్చుడ రుడమ్బాయ్ మలరాతు కువియాతు,
మాశూణాజ్ఞానమాయ్ముళుzతుమాయ్ముళుzతియన్ఱాయ్
మాశూణా వాన్ కోలత్తమరర్కోన్ వళిzప్పట్టాల్,
మాశూణా వునపాత మలర్ చ్చోతి మళుzజ్గాతే.

టీక:– మాశూణా= మచ్చలేని; శుడర్= తేజోమయమైన; ఉడమ్బాయ్= దివ్యవిగ్రహము గలిగి; మలరాతు= వృద్ధిలేనిదియు; కువియాతు= నాశము లేనిదియు; మాశూణా= (సంశయాది) దోషములు లేనిదియగు; ఞానమ్+ఆయ్= జ్ఞానముగలవాడవును; ముళుzతుమాయ్= సమస్తమును నీకు శరీరముగా గలిగి; ముళుzతు= ఆ వస్తువులు (అన్నింటికి), ఇయన్ఱాయ్= నిర్వాహకుడవగు స్వామీ; మాశూణా= మాలిన్యములేని, వాన్= విలక్షణ మగు; కోలత్తు= (జ్ఞానమను) భూషణముగల; అమరర్కోన్= దేవతలకు స్వామి (అగు బ్రహ్మ); వళి(జి)+పట్టాల్=

స్తుతించుటకు సమ్మతించినచో; మాశూణా= పరిశుద్ధమగు; ఉన= నీ; పాతమ్+మలర్= (శ్రీ) పాదపద్మములయొక్క, శోతి= జ్యోతి; మళుzజ్గాతే= మాసిపోదా!

వివ : అత్యుజ్జ్వల దివ్యవిగ్రహముతో విరాజిల్లుచు దివ్యజ్ఞానముతో నొప్పారు నోశ్రియఃపతీ, జ్ఞానాధికుడగు చతుర్ముఖుడుగూడ నిన్ను నుతింపజాలడుగదా.

9. మళుzజ్గాతవై నుతియ శక్కరనల్వలత్తైయాయ్,
తొళుzజ్గాత ఱ్కళి అళిప్పాన్ పుళ్ళూర్న్దు తోన్ఱినై యే;
మళుzజ్గాత ఞానమే వడై యాక మల రులకిల్
తొళుzమ్బాయార్క్కళిత్తాలున్ శుడర్ చ్చోతిమఱైయాతే,

టీక :– మళుzజ్గాత= మొక్కవోవని; వై= వాడియైన; నుతియ= అంచులుగల; శక్కరమ్= (సుదర్శన) చక్రమును; నల్= మనోజ్ఞమైన; వలత్తైయాయ్= కుడిచేతియందుగలవాడవై; తొళుzమ్= కైంకర్యమున; కాతల్= ఆశగల; కళిరు= గజేంద్రుని; అళిప్పాన్= రక్షించుటకై; పుళ్= గరుత్మంతుని; ఊర్న్దు= నడిపించుకొని; తోన్ఱినైయే= ప్రకాశించితివిగదా!; మలర్= నాభికమలమందున్న; ఉలకిల్= లోకమున; తొళుzమ్బాయార్క్కు= నిన్నాశ్రయించినవారికి; మళుzజ్గాత= మరపులేనట్టి; (అమోఘమైన) ఞానమ్= (సంకల్పరూప) జ్ఞానమును; పడై+ఆక= సాధనముగా చేసికొని; అళిత్తాల్= కృపచేసినచో; ఉన్= నీ; శుడర్= ఉజ్జ్వలమైన; శోతి= తేజస్సు; మఱైయాతే= మాసిపోదా? (మరగుపడదా)

10. మఱైయాయ నాల్వేతత్తుళ్నిన్ఱ మలర్ చ్చుడరే,
ముఱైయాలివ్వులకెల్లా మ్పడై త్తిడన్దుణ్డుమిళ్zన్దళన్దాయ్,
పిఱైయేఱుశడైయానుమ్ నాన్ముకను మిన్దిరనుమ్,
ఇఱైయాత లఱిన్దేత్తవీత్తిరుత్త లితు వియప్పే.

టీక :– మఱైయాయ= (భక్తులు కానివారికి తన అర్థము) మరగుపరచెడి; నాల్= నాలుగు; వేతత్తు= వేదములకు; ఉళ్నిన్న= తాత్పర్యార్థమైయున్న; మలర్= పూవువలె భోగ్యమైన; శుడరే= జ్యోతిస్స్వరూపుడా; ముఱైయాల్= తనవంతగుటచే; ఇ+ఉలకు+ఎల్లామ్= ఈ లోకమంతయును; పడైత్తు= సృజించి; ఇడన్దు= (అండభిత్తినుండి) విడదీసి; ఉణ్డు= (దానిని) ఆరగించి; ఉమిళ్zన్దు= వెలికిగ్రక్కి; అళన్దాయ్= (దానిని) కొలిచిన స్వామీ; పిఱైయేఱు= చంద్రకళాధరుడును; శడైయానుమ్= జటాధరుడునగు రుద్రుడును; నాల్+ముకనుమ్= నలుమొగముల దేవుడును; ఇన్దిరనుమ్= ఇంద్రుడును; ఇఱైయాతల్= నీ స్వామిత్వమును; అఱిన్దు= తెలిసికొని; ఏత్త= స్తుతించుటకై; వీత్తిరుత్తల్= (స్వామిత్వము ప్రకటమగునట్లు) వేంచేసియుండుట అను; ఇతు= ఇది (ఈ పద్ధతి) వియప్పే= ఆశ్చర్యమా!

వివ :– చతుర్వేదతాత్పర్యమును సుమసుకుమారమును అగు జ్యోతిస్స్వరూపము గల స్వామీ, నీచే సృష్టింపబడిన బ్రహ్మ రుద్రేంద్రాది దేవత లందరును అపౌరుషేయ మైన సకల వేదములును నిన్నే సర్వేశ్వరుడుగా ప్రతిపాదించుచున్నవిగదా! అఖిలభువనజన్మ స్థేమభంగాదిలీలుడ వగు నిన్ను పైవా రందరును సర్వస్వామిగా నెరిగి కీర్తించుటలో నాశ్చర్య మావంతయును లేదుగదా!

11. వియప్పాయ వియప్పిలామెయ్ ఞానవేతియనై,
శయప్పుకళాzర్ వల్వళుzమ్ తడఙ్కురుకూర్ చ్చడకోపన్,
తుయక్కిన్ఱి తొళుzతురైత్త వాయిరత్తు ళిప్పత్తుమ్,
ఉయక్కొణ్డు పిఱప్పఱుక్కు మొలిమున్నీర్ ఞాలత్తే.

టీక: వియప్పాయ= (మరొకరి విషయమున) ఆశ్చర్యకరములును; వియప్పు+ఇల్లా= (సర్వేశ్వరుని విషయమున) ఆశ్చర్యకరములు కాని వియునగు (దివ్యచేష్టలు కలిగి); మెయ్= సత్యమైన; ఞానమ్= జ్ఞానమును ప్రతిపాదించెడి, వేతియనై= వేద ప్రతిపాదు డగు శ్రియఃపతిని; శయమ్= (సంసారము) జయించుటచే;

(సంపాదింపబడిన); పుకళాzర్= కీర్తిగల; పలర్= పలు; (శ్రీవైష్ణవులు); వాళుzమ్= (సుఖముగ) వేంచేసియున్న; తుడమ్= విశాల మైన; కురుకూర్= కురుకాపురి (కి నాథు లగు); శడకోపన్= నమ్మాళ్వారులు; తుయుక్కు+ఇన్ఱి= సంశయము లేక; తొళుzతు= ఆశ్రయించి; ఉరైత్త= అనుగ్రహించిన; ఆయిరమ్+ఉళ్= వేయి (పాశురముల)లో; ఇ+పత్తుమ్= ఈ పదియును; ఒలి= శబ్దించుచున్న, మున్నీర్= (నదినీరు, ఊటనీరు, వాననీరు అను) మూడు విధముల నీరు గల, ఞాలత్తు= భూమియందున్న వారిని, ఉయ+కొణ్గు= ఉజ్జీవింపజేసికొని; పిఱప్పు= జన్మమును; అఱుక్కుమ్= ఛేదించును.

వివ :– విరాగు లగు వైష్ణవాగ్రేసరులు నివసించునట్టి కురుకాపురి కధిపతి శఠకోపదివ్యసూరి. ఆయన యనుగ్రహించిన వీ పది పాటలు. అత్యాశ్చర్యకర దివ్యచేష్టితుడును వేదవేద్యుడును నగు శ్రియఃపతియే యీ గాథాదశకమునకు విషయము. తమను భక్తితో ననుసంధించు (పఠించు) వారి కీ పాశురములే సంసారవిము క్తి ననుగ్రహింపగలవు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

మున్నీర్ ఞాలమ్

అవ : అళzకర్ అను సుందరబాహుస్వామి యొక్క అపరిచ్ఛిన్నస్వరూప రూపగుణ సంపదను పరిపూర్ణముగా ననుభవింప నాశించికూడ అది లభింపనందున ఆళ్వారులు మిక్కిలి దుఃఖించుచుండగా సర్వేశ్వరు డేతెంచి "వేంకటాద్రికి వచ్చి నన్ను మీయిచ్ఛవచ్చిన ట్లనుభవింపు"డని యానతిచ్చెను. ఆ విషయ మిట వర్ణితము.

*** 1. మున్నీర్ ఞాలమ్పడై త్త వెమ్ముకిల్వణ్ణనే,**
అన్నాళ్నీతన్ద వాక్కైయి న్వళిzయుళzల్వేన్,
వెన్నాళ్నోయ్వీయ వినైకళై వేరఱప్పాయ్న్దు,
ఎన్నాళ్ యానున్నై యినివన్దు కూడువనే.

టీక:– ము+నీర్= మూడు విధముల నీరుగల; ఞాలమ్= భూమిని; పడైత్త= సృష్టించిన; ఎమ్= మా; ముకిల్వణ్ణనే= మేఘము వంటి స్వభావము గల శ్రియః పతీ; అ+నాళ్= ఆసృష్టికాలమున; నీ= నీవు; తన్ద= ఇచ్చిన; ఆక్కైయిన్వళిz= శరీరము మార్గమున (పోయి); ఉళzల్వేన్= (దారితప్పి) తిరుగుచున్నాను; వెమ్= క్రూరమైన; నాళ్= (ఈ) దినములందు; నోయ్= (నీ) విరహ దుఃఖము; వీయ= నశించునట్లు; వినైకళై= పాపములను; వేరఱ= వ్రేళ్ళతో (సమూలముగ); పాయ్న్దు= త్రెంచుకొని; యాన్= నేను; ఉన్నై= నిన్ను; వన్దు= వచ్చి; ఇని= ఇక; ఎ+నాళ్= ఏనాడు; కూడువన్= చేరెదనో (గదా).

వివ:– ఓ స్వామీ, నీవు శ్రియఃపతివిగాన సహజ కరుణోదారుడవై సకలచేతనములకును కర చరణాద్యవయవములనిచ్చి వారి ననుగ్రహించితివి గదా! అట్లయ్యు నీవిచ్చిన యీ శరీరముచే నీ కైంకర్యము చేయక భగవత్ పరాధీనత మాని యింద్రియ పరాధీనుడనై అయ్యో, భీకర సంసార కాననమున పరిభ్రమించుచు దరిగానక మహాదుఃఖము ననుభవించుచున్నానే! నామూర్ఖత

కంతులేకున్నది గదా! ఇట్టి దుఃఖమునకు కారణమైన నాపాపమును సమూలముగ ఛేదింపదగిన శక్తిసామర్థ్యములు నీకుమాత్రతమే గలవుసుమా. నే నేనాడువచ్చి నీపాదమూలమున చేరుదునో గదా!

విశే : అద్వితీయ కృష్ణభక్తి పరినిష్ఠితుడు సూరదాస మహాకవి రచితమగు పదము నిప్పట్టున పరిశీలింతము :-

వ॥ మోసమ కౌన కుటిలఖలకామీ,
జినతను దియో తాహి బిసరాయో, ఐసో నమకహరామీ;
భరిభరి ఉదరవిషయకోం ధాయో జైసే నూకరగ్రామీ
హరిజనఛాండి హరీబిముఖనకీ నిసిదిన కరత గులామీ;
పాపీకౌన్ బడోజగమోతే సబపతితనమే నామీ
నూరపతితకోతౌర్ కిహాంహై, తుమబిను శ్రీపతిస్వామీ.

ప్రభూ! నావంటి కుటిలుడు ఖలుడు ఈ లోకమున మరొకరెవరున్నారు? శరీరమెవరిచ్చిరో వారినే మరచుటయా? ఎంతటి విశ్వాసఘాతుకత! పందివలె ఉదరపోషణకు విషయసుఖానుభవమునకు మాత్రమే ప్రాముఖ్య మిచ్చినానే! హరిభక్తులను విడనాడి హరిభక్తివర్జితుల సేవతోనే జన్మము గడపివేసినాను గదా! అయ్యో, మిక్కిలి పతితుడనైపోయినానే! నన్ను మించిన పతితుడు కానరాడుగదా! అనాథనాథుడవగు నీవుతప్ప ఈ సూరదాసుకు దిక్కెవరు స్వామీ శ్రీపతీ!

2. వన్మా వైయ్య మళన్ద వెమ్ వామనా, నిన్
పన్మామాయ ప్పల్ పిఱవియి ఱ్ఱడికిన్ఱయాన్,
తొన్మా వల్వినై త్తొడర్కళై ముతలరిన్దు,
నిన్మాతాళ్ శేర్న్దు నిఱ్ వతెఱ్ఱాన్ఱుకొలో.

టీక:- వల్= కఠినమైన; మా= విశాలమైన; వైయమ్= భూమిని; అళన్ద= కొలిచిన; ఎమ్= మా; వామనా= వామనుడ వైన స్వామీ; నిన్= నీ; పల్= పలు

(దేవ మనుష్యాది భేదములు గల); పిఱ వియిల్= జన్మములందు; పడికిన్ఱ= అమరి (పడి) యున్న; యాన్= నేను; తొల్= అనాదియు; మా= అంతులేనివియు; వల్= విడిపింప నశక్యమైనవియు నగు; వినై= పాపములు అను; తొడర్కళై= సంకెళ్ళను; ముతల్= మొదలంట; అరిన్దు= ఛేదించి; నిన్= నీ; మా= శ్లాఘ్యమైన; తాళ్= (దివ్య) చరణములను; శేర్న్దు= చేరి; నిఱ్పతు= నిలచి (స్థిరముగా) ఉండుట; ఎఱ్ఱాన్ఱుకొలో= ఏదినమందో (గదా).

వివ:- ఓ స్వామీ, సకల చేతనులును ఆశ్రయించుటకు వీలుగ అత్యంత సులభుడవై నీవు వామనుడవై యీ భువి నవతరించి దానిని కొలిచిన శుభసమయమున నేను లేకపోతిని గదా! అయ్యో! ఇపు డా యవతారసందర్శనము నాకు లభింపదు గదా! ఇక నే నీ సంసారబంధము వదలి నీపాద మూలము నెట్లు చేరగలను!

3. కొల్లామాక్కోల్ కొలై శెయ్తు పారతప్పోర్,
ఎల్లాచ్చేనై యు మిరునిల త్తవి త్త వెన్దాయ్,
పొల్లా వాక్కైయిన్ పుణర్వినై యఱుక్కలఱా,
శొల్లాయా నున్నై చ్చార్వతోర్ శూళ్zచ్చియే.

టీక:- కొల్లా= (శత్రువులను) చంపుటకు గాక; మా= గుఱ్ఱములను తోలుటకు సాధ్యమైన; కోల్= కోల (జాటీకఱ్ఱ)ను; కొలై= చంపుటకు (సాధనముగా చేసికొని); ఎల్లా= సమస్తమగు; చేనైయుమ్= సేనలను; ఇరు= విశాలమయిన; నిలత్తు= (కురు) క్షేత్రమున; అవిత్త= సంహరించిన; ఎన్దాయ్= ఓ స్వామీ; పొల్లా= క్రూర మైన; ఆక్కైయిన్= శరీరముయొక్క; పుణర్వినై= సంబంధమును; అఱుక్కల్= ఛేదింప యత్నించినను; అఱా= తెగదు; యాన్= నేను; ఉన్నై= నిన్ను; శార్వతు= పొందుటకు; ఓర్= ఒక; శూళ్zచ్చి= ఉపాయము; శొల్లాయ్= చెప్పుమా.

వివ :- అర్జునునకు సారథ్యము చేయుచు ఆయుధ మెత్తకుండగనే కురుక్షేత్ర సంగ్రామమున కౌరవపాండవ సేనలను మట్టుపెట్టిన మహాబుద్ధిశాలివిగదా

నీవు. అట్టి నీకు నేను చేసిన ఘోరపాపముల నుండి నన్ను విడిపించుట ఒక కష్టమా? నా పాపజాలమును ఛేదించి నిన్ను చేరు నుపాయము నీవే తెలియజేయకున్న అయ్యో, నాకేది యేడుగడ!

4. శూళ్zచ్చి ఞానచ్చురొళియాకి, యెన్ఱుమ్
ఏళ్zచ్చి క్కేడిన్ఱి యెఙ్గణుమ్ నిఱైన్ద వెన్దాయ్,
తాళ్zచ్చి మత్తైఙ్గున్దవిర్ న్దు నిన్ తాళిణైక్కీళ్z,
వాళ్zచ్చియాన్ శేరుమ్వకై యరుళాయ్వన్దే

టీక :– శూళ్zచ్చి= (అంతట) చుట్టుకొని (వ్యాపించి); ఒళి= ప్రకాశించుచున్న; ఞానమ్= జ్ఞానముగలవాడవై; శుడర్+ఒళి ఆకి= తేజస్స్వరూపుడవై; ఎన్ఱుమ్= ఎల్లప్పుడును; ఏళ్zచ్చి= వృద్ధియు; కేడు= నాశనమును; ఇన్ఱి= లేక; ఎఙ్గణుమ్= అంతట; నిఱైన్ద= నిండియున్న; ఎన్+తాయ్= ఓస్వామీ, మత్తు= మరి ఒక విషయమున; ఎఙ్గుమ్= ఎక్కడను; తాళ్zచ్చి= దైన్యమును; తవిర్న్దు= వదలి; నిన్= నీ; తాళ్z+ఇణై+కీళ్z= (శ్రీ) పాదద్వయముక్రింద వాళ్zచ్చి= సుఖముగా నుండుటను; యాన్= నేను; శేరుమ్వకై= పొందునట్టి విధమును; వన్దు= వచ్చి; అరుళామ్= అనుగ్రహింపుమా!

వివ :– సర్వజ్ఞుడవై, సర్వగతుడవై, వృద్ధిక్షయహీనుడవై. తేజః స్స్వరూపుడవై, సర్వవ్యాపివైన శ్రియఃపతీ! విషయాంతరములందు నా యాస్థను ఛేదించి నీ శ్రీచరణకమలములను చేరునట్లు నీవు నాకనుగ్రహించిన చాలును వేరేమియు కోరను.

5. వన్దాయ్పోలేనన్దు మెన్మన త్తినైనీ,
శిన్దామల్ శెయ్యా యితువేయితు వాకిల్,
కొన్దార్ కాయావిన్ కొళుzమలర్ తిరునిఱ త్త
వెన్దాయ్, యానున్నై యెఙ్గువన్దణుకిఱ్పనే.

టీక :– వన్దాయ్పోలే= వచ్చి (ప్రహ్లాదునకు) సేవసాధించినట్లు; వన్దుమ్= వచ్చియైనను; ఎన్= నా; మనత్తినై= మనస్సును; శిన్దామల్= చెదరిపోకుండ; శెయ్యాయ్= చేయవు గదా! ఇతువే= ఇదే (ఈ ఉపక్షయే); ఇతువు+ఆకిల్= (నీ) స్వభావమైనచో; కొన్దు= (పూల) గుత్తులచే; ఆర్= నిండిన; కాయావిన్= అగిసె చెట్టుయొక్క; కొళుz= వికసించిన; మలర్= పుష్పముయొక్క; తిరు= అందమగు; నిఱత్త= రంగుగల; ఎన్దాయ్= (మా) స్వామీ; యాన్= నేను; ఉన్నై= నిన్ను; ఎఙ్గు= ఎచ్చటికి; వన్దు= వచ్చి; అణుకిఱ్పన్= పొందగలను!

వివ :– నీలఘనశ్యామా, గుణధామా, పూర్వము నీవు రామకృష్ణాద్యవ తారములు ధరించినపుడు నేను పుట్టలేదు. నన్ను రక్షించుటకు ప్రత్యేకముగ నీవొక యవతారమెత్తక తీరదుసుమీ. అది కుదరనిచో కనీసము నరసింహావతార మెత్తినట్లొక క్షణమాత్ర మయినను నీవు నాకు సేవ సాయింపక తప్పదు సుమా! నీవు పేక్షించిన నాకేది దారి!

6. కిఱ్పన్కిల్లే నెన్ఱిలన్ మునానాళాల్
అఱ్పశారఙ్గ ళవై శువై త్తకన్ఱొళిzన్దేన్,
పఱ్పల్లాయిర ముయిర్ శెయ్త పరమా, నిన్
నఱ్పొఱ్చోతిత్తా ళణుకువతె ఞ్ఞాన్దే

టీక:– కిఱ్పన్= (సత్కర్మలు) చేసెదను; కిల్లేన్= (అసత్కార్యములు) చేయను; ఎన్ఱు= అని; ఇలన్= చెప్పకపోతివి; మునానాళాల్= చిరకాలమునుండి; అఱ్పశారఙ్గళ్= అల్పసార (సుఖ)ములు గల, అవై= వానిని (శబ్దాది విషయములను); శువైత్తు= అనుభవించి; అకన్ఱు= తొలగి; ఒళిzన్దేన్= పోతిని; పల్+పల్= అనేకవిధములై; అయిరమ్= వేలకొలది; ఉయిర్= ప్రాణులను; శెయ్త= చేసి (సృష్టించి) న; పరమా= పరము (సర్వాధికు)డా; నిన్= నీ; వల్= విలక్షణమై; పోన్= స్పృహణీయమై; శోతి= తేజోమయమైన; తాళ్= (శ్రీ) చరణములను, నఱుకువతు= పొందుట; ఎఞ్ఞాన్ఱు= ఎప్పుడో (గదా).

వివ :– ఓ శ్రియఃపతీ, సత్కర్మ లాచరించి అసత్కర్మలను వదలి శాస్త్రవిధిని విసర్జించి స్వేచ్ఛాచారినై సంసారమున మునిగియున్న నాకు నీ సేవకై నీవే హస్తపాదాదుల నిచ్చినావు. ఇంతచేసినను నాకు జ్ఞానము రాలేదు. అయినను నీ శ్రీపాదభక్తిని నా కనుగ్రహించి తీరవలెసుమా!

విశే :– ఇట నీశ్లోక భావమనుసంధేయము:–

శ్లో॥ తృష్ణాతోయే మదనపవనోద్ధూతమోహోర్మిమాలే
దారావర్తే తనయసహజగ్రాహ సంఘాకులే చ,
సంసారాఖ్యే మహతి జలధౌ మజ్జతాం నస్త్రిధామన్
పాదాంభోజే వరద! భవతో భక్తినావం ప్రయచ్ఛ!

ఈ లోకమే యగాధజలధి. తృష్ణ యందలి నీరము. మదనుడను పవనుడు మోహమను అలలను అందు రేపుచుండును. భార్యలే యందలి సుడిగుండములు, సుతసోదరాదు లందు సంచరించు భీకరమకరసంతతి, జనార్దనా, అట్టి యాయగాధసంసారసాగరమున మునిగిపోవుచున్న మాకు నీపాదభక్తి యను నావ ననుగ్రహించి దయతో దరిచేర్పుమా!

7. ఎఱ్ఱాన్నునామిరు న్దిరు న్దిరఙ్గి నెఞ్జే
మెయ్ఞ్ఞానమిన్ఱి వినైయియల్ పిఱప్పళుzన్ది,
ఎఱ్ఱాన్నుమెఙ్గుమొళిz వఱనిఱైన్దు నిన్ఱ,
మెయ్ఞానచ్చోతి క్కణ్ణనై మేవుతుమే.

టీక:– నెఞ్జే= ఓ మనసా; ఎఱ్ఱాన్నుమ్= సదా; ఇరున్దు+ఇరున్దు= ఉండి యుండి; ఇరఙ్గి= దుఃఖపడి; మెయ్ఞానమ్= తత్త్వజ్ఞానము; ఇన్ది= లేక; వినై= పాపములచే; ఇయల్= ప్రవర్తింపబడిన; పిఱప్పు= జన్మలలో; అళుzన్ది= ఇఱుకుకొనిపోయిన, నామ్= మనము; ఎఱ్ఱాన్నుమ్= సర్వకాలములందును; ఎఙ్గుమ్= సర్వదేశములందును; ఒళిzవర= ఒక వస్తువునుగూడ వదలక; నిఱైన్దు= సంపూర్ణముగా; నిన్ఱు= నిలిచి (వ్యాపించి) ఉండి; మెయ్= సంకోచములేని; ఞానమ్= జ్ఞానమనెడి; శోతి= జ్యోతి (తేజస్సు) గల; కణ్ణనై= (శ్రీ)కృష్ణుని; మేవుతుమే= పొందనగునా!

వివ :– ఓ మనసా, తత్త్వజ్ఞానవిహీనులమై యనాది పాపవాసనావాసితులమై సంసార సముద్రమున మునిగియున్న మనకు సర్వదేశ సర్వకాల సర్వావస్థలందును సర్వవ్యాపకుడై సర్వజ్ఞుడైన శ్రియఃపతిని పొందుట శశవిషాణ ప్రాయమే కాన నీ వావిషయమున త్వరపడి లాభము లేదు. నిదానముగా కృషి చేయవలసి యుండును సుమా!

8. మేవుతున్బవినైకళై విడుత్తుమిలేన్,
ఓవుతలిన్ఱి యునకళz ల్వణఙ్గిత్తిలేన్,
పావుతొల్ శీర్కణ్ణా వెన్ పరఇళ్ళుదరే,
కూవుకిన్ఱేన్ కాణ్బా నెఙ్గెయ్ తక్కూవువనే.

టీక :– మేవు= సంచిత మైన; తున్బమ్+వినైకళై= దుఃఖహేతువులగు పాపములను; విడుత్తుమ్+ఇలేన్= విడిపించుకొనజాలకున్నాను; ఓవుతల్+ఇన్ఱి= విశ్రాంతి లేక; ఉన= నీ; కళzల్= (శ్రీ) చరణము లను; వణఙ్గిత్తిలేన్= ఆశ్రయింపకపోతిని; పావు+తొల్= ప్రసిద్ధమై అనాది యైన; శీర్= కల్యాణగుణములు గల; కణ్ణా= (శ్రీ) కృష్ణా; ఎన్= నా; పరమ్+శుదరే= పరంజ్యోతీ; కాణ్బాన్= (నీ) సేవకై; కూవుకిన్ఱేన్= పిలచుచున్నాను; ఎఙ్గు= ఎచ్చట; ఎయ్ త= (నిన్ను) పొందుటకు; కూవువన్= పిలతును?

వివ :– సర్వలోక విశ్రుత కల్యాణగుణసంపన్నుడ వగు స్వామీ, నా పాపముల కింతవరకు ప్రాయశ్చిత్తము చేసికొన జాలనైతిని, నీ శ్రీ పాదములను తదేకచిత్తుడనై యాశ్రయింపనైన యత్నింపలేదు. ఇట్టి స్థితిలో ఎంతో సాధనానుష్ఠానము లాచరించిన వారివలె నన్ను రక్షింప రమ్మని నిన్ను

పిలచుచున్నాను. ఇంత తేలికగా నిన్ను పొందుట సాధ్యమా? ఇక నెచ్చట నెట్లు నిన్ను పొందెదను!

9. కూవిక్కూవి క్కొడు వినై తూత్తుళ్ నిన్ఱు,
పావియేన్ పలకాలమ్ వళిzతి కైత్తల మరుకిన్ఱేన్,
మేవియన్ఱానిరై కాత్తవ నులక మెల్లామ్
తావియ వమ్మానై, ఎఙ్గిని త్తలైప్పెయ్‌వనే.

టీక :- కొడు= క్రూరములైన; వినై= పాపములయొక్క; తూత్తుళ్= (సమూహ మను) అడవిలో; నిన్ఱు= నిలచి (ఉండి); కూవి+కూవి= పిలచి పిలచి; పలకాలమ్= చాల కాలముగా; వళిz= దారి; తికత్తు= తప్పి; అలమరు కిన్ఱేన్= పరిభ్రమించుచున్న; పావి+ఏన్= పాపినైన నేను; అన్ఱు= అపుడు; మేవి= ఉండి; ఆ+నిరై= గోగణమును; కాత్తవన్= కాపాడిన వాడును; ఉలకమ్+ఎల్లామ్= లోకములన్నిటిని; తావియ= కొలిచినవాడును అయిన; అమ్మానై= (నా) స్వామిని; ఇని= ఇక; ఎఙ్గు= ఎచ్చట (కు వెళ్ళి), తలై+పెయ్వన్= పొందగలను!

వివ :- ఘోరపాపాక్రాంతుడనై చిరకాలము సంసారమున మునిగి దారి తప్పి తిరుగుచుంటిని. త్రివిక్రమాద్యవతారము లెత్తి నీవు శిష్ట రక్షణ చేసినపుడు నిన్ను సేవింప జాలనైతిని. చేతులు కాలిన పిమ్మట ఆకులు పట్టుకొన్నట్లు ఇప్పుడు విచారించిన నేమి లాభము? ఇకనైన నిన్ను చేరు నుపాయ మనుగ్రహింపుము.

10. తలైప్పెయ్ కాలమ్ నమన్ఱమర్ పాశమ్ విట్టాల్,
అలైపూణుణ్డు మవ్వల్ల లెల్లా మకల,
కలైప్పల్ ఞాన త్తెన్ కణ్ణనైక్కణ్డుకొణ్డు,
నిలైప్పె త్తెన్నెఞ్జమ్పెత్తతు నీడుయిరే.

టీక :- నమన్ తమర్= యమదూతలు; తలైప్పెయ్ కాలమ్= చుట్టు ముట్టినపుడు; పాశమ్= పాశ మను ఆయుధమును; విట్టాల్= (నాపై) విసరినచో;

అలై+పూణుణ్డుమ్= (అపుడు కలుగు) దుఃఖాతి శయము వలెనున్న; అ+అల్లల్+ఎల్లామ్= ఆ (భగవద్విరహ జన్య) దుఃఖమంతయు; అకల= నశించునట్లు; పల్= పలు; కలై= వేదములచే; ఞానమ్= తెలిసికొనదగిన; ఎన్= నా; కణ్ణనై= కృష్ణుని; కణ్డు కొణ్డు= సేవించి; ఎన్+నెఞ్జమ్= నా మనస్సు; నిలై+పెత్తు= నిలకడ నందినది; ఉయిర్= (నా) ఆత్మ (గూడ); నీడు= నిత్యత్వమును; పెత్తతు= పొందినది.

వివ :- భగవద్విరహార్తిచే ఆళ్వారు లిట్లు చిరకాలము తహ తహ లాడగా కరుణించి శ్రియఃపతి వచ్చి వారికి సేవ సాయించెను ఆళ్వారులపుడు ఎంత త్రావినను తృప్తినీయని ఇంకను సేవింపవలెనని ఆశ కల్గించునట్టి యమృతమువలెనున్న యా స్వామిని సేవించి – "ఓ ప్రభూ నీ దర్శనముచే నీ వియోగ దుఃఖము కొంత శమించినది. అది మరణకాలమున యమభటుల పాశములచే కలుగు బాధవలె నత్యంత క్రూరమైనది గదా! ఆ బాధనుండి నేనును నా మనస్సును ఎట్లో బైట పడినాము" అని పలికిరి.

***11. ఉయిర్ కళెల్లావులకు ముడై యవనై**
కుయిల్ కొళ్ శోలై త్తెన్ కురుకూర్ చ్చడకోవన్;
శెయిరిల్ శొల్లిశైమాలై యాయిరత్తు ళిప్పత్తుమ్,
ఉయిరిన్మే లాక్కై యూనిడై యొళిzవిక్కుమే.

టీక :- ఎల్లామ్= అన్ని; ఉలకు= లోకములను; ఉయిర్‌కళ్= (అందలి ప్రాణులను); ఉడైయవనై= కలిగియున్న శ్రియఃపతి నుద్దేశించి; కుయిల్‌కొళ్= కోకిలలు నిండిన; శోలై= తోటలు గల, తెన్= సుందర మైన; కురుకూర్ శడకోపన్= కురుకా పురాధిపతి యగు శఠకోపయోగి; శొల్= సాయించిన; శెయిర్+ఇల్= దోషము లేని; ఇశై= రాగముతో గూడిన; శొల్ మాలై= శబ్దములతో (కట్ట బడిన వాగ్రూప) మాలయగు; ఆయిరత్తుళ్= వెయ్యి పాశురములందలి; ఇ+పత్తుమ్= ఈ పదియును; ఉయిరిన్ మేల్= ఆత్మమీదనున్న; ఊనిడై= మాంసమయమైన; ఆక్కై= శరీరమును; ఒళిzవిక్కుమ్= నశింపజేయును.

వివ :– సకలచేతనాచేతనశరీరి యగు శ్రియఃపతి విషయమై నమ్మాళ్వారు లను గ్రహించిన యీ పది పాశురములను పాడుకొనువారు సంసార బాధ వదలి నిరతిశయబ్రహ్మానందానుభవమున మునిగిపోవుదురు.

విశే :– ఇట నీ పద్యభావము నప్పియున్నది గదా!

ప॥ ఉత్తరోత్తర ముత్కర్ష ముట్టిపడెడు
నట్లు శ్రీముఖ సూ క్తి మాకై రచించి
యిచ్చినట్టి యా శఠకోపు నిద్ధగుణుని
తలచి మరచెద మీషణతాపతతిని.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

ఒళిzవిల్ కాల మెల్లామ్

అవ :– వేంకటాద్రియందు వేంచేసియున్న స్వామి శ్రీచరణ కమల కైంకర్యమే ఆవశ్యకమని ఆళ్వారు లుద్బోధించుచున్నారు.

*** 1. ఒళిzవిల్ కాలమెల్లా ముడనాయ్ మన్ని,**
వళుzవిలా వడిమై శెయ్య వేణ్డునామ్,
తెళిzకురలరువి త్తిరు వేఙ్గడత్తు,
ఎళిzల్ కొళ్ శోతి యెన్నై తన్నైతన్నైక్కే.

టీక : తెళిz= గంభీరముగా; కురల్= ధ్వని చేయుచున్న; అరుచి= కొండచరియలు గల; శోతి= తేజోమయవిగ్రహము గల; తిరువేఙ్గడత్తు= తిరుపతియందున్న; ఎన్నై తన్నై తన్నైక్కు= నా తండ్రి తాత మొదలగు వారికి గూడ కారణభూతునకు (శ్రీనివాసునకు); నామ్= మనము; ఒళిzవు+ఇల్= తెంపులేని; కాలమ్+ఎల్లామ్ కాలమంతయు; ఉడన్+ఆయ్= సర్వదేశములందును; మన్ని= అమరియుండి; వళుzవు+ఇలా= ఒక కైంకర్యము (గూడ) వదలక; అడిమై= కైంకర్యము; శెయ్యవేణ్డుమ్= చేయవలెను.

వివ : ఓ వైష్ణవ స్వాములారా! చుట్టును కొండచరియలలో సెలయేళ్ళు చెవుల కింపుగ మ్రోగుచు పారుచున్న వేంకటాద్రి యందు వేంచేసి భక్తులకు సేవ ననుగ్రహించుచున్న సుందర మూర్తి శ్రీనివాసునకు మనము సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును సర్వవిధ కైంకర్యములను చేయవలెను సుడీ.

2. ఎన్నై తన్నైతన్నై తన్నై తన్నైక్కుమ్
మున్నై, వానవర్ వానవర్ కోనాడుమ్,
శిన్దు పూమకిళుzమ్ తిరువేఙ్గడత్తు,
ఆన్దమిల్ పుకళ్zకారెళిzలణ్ణలే.

టీక : వానవర్= నిత్యసూరులు; వానవర్కోన్+ఒడుమ్= (ఆ) నిత్యసూరుల కధిపతి (విష్వక్సేనుని)తోగూడ, శిన్దు= సమర్పించిన; పూ= పుష్పములతో; మకిళుzమ్= పరిమళించుచున్న; తిరువేఙ్గడత్తు= వేంకటాద్రిపై వేంచేసియున్న; అన్దమ్+ఇల్= అంతములేని; పుకళ్z= (కల్యాణగుణములును; కార్= మేఘమువంటి; ఎళిzల్= (శరీర) వర్ణమునుగల; అణ్ణల్= మన స్వామి శ్రియఃపతియే; ఎన్దై= నాకును, నా తండ్రికిని; తన్దై= నా తాతకును; తన్దై= నా ముత్తాతకును; తన్దైక్కుమే= వాని తండ్రికిని; మున్దై= కారణభూతుడైనవాడు సుదీ.

వివ: నిత్యసూరులును వారికధిపతి విష్వక్సేనుడునుగూడ పరమపదము నుండి యేతెంచి వేంకటాద్రిపై విరాజిల్లుచున్న శ్రీనివాసునకే కైంకర్యము చేయుచున్నారు. కాన సర్వజగత్కారణుడైన యా వేంకటాచలపతియే మనయందరికిని పరమప్రాప్యుడు.

3. అణ్ణల్మాయనణికొళ్ శెన్దామరై
క్కణ్ణన్, శెఙ్కనివాయ్ క్కరుమాణిక్కమ్,
తెణ్ణిఱైచ్చునైనీర్ త్తిరువేఙ్గడత్తు,
ఎణ్ణిల్ తొల్ పుకళ్z వానవరీశనే.

టీక: అణ్ణల్= స్వామియును; మాయన్= ఆశ్చర్యకర గుణచేష్టితుడును; అణికొళ్= అందముగల; శెమ్+తామరై+కణ్ణన్= ఎఱ్ఱతామరపూవులవంటి కన్నులు గలవాడును; శెమ్= ఎఱ్ఱని; కని= పండువంటి; వాయ్= అధరముగలవాడును; కరుమాణిక్కమ్= నీల మాణిక్యము వంటి (దివ్యదేహశోభగల) వాడును అగు శ్రియః పతి; తెళ్= నిర్మలమై; నిఱై= నిండియున్న; శునైనీర్= సొన (వాగు)ల నీరుగల; తిరువేఙ్గడత్తు= వేంకటాద్రిపై (వేంచేసియుండుటచే); ఎణ్+ఇల్= లెక్కలేని; తొల్= అనాదియగు; పుకళ్z= కల్యాణగుణసంపదతో; వానవర్= నిత్యసూరులకు; ఈశన్= స్వామియై యున్నాడు.

వివ : తన సర్వస్వామిత్వమును సర్వులకును విశదము చేయునట్టి దివ్యావయవ సౌందర్యముచే నుజ్జ్వలుడైనవాడు శ్రియఃపతి వేంకటాద్రియందు వేంచేసియుండి పరిపూర్ణులైన నిత్యసూరులకు గూడ తన కైంకర్యమున కవకాశమిచ్చు నా స్వామి దరిద్రులమగు మనకు దాని ననుగ్రహించుటలో నాశ్చర్యమేముండును!

4. ఈశన్ వానవర్కెన్ఱ నెన్ఱాల్, అతు
తేశమో తిరువేఙ్గడత్తానుక్కు;
నీశనేన్ నిఱై ఒన్ఱుమిలేన్, ఎన్కణ్
పాశమ్ వై త్త వరఙ్గుడర్చోతిక్కే.

టీక : వానవర్క్కు= నిత్యసూరులకు; ఈశన్= స్వామి (శ్రియఃపతి) యే; ఎన్ఱన్= ఆని పల్కెదను; ఎన్ఱాల్= అట్లన్నచో; నీశనేన్= ఈర్ష్యాదులు గలవాడను; నిఱై+ఒన్ఱుమ్+ఇలేన్= (భూతదయ మొదలగు) సద్గుణములు ఒకటియును లేని; ఎన్కణ్= నాయందు; పాశమ్= (ప్రేమ) పాశమును; వైత్త= ఉంచిన; పరమ్+శుడర్= ధగ ధగ వెలిగిపోవుచున్న; శోతిక్కు= తేజోమయమైన విగ్రహము గల; తిరువేఙ్గడత్తానుక్కు= వేంకటాచలపతికి; అతు= అది (నిత్యసూరులకు స్వామియనుట); తేశమో= ఒకమహిమయా!

వివ : నేను సకలదుర్గుణాకరుడను. కంచు కాగడాతో వెదకిచూచినను నాలో ఒక్క మంచిగుణముగూడ కానుపింపదు. ఇట్టి నన్ను గూడ దోషభోగ్యుడయిన స్వామి తనవానినిగా నంగీకరించినాడు గదా! ఇక సద్గుణగణవిరాజితు లగు నిత్యసూరులను ఆయన యంగీకరించుటలో ఆశ్చర్య మేమి యుండును!

5. శోతియాకి యెల్లావులకున్తొళుzమ్
ఆతిమూర్తి యెన్ఱాలళ వాకుమో,
వేతియర్ముళుzవేత త్తముతత్తై,
తీతిల్ శీర్ త్తిరువేఙ్గడత్తానైయే.

టీక : వేతియర్= వేదవేత్త లధ్యయనము చేయునట్టి; ముళుz= మొత్తము; వేతత్తు= వేదములందు ప్రతిపాదింపబడిన; అముతత్తై= అమృతమువలె భోగ్యుడును; తీతు+ఇల్= దోషములేని వాడును అయిన; తిరువేఙ్గడ త్తానై= వేంకటాచలపతిని; శోతి+ఆకి= తేజోమయవిగ్రహుడై; ఎల్లా+ఉలకుమ్= నమస్తలోకములచే; తొళుzమ్= ఆశ్రయింపదగి; ఆతిమూర్తి= కారణభూతు డైన సర్వేశ్వరుడు; ఎన్ఱాల్= అని చెప్పినచో; అళవు+ఆకుమో= (అది ఆయనకు) ఘనత యగునా!

వివ: వేదవేదాంత ప్రతిపాద్యుడై సమస్తకల్యాణగుణ నిధానమగు శ్రీనివాసుని సకలజగత్కారణుడు, సర్వకార్యనిర్వాహకుడు అని పలుకుట ఆయన విషయమున సహజోక్తియేగాని అతిశయోక్తి కాబోదు గదా!

6. వేఙ్గడఙ్గళ్ మెయ్మ్మేల్వినై ముత్తవుమ్,
తాఙ్గళ్ తఙ్గట్కు నల్లనవేశెయ్వార్,
వేఙ్గడత్తుఱై వార్క్కు నమోవెన్నల్
ఆఙ్గడమై, అతు శుమన్దారక్ టే.

టీక: వేఙ్గడమ్+ఉరైవార్క్కు= వేంకటాద్రిపైనున్న శ్రియఃపతికి (అనన్యశేషుడను); నమః= (మరొకరికిగాని నాకుగాని శేషభూతుడను గాను అని అర్థముచెప్పు) నమః అను శబ్దమును; ఎన్నలామ్= పల్కుటయను; అతు= ఆ; కడమై= వ్యాపారమును; శుమన్దార్కట్కు= వహించినవారికి; కడఙ్గళ్= (ముందున్న) పాపములు; వేమ్= నశించును; మేల్వినై= రాబోవుపాపములు; ముత్తవుమ్= మొత్తమును; వేమ్= అంటవు; మెయ్= ఇది యథార్థము; తాఙ్గళ్= ఇది నమ్మువారు; తఙ్గట్కు= తమకు; నల్లనవే= మంచినే; శెయ్యార్= చేసికొందురు.

వివ: వేంకటాచలవాసియగు శ్రియఃపతికే నేను దానుడను గాని స్వతంత్రుడను గాను అను మాటను నోరార పల్కినవారి సమస్తపాపములును నశించును. వారు తాము కోరిన భగవత్కైంకర్యమును పొందుదురు.

విశే: ఇప్పట్టున నీ వరాహపురాణోక్తి ఈ పాశురభావముతో విసంవదించునుగదా:-

శ్లో॥ సర్వపాపాని వేం ప్రాహుః కటస్తద్దాహ ఉచ్యతే,
సర్వపాపాహారిత్వాత్ వేంకటాద్రిరితి స్మృతః॥

'వేం' సర్వపాపములను= 'కట' దహించునది కావుననే ఆ స్వామి వేంకటేశుడు; ఆ యద్రి వేంకటాద్రి అయినారు!

ఋగ్వేదమున వేంకటాద్రిమహిమ యిట్లు వర్ణితము -

శ్లో॥ అరాయి! కాణే! వికటేగిరిం గచ్ఛ సదాఽన్వే,
శిరింబిఠస్య సత్వభిః, తేభిష్ట్వాచాతయామసి॥

ఓ పేద గ్రుడ్డిప్రజలారా! మీరు వేంకటాద్రి చేరి యచంచల ధ్యాన యోగమవలంబించినచో సకలకల్యాణగుణసంపన్నుడైన ఆ శ్రీనివాసుడు తన దుర్నిరీక్ష్య తేజస్సుచేత మీ పాపపటలిని భస్మముచేసి దివ్యపురుషార్థమును ప్రసాదించును.

7. శుమన్దు మామలర్ నీర్శుడర్ తూపఙ్కొణ్డు
అమర్ న్దువానవర్ వానవర్ కోనోడుమ్,
నమన్ఱెళుzమ్ తిరువేఙ్గడమ్ నఙ్గట్కు
శమన్గొళ్ వీడు తరుమ్ తడఙ్గున్ఱమే.

టీక: మా= మంచి; మలర్= పూవులను; నీర్= నీటిని; శుడర్= దీపమును; తూపమ్= ధూపమును; శుమన్దు కొణ్డు= సంపాదించుకొని వచ్చి; అమర్న్దు= అమరికతోనుండి; వానవర్= నిత్యసూరులు; వానవర్కోన్+ఒడుమ్= విష్వక్సేనునితో గూడ; నమన్ఱు= నమస్కరించి; ఎళుzమ్= ఉజ్జీవించుచున్న; తిరువేఙ్గడమ్= వేంకటాద్రియను; తడమ్= విశాల మగు; కున్ఱమ్= కొండ; నఙ్గట్కు= మనకు; శమన్+కొళ్= (భగవంతునితో) సమత్వముగల; వీడు= మోక్షమును; తరుమ్= ఇచ్చును.

వివ: నిత్యసూరులు సైతము పుష్పధూపదీపాది పూజాద్రవ్యములు సంపాదించుకొని వచ్చి భక్తితో నర్చించు వేంకటాచలమే మనకు సర్వవిధ కైంకర్యములను అనుగ్రహించును.

8. కున్టమేన్ది క్కుళిర్మళైz కాత్తవన్
అన్టు ఞాల మళన్ద పిరాన్; పరన్
శెన్టుశేర్ తిరువేఙ్గడ మామలై
ఒన్టు మేతొళzనమ్ వినై యోయుమే

టీక: కున్టమ్= (గోవర్ధన) పర్వతమును; ఏన్ది= ఎత్తి; (ధరించి) కుళిర్= చల్లని; మళైz= వర్షము నుండి; కాత్తవన్= (గోపకులను) కాపాడిన వాడును; అన్టు= (బలిచక్రవర్తిచే నపహరింపబడిన) అప్పుడు; ఞాలమ్= భూమిని; అళన్ద= కొలిచిన; పిరాన్= ఉపకారకుడును అయిన; పరన్= (పరాత్) పరుడు; శెన్టు= వెళ్ళి; శేర్= చేరియున్న; తిరువేఙ్గడమ్= తిరువేంకట మను; మామలై= మహా పర్వతమును; ఒన్టుమే= ఒక్కదానినే; తొళz= ఆశ్రయించినచో; నమ్= మన, వినై పాపము (లు); ఓయుమ్= నశించును.

వివ : ఇంద్రుడు గోపకులపై కోపగించి రాళ్ళవాన కురిపించినపుడు గోవర్ధన పర్వతము నెత్తి గోపకులను రక్షించిన వాడును బలిచక్రవర్తి అధీనమున నున్న భూమిని తన వశము చేసికొన్న వాడును అగు శ్రియఃపతి నిత్య నివాసము చేయు వేంకటాచలము నాశ్రయించినచో మన పాపములు అగ్నిలో పడిన దూది పింజెల వలెనే దగ్ధమయిపోవును.

విశే : గోపాలకృష్ణుడు గోవర్ధనము నెత్తిన సందర్భమును ఆంధ్ర మహాభాగవతమున నెంత చక్కగ చిత్రించినాడో ఆ కవి!

ఆ బాలుడు తన వారందరితో నిట్లన్నాడు –

ప॥ బాలుండీతడు కొండ దొడ్డది మహాభారంబు సైరింపఁగా
జాలండో! యని దీనిక్రింద నిలువన్ శంకింపఁగాఁబోల;
శైలాంభోనిధి జంతుసంతతి ధరాచక్రంబుపై బడ్డ, నా
కేలల్లాడదు బంధులార! నిలుఁడీ క్రిందన్ ప్రమోదంబునన్.

ఆతడు కొండ యెత్తినప్పు డిట్లుండెను –

ప॥ హరిదోర్దండము కామ; గుబ్బ శిఖరం; బాలంబిముక్తావళుల్
పరగన్ జారిన తోయబిందువులు గోపాలాంగనా పాంగహా
సరుచుల్ రత్నచయంబు గాగ; నచలచ్ఛత్రంబు చేపట్టెఁ ద
ద్గిరిభిద్దుర్మదభంజియై, జలధరాక్లిన్నప్రజారంజియై.

9. ఓయు మూప్పు ప్పి అప్పిఅప్పు, ప్పిణి
వీయు మాఱు శెయ్ వా న్టిరు వేఙ్గడ
త్తాయన్; నాణ్మలరా మడిత్తామరై,
వాయుళ్ళుమ్ మనత్తుళ్ళుమ్ వైప్పార్ కట్కే,

టీక : పిణి= (ఆశ్రితుల) వ్యాధులు; వీయుమాఱు= నశించునట్లు; శెయ్‌వాన్= చేయుటకై; తిరువేఙ్గడత్తు= వేంకటాద్రిపైనున్న; ఆయన్= గోపాలు (శ్రీకృష్ణు)ని యొక్క; నాణ్+మలర్+ ఆమ్= నూతనపుష్పమువంటి, అడి+తామరై= (శ్రీ) చరణ కమలములను; వాయ్+ ఉళ్ళుమ్= వాక్కులోను; మనమ్+ఉళ్ళుమ్= మనస్సులోను; వైప్పార్‌కట్కు= ఉంచుకొను వారికి; మూప్పు= ముప్పు (వార్ధకము); పిఅప్పు= జన్మము; ఇఅప్పు= మరణము; (ఇవి యన్నియును) ఓయుమ్= నశించును.

వివ : తన్నాశ్రయించినవారి బాధలు హరించుటకై వేంకటాద్రిపై విరాజిల్లుచుండు శ్రియఃపతియొక్క శ్రీపాదముల నాశ్రయించు నెడల మన జన్మ జరామరణాదిదుఃఖములన్నియు నశించిపోవును సుడీ!

10. వైత్తనాళ్వరై యెల్లై కుఱు కిచ్చెన్ఱు
ఎయ్ త్తిళైప్పత న్మున్న మడై మినో;
పైత్త పామ్బణైయా న్ఱిరు వేఙ్గడమ్
మొయ్త్త శోలై మొయ్ పూన్ద డన్దాళ్zవరే,

టీక : వైత్త= (సర్వేశ్వరుడేర్పరచి) ఉంచిన; నాళ్= దినముల (ఆయుస్సు యొక్క); వరై= అంతమైన; ఎల్లై= ఎల్ల (హద్దు); కుఱుకి= సమీపించి; ఎయ్త్తు= (శరీరము) శిథిలమై; ఇళైప్ప తన్ మున్నమ్= (మనస్సు) నొచ్చి పోవుటకు మునుపే; పైత్త= ఎత్తిన (పడగలు గల); పామ్బు= పాము (ఆదిశేషుడు) ను; అణైయాన్= పడకగా గలవాడు నివసించు; తిరువేఙ్గడమ్= వేంకటాద్రి యొక్క; మొయ్త్త= నిండియున్న; శోలై= తోటలనున్ను; మొయ్= సుందర మైన; పూమ్+తడమ్= పూలతటాకములును గల; క్రింది (చరియల) ప్రదేశమునే; శెన్ఱు= వెళ్ళి; ఆడైమినో= ఆశ్రయింపుడీ!

వివ : ఓ చేతనులారా! సర్వేశ్వరుడు మీకేర్పరచిన ఆయుర్దాయ మంతయు నై పోవుకాలము సమీపించి శరీరము శిథిలమై మనస్సు గూడ స్వస్థత తప్పక ముందే భోగి భోగశయనీయశాయి యగు శ్రీనివాసుడు నివసించునట్టి పుష్పితోపవనములతో సుందరమైన సానుప్రదేశములనే ఆశ్రయింపుడు.

11. తాళ్ పరప్పి మణ్డావియ వీశనై,
నీళ్పొళిzఱ్కురు కూర్చడకోపన్ శొల్,
కేళిzలాయిర త్తిప్పత్తుమ్ వల్లవర్,
వాళ్zవర్ వాళ్z వెయ్తి ఞాలమ్పుకళzవే

టీక : తాళ్= (శ్రీ) చరణములను; పరప్పి= పరపి; మణ్= భూమిని; తావియ= కొలిచిన; ఈశనై= పరాత్పరు నుద్దేశించి; నీళ్= పొడవైన; పొళిzల్= తోటలుగల; కురుకూర్= కురుకాపురికి స్వామి యగు; శడకోపన్= నమ్మాళ్వారులు;

శొల్= సాయించిన; కేళ్z+ ఇల్= సాటిలేని; ఆయిరత్తు= వెయ్యిపాటలలో; ఇ+పత్తుమ్= ఈ దశకమును; వల్లవర్= నేర్చుకొనువారు; వాళ్వుz+ఎయ్తి= (కైంకర్య) సంపదనుపొంది; ఞాలమ్= లోకమంతయు; పుకళz= (తమ్ము) స్తుతించునట్లు; వాళ్zవర్= సుఖింతురు.

వివ : త్రివిక్రమావతారమెత్తి తన శ్రీపాదములతో భూమిని కొలిచి బలి చక్రవర్తిని శిక్షించి దేవతలను రక్షించినట్టి సర్వేశ్వరుని విషయమై శఠకోపసూరి యనుగ్రహించిన యీ పది పాశురముల నభ్యసించువారు లోకోత్తరమైన భగవత్కైంకర్యానందానుభవము నందుదురు.

ఆళ్వార్zర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవ దశకము

పుకళుzసల్లొరువన్

అవ : వేంకటాద్రియందు విరాజిల్లి యున్న సర్వేశ్వరునకు కైంకర్యములను చేయ నిశ్చయించుకొన్నా రాళ్వారులు. వజ్రవైడూర్యాది ఉత్కృష్ట వస్తువులను జూచినవాడు తన చాపలముచే వాని నన్నింటిని ఒకేసారి అనుభవింప గోరునట్లుగా స్వామివారి యత్యాశ్చర్య కర స్వరూపరూపగుణ విభూత్యాదులు నేత్రగోచరము కాగా యేమి చేయుటకును తోచక స్తబ్ధులై వానినన్నిటి నేకముగా ఇందనుభవించుచున్నారు :

***1. పుకళుzనల్లొరువనెన్గో పొరువిల్ శీర్ ప్పూమియెన్గో,**
తికళుzమ్తణ్ పరవై యెన్గో తీయెన్గో వాయువెన్గో
నికళుzమాకాశమెనో నీళ్శుడ రిరణ్డు మెన్గో
ఇకళ్zవి లివ్వనైత్తు మెన్గోకణనైక్కూవుమాఱే

టీక : కణ్ణనై= (శ్రీ) కృష్ణుని; కూవుమాఱు= పేర్కొనునపుడు; పుకళుzమ్= స్తుతింపదగిన; నల్= (ఆనందాది గుణపూర్ణుడైన) గొప్ప; ఒరువన్= ఒకే ఒకడు (అద్వితీయుడు); ఎన్గో= అనియెదనా; పొరువు+ఇల్= సాటిలేని; శీర్= క్షమాగుణము గల; పూమి+ఎన్గో= భూదేవి యనెదనా? తికళుzమ్= నిర్మలమై; తణ్= చల్లని; పరవై+ఎన్గో= జల మని పల్కెదనా? తీ+ఎన్గో= అగ్ని అని వర్ణింతునా? వాయు+ఎన్గో= వాయు వనెదనా? నికళుzమ్= (పృథివ్యాదులు నశించిన తర్వాత గూడ) నిలిచియుండు; అకాశమ్+ఎన్గో= ఆకస మనెదనా? నీళ్శుడర్= గొప్ప తేజస్సు గల; ఇరణ్డుమ్+ఎన్గో= రెండును (చంద్రసూర్యులు) అనెదనా?; ఇకళ్వు+ఇల్= ఒకటియు తగ్గక; ఇవ్వు= అనైత్తుమ్+ఎన్గో= ఇవి యన్నియు కలిపి (యే అతడు) అని వక్కాణింతునా?

వివ : సర్వేశ్వరుడు తానే ఆదికారణమై పృథివీ జలాదులను ముందు సృష్టించి, తర్వాత వానిని పోషించి, చివరకు సంహరించి తనలో ఉంచుకొనును. తన యిష్టానుసారముగా వానిని తనకే వినియోగపరచుకొనును. ఇట్లు సృష్టి స్థితిసంహారాదులకు కారణ మగుటచే ఆ వస్తువు లన్నియు క్షణమైన నెడబాయలేని స్థితిలో వాని శరీర భూతములై యుండును. కాన పృథివ్యాది సర్వ శబ్దములును ఆయా వస్తువుల కంతర్యామియై యున్న సర్వేశ్వరునే చెప్పును. కాన ఆళ్వారు లాయా వస్తువులను పేర్కొనుటద్వారా సర్వేశ్వరునే యనుభవించుచున్నారు. కాననే వారిట్లు పలుకుచున్నారు – "సర్వేశ్వరుని భూమి యనెదనా, జలమనెదనా, అగ్ని యనియెదనా, వాయు వనియెదనా, ఆకాశమనెదనా, చంద్రసూర్య లనెదనా? లేక యివన్నియు కలసిన మహాపదార్థ మనియెదనా?"

విశే : కణ్ణనై క్కూవుమాఱే అనుచోట నీ శ్లోకద్వయ ముదాహరింపదగినది–

శ్లో॥ సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ! హే యాదవ! హే సఖేతి,
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదా త్ప్రణయేన వాఽపి.

శ్లో॥ యచ్చావహాసార్థ మసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు,
ఏకోఽథవాఽప్యచ్యుత! తత్సమస్తం
తత్ క్షామయే త్వామహమప్రమేయమ్.

ప్రభూ, ప్రాణసఖుడవని నిన్ను చనువుతో కృష్ణా, యాదవా అని చులకనగా పిలచి యుందును. అపుడు నీ వింత మహామహిమాన్వితుడవని ఎరుగజాలనైతిని. విహారశయ్యాసనభోజనాదులలో నీ కగౌరవము గూడ కల్గించి యుందును. అచ్యుతా! అప్రమేయుడ వగు నీవు నా యీ యవ్యక్తచేష్టలు దయతో క్షమింపక తప్పదు సుమా!

పై మాటలు విశ్వరూపము చూపిన శ్రీకృష్ణభగవానునితో పార్థుడు పల్కినవి.

2. కూవుమాఱియమాట్టేన్ కున్ఱజ్గళనైత్తుమెన్గో,
మేవుశీర్ మారియెన్గో విళజ్గుతారకైకళెన్గో,
నావియల్గలైకళెన్గో ఞానవల్లావియన్గో,
పావుశీర్క్కణ్ణ నెమ్మాన్ పజ్గయక్కణ్ణనై యే.

టీక : కున్ఱజ్గళ్+అనైత్తుమ్= సప్తకులపర్వత స్వరూపుడు; ఎన్గొ= అని పల్కెదనా; మేవు= (ఎల్లరు) ఆశింప దగిన; శీర్= చల్లని; మారి+ఎన్గొ= మేఘమనెదనా; విళజ్గు= ప్రకాశించునట్టి; తారికైకళ్+ఎన్గొ= నక్షత్రములనెదనా; నా= నాలుకచే; ఇయల్= చెప్పబడు; కలైకళ్+ఎన్గొ= విద్య లనియెదనా? ఞానమ్= జ్ఞానమునకు; నల్= మంచి; ఆవియెనొ= శరీరమైన శబ్దమనెదనా? పొ= ప్రసిద్ధమైన; శీర్= కల్యాణగుణసంపన్నుడై; కణ్ణన్= పరమసులభుడై; ఎమ్మాన్= మా స్వామియగు; పజ్గయ+కణ్ణనై= పంకజనేత్రుని; కూవుమ్+ఆఱు= పిలచెడి విధము; అఱియ మాట్టేన్= తెలిసికొన జాలకున్నాను.

వివ : జ్ఞానానందాది కల్యాణగుణగణములకు స్వామియైన కమలాక్షుడు వెనుక జెప్పిన పృథివ్యాదుల పరిణామరూపములైన పర్వత మేఘ నక్షత్ర విద్యా శబ్దములకు వాచ్యుడుగా నిర్వాహకుడుగా విరాజిల్లుచున్నాడు.

3. పజ్గయుక్కణ్ణనెన్గో పవళచ్చెవ్వాయనెన్గో,
ఆజ్గతిరడియనెన్గో అఞ్జనవణ్ణనెన్దో,
శెజ్గతిర్ముడియనెన్గో తిరుమరుమార్వనెన్గో,
శజ్గుశక్కర త్తనెన్గో శాతిమాణిక్క త్తైయే.

టీక : శాతి= (మేలు) జాతి (కి) చెందిన; మాణిక్కత్తై= మాణిక్య కాంతిగల దివ్యమంగళ విగ్రహముతో నొప్పారు శ్రియఃపతిని; పజ్గయక్కణ్ణన్+ఎన్గో= కమలాక్షుడనెదనా;

పవళమ్+ శెమ్+వాయన్+ఎన్గో= పగడము వంటి ఎఱ్ఱని అధరము గలవా డనెదనా; అమ్= అందమైన; కతిర్= కాంతి గల; అడియన్+ఎన్గో= శ్రీపాదమును గలవా డని పల్కెదనా; అఞ్జనవణ్ణన్+ఎన్గో= అంజన వర్ణము (కాటుక రంగు) కలవా డనెదనా; శెమ్= ఎర్రని; కతిర్= కిరణములు గల; ముడియన్+ఎన్గో= కిరీటము కలవాడనెదనా; తిరు= శ్రీ(దేవి)ని; మఱు= (శ్రీవత్స) చిహ్నమును గల; మార్వన్+ఎన్గో= వక్షము గలవాడనెదనా; శజ్గుశక్కరత్తనెన్గో= శంఖచక్రములు గలవా డనెదనా?

వివ : అత్యుజ్జ్వల దివ్యమంగళవిగ్రహవిరాజితు డగు శ్రియఃపతి దివ్యావయవములతోను, దివ్యాభరణములతోను, దివ్యాయుధములతోను, దివ్యవిగ్రహముతోను పరమపదమున వేంచేసియున్నాడు. వానిని నేను ఏ నామములతో పిలచెదను?

4. శాతిమాణిక్కమెన్గొ శవికొళ్పొన్ ముత్తమెన్గో,
శాతినల్వయిరమెన్గో తవివిల్ శీర్ విళక్కమెన్గో,
ఆతియఞ్జోతియెన్గో వాతియమ్ పురుడనెన్గో,
ఆతుమిల్ కాలత్తెన్నై యచ్చుతనమలనై యే.

టీక : ఆతుమ్+ఇల్= (ఏ) సహాయమును లేని; కాలత్తు= ప్రళయ కాలమున; ఎన్నై= (నాకు సహాయమై) స్వామి యయిన; అచ్చుతన్= అచ్యుతుని; (ఆశ్రితులను ఆపదలో వదలని) అమలన్= నిర్మలుని (శ్రియఃపతిని); శాతి= జాతిదైన (శ్రేష్ఠమయిన); మాణిక్కమ్+ఎన్గొ= మాణిక్య మనెదనా?; శవికొళ్= కాంతిగల; పొన్= బంగార మనెదనా? (శవికొళ్= లావణ్యముగల); ముత్తమ్+ఎన్గొ= ముత్యమనియెదనా? శాతి= జాతిదై (గనియందు పుట్టిన); నల్= మంచి; వయిరమ్+ఎన్గొ= వజ్రమనియెదనా? తవిపు+ఇల్= వినాశము లేని; శీర్= ప్రకాశముగల; విళక్కమ్+ఎన్గొ= దీపమనెదనా? ఆతి= ఆదినుండియున్న; అమ్= సుందరమగు; శోతి= జ్యోతిర్మయవిగ్రహు డనెదనా? ఆతి= ఆదికారణమై; అమ్= ఆనందజనకగుణములు గల; పురుడన్+ఎన్గొ= పరమపురుషుడనెదనా?

వివ : ఆశ్రితరక్షకు డగు శ్రియఃపతియే ప్రకాశోజ్జ్వలములైన ప్రదీప వజ్ర మౌక్తిక మాణిక్యముల రూపముతో విరాజిల్లుచున్నాడు. అప్రాకృత శుద్ధసత్త్వమయ దివ్యమంగళ విగ్రహము గల పరమపురుషుని యీ స్వరూపములన్నియు నా మనస్సు నాకర్షించు నట్టివిగనే యున్నవే! వీనిలో నేను ఏ స్వరూపము ననుసంధించుటయో నిర్ణయింపలేకున్నాను.

5. అచ్చుత నమలనెన్గొ అడియవర్వనై కెడుక్కుమ్,
నచ్చు మామరున్దమెన్గో నలఙ్గడ లముతమెన్గో,
అచ్చువైక్కట్టియెన్గొ అఱుశువై యడిశలెన్గో,
నెయ్చ్చువై త్తేఱ లెన్గో కనియెన్గో పాలెన్గేనో.

టీక : అచ్చుతన్= అచ్యుతు డనెదనా; అమలన్+ఎన్గొ= విశుద్ధ స్వభావుడనెదనా, అడియవర్= భక్తుల; వినై= దుఃఖములను; కెడుక్కుమ్= పోగొట్టదగిన; నచ్చు= నచ్చు (ఆశింపదగి)నట్టి; మా= గొప్ప= మరున్దమ్+ఎన్గో= మందనియెదనా; నలమ్= భోగ్య (అనుభవయోగ్య)మైన; కడల్= కడలిలో బుట్టిన; అముతమ్+ఎన్గొ= అమృతమనెదనా; అ+శువై= అట్టి భోగ్యతగల; కట్టి+ఎన్గో= కల కండ (పటికబెల్లము) అందునా; అఱు= ఆరు; శువై= రసములు (తీపి, పులుపు, ఉప్పు, వగరు, కారము, చేదు అను షడ్రుచులు) గల; అడిశిల్+ఎన్గో= ప్రసాదమందునా; శువై= రుచికరమగు; నెయ్= నెయ్యి అందునా; శువై= రుచిగల; తేఱల్+ఎన్గో= తేనె అనెదనా; కని+ఎన్గో= (పక్వ) ఫలమందునా; పాల్+ఎన్గేనో= పాలు అందునా?

వివ : ఆశ్రితుల దుఃఖవిమోచనకై సదా నడుము కట్టుకొనియుండువాడు సుడీ శ్రియఃపతి. అమృతము, తేనె, నెయ్యి, పాలు, ఖండశర్కర, షడ్రసోపేత ప్రసాదము మొదలగు రుచ్యపదార్థస్వరూపుడైన సర్వజగత్పితను నేను ఏ తిరునామములతో పిలుతును.

6. పాలెన్గో నాన్గువేత ప్పయనెన్గో, శమయనీతి
నూలెన్గోనుడఙ్గు కేళ్వి యిశైయెన్గో, ఇవత్తుళ్ నల్ల

మేలెన్గో వినైయిల్ మిక్కవయనెన్గొ, కణ్ణనెన్గో
మాలెన్గో మాయనెన్గో వానవ రాతియైయే.

టీక : వానవర్= బ్రహ్మాదులకు; ఆతియై= ఆది (కారణము) ఐన శ్రియః పతిని; పాల్+ఎన్గో= పాలందునా; నాన్గువేతమ్= నాల్గు వేదములనెడు; పయన్+ఎన్గో= ప్రయోజన (సార) మందునా; శమయమ్= సమయ (సిద్ధాంత) స్థాపక మైన; నీతి= న్యాయము ప్రతిపాదించు; నూల్+ఎన్గో= శాస్త్రమందునా; నుడఙ్గు= మోహింపజేయు; కేళ్వి= శ్రవణము గల; ఇశై+ఎన్గో= గానమందునా; ఇవత్తుళ్= ఇవి యన్నిటికంటె; నల్ల= విలక్షణమై; మేల్+ఎన్గో= మేలైన (భోగ్య) వస్తువందునా; వినైయిల్= సాధనము కంటె; మిక్క= అధిక మైన; పయన్+ఎన్గో= ఫల మందునా; కణ్ణన్+ఎన్గో= సులభు డైన శ్రీకృష్ణుడందునా; మాల్+ఎన్గో= (ఆశ్రితులందు) వ్యామోహము గలవాడందునా; మాయన్+ఎన్గో= ఆశ్చర్యభూతు డందునా?

వివ : బ్రహ్మాది సకలదేవతలకును నిర్వాహకు డైన శ్రియఃపతిని సకల వేదశాస్త్ర పురాణాది ప్రతిపాద్యు డందునా! శ్రవణానందకర మగు మధురగానమందునా! ఇంతకంటె మేలైన రసవత్తమపదార్థమందునా! ఆయనను సకలపుణ్యఫలమందునా! ఆశ్రితవత్సలు డందునా! మరి యేమందును?

7. వానవ రాతి యెన్గో వానవ ర్దెయ్వమెన్గో,
వానవ ర్పోక మెన్గో వానవ ర్ముత్తు మెన్గో,
ఊనమిల్ శెల్వ మెన్గో వూనమిల్ శువర్క్క మెన్గో,
ఊనమిల్ మోక్క మెన్గో ఒళిమణివణ్ణనై యే.

టీక : ఒళి= ప్రకాశము గల; మణి= మణియగు (వర్ణముగల) సర్వేశ్వరుని; వానవర్= నిత్య సూరులకు; ఆతి= ఆది (నిర్వాహకుడు); ఎన్గో= అందునా! వానవర్= (ఆ) నిత్య సూరులు (ఆరాధించు), తెయ్వమ్= దైవము; ఎన్గో= అందునా! వానవర్= నిత్యసూరులు (అనుభవించు); పోకమ్= భోగము (భోగ్యవస్తువు); ఎన్గో= అందునా! వానవర్ ముత్తుమ్= నిత్యసూరుల సకలవిధ బంధువు; ఎన్గో= అందునా!

ఊనమ్+ఇల్= నాశము లేని; శెల్వమ్+ఎన్గో= సంపద యందునా! ఊనమ్+ఇల్= నశింపులేని; శువర్గమ్+ఎన్గో= స్వర్గమందునా; ఊనమ్+ఇల్= సంకోచము లేని; మోక్కమ్+ఎన్గో= మోక్షమందునా?

వివ : నిత్యసూరిపరిషన్నిర్వాహకు డైనవాడు సర్వేశ్వరుడు. నిత్య సూరులకు పరదైవతమై, పరమభోగ్యమై, సర్వవిధబంధువై, ఇహ లోకైశ్వర్యమును, పారలౌకిక స్వర్గ మోక్షాదులను, అనుగ్రహించు నా నీల ఘనశ్యాముని నే నెట్టి గుణములు కలవాడని వర్ణింతును!

8. ఒళిమణి వణ్ణనెనో ఒరువనెన్నేత్త నిన్ఱ,
నళిర్మతి చ్చడె యనెనో నాన్ముకక్కడవుళెన్గో,
అళిమకిళ్zన్దులక మెల్ల మ్పడై త్తవైయేత్త నిన్ఱ,
కళిమలర్త్తుళవనెమ్మా న్కణ్ణ నైమాయనై యే.

టీక : అళి= జగద్రక్షణమున; మకిళ్zన్దు= సంతోషము (ఉత్సాహము) కలిగి; ఉలకమ్+ఎల్లామ్= లోకము లన్నిటిని; పడైత్తు= సృష్టించి; అవై= ఆ లోకములు; ఏత్త= స్తుతించునట్లు; నిన్ఱ= వేంచేసియున్నవాడును; కళి= తేనెయు; మలర్= పూవులును (గల తులసీమాలిక) గలవాడును; ఎమ్మాన్= నా స్వామియు; మాయనై= అద్భుతచేష్టలు గలవాడు నైన; కణనె= శ్రీకృష్ణుని; మణి= రత్నము వలె; ఒళి= ప్రకాశించుచున్న; వణ్ణన్+ఎన్గొ= (శరీర) వర్ణము గలవా డనెదనా? ఒరువన్+ఎను= జగత్కారణు డని; ఏత్త నిన్ఱ= (అవివేకులు) స్తుతించున ట్లున్నవాడును; నళిర్= చల్లని; మతి= చంద్రుడు; శడైయన్= జడలయందు గల రుద్రుడు; ఎన్గొ= అనెదనా; నాన్+ముకమ్+కడవుళ్+ ఎన్గొ= చతుర్ముఖబ్రహ్మ యనియెదనా?

వివ : జగద్రక్షణ చింతాయుక్తుడును, తాను సృష్టించిన లోకులచే స్తుతింపబడు వాడును, మధురసము స్రవించు పుష్పములు గల తులసీమాల తాల్చినవాడును, నా స్వామియు, ఆశ్చర్య చేష్టావంతుడునగు శ్రీకృష్ణుని

నీలమణినిభాకారు డందునా? శిశిరకిరణుడగు చంద్రుడందునా? లేక జటాధారియగు రుద్రుడందునా? లేక చతుర్ముఖ బ్రహ్మ యందునా?

9. కణ్ణనై మాయన్ఱన్నై క్కడల్ కడైన్దముత జ్కొణ్డ,
అణ్ణలై యచ్చుతనై యవన్దనై యనన్దన్ఱన్మేల్;
నణ్ణి నన్గు త్రైకిన్ఱానై ఞాల ముణ్డు మిళ్zన్ద మాలై,
ఎణుమా అఱియమాట్టేన్ యావైయుమ్ యవరున్దానే.

టీక : కణ్ణనై= శ్రీకృష్ణుడును; మాయన్తన్నై= అద్భుతగుణ యుక్తుడును; కడల్= సాగరమును; కడైన్దు= చిలికి; అముతమ్= అమృతమును; కొణ్డ= తెచ్చియిచ్చిన; అణ్ణలై= స్వామి యును; అచ్చుతనై= ఆశ్రితులను వదలని వాడును; అనన్దనై= అనంతుడును; అనన్దన్దన్మేల్= అనంతునిపై; నణ్ణి= అమరికతో; నన్గు= చక్కగా; ఉఱై కిన్ఱానై= పవళించిన వాడును; ఞాలమ్= భూమిని; ఉణ్గు= ఆరగించి; ఉమిళ్zన్ద= బయటకు తెచ్చిన వాడు నైన; మాలై= శ్రియఃపతిని; ఎణ్ణుమాఱు= అనుసంధించు విధమును; అఱియ మాట్టేన్= ఎరుగను; యావైయుమ్= అన్నియు; యవరుమ్= సర్వ చేతనులును; తానే= తానే (తనకు శరీరముగా గలవాడాతడు).

వివ : ఆ సర్వేశ్వరుడు శ్రీకృష్ణుడై అవతరించి చాల వింతలు చూపి నాడు. సాగరమును చిలికి అమృతము తీసి దేవతల కందించినాడు. ఆశ్రితుల నొక్కనాడును వదలడు. ఆయన వైభవ మపరిచ్ఛిన్నము. ఆదిశేషునిపై రీవిగా పవ్వళించి భూమిని మ్రింగి మరల బైటికి తెచ్చిన వాడాతడే. అట్టి శ్రియఃపతిని ఎట్లు స్తుతించవలెనో యెరుగను. సమస్తమును ఆయన శరీరమే గదా!

10. యావైయుమ్ యవరున్దానా యవరవర్ శమయన్దోఱుమ్
తోయ్విలన్పుల నైన్దుక్కుమ్ శొలప్పడానుణర్వి ల్మూర్త్తి,
ఆవిశేరు యిరినుళ్ళా లాతుమోర్ పత్తిలాత,
పావనై యతనైక్కూడి లవనైయు జ్కూడలామే

టీక : యావై యుమ్= సకల పదార్థములకును; యవైయుమ్= సమస్త చేతనులకును; తానాయ్= తానే అంతర్యామిగా నుండువాడును; అవర్+అవర్= ఆ దేవమనుష్యాదుల యొక్క; శమయమ్+తోఱుమ్= వ్యవస్థలందు; తోయ్వు+ఇలన్= స్పర్శ (జోక్యము) లేనివాడును; పులన్+ఐన్దుక్కుమ్= పంచేంద్రియములచేతను; శొల+పడాన్= చెప్పదగినవాడు కానివాడై; ఉణర్విల్ మూర్తి= జ్ఞానస్వరూపుడై యుండును; ఆవిశేర్= శరీరమున నున్న; ఉయరిమళ్= జీవాత్మయందు; ఆతుమ్= ఏ యవస్థయు; ఓర్= ఒకటి గూడ; పత్తు+ఇలాత= సంబంధించని; పావనైయతనై= ఆ భావనను; కూడిల్= చేరినచో; అవనైయుమ్= ఆ శ్రియఃపతినికూడ; కూడలామ్= చేరనగును; ఏ= నిశ్చయము.

వివ : సర్వేశ్వరుడు సకలచేతనాచేతనములలో వ్యాపించియున్నను వాని యందలి సుఖదుఃఖాదులును, ఉత్పత్తి వినాశాదులును ఆ స్వామి కంటవు. చక్షురాది బాహ్యేంద్రియగోచరుడు కా డాతడు. కేవల జ్ఞానానందమయు డగు నా సర్వేశ్వరుని ఇట్టి వా డని యెట్లు తెలిసికొనవచ్చు నందురా? వినుడు. ఈ శరీరమం దున్న జీవాత్మకు ఉత్పత్తి వినాశాదులు బాల్య యౌవనాదులు అంటని పద్ధతిని సూక్ష్మముగా అవగాహన చేసికొన్నచో వీని యన్నిటిలో వ్యాపించియున్న సర్వేశ్వరునకు గూడ నీ దోషము లేవియును అంటవని సులభముగా బోధపడును.

***11. కూడి వణ్డత్రై యుమ్ తణ్దార్కొణ్డల్ పోల్వణ్ణన్తన్నై,**
మాడలర్పొళిzల్ కురుకూ ర్వణ్ శడకోవన్ శొన్న,
పాడలోరాయిరత్తుళివై యుమోర్ వత్తుమ్ వల్లార్,
వీడిలపోక మెయ్తి విరుమ్బువ రమరర్ మెయ్ త్తే.

టీక : వణ్డు= తుమ్మెదలు; కూడి= (గుంపుగా) కూడి; అత్రైయుమ్= ధ్వనించునట్టి; తణ్= చల్లని; తార్= తులసీమాల దాల్చిన వాడును; కొణ్డల్పోల్= మేఘమువంటి; వణ్ణన్ తన్నై= కాంతిగల వాడును నగు శ్రియఃపతినిగూర్చి; మాడు= చుట్టును; అలర్= వికసించియున్న; పొళిzల్= తోటలు గల; కురుకూర్= కురుకాపురికి

స్వామియగు; వణ్= ఉదారు లగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొన్న= సాయించిన; పాడల్= పాటలతోగూడిన; ఓర్+ఆయిరత్తుళ్= ఒక వేయిపాశురములలో; ఇవైయుమ్+ ఒరుపత్తుమ్= ఈ ఒక పది పాశురములును; వల్లార్= నేర్చుకొనువారు; వీడు+ఇల= విచ్ఛేదము లేని; పోకమ్= భోగము (భగవదనుభవము)ను; ఎయ్తి= పొంది; అమరర్= నిత్యసూరులచే; మెయ్త్తు= చుట్టుకొనబడి; విరుమ్బువర్= ఆశపడదగినవారై యుందురు.

వివ : భోగ్యమైన తిరుత్తుళాయిమాల ధరించిన నీలఘనాభుడగు శ్రియః పతి విషయముగా శఠకోపదివ్యసూరి యానతిచ్చిన యీ పదిపాశురముల ననుసంధించువారు తైలధారవలె నవిచ్ఛిన్నమగు భగవదనుభవము గలవారై నిత్యసూరులగోష్ఠిలో చేరుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

మెయ్మ్మామ్ పూమ్పొళిzల్

అవ : శ్రియఃపతికిగల యపార మైన వాత్సల్యాది గుణపరంపర ననుభవించి పరితుష్టు లైన ఆళ్వారులు తా మనుభవించిన భగవద్గుణముల నాస్వాదింపనివా రెందుకును పనికిరా రనియు, ఆస్వాదించి యనుభవించువారే ధన్యాత్ములనియు నొక్కి వక్కాణించుచున్నారు :-

***1. మెయ్మ్మా మ్పూమ్పొళి త్పొయ్కై ముతలై చ్చిఱెప్పట్టు నిన్ఱ,**
కైమ్మావు క్కరుళ్ శెయ్త కార్ముకిల్ పోల్వణ్ణన్ కణ్ణన్,
ఎమ్మానై చ్చొల్లిప్పాడి యెళుzన్దు మ్పఱన్దుమ్తుళ్ళాతార్
తమ్మాఱ్కరుమ మెన్ శొల్లీర్ తణ్కడర్ వట్టత్తుళ్ళీరే.

టీక : తణ్= చల్లని; కడల్= సముద్రముచే చుట్టబడిన; వట్టత్తు= భూమిపై; ఉళ్ళీరే= ఉన్న ఓ భక్తులారా; శొల్లీర్= చెప్పండి! మెయ్= సుందరమై; మామ్+పూమ్+పొళిzల్= సమృద్ధమైన పూలతోటలుగల; పొయ్కై= సరస్సున; ముతలై= మొసలిచేత; శిఱై+పట్టు+ నిన్ఱ= చెరపెట్టబడియున్న; కైమ్మావుక్కు= ఏనుగుకు; అరుళ్ శెయ్త= అనుగ్రహించిన; కార్= నల్లని; ముకిల్పోల్= మొగిలు (మేఘము)ను పోలిన; వణ్ణన్= కాంతిగల; కణ్ణన్= శ్రీకృష్ణు డైన; ఎమ్మానై= స్వామిని; శొల్లి= స్తుతించి; పాడి= (పాటలు) పాడి; ఎళుzన్దుమ్= లేచియు; పఱన్దుమ్= ఇటునటు తిరిగియు; తుళ్ళాతార్+తమ్మార్= నృత్యము చేయనివారితో; కరుమమ్+ఎన్= కర్మ ఏమి? (మన కేమి పని)

వివ : అందమైన పూలతోటలు చుట్టును బలిసియున్న సరస్సులో మకరిబారిని బడ్డ కరిని గాపాడిన నీలఘనశ్యాము డగు నా కృష్ణ స్వామిని స్తుతించి పాటలు కట్టి పాడి దశదిశలందును ఒడలు మరచి నృత్యము చేయనివారీ భూమిపై పుట్టి లాభమేమి? సాగరమేఖల యగు నుర్విపై నివసించు భక్తులారా, ఈ సంగతి మీరే తేల్చి పలుకుడు.

2. తణ్కడల్ వట్టత్తుళ్ళారై త్తమక్కిరైయాయ్ త్తడి న్దుణ్ణుమ్,
తిణ్ కళzఱ్కాల శురర్క్కు త్తీఙ్గిళైzక్కు న్తిరుమాలై,
పణ్కళ్ తలై క్కొళ్ళప్పాడి ప్పఱన్దుఙ్కునిత్తుళzలాతార్
మణ్కొళుల కిఱ్పిఱప్పార్వల్వినై మోత మలైన్దే.

టీక : తణ్= చల్లని; కడల్= సముద్ర పరివేష్టితమగు; వట్టత్తు= భూమిపై; ఉళ్ళారై= ఉన్నవారిని; తమక్కు= తమకు; ఇరై యాయ్= ఎర (ఆహారము)గా; తడిన్దు= బాధించి; ఉణ్ణుమ్= భుజించువారును; తిణ్= దృఢమగు; కళzల్= నూపురములు గల; కాల్= కాళ్ళు గలవారు నైన; అశురర్క్కు= అసురులకు; తీఙ్గు= చెరువును; ఇళైzక్కుమ్= కోరునట్టి; తిరుమాలై= లక్ష్మీపతిని; పణ్కళ్= పాటలు; తలైక్కొళ్ళ= మిక్కుటముగా; పాడి= పాడి; పఱన్దుమ్= తిరిగియు; కునిత్తునిళzతార్= నృత్యము చేయలేనివారు; మణ్గొళ్+ఉలకిల్= భూలోకమున; వల్వినై= మహా పాపములు; మలైన్దు= పెరిగి; మోత= ఇనుమడించునట్లు; పిఱప్పార్= జన్మింతురు.

వివ : సముద్రముచే చుట్టబడిన భూమియం దున్న జనుల నందరను తమ కాహారముగా చేసికొను క్రూరరాక్షసులకు చెరుపునే కోరి తన యాశ్రితులను సిగపూ వాడకుండ కాపాడునట్టి శ్రియఃపతి కల్యాణగుణములు నోరార పల్కుచు నృత్యము చేయలేనివారు నిత్యసంసారులే యగుదురు.

3. మలైయై యెడుత్తు క్కల్మారికాత్తు ప్పశునిరై తన్నై,
త్తొలైవు తవిర్ త్తపిరానై చ్చొల్లి చ్చొల్లినిన్ఱెప్పోతుమ్,
తలైయినోడాతనమ్ తట్టత్తడు కుట్టమాయ్ ప్పఱవాతార్;
అలైకొళ్ నరక త్తళుzన్ది క్కిడ న్దుళైzక్కిన్ఱ వమ్బరే.

టీక : మలైయై= కొండను; ఎడుత్తు= ఎత్తి; కల్మారి= రాళ్ళ వర్షమును; కాత్తు= ఆపి; పశునిరై తన్నై= గోసమూహము యొక్క; తొలైవు= వినాశమును; తవిర్త్తు= పోగొట్టిన; పిరానై= ఉపకారకుడగు శ్రియఃపతిని; ఎ+పోతుమ్= ఎల్ల ప్రొద్దులును;

శొల్లి+శొల్లి= నిరంతముగ ననుసంధించి; అతనత్తోడు= భూమితో; తలై తట్ట= తల తగులునట్లు; తడుకుట్టమాయ్= వంకరగా; పఱవాతార్= త్వరపడి తిరుగనివారు; అలైకొళ్= అలలులేచు (వర్ధిల్లు) చున్న; నర క త్తు= (ఘోర) నరకమున; అళుzన్ది+కిడన్దు= చిక్కియుండి; ఉళzక్కిన్ఱ= దుఃఖించుచున్న; వమ్బర్= వ్యర్థమైనవారు.

వివ : శ్రీకృష్ణావతారము ధరించి గోవర్ధన పర్వతము చిటికెన వ్రేలితో నేడేండ్ల వయస్సుననే గొడుగువలె నెత్తి గోగోప గోపికాగణములను సంరక్షించిన శ్రియఃపతిని స్తుతించుచు క్రిందుమీ దెరుగక ఒడలు మరచి నృత్యము చేయని మానవులు ఘోరనరకయాతనలు పడి దుఃఖమునే యనుభవింతురు.

4. వమ్బవిళ్zకోతైపొరుట్టా మాల్విడై యేళుzమడత్త,
శెమ్బవళ త్తిరళ్వాయన్ శిరీతన్ తొల్పుకళ్zపాడి,
కుమ్బిడునట్టమిట్టాడి క్కోకు కట్టుణ్డుళzలాతార్,
తమ్బిఱప్పాల్ పయనెన్నే శాతుశనఙ్గళిడై యే.

టీక : వమ్బు= పరిమళము గల; అవిళ్z= వికసించియున్న; కోతై పొరుట్టు= (పుష్పమాలికతో నలంకృతమగు) కేశపాశముగల బాలిక (నప్పిన్న) కొరకై; మాల్= గొప్ప; విడై యేళుzమ్= వృషభము లేడింటిని; అడర్ త్త= సంహరించినవాడును; శెమ్= ఎఱ్ఱని; పవళమ్= పగడము; తిరళ్= చేరియున్నట్లున్న; వాయన్= అధరము గల; శిరీతరన్= శ్రీధరుని; తొల్= తొలి (అనాదియైన); పుకళ్z= కీర్తిని; పాడి= గానము చేసి; కుమ్బిడు= ప్రణమిల్లి; నట్టమిట్టాడి= నృత్యముచేసి; కోకు= (ఒడలు మరచు) పనులు; ఉకట్టుణ్డు= మించిపోయి; ఉళzలాతార్తమ్= సంచరింపనివారియొక్క; ఇడైయే= మధ్య (సంచరించుటచే); ఎన్= ఏమి; పయన్= ప్రయోజనము (కలదు).

వివ : వికసించి ఘుమఘుమలాడు పుష్పమాలిక సిగలో దాల్చిన నీళా దేవిని తన వశము చేసికొనుటకై మదించిన యేడు వృషభముల నొక్కబాణముచే మట్టుపెట్టిన ప్రవాళమృదులాధరుడగు శ్రీధరుని పురాణ విశ్రుత

కల్యాణగుణసంపదను నోరార ననుసంధించి పరవశులై నృత్యము చేయనివారు సత్పురుషులగోష్ఠిలో నెట్లు చేరనర్హులు?

5. శాతుశన త్తైనలియుమ్ కఞ్జనై చ్చాతిప్పతఱ్కు,
ఆతియ ఞ్జోతియురువై యఙ్గువైత్తిఙ్గుప్పిఱన్ద,
వేతముతల్వనై ప్పాడి వీతికళ్తోఱు న్దుళ్ళాతార్,
ఓతి యుణర్ న్దవర్మున్నా వెన్ శవిప్పార్ మనిశ రే.

టీక : శాతుశనత్తై= సాధుజనులను; నలియుమ్= హింసించునట్టి; కఞ్జనై= కంసుని; శాతిప్పతఱ్కు= శిక్షించుటకై; అఙ్గు= ఆ పరమపదమందున్న; ఆతి= ఆది (ప్రధానమై); అమ్= అప్రాకృతమై; శోతి= జ్యోతిస్స్వరూప మగు; ఉరువై= (దివ్య) రూపమును; వైత్తు= కలిగి; ఇఙ్గు= ఇచట (ఈ లోకమున); పిఱన్ద= పుట్టి (అవతరించి)న; వేతముతల్వనై= వేదములకు మొదలగు (ఆదికారణమగు) వానిని; వీతి కళ్తోఱుమ్= వీథివీథిని (తిరుగుచు); తుళ్ళాతార్= నృత్యము చేయనివారు; ఓతి= (శాస్త్రములు) చదివి; ఉణర్న్దవర్= జ్ఞానులైనవారి; మున్నా= ముందు; ఎన్ శవిప్పార్= ఏమియు జపింపనివారు; మనిశరే= మనుష్యులా? (ఎంతమాత్రమును కారు).

వివ : భాగవతాపచారము చేసిన కంసుని మట్టుపెట్టుటకై అప్రాకృత స్వరూపములో నవతరించిన శ్రీకృష్ణుని దివ్యనామ పరంపర ననుసంధించుచు తద్గుణబద్ధ హృదయులు కానివా రీ పుడమిపై పొడమిగూడ నే ప్రయోజనమును సాధింపనట్లే సుడీ!

6. మనిశరుమ్ మత్తుమ్ ముత్తుమాయ్ మాయప్పిఱని పిఱన్ద,
తనియన్ పిఱప్పిలితన్నై త్తడఙ్గడ ఙ్చేర్న్ద పిరానై
కనియైక్కరుమ్బినిన్ శాతైక్కట్టియైత్తేనై యముతై,
మునివిన్ఱి యేత్తిక్కు నిప్పార్కుళు(ఙు)తుణ ర్నీర్మైయినారే.

టీక : మనిశరుమ్= మనుజులును; మత్తుమ్= ఇతర (దేవతలును); ముత్తుమ్+ఆయ్= మిగిలిన (పశుపక్ష్యాదులును); మాయమ్= అద్భుతములైన; పిఱవి= జన్మములందు; పిఱన్ద= అవతరించినవాడును; తనియన్= ప్రత్యేకు (అద్వితీయ)డును; పిఱప్పు+ఇలితన్నై= (కర్మాధీన) జన్మ లేనివాడును; తడమ్= విశాలమగు; కడల్= సముద్రమున; శేర్న్ద= చేరిన (పవళించిన); పిరాన్; ఉపకారకుడును; కనియై= (పక్వ) ఫలము; కరుమ్బినిన్+ శాత్తై= చెరకు సారము (రసము); కట్టియై= కలకండ, తేనై= తేనె; అముతై= అమృతము (వీని వలె భోగ్యుడును అగు శ్రియఃపతిని); మునివు= అసూయ; ఇన్ఱి= లేనివారై; ఏత్తి= స్తుతించి; కునిప్పార్= నృత్యము చేయువారు; ముళు(జు)తు= మొత్తము (సర్వార్థములను); ఉణర్= ఎరిగిన; నీర్మైయినార్= స్వభావము గలవారగుదురు.

వివ : "పశుర్మనుష్యః పక్షీ వా" అన్నట్లు 84 లక్షల జీవరాసులలో నే జన్మ నెత్తినవారైనను ఆశ్రితరక్షాదీక్షతో అనంతావతారములు దాల్చి ఆదిమధ్యాంత రహితుడై పాలకడలిని పవళించిన ఆ శ్రియఃపతిని స్తుతించువారికి మాత్రమే పరమపదము కరతలామలకము! బ్రహ్మానందాను భూతితో మేనుమరచి నృత్యముచేయు ఆ పరమార్థవేత్తలే సకలార్థవేత్తలు!

ఆ పరమాత్మ సకల జగదుపకారి. ఖండ శర్కర, తేనె, అమృతము వీనివలె భక్తుల కత్యంతమధురమైనవాడు.

7. నీర్మైయిల్ నూత్తువర్ వీయవైవర్కరుళ్ శెయ్‌తునిన్ఱు,
పార్మల్‌కు శేనై యవిత్త వరఇళ్ళుడరై నినైన్దాడి,
నీర్మల్‌కు కణ్ణిన రాకి నెఞ్జ ఙ్కుళైzన్దు నైయ్యాతే,
ఊన్మల్‌కిమోడు పరుప్పా రుత్తమర్ కట్కెన్ శెయ్‌వారే.

టీక : నీర్మై+ఇల్= దయలేని; నూత్తువర్= నూర్గురు (దుర్యోధనాదులు); వీయ= నశించునట్లు; ఐవర్‌క్కు= (పాండవులు) ఐదుగురికి; అరుళ్= కృప; శెయ్‌తు

నిన్ఱు= చేసి; పార్= భూమి (యంతట); మల్కు= నిండియున్న; పరమ్+శుడరై= పరంజ్యోతి (స్వరూపు)ని; నినైన్దు= తలచి; ఆడి= (నాట్యము) ఆడి; నీర్= బాష్పముచే; మల్కు= నిండిన; కణ్ణినర్= కన్నులు గలవారు; ఆకి= అయి; నెఞ్జమ్= మనస్సు; కుళైzన్దు= కరిగి; నైయాతే= నలిగి పోకుండ; ఊన్= మాంసముతో; మల్కు= నిండిన; మోడు= మోటు (లావు)గా; (అవయవములు); పరుప్పార్= పెరిగియుండువారు; ఉత్తమర్ కట్కు= ఉత్తములకు; ఎన్= ఏమి (ఉపకారము); శెయ్‌వార్= చేయుదురు?

వివ : పాండవులకు ఘోరాపచారములను కావించినట్టి దుర్యోధనాది శత సంఖ్యాకులను సంహరించిన యాశ్రితపక్షపాతి శ్రీకృష్ణుడు. ఆతని ధ్యానముతో బ్రహ్మానందము నొందలేనివారు తుచ్ఛమైన తమ యస్థిచర్మమయ శరీరమును చక్కగా పోషించి కండలు పెంచుకొని యున్నను వా ర ప్రయోజకులే, వారి జన్మము వ్యర్థమే!

8. వార్ పునల న్దణరువి వడతిరువేఙ్గడ త్తైన్దై,
పేర్ పలశొల్లిప్పి తత్తిప్పి త్తరెన్ఱే పిఱర్ కూఱ;
ఊర్ పల పుక్కుమ్ పుకాతు ములోకర్ శిరిక్కని న్ఱాడి,
ఆర్వమ్ పెరుకి క్కు నిప్పార మరర్ తొళzప్పడు వారే.

టీక : వార్= ఓడుచున్న; పునల్= నీరుగల; అమ్= అందమై; తణ్= చల్లని; అరువి; పర్వతసానువులతో నొప్పారి; వడ= ఉత్తరదిశ యందలి; తిరువేఙ్గడత్తు= తిరుమలపై వేంచేసియున్న; ఎన్దై= స్వామియగు శ్రియఃపతియొక్క; పల= పలు; పేర్= పేర్లను; శొల్లి= పలికి; పిత త్తి= వ్యర్థ ప్రలాపము చేసి; పిఱర్= (భక్తులు కాని) వారు; పిత్తర్= పిచ్చివారు; ఎన్ఱు= అని; కూఱ= పేర్కొను నట్లు; పల= అనేకము లగు; ఊర్= (జనులు నిండిన) ఊళ్ళలోను; పుకాతుమ్= (దుర్గమ) ప్రదేశములందును; పుక్కు= ప్రవేశించి; ఉలోకర్= లౌకికులు; శిరిక్క= నవ్వునట్లు; నిన్ఱు= నిలచి (ఉండి); ఆడి= (నాట్యము) ఆడి; ఆర్వమ్= అభినివేశము; పెరుకి= పెరిగి; కునిప్పార్= నృత్యము గావించువారు; అమరర్= అమరు (నిత్యసూరు) లచే; తొళzప్పడువార్= ఆదరింపబడుదురు.

వివ : అతిరమణీయమగు వేంకటాచలమున విరాజిల్లియున్న శ్రియః పతి యొక్క సహస్రనామములను నోరార బల్కుచు పిచ్చివారి వలె సంచరించుచు భగవత్ప్రేమవివశులై నృత్యము చేయువారిని నిత్యసూరులు సహితము మెచ్చుకొందురు.

9. అమరర్ తొళzప్పడువానై యనైత్తులకుక్కు మ్బిరానై
అమరమన త్తినుళ్ యోకు పుణర్ న్దవ న్దన్నో డొన్నాక,
అమర త్తుణియవల్లార్క ళొళిzయవల్లాతవ రెల్లామ్,
అమర నినై న్దెళుz న్దాడి యలత్తువతే కరుమమే.

టీక : మనత్తిల్= మనస్సులో; అమర= అమరునట్లు; యోకు= యోగ (అభ్యాస)మును; పుణర్న్దు= దృఢముగా చేసి; అవన్ తన్నోడు= ఆ సర్వేశ్వరునితో; ఒన్ను+ఆక= ఒకటి (సమానము)గా; అమర= ఒప్పునట్లుగా; తుణియవల్లార్ కళ్+ఒళిzయ= అధ్యవ సాయముగల (కైవల్యార్థులు) వారు తప్ప; అల్లాతవర్+ఎల్లామ్= తక్కిన వారందరికిని; అమరర్= అమరు (నిత్యసూరు) లచే; తొళzప్పడు వానై= ఆశ్రయణీయుడును; అనైత్తు+ఉలకుక్కుమ్= యావల్లోకములకును; పిరానై= స్వామియు నైన వానిని; అమర= శ్రద్ధగా; నినైన్దు= ధ్యానించి; ఎళుzన్దు= లేచి; ఆడి= నాట్యమాడి; అలత్తువతే= స్తుతించుటయే; కరుమమ్= కర్మము (కర్తవ్యము).

వివ : భగవంతుని సౌశీల్యాది గుణములను వాంఛింపక (భగవంతుని వలె?) నజ్ఞానాది సకల దోషరహితమై జ్ఞానానంద స్వరూప మైన జీవాత్మయొక్క స్వరూపానుభవ మనెడి కైవల్యమును గోరినవారు తప్ప తక్కిన వారందరును; ఉభయవిభూతినాయకు డగు శ్రియఃపతిని ధ్యానించి లేచి నృత్యము చేయుడు. ఇదే మీకు పరమపురుషార్థము.

10. కరుమముమ్ కరుమపలను మాకియ కారణన్దన్నై
తిరుమణి వణ్ణనై చ్చెఙ్కణ్మాలినై త్తేవ పిరానై,

ఒరుమై మనత్తినుళ్ వైత్తుళ్ళ ఙ్కుళైzన్దెళుzన్దాడి,
పెరుమైయుమ్ నాణుమ్తవిర్న్దు పితత్తుమిన్ పేతమై తీర్ న్దే.

టీక : కరుమమ్= (పుణ్య పాపరూప) కర్మలకును; కరుమ పలనుమ్= ఆ కర్మల ఫలము లగు (స్వర్గ నరకాదులకును); ఆకియ= (నియామకుడు) అయి; కారణమ్+తన్నై= (సర్వ) కారణమై; తిరు= అందమైన; మణి= మణి వంటి; వణ్ణనై= వర్ణము గలిగి; శెమ్+కణ్= ఎర్రని కన్నులు గలిగి; మాలినై= వాత్సల్య గుణ శోభితుడైన; తేవ పిరానై= దేవాదిదేవు డగు శ్రియఃపతిని; ఒరుమై= ఒకవిధమైన; (ప్రయోజనము కోరని); మన త్తినుళ్= మనస్సులో; వైత్తు= ఉంచి; ఉళ్ళమ్= ఉల్లము; కుళైzన్దు= కరగి; ఎళుzన్దు+ఆడి= లేచి నృత్యము చేసి; పెరుమైయుమ్= (దురభిమానముచే వచ్చిన) గొప్పతనమున; నాణుమ్= లజ్జయును; కవర్న్దు= వచ్చి; పేతమై= (భగవత్కైంకర్యమును తక్కువగా దలచుటయను) అజ్ఞానమును; తీర్న్దు= వదలి; పితత్తుమిన్= పరవశులై (స్తుతింపుడు).

వివ : ఓ నరులారా! పుణ్యపాపరూప సర్వకర్మలకును వాని ఫలములను స్వర్గనరకాదులకును నియంత సుడీ సర్వేశ్వరుడు. సుకుమారసుందర దివ్యమంగళ విగ్రహుడును, పద్మవిలోచనుడును, భక్తపరతంత్రుడును, దేవాదిదేవుడును నగు నా మాధవుని అనన్యప్రయోజనులై ధ్యానించి ఒడలు మరచి నృత్యము చేయుడు. దురభిమానమును, లజ్జను వీడి భగవత్కైంకర్యమునే పరమప్రాప్యముగా నధ్యవసింపుడు!

11. తీర్ న్దవడియవర్తమ్మై త్తిరుత్తిప్పణి కొళ్ళవల్ల,
ఆర్ న్దపుకళzచ్చుతనై యమరర్ పిరానై యమ్మానై,
వాయ్న్దవళవయల్శూళ్z తణ్వళఙ్కురుకూర్ చ్చడకోపన్,
నేర్న్ద ఓరాయిర త్తిప్ప త్తరువినై నీఱు శెయ్యుమే.

టీక : తీర్న్ద= దృఢాధ్యవసాయము గల; ఆడియవర్తమ్మై= భాగవతులను; తిరుత్తి= (అజ్ఞానాదులను పోగొట్టి) తీర్చి (దిద్ది); పణి (వారిచే) పని; (కైంకర్యము) కొళ్ళవల్ల= స్వీకరింప దగినవాడును; ఆర్న్దు= నిండిన; పుకళ్z= పొగడ్త (కీర్తి) గలవాడును; అచ్చుతనై= అచ్యుతుడును; (భక్తుల చేయి విడువనివాడును) అమరర్పిరానై= నిత్యసూరినాథుడును అగు; అమ్మానై= స్వామిని; వాయ్న్ద= సమీపించినవారును; వళమ్= సమృద్ధ మైన; వయల్= (పంట) చేలచే; శూళ్z= చుట్టబడిన; తణ్= చల్లని; వళమ్= సంపద గల; కురుకూర్= తిరునగరికి (స్వామియగు); శఠకోపన్= శఠకోప స్వామి; నేర్న్ద= ప్రసాదించిన; ఓర్+ఆయిరత్తుళ్= ఒక వెయ్యి పాశురములలో, ఇ+పత్తు= ఈ పదియును; అరువినై= దుర్ఘట పాపములను; నీఱ్ శెయ్యుమ్= భస్మము చేయగలవు.

వివ : తనను మాత్రమే యుపాయముగను ఉపేయముగను గూడ దృఢాధ్యవసాయముతో విశ్వసించి యున్న భాగవతుల కజ్ఞానాదులు తొలగించి తన కైంకర్యము ననుగ్రహించెడు శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారులు సాయించిన యీ పది పాశురములు సేవించు వారికి పాపము లన్నియు అగ్నిలో పడిన దూదిపింజెలవలె దగ్ధమగును.

ఆళ్వార్z తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

శెయ్యతామరైక్కణ్ణవాయ్

అవ : భగవచ్ఛేషత్వ మందరికి సమానమే యయి యుండగా కొంద రాయన ననాదరించుటకు కారణ మాలోచించి వారి కతని గుణగణములు తెలియకపోవుటయే యందుకు కారణమని తలచి ఆళ్వారు లట్టివారికి సర్వేశ్వరుని కల్యాణగుణపరంపర నుపదేశించుచున్నారు:-

***1. శెయ్యతామరైక్కణ్ణ నాయులకేళుz ముణ్డవవన్కణ్డీర్,**
వై యమ్ వానమ్ మనిశర్ తెయ్వమ్ మత్తుమ్ మత్తుమ్
మత్తుమ్ ముత్తుమాయ్,
శెయ్యశూళ్z శుడర్ఞానమాయ్ వెళిప్ట్టివై వడై త్తాన్, పిన్నుమ్
మొయ్కొళ్ శోతియోడాయినా నొరుమూవరాకియ మూర్తియే.

టీక : మొయ్కొళ్= దట్టమైన; శోతి+ఓడాయినాన్; తేజస్సు మొదలగు గుణములు కలిగి; ఒరు= ఒక (సాటిలేని); మూవర్+ఆకియ= (బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు అను) ముగ్గురును; (తనకు శరీరముగా) గలవాడును; మూర్తి= (పరాత్పరు డగు) మూర్తియు; పిన్నుమ్= మరియును; వైయమ్= భూమికిని; వానమ్= స్వర్గాది లోకములకును; మనిశర్= మనుజులకును; తెయ్వమ్= దేవతలకును; మత్తుమ్= మిగిలిన (పశుపక్ష్యాదులకును); మత్తుమ్= వేరు (స్థావరములకును); మత్తుమ్= తక్కిన (పంచభూతములకును); ముత్తుమ్= మిగిలిన (మహదహంకారాదులు) మొత్తమునకును; ఆయ్= (ఉపాదాన కారణము) అయినవాడును; వెళిప్పట్టివై= ప్రమాణ సిద్ధములైన వీనిని; శెయ్య= చక్కగా; శూళ్= వ్యాపించిన; శుడర్= ప్రకాశించు (ఉజ్జ్వలమగు); ఞానమ్+ఆయ్= (సంకల్పరూప) జ్ఞానము గలవాడై; (నిమిత్త కారణవై); వడైత్తాన్= సృజించువాడును; శెయ్య= సుందరమగు; తామరై+కణ్ణన్+ఆయ్= పద్మపత్రములవంటి కన్నులుగల శ్రియఃపతి; ఉలకు+ ఏళుzమ్= లోకము లేడింటిని; ఉణ్డ+అవన్+కణ్డీర్= మ్రింగినవాడు సుడీ!

వివ : దేవతిర్యఙ్మనుష్య స్థావరాదులను తన సంకల్పమాత్రముచే సృష్టించి సకలకల్యాణగుణసంపన్నుడై బ్రహ్మాది సకల దేవతలకు నిర్వాహకు డైన కమలాక్షు డొక్కడే సర్వలోకాధిపతి. కాన వాని మీ రాశ్రయింపుడు.

2. మూవరాకియమూ ర్తియై ముతల్మూవర్కు ముతల్వన్తన్నై
శాప ముళ్ళన నీక్కువానై త్తడఙ్కడల్ కిడన్దాన్తన్నై,
తేవతేవనై త్తెన్నిలఙ్గై యెరియెళz చ్చెత్త విల్లియై
పావనాశనై ప్పఙ్గయత్తడఙ్కణ్ణనై ప్పరవుమినో.

టీక : మూవర్+ఆకియ= ముగ్గ రైన (బ్రహ్మరుద్రేంద్రులను); మూర్తియై= శరీరముగా గలవాడును; ముతల్మూవర్క్కు= ప్రధానమైన యా ముగ్గురకు; ముతల్వన్ తన్నై= కారణభూతుడును; ఉళ్ళనశాపమ్= (వారికి) గల దుఃఖములను; నీక్కువానై= పోగొట్టిన వాడును తడమ్= విశాలమైన; కడల్= సముద్రమున; కిడన్దాతన్నై= పవళించినవాడును; తేవతేవనై= దేవాదిదేవుడును; తెన్= సుందరమగు; ఇలఙ్గై= లంకాపురిని; ఎరి+ఎళz= నిప్పు లేచునట్లు; శెత్త= నశింపజేసిన; విల్లియై= విల్లు గలవాడును; పావమ్+నాశనై= పాపమును నశింపజేయువాడును; పఙ్గయమ్+తడమ్+కణ్ణనై= పద్మమువలె విశాల నేత్రములు గలవాడును నగు శ్రియః పతిని, పరవుమినో= నుతింపుడు.

వివ : బ్రహ్మరుద్రాది దేవతలను సృష్టించి పాలించి వారి దుఃఖములను పారద్రోలు నుదారస్వభావు డగు శ్రియఃపతి క్షీరాబ్ధియందు శయనించియుండెను గదా! ఆతడే మీబోటివా రతిసులభముగ నాశ్రయింప వీలుగ రామావతార మెత్తి సాధుజనహింస చేయు దుష్టరాక్షసులనిలయ మగు లంకను సమూలముగ మట్టుపెట్టినవాడు. అట్టి కమలాక్షు నాశ్రయించి యుజ్జీవింపుడు.

వేదములను పోగొట్టుకొనుటచే బ్రహ్మకు దుఃఖము కల్గినది. బ్రహ్మ శిరస్సును ఛేదించుటచే బ్రహ్మహత్యాదుఃఖము రుద్రునకు గల్గినది. నముచి మొదలగు వారిచే కల్గిన రాజ్యభ్రంశముచే ఇంద్రునకు దుఃఖము కల్గినది.

విశే : ఇట నీస్తోత్రరత్న శ్లోకభావము ప్రసంగోచితము:-

శ్లో॥ వేదాపహార గురుపాతక దైత్యపీడా
ద్యాపద్విమోచన మహిష్ఠఫలప్రదానైః;
కోఽన్యః ప్రజా పశుపతీ పరిపాతికస్య
పాదోదకేన స శివః స్వశిరోద్ధృతేన. - స్తోత్రరత్నము

లంకను మట్టుపెట్టిన శ్రీరామచంద్రుని తులసీదాస మహాకవి ఎంత మధురముగ కీర్తించినాడు:-

ప॥ శ్రీరామచంద్రకృపాలుభజుమనహరణభవభయదారుణం,
నవకంజలోచన, కంజముఖ, కరకంజ పదకంజారుణం॥

కందర్ప అగణిత అమితఛబి నవనీలనీరదసుందరం,
పటుపీతమానహుతడితరుచి శుచి నౌమి జనకసుతావరం॥

భజు దీనబంధుదినేశ దానవదైత్యవంశనికందనం,
రఘునంద ఆనంద కందకోసలచంద దశరథనందనం॥

సిరముకుటకుండల తిలకభాలు ఉదారు అంగవిభూషణం,
ఆజానుభుజశరచాపధరసంగ్రామజిత ఖరదూషణం॥

ఇతి వదతి తులసీదాస శంకం శేషమునిమనరంజనం
మమ హృదయకంజనివాసకారుమాది ఖలదళగంజనం॥

3. పరవి వానరేత్తనిన్ట పరమనైప్పరఞ్జోతియై,
కురవైకో త్తకుళzకనై మణి వణ్ణనైక్కుడక్కూ త్తనై,
ఆరవమేతి యలైకడలమరుమ్ తుయిల్కొణ్డ వణ్ణలై,
ఇరవునన్ పకలుమ్ విడా తెన్నుమేత్తు తల్మవమ్ వైమ్మినో.

టీక : వానవన్= నిత్యసూరులు; పరవి= విస్తారముగా; ఏత్తనిన్ఱ= స్తుతించునట్లున్న; పరమనై= మహిమ గలవాడును; పరఞ్జోతియై= పరంజ్యోతిస్స్వరూపుడును, కురవై కోత్త= రాసక్రీడ చేసిన; కుళzకనై= సులభుడును; మణివణ్ణనై= మణివర్ణశరీరుడును; కుడమ్+కూత్తనై= కుంభనృత్యము చేసినవాడును; అరవమ్+ఏఱి= ఆదిశేషునిపై శయనించి; అలై= అలలు (గల); కడల్= క్షీరాబ్ధిలో; అమరుమ్= అమరియుండి; తుయిల్కొణ్డ= నిదురించుచున్న; అణ్ణలై= స్వామిని; నల్= చక్కగా; ఇరవుమ్ పకలుమ్= రేయింబవళ్ళు; విడాతు= విడువక; ఎన్ఱుమ్ ఎల్ల పుడును; ఏత్తుతల్= స్తుతించుటలో; మనమ్వైమ్మిన్= మనస్సునుంచుడు.

వివ : నిత్యసూరిసంసేవ్యు డైన శ్రియఃపతి, కృష్ణావతారమున గోపి కలతో రాసక్రీడాది దివ్యక్రీడ లాడి ఆ యలసట తీర్చుకొనుటకై క్షీరాబ్ధిని శేషశయ్యపై హాయిగా యోగనిద్రనున్నాడు. ఆ స్వామిని మీ రొక క్షణముగూడ వదలక మనసా స్తుతింపుడు.

4. వైమ్మినుమ్మన తెన్ఱుయానురైక్కిన్ఱమాయచన్ శీర్మైయై,
ఎమ్మనోర్ కళురైప్ప తెన్నతునిఱ్కనాడొఱుమ్, వానవర్
తమ్మైయాళు మవనుమ్ నాన్ముకనుమ్శడైముడి యణ్ణలుమ్,
శెమ్మైయాలవన్ పాత పఙ్గయమ్ శిన్దిత్తేత్తి త్తిరివరే.

టీక : నుమ్+మనత్తు= మీ మనస్సున; వైమ్మిన్= ఉంచండి; ఎన్ఱు= అని; యాన్= నేను; ఉరైక్కిన్ఱ= పలుకుచున్న; మాయవన్= ఆశ్చర్య చేష్టలుగల శ్రియః పతియొక్క; శీర్మైయై= గుణములను; ఎమ్మనోర్కళ్= మావంటివారు; ఉరైప్పతు= వర్ణించుట; ఎన్= ఎందుకు; అతునిఱ్క= అది యట్లుండ; వానవర్ తమ్మై= దేవతలను; ఆళుమ్+అవనుమ్= పరిపాలించెడి యింద్రుడును; నాన్+ముకనుమ్= నలు మొగములదేవుడును; శడైముడి= జటాబంధము గల; అణ్ణలుమ్= ఈశ్వరుడును; శెమ్మైయాల్= చక్కగా; అవన్= ఆ శ్రియఃపతియొక్క; పాతమ్+పఙ్గయమ్= (శ్రీ)పాద

పంకజములను; నాడొఱుమ్= ప్రతి దినమును; శిన్దిత్తు= చింతించి; ఏత్తి= స్తుతించి; తిరివర్= సంచరింతురు.

వివ : ఓ జీవులారా, శ్రియఃపతి మహిమలు పేర్కొన్నచో మేము పక్షపాతముతో పల్కుచున్నా మని మీరు తలంపవచ్చును. బ్రహ్మ రుద్రేంద్రాది దేవతలు సైతము వాని శ్రీచరణకమలములనే భజించుట చూచియైన వాని సర్వేశ్వరత్వమును విశ్వసించి వానినే భజించి భక్తిముక్తులను సంపాదించుకొనుడు.

5. తిరియుమ్ కాత్తోడకల్విశుమ్బుతిణిన్ద మణ్ కిడన్దకడల్,
ఎరియుమ్ తీయో డిరుశుడర్ తెయ్వమ్ మత్తుమ్ మత్తుమ్
ముత్తుమాయ్,
కరియ మేనియన్ శెయ్యతామరైక్కణ్ణన్ కణ్ణన్విణ్ణోరిఱె,
శురియుమ్ పల్కరుఙ్గుఞ్జియెఙ్గళ్ శుడర్ముడియణ్ణల్తో త్తమే

టీక : కరియ= నీల మైన; మేనియన్= (తిరు) మేను గలవాడును; శెయ్య= ఎఱ్ఱని; తామరై+కణ్= తామరరేకుల వంటి కన్నులు గలవాడును; కణ్ణన్= ఆశ్రిత సులభుడును; విణ్ణోర్+ఇరై= నిత్యసూరి నిర్వాహకుడును; శురియుమ్= చుట్టుకొనియున్న; పల్= అనేకములై; కరుమ్= నల్ల నైన; కుఞ్జి= కుంతలములు గలవాడును అగు; శుడర్= ప్రకాశించు; ముడి= కిరీటము గల; ఎఙ్గళ్= మా; అణ్ణల్= స్వామియొక్క; తోత్తమ్= అవతారములు; తిరియుమ్= తిరుగుచున్న; కాత్తోడు= గాలితో గూడ; అకల్= విశాల మగు; విశుమ్బు= ఆకాశమును; తిణిన్ద= కఠిన మగు; మణ్= భూమియును; కిడన్ద= (గట్టుదాటక) ఉన్న; కడల్= సాగరమును; ఎరియుమ్= మండునట్టి; తీ+ఓడు= అగ్నితో గూడ; ఇరు= రెండు తెగల; శుడర్= తేజస్స్వరూపులగు (చంద్ర సూర్యులును); తెయ్వమ్= దేవతలును; మత్తుమ్= తక్కిన (మానవులును); మత్తుమ్= మిగిలిన (పశ్వాదు లయిన); ముత్తుమ్= ఈ మొత్తము (సకలపదార్థ స్వరూపములు); ఆయ్= అయియుండును. (ఈ పదార్థము లన్నియు వాని శరీరములే).

వివ : పంచ భూతములకును; చంద్రసూర్యనక్షత్రాదులకును, దేవ మనుష్యపశ్వాది సకల పదార్థములకును అంతర్యామియై నీల ఘన శ్యాముడై, పద్మ నేత్రుడై, స్నిగ్ధ కేశపాశముతో తేజోమయకిరీటము ధరించిన మా స్వామి తన దివ్యమంగళ విగ్రహ కల్యాణస్వరూపముతో నాశ్రితుల కత్యంతసులభుడై యుండును సుడీ!

6. తోత్త క్కేడవై యిల్ల వనుడైయా నవనోరు మూర్తియాయ్,
శీత్తత్తోదరుళ్ పెత్తవనడిక్కీళ్z ప్పుక నిన్ఱశెజ్గణ్మాల్,
నాత్తత్తోతచ్చువై యొలియూఱలాకినిన్ఱ, ఎమ్ వానవ
రేత్తై యేయన్ఱి మత్తొరువరై యానిలే నెళుzమైక్కుమే.

టీక : తోత్తమ్+కేడవై= ఉత్పత్తి వినాశములు; ఇల్లవన్= లేని వాడును; ఉడైయాన్= స్వామియును; శీత్తమ్+ఓడు= (హిరణ్యాసురునిపై) కోపముతో నున్నప్పటికి; అరుళ్ పెత్తవన్= కృపను పొందిన (ప్రహ్లాదుడు), అడి+కీళ్z= (తన శ్రీ) చరణముల క్రింద; పుక= చేరునట్లు; నిన్ఱ+అవన్= వేంచేసియున్నవాడై (అట్టి ప్రసిద్ధుడై); ఒరు= అద్వితీయుడైన; మూర్తి+ఆయ్= నరసింహ స్వామిగా అవతరించిన వాడును; నాత్తమ్= గంధము; తోత్తమ్= రూపము; శువై= రసము; ఒళి= శబ్దము; ఊరల్= స్పర్శము; ఆకి= అయి; నిన్ఱ= (నిర్వాహకుడుగా) ఉన్నవాడును; ఎమ్= మాకును; వానవర్= నిత్యసూరులకును; ఏత్తై= స్వామియు నైన శ్రియఃపతిని; అన్ఱి= విడచి; యాన్= నేను; మత్తు+ఒరువరై= ఇంకొకరిని; ఎళుzమైక్కుమ్= ఎప్పటికిని; ఇలేన్= ఆశ్రయింపను.

వివ : ఉత్పత్తివినాశాది ప్రాకృతికవికారములకు లోనుగాక నరసింహావతార మెత్తి హిరణ్యకశిపుని సంహరించి ప్రహ్లాదుని తన శ్రీచరణ ముల క్రింద చేర్చుకొన్న భక్తపరాధీనుడు గదా శ్రియఃపతి. శబ్ద స్పర్శ రూప రస గంధముల కధిపతి యగు ఆ దేవాదిదేవునితప్ప మరొకరిని నేనెన్నటికిని ఆశ్రయింపబోను.

7. ఎళుzమైక్కు మెనతావిక్కు ఇన్నముత త్తిన్నైఎనతారుయిర్
కెళుzమియ కతిర్ చ్చోతియై మణివణ్ణనె క్కుడకూత్తనై;
విళుzమియ వమరర్ మునివర్ విళుzజ్గుమ్ కన్నల్ కనియనై
తొళుzమిన్ తూయమనత్తరాయ్ ఇఱైయుమ్ నిల్లా తుయరజ్గళే.

టీక : ఎళుzమైక్కుమ్= ఎప్పటికిని; ఎనతావిక్కు= నా యాత్మకు; ఇన్+అముతత్తినై= మిక్కిలి భోగ్యమైన వాడును; ఎనతు= నా; ఉయిర్= ఆత్మతో; ఆర్= పూర్ణముగా; కెళుzమియ= చేరియుండి; కతిర్= ప్రకాశించు; శోతియై= తేజస్సు గలవాడును; మణి వణ్ణనై= మణివర్ణము గలవాడును; కురమ్+కూత్తనై= కుంభ నృత్యము చేసిన వాడును; విళుzమియ= ఉత్కృష్టులైన; అమరర్= నిత్యసూరులును; మునివర్= మునులును; విళుzజ్గుమ్= అనుభవించు; కన్నల్= శర్కరతో చేరిన; కనియినై= ఫలమువంటి శ్రియఃపతిని; తూయ మనత్త రాయ్= విశుద్ధ మనస్కులై; తొళుzమిన్= ఆశ్రయింపుడీ; (అట్లయిన) తుయరజ్గళ్= దుఃఖములు; ఇఱైయుమ్= కొంచె మైనను; నిల్లా= నిలువవు.

వివ : సదా నా యెదలోనుండి నాకు మిగుల భోగ్యభూతు డైన మా స్వామి సనకాది నిత్య సూరులకు గూడ నిత్యానుభావ్యుడు. అట్టి శ్రియఃపతి నాశ్రయించినవారి పాపములు పటాపంచలగును.

8. తుయరమే తరుతున్ఱ విన్ఱ వినైకళా యవైయల్లను మాయ్,
ఉయిర్ నిన్నతోరశోతియా యులకేళు ముణ్డుమిళ్z న్దాన్దన్నై,
ఆయరవాఱ్ఱు నమన్ఱమర్ క్కరు నఙ్జినై యచ్చుతన్దన్నై
తయరతఱ్ఱు మకన్ఱన్నై యన్ఱిఱమ త్తిలేన్ తఙ్జ మాకవే.

టీక : తుయరమే= దుఃఖమునే; తరు= ఇచ్చునట్టి; తున్ఱమ్+విన్ఱమ్+వినైకళ్+ఆయ్= పుణ్య పాప రూపకర్మలకు నిర్వాహకుడై; అవై+అల్లనాయ్= వానికి వశము కాదు; ఉయిర్ నిన్ఱతు= (సమస్తమునకు) పైన నున్న; ఓర్= హద్దులేని; శోతియాయ్= తేజోమయ విగ్రహుడై; ఉలకు+ఏళుzమ్=

లోకా లేడిటిని; ఉణ్డు= భుజించి; ఉమిళ్zన్దాన్ తన్నై= వెలికి గ్రక్కిన వాడును; అయర= మోహించునట్లు; వాఙ్గుమ్= ప్రాణము ఏడ్చుచున్న; నమన్ తమర్క్కు= యముని దూతలకు; అరు= పరిహరింపరాని; నఞ్జినై= విషమువంటి వాడును; అచ్చుతన్ తన్నై= ఆశ్రితులను చేయి విడువనివాడును; తయర తఱ్క్కు= దశరథునకు; మకన్ తన్నై= కొమరుడునగు శ్రీరాముని; అన్జి= తప్ప; మత్తు= మరొకరిని; తఞ్జుమ్+ఆక= ఉపాయము (రక్షకము)గా; ఇలేన్= (తలంచి) ఉండను.

వివ : దుఃఖదాయకములగు పుణ్యపాపరూపకర్మలను వశము చేసికొని తగిన ఫలితములు జీవులకిచ్చువాడును, నిరవధికతేజోమయ విగ్రహయుతుడును, సకలభువన రక్షకుడును, తన భక్తులను యమదూతలు హింసింపకుండునట్లు కాపాడునట్టివాడును అగు శ్రీరామచంద్రుడు తప్ప మరొకరు నాకుపాయము కారు.

9. తఞ్జుమాకియ తన్దతాయొడుతానుమాయవయల్లనుమాయ్
ఎఞ్జలి లమరర్ కులముతల్ మూవర్తమ్ముళ్ళు మాతియై,
అఞ్జి నీరులకత్తుళ్ళీర్క ళవనివ నెన్ఱు కూళేzన్మిన్
నెఞ్జినాల్ నినైప్పాన్యవనవనాకుమ్ నీళ్ కడల్ వణ్ణనే,

టీక : తఞ్జుమ్+ఆకియ= (ఆపదలో) రక్షించువారైన; తన్దై+తాయ్+ఒడు= తల్లిదండ్రులతోగూడ; తానుమ్+ఆయ్= తానును అయినవాడును (తల్లి దండ్రులవలె కాపాడువాడును); అవై+అల్లనాయ్= సకలవిధబంధుభూతుడును; ఎఞ్జల్+ఇల్= (భగవదను భవమున) సంకోచములేని; అమరర్= నిత్యసూరుల; కులమ్= సమూహమునకు; ముతల్= ప్రధానుడును; మూవర్తమ్= బ్రహ్మరుద్రేంద్రులు ముగ్గురును; ఉళ్ళుమ్= ధ్యానింపదగిన; ఆతియై= ఆది (శ్రేష్ఠుడు) అయిన శ్రీరాముని; ఉలకమ్+ ఉళ్ళీర్కళ్= లోకమునన్న; నీర్= మీరు; అవన్= వాడు (అపరిచ్ఛిన్నుడు); ఇవన్= వీడు (పరిచ్ఛిన్నుడు); ఎన్ఱు= అని; కూళేzన్మిన్= సంశయింపకుడు; యవన్= ఏ రూపముగల సర్వేశ్వరుడు; నెఞ్జినాల్= మనస్సుచే; నినైప్పాన్= (భక్తునిచే)

ధ్యానింపబడుచున్నాడో; కడల్= సాగరము వలె; నీళ్= అపరిచ్ఛిన్నమగు; వణ్ణన్= వర్ణము (స్వభావము) గల సర్వేశ్వరుడు; అవన్+ఆకుమ్= అట్టి ఆకారముగలవాడై యుండును.

వివ : ఓ జనులారా! సకలవిధబంధువై, నిత్యసూరుల కనవధికానంద ప్రదుడై బ్రహ్మాదిదేవతల కారాధ్యుడైన సర్వేశ్వరుడు అమేయ మహిమ గలవాడు. ఇంత సులభుడైన ఈ యర్చావతారరూపి సర్వేశ్వరుడెట్లగు నని సందేహింపకుడు. భక్తు డేవిధముగ నుండవలె నని ప్రార్థించుచునో యదేవిధముగా నా సర్వేశ్వరుడు ప్రవర్తించునని నమ్మి యీ యర్చావతారమునే యాశ్రయించి యుజ్జీవింపుడు.

విశే : ఇట నీ గీతాచార్యుని సూ క్తిరత్నము మననీయము:

శ్లో॥ సర్వేషామేవ లోకానాం పితా మాతా చ మాధవః,
గచ్ఛధ్వమేవం శరణం శరణ్యం పురుషర్షభాః!

సర్వలోకములకు మాతాపితరులు మాధవుడే. కాన నా దేవునే శరణు పొందుడు.

శ్లో॥ "పితృమాతృసుతభ్రాతృదారమిత్రాదయోపి వా,
ఏకైకఫలలాభాయ సర్వలాభాయ కేశవః"

తల్లిదండ్రులు, దారపుత్రులు, అన్నదమ్ములు, మిత్రాదులు ఒక్కొక ఫలమును మాత్రమే యీయగలరు. కేశవు డట్లు గాక పైవారందరిచ్చు ఫలములను తానొక్కడే యనుగ్రహించును.

కాని భగవంతునికంటెను ఆతని త్రికరణశుద్ధిగా నమ్మిన భాగ వతులే మనకు సర్వఫల ప్రదాత లని పల్కిన యీ శ్లోకార్థమెంత భావగర్భితము, ఎంత సద్యః ఫలప్రదము:-

శ్లో॥ మాతా పితా యువతయస్తనయా విభూతి
స్సర్వం యదేవ నియమేనమదన్వయానామ్

ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా.

తల్లిదండ్రులు, ఆలుబిడ్డలు, సుతసంపదలు మొదలగునవన్నియు ఆ వకుళభూషణుల సుందరపాదములే. అవియే మాకు నమస్కార్యములు.

10. కడల్ వణ్ణన్కణ్ణన్ విణ్ణవర్ కరుమాణిక్క మెనతారుయిర్
పడవరవి నణైక్కిడన్ద పరఞ్జుడర్ పణ్డు నూ త్తవర్,
అడవరుమ్ పడై మఙ్గవైవర్ కట్టాకివెఞ్జ మత్తు, అన్ఱుతేర్
కడవియ పెరుమాన్ కనైకళzల్ కాణ్బతెన్ఱు కొల్కణ్గళే

టీక : విణ్ణవర్= నిత్యసూరులకు; కరుమాణిక్కమ్= నీలమణివంటి వాడును; పడమ్= వికసించిన; అరవిన్+అణై= సర్పము అను శయ్యపై; కిడన్ద= పవళించిన; పరమ్+శుడర్= పరంజ్యోతి స్స్వరూపుడును; కడల్వణ్ణన్= సముద్రకాంతిగల; కణ్ణన్= కృష్ణు డును; ఎనతు= నాకు; ఆర్+ఉయిర్= పూర్ణ మైన ధారకుడును; పణ్డు= పూర్వము; నూత్తువర్= (దుర్యోధనాదులు) నూర్గురి యొక్క; అడవరుమ్= బాధింపవచ్చిన; పడై= సేన; మఙ్గ= నశించునట్లు; ఐవర్కట్కు+ఆకి= ఐదుగురి (పాండవుల) పక్షమున నుండి; వెమ్శమత్తు= క్రూరమైన యుద్ధమున; అన్ఱు= అపుడు; తేర్= తేరు (రథము)ను; కడవియ= నడపినవాడును అగు; పెరుమాన్= సర్వేశ్వరునియొక్క; కనై= ఆభరణధ్వని గల; కళzల్= శ్రీచరణ ములను; కణ్గళ్= (నా) కన్నులు; కాణ్బతు= కనుట (సేవించుట); ఎన్ఱుకొల్= ఎన్నడో!

వివ : నిత్యసూరులకు స్వామివై, దేవతలను కాపాడుటకై క్షీరాబ్ధి యందును, మా నిమిత్తమై యీ భూలోకమునను వేంచేసియుండి దుర్యోధనాదులను మట్టుపెట్టుటకు పార్థసారథివై నరుని రథమును తోలిన సాక్షాన్నారాయణుని నిన్ను నేనెప్పుడు కన్నులార సేవింతునో!

***11. కణ్గళ్ కాణ్డర్ క్కరియనాయ్ కరుత్తుక్కు నన్ఱు మెళియనాయ్**
మణ్గొళ్ ఞాలత్తుయిర్క్కెల్లా మరుళ్ శెయ్యుమ్ వానవరీశనై,
పణ్గొళ్శోలై వళుzతినాడన్ కురుకైక్కోన్ శడకోపన్ శొల్
పణ్గొళాయిర త్తి ప్పత్తాల్ పత్తరాక క్కూడుమ్ పయిలుమినే.

టీక : కణ్గళ్= నేత్రములతో; కాణ్డర్క్కు= కాంచుటకు; అరియన్+ఆయ్= దుర్లభుడును; కరుత్తుక్కు= మనస్సుకు; నన్ఱు= మిక్కిలి; ఎళియన్+ఆయ్= సులభుడును; మణ్కొళ్= మన్నుగల; ఞాలత్తు= భూమియందలి; ఉయిర్క్కు+ఎల్లామ్= ప్రాణు లందరికిని; అరుళ్శెయ్యుమ్= కృపచూపునట్టి; వానవర్= నిత్య సూరులకు; ఈశనై= ఈశ్వరు నుద్దేశించి; పణ్కొళ్= (తుమ్మెదల) రాగములు గల; శోలై= తోటలతో నిండిన; వళుzతినాడన్= వళుతి యను దేశమునకు ప్రభుడును; కురుకై+కోన్= కురుకాపురికి స్వామియునగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= సాయించిన; పణ్కొళ్= గానముతో గూడిన; ఆయిరమ్+ఇ+పత్తు+ఆల్= వెయ్యిలో ఈ పది పాశురముల (పఠనము)చే; పత్తర్= భక్తులు; ఆక+కూడుమ్= కావచ్చును; పయలుమిన్= అభ్యసింపుడు.

వివ : స్వామి త్వక్ చక్షుః శ్రోత్ర జిహ్వాఘ్రాణములను పంచకర్మేంద్రి యములకు గోచరుడు కాడు. మానసిక జ్ఞానముచే మాత్రమే మన మాయన ననుభవింపగలము. సకలలోకరక్షకు డగు నా శ్రియఃపతిని గూర్చి యీ పది పాశురములను భక్తితో ననుసంధించువారు భగవద్భక్తులగుదు రనుటలో కించిత్తు గూడ సందేహము లేదు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

పయిలుమ్ శుడరొళి

అవ : ఇందు భగవచ్ఛేషత్వముకంటె భాగవతశేషత్వమే పరమ పురుషార్థప్రద మని నొక్కి వక్కాణించుచున్నారు:-

***1. పయిలుమ్ శుడరొళిమూ ర్తియై ప్పజ్గయక్కణ్ణనై**
పయిల వినియనమ్పాత్ కడల్ శేర్న్ద పరమనై,
పయిలున్దిరువుడైయార్ యవరేలు మవర్కణ్డీర్
పయిలుమ్ పిఱైప్పడైతోఱెమ్మై యాళుమ్ పరమ రే.

టీక : పయిలుమ్= వృద్ధినందుచున్న; శుడర్+ఒళి= గొప్ప తేజస్సు గల; మూర్తియై= దివ్య దేహవంతుడును; పజ్గయమ్+కణ్ణనై= పద్మనేత్రుడును; పయిల= సహవాసము చేయువారికి; ఇనియ= భోగ్య భూతుడును; నమ్= మనకై; పాల్+కడల్= పాలకడలిలో; శేర్న్ద= చేరియున్న (వాడును అగు స్వామిని); పయిలుమ్= అనుభవించుట యను; తిరు= సంపదను; ఉడైయార్= కలవారు; యవరేలుమ్= జాతిగుణాదులలో నెంత నీచు లయినను; అవర్= (అట్టి) వారు; పయిలుమ్= సదా లభించు; పిఱప్పు= జన్మలయొక్క; ఇడైతోఱు= మధ్యకాలము లన్నిటిలో; ఎమ్మై= మమ్ము; ఆళుమ్= కాపాడెడి; పరమర్ కణ్డీర్= ఉత్కృష్టులు సుడీ.

వివ : తేజోమయ దివ్యమంగళవిగ్రహాత్మకు డైన యా కమలాక్షుడు క్షీరసాగరశయనుడు. అట్టివానికి దాసులైన భాగవతు లే నీచజాతికి చెందినను సమస్తజన్మలందును, సర్వదేశసర్వకాలసర్వావస్థలందును మనకు పరమప్రాప్యులే.

2. ఆళుమ్ పరమనై క్కణ్ణనై యాళిzప్పిరాన్ తన్నై
తోళుమోర్నాన్గుడై త్తూమణి వణ్ణనెమ్మాన్ తన్నై
తాళుమ్ తడైక్కైయుమ్కూప్పిప్పణియుమవర్ కణ్డీర్
నాళుమ్పిఱైప్పిడై తోఱెమ్మై యాళుడై నాతరే

టీక : ఆళుమ్= (మనలను) పాలించు; పరమన్నై= పరాత్పరుడును; ఆళిz+పిరాన్ తన్నై= చక్రధారియగు స్వామియు; ఓర్= అద్వితీయులగు; నాన్గుతోళ్+ఉడై= చతుర్భుజధారియు; తూ= విశుద్ధ మగు; మణివణ్ణన్= నీలరత్నకాంతియు గల; ఎమ్మాన్తన్నై= నా స్వామి (శ్రియఃపతి)ని; తాళుమ్= పాదములను; తడమ్+కైయుమ్= విశాల మగు చేతులను; కూప్పి= చేర్చి; నాళుమ్= (ప్రతి) దినమును; పణి యుమ్+ అవర్ కణ్డీర్= ఆశ్రయించువారే; పిఱప్పు+ఇడైతోఱు= జన్మమరణ మధ్యస్థ సర్వకాలము లందును; ఎమ్మై= మనచే; ఆళ్+ఉడై= దాస్యము చేయించుకొనునట్టి; నాతర్= నాథులు.

వివ : సర్వదివ్యావయవములందు నద్వితీయలావణ్య సౌందర్యములు గల సుదర్శనస్వామి శ్రియఃపతిని అనన్యగతికులై అకించనులై యాశ్రయించు శ్రీవైష్ణవులే మనకు సర్వజన్మములందును సమాశ్రయణీయులు.

3. నాతనై ఞాలముమ్ వానముమేత్తుమ్ నరున్దుళాzయ్,
ప్పోతనై, పొన్నెడుమ్ శక్కర త్తెన్నైపిరాన్ తన్నై,
పాతమ్ పణియవల్లారైప్పణియు మవర్ కణ్డీర్
ఇడైయార్ పిఱప్పిడై తో ఱెమ్మైయాళుడైయార్కళే.

టీక : ఉడై= నడుమున; ఆర్న్ద= చేరిన; ఆడైయన్= పీతాంబ రము దాల్చినవాడును; కణ్డికైయన్= కంఠికదాల్చినవాడును; ఉడై= నడుమున; నాణినన్= కటి సూత్రము గలవాడును; పుడై= పక్కయందు; ఆర్= మిగుల శోభించు; పొన్= బంగారపు; నూలినన్= (యజ్ఞ) సూత్రము గలవాడును; పొన్= స్పృహణీయమగు; ముడియన్= కిరీటము గలవాడును (అగు); మత్తుమ్= మిగిలిన; పల్= పలు; కలన్= దివ్యాభరణములను; నడైయా= నిత్యముగా; ఉడై= కలిగి; తిరు= శోభిల్లుతున్న; నారణన్= (శ్రీమత్) నారాయణుని; తొణ్డర్= దాసులకు; తొణ్డర్ కణ్డీర్= దాసులే సుడీ; ఇడైయార్= ఎడతెగని; పిఱప్పిడై తోఱు= జన్మములందున్న జీవితకాల మంతయు; ఎమక్కు= మనకు; ఎమ్+ పెరుమక్కళే= అసాధారణులైన ప్రాప్యభూతులు.

వివ : స్ఫురత్కిరీటాంగదహార కంఠికామణీంద్ర కాంచీగుణ నూపురాది దివ్యాభరణములతో నుజ్జ్వలముగా భాసమానుడగు శ్రియఃపతియొక్క దాసదాసులకే మనము సర్వదా దాసభూతులము.

విశే : ఇప్పట్టున భాగవతకవిచక్రవర్తియగు కులశేఖర చక్రవర్తి యొక్క యీ శ్రీసూక్తి కవిచక్రమున సుప్రసిద్ధము:-

శ్లో॥ మజ్జన్మనః ఫలమిదం మధుకైటభారే!
మత్ప్రార్థనీయమదనుగ్రహ ఏష ఏవ,
త్వద్భృత్యభృత్య పరిచారక భృత్యభృత్య
భృత్యస్య భృత్య ఇతి మాం స్మర లోకనాథ!

దీని భావము నీ పద్యరత్నమున అరయుదము:-

ప. పరమకరుణాకరమురారే వరద విను నా ప్రార్థనమ్మున్
"నీదు దాసుల పాదదాసుల దాసుడంచని నను దలంపుము"
ఇలను మానవజన్మమెత్తిన ఫలమిదే నిను వేడదగినది
నీ వొసంగగదగిన దిదియే నిక్కువంబుగ నీరజేక్షణ!

5. పెరుమక్కళుళ్ళవర్ తమ్ పెరుమానై, అమరర్ క
ట్కరుమై యొళిzయవన్నారముతూట్టియవప్పనై
పెరుమై పితత్త వల్లారై ప్పితత్తు మవర్కణ్డీర్
వరుమైయు మిమ్మైయుమ్ నమ్మై యళిక్కు మ్బిరాక్క ళే.

టీక : ఉళ్ళవర్= నిత్యులైన; పెరుమక్కళ్= నిత్యసూరులకు; తమ్= అసాధారణ మైన; పెరుమానై= అధిపతియు; అమరర్ కట్కు= ఇంద్రాదులకు; అరుమై= శ్రమ; ఒళిzయ= తొలగునట్లు; అన్ఱు= ఆ కాలమున; ఆర్= నిండిన; అముతమ్= అమృతమును; ఊట్టియ= భుజింపజేసిన; అప్పనై= స్వామియు అగువానియొక్క; పెరుమై= మహిమను; పితత్తవల్లారై= ప్రీతితో స్తుతించువారిని; పితత్తుమ్+అవర్కణ్డీర్= స్తుతించువారే; వరుమైయుమ్= పరలోకము లందును; ఇమ్మైయుమ్= ఇహలోకమునందును; నమ్మై= మనలను; అళిక్కుమ్= రక్షించునట్టి; పిరాన్+కళ్= స్వాములు.

వివ : నిత్యసూరిజేగీయమాను డగు శ్రియఃపతిని మోక్షము యాచింపక తుచ్ఛ మైన అమృతము యాచించినా రింద్రాదులు. ప్రయోజనాంతరపరు లైన వారి యల్పబుద్ధిని లెక్కింపక వారి యభీష్టముగూడ ఉదారబుద్ధితో ననుగ్రహించినాడు స్వామి. అట్టివాని యౌదార్య సౌశీల్యముల ననుసంధించు భాగవతులయొక్క దాసు లైనవారే యభీష్టఫలప్రదాతలై మనలను కాపాడువారు.

6. అళిక్కుమ్బరమనైక్కణ్ణనై యాళిzప్పిరాన్దన్నై
తుళిక్కు న్నఱుజ్గణ్ణి త్తూమణివణ్ణనెమ్మాన్ తన్నై
ఒళిక్కొణ్డ శోతియై యుళ్ళత్తుక్కొళ్ళుమవర్ కణ్డీర్
శలిప్పిన్ని యాణ్డెమ్మైచ్చన్మశన్మాన్దరజ్కాప్పరే.

టీక : అళిక్కుమ్= (జీవులను) కాపాడు; పరమనై= సర్వోత్కృష్టు డును; కణ్ణనై= అతిసులభుడును; ఆళిz= (సుదర్శన) చక్రము (గల); పిరాన్తన్నై= ఉపకారకుడును; తుళిక్కుమ్= తేనెచుక్కలు జారుచున్న; నఱుమ్= పరిమళముగల; కణ్ణి= తులసీమాల తాల్చిన వాడును; తూ= పరిశుద్ధమగు; మణివణ్ణన్= మాణిక్య (మువంటి నీల దేహ) వర్ణము (కాంతి) గలిగి; ఎమ్మాన్= మా స్వామియునై; ఒళి+కొణ్డ= ప్రకాశించుచున్న; శోతియై= తేజస్సుగల శ్రియఃపతిని; ఉళ్ళత్తు= మనస్సులో; కొళ్ళుమ్+అవర్ కణ్డీర్= అనుభవించువారు (మాత్రమే) సుడీ; ఎమ్మై= మనలను; శలిప్పు+ఇన్ఱి= చలింపకుండ; ఆణ్డు= కాపాడి; శన్మశన్మాన్దరమ్= జన్మపరంపరనుండి; కాప్పర్= కాపాడువారు.

వివ : సుదర్శన మను చక్రాయుధమును సుందరతులసీదామమును దాల్చిన యతి సుందర విగ్రహుని త్రికరణశుద్ధిగా ధ్యానించు భాగవతులొక్కరే

మన కర్థ కామాది క్షుద్రవిషయములయం దభిలాష పోగొట్టి మన సంసారము తొలగింప సమర్థులు.

7. శన్మశన్మాన్దర జ్గాత్తడియార్ కళైక్కొణ్డు పోయ్
పన్మైప్పెఱుత్తి త్తన్దాళిణై క్కీళ్zక్కొళ్ళు మప్పనై,
తొన్మైప్పితత్త వల్లారై ప్పితత్తుమవర్ కణ్డీర్
నన్మైపెఱుత్తెమ్మై నాళుయ్యక్కొళ్ కిన్ఱనమ్బరే.

టీక : అడియార్కళై= దాసులను; శన్మశన్మాన్తరమ్= జన్మ పరంపర నుండి; కాత్తు= కాచి (రక్షించి); కొణ్డుపోయ్= తీసికొని పోయి; తన్మై= స్వస్వరూపముయొక్క (ఆవిర్భావమును); పెఱుత్తి= పుట్టించి; తన్= తనయొక్క; తాళ్+ఇణై+కీళ్z= పాదద్వంద్వము క్రింద; కొళ్ళుమ్= అంగీకరించునట్టి; అప్పనై= స్వామి శ్రియఃపతి యొక్క; తొన్మై= స్వాభావిక గుణములను; పితత్తవల్లారై= ప్రీతితో చెప్పువారిని; పితత్తుమ్+అవర్కణ్డీర్= ప్రేమతో స్తుతించువారే సుడీ; నన్మై= (భాగవత శేషత్వ మను) మంచితనమును; పెఱుత్తు= కల్గించి; నాళ్= (ప్రతి) దినమును; ఉయ్య+కొళ్కిన్ఱ= ఉజ్జీవింపజేయుచున్న; నమ్బర్= నమ్మదగిన (పెద్దలు).

వివ : శ్రియఃపతి తన దాసులను సంసారము నుండి వదలించి మోక్షమును పొందించిన వారికి తన కైంకర్యశ్రీ ననుగ్రహించును. అట్టి మహామహిముని కల్యాణగుణజాలమును నోరార నుతించువారి నాశ్రయించిన భాగవతులే మనకు భగవత్కైంకర్య మిచ్చి రక్షింతురు.

8. నమ్బునై ఞాలమ్ పడైత్తవనై త్తిరుమాలినై
ఉమ్బరులకినిల్ యార్క్కు ముణర్వరియాన్ఱన్నై,
కుమ్బినరకర్క ళేత్తువరేలు మవర్ కణ్డీర్
ఎమ్బిల్ పిఱప్పిడైతో ఱెమ్ తొళుzకులమ్ తాఙ్గలే.

టీక : నమ్బునై= (రక్షకుడుగా) నమ్మదగినవాడును; ఞాలమ్= లోకములను; పడైత్తవనై= సృష్టించినవాడును; తిరుమార్వనై= లక్ష్మీ వక్షస్కుడును; ఉమ్బర్+ఉలకినిల్= ఊర్ధ్వలోకములందున్న; యార్ క్కుమ్= ఎట్టి జ్ఞానవంతులకును; ఉణర్వు+అరియాన్తన్నై= తెలిసి కొనుట కశక్యమైనవానిని; కుమ్బినరకర్కళ్= కుంభీపాకనరకమందలి వారు; ఏత్తువర్+ఏలుమ్= స్తుతించినను (సరే) అవర్ కణ్డీర్= వారే సుడీ; ఎమ్= మన; పల్= పలు; పిఱప్పు+ఇడైతోఱు= జన్మ మరణములకు నడుమనున్న సర్వకాలములందును; ఎమ్= మనకు; తొళుz ఆశ్రయింపదగిన; కులమ్తాఙ్గళ్= (మంచి) వంశము గలవారు.

వివ : ఎంతటి జ్ఞానులకును వర్ణింపనలవిగాని మహామహిమ గలవాడు సుడీ లక్ష్మీపతి. ఆ స్వామిని నుతించు వారెంత పాపాత్ము లైనను వారి కులమంతయు మనకు ఆశ్రయణీయమే యగును సుడీ.

9. కులన్దాఙ్గు శాతికళ్ నావిలుమ్ కీళిzళుzన్దు, ఎత్తనై
నలన్దానిలాత శణ్ణాళ శణ్డాళర్ కళాకిలుమ్;
వలన్దాఙ్గు శక్కర త్తణ్ణల్ మణివణ్ణర్కా ళెన్నుళ్
కలన్దారడియార్ తమ్మడి యారడి యోఙ్గళే.

టీక : కులమ్= (ఇతర) కులములను; తాఙ్గు= ధరించు; శాతికళ్ నాలిలుమ్= జాతులు నాల్గిటి కంటెను; కీళ్+ఇళిzన్దు= క్రిందకు జారి (హీనమై); ఎత్తనై= ఎంతమాత్రము; నలమ్+తాన్+ఇలాత= జ్ఞానములేని; శణ్గాళశణ్డాళర్కళ్+ ఆకిలుమ్= చండాలుర కంటె మిక్కిలి యధములైనను; వలమ్= దక్షిణ (భుజ) మున; తాఙ్గు= ధరించిన; శక్కరత్తు= (సుదర్శన) చక్రముగల; అణ్ణల్= స్వామి యగు; మణివణ్ణర్క్కు= నీలమణినిభదేహవర్ణుడగు శ్రియఃపతికి; ఆళ్+ఎన్ఱు= దాసుడ ననియెద; ఉళ్కలన్దార్= అభిప్రాయము గల వారియొక్క; అడియార్తమ్= దాసులయొక్క; అడియార్= దాసులు; ఎమ్+అడికళ్= మనకు దాసులు.

వివ : ఎంత నీచజాతివా రైనను, ఎంత జ్ఞానహీను లైనను చక్రధరునకు నేను దాసుడను అను దృఢాధ్యవసాయముగల భాగవతుల దాసుల యొక్క దాసదాసులే మనకు సదా సమాశ్రయణీయులు.

విశే : ఇప్పట్టున నీ శ్లోకము మననీయము:-

శ్లో॥ శ్వపచోఽపి మహీపాల! విష్ణుభక్తో మహీయతే,
విష్ణుభక్తివిహీనస్తు బ్రాహ్మణః శ్వపచాధమః

10. అడియార్న్ద వైయ ముణ్డాలినై యన్నవశమ్ శెయ్యుమ్
పడియాతు మిల్కుళzవి ప్పడియైన్దై పిరాన్దనక్కు;
అడియారడియార్త మ్మడియార డియార్ తమ
క్కడుయారడియార్ తమ్ అడియా రడియోఙ్గళే.

టీక : అడి+ఆర్న్ద= (శ్రీ) పాదములచే పూర్ణమైన; వైయమ్= భూమిని; ఉణ్డు= ఆరగించి; ఆల్+ఇనై= మఱ్ఱియాకున; అన్నవశమ్శెయ్యుమ్= విశ్రమించునట్టి; పడి= పోలిక; ఆతుమ్+ఇల్= ఏదియు లేని; కుళzవి+పడి= ముగ్ధబాలరూపము గల; ఎన్దై= నా స్వామియు; పిరాన్ తనక్కు= ఉపకారియు నగువానికి; అడియార్+తమ్= దాసదాసులయొక్క; అడియార్+అడియార్తమక్కు= దాసదాసులకు; అడియార్ అడియాళ్తమ్; అడియార్= దాసదాసులకు దాసులకు; అడియోఙ్గళ్= మేము దాసులము.

వివ : ప్రపంచ ప్రళయకాలమున లోకాలేటిని తన బొజ్జలో నుంచికొని చిన్న మఱ్ఱియాకున పరుండియుండి సేదదీర్చుకొనుచుండు మాధవుని దాసపరంపరలో చరమావధిదాసు లైనవారికి మనము దాసభూతులము సుడీ.

***11. అడియోఙ్గు నూత్తువర్వీయ వన్దైవర్క్కరుళ్ శెయ్త**
నెడియానై, త్తెన్ కురుకూర్ చ్చడకోపన్ కు త్తేవల్కళ్
అడియార్న్ద వాయిరత్తు ళ్ళివై పత్తవన్ తొణ్డర్ మేల్
ముడిపు ఆరక్కఱ్కిఱ్కిల్ శన్మమ్ శెయ్యామై ముడియుమే.

టీక : అడి+ఓఙ్గు= వేరూనిన (సుప్రతిష్ఠతు లైన); నూత్తువర్= (దుర్యోధనాదులు) నూర్గురు; వీయ= నశించునట్లు; ఐవర్క్కు= పంచపాండవులను; అరుళ్శెయ్త= అనుగ్రహించిన; నెడియానై= సర్వాధికుని (శ్రియఃపతి) విషయమై; తెన్ కురుకూన్+శడకోపన్= అందమైన కురుక కధిపతి శఠకోపుని; కుత్తేవల్కళ్= అంతరంగ కైంకర్య రూపమై; అడి= పాదములతో; ఆర్న్ద= పూర్ణ మైన; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో; అవన్= ఆ శ్రియఃపతియొక్క; తొణ్డర్మేల్= దాసుల మీద; ముడివు= ముగిసిన; ఇవైపత్తు= ఈ పదిని (పాశురములను); ఆర= (మనస్సులో పడునట్లు) చక్కగా; కఱ్కిఱ్కిల్= అభ్యసింప సమర్థులైనచో; శన్మమ్= జన్మము; శెయ్యామై= చేయ (కలుగ) కుండ; ముడియుమ్= ముగియును (విచ్ఛిన్నమగును).

వివ : దుర్యోధనాదులను మట్టుపెట్టి తన్నాశ్రయించిన పాండవులను కాపాడిన శ్రియఃపతి యొక్క భక్తులైన భాగవతుల విషయమై నమ్మాళ్వారు లనుగ్రహించిన యీ పది పాశురముల నభ్యసించువారు జన్మమరణరూప విషవలయము ఛేదించుకొని పరమాత్మను జేరి బ్రహ్మానందసబ్రహ్మచారు లగుదురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

ముడియానే

అవ : ముందున్న భగవదనుభవాభిలాష ఇపుడు భాగవత సంపర్కముచే మిక్కిలి యధికమై స్వామిని సేవింపనిచో నిలువ లేక తమ సర్వేంద్రియములతో నా సర్వేశ్వరుని దివ్యమంగళ విగ్రహమాధురి నాస్వాదించి యనుభ వింపగోరి యది లభించక ఖేదించుచున్నారు ఆళ్వారులు.

***1. ముడియానే మూవులకుమ్ తొళుzతేత్తుమ్ శీ**
రడియానే, ఆళ్zకడలైక్కడ న్దాయ్ పుళ్ళూర్
కొడియానే కొణ్డల్వణ్ణా వణ్ణత్తు మ్బరిల్
నెడియానే ఎన్ఱు కిడక్కు మెన్నె ఇ్జమే.

టీక : ముడియానే= (ముగ్ధ) కిరీటధారీ; మూ+ఉలకుమ్= ముల్లోకములును; తొళుzతు= ఆశ్రయించి; ఏత్తుమ్= స్తుతింపదగిన; శీర్= సౌందర్యము గల; అడియానే= శ్రీచరణములతో శోభిల్లువాడా; ఆళ్z= అగాధమగు; కడలై= సాగరమును; కడైన్దాయ్= (అమృత లబ్ధికై) మథించినవాడా; పుళ్= పక్షి (రాజు గరుత్మంతు) ని; ఊర్= వాహనముగాను; కొడియానే= ధ్వజముగాను గలవాడా; కొణల్= మేఘమును బోలిన; వణ్ణా= (శరీర) వర్ణము (కాంతి) గలవాడా; అణ్ణత్తు= అండమందలి; అమ్బరిల్= బ్రహ్మాది దేవతలకంటె; నెడియానే= గొప్పవాడా; ఎన్ఱు= అని; (ధ్యానించుచు ఎన్+నెఞ్చుమ్= నా మనస్సు; కిడక్కుమ్= ఉండును.

వివ : ఓ శ్రియఃపతీ! నీ భవ్య కిరీటమును; సర్వలోకవంద్యము లగు నీ శ్రీచరణములను, గరుడధ్వజమును, నీ దివ్యదేహమును నా మనస్సు సదా ధ్యానించుచు నిన్నే సేవింపగోరుచున్నది. దాని యభీష్టము నెరవేర్పుమా!

2. నెఞ్జమే నీణకరాక విరున్ద వెన్
తఞ్జనే, తణ్ణిలఙ్గై క్కిలయచ్చెత్త

వఞ్జనే, ఞాలఙ్కొళ్వాన్ కుఱళాకియ
వఞ్జనే, ఎన్ను మెప్పోతుమెవ్వాశకమే.

టీక : ఎన్వాశకమ్= నా వాచికము (వాక్కు); ఎ+పోతుమ్= ఎల్లపుడును; నెఞ్జమే= నా మనస్సునే; నీణ్= గొప్ప; నకర్+ఆక= నగరముగా జేసికొని; ఇరున్ద= (వేంచేసి) ఉన్న; ఎన్తఞ్జనే= నా ఆపత్సఖుడా; తణ్= అంద మగు; ఇలఙ్గైక్కు= లంకకు; ఇఱైయై= ప్రభువగు రావణుని; శెత్త= చంపిన; నఞ్జనే= విషము వంటివాడా; ఞాలమ్= భూమిని; కొళ్వాన్= వశపరచుకొనుటకై; కుఱళ్+ఆకియ= పొట్టి (వామనుడవు) అయిన; వఞ్జనే= వంచకుడా; ఎన్నుమ్= అని పల్కుచుండును.

వివ : మాధవా! పది తలలుగల రావణు నొక్కుమ్మడి కూల్చిన నీ పరాక్రమమును – వామనుడవై బలినుండి భూమి నాక్రమించుకొన్న నీ విక్రమోపాయములను; నీవు నా మనస్సునందున్న యునికిని – నా వాక్కు సదా స్మరించుచుండును.

3. వాశకమేయేత్త వరుళ్ శెయ్యుమ్ వానవర్తమ్
నాయకనే నాళిళ న్దిఙ్గళై క్కోళ్విడుత్తు
వేయకమ్బాల్ వెణ్ణెయ్ తొడువుణ్డవానాయర్
తాయవనే, ఎన్ఱు తడవుమెన్ కైకళే.

టీక : వాశకమే= వాగింద్రియమే; ఏత్త= స్తుతించునట్లు; అరుళ్ శెయ్యుమ్= కృపచేసిన; వానవర్తమ్ నాయకనే= నిత్య సూరి నాయకుడా; నాళ్= (కొన్ని) రోజుల; ఇళమ్= లేత; తిఙ్గళై= చంద్రుని వలె; కోళ్= తేజస్సును; విడుత్తు= విస్తరింపజేసి; (చిరునవ్వు నవ్వి); వేయకమ్= వెదుళ్ళయిళ్ళలో నుంచిన; పాల్= పాలను; వెణ్ణెయ్= వెన్నను; తొడు= దొంగిలించి; ఉణ్డ= భుజించినట్టి; ఆనాయర్= గోపాలురకు; తాయ్+అవనే= తల్లివంటివాడా; ఎన్ఱు= అని; ఎన్ కైకళ్= నా చేతులు; తడువుమ్= (నిన్ను) వెదకును.

వివ : ఓ శ్రీపతీ! నిన్ను నుతింప ననువుగ వాక్కును మాత్రమే కృప జేసిన నీవు గోపికలు డాచిన పాలు వెన్న దొంగిలించి యారగించి మందహాససుందర వదనారవిందముతో నెట నున్నావో యని యారాటముతో నా చేతులు మాత్రము నిన్ను వెదకుచునే యున్నవి.

4. కైకళాలార త్తొళుzతు తొళుzతున్నై
వైకలుమ్ మాత్తిరైప్పోతుమోర్ వీడిన్ఱి;
పైకొళ్పామ్బేఱి యుఱైపరనే, ఉన్నై
మెయ్కొళ్ళక్కాణ విరుమ్బు మెన్కణ్గళే.

టీక : పైకొళ్= విశాలఫణములు గల; పామ్బు= (ఆదిశేషుడను) పాముమీద; ఏఱి= ఎక్కి; ఉఱై= నిత్యనివాసముచేయు; పరనే= సర్వాధికుడా; ఎన్కణ్+కళ్= నా నేత్రములు; కైగళ్+ఆల్= చేతులతో; ఆర= సంపూర్ణముగా; ఉన్నై= నిన్ను; తొళుzతు తొళుzతు= కౌగలించుకొని; వైకలుమ్= ప్రతిదినమును; ఓర్మాత్తిరై+పోతు= ఒకమాత్ర (క్షణ) కాలముగూడ; వీడు+ఇన్ఱి= విడచుటలేక; ఉన్నై= నిన్ను; మెయ్కొళ్ళ= ప్రత్యక్షముగా; కాణ= సేవించుటకు; విరుమ్బుమ్= ఆశపడును.

వివ : అనంతశయనుడ వగు స్వామీ, నా కరములతో నిన్ను గాఢముగా కౌగలించుకొని ఒక క్షణముగూడ వదలకుండ నిన్ను సేవించుటకు నా నేత్రములు తహతహలాడుచున్నవి. అయ్యో, నా కా యవకాశ మెన్నటికి లభించును!

5. కణ్గళాల్ కాణవరుఙ్గొ లెన్ఱాశైయాల్
మణ్కొణ్డ వామననేఱమకిళ్zన్దు శెల్;
పణ్కొణ్డ పుళ్ళిన్ శిఱకొలి పావిత్తు
తిణ్కొళ్ళ వోర్క్కుమ్కిడ న్దెన్ శెవిక శే.

టీక : కణ్కళాల్= నేత్రములచేత; కాణ= చూచునట్లు; వరుఙ్గొల్= (స్వామి) వేంచేయునో; ఎన్ఱు= అను; ఆశైయాల్= ఆశచే; మణ్= భూమిని; కొణ్డ= స్వీకరించిన;

వామనన్= వామనమూర్తి; ఏఱ= ఎక్కి వేంచేయుటచే; మకిళ్zన్దు= సంతోషించి; శెల్= సంచ రించుచున్న; పణ్కొణ్డ= (సామ) గానముగల; పుళ్ళిన్= పక్షి (గరుడుని) యొక్క; శిఱకు= రెక్కలయొక్క; ఒలి= శబ్దమును; పావిత్తు= భావించుకొని; కిడన్దు= ఉండి; ఎన్శెవికళ్= నా చెవులు; తిణ్కొళ్ళ= దృఢముగా; ఓర్క్కుమ్= గురిపెట్టి ఆలోచించుచున్నవి.

వివ : ఓ శ్రియఃపతీ, ఊరేగింపుకు నీవు వేంచేయుదువేమో! నిన్ను కండ్లార సేవింపవచ్చును గదా యను ఆశతో నా చెవులు నిక్క పొడుచుకొని యున్నవి. నీ సంశ్లేషముచే మిక్కిలి సంతోషించి నిన్ను తనపై నెక్కించుకొని సామగానము చేయుచు వచ్చు నీ వాహన మగు గరుత్మంతుని రెక్కల చప్పుడు వినుటకే నా శ్రవణయుగళి మిక్కిలి తహతహలాడుచున్నది.

6. శెవికళాలార నిన్కిర్ త్తిక్కని యెన్నుమ్
కవికళే, కాలప్పణ్డే నుఱైవ్వత్తుత్తు
పువియిన్ మేల్ పొన్నెడుమ్ శక్కరత్తున్నైయే
ఆవివిన్ని యా తరిక్కు మెనతావియే

టీక : నిన్= నీ; కీర్తి= కీర్తిని చాటించు; కని= ఫలమువలె భోగ్యమయిన; కవికళే= కవితలనే; కాలమ్+పణ్= కాలానుకూల రాగము అను; తేన్= తేనెయందు; ఉరైప్ప= చక్కగా కలిపి; శెవి కళాల్= చెవులచే; ఆర= పూర్ణముగా; తుత్తు= అనుభవించి (క్రోలి) పువియిన్మేల్= ఈ భువియందే; పొన్= అందమై; నెడుమ్= మిక్కిలిభోగ్యమగు; శక్కరత్తు= సుదర్శనాయుధము గల; ఉన్నైయే= నిన్నే; ఎనతావి= నా ప్రాణము; అవివు+ఇన్ఱి= తెంపులేకుండ; ఆతరిక్కుమ్= ఆదరిం(ఆశిం)చును.

వివ : ఓ శ్రియఃపతీ, నీ మధురమంగళగుణ పరంపరను చక్కగా విని చక్రధరుడ వైన ని న్నీ లోకముననే సేవింప నా ప్రాణములు మిగుల నాశపడుచున్నవి సుమా!

7. ఆవియే యారముతే యెన్నైయాళుడై
తూవి యమ్బుళ్ళ డై యాయ్శుడర్ నేమియాయ్;
పావియేన్నెఞ్జమ్ పులమ్బ ప్పలకాలుమ్
కూవియుమ్ కాణప్పెతే నునకోలమే.

టీక : ఆవియే= నా ప్రాణమా; ఆర్= పూర్ణ వైన; అముతే; అమృతమువంటివాడా; ఎన్నై= నన్ను; ఆళ్+ఉడై= దాసునిగా చేసికొన్న స్వామీ; అమ్= అందమగు; తూవి= రెక్కలుగల; పుళ్= గరుడుని; ఉడైయాయ్= వాహనముగా గలవాడా; శుడర్= మిక్కిలి వెలుగొందు; నేమియాయ్= చక్రము దాల్చినవాడా; పావియేన్= పాపినగు నా; నెఞ్జమ్= మనస్సు; పులమ్బ= ఆశపడి పిలువగా; పల కాలుమ్= చిరకాలము; కూవియుమ్= పిలచినను; ఉనకోలమ్= నీ దివ్యవిగ్రహమును; కాణ+పెఱేన్= సేవింపలేకున్నాను.

వివ : నా ప్రాణమా, నిరతిశయ భోగ్యుడా, దర్శనీయమగు చక్రాయు ధము దాల్చి గరుడవాహనారూఢుడ వైనందున నన్ను లోగొన్నవాడా! శ్రియః పతీ! నిన్ను సేవింపవలెనని యెంతకాలమునుండి యాశించుచున్నను నా కోరిక తీరుటలేదే. అయ్యో నేనెంత పాపిని!

విశే : ఇందీవరశ్యాముని హృదయమున ప్రతిష్ఠించుకొన్నవారికి అపజయమే కలుగదు. వారు పట్టినదెల్ల బంగారమే ముట్టినదెల్ల ముత్యమే యగునను నీ నానుడి ఆళ్వారులయెడ వ్యర్థమగుచున్నది గదా!

శ్లో॥ లాభస్తేషాం జయస్తేషాం, కుతస్తేషాం పరాభవః;
యేషామిందీవరశ్యామో హృదయే సుప్రతిష్ఠితః.

8. కోలమే తామరైక్కణ్ణ తోరఞ్జన
నీలమే, నిన్నైన తావియ యీర్క్కిన్ఱ

శీలమే, శెన్ఱు శెల్లాతన మున్నిలామ్
కాలమే, ఉన్నై యెన్నాళ్ కణ్డు కొళ్వనే.

టీక : కోలమే= పరమసుందరుడా; తామరై+కణ్ణతు= పద్మనేత్రుడా; ఓర్= అద్వితీయ మైన; అఞ్జనమ్+నీలమే= కాటుకవలె నీలమైన దేహము గలవాడా; నిన్ఱు= స్థిరపడియున్న; ఎనతావియై= నా ప్రాణమును; ఈర్కిన్ఱ= బ్రద్దలుచేయుచున్న; శీలమే= స్వభావముగలవాడా; శెన్ఱు= భూతకాలమునకును; శెల్లాతన= భవిష్యత్కాలమునకును; మున్+ఇలామ్+కాలమే= (భవిష్యత్తున లేని) వర్తమానకాలమునకు (నిర్వాహకుడా); ఉన్నై= నిన్ను; ఎన్నాళ్= ఎప్పుడు; కణ్డు కొళ్వన్= సేవింతును!

వివ : అందమే రూపుదాల్చి నడచివచ్చినట్లున్న పద్మనేత్రములును, అంజనాచల శ్యామ మగు దివ్యమంగళవిగ్రహ లావణ్యమును చూపించక నన్ను బాధించుచున్న ఓ ప్రభూ! "సర్వగంధః" "సర్వరసః" అని శ్రుతి ప్రతిపాద్యుడవైన నిన్ను సర్వప్రకారములుగా అనుభవింప దగిన మంచికాలమును సౌభాగ్యమును నీవే నాకు అనుగ్రహింపక తప్పదు సుమా!

9. కొళ్వన్ నాన్మావలిమూవడితా వెన్ఱ
కళ్వనే, కఞ్జనై నఞ్జిత్తు వాణనై
ఉళ్వన్ మైతీర ఓరాయిరమ్ తోళ్తుణిత్త
పుళ్ వల్లాయ్, ఉన్నైయెఞ్ఞాన్ఱు పొరున్దువనే.

టీక : మావలి= ఓమహాబలీ; వాన్= నేను; మూ+అడి= మూడడు గులు; కొళ్వన్= తీసికొందును; తా= ఇమ్ము; ఎన్ఱు= అని యడిగిన; కళ్వనే= వంచకుడా; కఞ్జనై= కంసుని; వఞ్జిత్తు= వంచించి (చంపి)నవాడా; వాణనై= బాణుని; ఉళ్వన్మై= మనోబలము; తీర= తీరిపోవు (నశించు)నట్లు; ఓర్+ఆయిరమ్= (ఆ యసురుని) ఒక వేయి; తోళ్= భుజములను; తుణిత్త= ఛేదించినట్టి; పుళ్వల్లాయ్= గరుడ వాహనుడా; ఉన్నై= నిన్ను; ఎఞ్ఞాన్ఱు= ఎప్పుడు; పొరున్దువన్= పొందెదను.

వివ : భువనసుందరమగు వామనరూపము దాల్చి ముద్దుమాటలతో మహాబలి చక్రవర్తి యంతటి వానిని మోహింపజేసి వానిని జయించినావు గదా, జగత్కంటకుడై నిన్ను వంచనచే సంహరింపజేయ బూనుకొన్న కంసుని ఆ వంచనచేతనే చంపినావు గదా. ఏకాంతభక్తుడనైన నన్నా పరమశివుడే రక్షించు నను దురహంకారముతో నున్న బాణాసురునిసహస్ర భుజములను గోళ్ళతో గిల్లిన ట్లవలీలగా ఛేదించిన స్వామీ, విరోధి నిరసనశీలుడవగు నిన్ను నే నెన్నడు పొందగలనో గదా!

10. పొరున్దియ మామరుతి నిడై పోయవెమ్
పెరున్దకాయ్ ఉన్కళzళ్ కాణియ పేతుత్తు;
వరున్దినాన్ వాశకమాలై కొణ్డు ఉన్నైయే
ఇరున్దిరు న్దెత్తనైకాలమ్ పులమ్బువనే.

టీక : పొరున్దియ= చేరియున్న; మా= గొప్ప; మరుతిన్= మద్ది వృక్షములయొక్క; ఇడై= నడుమ; పోయ= వేంచేసిన; ఎమ్= మా స్వామియైన; పెరుమ్తకాయ్= మహామహిమగలవాడా; ఉన్= నీ; కళzళ్= (శ్రీ) పాదము(ల)ను; కాణియ= సేవింపవలయునని; పేతత్తు= ఆశపడి; వరున్ది= దుఃఖించి; నాన్= నేను; వాశకమ్+ మాలైకొణ్డు= శబ్దసందర్భములతో; ఇరున్దు+ఇరున్దు= ఉండియుండి; ఉన్నైయే= నిన్నే; ఎత్తనైకాలమ్= ఎంతకాలము; పులమ్బువన్= పిలుతును?

వివ : యమళార్జునములను మద్దిచెట్ల నడుమనుండి రో లీడుకొనుచు వచ్చి వాటిని పడగొట్టిన బలశాలీ! నీ శ్రీపాదములు సేవించు నుత్కంఠతో దానిని లభింపక దుఃఖించుచు నిన్ను నేనెంతకాలము పిలుతును!

***11. పులమ్బుశీర్ప్పూమి యళన్ద పెరుమానై**
నలఙ్గొళ్ శీర్నన్గురుకూర్ చ్చడకోపన్ శొల్;
వలఙ్గొణ్డ వాయిరత్తు ళ్ళివైయు మోర్
పత్తిలఙ్గువాన్, యావరుమేఱువర్ శొన్నాలే.

టీక : పులమ్బు= స్తుతింపదగిన; శీర్= కల్యాణగుణములు గలవాడై; పూమి= భూమిని; అళన్ద= కొలిచిన; పెరుమానై= స్వామి శ్రియఃపతి నుద్దేశించి; నలమ్కొళ్= భగవత్ప్రావణ్యమను, మంచితనము గల; కురుకూర్శఠకోపన్= కురుకాపురిలోని నమ్మా ళ్వారులు; శొల్= పలికిన; వలమ్కొణ్డ= ప్రతిపాదన సామర్థ్యముగల; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో; ఓర్= ఒక (సాటిలేని); ఇవై పత్తుమ్= ఈ పది పాశురములను; శొన్నాల్= అనుసంధించినచో; యావరుమ్= ఎట్టివారైనను; ఇలఙ్గు= ప్రకాశించుచున్న; వాన్= పరమపదమును; ఏఱువర్= పొందుదురు.

వివ : శ్లాఘ్యకల్యాణగుణాకరుడగు శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారు లను గ్రహించిన యీ పదిపాశురముల ననుసంధించువారు పరమపదము నందుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

శొన్నాల్ విరోతమ్

అవ : సకలేంద్రియములతో భగవంతు ననుభవింప దలచిన యాళ్వారులు తమ యాశ నెరవేరనందున బాధపడుచు ఈ బాధను చెప్పుకొనుటకు తనవంటి ఆర్తులెవరైన నున్నారా యని పరిశీలించి, మానవులందరు భగవద్వి ముఖులై యన్యాసక్తులై యుండుట చూచి తన బాధ మరచి వారికి హిత ముపదేశించుచున్నారు:-

1. శొన్నాల్ విరోతమితు ఆకిలుమ్ శొల్లువన్ కేణ్మినో
ఎన్నావి లిన్ కవి యా నోరువర్క్కుమ్ కొడుక్కిలేన్;
తెన్నాతెనా వణ్డు మురల్ తిరువేఙ్గడత్తు
ఎన్నానై యెన్నప్ప నెమ్బెరుమా నుళనాకవే.

టీక : ఇతు= ఈ మాట; శొన్నాల్= చెప్పినచో; విరోతమ్= విరోధము (గ నుండును); ఆకిలుమ్= అయినను; శొల్లువన్= పల్కుచున్నాను; కేళ్మినో= వినుడు; వణ్డు= తుమ్మెదలు; తెన్నాతెనా+ఎన్ఱు= జుమ్‌జుమ్ అని; మురల్= మ్రోగునట్టి; తిరువేఙ్గడత్తు= వేంకటాద్రి యందలి; ఎన్+నానై= నాకు నిర్వాహకుడును; ఎన్+అప్పన్= నాకుపకారకుడును; ఎమ్బెరుమాన్= నా స్వామియునగు శ్రియఃపతి; ఉళన్+ఆక= ఉండగా; ఎన్= నా; నావిల్= నాలుక యందున్న; ఇన్= మధురమగు; కవి= కవితను; యాన్= నేను; ఒరువర్క్కుమ్= మరియెవరికిని; కొడుక్కిలేన్= ఈయను.

వివ : ఓ మానవులారా! నా మాట మీకు విరోధముగా తోచును. అయినను వినుడు. అతి రమణీయ వేంకటాద్రి యందు వేంచేసియున్న మా స్వామి యీశ్వరు డుండగా వానికి తప్ప నేను మరొకరికి కవిత చెప్పను.

2. ఉళనాకవే యెణ్ణిత్తెన్నై యొన్ఱాక త్తన్ శెల్వత్తై
వళనామతిక్కు మెమ్మానిడత్తై క్కవి పాడియెన్;

కుళనార్ కళzని శూళ్zకణ్ణన్ కుఱుఙ్గుడి మెయ్మ్మైయే
ఉళనాయవెన్దైయై యెన్దైపెమ్మానై యొళిzయవే.

టీక : కుళన్= కొలనులతో; ఆర్= నిండిన; కళzని= పొలములచే (చుట్టబడియున్న); కణ్= విశాలమై; నల్= శ్లాఘ్యమైన; కురుఙ్గుడి= తిరుక్కురుంగుడి యను దివ్యదేశమున; మెయ్మ్మైయే= యథార్థముగా (తన గుణములు ప్రకాశించునట్లు); ఉళనాయ= వేంచేసి యున్న; ఎన్దైయై= నాకుపకారకుడై; ఎన్దై పెమ్మానై= నా కులనాయకు డగు సర్వేశ్వరుని; ఒళిzయ= వినాగా (తప్ప); తన్నై= తనను; ఒన్ఱాక= ఒక వస్తువుగా; ఉళనాకవే= ఉన్నటులనే; ఎణ్ణి= తలచి; తన్‌శెల్వత్తై= తన సంపదను; వళనా= మిక్కిలి; మతిక్కుమ్= అభిమానించియున్న; మానిడత్తై= మనుష్యజాతిని గురించి; కవిపాడి= కవిత చెప్పి; ఎన్= ఏమి లాభము?

వివ : అవధిలేని సంపదగల మా కులదేవతయగు శ్రియఃపతిని వదలి, తన యల్పైశ్వర్యమును గొప్పదని తలచిన మనుష్యులపై కవిత చెప్పుటచే మీ కే లాభమును గలుగదు.

3. ఒళిzవొన్ఱి ల్లాత పల్లూళిzతోరూళిzని లావ, పోమ్
వళిzయైత్తరుమ్ వానవరీశనైనిఱ్కప్పోయ్;
కళిzయ మికునల్లవాన్ కవికొణ్డు పులవీర్ కాళ్
ఇళిzయక్కరుతియార్ మానిడమ్ పాడలెన్ఱావతే.

టీక : ఒన్ఱు= ఒక (ఏ); ఒళిzవు= విచ్ఛేదమును; ఇలాత= లేకుండ; ఏల్= వివిధములగు; ఊళిzతోఱ్+ఊళిz= కల్పమందును; నిలావ= ఉండునట్లు; పోమ్= పోతగిన; వళిzయై= ఉపాయమును; తరుమ్= ఇచ్చునట్టి; వానవర్= నిత్యసూరులకు; ఈశనై= స్వామి యగు శ్రియఃపతిని; నిఱ్క= తప్ప; పులవీర్‌కాళ్= జ్ఞానవంతులారా!; పోయ్= మరొకచోటకు పోయి; కళిzయమికు= మిగుల అతిశయించిన; నల్ల= మంచి; వాన్= గొప్ప; కవి= కవిత్వమును; కొణ్డు= చెప్పి; ఇళిzయ= (స్వరూప) హాని కల్గునట్లు;

కరుతి= తలచి; ఓర్= ఒక; మానిడమ్= మానవుని; పాడల్= స్తుతించుటచే; ఎన్న= ఏమి లాభము; ఆవతు= అగును! (కలుగును).

వివ : ఓ పండితులారా, మన కవిచ్ఛిన్న మోక్షానుభవ మిచ్చునట్టి శ్రియః పతి యుండగా వానిని వదలి ఒక మనుజుని విషయమై కవిత చెప్పుటచే మీకు స్వరూపహాని కలుగునే తప్ప మరి ఏ ప్రయోజనమును కలుగదు.

4. ఎన్నావ తెత్తనైనాళైక్కు పోతు మ్బులవీర్ కాళ్
మన్నామని శరైప్పాడి ప్పడైక్కు మ్బెరుమ్బొరుళ్
మిన్నార్ మణిముడి విణ్ణవర్ తాతైయై ప్పాడినాల్
తన్నాకవే కొణ్డు శన్మమ్ శెయ్యామైయుమ్ కొళ్ళుమే.

టీక : పులవీర్కాళ్= విద్వాంసులారా; మన్నా= అస్థిరు లగు; మని శరై= మనుష్యులను; పాడి= స్తుతించి; పడైక్కుమ్= పొందు నట్టి; పెరుమ్= (మీ భావానుసారము) గొప్ప దగు; పొరుళ్= సంపదచే; ఎన్న= ఏ ప్రయోజనము; ఆవతు= కల్గును?; ఎత్తన= ఎన్ని నాళైక్కు= దినములకు; పోతుమ్= చాలును? మిన్= కిరణములతో; ఆర్= నిండిన; మణిముడి= మణికిరీటము గల; విణ్ణవర్= నిత్యసూరులకు; తాతైయై= నిర్వాహకు డగు సర్వేశ్వరుని; పాడినాల్= కీర్తించి నచో (ఆ స్వామియే); తన్నాకవేకొణ్డు= తనతో సమానునిగా చేసి; శన్మమ్= జన్మము; శెయ్యామైయుమ్= చేయక (ఎత్తక) ఉండునట్లు; కొళ్ళుమ్= అంగీకరించును.

వివ : ఓ జ్ఞానులారా! ఒక మనుజుని స్తుతించి సంపాదించిన యల్ప ధనముచే మీ కే కార్యము నెరవేరును? ఎట్లు కడుపు నిండును? అది మీ శరీర పోషణకే చాలదు. కాన వానిని వదలి మోక్షసామ్రాజ్య ప్రదాతయును, నిత్యసూరి పరిషత్సేవ్యమానడును అగు సర్వేశ్వరుని కీర్తింపుడు.

విశే : ఇప్పట్టున ఆంధ్రమహాభాగవతకర్త పల్కిన యీ పద్య మెంత నప్పియున్నది!

ప॥ ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనమ్ములున్
సొమ్ములు కొన్ని పుచ్చుకొని, చొక్కి శరీరము వాసి, కాలుచే
సమ్మెట పోటులంబడక సమ్మతితో హరికిచ్చ చెప్పె నీ
బమ్మెరపోతరా జొకడు; భాగవతంబు జగద్ధితంబుగన్,

5. కొళ్ళమ్ పయనిల్లై క్కుప్పైకిళర్తన్న శెల్వత్తై
వళ్ళల్పుకళ్zనుమ్ వాయ్మై యిళzక్కుమ్ పులవీర్కాళ్
కొళ్ళక్కుఱైవిలన్ వేణ్డిత్తెల్లామ్ తరుమ్ కోతిల్ ఎన్
పళ్ళల్ మణివణ్డన్ తన్నైక్కవిశొల్లవమ్మినో.

టీక : కొళ్ళుమ్= పొందదగిన; పయన్= ప్రయోజనము; కుప్పై= (పెంట) కుప్పను; కిళర్త్తన్న= త్రవ్వుటకు సమానమైన; (అసారమైన); శెల్వత్తై= సంపదను; వళ్ళల్= బాగుగా; పుకళ్zన్దు= పొగడి; నుమ్వాయ్మై= మీనోటి సత్యమును; ఇళzక్కుమ్= పోగొట్టుకొను చున్న; పులవీర్కాళ్= కవిశ్రేష్ఠులారా; కొళ్ళ= గ్రహించుటకు; కుఱైవు+ఇలన్= కొరతలేనివాడును (మీ వర్ణనకు అన్ని విధములచే తగినవాడును); వేణ్డిత్తు+ఎల్లామ్= కోరినవన్నియు; తరుమ్= ఇచ్చువాడును; కోతు= (ప్రత్యుపకారవాంఛయను) దోషము; ఇల్= లేని; ఎన్= నాకు; వళ్ళల్= మహోపకారకుడును; మణివణ్ణన్ తన్నై= నీలవర్ణ మైన శరీరకాంతి గలవాడును అగు స్వామి విషయమై; కవిశొల్ల= కవిత్వము చెప్పుటకు; వమ్మిన్= రండు.

వివ : ఓ కవులారా! గుణహీను లైన వారిని సుగుణఖనులుగా వర్ణించి నచో మీరు అసత్యవాదు లగుటయేగాని ప్రయోజనముండదు. అన్ని విధములచే మీ స్తోత్రమునకు యోగ్యుడును, అనంతనాముడును, కళ్యాణధాముడును, ప్రతిఫలానపేక్షియు నగు శ్రియఃపతినిగూర్చి నోరార కవిత పల్కి జన్మ సార్థకత కల్పించుకొనుడు.

6. వమ్మిన్ పులవీర్ నుమ్మై వరుత్తిక్కై శెయ్తుయ్మినో
ఇమ్మన్నులకినిల్ శెల్వ రిప్పోతిల్లై నొక్కినోమ్;

నుమ్మిన్ కవి కొణ్డు నున్నుమిట్టాతెయ్వ మేత్తినాల్
శెమ్మిన్ శుడర్ ముడియెన్ తిరుమాలుక్కుచ్చేరుమే.

టీక : పులవీర్= ఓ మహాకవులారా! వమ్మిన్= రండు; నుమ్= మీ; మెయ్= మేనును; వరుత్తి= కష్టపెట్టి; కైశెమ్తు= పనిచేసి (కూలినాలిచేసి); ఉయ్మిన్= జీవించుడు; ఇ+మన్ను+ ఉలకినిల్= (ప్రవాహతో నిత్యమగు) ఈ లోకమున; ఇ+పోతు= ఇప్పుడు; శెల్వర్= సంపన్నులు; ఇల్లై= లేరు; నోక్కినోమ్= విచారించినాము; నుమ్= మీ; ఇన్= ఇంపగు; కవికొణ్డు= స్తోత్రములతో; నుమ్= మీ; ఇట్టాతి తెయ్వమ్= ఇష్టదేవతను; ఏత్తినాల్= స్తుతించినచో; శెమ్ మిన్= చక్కగా ప్రకాశించుచున్న; శుడర్= తేజోమయ మైన; ముడి= కిరీటముగల; ఎన్= నా; తిరుమాలుక్కు= శ్రియఃపతికి; శేరుమే= చేరును.

వివ : ఓ బుద్ధిమంతులారా, నా పలు కాలకింపుడు. మీరు కష్టించి కూలి, చేసి బ్రదికినను మంచిదేగాని తుచ్ఛులకు మీ కవిత యర్పింపకుడు. మీ కవితాగుణముల కలరి మిమ్ము ధనధాన్యములతో తులతూగునట్లు చేయగల సంపన్ను లిప్పు డెవ్వరును లేరు. శ్రియఃపతి కాక మిగిలిన దేవతలను మీరు స్తుతించినను మీరు వారిపై నారోపించిన గుణములు వారి యందుండవు గాన ఆ కవిత్వముగూడ అట్టి గుణములు గల శ్రియఃపతికే చెందును.

7. శేరుమ్ కొడై పుకళెzల్లై యిలానై, ఓరాయిరమ్
పేరు ముడైయ పిరానై యల్లాల్ మత్తు యాన్ కిలేన్;
మారియనై యకైమాల్వరరైయొక్కుమ్ తిణ్దోళెన్ఱు
పారిలోర్ పత్తైయైప్పచ్చై ప్పశుమ్పొయ్కళ్ పూశలే.

టీక : శేరుమ్= తగిన; కొడై= ఈవిచే; (కలిగిన) పుకళ్z= కీర్తికి; ఎల్లై= ఎల్ల; ఇలానై= లేనివాడును; ఓర్+ఆయిరమ్= ఒక వెయ్యి; పేరుమ్= తిరునామములను; ఉడైయ= కలిగినవాడును; పిరానై= మహోపకారకుడును అయిన ఆ శ్రియఃపతినిదప్ప;

పారిల్= భూమిలోని; ఓర్= అప్రయోజకు డైన; మత్తు= మరొక; ఏత్తైయై= గడ్డిపోచ (వంటివానిని) గూర్చి; కై= (మీ) చేయి; మారియనైయ= (ఈవిలో) మేఘముతో సమాన మనియు; తిణ్= దృఢమైన; తోళ్= భుజములు; మాల్= గొప్ప; వరై+ఒడు= పర్వతముతో; ఒక్కుమ్+ఎన్ఱు= సమానము అని; పచ్చై= నిజముగాని; పశుమ్= క్రొత్త; పొయ్కళ్= అసత్యములకు; పేశ= పల్కుటకు; యాన్= నేను; కిలేన్= సమర్థుడను గాను.

వివ : మహోదారుడును భక్తావనసుప్రసిద్ధుడును నగు శ్రియఃపతియొక్క సహస్ర నామములను సంకీర్తన చేయబూనిన నేను అది మాని కార్యార్థమై ఒక క్షుద్రుని చేరి నీవు మహోదారుడవని గొప్పవాడవని ఎట్లు పలుకుదును!

విశే : సహస్రనామములతో ఒకవేళ సంకీర్తన చేయ శక్తి లేక భక్తితో ఒక్క శ్లోకము పలికినను వానికి సహస్రనామ సంకీర్తనఫలము దక్కునను నీ శ్లోకార్థము మననము చేసికొందుము గాక!

శ్లో॥ యో మాం నామసహస్రేణ స్తోతుమిచ్ఛతి పాండవ,
సోఽహమేకేన శ్లోకేన స్తుత ఏవ న సంశయః.

8. వేయిన్ మలిపురైతోళిణై పిన్నై క్కుమణాళనై
ఆయపెరుమ్బు కళెzల్లై యిలా తన పాడి పోయ్,
కాయమ్ కళిzత్తవన్ తాళిణైక్కీళ్z పుకుజ్గాతలన్
మాయమనిశరైయేన్ శొల్లవల్లేనెన్వాయ్ కొణ్డే.

టీక : వేయిన్= వెదురుకంటె; మలి= సుందరములై; పురై= పరస్పర సాదృశ్యము గల; తోళిzణై= భుజద్వయము గల; పిన్నైక్కు= నప్పిన్న పిరాట్టికి (నీళాదేవికి); మణాళనై= వల్లభుడగు; స్వామియొక్క; ఆయ= (స్వరూపమునకు) తగిన; పెరుమ్= గొప్ప; ఎల్లై= ఎల్ల; ఇలాతన= లేనట్టి; పుకళ్z= (కల్యాణ) గుణములను; పాడి= స్తుతించి; పోయ్= (ముందుకు) పోవుచు (జీవించుచు); కాయమ్= కాయమును;

కళిzత్తు= వదలి; అవన్= ఆ శ్రియఃపతి యొక్క; తాళ్+ఇణై+కొళ్= (శ్రీ) చరణ ద్వయము క్రింద; పుకుమ్= చేరుట యందు; కాతలన్= ఆశగల నేను; మాయమ్= ఆస్థిరులైన; మనిశరై= మనుష్యులను; ఎన్‌వాయ్+కొణ్డు= నా వాక్కుతో; ఎన్= ఏమి (అని); శొల్లవల్లేన్= పలుకగలను.

వివ : ఓ ప్రాజ్ఞులారా! నీళాతుంగ స్తన గిరితటియందు విశ్రమించిన సమస్తకల్యాణ గుణ రసస్నిధియగు శ్రియఃపతిని గద్గదకంఠముతో నుతించుచు, ఈ శరీరావసానమున వాని శ్రీ చరణములను పొంద దలచిన నా వాక్కు మరొకని నుతింపనే నుతింపదు.

9. వాయ్‌కొణ్డు మానిడమ్ పాడవన్ద కవియేనల్లేన్
ఆయ్ కొణ్డశీర్ వళ్ళలాళిzప్పిరా నెనక్కేయుళన్;
శాయ్ కొణ్డ విమ్మైయుమ్ శాతిత్తువానవర్ నాట్టైయుమ్
నీకణ్డు కొళ్ళెన్ఱు, వీడుమ్ తరుమ్ నిన్ఱు నిన్నే.

టీక : వాయ్‌కొణ్డు= వాక్కుతో; మానిడమ్= మానవులకు; పాడ వన్ద= కవిత చెప్ప వచ్చిన; కవియేన్= కవిని; అల్లేన్= కాను; ఆయ్‌కొణ్డ= శోధింపబడిన; శీర్= గుణములు గల; వళ్ళల్= ఉదారుడును; ఆళి+పిరాన్= సుదర్శనము గలవాడును అగు స్వామి; ఎనక్కే+ఉళన్= నా కవితకే విషయమైనవాడు; శాయ్‌కొణ్డ= కాంతి గల; ఇమ్మైయుమ్= ఐహికపురుషార్థములను; శాతిత్తు= (నాకు) సంపాదించి యిచ్చి; వానవర్= నిత్యసూరుల యొక్క; నాట్టైయుమ్= దేశ మైన పరమపదమును; నీ= నీవు; కణ్డుకొళ్+ఎన్ఱు= చూచుకొను మని; నిన్ఱునిన్ఱు= నిదానముగా; వీడుమ్= మోక్షమును గూడ; తరుమ్= ఇచ్చును.

వివ : సకలకల్యాణగుణనిలయు డగు సర్వేశ్వరుడు నా కీ లోకమున గల ఉత్తమ పురుషార్థముల నిచ్చి మోక్షమును గూడ నాకే అప్పగించి నా కవిత్వమునకు విషయమై యుండగా నే నితరు లగు తుచ్ఛమానవులనుగూర్చి కవిత యెట్లు చెప్పగలను!

విశే : ఇట నీ పద్యార్థము మననీయము –

ప॥ మసగొని రేగుపండ్లకును మౌక్తికముల్ వెలవోసి యిచ్చి, దు
ర్వ్యసనము చెంది కావ్యము దురాత్ముల కిచ్చితి; మోసమాయె నా
రసనకుఁ బూతవృత్తి సుకరంబుగఁ జేకురునట్లు వాక్సుధా
రసమును జిల్కి పద్యముఖరంగమునందు నటింపవయ్య; సం
తసమును జెంది భద్రగిరి దాశరథీ, కరుణాపయోనిధీ!

10. నిన్ఱు నిన్ఱు పలనాళుయ్‌క్కు మివ్వుడల్ నీఙ్గిప్పోయ్
శెన్ఱు శెన్ఱాకిలుమ్ శణ్డు శన్మమ్ కళిzప్పా నెణ్ణి;
ఒన్ఱి యొన్ఱి యులకమ్బడైత్తాన్ కవియాయినేఱ్కు
ఎన్ఱు మెన్ఱుమిని మత్తొరువర్ కవియేఱ్కుమే.

టీక : పలనాళ్= పలుదినములు; నిన్ఱు నిన్ఱు= ఎడతెగక యుండి; ఉయ్‌క్కుమ్= బాధించుచున్న; ఇ+ఉడల్= ఈ ఒడలిని; వీఙ్గి= వదలి; పోయ్= పోయి; శెన్ఱు శెన్ఱు+ఆకిలుమ్= పోయి పోయియైనను (ఏ జన్మముననైనను); కణ్డు= (నేను) చూచి; శన్మమ్= (నా) జన్మ (సంసారము)ను; కళిప్పాన్= పోగొట్టుకొనుటకై; ఎణ్ణి= ఎన్ని; (తలచి); ఒన్ఱి+ఒన్ఱి= మిక్కిలి అమరియుండి; ఉలకమ్= లోకములను; పడైత్తాన్= సృష్టించిన సర్వేశ్వరునికి; కవియాయ్ నేఱ్కు= (ఆస్థాన) కవియైన నాకు; ఇని= ఇక (మీద); ఎన్ఱుమ్= ఏ కాలమునను; మత్తు+ఒరువర్= మరియొకరికి; కవి= కవిత్వము చెప్పుట; ఏఱ్కుమే= తగునా!

వివ : భగవద్విషయకజ్ఞానము లేక యెంతకాలమునుండియో సంసారమున బాధపడుచున్న యీ చేతనులు ఈ జన్మలోనైన నన్ను తలచినచో మోక్షము నిచ్చెదనని దృఢనిశ్చయముతో అవ్యాజకృపతో జగత్తును సృష్టించినాడు సర్వేశ్వరుడు. అట్టి కరుణావరుణాలయుడగు శ్రియఃపతిని మధురకోమలకాంతపదావళితో స్తుతించు నేను ఒక అగస్త్యభ్రాత నెట్లు పొగడుదును!

***11. ఏఱ్కుమ్ పెరుమ్ పుకళ్zవానవరీశన్ కణ్ణన్ తనక్కు**
ఏఱ్కుమ్ పెరుమ్ పుకళ్z వణ్కురుకూర్ చ్చడకోపన్ శొల్,
ఏఱ్కుమ్ పెరుమ్ పుకళ్z ఆయిరత్తుళ్ళివైయుమోర్ పత్తు
ఏఱ్కుమ్ పెరుమ్ పుకళ్zశొల్ల వల్లార్కిల్లై శన్మమే.

టీక : ఏఱ్కుమ్= తగియున్న; పెరుమ్ పుకళ్z= దివ్యకీర్తి గల్గి; వానవర్= నిత్యసూరులకు; ఈశన్= స్వామియు; కణ్ణన్ తనక్కు= భక్తసులభుడును అగు శ్రియఃపతి విషయమై; ఏఱ్కుమ్= ఒప్పియున్న; పెరుమ్ పుకళ్z= అమేయకీర్తిగల; వణ్= సుందర మగు; కురుకూర్= కురుకాపురాధిపతి; శడకోపన్= శఠకోపసూరి; శొల్= సాయించిన; ఏఱ్కుమ్= అనురూప మైన; పెరుమ్ పుకళ్z= అపరిచ్ఛిన్నయశస్సుగల; ఆయిరత్తుళ్= వెయ్యి (గాథల)లో; పెరుమ్ పుకళ్z= అమితప్రతిష్ఠగల; ఓర్= సాటిలేని; ఇవై= ఈ; పత్తు= పది (పాశురములు); శొల్లవల్లార్క్కు= అభ్యసింప గలవారికి; శన్మమ్= (మరొక) జన్మమే; ఇల్లై= లేదు (సుడీ).

వివ : శ్రియఃపతి పరత్వసౌలభ్యాది సకలకల్యాణగుణములకు నిదానము; అట్టివాని విషయముగా జ్ఞానవైరాగ్యాది సమస్తాత్మగుణపరిపూర్ణు లగు నమ్మాళ్వారులు అనుగ్రహించినది సర్వసల్లక్షణ సంపన్నమగు నీ మహాదివ్యప్రబంధము శ్రీశఠకోపవాక్సుధ. ఇట్టి యుద్గ్రంథమున జేరిన యీ పదిపాశురముల ననుసంధించువారు జన్మమరణరూప మగు నీ సంసారచక్ర పరిభ్రమణమునుండి తప్పక విముక్తి గాంచగలరు.

విశే : ఈ సందర్భమున నీ గీతావచనము ప్రమాణము :-

శ్లో॥ జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః,
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున!

ఆళ్వార్z తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

శన్మమ్ పలపల

అవ : సర్వేశ్వరు డగు పరమపురుషునిపై కవిత చెప్పగలిగిన సౌభాగ్యమును చూచుకొని తామే మురిసిపోవుచున్నారు నమ్మాళ్వారులు:-

***1. శన్మమ్ పలపలశెయ్తు వెళిప్పట్టుచ్చఙ్గొడు శక్క రమ్విల్**
ఒణ్మైయుడై యవులక్కై యొళ్ వాళ్ తణ్డుకొణ్డు పుళ్ళూర్ న్దు
వన్మైయుడై య వరక్క రశురరై మాళప్పడై పొరుత
నన్మైయుడై యవన్శీర్ పరవైప్పెత్తగానోఱ్ కురై విలనే;

టీక : పలపల= వివిధములగు; శన్మమ్= జన్మ (అవతారము) లను; శెయ్తు= చేసి; వెళి+పట్టు= బైటపడి (ప్రత్యక్షమై); శఙ్గ+ఒడు= పాంచజన్యముతోకూడ; శక్కరమ్= చక్రాయుధమును; విల్= (శార్ఙ్గమను) విల్లును; ఒణ్మై+ఉడైయ= జ్ఞానము గల; ఉలక్కై= రోకలిని; ఒళ్= మెరయునట్టి; వాళ్= (నందకమను) వాలు (ఖడ్గము)ను; తణ్డు= (కౌమోదకి యను) గదను; కొణ్డు= కైకొని; పుళ్= పక్షి (రాజు గరుత్మంతు)ని; ఊర్న్దు= (వాహనముగా) నడపించి; ఉలకిల్= లోకమందలి; వన్మై+ఉడైయ= క్రౌర్యముగల; అరక్కరై= రాక్షసులను; అశురరై= అసురులను; మాళ= మాడి (నశించి) పోవునట్లు; పడై= ఆయుధములతో; పొరుత= యుద్ధము చేసినవాడును; నన్మై+ఉడైయవన్= శౌర్యాది గుణములు గలవాడును అగు శ్రియఃపతియొక్క; శీర్= (మంచి) గుణములను; పరవ+ పెత్త= స్తుతింప (దగిన భాగ్యము) పొందిన; యాన్= నేను; ఒరు= ఒక (ఏ); కురైవు= కొరతయును; ఇలన్= కలవాడును గాను.

వివ :

శ్లో॥ "అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్"

శ్లో॥ "పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే"

అని యానతిచ్చినట్లు శ్రీకృష్ణభగవానుడు ప్రతి యుగమున నీ యిలాతలమున నవతరించి దుష్టలోకమును తన దివ్యాయుధములచే పిలుకుమార్చి శిష్టులను రక్షించుచుండును గదా! అట్టి పురుషోత్తముని స్తుతింపదగిన భగవత్కవితారచనానిర్మాణ సామర్థ్యమునకు నోచుకొన్న నే నెంత ధన్యాత్ముడను! ఇక నా కేమి కొరత!!

2. కుఱైవిల్ తడఙ్గడల్కోళరవేఱి త్తన్గోలచ్చెన్దామరైక్కణ్
ఉఱైపవన్బోలవోర్ యోకుపుణర్ న్ద వొళిమణివణ్ణన్ కణ్ణన్;
కఱైయణి మూక్కు డైప్పుళ్ళైక్కడావి యశురరై క్కాయ్న్ద వమ్మాన్
నిఱైపుకళేzత్తియుమ్పాడియు మాడియుమ్ యానొరుముట్టిలనే.

టీక : కుఱైవు+ఇల్= కొరతలేని; తడమ్= విశాల మగు; కడల్= సముద్రమున; కోళ్= బలిష్ఠ డగు; అరవు= (ఆది) శేషుని; ఏఱి= ఎక్కి; తన్= తన; కోలమ్= సుందర మగు; తామరై= ఎఱ్ఱతామర (పూరేకు) లను బోలిన; కణ్= కన్నులను; ఉఱైపవన్+పోల= మూసికొని (నిద్రించి)నట్లు; ఓర్= ఒక; యోకు= యోగ నిద్రను; పుణర్న్ద= పొందినవాడును; ఒళి= ప్రకాశించు; మణివణ్ణన్= నీలమణివర్ణుడును; కణ్ణన్= ఆశ్రితసులభుడును; కఱై= (అగ్రమున) ఎఱుపును; అణి= ఆభరణముగా గలిగిన; మూక్కు+ఉడై= ముక్కు గలిగిన; పుళ్ళై= గరుత్మంతుని; కడావి= నడిపించుకొని (వెళ్ళి); అశురరై= అసురులను; కాయ్న్ద= నశింపజేసిన; అమ్మాన్= సర్వాధికుడగు వానియొక్క; నిఱై= నిండిన; పుకళ్z= కీర్తిని; పాడి యుమ్= గానము చేసియు; ఆడియుమ్= నృత్యము చేసియు (తిరుగుచున్న); యాన్= నేను; ఒరు= ఒక (ఎట్టి); ముట్టు= విఘ్నమును; ఇలన్= కలిగియున్నవాడను కాను.

వివ : సర్వలోకముల యోగక్షేమములు చింతించుచు క్షీరసాగరమున శేషాహిపై యోగనిద్రాముద్రితుడై యుండిగూడ స్వామి ఆశ్రితుల "కేమి యాపత్తు

కలుగునో వారిని రక్షింప నెప్పుడు పోవలసి వచ్చునో" యని యప్రమత్తతతో నుండును. శత్రుదళనముచే రక్తవర్ణముతో మిక్కిలి శోభించుచున్న నాసికాగ్రము గల గరుత్మంతుడు గూడ సర్వదా స్వామిని తనపై వేంచేపు చేసికొని హుటాహుటిగా పోవుటకు సంసిద్ధుడై యుండును. విరోధినిరసనశీలు డగు నటి సర్వేశ్వరునియొక్క కల్యాణగుణసంపదను కీర్తించి పాడుచు నృత్యము చేయుచుండు నేను అవ్యాహతముగా భగవద్గుణానుభవానందముతో నొడలు మరచియున్నాను.

3. ముట్టిల్పల్పోక త్తొరుతనినాయకన్ మూవులకు క్కు రియ
కట్టియై త్తేనై యముతై నన్బాలైక్కనియైక్కరుమ్బుతన్నై;
మట్టవిళ్z తణ్డన్దుళాzయ్ముడియానై వణఙ్గి యవన్తిఱత్తు
ప్పట్టపిన్నై ఇఱైయాకిలుమ్ యానెన్ మనత్తుప్పరివిలనే.

టీక : ముట్టు+ఇల్= ఆటంకము లేని; పల్+పోకత్తు= బహువిధ భోగము లనుభవించు వాడును; మూ+ఉలకుక్కు= ముల్లోకములకును; ఉరియ= తగిన; ఒరు= (ఒకే) ఒక; తనినాయకన్= ముఖ్యకారణమును; నల్= మంచి; కట్టియై= కలకండ వంటివాడును; తేనై= తేనెవంటివాడును; అముతై= అమృత్మవీ వంటి వాడును; పాలై= పాలను బోలిన వాడును; కనియై= ఫలము వంటి వాడును; కరుమ్బుతన్నై= చెరకును బోలినవాడును; మట్టు= తేనె కారుచున్న దియు; అవిళ్z= వికసించినదియు; తణ్= చల్లనిదియు; అమ్= అంద మయినదియు నగు; తుళాzయ్= తిరుత్తుళాయి (తులసి)ని; ముడియానై= కిరీటమున దాల్చిన శ్రియఃపతిని (గూర్చి); వణఙ్గి= వంగి (నమస్కరించి); అవన్తిఱత్తు= వాని విషయమున; పట్టపిన్నై= ఆసక్తుడ నైన తర్వాత; యాన్= నేను; ఇఱైయాకిలుమ్= కొంచెమైనను; పరివు= దుఃఖము; ఎన్+మనత్తు= నా మనస్సున; ఇలన్= కలవాడను గాను.

వివ : సకలజగన్నిర్వాహకుడును, సర్వ భోగనిరతుడును, లోకమందలి పటికిబెల్లము, తేనె, అమృతము, పాలు, చెరకు – వీనివలె మధురమైన –

తిరుత్తుళాయిని కిరీటమున దాల్చిన సర్వేశ్వరుని త్రికరణశుద్ధిగా నమ్మి యాశ్రయించిన నా కిక నే కొరతయు లేదు.

4. పరివిన్ఱి వాణనై క్కాత్తు మెన్దన్ఱుపడై యోడుమ్ వన్దెతిర్ న్ద
తిరిపురమ్ శెత్తవనుమ్ మకనుమ్ పిన్ను మఙ్గియుమ్ పోర్తులైయ,
పొరుశిఱై ప్పుళైక్క డావియ మాయనై యాయనై ప్పొఱ్చక్కర
త్తరియనై, అచ్చుతనైప్పత్తి యానిఱై యేను మిడరలనే.

టీక : పరివు= శ్రమ; ఇన్ఱి= పొందక (ఉండునట్లు); వాణనై= బాణు (అసురు)ని; కాత్తుమ్= కాపాడెదము; ఎన్ఱు= అని తలచి; అన్ఱు= ఆ కాలమున; పడై+ఓడుమ్= ఆయుధములతో గూడ; వన్దు= వచ్చి; ఎతిర్న్ద= ఎదిరించిన; తిరిపురమ్= త్రిపురములను; శెత్తవనుమ్= మట్టుపెట్టిన రుద్రుడును; మకనుమ్= వాని కుమారుడు కుమారస్వామియు; పిన్నుమ్= ఇంకను; అఙ్గియుమ్= అగ్నియును; పోర్= పోరు (యుద్ధము)లో; తులైయ= ఓడిపోవునట్లు; పొరు= పోరుచున్న; శిఱై= రెక్కలు గల, పుళ్ళై= గరుత్మంతుని; కడావియ= నడపిన; మాయనై= ఆశ్చర్యభూతుడును; ఆయనై= గొల్లవాడును; పొన్= అంద మగు; శక్కరత్తు= చక్రము దాల్చిన వాడును; అరియనై= శత్రువిజేతయును అగు; అచ్చుతనై= ఆశ్రితుల నెప్పు డును విడువని శ్రియఃపతిని; పత్తి= పొంది; యాన్= నేను; ఇఱై యేనుమ్= కొంచె మైనను; ఇడర్= దుఃఖము; ఇలన్= కల వాడను కాను.

వివ : తన భక్తుడగు బాణాసురుని కెట్టి యాపదయు రానీయ నని కంకణము కట్టుకొన్నాడు రుద్రుడు. అట్టివాడు తన కుమారుని పెద్ద సేనను వెంట నిడుకొని బాణునితో యుద్ధము చేయుచున్న శ్రీకృష్ణునితో తలపడెను. అప్పుడు వారిని యుద్ధమున దూదిపింజెవలెనే యెగురగొట్టినాడు శ్రీకృష్ణుడు. ఆ సర్వజగన్నియంత నాశ్రయించిన నా కే దుఃఖమును కలుగదు.

5. ఇడరిన్ఱి యే యొరునా ళొరుపోళ్zతి లెల్లావులకుమ్ కళిzయ
ప్పడర్ పుకళ్z పార్ త్తనుమ్ వైతికను ముడనేర త్తిణ్డే ర్కడవి;

శుడరొళియాయ్ నిన్ఱతన్నుడై చ్చోతివెళ్ళత్తినుళ్ళే
ఉడలొడుజ్కొణ్డు కొడుత్తవనై ప్పత్తి యొన్ఱుమ్ తుయరిలనే

టీక : ఇడర్= శ్రమ; ఇన్నియే= లేకుండగనే; ఒరునాళ్= ఒకనాడు; ఒరుపోళ్zతిల్= ఒక ముహూర్తమున; ఎల్లా+ఉలకుమ్= అన్ని లోకములను; కళిzయ= వెనుకబడునట్లు; పడర్= వ్యాపించి యున్న; పుకళ్z= కీర్తిగల; పార్తనుమ్= పార్థుడును; వైదికనుమ్= వైదిక బ్రాహ్మణుడును; ఉడన్= వెంటనే; ఏఱ= ఎక్కిపోవునట్లు; తిణ్= దృఢమైన; తేర్= రథమును; కడావి= నడిపించి; శుడర్= ఉజ్జ్వలమగు; ఒళియాయ్= తేజోమయమై; నిన్ఱ= ఉన్నట్టి; తన్నుడై= తనదైన; శోతియిల్= పరమపదమందలి; వైతికన్ పిళ్ళై కళై= వైదికబ్రాహ్మణుని పిల్లలను; ఉడల్+ఒడుమ్= శరీరములతోకూడ; కొణ్డు= కొని (తెచ్చి); కొడుత్తవనై= ఇచ్చిన శ్రీకృష్ణుని; పత్తి= పట్టుకొని (ఆశ్రయించి); ఒన్ఱు= ఒక (ఎట్టి); తుయర్= దుఃఖమును; ఇలన్= పొందనివాడ నైనాను.

వివ : శ్రీదేవి మొదలగువారు శ్రియఃపతి యొక్క గోపాలకృష్ణుని రూపము సేవించు మక్కువతో ఒక వైదిక బ్రాహ్మణుని నలుగురు బిడ్డలను అకాలమృత్యువుకు పాలుజేసి తమవద్దకు పరమపదమునకు తెప్పించుకొనిరి. అపు డా తండ్రి తన బిడ్డలను బ్రదికింపుమని శ్రీకృష్ణుని శరణు వేడెను. కృష్ణస్వామి ఆ బ్రాహ్మణుని తోడ్కొని తన సఖు డర్జునుడు వెంట రాగా పరమపదమున కేగి యా బాలురను తెచ్చి యా విప్రవర్యున కిచ్చెను. అట్టి శ్రీకృష్ణభగవాను నాశ్రయించిన నా కేమాత్రము కొరత లేదు.

6. తుయరిల్ శుడరొళి తన్నుడై చ్చోతి విన్ఱవణ్ణమ్ నిఱ్కవే
తుయరిల్ మలియుమ్ మనిశర్ పిఱవియిల్ న్ఱిక్కణ్గాణవన్దు;
తుయరఙ్గళ్ శెయ్తు తన్ తెయ్వనిలై యులకిల్పుక వుయ్క్కు
మమ్మాన్
తుయర మిల్శీర్ కణ్ణన్ పుకళ్zతుత్త యీనోర్తుర్బమిలనే

టీక : తుయర్+ఇల్= మాలిన్యము లేనిదియు; శుడల్+ఒళి= మిక్కిలి తేజస్సు గలదియు నగు; తన్నుడై= తన; శోతి= (దివ్య) విగ్రహము; నిన్ఱవణ్ణమ్= ఉన్నప్రకారమే; నిఱ్క= ఉండునట్లు; తుయరిల్= దుఃఖమున; మలియమ్= మగ్నులైన; మనిశర్= మనుజులయొక్క; పిఱవియిల్= జన్మమున; కణ్కాణ= సర్వులకు నేత్రగోచర మగునట్లు; వన్దు= వచ్చి; తోచి (ప్రత్యక్షమై-అవతరించి); తుయరఙ్గళ్శెయ్తు= (శత్రువులను) బాధలుపెట్టి; తన్= తన; తెయ్వనిలై= దైవత్వమును, ఉలకిల్= లోకమున; పుకవుయ్క్కుమ్= ప్రకాశింపజేయుచున్న; అమ్మాన్= స్వామియును; తుయరమ్+ఇల్= దోషము(మచ్చ) లేని; శీర్= మంచి గుణములు గల; మాయన్= ఆశ్చర్యభూతుడును అగు; కణ్ణన్= కృష్ణుని; పుకళ్z= గుణములను; తుత్త= అనుభవించిన; యాన్= నేను; ఓర్= ఒక (ఎట్టి); తున్బమ్= దుఃఖమును; ఇలేన్= కలవాడును గాను.

వివ : పంచోపనిషణ్మయ మైన దివ్యమంగళవిగ్రహముతోనే అతి హేయ మగు నీ మానవులలో నవతరించినాడు స్వామి. శ్రితజనాళిని వ్యామోహమున ముంచియు శత్రువులను భీకరముగ చెండాడియు తన పరత్వ మందరి యెదుటను స్థాపించిన శ్రీకృష్ణుని గుణానుభవామృత రసాయనమున కంఠదఘ్నముగా మునిగిన నా కే దుఃఖమును అంటదు.

7. తున్బము మిన్బము మాకియ శెయ్వినై యా యులకఙ్గళుమాయ్
ఇన్బమిల్ వెన్నరకాకి యినియనల్వాన్ శువర్క ఙ్గళుమాయ్
మన్బల్లుయిర్కళు మాకిప్పలపలమాయమయక్కుక్కళాల్
ఇన్బుఱు మివ్విళై యాట్టుడైయానై పెఱ్ఱేతుమల్లలినే.

టీక : తున్బముమ్= దుఃఖమును; ఇన్బముమ్= సుఖమును; ఆకియ= (కారణము) అయినవియు; శెయ్= చేయబడిన; వినై= (పుణ్య పాపరూప) కర్మలకు; ఆయ్= (నిర్వాహకుడు) అయి; ఉలకఙ్గళుమ్= లోకములకును; ఆయ్= నిర్వాహకుడై; ఇన్బమ్= సుఖము; ఇల్= లేని; వెమ్= క్రూరమగు; నరకు+ఆకి= నరకమునకు

నిర్వాహకుడును; ఇనియ= సుఖకరమై; నల్= విలక్షణమగు; వాన్= శ్రేష్ఠమైన; శువర్కఙ్గళుమ్+ఆయ్= స్వర్గలోకములకును నిర్వాహకుడై; మన్= నిత్యములై; పల్= పలు; ఉయిర్కళుమ్+ఆకి= చేతనులకు నిర్వాహకుడును; పల= అనేకవిధములై; మాయమ్= ప్రకృతి సంబంధము లగు; మయక్కుక్కళాల్= భ్రమాది వికారములచేత; ఇన్బు+ఉఱు= సంతసము కల్గించు; ఇ+విళైయాట్టు= ఈ లీలను; ఉడై యానై= కల్గిన సర్వేశ్వరుని; పెఱ్ఱు= పొంది; ఏతుమ్= ఏ; అల్లల్= దుఃఖమును; ఇన్= కలవాడను గాను.

వివ : సుఖ దుఃఖములు, పుణ్యపాపములు, స్వర్గనరకములు, చేతనా చేతనములు అను ద్వంద్వముల కతీతుడయ్యు వానికి నిర్వాహకుడై, ఈ పదార్థములను సృష్టించి చేతనులపై మాయను ప్రయోగించి వారిని సమ్మోహితులను చేయుటయే కేవల మొక బొమ్మల యాటను చూచుచున్నట్లుగా వినోదించుచున్న నా కేదుఃఖమును లేదు.

విశే : ఇట నీ గీతాశ్లోకరత్నద్వయ ముదాహరణీయము:-

శ్లో॥ దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే.

త్రిగుణాత్మక మగు నీ దైవమాయ మత్కల్పితము. ఎంతటి జ్ఞానులును దీని నతిక్రమింపజాలరు. నన్ను త్రికరణశుద్ధిగా ప్రపత్తి చేసినవారు మాత్రమే యీ మాయ నవలీలగా నుత్తరించి నన్ను చేరగలరు.

శ్లో॥ న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే.

కర్మలు భగవంతుని వశము చేసికొనలేవు. ఆతనికి కర్మఫల మసలే యంటదు అను జ్ఞానము గలవాడు కర్మబద్ధు డెంత మాత్రమును గాడు.

8. అల్లలి లిన్బమళzనిఱున్దెఱ్ఱు మళzకమర్ శూళొzళియన్
అల్లి మలర్ మకళ్పోక మయక్కుక్కళాకియుమ్నిఱ్కు మమ్మాన్
ఎల్లైయిల్ ఞాల త్తన్ ఞానమఃతేకొణ్డెల్లాక్కరుమఱ్ఱళ్ శెయ్
ఎల్లైయిల్ మాయనై క్కణ్ణనైత్తాళ్ పత్తియానోర్ తుక్కమిలనే.

టీక : అల్లల్+ఇల్= దుఃఖసంబంధము లేని; అళవు+ఇఱున్దు= అవధి లేని; ఇన్బమ్= ఆనందమయుడును; ఎఱ్ఱుమ్= అంతట; అమర్= వ్యాపించియున్న; అళzకు= (దివ్యావయవ) సౌందర్యముతో; శూళ్z= (సర్వత) వ్యాపించిన; ఒళియన్= (దివ్యవిగ్రహ) శోభ గలవాడును; అల్లిమలర్= తామరపూవుననుండు; మకళ్= శ్రీ (లక్ష్మీదేవి) యొక్క; పోకమ్= భోగ (సంశ్లేష)ముచే గల్గిన; మయక్కు క్కళ్= (ఆనంద) పారవశ్యము; ఆకియుమ్= కలవాడునై; నిర్కుమ్= ఉన్న; అమ్మాన్= స్వామియును; ఎల్లై+ఇల్= ఎల్ల లేని; ఞానత్తన్= జ్ఞానవంతుడును; ఆఃతు= ఆ; జ్ఞానమ్= జ్ఞానమును; కొణ్డు= పరిగ్రహించి; ఎల్లా+కరుమఱ్ఱుమ్= అన్ని (లోక) వ్యాపారములును; శెయ్= చేయువాడును; ఎల్లై+ఇల్= హద్దులేని; మాయనై= అద్భుత వ్యాపారములు చేయువాడును అగు; కణ్ణనై= శ్రీకృష్ణుని; తాళ్= (శ్రీ) చరణములను; పత్తి= పట్టుకొని (ఆశ్రయించి); యాన్= నేను; ఓర్= ఒక; తుక్కమ్= దుఃఖమును; ఇలన్= కలవాడను గాను.

వివ : సర్వేశ్వరుడు నిఖిలభువనవ్యాపి; నిరతిశయ దివ్యవిగ్రహసుందరుడు, లక్ష్మీసమేతుడు, మూర్తీభవించిన యమేయబ్రహ్మానందము. సంకల్పమాత్రముచేతనే సర్వలోకములను సృష్టింపగల్గినవాడు. అట్టివాని నాశ్రయించిన నాకు దుఃఖమెక్కడిది?

9. తుక్కమిల్ ఞానచ్చుడరొళిమూ ర్తిత్తుళాzయలఱ్ఱల్ పెరుమాన్
మిక్కపన్మాయఱ్ఱళాళ్ వికురుతమ్ శెయ్తు వేణ్డు మురువుకొణ్డు
నక్కపిరానో డయన్ముతలాన వెల్లారు మెవైయుమ్
ఒక్క వొడుఱ్ఱ విళుzఱ్ఱవల్లానై ప్పెత్తొన్ఱుమ్ తళర్విలనే.

టీక : తుక్కమ్= దుఃఖ (స్పర్శ), ఇల్= లేని; ఞానమ్= జ్ఞాన సంపదగలవాడును; శుకదర్+ఒళి= దివ్యతేజస్సుగల; మూర్తి= తిరుమేను గలిగి; తుళాzయ్+అలఱ్ఱల్= తులసీమాలచే నలంకరింప బడిన వాడును. పెరుమాన్= మహిమ గలవాడును; మిక్క= అపరిచ్ఛిన్న ములై; పల్= వివిధము లగు; మాయఱ్ఱళాల్= ఆశ్చర్యశక్తులచే; వికిరు తమ్= వికృత (ఆశ్చర్యకర) చేష్టలు; శెయ్తు= చేసినవాడును; నక్క పిరాన్+ఓడు= నగ్నుడగు దేవు (రుద్రు)నితో గూడ; అయన్= అజుడు (బ్రహ్మ) మొదలగు; ఎల్లారుమ్= అందరిచేతను; ఎవైయుమ్= సకలాచేతనములను; ఒక్క= సమానముగా; తన్+ఉళ్= తనలోపల, ఒడుఱ్ఱ= అణగునట్లు; విళుzఱ్ఱవల్లానై= మ్రింగువా డగు సర్వేశ్వరుని; పెత్తుమ్= పొంది; ఒన్ఱుమ్= ఏవిధమైన; తళర్వు= శైథిల్యమును; ఇలన్= కలవాడను కాను.

వివ : అమేయానందస్వరూపుడై, దివ్యతేజోమయుడై, ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహుడై యత్యాశ్చర్యకరదివ్యచేష్ట లొనర్చినాడు శ్రియః పతి. మహాప్రళయమున వటదళశాయియై సమస్తచేతనాచేతనములను చిరు బొజ్జ నిడుకొని కాపాడిన యా ముగ్ధశిశువు నాశ్రయించిన నా కే కొరతయు లేదు.

విశే : ఈ శ్లోకము ఇట మననీయము గదా:-

శ్లో॥ కరారవిందేన పదారవిందం
ముఖారవిందే వినివేశయంతమ్,
వటస్య పత్రస్య పుటే శయానం
బాలం ముకుందం మనసా స్మరామి.

కరారవిందముతో పదారవిందమును ముఖారవిందమున నిడుకొని వటదళపుటమున శయనించి యోగనిద్రాధీనుడైయున్న బాలముకుంద దేవుని మనసా స్మరింతును.

సూరదాస మహాకవి రచన కనువాద మైన యీ పద్యరసమాధురిని గూడ నాస్వాదించి తరింతము గాక:-

సీ॥ ఇందిరాదేవి హృన్మందిరంబున నిల్పి
విడనోపని పదారవిందరసము,
అమల చిత్తేందిందిరముల నిల్పి భవాదు
లందుకొన్న పదారవిందరసము,
జోగు లెదల నిల్పి జోకొట్టి యూకొట్టి
విడనొల్లని పదారవిందరసము
వేల్పు లువ్విళ్లూరి వేడ్కపడి పడయ
వీల్పడని పదారవిందరస మ

దెంత మధుర మెంతటి రుచిమంత మెంత
దుర్లభ మని హరి నిజాంఘ్రితో యజరస
మనుభవింపగనేమొ పదారవింద
మందుకొని క్రోలె సుముఖారవిందమునను

10. తళ ర్విన్టియే యెన్గుమ్బరన్ద తనిముతల్ ఞానమొన్టాయ్
ఆళవుడై యైన్బులన్గ ళతియావకై యాలరువాకి నిఱ్కుమ్
వళరొళి యీశనై మూర్తియై ప్పూతజ్గళైన్దై యిరుశుడరై
కిళరొళి మాయనై క్కణ్ణనైత్తాళ్ పత్తి యానెన్టుమ్ కేడిలనే

టీక : ఎన్టుమ్= సర్వకాలములందును; ఎఙ్గుమ్= సర్వదేశములందును; తళర్వు+ఇన్టియే= శ్రమలేకయే; పరన్ద= వ్యాపించినవాడును; తని= ప్రత్యేకించియుండి; ముతల్= మొదటి (ఆది) కారణ మైన; ఞానమ్+ఒన్టు+ఆయ్= విలక్షణ జ్ఞానము గలవాడును; అళవు+ఉడై= మిత (విషయ)ములను పరిగ్రహించు; ఐమ్+పులన్గళ్= ఐదు ఇంద్రియములకును; అతియావకైయాల్= తెలియకుండు పద్ధతిలో; అరువు+ఆకి= అరూపవై (సూక్ష్మవై); నిఱ్కుమ్= ఉన్నవాడును; వళర్= వృద్ధియగుచున్న; ఒళి= తేజస్సు గల; ఈశనై= స్వామియు; మూర్తియై= దివ్యవిగ్రహవంతుడును; పూతఙ్గళ్+ఐన్దై= పంచభూత శరీరియును; ఇరుశుడరై= (సూర్యచంద్రులను) రెండు తేజస్సులను (శరీరముగా) గలవాడును; కిళర్= వృద్ధియగుచున్న; ఒళి= ఉజ్జ్వల మగు; మాయనై= ఆశ్చర్యగుణములు గలవాడును అగు; కణ్ణనై= శ్రీకృష్ణునియొక్క; తాళ్= చరణములను; పత్తి= ఆశ్రయించి; యాన్= నేను; ఎన్టుమ్= సదా; కేడు+ఇలన్= నాశము లేనివాడ నయినాను.

వివ : శ్రమ యేమియు లేకుండ సకలజగత్తును సృష్టించి తదంత రాత్మయై, తన్నిర్వాహకుడై, ఇంద్రియాగోచరుడై నిరవధిక తేజోమయ దివ్యమంగళవిగ్రహయుక్తు డగు సర్వేశ్వరు నాశ్రయించిన నా కే కొరతయును లేదు సుడీ!

***11. కేడి ల్విళుzప్పుకిళ్z కేశవనై క్కురుకూర్ చ్చడకోపన్ శొన్న**
పాడ లోరాయిరత్తు ళివైయు మొరువత్తుమ్ వయిత్త
వల్లార్ కట్కు అవన్
నాడు నకరముమ్ నన్గుడన్ కాణనలనిడై యూ ర్తిపణ్డి
వీడు మ్బెరుత్తి తణ్ మూవులకుక్కుమ్ తరు మొరు నాయకమే

టీక : కేడు+ఇల్= దోషహీనుడును; విళుz= కల్యాణగుణాకరుడునైన; కేశవనై= కేశవునిగూర్చి; కురుకూర్+శడకోపన్= తిరునగరికి స్వామి యగు ఆళ్వారులు; శొన్న= పల్కిన; పాడల్= గానరూప మయిన; ఓర్= అద్వితీయమగు; ఆయిరత్తుళ్= వెయ్యిలో; ఒరు= సాటిలేని; ఇవై+పత్తుమ్= ఈ పదియును; వయిత్తవల్లార్కట్కు= అభ్యసించువారికి; అవన్= ఆ శ్రీకృష్ణుడు; నాడుమ్= గ్రామవాసులును; నకరముమ్= పట్టణవాసులును; నన్గు+ఉడన్= మంచితనముతో; కాణ= కను (చూచు)నట్లు; నలమ్+నిడమ్= శేషత్వ మను సంపత్తు నడుమ; ఊర్తి= నడచునట్లు; పణ్ణి= చేసి;

వీడు= మోక్షమును; పెఱుత్తి= ఇచ్చి; తన్= తన; మూ+ఉలకుక్కుమ్= మూడు లోకముల యొక్క; ఒరు= అద్వితీయ మైన; నాయకమ్= నాయ కత్వమును; తరుమ్= ఇచ్చును.

వివ : అమలినకల్యాణ గుణ విశిష్ట డగు సర్వేశ్వరుని విషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన యీ పది పాశురములను త్రికరణ శుద్ధిగా నభ్యసించువారికి – ఆ సర్వేశ్వరుడే అందరును నుతించునట్లు – ఉభయ విభూత్యైశ్వర్యముల ననుగ్రహించును.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

చతుర్థ శతకము

శ్రీమతే రామానుజాయనమః

చతుర్థ శతకము

మొదటి దశకము

ఒరునాయకమ్

అవ:– ఐశ్వర్యాదులయొక్క అల్పాస్థిరత్వాది దోషములను, సర్వేశ్వరుని గుణవైభవాదులను నుపపాదించి ఇట్టి సర్వేశ్వరునే మీ రాశ్రయింపు డనుచున్నారు:–

1. *ఒరునాయక మాయోడ వులకుడ నాణ్డవర్,
కరునాయ్ కవర్న్దకాలర్ శితైకియ పానై యర్,
పెరునాడుకాణ విమ్మైయిలే పిచ్చై తామ్‌కొళ్వర్,
తిరునారణన్దాళ్ కాల మ్బెఱ చ్చిన్ది త్తుయ్‌మినో.

టీక:– ఒరునాయకమ్+ఆయ్ = ఏకాధిపత్యము గలవారై; ఓడ= చిరకాలము; ఉలకు= లోకములను; ఉడన్= అన్నింటిని; ఆణ్డవర్= పరిపాలించిన; (మహా చక్రవర్తులు) కరునాయ్= నల్ల కుక్క; కవర్న్ద= కరచిన; కాలర్= కాళ్ళు గలవారై; శితైకియ= చితికిపోయిన; పానైయర్= బానలు (కుండ పెంకులు) గలవారై; పెరునాడు= పెద్దలోక మంతయు; కాణ= చూచునట్లు; ఇమ్మైయిలే= ఈ లోకముననే; పిచ్చై =భిక్షను; తామ్=తాము; కొళ్వర్ = ఎత్తుకొందురు; (కాన) తిరు= సంపద్యుక్తుడైన; నారణన్= నిరుపాధిక స్వామి(శ్రీమన్నారాయణుని) యొక్క; తాళ్= పాదములను; కాలమ్+పెఱ= కాలవిలంబము కాకుండ; శిన్దిత్తు= చింతించి; (ధ్యానించి) ఉయ్‌మనో= ఉజ్జీవింపుడీ.

---

* నక్షత్రచిహ్నితములగు వానిని రెండేసిమార్లు పలుకవలెను.

వివ:– ఓ చేతనులారా! చిరకాల మీ యిల నేకచ్ఛత్రాధిపత్యముగా పరిపాలించిన రాజులుగూడ రాజ్యము శత్రువు లపహరింపగా భిక్షాటనకే బయలుదేరుదురు. పగలు ప్రజలు చూచి పరిహసింతు రను లజ్జతో రాత్రులందు నక్కి నక్కి వీథులలో బిచ్చమునకై బైలుదేరుదురు. ఇండ్లపంచలలో పిల్లలను పెట్టిన నల్లకుక్క నీ రాజులు చీకటిలో త్రొక్కగా నది కరువగా, నపుడు బిచ్చమెత్తుటకై తెచ్చిన వారి చేతిలోని కుండపెంకు గూడ జారి పడిపోవును. అన్ని బాధలుకలసి చుట్టుముట్టగా రాజు హఠాత్తుగా బొబ్బలు పెట్టును. అపుడు చిన్నపెద్ద లందరు పరుగిడి వచ్చి అతనిని గుర్తించి 'అయ్యో, అట్టి మహాచక్రవర్తికిట్టి దుర్గతి పట్టెగదా' యనుకొందురు. కాన ఇట్టి అస్థిరమగు నైశ్వర్యము నాశింపక కాలమికనైన వ్యర్థపుచ్చక శ్రీమన్నారాయణుని చరణారవిందములనే శరణముగా గొని యుజ్జీవింపుడు.

విశే:– ఇట నీ పద్యము ప్రసంగోచితము:–

ప. కారే రాజులు, రాజ్యముల్ గలుగవే, గర్వోన్నతిం జెందరే,
వారేరీ?సిరి మూటగట్టుకొని పోవంజాలిరే! భూమిపై
పేరై నంగలదే! శిబిప్రముఖులున్ ప్రీతిన్ యశఃకాములై
యీరేకోర్కుల వారలన్ మరచిరే యిక్కాలమున్ భార్గవా!
– ఆంధ్ర భాగవతము.

2. ఉయ్మిన్టిఱై కొణర్ న్దెన్టుల కాణ్డవ రిమ్మైయే,
తమ్మిన్శువై మడవారై ప్పిఱర్కొళ్ళత్తామ్ విట్టు,
వెమ్మినొళివెయిఱ్కానక మ్బోయ్ క్కుమైతిన్బర్కళ్,
శెమ్మిన్ముడి త్తిరుమాలై విరైన్దడి శేర్మినో.

టీక:–తిఱై= కష్టమును; కొణర్న్దు= ఇచ్చి; ఉయ్మిన్= బ్రదుకుడు; ఎన్టు= అని పనికి; ఉలకు= లోకములను; ఆణ్డవర్= పాలించు మహారాజులు; ఇమైయే= ఈ జన్మముననే; తమ్= తమకు; ఇన్= ప్రియురాండ్రై; శువై= రసముపుట్టించువారైన; మడవారై= స్త్రీలు; పిఱర్= పరు(శత్రువు)లు; కొళ్ళ= పరిగ్రహించునట్లు; తామ్= తామే; విట్టు= వదలిపెట్టి; వెమ్= క్రూరమై; విన్+ఒళి= ఎండమావులుగల; వెయిల్= ఎండ(కాయుచున్న); కానకమ్= అడవులకు; పోయ్= పోయి; శెమ్మిన్= ఎఱ్ఱని కాంతిగల; ముడి= కిరీటముగల; తిరుమాలై= శ్రియఃపతియొక్క; అడి= శ్రీచరణములను; విరైన్దు= శీఘ్రముగా; శేర్మిన్= చేరుడు.

వివ:– సామంతరాజులవద్ద కప్పములు పుచ్చుకొను రాజాధిరాజులు సైతము శత్రువులచే నోడిపోయి తమ ప్రియురాండ్రనుగూడ నా శత్రువులకే యొప్పగించివేసెదరు. ఎండమావులతో నిండిన యడవులలో మంచి యెండలలో తిరుగుచు ఆకులు, అలములు మొదలయిన వానితో ఎట్లో పొట్టలునింపుకొందరు. కాన ఓ జనులారా! అస్థిరమగు నిట్టి తుచ్ఛసంపదల నాశింపక రత్నఖచితకిరీటుం డగు నా శ్రియఃపతి శ్రీపాదములనే ఆశ్రయింపుడు.

3. అడిశేర్ ముడియిన రాకి యరశర్కళ్ తాముతొళz
ఇడిశేర్ మురశఙ్గళ్ ముత్తత్తియమ్బ విరున్దవర్,
పొడిశేర్ తుకళాయ్ ప్పోవర్క ళాతలిల్ నోక్కెన,
కడిశేర్ తుళాzయ్ముడి క్కణ్ణన్ కళzల్కళ్ నినైమినో,

టీక:– అడి= (తమ) పాదములలో; శేర్= చేరిన; ముడియినర్+ఆకి= కిరీటములు గలవారై; అరశర్కళ్= అన్యప్రభువులు; తామ్= తామే; తొళz= ఆశ్రయించు నట్లును; ఇడిశేర్= పిడుగుతో సమమైన; మురశఙ్గళ్= మురజము (మద్దెల)లు; ముత్తత్తు= ముంగిళ్ళ యందు; ఇయస్బ= ఘోషించునట్లును; ఇరున్దవర్= ఉన్నరాజులు; పొడిశేర్= ధూళితో సమానముగ; తుకళాయ్+పోవర్కళ్= గణనలేని వారయిపోదురు; ఆతలిల్= కాన; నోక్కెన= తత్క్షణమే; కడి= పరిమళము; శేర్= చేరిన(కల); తుళాzయ్= తులసీమాలాలంకృతమగు; ముడి= కిరీటముగల; కణ్ణన్= శ్రీకృష్ణుని; కళzల్ కళ్= శ్రీ చరణములను; నినైమిన్= ధ్యానింపుడు.

వివ:–శత్రురాజులు వచ్చి కిరీటములు తమ పాదముల నానునట్లు వంగి నమస్కరించినను లక్ష్య పెట్టక యుండవా రీమహారాజులు. పిడుగులవంటి ధ్వనులతో మద్దెలలు మ్రోగుచుండగా తమ ముంగిళ్ళయం దానంద విలాసములలో పాల్గొను ఆ మహారాజులు గూడ కొంతకాలమునకు పదవీ పరిభ్రష్టులై ధూళివలె నితరుల లెక్కకు రానివారై పోదురు. కాన మీరు నశ్వరమగు నైశ్వర్యమునం దాసవదలి తులసీమాల పరిమళించు శ్రీకృష్ణుని శ్రీపాదముల నాశ్రయించి మనుడు.

విశే–నోక్కెన= తత్క్షణమే యను చో నీపద్యము స్మరణకు వచ్చి తీరును:–

ప. ముప్పునఁ గాలకింకరులు ముంగిట వచ్చినవేళ రోగముల్
గొప్పరమైనచోఁ గఫము కుత్తుక నిండినవేళ బాంధవుల్
గప్పినవేళ మీ స్మరణ గల్గునొ కల్గదొ? నాటికిప్పుడే
తప్పక సేతు మీ భజన, దాశరథీ! కరుణాపయోనిధీ!

4. నినైప్పాన్పుకిల్ కడలెక్కిలిల్ నుణ్మణలిల్ పలర్,
ఎనైత్తోరుకఙ్గళు మివ్వుల కాణ్డు కళిన్దవర్,
మనైప్పాల్ మరుఙ్గరమాయ్త లల్లాల్ మత్తు కణ్ణిలమ్
పనైత్తాళ్ మతకళి అట్టవన్పాతమ్పణిమినో.

టీక:–ఎనైత్తోర్+ఉకఙ్గళుమ్= అనేక యుగములందును; ఇవ్వులకు= ఈ లోకములను; అణ్డు= పరిపాలించి; కళి(జి)న్దవర్= గడచి(చని) పోయినవారు; నినైప్పాన్= తలచుటకు; పుకిల్= ఆరంభించినచో; కడల్= సముద్రతీరమందలి; ఎక్కిలిల్= ఇసుకతిప్పలలోని; నుణ్= సన్నవి; మణలిల్= ఇసుకరేణువులకంటె; పలర్= అధికులుగా నుందురు; మనైప్పాల్= ఇంటిచోటును; మరుఙ్గ= ప్రక్కచోటును; ఆఱ= (గుర్తు) లేకుండునట్లు; మాయతల్+అల్లాల్= నశించిపోవుటయేగాక; మత్తు= ఇతరమును; కణ్డు+ఇలమ్= చూచినవారముకాము (కాన); పనై= తాటిచెట్టువలెనున్న;

తాళ్= కాళ్ళుగల; మతమ్+కళిఱు= మదగజము(కువలయాపీడము)ను; అట్టవన్= చంపినవానియొక్క; పాతమ్= శ్రీపాదములను; పణిమిన్=ఆశ్రయింపుడు.

వివ:– అనేక యుగములలో నీ లోకమును పరిపాలించి వెళ్ళిపోయిన చక్రవర్తులు సముద్రతీరమందలి యిసుకరేణువులవలె లెక్కలేక పడిగాపులు పడుచున్నారు. అట్టివారున్న ప్రదేశములను చుట్టుపట్టులును గూడ నామరూపములు లేకుండపోయినవి. కాననట్టి యస్థిరసంపద నాశింపక కువలయాపీడమును మటుపెట్టిన శ్రీకృష్ణుని శ్రీపాదములనే ఆశ్రయింపుడు.

5. పణిమిన్ తిరువరుళెన్ను మఞ్జీత పైమ్పూమ్పళ్ళి,
అణిమెన్ కుళzలారిన్బక్కలవి యముతుణ్డార్,
తుణిమున్బు నాలప్ప ల్లేళైzయర్ తామిళిzప్ప చ్చెల్వర్,
మణిమిన్ను మేని నమ్మాయవన్ పేర్శొల్లి వాళ్zమినో.

టీక:–అమ్+శీతమ్+పైమ్= అందమైనదియు; శీతము= (చల్లని) సువిశాలమును అగు; పూమ్+పళ్ళి= పుష్పశయ్యపై; తిరు+అరుళ్= కృప; పణిమిన్= చేయండి; ఎన్నుమ్= అని(తాము) ప్రార్థింపగా; అణి= అలంకారముగల; మెన్= మృదు వైన; కుళzలార్= కొప్పులు గల స్త్రీలయొక్క; ఇన్బమ్+కలవి+అముతు= అమృతమువలె భోగ్యమగు సంశ్లేష (సంయోగ) సుఖమును; ఉణ్బార్= అనుభవించిన చక్రవర్తులు; తుణి= చింకిప్రాత; మున్బు= ముందుభాగమున; నాల= వ్రేలాడునట్లు; పల్= అనేకు లగు; ఏళైzయర్= (పూర్వము) తమపై ప్రేమగల స్త్రీలు; తామ్= తమరే; ఇళిzప్ప= (ఇపుడు) ఉపేక్షించుచున్నను; శెల్వర్= వారివద్దకే పోవుదురు (కాన); మణి= రత్నమువలె; మిన్ను= ప్రకాశించుచున్న; మేను= (తిరు) మేనుగల; నమ్= మన; మాయవన్= సర్వేశ్వరుని యొక్క; పేర్= దివ్యనామములను; శొల్లి= పల్కి; వాళ్zమిన్= సుఖపడుడు.

వివ:– పూర్వము అప్సరసలవంటి సుందరులు తమకై పుష్పశయ్యల నలంకరించి సిద్ధముచేసి "దయచేయుడు, దయచేయుడు" అని ప్రార్థించినను

లక్ష్యముచేయని మహారాజులు అనేక వ్యసనములకు చిక్కి రాజ్యము పోగొట్టుకొని దీనులై ఆ ప్రియురాండ్ర వద్దకు పోయి వారిచే తిరస్కృతు లగుదురు. అట్టి స్థితి చేతులార తెచ్చుకొనకుడు. ఓ జనులారా! ముందే మేల్కొని శ్రియఃపతి నాశ్రయింపుడు.

విశే:– పేర్‌శొల్లి అనుచో నీ పాశుర మను సంధేయము:–

పా. పచ్చైమామలై పోల్ మేని పవళzవాయ్ కమలచ్చెఙ్గణ్
అచ్చుతా అమర రే రే ఆయర్ తమ్ కొళుzన్దే యెన్నుమ్,
ఇచ్చువైత విరైయాన్ పోల్ ఇన్దిరై లోక మాళుమ్
అచ్చువై పెరినుమ్ వేణ్డేన్ అరఙ్గమానక రుళానే?

–తిరుమాల.

దీని యనువాద మగు నీ పద్యమెంత మధురము!

ప॥ కనులకు విందుగా మనసుకుఁ జల్లగా
శ్రీకరాకారమై చెలువు లొలుకు,
మరకతముల లీల వరలెడు తిరు మేను
తిరు మేను కడలిలో తేజరిల్లుఁ
బగడాల సుడి వలె వగలొల్కు కెమ్మోవి
వాత్సల్య పరిపూర్ణ భావ మొలుకు
అరవింద నయనంబులకు సుస్థిరమ్మైన
అందాల మనికి యౌ నచ్యుతుండ!
కనుమూత లేకుండ కలకాలమును నిన్ను
జూచు భాగ్యముగన్న సురల కధిప,
తెలివి తక్కువ తోడ తిరుగాడు గొల్లల
మురిపెంపు మొలకయై వరలు రాజ!

అనెడి సౌభాగ్య మధుర రసాప్లుతమ్ము
నీదు తిరునామ మిచ్చోట నెగడుచుండ
పోయి పరమపదంబును పొందనేల
వలదు శ్రీరంగపురవాస! పరమపదము.

6. వాళ్zన్దార్జ్కళ్ వాళzన్దతు మామళైzమొక్కలిల్ మాయ్న్దు మాయ్న్దు
ఆళ్z న్దారెన్దల్లా లన్దుముత లిన్దరుతియా
వాళ్zన్దార్కళ్ వాళ్zన్దే నిఱ్ప రెన్బతిల్లె నిఱ్కుఱిల్,
ఆళ్zన్దార్ కడఱ్ఱళ్ళి యణ్ణలడియవ రామినో.

టీక:–వాళ్zన్దార్ కళ్= సుఖముగా జీవించినవారు; వాళ్zన్దతు= జీవించినట్లు; మా= గొప్ప; మళైz= వర్షమనందలి; మొక్కలిల్= నీటిబుడగవలె; మాయ్న్దుమాయిన్దు= నశించి నశించి; ఆళ్zన్దార్= అణగిపోయినారు; ఎన్దు+అల్లాల్= అనియేగాక; అన్దుముతల్= (పుట్టిన) అదిమొదలు; ఇన్దు+అఱుతియా= ఇంతవరకు; వాళ్zన్దార్ కళ్= సుఖముగా జీవించువారు; వాళ్zన్దేనిఱ్పర్= సుఖపడియే యుందురో; ఎన్దతు+ఇల్లై= అనుమాటలేదు; నిఱ్కుఱిల్= సుఖింపదలచినచో; ఆళ్z= లోతై; ఆర్= నిండియున్న; కడల్= సాగరమును; పళ్ళి= పడకగా గల; అణ్ణల్= సర్వేశ్వరునకు; అడియవర్= దాసులు; ఆమిన్= అయి యుండుడు.

వివ:–లోకమున మనకు సుఖము జలబుద్బుద ప్రాయము. కాన శాశ్వతసుఖము కోరుకొన్నచో శ్రియఃపతినో ఆశ్రయింపకతప్పదు.

7. ఆమిన్ శువైయువైయాఱో డడిశి లుణ్డార్ న్దపిన్
తూమెన్ మొళిz మడవా రిరక్కప్పిన్నుమ్తుత్తువార్,
ఈమినెమ క్కొరుతు తైన్దిడఱువ రాతలిల్
కోమిన్దుళాzయ్ముడి యాతియఙ్జోతి కుణఙ్గళే.

టీక:– ఆమ్+ఇన్= (ఇన్+ఆమ్) భోగ్య మయిన; అపై= అట్టి ప్రసిద్ధ మైన; అఱుశువై+ఓడు= షడ్రసోపేత మగు; అడిశిల్= అన్నమును; ఉణ్డు= భుజించి; ఆర్న్ద పిన్= పూర్ణు లైన తర్వాత; తూ= విశుద్ధమై; మెన్= మృదువైన; మొళిz= మాటచే; మడవార్= స్త్రీలు; ఇరక్క= యాచింపగా; పిన్నుమ్= మరియును; తుత్తువార్= భుజించువారు; ఎమక్కు= మాకు; ఒరుతుత్తు= ఒక పిడికెడు అన్నమును; ఈమెన్= ఈయండి; ఎన్ఱు= అని (యపేక్షించి); ఇడరువర్= (తొట్రుపాటుతో) తిరుగుదురు; ఆతలిల్= కాన; తుళాzయ్ ముడి= తులసీమాలావిరాజితు డైన; ఆతి= సర్వకారణమై; అమ్= అందమైన; శోతి = తేజోమయవిగ్రహు డైన సర్వేశ్వరునియొక్క; కుణజ్గళ్= గుణములు; కోమిన్= అనుసంధింపుడు.

వివ:– షడ్రసోపేతాన్నము భుజించి విశ్రాంతి తీసికొనుచున్న భూపతులు తమ ప్రియురాండ్రు వేడగా వారిమాట కాదనలేక మరల వెంటనే భుజింప సిద్ధమగుచుందురు. ఆ మహారాజులే రాజ్యము నశించిన తర్వాత తాముగా తమ ప్రియురాండ్రను ఒక కబళ మన్నమునకై యాచింతురు. కాన ఇట్టి చపలైశ్వర్యము నాశింపక సర్వేశ్వరునే స్థిరముగా నాశ్రయింపుడు.

విశే:– ఇట నీ భర్తృహరి పద్యభావ ముదాహరణీయము–

ప॥ ఆయువు వీచిచంచలము,
యౌవన మల్పసుఖోదయంబు,
పుష్పాయుధ కేళిజన్య సుఖ
మస్థిర, మర్థము వాంఛవోలె సా
పాయము, భోగముల్ మెఱపు
లట్ల చలంబు, భవాబ్ధిలంఘనో
పాయము, బ్రహ్మచింతనము
బాయక సేయుడు సజ్జనో త్తముల్.

8. కుణజ్గొళ్ నిఱై పుకళ్zమన్నర్ కొడైక్కడన్ పూణ్డిరున్దు,
ఇణజ్గి యులకుడ నాక్కిలు మాఙ్గవనై యిల్లార్,
మణజ్గొణ్డపోకత్తు మన్నియుమ్ మీళ్ వర్కళ్మీళ్ విల్లై,
పణజ్గొళరవణై యాన్ తిరునామమ్ పణిమినో.

వివ:– జగత్తున దయాదాక్షిణ్యవంతులును స్నేహశీలురు నగు మహా రాజులుగూడ శేషశయానుని గుణములను గానముచేయనిచో వారి యైశ్వర్యముగూడ నిలువదు. కాన స్థిరమైన భోగముకోరినవారు శ్రీమహా విష్ణువు గుణములను గానము చేయవలెను.

9. పడిమన్ను పలకలన్ పత్తోడఱుత్తు ఐమ్బులన్ వెన్ఱు
శెడిమన్ను కాయమ్శెత్తార్కళు మాఙ్గవనై యిల్లార్,
కుడిమన్నుమిన్ శువర్క మెయ్తియు మీళ్వగ్గళ్ మీళ్విల్లై
కొడిమన్ను పుళ్ళడై యణ్ణల్ కళzల్కళ్ కుఱుకుమినో.

టీక:– మన్ను= పరంపరా ప్రాప్తమగు; పడి= భూమిని; పల్కలన్= అనేకాలం కారములను; పత్తు+ఓడు= వాసనతో; అఱుత్తు= తెంపి; ఐమ్+పులన్= పంచేంద్రియ ములను; వెన్ఱు= జయించి; శెడి= చెట్లు; మన్ను= మొలచియున్న; కాయమ్= శరీరమును; శెత్తార్ కళుమ్= నష్టపరచినవారును; కుడి= కాపురములచే; మన్నుమ్= నిండియు; ఇన్= భోగ్యమైన; శువర్క్కమ్= స్వర్గమును; ఎయ్తియుమ్= పొందినను; అఙ్గు= అచ్చట నుండి; అవనై= ఆ సర్వేశ్వరుని; ఇల్లార్= ఆశ్రయింపనివారు; మీళ్వర్కిళ్= మరలిపోదురు; (కాన) కొడి= ధ్వజమున; మన్ను= అమరియున్న; పుళ్+ఉడై= పక్షి (గరుత్మంతు) నిగల; అణ్ణల్= సర్వేశ్వరుని; కళల్కళ్= శ్రీపాదములను; కఱుకుమిన్= ఆశ్రయింపుడు; మీళ్వు= (ఆ ఫలమునకు) నాశము; ఇల్లై = లేదు.

వివ:– ఐహికభోగము లన్నియు పరిత్యజించి తమపై చెట్లు మొలుచునట్లు ఘోరతప మాచరించి, స్వర్గాదులకు పోయినను శ్రియఃపతిని చింతింపనిచో ఆ ఫలము సైతము నశించును. కాన స్థిరమగు ఐశ్వర్యము కోరువారు గరుడధ్వజునే ఆశ్రయింపవలెను.

10. కుఱుకమిక పుణర్వత్తొడు నోక్కి యెల్లామ్ విట్టు,
ఇఱుక లిఱ ప్పెన్నుమ్ ఞానిక్కు మప్పయనిల్లైయేల్,
శిఱుక నినైవతోర్పాశ ముణ్డామ్ పిన్నుమ్ వీడి ల్లై,
మఱుకలి వీశనై ప్పత్తి విడావిడిల్ వీడదే.

టీక:– కుఱుక= (మనస్సును విషయములనుండి) మరలించి; ఉణర్వత్తొడు= జ్ఞానస్వరూపు డగు ఆత్మతో జేర్చి; మికనోక్కి= చక్కగా అనుసంధించి; ఎల్లామ్= సమస్తమును; విట్లు= వదలి; ఇఱుకల్= (స్వల్ప మగు ఆత్మానుభవ మను) ఈ కైవల్యమునే; ఇఱప్పు= మోక్షము; ఎన్ఱుమ్= అని (తలచిన); జ్ఞానిక్కుమ్= జ్ఞాన వంతునకు; అప్పయన్= ఆ (భగవత్సమాశ్రయణమను) ప్రయోజనము; ఇల్లై+ఏల్= లేనిచో; శిఱుక= క్షుద్ర (పురుషార్థములను) ములను; నినైవతోర్= తలంపదగిన; పాశమ్= బంధము; ఉణ్డామ్= కలుగును; పిన్నుమ్= మరియును; మఱుకల్+ఇల్= దోషములేని; ఈశనై= సర్వేశ్వరుని; పత్తి= ఆశ్రయించి; విడావిడిల్= దేహము వీడనిచో; వీడు+ఇల్లై= (ఆ కైవల్యరూప) మోక్షముగూడ సిద్ధింపదు; (కాన) అతే= ఆ భగవత్కైంకర్యమే; వీడు= పరమపురుషార్థము.

వివ:– కైవల్యకామి ఇంద్రియములను జయించి యీశ్వరు నాశింపక జీవాత్మ స్వరూపమును మాత్రమే తెలిసికొని దానినే మోక్షముగా భావించును. కాని సర్వేశ్వరు నాశ్రయింపనిచో అతనికి గూడ ఆ జీవాత్మోపాసన సిద్ధింపదు. సర్వేశ్వరు నాశ్రయించి జీవాత్మ నుపాసించినను అంత్యకాలమం దీశ్వరస్మృతి లేనిచో నా కైవల్యము లభింపదు. కాన అల్పమైన కైవల్యసుఖమును వదలి అధికమైన మోక్షానందము నిచ్చు సర్వేశ్వరు నాశ్రయింపుడు.

***11. అతే యుయ్య ప్పుకుమా ఱెన్ఱు కణ్ణన్కళzల్కళ్ మేల్,**
కొయ్పూమ్పొళిzల్ శూళ్z కురుకూర్ చ్చడకోపన్ కు త్తేపల్కళ్
శెయ్కోల త్తాయిరమ్ శీర్తొడై ప్పాడ లివైపత్తుమ్,
అకామత్ కఱ్ఱవ రాళ్z తుయర్పో యుయ్యప్పాలరే.

టీక:–ఉయ్య= ఉజ్జీవించుటకు; పుకుమాఱు= దాపగు నుపాయము; అతే= అదే; ఎన్ఱు= అని; (నిశ్చయించి) కణ్ణన్= శ్రీ కృష్ణుని; కళzల్కళ్మేల్= శ్రీపాదములమీద; కొయ్= కోయదగిన; పూమ్+పొళిzల్= పూలతోటలతోనిండిన; కురుకూర్= కురుకాపురి యందలి; శడకోపన్= నమ్మాళ్వారులు; కుత్తేవల్= అంతరంగ కైంకర్య రూపముగా; శెయ్= చేసిన; కోలమ్= శబ్దార్థాలంకారభరిత మగు; ఆయిరమ్= వేయిసంఖ్యగల; శీర్= భగవద్గుణములు; తొడై= మాలికగా గ్రుచ్చినట్టి; పాడల్= పాటల రూపమగు నీసహస్రగీతిలో; ఇవైపత్తుమ్= ఈ పదింటిని; అకామల్= తప్పక; కఱ్ఱవర్= అభ్యసించువారు; ఆళ్z= లోతయిన; తుయర్= దుఃఖము; పోయ్= పోయి; (నశించి) ఉయ్యప్పాలర్ = ఉజ్జీవించు విధము గల్గిన వారగుదురు.

వివ:– సర్వేశ్వరు నాశ్రయించుటయే తరణోపాయ మని వివరించు నమ్మాళ్వారు లను గ్రహించిన యీ పదిపాటలు పాడుకొనువారు సమస్త దుః ఖవినిర్ముక్తులై బ్రహ్మానంద రస మనుభవించి యుజ్జీవింతురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

పాలనాయ్

అవ:– ఆళ్వారులు నాయకియై విరహవేదన ననుభవించు విధానమును అమెతల్లి స్వామి కిట్లు విన్నవించుచున్నది:–

***1. పాలనా యేళుzల కుణ్డు పరివిన్ఱి,**
ఆలిలై యన్నవశ ఇళైయ్యు మణ్ణలార్,
తాళిణై మే లణి తణ్ణన్తుళాzయెన్ఱే
మాలుమాల్, వల్వినైయేన్ మడవల్లి యే.

టీక:– వల్= క్రూర మైన; వినైయేన్= పాపముల చేసిన; మడమ్= బాల్యావస్థలో నున్న; వల్లి= తీగవలె మృదువైన శరీరము గల యీ బాలిక; పాలన్+ఆయ్= బాలుడై; ఏళుz+ఉలకు= ఏడులోకములను; ఉణ్డు= ఆరగించియు; పరివు+ఇన్ఱి= శ్రమలేక; ఆలమ్+ఇలై= వటపత్రమున; అన్నమ్వశమ్ శెయ్యుమ్= ఇటు అటు పొరలునట్టి; అణ్ణలార్ = స్వామి యగు సర్వేశ్వరుని యొక్క; తాళ్+ఇణైమేల్= శ్రీపాదయుగళియందు; అణి= సమర్పింపబడిన; తణ్= చల్లని; అమ్= అందమైన; తుళాz యెన్ఱే= తులసీమాలిక యనియే (దానియెడన్); మాలుమ్= వ్యామోహముతో నుండును.

వివ:– ఓ స్వామీ, యీ నా బిడ్డ ఏడులోకములును ఏకకబళముగా అలవోకగా నారగించి చిన్ని మర్రియాకుపై యోగనిద్రా ముద్రితుడవగు నీ శ్రీపాదముల మీద నున్న తులసికై మిక్కిలి తహతహపడుచున్నది. ఈమె యిట్లు అవస్థపడుటకు ప్రబలకారణము నా పాపపరిపాకమే కాని వేరుకాదు.

2. వల్లిశేర్ నుణ్ణిడై యాయ్చ్చియర్ తమ్మొడుమ్
కొల్లమై శెయ్తు కురవై పిణైన్దవర్;

నల్లడి మేలణి నాఱు తుళాz యెన్ఱే
శొల్లుమాల్, శూళ్వినై యాట్టియేన్ పావైయే.

టీక:– శూళ్z= చుట్టబడిన; వినై యాట్టియేన్= పాపముగల నా; పావై= పుత్తికయగు నీమె; వల్లి శేర్= తీగతో చేరిన (సమమైన); నుణ్= నున్నని; ఇడై= నడుము గల; ఆయ్చ్చియర్ తమ్మొడుమ్= గొపస్త్రీలతోకలసి; కొల్లమై= అవ్యవస్థితవ్యాపారములు; శెయ్తు= చేసి; కురవై= రాసక్రీడయందు; పిణైన్దవర్= చేయి చేయి కలిపిన సర్వేశ్వరుని; నల్= విలక్షణ మగు; అడిమేల్= శ్రీచరణముల పై; అణి= సమర్పింపబడిన; నాఱు= పరిమళించుచున్న; తుళాzయ్+ఎన్ఱే= తులసి (కావలె) ననియే; శొల్లుమ్ = పల్కును.

వివ:– ఓ శ్రియఃపతీ! కృష్ణావతారమున గోపికలతో రాసక్రీడ చేసిన శ్రీచరణరేణువు లంటుకొనియున్న తిరుత్తుళాయినే యీ బాలిక సదా యనుసంధించుచు వాంఛించుచున్నది. ఈమె పడు విరహతాపమును చూచుటకు నేనెంత దౌర్భాగ్యమును చేసికొన్నానో గదా!

3. పావియల్వేత నన్మాలై పలకొణ్డు,
తేవర్కళ్ మామునివ రిఱైఞ్జి నిన్ఱ,
శేవడి మేలణి శెమ్బొత్తుళాzయెన్ఱే,
కూపుమాల్, కోళ్వినైయాట్టియేన్ కోతైయే,

టీక:– కోళ్= బల మైన; వినై+ఆట్టియేన్= పాపముగల నా బిడ్డయగు; కోతై= మాలికను దాల్చిన యీ బాల; పా= ఛందస్సుతో; ఇయల్= ఉచ్చరింపబడుచున్న; వేతమ్= వేదములందలి; నల్= గొప్ప; పల= వివిధము లగు; మాలై= పురుషసూక్తాది మాలలను; కొణ్డు= అనుసంధించుకొనుచు; తేవర్కళ్= దేవతలును; మా= పెద్ద; మునివర్= మహర్షులును; ఇఱైఞ్జి= స్తుతించునట్లు; నిన్ఱ= వేంచేసియున్న సర్వేశ్వరుని; శే= ఎఱ్ఱని; అడిమేల్= శ్రీపాదముల మీద; అణి= ఉంచబడిన; శెమ్= ఎఱ్ఱని; పొన్= స్పృహణీయమగు; తుళాzయ్+ఎన్ఱే= తులసి అనియే; కూపుమ్ = పిలుచును.

వివ:– ఓ స్వామీ, వేదసారతమము లైన పురుషసూక్తాదుల ననుసరించు చతుర్ముఖాది దేవతలును, సనకాది మహర్షులును, స్తుతించునట్టి నీ దివ్య శ్రీచరణ సమర్పిత శ్రీతులసిని యీ బాలిక యెల్లప్పుడు పలుకుచునే తలచుకొనుచుండును.

విశే:– ఇట నీ యుపనిషత్సూక్తమును గీతాసూక్తియు మన నీయయులు:–

శ్రు. **"సర్వే వేదా యత్పద మామనన్తి,**
తపాంసి సర్వాణిచ యద్వదన్తి,
య దిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి,
తత్తే పదం సంగ్రహేణ బ్రవీ మ్యోమితి."

'సర్వవేదములు నే పదమును దివ్యస్థానముగ వర్ణించునో, సర్వ తపస్సులను దేనిని వివరించునో, దేనిని కోరి యోగ్యులు బ్రహ్మచర్య మాచరింతురో ఆ పదవిని నీకు సంగ్రహముగ వివరించుచున్నాను' అని యముడు నచికేతునితో కఠోపనిషత్తులో పలుకును.

శ్లో. **సర్వస్య చాహం హృది సన్నివిష్టో**
మత్తః స్మృతిః జ్ఞాన మపోహనం చ ;
వేదైశ్చ సర్వైరహ మేవ వేద్యో
వేదాంతకృ ద్వేదవిదేవ చాహమ్.

– గీత.

నేను అందరి హృదయములందు ప్రవేశించి యుందును. నా వలననే స్మృతి, జ్ఞానము వాని హీనత గూడ సంభవించును. సర్వవేదవేద్యుడను నేను. వేదాంతక ర్తను, వేదవిత్తును గూడ నేనే అని గీతాచార్యుడర్జునునితో పల్కెను గదా!

4. కోతిలవణ్బుకళ్zకొణ్డు శమయికళ్,
వేతజ్గళ్ శొల్లిప్పితత్తు మ్బిరాన్ పరన్,

పాతజ్గళ్ మేలణిపై మ్బొత్తుళాzయెన్నే
ఓతుమాల్, ఊళ్విzనైయేన్ తడన్దొళియే.

టీక:– ఊళ్z= అనుభవింపదగిన; వినైయేన్= పాపముగల నాయొక్క; తడమ్= విశాలమగు; తోళి= భుజములు గల యామె; కోతు+ఇల= దోషము లేనివియు; వణ్= మంగళప్రదములు నగు; పుకళ్z= గుణములను; కొణ్డు= అనుసంధించి; శమయికళ్= అయా గుణములను పాసించువారు; పేతజ్గళ్= ఆయా గుణములకు భేదములను; (వై లక్షణ్యమును) శొల్లి= వివరించి; పితత్తుమ్= స్తుతింపబడుచున్న; పిరాన్= ఉపకారియగు; పరన్= పరు (సర్వేశ్వరు)ని; పాతజ్గళ్మేళ్= శ్రీపాదములపై; అణి= సమర్పింపబడిన; పై= వికసించిన; పొన్= సుందరమైన; తుళాzయ్+ఎన్నే= తులసి యనియే; ఓతుమ్= పల్కును.

వివ:– ఓ స్వామీ, ఈమె నిర్దుష్టము లగు నీ కల్యాణ గుణగణములందేదో యొక్కదానిని మాత్రమే యుపాసించును. అదియే యితరములకంటె శ్రేష్ఠ మని పల్కుచున్న భక్తులచే స్తుతింపబడుచున్న నీ పాద తులసినే యీ బాలిక సదా భావించుచు పల్కుచుండును.

5. తోళిశేర్ పిన్నైపొరు ట్టెరుతేళ్z తళీz ఇ,
క్కోళియార్, కోవలనార్కుడక్కూత్తనార్,
తాళిణైమే లణితణ్ణ న్తుళాzయెన్నే
నాళునాబ నైకిన్టతా లెన్టన్ మాతరే.

టీక:– ఎన్తన్= నా; మాతర్= పుత్రికయగు నీమె; తోళి= శ్లాఘ్య భుజ సౌందర్యము గలదై; శేర్= తనతో సమానయగు; పిన్నై పొరుట్టు= నప్పిన్న పిరాట్టి (నీళా దేవి) కొరకై; ఎరుతు+ఏళ్z= వృషభములేటిని; తళీzఇ= కౌగిలించుకొనిన; కోళియర్= బలవంతుడును; కోవలనార్= గోపాలుడును; కుడమ్+కూత్తనార్= కుంభ నృత్యకారుడును నగు వానియొక్క; తాళ్+ఇణై+మేల్= శ్రీపాదయుగళిపై; అణి=

అర్పింపబడిన, తణ్= చల్లనై; అమ్= అందమైన; తుళాzయ్+ఎన్దే= తులసి యనియే; (పలుకుచు) నాళుమ్+నాళ్= ప్రతిదినమును; నైకిన్దతు= ద్రవీభూత హృదయ యగుచున్నది!

వివ:– ఓ ప్రభూ, భుజసౌందర్యమున నిన్నుమించినదియు, తక్కిన గుణములలో నీకు సమానురాలును అగు నీళాదేవిని స్వయంవరమున గెలుచుటకై పందెముగా పెట్టిన వృషభము లేడిటిని సంహరించిన బలిష్ఠుడ వైన నీ శ్రీపాద తులసిని ఈ బాలిక ఆశించి అది లభింపనందున దుఃఖముతో విలవిల లాడిపోవుచున్నది.

విశే:– ఇట నీ యాళ్వారులే యనుగ్రహించిన ఋగ్వేదసారము తిరు విరుత్తమను దివ్యప్రమంధములోని యీ పాశుర ముదాహరణీయము.

పా. కొడుజ్గాట్చివై యర్ నిరైకోళుళువర్ కొలైయిల్వైయ్య
కడుజ్గాళిళై ఈర్ తుడిపడుజ్గలైత్తు, అరువినై యేన్
నెడుజ్గాలముజ్గణ్ణ నీణ్ మలర్ ప్పాతమ్బురవిప్పైత్త
తోడుజ్గాలొశియుమిడై ఇళమాన్ శెన్దశాళ్z కిడమే.

తన కుమార్తె భర్తవద్దకు పోవుచున్నందులకు తల్లి యిట్లు శోకించుచున్నన్నది:– అమ్మలారా! నా బిడ్డ ఆళ్వారునాయకియొక్క భర్త యూరికి పోవుచున్న మార్గము కడు దుర్గమము. చాలమంది వేటకాండ్రు ధనుష్టంకారములచే నా యరణ్యమునందలి క్రూరమృగముల గుండెలనే బ్రద్దలు చేయుచుందురు. నా ముద్దుబిడ్డ యా భీకరధ్వనులకు ఎంత భయపడునోగదా! వారు గోవుల మందల నపహరించుటలో కడు ప్రవీణులు చకచక నడుపగల యా తరుణమృగముల బారినిబడి జింకపిల్ల వంటి నాయీ బిడ్డ యెట్టి యిడుమల బడవలసియున్నదో! ఎంతో కాలము శ్రీకృష్ణుని పుష్పహాస సుకుమారపాదములను నేను స్తుతించి

పొందినట్టిది గదా కృశమధ్యయగు నా యీ బిడ్డ! ఈమె యిట్టి దురవస్థ పడుచుండగా చూచును నూరకుండవలసిన నేనెంతటి పాపిష్ఠురాలను!

విశే:– ఇట నీ శ్రీమద్రామాయణశ్లోకము సైతము ప్రసంగోచితము:–

శ్లో॥ తుల్యశీలవయోవృత్తాం తుల్యాభిజనలక్షణామ్,
రాఘవోఽర్హతి వైదేహీం తం చేయ మసితేక్షణా.

మారుతి యశోకవనమున సీతదేవిని సందర్శించినపు డిట్లు తలపోసెను:–

తుల్యశీలవయోవృత్తవంతురాలును, తుల్యాభిజనలక్షణయు నగు నీ సాధ్విని రాఘవుడను రూపపతి, ఈ యసితేక్షణయు నా ప్రభువునకు తగిన పత్నియే.

6. మాతర్ మామణ్మడన్దైపొరు ట్టేనమాయ్,
ఆతియజ్కాల త్తకలిడజ్కీణ్డవర్,
పాతజ్గళ్ మేలణి పై మ్బొత్తుళాzయెన్దే
ఓతుమాల్, ఎయ్ తినళెన్ద న్మడన్దైయే.

టీక:– ఎన్తన్= నా; మడన్దై= కుమార్తె; మాతర్= ప్రీతిగల; మా= విలక్షణయగు; మణ్మడన్దైపొరుట్టు= భూదేవినిగురించి; ఏనమ్+ఆయ్= వరాహమై; అతి= కల్పాదియందలి; అమ్= సుందరమగు; కాలత్తు= కాలమున; అకల్= విశాల మగు; ఇడమ్= భూమిని; కీణ్డవర్= విడదీసిన శ్రియఃపతియొక్క; పాతజ్గళ్మేల్= శ్రీపాదములపై; అణి= సమర్పింపబడిన; పైమ్+పొన్= వికసించి అందమైన; తుళాzయ్+ఎన్దే= తులసియనియే; ఓతుమ్= పల్కదగిన; మాల్= భ్రమను; ఎయ్తినళ్= పొందినది.

వివ:– నీభక్తురాలు భూదేవికొరకై పూర్వ మొకప్పుడు వరాహావతారుడవై పాతాళమునకేగి యా భూదేవిని పాతాళమునుండి నీ వుద్ధరించి తెచ్చినావు గదా! అట్టి నీ శ్రీపాద సమర్పిత దివ్యభూతులసి యెడనే ఈమె మక్కువగొన్నది సుమా!

7. మడన్దైయై వణ్కమల త్తిరుమాతినై
తడజ్గొళ్తార్మార్పినిల్ వైత్తవర్ తాళిన్మేల్,
వడజ్కొళ్ పూన్దణ్ణన్దుళాzయ్మలర్ క్కేయివళ్
మడజ్గుమాల్, వాణుతలీ రెన్మడక్కొమ్బే.

టీక:– వాళ్= కాంతిగల; నుతలీర్= నుదురుగల ఓ యింతులారా! మడన్దైయై= యౌవనవతియును; వణ్కమలమ్= సుందరమైన పద్మము నివాసముగా గలదియును; తిరు= శ్రీయను తిరునామము గల; మాతినై= స్త్రీని; తడమ్కొళ్= విశాలమును; తార్= మాల గలదియునగు; మార్పినిల్= వక్షమున; వైత్తవర్= ఉంచుకొన్నవారి; తాళిన్మేల్= శ్రీపాదముల పై నున్నట్టిదియు; వడమ్కొళ్= మాలగా గ్రుచ్చబడినదియు; పూమ్+తణ్ +అమ్+తుళాzయ్+మలర్క్కే= భోగ్యము, చల్లనిది;అందమైనది అగు తిరుత్తుశాయి పుష్పమనకై (కాంక్షించియే) ఎన్= నా; మడమ్= భవ్యమైన; కొమ్బు= ప్రబ్బలి తీగెవంటి; ఇవళ్= ఈమె; కుడజ్గుమ్= ముడుచుకొని పడియుండును.

వివ:– ఓ సుందరవదనలారా! కమలనివాసినియగు శ్రీమహాలక్ష్మి వక్షః స్థలమునగల సర్వేశ్వరుని శ్రీచరణమూలమందున్న తులసీ మాలిక నాశించి యది లభింపనందున నీ బాలిక మతిచెడి పడియున్నది.

8. కొమ్బుపోల్ శీతై పొరు ట్టిలఙ్గైనకర్.
అమ్బెరి యుయ్ త్తవర్ తాళినై మేలణి,
వమ్బవిళ్zతణ్ణన్దుళాzయ్ మలర్కేయివళ్
నమ్బుమాల్, నానితఱ్కెన్ శెయ్కేన్ నఙ్గైమీర్.

టీక:– కొమ్బుపోల్= ప్రబ్బలి తీగవంటి (నమ్రతగల); శీతైపొరుట్టు= సీతాదేవికొరకు; ఇలఙ్గైనమర్= లంకాపురియందు; అమ్బు+ఎరి= బాణాగ్నిని;

ఉయ్త్తవర్= ప్రవేశింపజేసినవారియొక్క; తాళ్+ఇణై మేల్= శ్రీచరణద్వయిపై; అణి= అర్పింపబడిన; వమ్బు+అవిళ్z= పరిమళము వీచుచున్న; తణ్= చల్లని; అమ్= అందమగు; తుళాzయ్ మలర్క్కు= తులసీ పుష్పమునకై; ఇవళ్= ఈమె; నమ్బుమ్= నమ్మును; (ఆశించును); నఙ్గైమీర్= ఓ యింతులారా; ఇతఱ్కు= దీనికి; నాన్= నేను; ఎన్= ఏమి; శెయ్కేన్ = చేసెదను?

వివ:– ఓ యమ్మలారా! సీతాదేవికై లంకాపురిని తన బాణాగ్నిచే దహించిన స్వామివారి దుర్లభ శ్రీపాద సమర్పిత తులసీమాలకై తహతహ పడుచున్న యీమెకై నేనేమి చేయగలను :

9. నఙ్గైమీర్ నీరుమోర్ పెణ్పెత్తు నల్ కినీర్,
ఎఙ్గనే శొల్లుకేన్ యాన్పెత్త వేళైzయై
శఙ్గెన్నుమ్ శక్కర మెన్ను న్దుళా(జా)యెన్నుమ్,
ఇఙ్గనే శొల్లు మిరాప్పకలెన్ శెయ్కేన్.

టీక:– నఙ్గైమీర్= ఓ స్త్రీలారా!; నీరుమ్= మీరును; ఓర్= ఒక; పెణ్= పిల్లను; పెత్తు= కని; నల్కినీర్= పెంచినారుగదా!; యాన్= నేను; పెత్త= కన్నట్టి; ఏళైzయై= చపలయగు నీ బాలికను గూర్చి; ఎఙ్గన్= ఏమని; శొల్లుకేన్= పల్కెదను; శఙ్గు+ఎన్నుమ్= శ్రీపాంచజన్యమని (యామె పల్కును); శక్కరమ్+ఎన్నుమ్= సుదర్శన చక్రమని (పల్కును); తుళా(జా)య్+ఎన్నుమ్= తులసి యని (పల్కును); ఇరా+పవల్= రాత్రింబగళ్ళు; ఇఙ్గన్= ఇట్లే, శొల్లుమ్= పల్కును; ఎన్= ఏమి; శెయ్కేన్= చేసెదను?

వివ:–ఓ మగువలారా! మీరు కూడ బిడ్డలను కనిపెంచినారు గదా!, నా పిల్ల మాత్రము వేరు సుడీ! ఈమె యతి దుర్లభుడగు సర్వేశ్వరుని శంఖచక్రాదుల నాశించి యహర్నిశము వాని దివ్యనామములనే పేర్కొనుచుండును సుడీ! ఇందులకు నేనేమి సేతును?

విశే:– ఇట ద్రౌపది యాపన్నురాలై శంఖ చక్ర గదాపాణి! ద్వారకా నిలయా, అచ్యుతా, గోవిందా, పుండరీకాక్షా! శరణాగతనగు నన్ను రక్షింపుము అని యాక్రోశించిన యీ శ్లోకార్థ ముదాహార్యము:–

శ్లో॥ శంఖ చక్ర గదాపాణే, ద్వారకానిలయాచ్యుత;
గోవింద పుండరీకాక్ష, రక్షమాం శరణాగతామ్!

పా11. ఎన్శెయ్కే నెన్నుడై ప్పేతైయెన్ కోమళమ్
ఎన్ శొల్లు మెన్ వశము మల్లళ్ నఙ్గైమీర్,
మిన్ శెయ్ పూణ్మార్ పినన్కణ్ణన్కళzల్ తుళాzయ్
పొన్శెయ్పూణ్ మెన్ములై క్కెన్ఱుమెలియుమే.

టీక:– నఙ్గైమీర్= ఓ మహిళలారా! ఎన్నుడై= నా; పేతై= జ్ఞానహీనయై; ఎన్ కోమళమ్= మృదుస్వభావమగు ఈ బిడ్డ; ఎన్ శొల్లుమ్= ఎంతచెప్పినను; ఎన్వశముమ్= నా ఆధీనముగా కూడ; అల్లళ్= ఉన్నదిగాదు; ఎన్ శెయ్కేన్= ఏమిచేసెదను? మిన్శెయ్= ప్రకాశించుచున్న; పూణ్= నగలుగల; మార్పినన్= వక్షస్థలముగల; కణ్ణన్= శ్రీకృష్ణుని; కళzల్ తుళాzయ్= శ్రీపాదతులసిని; పొన్= బంగారముచే; శెయ్= చేయబడిన; పూణ్= అభరణములు; మెల్= మృదువైన; ములైక్కు= స్తనములకు (అలంకరించు కొనవలెను); ఎన్ఱు= అని ఆశించి; మెలియుమ్= వాడిపోవును.

వివ:– ఓ స్త్రీలారా! నేనెంత చెప్పినను ఈ నా కొమరిత నా మాట వినక ఉజ్జ్వలభూషణ రాజివే నలంకృత మగు శ్రియఃపతియొక్క శ్రీపాదములందలి దివ్యతులసినే తన స్తనముల కలంకారముగా చేసికొన దలచుచున్నది. దీనికి నేనెట్లు సాయపడగలనో తెలియకున్నది.

11. మెలియునోయ్ తీర్క్కుమ్ నఙ్గకణ్ణన్ కళzల్కళ్ మేల్,
మలి పుకళ్వzణ్కురుకూర్ చ్చడకోపన్ శొల్,

బలి పుకళాzయిర త్తిప్పత్తుమ్ వల్లవర్,
మలి పుక ళ్వాzనవ ర్కావర్ నల్కోవైయే.

టీక:–మెలియుమ్= వాడిపోవ హేతు వగు; నోయ్–(విరహ) బాధను తీర్క్కుమ్= తీర్చెడి; కణ్ణన్= శ్రీకృష్ణుని; కళzల్ కళ్ మేల్= శ్రీపాదవిషయముగా; మలి= వృద్ధిచెందు చున్న; పుకళ్z= కీర్తిగల; వణ్= అంద మగు; కురుకూర్= తిరునగరికి ప్రభు వగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= సాయించిన; శీర్కళ్= కల్యాణగుణములను; ఒలి= స్పష్టీకరించుచున్న; ఆయిరత్తు= వేయిలో; ఇప్పత్తు= ఈ పదిని; వల్లవర్= అభ్యాసముచేయ సమర్థులు; మలి= పెరుగుచున్న; పుకళ్z= కీర్తిగల; వాన్వర్క్కు= నిత్యసూరుల; నల్= మంచి; కోవై= సంబంధముగలవారు; ఆవర్ = కాగలరు.

వివ:– తనపైగల విరహదుఃఖమును పోగొట్టు స్వభావముగలవాడు శ్రీకృష్ణుడు, అట్టిస్వామి శ్రీచరణవిషయముగా భగవదనుభవలబ్ధ దివ్యకీర్తియగు నమ్మాళ్వారులు సాయించిన తత్కల్యాణ గుణగణ ప్రతిపాదక మగు నీ దశగాథలను మననము చేసి కొనుచుండువారు నిత్యసూరుల కోవను చేరుకొందురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

కోవైవాయాళ్

అవ:– ఆళ్వారులయార్తి తీరునట్లు సర్వేశ్వరుడు వారితో సంశ్లేషించినాడు. అపుడు స్వామివారి ప్రణయిత్వ గుణము నిందనుభవించుచున్నాడు ఆభక్తశిరోమణి.

పా1. కోవైవాయాళ్ పొరుట్టేత్తి నెరుత్తమిఱుత్తాయ్, మతి శిలజ్జై
క్కోవైవీయ చ్చివైకునిత్తాయ్ కులనల్యానై మరుప్పొశిత్తాయ్,
పూవై వీయా నీర్తూవి ప్పోతాల్ వణజ్గేనేలుమ్, నిన్
పూవై వీయా మేనిక్కు ప్పూశుఞ్జా న్దెన్నెఞ్జమే.

టీక:– కోవై= డొండపండునుబోలిన; వాయాళ్పొరుట్టు= అధరముగల నప్పిన్నపిరాట్టి (ఉపకారిణి) కొరకై; ఏత్తిన్= వృషభములయొక్క; ఎరుత్తిమ్= మూపురములను; ఇఱుత్తాయ్= విరచినవాడవును; మతిళ్= కోటగల; ఇలజ్జై= లంకకు; కోవై= స్వామియగు రావణుడు; వీయ= నశించునట్లు; శిలై= బాణమును; కునిత్తాయ్= ఎక్కు పెట్టినవాడవును; కులమ్= మేలుజాతియగు; నల్= గొప్ప; యానై= కువలయాపీడ గజముయొక్క; మరుప్పు= దంతమును; ఒశిత్తాయ్= విరచిన వాడవును అగు శ్రియఃపతీ; పూవై= పూష్పమును; వీయా= విడువని; నీర్= జలమును; తూవి= సమర్పించి; పోతు= సకాలమున; వణజ్గేనేలుమ్= నమస్కరించకపోయినను; పూవైవీ= రెల్లుపువ్వుతో; ఆమ్= సమానమగు; నీ= నీ; మేనిక్కు= దివ్యదేహమునకు; ఎన్+నెఞ్జమ్= నామనస్సు; పూశుమ్= పూయదగిన; శాన్దు= చందనము (అయినది సుమా).

వివ:– ఓ శ్రియఃపతీ! నీవు నప్పిన్నపిరాట్టి కొరకై సప్తవృషభములను పరిమార్చినావు. కువలయాపీడమును సంహరించినావు, రావణాసురుని మట్టు

పెట్టినావు. ఇట్టి నిన్ను నేనింతవరకు పుష్పాదులతో పూజింపలేక పోయినను నా హృదయమునే నీవు నీ దివ్య దేహమునకు చందన లేపముగా స్వీకరించి ఆనందించినావుగదా! అహో! నీ వెట్టి కరుణామూర్తివి!

పా2. పూశుమ్ శాన్దె న్నె ఞ్జమే పునై యఙ్గణ్ణి యెనతుడై య,
వాశకమ్శెయ్ మాలైయే వాన్ పట్టాడై యుమంిదే
తేశ మానవణికలను మెన్కై కూప్పు చ్చెయ్కైయే,
ఈశన్ ఞాల ముణ్డు మిళ్zన్ద వెన్దై యేక మూర్తిక్కే.

టీక:– ఈశన్= స్వామియును; ఞాలమ్= భూమిని; ఉణ్డు= ఆరగించి; ఉమిళ్zన్ద= ఉమిసిన (బైలు పరచిన); ఎన్దై= నాకుపకారకుడును; ఏకమూర్తిక్కు= అద్వితీయ దివ్యమంగళవిగ్రహుడును అగు శ్రియఃపతికి; ఎన్+నెఞ్జమే= నా మనసే; పూశుమ్= పూయదగిన; శాన్దు= చందనముగాను; ఎనతుడైయ= నాయొక్క వాశకమ్= వాక్కుచే; శెయ్= చేయబడిన; మాలైయే= శబ్దమాలికయే; పునైయుమ్= కట్టబడిన; కణ్ణి= మాలగాను; అంితే= ఆ శ్రీసూక్తియే; వాన్= ఉజ్జ్వలమగు; పట్టు+ఆడైయుమ్= పట్టువస్త్రము (పీతాంబరము) గాను; ఎన్= నా; కై= చేతులను; కూప్పి= మోడ్చి; శెయ్కైయే= (అంజలి), చేయుటయే; తేశమ్+అన= తేజస్సుగల; అణి= అలంకరింపదగిన; కలనుమ్= ఆభరణము (గాను ఉన్నవి.)

వివ:– సర్వలోక సృష్టి సంహార కారకుడగు సర్వేశ్వరుడు నా మనస్సును చందనముగాను, నా వాచామాలికను వనమాలగాను, నా యంజలిబంధమును భూషణవిశేషముగాను భావించుచున్నాడు. ఇక నాకేమి కొరత!

పా3. ఏకమూర్తి యిరుమూర్తి మూన్ఱుమూర్తి పలమూర్తి
యాకి, ఐన్దు పూతమా యిరణ్డు శుడరా యరువాకి,
నాక మేఱి నడుక్కడలుళ్ తుయిన్ఱనారాయణనే, ఉన్
ఆకముత్తు మకత్తడక్కి యావియల్లల్మాయ్ త్తతే.

టీక:– ఏకమూర్తి= కారణ భూతమగు నొక శరీరము గలవాడవును; ఇరుమూర్తి= మూలప్రకృతి; మహత్తత్వము ఈ రెంటిని శరీరముగా గలవాడవును; మూన్టుమూర్తి = సాత్విక రాజస తామసములను త్రివిధాహంకారములను శరీరముగా గలవాడవును; పలమూర్తి= అనేకములగు (ఏకాదశ) ఇంద్రియములను శరీరముగా గలవాడవును; ఐన్దు పూతమ్+ఆయ్= పృథివ్యాది పంచభూతములను శరీరముగా గలవాడవును; ఇరుశుడర్+ఆయ్= సూర్యచంద్రులను రెండు తేజస్సులను శరీరముగా గలవాడవును; (అయి) అరువు+ఆకి= ఈ వస్తువులకు (అరూపము) అంతర్యామిగానుండి; నాకమ్= (శేష) నాగముపై; ఏఱి= ఎక్కినడు+కడల్+ఉళ్= కడలినడుమ; తుయిన్ఱ= నిద్రించునట్టి; నారాయణనే= ఓ శ్రీమన్నారాయణా! ఉన్= నీ; ఆకమ్= దివ్య శరీరమున కవసరమగు; ముత్తుమ్= సమస్త భోగ్యవస్తువులను; అకత్తు= నా శరీరమున; అడక్కి= అణచి (ఉండగా); ఆవి= నా ప్రాణము; అల్లల్= దుఃఖమును; మాయత్తతు= వీడినది.

వివ:– ప్రకృతికి మహత్తునకు, త్రివిధాహంకారములకు, ఏకాదశేంద్రియ ములకు, భూతపంచకాదులకు నిర్వాహకుడవైన క్షీరసాగర తరంగ శీకరా సారతారకిత చారుమూర్తీ, శ్రియఃపతీ, నా మనోవాక్కాయములను భోగ్యముగా చేసికొని నన్ను కృతార్థుని చేయుమా!

పా4. మాయ్త్తలెణ్ణి వాయ్ములై తన్ద మాయప్పేయుయిర్
మాయ్త్త, ఆయమాయనే వామననే మాతవా;
పూత్తణ్మాలై కొణ్డున్నైప్పోతాల్పణజ్గేనేలుమ్, నిన్
పూత్తణ్మాలై నెడుముడిక్కు ప్పునైయు జ్గణ్ణి యెనతుయిరే.

టీక:– మాయ్త్తల్+ఎణ్ణి= చంపదలచి; వాయ్= నోటికి; ములై= స్తనమును (స్తన్యమును); తన్ద= ఇచ్చిన; మాయమ్= కపటముగల; పేయ్= (పూతన) రక్కసియొక్క; ఉయిర్= ప్రాణములు; మాయ్త్త= మాపిన; ఆయ(ర్)+మాయనే= గొల్లగా నవతరించిన ఆశ్చర్యభూతుడా; వామననే= వామనుడా; మాతవా= మాధవా; (శ్రియః

పతీ) పూమ్+తణ్= చల్లని ఆందమైన; మాలై+కొణ్డు= మాలతో; ఉన్నై= నిన్ను; పోతు= సకాలమున; వణజ్గేనేలుమ్= నమస్కరింపకపోయినను; పూ= పుష్పనిర్మితమగు; తణ్= చల్లని; మాలై = మాలను; నెడు= దీర్ఘమగు; ముడిక్కు= (నీ) కిరీటమునకు; ఎనతు+ఉయిర్= నా ప్రాణము; పునైయుమ్= సమర్పింపదగిన; కణ్ణి= మాల(గానుండును).

వివ:– విషమయ స్తన్యముతో తన్ను చంపవచ్చిన పూతనను మట్టు పెట్టిన ఓ మాధవా! ఇంతవరకు తగిన రీతిని నేను కైంకర్యము చేయలేక పోయినను నీవు మాత్రము నా యందు మిక్కిలి ప్రీతితో నా ప్రాణమునే నీ కిరీటమునకు మాలగా ధరించి ఆనందించితివి గదా!

విశే:–ఇట నీ పెరియ తిరుమొళి పాశురము ప్రసక్తాను సుప్రసక్తము:–

పా॥ తాయాయ్వన్ద వేయుయిరుమ్ తయిరుమ్ విళుzతు ముడనుణ్డ
వాయాన్ తూయ వరియురువి ర్కుఱళాయ్చ్చెన్ను మావలియై
యేయా నిరప్ప మూవడి మణ్ణిన్ఱే తావెన్ఱుల కేళుzమ్
తాయాన్ వాయా మలర్ వణ్ణన్ శాళక్కిరామ మడైనెఞ్జే.

పూతనా సంహారియును, వామనరూపముతో మహాబలి వద్దకేగి మూడడుగుల భూమిని తీసికొని అందుకు గాను సప్తలోకములను కొలచి గ్రహించినవాడును, అతసీ కుసుమాభ వర్ణుడును నగు స్వామి వేంచేసియున్న సాలగ్రామమను దివ్యదేశమును ఓ నా మనసా ! పోయి యాశ్రయింపుమా !

పా5. కణ్ణియెనతుయిర్ కాతల్ కనకచ్చోతి ముడిముతలా
ఎణ్ణిల్ పలకలన్గళు మేలు మాడై యుమంఠితే;
నణ్ణి మూపులకుమ్ నవిత్తు జ్నీర్తి యుమంఠితే
కణ్ణ నెమ్బిరా నెమ్మాన్ కాలశక్కరత్తానుక్కే.

టీక:– కణ్ణన్= కృష్ణుడును; ఎమ్బిరాన్= ఉపకారకుడును; ఎమ్మాన్= మా స్వామియును; కాలమ్= కాలమును; (సృజించు) శక్కరత్తానుక్కు= శ్రీ సుదర్శన చక్రమును ధరించినవానికి; ఎనతు+ఉయిర్= నా యాత్మ; కణ్ణి= మాలగాను; కాతల్= ప్రేమ; కనకమ్= సువర్ణమయమై; శోతి= జ్యోతిర్మయమగు; ముడి= కిరీటము; ముతలా= మొదలగు; ఎణ్+ఇల్= సంఖ్యలేని; పల్= వివిధము లగు; కలన్ కళుమ్= ఆభరణములుగాను; అఃతే= ఆ ప్రీతియే; మూ+ఉలకుమ్= మూడులోకములను; నణ్ణి= పొంది; నవిత్తుమ్= స్తుతించుచున్న; కీర్తియుమ్= కీర్తిగానున్నవి.

వివ:– చక్రధారియగు శ్రీకృష్ణుడు నా యాత్మను మాలగాను, నా ప్రేమను తనకు భూషణాంబరాదులుగాను, ధరించి నన్నంగీకరించి కనికరించినాడు.

6. కాలశక్కరత్తొడువెణ్శఙ్గమ్ కై యేన్దినాయ్,
ఞాలముత్తు ముణ్డుమిళ్zన్ద నారాయణనే యెన్నెన్ఱు,
ఓలమిట్టు నానళైzత్తాలొన్ఱుమ్ వారా యాకిలుమ్,
కోలమామెన్ శెన్నిక్కున్ కమలమన్న కురైకళzలే.

టీక:– కాలమ్= (శత్రువులకు) కాలము (మృత్యువు) గా నున్న; శక్కరమ్ +కై +ఒడు= సుదర్శనముతోగూడ; వణ్= స్వచ్ఛమగు; శఙ్గమ్= శ్రీపాంచజన్యమును; కై+ఏన్దినాయ్= హస్తమున దాల్చినవాడవును; ఞాలమ్= భూమిని; ముత్తమ్= పూర్ణముగా; ఉణ్డు= మింగి; ఉమిళ్zన్ద= బైటికి తెచ్చిన; నారాయణనే= శ్రీమన్నారాయణా; ఎన్ఱు+ఎన్ఱు= అని పలికి; ఓలమ్+ఇట్టు= ధ్వనిచేసి (బిగ్గరగా); నాన్= నేను; అళైzత్తాల్= పిలిచినచో; ఒన్ఱుమ్= ఒక తీరున; వారాయ్+అకిలుమ్= రాకపోయినను; ఉన్= నీ; కురై= ఆభరణధ్వనిగల; కమలమ్+అన్న= పద్మమువంటి; కళzల్= శ్రీపాదము; ఎన్ శెన్నిక్కు= నా శిరస్సునకు; కోలమ్+ఆమ్= అలంకారము. (అయియుండును)

వివ:– శంఖచక్రాది దివ్యాయుధధారీ, సృష్టిసంహారకారీ అని పలుమారు పిలిచినను నీవు రావైతివి. ఇప్పటికి నీ శ్రీచరణములు నా శిరస్సుననుంచి నన్ను ధన్యుని గావించితివా నా తండ్రీ:

విశే:–ఇట నీ శ్లోకరత్నముదాహరణీయము:–

కదా పునశ్శంఖరథాంగ కల్పక
ధ్వజారవిందాంకుశ వజ్రలాంఛనమ్;
త్రివిక్రమ! త్వచ్చరణాంబుజద్వయం
మదీయమూర్ధాన మలంకరిష్యతి!

శంఖచక్రాదిలాంఛితమగు నీ శ్రీచరణద్వయము నా శిరస్సున నోత్రివిక్ర ముడా! ఎప్పుడలంకరించునోగదా!

7. కురైకళzల్ కళ్నీట్టి మణ్కొణ్డకోలవామనా,
కురైకళzల్ కై కూప్పువార్కళ్ కూడ నిన్ఱ మాయనే,
విరైకొళ్ పూవుమ్ నీరుమ్ కొణ్డేత్త మాట్టేనేలుమ్, ఉన్
ఉరైకొళ్ శోతి త్తిరువురువ మెన్న తావి మేలతే.

టీక:– కురై= ధ్వనించుచున్న; కళzల్= శ్రీపాదములను; నీట్టి= చాపి; మణ్= భూమిని; కొణ్డ= కొలిచిన; కోలమ్= సుందరుడవైన; వామనా= ఓ వామనమూర్తీ; కురైకళzల్= (భూషణ) ధ్వనులతో నొప్పారు నీ శ్రీపాదముల నుద్దేశించి; కైకూప్పువార్ కళ్= నమస్కరించువారు; కూడ= (నిన్ను) కూడు (కలయు) నట్లు; నిన్ఱ= ఉన్న; మాయనే= ఆశ్చర్యావహుడా! విరైకొళ్= పరిమళము గల; పూవుమ్= పూవులును; నీరుమ్= జలమును; కొణ్డు= కొనివచ్చి; ఏత్తమాట్టేన్+ఏలుమ్= స్తుతింపజాలని వాడనైనను; ఉరైకొళ్= శబ్దము గ్రహించుచున్న (వాచామగోచరమగు); శోతి= తేజస్సు గల; తిరు +ఉరువమ్= నీ దివ్యస్వరూపము; ఎన్నతావిమేలతే= నా యాత్మ= మీదనున్నది.

వివ:– వామనుడవై లోకములను కొలిచినపుడు నీ శ్రీపాదముల నాశ్రయించినవారిని నీతో చేర్చికొన్నావుగదా, శ్రియఃపతీ ! అట్టి నిన్ను పుష్పాదులతో నర్చింప బూనుకొన్నను నీ సుందరదివ్యవిగ్రహమే నా యాత్మయందు ప్రతిబింబించు చున్నది.

పా8. ఎన్నతావిమేలైయాయేర్కొ లేళుzలకముమ్
తున్ని ముత్తుమాకి నిన్టశోతి ఞానమూర్తియామ్
ఉన్న తెన్న తావియుమెన్నతున్న తావియుమ్
ఇన్నవణ్ణమే నిన్టా యెన్టురైక్కవల్లేనే.

టీక:– ఎన్నతు= నా; ఆవి= ఆత్మయొక్క; మేలైయామ్= మీదనుండు వాడవును; ఏర్కొళ్= ఔజ్జ్వల్యము గల; ఏళ్z+ఉలకముమ్= సప్తలోకములను; తున్ని= వ్యాపించి; ముత్తుమ్+అకి= సర్వాంతర్యామివై; నిన్న= ఉన్నవాడవును; శోతి= స్వయంప్రకాశమగు; ఞానమ్= జ్ఞానమును; మూర్తియామ్= స్వరూపము గల శ్రియః పతీ; ఎన్నతావి= నా ప్రాణము; ఉన్నతుమ్= నీ యధీనముగాను; ఉన్నతావి= నీప్రాణము; ఎన్నతుమ్= నా యధీన ముగాను; ఇన్నవణ్ణమే= ఈ విధముగా; నిన్నాయ్= ఉన్నావు; ఎన్టు= అని; ఉరైక్కవల్లేనే = చెప్పశక్తుడనా? (కాను).

వివ:–సర్వలోకవ్యాపివై స్వయంప్రకాశుడవగు మాధవా! నన్ను వదలి నీవును, నిన్ను వదలి నేనును జీవింపలే మనుట నిశ్చయము. ఇట్టి నీ యౌదార్య స్వభావము వివరింప నా కెంత మాత్రము శక్తి చాలదు.

పా9. ఉరైక్కవల్లే నల్లే నున్ను లప్పిల్ కీర్తివెళ్ళత్తిన్,
కరైక్కణెన్ను శెల్వన్నాన్ కాతన్మైయ లేటినేన్,
పురై ప్పిలాత పరమ్పరనే పొయ్యిలాత పరఇళ్ళుదరే,
ఇరైత్తు నల్ల మేన్పక్కళేత్తయాను మేత్తినేన్.

టీక:–ఉరైక్కువల్లేన్= నీ గుణములు చెప్పగలవాడను; అల్లేన్= కాను; ఉన్= నీ; ఉలప్పు+ఇల్= అంతములేని; కీర్తివెళ్ళత్తిన్= కీర్తియను సముద్రముయొక్క; కరైక్కణ్= గట్టును; నాన్= నేను; ఎన్టుమ్= ఎపుడు; శెల్వన్= చేరెదను? కాతల్= ఆశ యను; మైయల్+ఏటినేన్= భ్రమను పొందితిని; పురైప్పుట= దోషము; ఇలాత= లేని; పరమ్+పరనే = పరాత్పరుడా; పొయ్+ఇలాత= అసత్యములేని; పరమ్+శుడరే= పరంజ్యోతిస్స్వరూపుడా! నల్ల= విలక్షణులైన; మేల్మక్కళ్= నిత్యసూరులు; ఇరైత్తు= ధ్వనించి; ఏత్త= స్తుతించునట్లు; యానున్= నేనును; ఏత్తినేన్= స్తుతించితిని.

వివ:– ఓ స్వామీ! నీ గుణములు కొన్నియైన వర్ణింపజాలను. ఇట్టి స్థితిలో నీ గుణములను సంపూర్ణముగా నసలే చెప్పలేనుగదా! అయినను నీ యందలి ప్రీతిచే నేను భ్రమించిపోయి నిత్యసూరులు స్తుతించునట్లు నిన్ను స్తుతించుచున్నాను.

పా.10. యానుమేత్తి యేళుzలకు మ్ముత్తు మేత్తి, ప్పిన్నైయుమ్
తానుమేత్తిలుమ్ తన్నె యేత్తవేత్త వెజ్గెయ్తుమ్;
తేను మ్బాలుమ్ కన్నలు మముతు మాకిత్తిత్తిప్ప,
యాను మెమ్బిరానై యే యే త్తినేన్ యానుయ్వానే.

టీక:– యానున్= నేనును; ఏత్తి= స్తుతించి; ఏళుz+ఉలకుమ్+ముత్తుమ్= ఏడులోకములన్నియును; ఏత్తి= స్తుతించి; పిన్నైయుమ్= మరియును; తానుమ్= సర్వజ్ఞుడగు తానును; ఏత్తియుమ్= స్తుతించియును; తన్నె= తనను; ఏత్త+ఏత్త= స్తుతింపగా స్తుతింపగా; ఎజ్గు= ఎప్పుడు; ఎయ్త్తుమ్= ముగియును? తేనుమ్= తేనెవలెను; పాలుమ్= పాలవలెను; కన్నలుమ్= శర్కరవలెను; అముతమ్+అకి= అమృతమువలెను భోగ్యభూతుడై; తిత్తిప్ప= మధురమై యుండగా; యానుమ్= నేనును; ఉయ్వాన్= ఉజ్జీవించుటకై; ఎమ్పిరానైయే= మా స్వామినే; యాన్= నేను; ఏత్తినెన్= స్తుతించితిని.

వివ:– ఓ శ్రియఃపతీ! నేనును సర్వలోకములను కడకు సర్వజ్ఞుడవగు నీవును చేరి నీ గుణములు స్తుతింపబూనుకొన్నను ఆ స్తోత్రమున కంత ముండదు. అయినను నీ నిరతిశయ భోగ్యతను చూచి యుండలేక నా యుజ్జీవనార్థమే నిన్ను నేను స్తుతించుచున్నాను.

పా11. ఉయ్ వుపాయ మ్మత్తిన్మైతేఱిక్కణ్ణనొణ్కళzల్ కళ్మేల్
శెయ్యతామరైప్పళzన తైన్నన్గురుకూర్ చ్చడకోపన్
పొయ్యిల్ పాడ లాయిరత్తు ళివైయుమ్ పత్తుమ్ వల్లార్కళ్
వైయ మ్మన్నివీత్తురున్దు విణ్ణుమాళ్వర్ మణ్ణుడే.

టీక:– ఉయ్+ఉపాయమ్= ఉజ్జీవనోపాయము; మత్తు= వేరొకటి; ఇన్మై= లేని దానిని; కణ్ణన్= శ్రీకృష్ణుని; ఒణ్= అందమగు; కళzల్కళ్మేల్= శ్రీ పాదపద్మముల విషయమై; శెయ్య= సుందరమగు; తామరై= పద్మములుగల; వళzనమ్= జలప్రదేశ పరివృత్తములగు; తెన్= దక్షిణదేశమందలి; నల్= శ్రేష్ఠమయిన; కురుకూర్= కురుకాధినాథు డగు; శడకోపన్= నమ్మాళ్వారులు ప్రసాదించిన; పొయ్+ఇల్= అసత్యము కానివియు; పాడల్= పాటల రూపముగలవియు నగు; అయిరత్తుళ్= వెయ్యిలో; ఇవైయుమ్పత్తుమ్= ఈ పదిపాశురములును; వల్లార్కళ్= అభ్యసించువారు; వైయమ్= భూమివై; మన్ని= అమరియుండి; వీత్తు+ఇరున్దు= (తమమహిమ) ప్రకాశించునట్లుండి; మణ్ణుడే= భూలోకముతో గూడ; విణ్ణుమ్= పరమపదమును; ఆళ్వర్ = పరిపాలింతురు.

వివ:– శ్రీ కృష్ణుని శ్రీ పాదములు తప్ప మరియొక యుపాయము లేదని నిశ్చయించి పల్కిన నమ్మాళ్వార్లు యథార్థ విషయముల ననుగ్రహించిన యీ పదిపాశురముల ననుసంధించువారు ఉభయవిభూతులను (పరమపదమును, ఇతర లోకములను) పరిపాలింతురు.

విశే:– పొయ్యిల్ అసత్యము లేని అనుచోట ఈ రామాయణ శ్లోకములు దాహరణీయములు:–

శ్లో ॥ న తే వాగనృతా కాచి త్కావ్యేతత్ర భవిష్యతి,
కురు రామకథాం పుణ్యాం శ్లోకబద్ధాం మనోరమామ్॥

శ్లో ॥ యావత్ స్థాస్యంతి గిరయస్సరితశ్చ మహీతలే
తావద్రామాయణకథా లోకేషు ప్రచరిష్యతి॥

వాల్మీకితో చతుర్ముఖు డిట్లు పలికెను–"నీవు నిర్మింపబోవు రామాయణ కావ్యమున అనృతవాక్కుండదు. రామకథ పుణ్యము. దానిని శ్లోకబద్ధముగా మనోహరముగా రచింపుము. ఈ గిరులు, సరిత్తులు మహీతలమున నున్నంతకాలము రామాయణకథ లోకమున ప్రచారములో నుండగలదు."

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవ దశకము

మణ్ణైయిరున్దు

అవ:– విరహభారము సైపలేని ఆళ్వారునాయకిని చూచి తల్లి యిట్లు పల్కుచున్నది:–

***పా1. మణ్ణై యిరున్దు తుళాzవి వామన న్మణ్ణితు వెన్నుమ్,**
విణ్ణైత్తొళుzతవ న్మేవు వైకున్దమెన్ఱు కైకాట్టుమ్,
కణ్ణైయుణ్ణీర్ మల్క నిన్ఱు కడల్వణ్ణ నెన్నుమన్నే, ఎన్,
పెణ్ణైప్పెరుమైయిల్ శెయ్తా ర్కెన్శెయ్కేన్ పెయ్ వళైయీరే

టీక:– మణ్ణై= భూమి పై; ఇరున్దు= ఉండి; తుళాzవి= వెదకి (స్పృశించి); ఇతు= ఇది; వామనన్= వామనుని; మణ్= భూమి; ఎన్నుమ్= అని పల్కును; విణ్ణై= ఆకసమును; తొళుzతు= నమస్కరించి; అవన్= ఆ శ్రియఃపతి; మేవు= నిత్యవాసము చేయు; వైకున్దమ్= పరమపదము (సుమా ఇది అని); కైకాట్టుమ్= చేతితో చూపును; కణ్ణైయుళ్= కన్నులలో; నీర్ మల్క= నీరు కారునట్లు; నిన్ఱు= ఉండి; కడల్ వణ్ణన్= సముద్రమువంటి మేను గలవాడు; ఎన్నుమ్= అని పల్కును; పెయ్= అలంకరించుకొన్న; వళైయీరే= ఆభరణములుగల ఓ యింతులారా! ఎన్పెణ్ణై= నా పిల్లను; పెరుమైయిల్= పెద్దపిచ్చిదానినిగా; శెయ్తార్క్కు= చేసిన శ్రియఃపతిని; ఎన్శెయ్కేన్= ఏమి చేయుదును?

వివ:– ఓ మగువలారా! నా బిడ్డ భూమిని తాకి, ఇది వామనుడు కొలిచినది కదా యని పలుకును. ఆకసమున జూచి యంజలిచేసి, అది పరమపదము అని ఉచ్చరింపజాలక దానిని తన చేతో చూపును. వాని దివ్యదేహము స్మరించి అశ్రువులు కారగా "సముద్రమువంటి కాంతిగల

స్వామీ"యని పిలుచును. ఇట్లు నా పిల్లను భ్రమింప జేసిన వానిని నేనేమి చేయుదును?

పా 2. పెయ్వళై క్కైకళై క్కూప్పి ప్పిరాన్ కిడక్కుమ్ కడ లెన్నుమ్,
శెయ్యతోర్ నాయిత్తైక్కాట్టి చ్చిరీతన్మూర్తి యీ తెన్నుమ్,
నైయ్యు బ్కణ్ణీ ర్మల్కనిన్ఱు నారణనెన్ను మన్నే, యెన్
తెయ్వవురువిల్ శిఱుమాన్ శెయ్కిన్ఱ తొన్ఱతియేనే.

టీక:– పెయ్= అలంకృతమగు; వళై= కంకణములు గల; కైకళై= చేతులను; కూప్పి= మొగిడ్చి; పిరాన్= ఉపకారకుడు; కిడక్కుమ్= శయనించిన; కడల్ఎన్నుమ్= సముద్ర మనిపల్కును; శెయ్యతు= ఎఱ్ఱని; ఓర్= అద్వితీయు డగు; నాయిత్తై= సూర్యుని; కాట్టి= చూపి; ఈతు= ఇది; శిరీతరన్= శ్రీ ధరుని; మూర్తి= విగ్రహము; ఎన్నుమ్= అనును; నై యుమ్= ద్రవీభూతయగును; కణ్నీర్= కన్నీరు; మల్క= కారునట్లు; నిన్ఱు= ఉండి; నారణన్= నారాయణుడు; ఎన్నుమ్= అని పల్కును; అన్నే= అమ్మా; ఎన్= నా; తెయ్వమ్+ఉరుమిల్= దేవతవలె సుందర విగ్రహము గలదియు; శిఱుమాన్= చిన్న లేడి నేత్రములు గల దియునగు నీమె; శెయ్కిన్ఱతు= చేయు వ్యాపారము; ఒన్ఱు= ఒకటియు; అఱియేన్ = ఎరుగును.

వివ:– నా యీ బిడ్డ ఇచ్చట స్వామి పవ్వళించియున్నాడు గదా యని సముద్రమును జూచి నమస్కరించును. సూర్యుని జూచి యితడు నారాయణమూర్తియే యనును, శ్రియఃపతి మనకు సర్వవిధ బంధువుగదా యని వికల మనస్కయై దుఃఖించును. ఇట్లీ సుందరాంగి పడు విరహవ్యథను నేను వర్ణింపజాలకున్నాను.

విశే:– ఇప్పట్టున మీరాదేవి విరహవ్యథ కూడ ఆస్వాద యోగ్యము–

గీ। దరసబిను దూఖణ లాగే నైన్
జబసే తుమ బిఛుడే ప్రభు మోరే కబహుంనపాయోచైన్

సబద సుణత మేరీ ఛతియాఁ కాంపై మీతేలాగె బైన్
బిరహకథా కాసూఁ కహుఁ సజనీ బహ గ ఈకరమత్ ఐన్
కల్న పరత పల హరి మగ జోవత భ ఈ ఛమాసీ రైన్
మీరాకే ప్రభు కబర మిలోగే దుఃఖమేటణ సుఖ దైన్

ఓ కృష్ణా! నీ దర్శనమునకై వేచివేచి నాకండ్లు కాయలు కాయుచున్నవి, నీవు నన్ను వదలినప్పటినుండి నాకు విశ్రాంతియే కరువైనది. ఏ శబ్దము విన్నను ఆది నీదేయని ఉత్కంఠతో గుండె గుబగుబలాడుచున్నది. ఏ పలుకు విన్నను నీదే యన్నట్లు మధురముగా నున్నది.

సఖీ! నా విరహవ్యథ నెవరితో చెప్పుకొందును! రాత్రి ప్రక్కపై అటునిటు పొరలుటతోనే గడచిపోయినది. హరిదారి కెదురుచూచి మనసు కేమియు తోచకుండ పోయినది. ఓ మీరాప్రభూ! నా కనంతసుఖము గల్గించుటకు నీ దుఃఖమును రూపుమాపుటకు నన్నెప్పుడు కలిసికొందువయ్యా!

పా3. అటియుమ్ శెన్తీయైత్తళుzవి యచ్చుత నెన్నుమ్ మెయ్‌వేవాళ్,
ఎటియుమ్ తణ్కాత్తై త్తళుzవి యెన్నుడై క్కోవిన్ద నెన్నుమ్,
వెటికొళ్ తుళాzయ్‌మలర్ నాఱుమ్ వినైయుడై యాట్టియే న్పెత్తై,
శెటివళై మున్గై చ్చిఱుమాన్ శెయ్‌కిన్ఱ తెన్‌కణ్ణు క్కొన్నే.

టీక:– అటియుమ్= (అందరును వేడిది యని) ఎఱుగునట్టి; శెమ్‌తీయై= ఎఱ్ఱని అగ్నిని; తళుzవి= కౌగిలించుకొని; అచ్చుతన్+ఎన్నుమ్= ఇది అచ్యుతుని మూర్తి అనును; మెయ్= (అపుడామె) దేహము; వేవాళ్= కాలదు; ఎటియుమ్= విసరికొట్టుచున్న; తణ్= చల్లని; కాత్తై= గాలిని; తళుzవి= కౌగిలించుకొని; ఎన్నుడై= నా యొక్క; కోవిన్దన్= గోవిందుడు; ఎన్నుమ్= అని పల్కును; వెటికొళ్= పరిమళము గల; తుళాzయ్‌మలర్= తులసీపుష్పము (వెన్ను); నాఱుమ్= (ఈమె శరీరమునకు తగిలి) పరిమళించు; వినై+ఉడై+అట్టి+ఏన్= పాపము గల స్త్రీనైన నేను; పెత్త= కన్నట్టిదియు; శెటి= నిబిడమైన; వళై= కంకణములను; మున్గై= ముంజేతికి (ధరించి నదియు); శిఱుమాన్= చిన్నలేడివంటి చూపుగలదియునగు నీ లేమ; శెయ్‌కిన్ఱతు= చేయు వ్యాపారములు; ఎన్‌కణ్డుక్కు= నాకంటికి; ఒన్దే= ఒకటిగా నున్నవా (కాదు, అసంఖ్యే యములు).

వివ:– అచ్యుతు డని తలచి అగ్నిని కౌగిలించుకొన్నను ఈమె కసుగందదు. అతి వేగముగా వీచు వాయువు నీమె గోవిందుడని కౌగిలించుకొనబోవును. ఈమె శరీరమునుండి సదా తులసీ పరిమళమే వీచుచుండును. ఈమె చేయు నీ విరహచేష్టల కంతులేకున్నది.

విశే:– మారుతి తోకకు నిప్పంటించనపు డాయగ్ని అతనికి గూడ చెఱువు గల్గించు నేమో యని భయపడి సీతాదేవి యిట్లు అగ్నిహోత్రుని ప్రార్థించినది. శ్రీరామునకు నా యందు కొంచెమేని కరుణ మిగిలియున్నచోనా భాగ్య శేషమున్నచో ఓయగ్నిదేవా! మా హనుమకు నీ స్పర్శచే చల్లదనమునే కలిగించుము." అను భావము నిచ్చు నీ శ్లోకార్థమిట మననీయము:–

శ్లో. యది కించిదనుక్రోశ స్తస్య మయ్య స్తి ధీమతః,
యది వా భాగ్య శేషో మే శీతో భవ హనూమతః,

పా 4. ఒన్ఱియతిఙ్గళైక్కాట్టి యొళి మణివణ్ణనే యెన్నుమ్.
నిన్ఱకున్ఱత్తనైనోక్కి నెడుమాలే వావెన్ఱు కూవుమ్,
నన్ఱుపెయ్యుమ్మళైzకాణిల్ నారణన్‌వన్దా నెన్ఱాలుమ్,
ఎన్ఱినమైయల్‌కళ్ శెయ్‌తారెన్నుడై క్కోమళత్తైయే.

టీక:– ఒన్ఱియ= పూర్ణుడగు; తిఙ్గళై= చంద్రుని; కాట్టి= చూపి; ఒళి= ప్రకాశించు చున్న; మణివణ్ణనే= రత్నకాంతిగలవాడా ! ఎన్నుమ్= అని పేర్కొనును; నిన్ఱ= ఎదురుగ నున్న; కున్ఱత్తినై= పర్వతమును; నోక్కి= చూచి; నెడుమాలే= గొప్ప

స్నేహము గలవాడా! వా= రమ్ము; ఎన్ఱు= అని; కూవుమ్= పిలుచును; నన్ఱు= బాగుగా; పెయ్యుమ్= వర్షించు చున్న; మళైz= వర్షమును; కాణిల్= చూచినచో; నారణన్= (సాక్షాత్తుగా) నారాయణుడే; వన్దాన్= వచ్చినాడు; ఎన్ఱు= అని; ఆలుమ్= నృత్యము చేయును; ఎన్ఱు= అని చెప్పిన; ఇన= ఈ విధమేకాక; ఎన్నుడై= నా యొక్క; కోమళత్తై= మృదువైనపిల్లకు; మైయల్కళ్= భ్రమలను; శెయ్తార్= (ఎవరో) కల్గించిరి.

వివ:– నా బాల పూర్ణచంద్రుని చూచి "యిది సుందరవిగ్రహుడగుశ్రియః పతి ముఖప్రతిబింబమే"యని పల్కును. చెట్లతో నిండియున్న కొండను చూచి దానిని శ్రియఃపతిగా తలచి "నీవు సిగ్గుపడుచున్నావేల, ఈ ముసుగు తొలగించి నా యెదుటికి రమ్ము" అని పిలచును. మేఘములను చూచి "ఆహా ! కరుణోదారు డగు శ్రియఃపతి వచ్చెనే" యని నృత్యము చేయును. ఆ శ్రియఃపతియే నా పిల్లకిట్లు పిచ్చి యెత్తించినాడు.

పా5. కోమళవాన్ కన్ఱై ప్పుల్కిక్కోవిన్దన్మేయ్ త్తన నెన్నుమ్,
పోమిళ నాక త్తిన్ పిన్పోయవన్ కిడక్కై యీ తెన్నుమ్,
ఆమళ వొన్ఱు మఱియే నరువినై యాట్టి యేన్పెత్త,
కోమళవల్లియైమాయోన్మాల్ శెయ్తు శెయ్కిన్ఱకూత్తే.

టీక:– కోమళమ్= కోమలమై; వాన్= బలిసిన; కన్ఱై= దూడను; పుల్కి= కౌగిలించుకొని; కోవిన్దన్= గోవిందుడు (దీనిని); మేయ్త్తన= మేపినాడు; ఎన్నుమ్= అనిపల్కును; పోమ్= పోవుచున్న; ఇళమ్= యౌవనము గల; నాకత్తిన్= పాముయొక్క వెనుక; పోయ్= పోయి; అవన్= ఆ శ్రియఃపతికి; ఈతు= ఇది; కిడక్కై= పడక; ఎన్నుమ్= అనును; ఆరు= క్రూరమగు; వినై+అట్టి+ఏన్= పాపము గలదాన నగు నేను; పెత్త= కన్నట్టి; కోమళళ్ వల్లియై= సుందరమగు(పూ) తీగవంటి యీమెను; మాయోన్= ఆశ్చర్యభూతు డగు శ్రియఃపతి; మాల్శెయ్తు= భ్రమింపజేసి; శెయ్కిన్ఱ= చేయుచున్న; కూత్తు= ఆటలు; ఆమ్+అళవు(అళవు+ఆమ్)= ఇంత యగునని; ఒన్ఱుమ్= కొంచెమును; అఱియేన్= ఎరుగను.

వివ:– అందమైన దూడను కౌగిలించుకొని కృష్ణుడు మేపినాడు గాన. ఇది ఇంత చక్కగా బలిసిన దని పల్కును. బుసలు కొట్టుచున్న సర్పమును వెన్నంటి యిది శ్రియఃపతి శయ్యయగు ఆదిశేషుడే యని పల్కును. శ్రీకృష్ణుడు నా బిడ్డనిట్లు భ్రమింపజేసినాడు, ఇది నా పాపామా యేమి! అయ్యో! ఈమె పిచ్చితనము చెప్పనలవి గాకున్నదిగదా! అనును.

పా6. కూత్తర్కుడమెడు త్తాడిఱ్కోవిన్దనామె నా వోడుమ్,
వాయ్త్తకుళzలోశై కేట్కిల్మాయవ నెన్ఱు మైయాక్కుమ్,
ఆయ్చ్చియర్ వెణ్ణెయ్కళ్ కాణి లవనుణ్ణవెణ్ణెయీ తెన్నుమ్,
పేయ్చ్చిముళై శువైత్తార్కెన్ పెణ్కొడి యేఱియపిత్తే.

టీక:– కూత్తర్= నృత్యము చేయువారు; కుడమ్= కుండలు; ఎడుత్తు= ఎత్తి (నెత్తిపై నుంచుకొని); ఆడల్= నృత్యము చేసినచో; కోవిన్దన్+ఆమ్= (అతడు) శ్రీకృష్ణుడు కావచ్చును; ఎనా= అని; (తలచి) ఓడుమ్= పరుగిడును; వాయ్త్త= ఇంపైన; కుళzళ్+ఓశై= వేణునాదము; కేట్కిల్= విన్నచో; మాయవన్= ఆశ్చర్యభూతుడు (కృష్ణుడు) వచ్చినాడు; ఎన్ఱు= అని; మైయాక్కుమ్= మోహించును; ఆయ్చ్చియర్= గొల్లలయొక్క; వెణ్ణెయ్కళ్= వెన్నలను; కాణిల్= చూచినచో; ఈతు= ఇది; అవన్= అతడు; ఉణ్డ= ఆరగించిన; వెణ్ణెయ్= వెన్న; ఎన్నుమ్= అని చెప్పును; పేయ్చ్చి= పూతనయొక్క; ముళై= స్తన్యమును; శువైత్తార్క్కు= ఆరగించిన వాని విషయమై; కొడి= తీగవంటి; ఎన్పెణ్= నా బిడ్డ; ఏఱియ= పొందిన; పిత్తు= పిచ్చితనము (ఇట్లున్నది)

వివ:– ఎవరైనను కుంభనృత్యము చేయుచున్నచో, అది శ్రీకృష్ణుడే యని అచ్చటకు పరుగిడును. వేణునాదము విన్నచో కృష్ణునిదే ఆ ధ్వని యని మోహించును, గొల్లలు తెచ్చిన వెన్నపై ఇది వెన్నుడు ఆరగించినది కదా యని ఆసక్తి చూపును. ఈ విధముగా శ్రీకృష్ణుని విషయమై నా బిడ్డకు పిచ్చి యెత్తినది.

విశే:– శ్రీ కృష్ణుని మురళీగానము విన్న గోవులే చిత్రితోపమలు కాగా, జ్ఞానసంపదగల మానవుల మాట వేరుగా వర్ణింపనేల?

ప॥ మమతన్ మోములు మీదికెత్తుకొని రోమంథంబు సారించి హృ
త్కమలాగ్రంబున దృష్టి నిల్పి మురళీగానామృత శ్రేణి
కర్ణములం జొక్కుచు మేత మాని గళితానాందాశ్రులై చిత్రితో
పమలై గోవులు సూచుచున్న వవిగో పద్మాక్ష! వీక్షించితే!
–భాగవతము

7 పా. ఏఱియపిత్తినో డెల్లావులకు కణ్ణన్ పడైప్పెన్నుమ్,
నీఱుశెవ్వే యిడక్కాణిల్ నెడుమాలడియా రెన్నోడుమ్,
నాఱుతుళాzయ్ మలర్ కాణిల్ నారణస్కణ్ణి యీ తెన్నుమ్,
తేఱియుమ్ తేఱాతుమాయోన్ తిఱత్తినళే యిత్తిరువే ।

టీక:– ఏఱియ= ఎక్కిన (విజృంభించిన); పిత్తిన్+ఓడు= పిచ్చియున్నను; ఎల్లా+ఉలకు= సమస్తలోకమును; కణ్ణన్= శ్రీకృష్ణుని; పడైప్పు= సృష్టియే; ఎన్నుమ్= అనును; నీఱు= భస్మము; (అయినను) శెవ్వే= (ఊర్ధ్వపుండ్రముగా); ఇడమ్+కాణిల్= ధరింపగా; (ఎవనైరిన) కాంచినచో, నెడుమాల్+అడియార్= (వారు) శ్రియఃపతికి దాసులు; ఎన్ఱు= (అని) తలంచి; ఓడుమ్= పరుగిడును; నాఱు= పరిమళించు; తుళాయ్మలర్= తులసివెన్ను; కాణిల్= చూచినచో; ఈతు= ఇది; నారణన్కణ్ణి= నారాయణునిమాలిక; ఎన్నుమ్= అనును; తేఱియుమ్= తెలివితో ఉన్నప్పుడును; తేఱాతుమ్= తెలివి లేనప్పుడును; ఇ+తిరు= లక్ష్మివంటి యీమె; మాయోన్= శ్రీకృష్ణునే; తిరత్తినళ్= మోహించినది.

వివ:– ఇంత పిచ్చిలోగూడ ఈ జగత్తుకు సృష్టికర్త శ్రీకృష్ణుడే సుడీ యనును, ఎవరైనను భస్మమును నిలువుగా ధరించినచో దానిని భస్మమని గూడ

నెంచక, ఊర్ధ్వముగా నున్న దానిని జూచి వారిని నమస్కరించుటకు పరుగిడును. తులసీమాల నెక్కడ జూచినను ఇది కృష్ణుడు తాల్చునదే యని పలుకును. సర్వదా తన్నామజపమే చేయుచుండును.

విశే:– ఇటనీ శ్లోకము ప్రకరణోచితము:–

శ్లో॥ యే కంఠలగ్న తులసీ నళినాక్షమాలా
యే బాహుమూల పరిచిహ్నిత శంఖచక్రాః;
యే వా లలాటఫలకే లసదూర్ధ్వపుండ్రాః
తే వైష్ణవా భువన మాశు పవిత్రయంతి.

తులసీ పద్మాక్షమాలికలు కంఠమునను, భుజయుగమున శంఖ చక్రములను, లలాట ఫలకమున నూర్ధ్వపుండ్రమును దాల్చిన వైష్ణవోత్తములు, లోకమును తత్క్షణమే పవిత్రము చేయుదురు.

పా8. తిరువుడై మన్నరై క్కాణి త్తిరుమాలైక్కణ్డేనే యెన్నుమ్,
ఉరువుడై వణ్ణజ్గళ్ కాణి లులకళన్దా నెన్నుతుళ్ళుమ్,
కరువుడై త్తేవిల్ కళెల్లామ్ కడల్వణ్ణ న్కోయిలేయెన్నుమ్,
పెరువిలుమ్ వీళ్విzలు మోవాళ్ కణ్ణన్ కళzల్కళ్ విరుమ్బుమే.

టీక:– తిరు+ఉడై= శ్రీమంతులగు; మన్నరై= రాజులను; కాణిల్= చూచినచో; తిరుమాలై= శ్రియఃపతిని; కణ్డేన్= కాంచినను; ఎన్నుమ్= అనును; ఉరు+ఉడై= (సు) రూపముగల; వణ్ణజ్గళ్= వస్తువులను; కాణిల్= చూచినచో; ఉలకు+అళన్దాన్+ఎన్ఱు= లోకములు కొల్చినవాడు అని; తుళ్ళుమ్= త్రుళ్ళును (ఆడును); కరు+ఉడై= ప్రతిమగల; తేవు+ఇళ్కళ్+ఎల్లామ్= దేవాలయములందంతటను; కడల్వణ్ణన్= సముద్రదేహ(వర్ణ) ముగల శ్రియఃపతి యొక్క; కోయిలే= కోవెలయే; ఎన్ఱుమ్= అని పల్కును; వెరుమ్+ఇలుమ్= సిగ్గుగల

యప్పుడును; వీళ్విzలుమ్= మోహించి యున్నప్పుడును; ఓవాళ్= విడువనిదై; కణ్ణన్= శ్రీకృష్ణుని; కళzల్కళ్= తిరువడికళ్ను (శ్రీపాదములు); విరుమ్బుమ్= ఆశించును.

వివ:– శ్రీమంతులగు రాజులను శ్రియఃపతిస్వరూపులే యని, అందమైన వస్తువులను జూచి త్రివిక్రమ స్వరూపమని, ఏ దేవాలయము నైనను విష్ణ్వాలయమే యని యా బేల తలచుచుండును. సదా శ్రీకృష్ణుని శ్రీచరణములనే ఈమె కొలుచుచుండును.

పా9. విరుమ్బిప్పకవరై క్కాణిల్ వియలిడ ముణ్డానే యెన్నుమ్,
కరుమ్బెరు మేకజ్గళ్ కాణిల్ కణ్ణ నెన్ఱేఱప్పఱక్కుమ్,
పెరు మ్బులవానిరై కాణిల్ పిరానుళ నెన్ఱుపిన్ శెల్లుమ్,
అరుమ్ పెఱల్పె ణ్ణినై మాయో నలత్తి యయర్పిక్కిన్ఱానే.

టీక:– పకవరై= (భగవంతుని భక్తులగు) పూజ్యులను; కాణిల్= కాంచినచో; విరుమ్బి= ఆశించి; వియల్= విశాలమగు; ఇడుమ్= భూమిని; ఉణ్డానే+ఎన్నుమ్= ఆరగించినవాడా! అనును; కరుమ్= నల్లని; పెరు= గొప్ప; మేకజ్గళ్= మేఘములను; కాణిల్= చూచినచో; కణ్ణన్= శ్రీకృష్ణుడు; ఎన్ను= అని; ఏఱ+పఱక్కుమ్= ఎగిరి యెగిరి పడును; పెరుమ్= గొప్ప; పులమ్= అందమైన; ఆనిరై= ఆ(వు)ల గుంపులను; కాణిల్= చూచినచో; పిరాన్= ఉపకారకుడు కృష్ణుడు; ఉళన్+ఎన్ఱు= ఉన్నాడని; పిన్= (వాని) వెనుక; శెల్లుమ్= పోవును; పెఱల్= పొందుటకు; అరుమ్= దుర్లభమైన; పెణ్ణినై= (నా)పిల్లను; మాయోన్= ఆశ్చర్య చేష్టితుడు; (కృష్ణుడు) ఆలర్త్తి= జల్పించి; అయర్ పిక్కిన్ఱాన్= భ్రమింప జేయుచున్నాడు.

వివ:– భాగవతులను చూచి వీరు సర్వేశ్వర స్వరూపులని నాయీ పిల్ల పలుకును. నల్లని మేఘమును శ్యామసుందరుడే యనును. గోసమూహము లెచట నైన కదలగా జూచి వీనిని శ్రీకృష్ణుడు వెనుక నుండి తోలుకొని వచ్చుచున్నాడని పలుకును. ఇట్లు మాటలు పలికి తన్ను మోహించునట్లుగా

శ్రీకృష్ణుడు నా పిల్ల పై నేదో మచ్చుమందు చల్లియుండును. ఈ బిడ్డ నా కెట్లు దక్కును?

10. అయర్క్కుమ్ శుత్తు మ్బత్తి నోక్కుమ్ అకలవేనీ ణోక్కు క్కొళ్ళుమ్
వియర్క్కుమ్ మళైzక్కణ్డుళుమ్బు, వెవ్వుయిర్ క్కొళ్ళుమ్ మెయ్శోరుమ్
పెయర్త్తుమ్ కణ్ణా వెన్ఱు పేశుమ్ పెరుమానే వావెన్ఱు కూవుమ్,
మయ ల్పెరుజ్గాతలెన్ పేత్తె క్కెన్ శెయ్కే న్వల్వినై యేనే.

టీక:– అయర్క్కుమ్= మోహించును; శుత్తుమ్= చుట్టును; పత్తి= భక్తితో; నోక్కుమ్= చూచును; అకలవే= దూరమున నున్నట్లు తలచి; నీళ్+నోక్కు+కొళ్ళుమ్= దూరదృష్టితో చూచును; వియర్క్కుమ్= చెమటనీరు కార్చును; మళైz= వర్షమువలె; కణ్= కన్నీరు; తుళుమ్బు= కారునట్లు; వెమ్+ఉయిర్+కొళ్ళుమ్= వేడి నిట్టూర్పు వదలును; మెయ్శోరుమ్= వాడిపోవును; పెయిర్త్తుమ్= మరల; కణ్ణా+ఎన్ఱు= కృష్ణుడా అని; పేశుమ్= పలుకును; పెరుమానే= ఓ స్వామీ; వా= రా; ఎన్ఱు= అని; కూవుమ్= పిలుచును; మయర్= మోహము కల్గించు; పెరుమ్= గొప్ప; కాతల్= ఆశగల; ఎన్పేతైక్కు= నా బిడ్డకై; వల్ వినైయేన్= గొప్పపాపముగల నేను; ఎన్= ఏమి; శెయ్కేన్= చేయుదును!

వివ:– సర్వేశ్వరునిపై ప్రేమ నుంచి వాడెచ్చట నున్నాడో యని యంతటను వెదకి వానిని గానక దుఃఖించుచు నిట్టూర్పు వదలును. అంతటితో నిరాశపడక ఇంకను వానిని పేరుపెట్టి పిలుచును ఇట్లు అతి వ్యామోహముతో వందురుచున్న యీమెకుగాను నేనేమి చేయవలెనో తోచుటలేదు.

***11. వల్వినై తీర్క్కజ్గణ్ణనై వణ్కురుకూర్చ్చడ కోపన్**
శొల్వినైయాల్ శొన్నపాడ లాయిరత్తు ళ్ళివై పత్తుమ్,
నల్వినై యెన్ఱు కఱ్పార్కళ్ నలనుడై వైకున్దమ్ నణ్ణి,
తొల్వినై తీర వెల్లారుమ్ తొళుz తెళz వీ త్తిరుప్పారే.

టీక:– వల్= క్రూర మగు; వినై= పాపమును (విరహవేదనను); తీర్క్కుమ్= తీర్చునట్టి; కణ్ణనై= శ్రీకృష్ణుని విషయముగా; వణ్= సుందరమగు; కురుకూర్= కురుకాపురికి స్వామి యగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్+వినైయాల్= వాగ్రూపముగా; శొన్న= సాయించిన; పాడల్= గానరూపమగు; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో; ఇవైపత్తుమ్= ఈ పదింటిని; నల్+వినై+ఎన్ఱు= మంచికృత్య మని; కఱ్ఱార్కళ్= అభ్యసించువారు; నలన్+ఉడై= అనందముగల; వైకున్దమ్= శ్రీవైకుంఠమును; నణ్ణి= పొంది; తొల్= అనాది యగు; వినై = పాపము; తీర= తీరి (పోయి); ఎల్లారుమ్= ఎల్ల(వా)రును; తొళుzతు= ఆశ్రయించి; ఎళz= ఆదరించునట్లు; వీత్తు+ఇరుప్పార్= తమ మహిమ ప్రకాశించు నట్లుందురు.

వివ:– సకలపాపహరు డగు శ్రీకృష్ణుని గూర్చి నమ్మాళ్వారులు అను గ్రహించిన యీ దశకమును ఆదరముతో అనుసంధించువారు పాపవినిర్ముక్తులై మోక్షము నందుటయే గాదు; అచ్చటనున్న నిత్య సూరులు సైతము స్తుతింపదగిన మహిమ సంపాదించుకొందురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

వీత్తిరున్దేళుzలకుమ్

అవ:– తన విరహదుఃఖముచే నలిగిపోవుచున్న ఆళ్వారులకు సర్వేశ్వరుడు సమస్త పరివారముతో వచ్చి ప్రత్యక్షమాయెను. అపుడు కవిసార్వభౌము లయిన ఆ యాళ్వారులు నా యంతటి ధన్యులీ జగమున నెవరు కలరని విలక్షణార్థగంభీర శబ్దమధురముగ నిట్లు కవిత కట్టుచున్నారు.

***1. వీ త్తిరు న్దేళుzలకుమ్ తనిక్కోల్ శెల్ల వీవిల్శీర్,**
ఆత్తల్ మిక్కాళు మమ్మానై వెమ్మాపిళన్దాన్ఱన్నై,
పోత్తి యెన్ఱే కైకళార త్తొళుzతు శొన్మాలైకళ్,
ఏత్తనోత్తేఱ్కిని యెన్నుకుఱై యెళుzమైయుమే॥

టీక:– వీత్తు+ఇరున్దు= తన ప్రాభవము తోచునట్లు వేంచేసి యుండి; ఏళుz+ఉలకుమ్= ఏడు లోకములందును; తని+కోల్= ప్రత్యేకమైన అధికారము; శెల్ల= చెల్లునట్లుగా; వీవు+ఇల్= నాశములేని; శీర్= గుణసంపద కలవాడును; మిక్కు+ఆత్తల్= మిక్కులు మగు క్షమ గలిగి; ఆశుమ్ = పరిపాలించువాడును; వెమ్= క్రూర మగు; మా = (కేశియను) అశ్వరూపుని; (రాక్షసుని) పిళన్దాన్+తన్నై= చీల్చినవాడును అగు; ఎమ్మానై= నా స్వామిని; ఎన్ఱే= సదా; పోత్తి= మంగళాశాసనము చేయుచు; కైకళ్= కరములు; ఆర= నిండునట్లు; తొళుzతు= నమస్కరించి; శొల్= శబ్దరూపము లగు; మాలైకళ్= మాలలు; ఏత్త= సమర్పింప (దగిన); నోత్తేఱ్కు = భాగ్యము చేసికొన్న నాకు; ఇని= ఇక(మీద); ఎళుzమైయుమ్= సర్వ జన్మలందును; ఎన్న= ఏమి; కుఱై= కొరత ? (గలదు)

వివ:– నిత్య లీలావిభూతులను (నిత్యవిభూతి = పరమపదము, లీలావిభూతి = మిగిలిన జగత్తు) తన యసాధారణాధికారముతో పరిపాలించుచున్న సర్వేశ్వరునికి పల్లాండు పాడి (మంగళాసనము చేసి) నమస్కరించి స్తుతింప దగిన భాగ్యము గల నా కిక యే జన్మలో గూడ నొక కొరతయు నుండ జాలదు.

విశే:– పోత్తి = మంగళాశాశానము చేసి, అను చోట ద్రావిడ వేదమునకు ప్రణవము బోలిన యీ తిరుప్పల్లాణ్డు మొదటి పాశురము మననీయము:–

పా పల్లాణ్డు పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డు
పలకోడి నూఱాయిరమ్;
మల్లాణ్డ తిణ్దోళ్ మణివణ్ణా
ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు.

అవక్ర మగు త్వదీయ బలవిక్రమాదులచే దుర్యోధనులగు చాణూరముష్టికాది మల్లుర పీచ మడచిన మహాపరాక్రమశాలీ! శ్రియఃపతీ! నీకు జయము; సదా సర్వదా విజయీభవ! ఇంద్రనీల రత్నాభ మగు దివ్యదేహసంయుక్తుడ వగునో మా కులస్వామీ! నీకు సదా మంగళము, నైకసహస్ర కోటి శతవర్షావధి భవదీయ రమారమణీయ చరణ రాజీవలక్ష్మికి శ్రీరక్ష నిత్యమగు గాక!

2. మైయ్యకణ్ణాళ్ మలర్మే లుఱైవా ళుఱై మార్పినన్,
శెయ్య కోల త్తడఙ్గణ్ణన్ విణ్ణోర్ పెరుమాన్ఱన్నై,
మొయ్య శొల్లాలిశై మాలైకళేత్తి యుళ్ళప్పెత్తేన్
వెయ్యనోయ్ కళ్ ముళుzతు వియన్ ఞాలత్తువీయవే.

టీక:– మైయ= (కాటుక యలంకరించిన) నల్లని; కణ్ణాళ్= కన్నులు గలదియు; మలర్మేల్= (తామర) పూవుమీద; ఉఱైవాళ్= నిత్యనివాశముచేయునదియు

న(గు శ్రీ మహాలక్ష్మి); ఉఱై= నివసించు; మార్పినన్= వక్షస్థలము గలవాడును; శెయ్య= ఎఱ్ఱనై; కోలమ్= సుందరమై; తడయ్= విశాలమైన; కణ్ణన్= నేత్రములు గలవాడును; విణ్ణోర్= నిత్యసూరులకు; పెరుమాన్ తన్నై= స్వామియును నగు సర్వేశ్వరునకు; మొయ్య= దట్టమైన; శొల్లాల్= శబ్దమయమైన; ఇశై= (దేవ) గానముతో కూర్చిన; మాలైకళ్= మాలలచే; వియన్= విస్తారమగు; ఞాలత్తు= భూమియందు; నోయ్కళ్= బాధలు; ముళుzతుమ్= అన్నియును; వీయ= నశించునట్లు; ఏత్తి= స్తుతించి; ఉళ్ళ= అనుసంధింపదగిన (భాగ్యమును); పెత్తేన్ = పొందితిని.

వివ:– శ్రీ మహాలక్ష్మి శోభిల్లుచున్న ఉరస్సీమతో నొప్పారుచు, ఆశ్రితవాత్సల్య సూచక మగు సుందరాతి సుందరలోచన శోభతో విరాజిల్లు శ్రియఃపతిని, సంశ్లిష్ట పదబంధము గల యీ తిరువాయ్‌మొళితో స్తుతించుచున్నాను. ఇట్లి హలోకముననే నా సర్వదుఃఖములు సమూలముగా విచ్ఛేద మగునట్లు నా స్వామిని ధ్యానింప గల భాగ్యము గల నా కే కొరతయును లేదు.

విశే:– దీని కనువాద మగు నీ పద్యమణి యెంత రమణీయము!

ప॥ నీల విశాం నేత్ర, రమ, నిత్య నివాసముసేయు పేరెదన్
గ్రాలెడువాని, పెద్ద యనురాగపుఁగన్నులవాని, దేవతా
పాలకు, గాటపుంగయిత పాటలమాటలఁ బూజఁ జేసి, యీ
నేలఁ గలట్టి క్లేశసరణిన్ సడలించితి; భాగ్య మెట్టిదో!

పా3. వీవిలిన్బ మిక వెల్లై నికళ్zన్ద నమ్మచ్చుతన్,
వీవిల్ శీరన్మలర్క్కణ్ణన్ విణ్ణోర్ పెరుమాన్ఱన్నై,
వీవిల్ కాల మిశై మాలైక ళేత్తిమేవప్పెత్తేన్,
వీవి లిన్బ మిక వెల్లై నికళ్zన్ద నన్మేనియే.

టీక:– వీవు+ఇల్= నాశములేని; ఇన్బమ్= ఆనందముయొక్క; మిక= మిక్కుట (చరము) మగు; ఎల్లై= అవధియందు; నికళ్zన్ద= ఉన్నట్టి; నమ్= మన;

అచ్చుతన్= అచ్యుతుడును; వీవిల్= అంతములేని; శీరన్= మంగళగుణయుతుడును; మలర్క్కణన్= పద్మనేత్రుడును; విష్ణోర్= నిత్యసూరులకు; పెరుమాన్తన్నై= స్వామియు నగు సర్వేశ్వరుని; వీవు+ఇల్= తెంపు లేని; కాలమ్= కాలమంతయు; ఇశై= గానముతో కూడిన; మాలైకళ్= శబ్దసందర్భములచే; ఏత్తి= స్తుతించి, మేవ+పెత్తేన్= అనుభవించు భాగ్యము పడసితిని; మేవి= (అట్లు) అనుభవించి; వీవిల్=అంతులేని; ఇన్బమ్= ఆనందముయొక్క; మిక= ఎల్లై= చరమాపధిలో; నికళ్zన్దనన్= ఉంటిని.

వివ:– నిరవధికానంద కల్యాణగుణగణశోభితు డగు సర్వేశ్వరుని సర్వకాల ములందును నా కావ్యసుమాలతో నన్నుతించి నిరతిశయ బ్రహ్మానంద మనుభవించు చున్న నాకే లోపమును రాదు.

విశే:– ఇట నీ శ్రుతిసూక్తులు మననీయము. ఆ పరమాత్మ రసస్వరూపుడు. అట్టివానిని బడసియే యీ ముక్తాత్మ బ్రహ్మానంద స బ్రహ్మచారియగు నాత్మానందము ననుభవించును:–

శ్రు॥ రసో వై సః, రసగ్గం హ్యేవాయం లబ్ధ్వాఽనందీ భవతి.

4. మేవి నిన్ఱు తొళుzవార్వినైపోక మేవుమ్బిరాన్,
తూవి యమ్బు ళడై యా నడలాళిzయమ్మా న్తన్నై,
నావియలా లిశై మాలైక ళేత్తి నణ్ణప్పెత్తేన్,
ఆవి యెన్నావియై యానఱియేన్ శెయ్త వాత్తైయె.

టీక:– మేవి= ఇతరప్రయోజనరహితులై; నిన్ఱు= ఉండి; తొళుzవార్= ఆశ్రయించువారియొక్క; వినై= దుఃఖము; పోక= పోవునట్లు; మేవుమ్= సంశ్లేషించునట్టి; పిరాన్= ఉపకారియును; తూవి= రెక్కలుగల; అమ్= సుందరుడగు; పుళ్= గరుత్మంతుని; ఉడైయాన్= (వాహనముగా) గలవాడును; అడల్= యుద్ధోన్ముఖమగు; ఆళిzయన్= సుదర్శన చక్రముగలవాడును నగు; అమ్మాన్తన్నై= సర్వేశ్వరుని; నావియలార్= వాగ్వ్యాపార ముచే గలిగిన; ఇశైమాలైకళ్= గానమాలికలతో ఏత్తి=

స్తుతించి; నణ్ణ+పెత్తేన్= అనుభవింప గంటిని; ఆవి= నా ప్రాణభూతుడగు సర్వేశ్వరుడు; ఎన్+ఆవియై= నా యాత్మను; శెయ్త+ఆత్తై= చేసిన ప్రకారమును; యాన్= నేను, అఱియేన్= తెలిసికొనజాలను.

వివ:– తన్నాశ్రయించినవారి దుఃఖపరంపరను పారద్రోలునట్టి గరుడ వాహనారూఢు డగు చక్రధారిని నా సహస్రగీతిచే కీర్తించి బ్రహ్మానందభరితుడ నగుచున్నాను, నాయీ యానందముయొక్కయవిధిని నేనే తెలిసికొనలేక పోవుచున్నాను.

విశే:– పాఠక భాగవతోత్తములారా! గ్రంథవిస్తర భీతి యొకప్రక్క పీడించుచున్నను ఈ రసకందాయపు పట్టును వివరింపనిదే మనసు నిలుచుటలేదు సుమీ:–

శ్రు॥ 'అంతః ప్రవిష్టశ్శాస్తా జనానామ్'

అని గదా శ్రుతిసూక్తిః సమస్తచేతనుల హృదయ పుండరీకాంతర్వర్తియై శ్రీమన్నారాయణుడే వారిని శాసించుచున్నాడు. ఆళ్వారులు గూడ ఆ స్వామి మంగళా శాసనానుసారమే యిట్టి సుమధుర సుప్రసన్న సుధామాధురీ ధురీణ మగు సత్కవితను మన కనుగ్రహించినారు. శ్రీహరి సుదర్శన చక్రముయొక్క అవక్రవిక్రమము నీ పద్యమున తెలుకింపుడు. ఇది అంబరీషోపాఖ్యానము లోనిది:–

ప. హరిచే నీవు విసృష్టమై చనఁగ మున్నాలిం చినీ ధారలన్
ధరణిన్ వ్రాలుట నిక్క మంచు మునుపే దైత్యేంద్ర మధ్యంబులో
శిరమల్ బాదములున్ భుజోరుయుగముల్ చేతుల్ నిజాంగంబులం
దురులం బ్రాణసమీరముల్ వెడలు నీ యుద్ధంబులం జక్రమా

హరిభజన, హరికీర్తన, హరిస్మరణ యెట్లుండవలెనో యీ పద్యమున గాంచుడు:–

ప. హరిభజియంతు,నే నహరహంబు హరి న్నుతియింతు భక్తితో,
హరికిసపర్య సేతు,హరి కంజలులిత్తు మనోహరంబుగా,
హరి సరియైన దేవత యజాండమున న్నహి యంచు నెంచ శ్రీ
హరిపురిc జేరవచ్చు – మనసా! హరిపాదము లాశ్రయింపుమా!

పా5. ఆత్త నల్లవకై కాట్టుమమ్మానై, అమరర్తమ్
ఏత్తై ఎల్లాప్పొరుళుమ్ విరిత్తానై యెమ్మాన్నన్నై,
మాత్తమాలైపునైన్దేత్తి నాళుమ్మకిళ్వెzయ్తినేన్,
కాత్తిల్ మున్నమ్ కడుకి వినైనోయ్కళ్ కరియవే॥

టీక:– ఆత్త= నహించునట్లు; నల్ల= విలక్షణ మగు; వకై= ప్రకారములను; కాట్టుమ్= చూపువాడును; అమరర్తమ్= నిత్యసూరులకు, ఏత్తై= నిర్వాహకుడును; ఎల్లా+పొరుళుమ్= (కర్మజ్ఞానాది) సకలపదార్థములను; విరిత్తానై= విస్తరించి యుపదేశించి నవాడును; తన్నై= నా కుపకారియునగు; అమ్మానై= స్వామిని; వినై= పాపములను; నోయ్కళ్= వ్యాధులను; కాత్తిల్మున్నమ్= గాలికంటె ముందుగా; కడుకి= శీఘ్రముగా; కరియ= కాలిపోవునట్లు; మాత్తమ్మాలై= మాటలతో కూర్చబడిన మాలను; (మాట్రమ్= మాట); పునైన్దు= నిర్మించి; ఏత్తి= స్తుతించి; నాళుమ్= ప్రతిదినమును; మకిళ్వుz= సంతోషమును; ఎయ్తినేన్= పొందినాను.

వివ:– కురుక్షేత్రమున దిగ్భ్రమ జెందిన యర్జునునకు కర్మజ్ఞాన భక్తి ప్రపత్తులను సకలోపాయములను నుపదేశించిన సర్వేశ్వరుని స్తుతించి నా సకల దుఃఖములు తీరగా పరామానందము నందినాను.

6. కరియ మేనిమిశై వెళియ నీఱు శిఱితే యిడుమ్
పెరియ కోల త్తడఙ్గణ న్విణ్ణోర్ పెరుమాన్నన్నై,
ఉరియ శొల్లా లిశైమాలైక ళేత్తి యుళ్ళప్పెత్తేఱ్కు,
అరియతుణ్ణో వెనక్కిన్ఱు తొట్టు మిని యెన్ఱుమే॥

టీక:– కరియ= నల్లని (నయనములయొక్క); మేనిమిశై= సౌందర్యము మీద; వెళియనీఱు= తెల్లపొడి, (కర్పూరచూర్ణము); శిఱితే= కొద్దిగా; ఇడుమ్= ఉంచబడిన; పెరియకోలమ్= గొప్పసౌందర్యము గల; తడమ్= విశాలమయిన; కణ్ణన్= నేత్రములు గలవాడును; విణ్ణోర్= నిత్యసూరులకు; పెరుమాన్ తన్నై= స్వామియు నగు శ్రియఃపతిని; ఉరియ= నప్పిన; శొల్లాల్= శబ్దములతో కూర్చబడిన; ఇశై= గానయుక్తమగు; మాలైకళ్= మాలికలచే; ఏత్తి= స్తుతించి; ఉళ్ళ+పెత్తేర్క్కు= ధ్యానింపదగిన పుణ్యము గల; ఎనక్కు= నాకు; ఇన్ఱుతొట్టుమ్= నేటినుండి; ఇని= ఇకపై; ఎన్ఱుమ్= ఎప్పుడును; అరియతు= దుర్లభము; (అయిన వస్తువు) ఉణ్ణో= కలదా?

వివ:– నేత్రములం దున్న నలుపువర్ణము మీద మంగళార్థముగా ధరించిన కర్పూర చూర్ణముచే నతిసుందరముగా శోభిల్లుచున్న నేత్ర సౌందర్యము గల సర్వేశ్వరుని స్తుతించి ధ్యానింపదగిన సంపదగల నాకు ఇటుపై నసాధ్యమే లేదు.

విశే:– స్వామి నేత్రసౌందర్య విషయమున నా పాశురములోని భావ సాదృశ్యము రమణీయము:–

పా. పరియనాకి వన్ఱవుణనుడల్ కీణ్ణ, వమరర్
కరియ వాతిప్పిరా నరఙ్గత్త మలన్ ముకత్తు
క్కరియ వాకిప్పుడై పరన్దు మిళిర్న్దు శెవ్వరి యోడి, నీణ్డవ
ప్పెరియ వాయ కణ్గ ళెన్నై ప్పేతైమై శెయ్ తనవే.

(అమలనాది పిరాన్)

వరబల గర్వముతో, కండకావరముతో ప్రహ్లాదుని హింసింప సిద్ధమైన హిరణ్యకశిపుని చీల్చి చెండాడినాడు గదా నా స్వామి! బ్రహ్మాదులకు సైతము వాఙ్మనసా గోచరు డగు నా యాదిపురుషుడు తానై ముందుకు వచ్చి సర్వులకు

నుపకారమే చేయుచుండును. అట్టి నా రంగపతి ముఖమండలమున నాకర్ణాంతవ్యాప్తమైన విశాల పుండరీకలోచనములు కఠిన చిత్తుడనగు నన్ను సైతము తన పక్షమునకు త్రిప్పుకొన్నవి.

7. ఎన్ఱు మొన్ఱాకి యొత్తారు మ్మిక్కార్కళుమ్, తన్ఱన
కిన్ఱి నిన్ఱానై ఎల్లావులకు ముడై యాన్ఱన్నై,
కున్ఱ మొన్ఱాల్ మళైzకాత్త పిరానై చ్చొన్మాలైకళ్,
నన్ఱు శూట్టుమ్ విది యెయ్తిన మెన్నకుఱై నమక్కే.

టీక:– ఎన్ఱుమ్= ఎప్పుడును; ఒన్ఱు+ఆకి= ఒక (ఏ) విధముచేతను; తన్తనక్కు= తనకు; ఒత్తారుమ్= సమానులును; మిక్కార్ కళుమ్= మించినవారును; ఇన్ఱి= లేక; నిన్ఱానై= ఉన్నవాడును; ఎల్లా+ఉలకుమ్= ఎల్ల లోకములను; ఉడైయాన్ తన్నై= (తనవిగా) కలవాడును; కున్ఱమ్+ఒన్ఱాల్= ఒక పర్వతముచేత; మళై= వానను; కాత్త= అడ్డగించిన; పిరనై= ఉపకారియునగు సర్వేశ్వరునకు; శొల్ మాలైకళ్= వాగ్రూప మాలికలు; నన్ఱు= ముచ్చటగా; శూట్టుమ్= సమర్పింపదగిన; విది= భాగ్యమును; ఎయ్తినమ్= పొందినాము; నమక్కే= (ఇక) మనకు; ఎన్న= ఏమి; కుఱై= కొరత!

వివ:– తనతో సాటివారును, తనకు మించిన వారును లేక అద్వితీయుడై గోవర్ధనము నెత్తి వర్షమునుండి గోవులను గోపులను రక్షించిన శ్రియఃపతిని తిరువాయ్మొళిz అను దివ్యవాక్సుధచే నభిషేకింపదగిన భాగ్యము సంపాదించు కొన్న నాకే లోపములేదు.

విశే:– ఇట మీరాదేవి సర్వదా నవవిధ భక్తులచే తనకు సన్నిహితుని చేసికొన్న గోవర్ధన గిరిధరుడగు గోపాలకృష్ణుని మనము గూడ ఆత్మలో భావించుకొని తరింతము గాక!

ప॥ మేరో తో గిరిధర గోపాల్ దూసరో న కోఈ,
జాకే సిర మోరమకుట మేరోపతి సోఈ,

ఛాండి దఈ కులకీ కాని కహాకరిహై కోఈ,
సంతనఢిగ బైఠి బైఠి లోకలాజి ఖోఈ,
అసువన జల సీంచి సీంచి ప్రేమ బేలి బోఈ,
అబ్ తో బేలి ఫైల్ గఈ అనందఫల హోఈ,
భగతి దేఖి రాజీ హుఈ జగతి దేఖి రోఈ,
దాసిమారాలాల్ గిరిధర తారో అబ్ మోహీ.

గిరిధర గోపాలుడే నాపతి. ఇతరు లెవరును నాకు కారు. మయూరపింఛము శిరమున దాల్చిన శ్రీపతియే నా పతి. కులమర్యాదను వదలివేసినాను. నన్నిక నెవరేమి చేయగలరు! సాధుమహాత్ముల సహవాసము చేసి లోకభీతిని వదలినాను. నా కన్నీటితో కృష్ణప్రణయవల్లిని పెంచినాను. ఇప్పటికి ఆ తీగ బాగుగ ప్రాకి ఆనందఫలము నిచ్చినది. భక్తిని తలచుకొని పరమానంద విహ్వల నగుచుందును. కాని మా దివ్య ప్రేమను చూచి కండ్లలో నిప్పులు పోసికొనునట్టి ఈ జగత్తును చూచిన నాకు దుఃఖమే పెల్లుబుకుచున్నది. ఇక నీ లోకమున నిలువజాలను ప్రభూ ! నన్నీసంసారసాగర మునుండి తరింపజేయుము

హృదయదఘ్నముగా నీ భావోద్రేకమును అనుభవింప గలిగిననాడు గదా మనకు సైతము సంసారతరణము గలుగుట !

8. నమక్కుమ్ పూవిన్మిశై నఙ్గైక్కు మిన్బనై, ఞాలత్తార్
తమక్కుమ్ వానత్తవర్క్కు మ్బెరుమానై, తణ్డామరై
శుమక్కు మ్బాతప్పెరుమానై చ్చొన్మాలైకళ్, శొల్లుమా
అమైక్కవల్లే ఱ్కిని యావర్నిక రకల్వానత్తే॥

టీక:– నమక్కుమ్= మనకును; పూవిన్మిశై= పద్మమునవసించు; నఙ్గైక్కుమ్= (శ్రీమహాలక్ష్మియను) మగువకును; ఇన్బనై= ఆనందకరుడును;

ఞాలత్తార్‌తమక్కుమ్= లోకమందలి ప్రాణులకును; వానమ్+అవర్‌క్కుమ్= పరమపదవాసులకును; పెరుమానై= స్వామియును; తణ్= చల్లని; తామరై= (పీఠ) పద్మము; శుమక్కుమ్= ధరించుచున్న; పాతమ్= శ్రీపాదములుగల; పెరుమానై= సర్వేశ్వరుని విషయముగా; శొల్‌మాలైకళ్= పదచిత్రమాలలు; శొల్లుమ్+ఆఱు= పలుకు విధమును; అమైక్కవల్లేఱ్కు= సృష్టింపగల నాకు; ఇని= ఇకమీద; అకల్= విశాలమగు; వానత్తు= పరమపదమున; నికర్= సాటియగువారు; యావర్= ఎవరు?

వివ:– అత్యంతహీనుడగు నా యందును, ఆత్యుత్కృష్ట యగు లక్ష్మీదేవి యందును సమానమగు వ్యామోహమును చూపుచున్నాడు గదా! శ్రియఃపతి. సకలలోకేశ్వరు డగు మా స్వామిని స్తుతింపదగిన కవితా సృష్టిచేయగల నాకు పరమపద వాసులు గూడ సాటిరారు.

విశే:– ప్రపన్న జనకూటస్థులగు నీ యాళ్వారులే తమ్ము అత్యంత హీనులుగా కంఠోక్తిగా చెప్పుకొనుచుండ మనబోటివారి మాట నిక వేరుగ చెప్పనేల? కాని వారి పట్టున నిది నైచ్యానుసంధానము. పామరులగు మనవంటి వారిపట్ల యథార్థ కథనము. ఆళవందారు (రక్షింపవిచ్చనవారు) అని బిరుదుగాంచిన యామునాచార్యులవారు గూడ నిట్లే నైచ్యానుసందానముచేసి వాసి గాంచినారు గదా!

శ్లో॥ అమర్యాదః క్షుద్రశ్చలమతి రసూ యా ప్రసవభూః
కృతఘ్నో దుర్మానీ స్మరపరమశో వఞ్చనపరః;
నృశంసః పాపిష్ఠః కథ మహ మితో దుఃఖజలధే
రపారా దుత్తీర్ణ స్తవ పరిచరేయం చరణయోః!

స్వామీ! నేను మర్యాదాహీనుడను; క్షుద్రుడను, చపలమతిని, అసూయావిష్ట బుద్ధిని, కృతఘ్నుడను, దురహంకారిని, మదనాధీన చిత్తుడను, వంచనాశీలుడను, క్రూరుడను, పరమపాపిష్ఠుడను, ఇట్టి దోషాకరుడనగు నేనీ దుఃఖజలధి నుత్తరించి నీ పాదపద్మ పరిచర్య నెట్లుసేతును? నా కేది దారి?

శ్రియఃపతి యొక్కడే సర్వలోకేశ్వరు డనుటకు శ్రుతి ప్రమాణము:

శ్రు॥ ఏకో హ వై నారాయణ ఆసీ న్నబ్రహ్మానేశానో నేమే
ద్యావాపృథివీ;న నక్షత్రాణి నాపోనాగ్ని ర్నసోమో
న సూర్య స్స ఏకాకీ న రమేత.

మహాప్రళయసమయమున ఒక్క నారాయణుడు మాత్రమేయుండెను. బ్రహ్మలేడు, ఈశానుడులేడు, భూమి స్వర్గములు లేవు, నక్షత్రములులేవు, జలములేదు, అగ్ని లేడు, సోముడులేడు, సూర్యుడులేడు, ఆ నారాయణుడొక్కడే రమించుట తక్కియుండెను.

9. వానత్తుమ్ వానత్తుళ్ళు మ్బురుమ్మణ్డుళ్ళుమ్మణ్ణిన్కీళ్
తానత్తుమ్, ఎణ్డిశై యున్దవిరాతు నిన్ఱాన్ఱన్నై
క్కూనల్శఙ్గత్తడక్కై యవనైక్కు డమాడియై వాన
క్కోనై, క్కవిశొల్లవల్లే ఱ్కిని మారుణ్డే.

టీక:– వానత్తుమ్= స్వర్గమునను; వానత్తుళ్= స్వర్గమున కావల నున్న; ఉమ్బరమ్= ఊర్ధ్వలోకములందును; ముణ్ణుళ్ళుమ్= భూమియందును; మణ్ణిన్‌కీళ్(జ్)= భూమిక్రిందనున్న; తానత్తుమ్= స్థానములందును; ఎణ్ తిశైయుమ్= ఎనిమిది దిక్కులందును; తవిరాతు= ఒక్కటియును తప్పక; విన్ఱాన్ తన్నై= వ్యాపించియున్నవాడును; కూన్= వంగినట్టిదియు (నమ్రమును); నల్= సుందరమునగు; శఙ్గమ్= పాంచజన్యమును; తడమ్= విశాలమగు; కైయనై= శ్రీహస్తమునగల వాడును; కుడుమ్+ఆడియై= కుంభనృత్యము చేసినవాడును; వానమ్= పరమపదస్థులకు; కోనై= ప్రభువును నగు సర్వేశ్వరునిగూర్చి; కవి శొల్లవల్లేఱ్కు= కవిత్వము చెప్పదగినవారు; ఇని= ఇక; మాఱు= ఎదురు; ఉణ్డే= ఉన్నదా?

వివ:– భూమ్యాకాశాది సర్వజగత్తులోని సర్వపదార్థజాతమున వ్యాపించినవాడును సుందరమగు పాంచజన్యమును తన శ్రీకారమగు శ్రీకరమున

దాల్చినవాడును నగు సర్వేశ్వరుని స్తుతింపదగిన నాతో పోల్చదగిన వారెవరును లేరు.

పా10. ఉణ్డు ముమిళ్zన్దు ఙ్కడన్దు మిడన్దు ఙ్కిడన్దు నిన్ఱుమ్,
కొణ్డకోలత్తొడు వీ త్తిరున్దు మణ ఙ్గూడియుమ్,
కణ్డవాత్తాత్తనతే యులకెన నిన్ఱాన్ఱన్నై
వణ్డమిళ్z నూఱ్క నోత్తే నడియార్కిన్బమారియే.

టీక:– ఉణ్డుమ్= ఆరగించియు; ఉమిళ్zన్దుమ్= బైలుపరచియు; కడున్దుమ్= కొలిచియు; ఇడన్దుమ్= విడతీసియు; కిడన్దుమ్= సాగరతీరమున నించియు; నిన్ఱుమ్= (రావణునిజంపి) నిలచి యుండియు; కొణ్డకోలమ్+ ఒడు= పట్టాభిషేకము చేసికొన్న యలంకారముతో; వీత్తిరున్దుమ్= వేంచేసియుండియు; మణమ్కూడియుమ్= (ఇట్లు) భూదేవితో సంశ్లేషించియు (ఉన్నదానిని); కణ్డ+ఆత్తాల్= చూచిన పద్ధతియే, ఉలకు= లోకము, తనతే+ఎన= తనదేయని (తోచునట్లు); నిన్ఱాన్ఱన్నై= ఉన్న సర్వేశ్వరుని విషయముగా; వణ్= యథార్థ ప్రతిపాదకమగు; తమిళ్z= ద్రావిడ ప్రబంధమున;నూఱ్క= చేయుటకు; నోత్తేన్= (నోము) నోచినాను; (ఈ ప్రబంధము) అడియార్క్కు= భాగవతులకు; ఇన్బమ్+మారి= ఆనందమును వర్షించుచున్నది.

వివ:– శ్రియఃపతియగు శ్రీమన్నారాయణు డొకప్పుడు ఈభూమి నారగించినాడు, మరొకపుడు బయలు పరచినాడు, ఇక నొకప్పుడు తన శ్రీపాదముతో కొలిచినాడు, వేరొకపుడు సాగరతీరమున శయనించినాడు, ఇంక నొకసారి పేరోలగమున్నాడు, ఏవిధముగ చూచినను ఈభూమి యంతయు అతని దేయని తోచునట్లుగా సర్వాంతర్యామియగు నా స్వామిని గూర్చి నేనీ ద్రావిడదివ్యప్రబంధమును భక్తామృతముగా విరచించి శ్రీ వైష్ణవులకు అందరకు పరమానందము కలిగించినవాడ నైనాను. "ఏకః స్వాదు న భుఞ్జీత" రుచిగల పదార్థము నొక్కరే భుజింపరాదుగదా!

***11. మారి మాఱాత తణ్ణమ్మలై వేఙ్గడ త్తణ్ణలై,**
వారిమాఱాతపై మ్బూమ్బొళిzల్ శూల్zకురుకూర్ నకర్,
కారిమాఱన్ శడకోపన్ శొల్లాయిరత్తిప్పత్తాల్,
వేరి మారాత పూమే లిరుప్పాళ్వినై తీర్క్కుమే.

టీక:– మాఱాత= ఎడతెగని; మారి= వర్షముతో; తణ్= చల్లని; అమ్= అందమగు; వేఙ్గడమ్+మలైక్కు= వేంకటాద్రికి; అణ్ణలై= ప్రభువగు శ్రియఃపతిని గూర్చి; వారి= జలము; మాఱాత= ఎడతెగని; పై= సుందరమగు; పూ= పుష్పసమృద్ధి గల; పొళిzల్= తోటలచే; శూళ్z= చుట్టబడిన; కురుకూర్నకర్= కురుకాపురికి స్వామియై; కారి= కారి యను ప్రభువునకు కుమారులై; మాఱన్= మారన్ అని వంశనామము గల; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= పల్కిన; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో; ఇ+పత్తాల్= ఈ పదిపాశురములచే; వేరి= పరిమళము; మాఱాత= మారనట్టి; పూమేల్= పుష్పమున; ఇరుప్పాళ్= వసించు లక్ష్మీదేవి; వినై= మన పాపములను; తీర్క్కుమ్= తీర్చును.

వివ:– సదా వర్ష సమృద్ధితో చల్లగానుండు వేంకటాద్రియందు వేంచేసియున్న శ్రియఃపతినిగూర్చి పుష్పఫలసమృద్ధ వివిధోద్యాననిరాజిత మగు కురుకాపురాధీశులు నమ్మాళ్వారును గ్రహించిన యీ గాథా దశకము నధ్యయనము చేయు చేతనుల పాపపటలిని శ్రీమహాలక్ష్మియే ఛేదించును.

విశే:– నమ్మాళ్వారులే తమ ప్రబంధాంతరము తిరువిరుత్తమున వేంకటాద్రి వైభవము నిట్లు మధురముగా వర్ణించుచున్నారు.

పా. ఒణ్ణుతల్ మామై యొళిపయవామై, విరైన్దు నన్దేర్
నణ్ణతల్ వేణ్డుమ్ వలవకడాకిన్ఱు తేన్ నవిన్ఱ
విణ్ ముతల్ నాయనన్ నీణ్ ముడివెణ్ ముత్త వాళికైత్తామ్
మణ్ణుతల్ శేర్వుత్తు అరువిశెయ్యా నిఱ్కుమ్ మామలైక్కే.

స్వామి తన రథచోదకునితో నిట్లనుచున్నాడు:– ఓ సారథీ! ఆళ్వారు నాయకిని చూచి చాలకాలమైనది. ఆమె లలాటసౌందర్యము నన్ను వివర్ణుడుగ చేయునట్లే నా విశ్లేషము గూడ నామె నట్లే చేయును గదా! నా విశ్లేషము పుక్కిలిగింతలై యానా మనోహారిణికి ప్రాణాపాయము సంభవింపకమునుపే నా కిరీటమందలి తెల్లని యాణిముత్యముల మాలవలె స్వచ్ఛమగు కొండకాలువలు జాలువారునట్టి తిరుమల మూలమున నా నాయికయుండెడి దివ్యదేశమున కతిత్వరగ తేరుపోనిమ్ము, క్షణములో నక్కడికి చేరవలె సుమా!

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

తీర్ప్పారైయామిని

అవ:– భగవద్విరహమూర్ఛితులగు నాళ్వారులు క్షుద్రదేవతా పూజ నిషేధించి భగవన్నామస్మరణమే తగిన చికిత్స యని హితము పల్కుచున్నారు:–

***1. తీర్ప్పారై యామిని యెజ్జనమ్ నాడుతు మన్నైమీర్**
ఓర్ప్పా లివ్వొణుత లుత్తనన్నో యితు తేఱినోమ్,
పోర్పాకు తాన్ శెయ్ తన్నైవరై వెల్విత్త, మాయప్పోర్
తేర్పాక నార్కివళ్ శిన్దై తుళాzయ్ త్తిశైక్కిన్ఱతే,

టీక:– అమ్మైనీర్= ఓయమ్మలారా! ఇని= ఇకమీద; తీర్ప్పారై= ఈ వ్యాధిని తీర్చువారిని; యామ్= మనము; ఎజ్జనమ్= ఎచ్చటకు వెళ్ళి; నాడుతుమ్= వెదకుదుము; ఇ= ఈ; ఒళ్= సుందరమగు; నుతల్= నుదురుగల యామె; ఉత్త= పొందిన; నల్= విలక్షణ మగు; ఇతు= ఈ; నోయ్= వ్యాధిని; ఓర్ప్పాల్= నిరూపణచే; (విచారించి) తేరినోమ్= తెలిసికొంటిమి; పోర్= యుద్ధమునకు; పాకు= (వలయు) సంవిధానమును; తాన్= తానే; శెయ్తు= చేసి; అన్ఱు= అపుడు; ఐవరై= పంచపాండవులను; వెల్విత్త= జయింప చేసినవాడును; మాయమ్= ఆశ్చర్యకర మగు; పోర్= భారత యుద్ధమున; తేర్= అర్జునుని తేరు (రథమున)కు, పాకనార్కు= సారథి యైన కృష్ణుని పొందుటకై; ఇవళ్= ఈమెయొక్క; శిన్దై= మనస్సు; తుళాzయ్= భ్రమించి; తిశైక్కిన్ఱతు= మోహించుచున్నది.

వివ:– ఓ సఖులారా! ఈమె వ్యాధి యిట్టిదని తేలినది. భారతయుద్ధమున పంచపాండవులు జయించునట్లు వారికి సకలోపాయములు నేర్పి అర్జునునకు తానే సారథియై విజయలక్ష్మి చేకూర్చి యిచ్చిన శ్రీకృష్ణుని ఆశించి యీమె యిట్లు

మూర్ఛపోయినది. మీరు చేయదలచిన దేవతాంతరపూజచే నీమె మనసు కుదుటబడు ననుకొనుట మీ యజ్ఞాన విలసితము సుడీ!

2. తిశైక్కిన్ఱతే యివళ్ నోయితు మిక్క పెరు న్దైయ్వమ్
ఇశై ప్పిన్ఱి నీరణఙ్గాడు మిళ న్దైయ్వమన్ఱితు
తిశై ప్పిన్ఱియే శఙ్గు శక్కర మెన్ఱివళ్ కేట్క, నీర్
ఇశైక్కిత్తి రాకిల్ నన్ఱెయిల్ పెఱు మితు కాణ్మినే.

టీక:– ఇవళ్= ఈ ఆళ్వార్ నాయకియొక్క; నోయ్= వ్యాధినిగూర్చి; తిశైక్కిన్ఱతు= (మీరు) భ్రమపడుచున్నారు; ఇతు= ఈ వ్యాధి; మిక్కు= మిక్కిలి; పెరుమ్= గొప్ప; తెయ్వమ్= దేవుడు (శ్రీకృష్ణుచే వచ్చినది); ఇతు= ఈ వ్యాధి; ఇశైప్పు+ఇన్ఱి= ఒకసంగతియు లేక; నీర్= మీరు; అణఙ్గు+ఆడుమ్= (శివమెక్కి) దయ్యాలు ఆడుచున్న; ఇళమ్+తెయ్వమ్ +అన్ఱు= క్షుద్రదేవతచే వచ్చినది కాదు; తిశైప్పు+ఇన్ఱియే= వారివారి మాటలచే భ్రమించక; శఙ్గు+శక్కరమ్+ఎన్ఱు= శంఖము, చ్రకము అని; ఇవళ్= ఈమ్; కేట్క= వినునట్లు; నీర్= మీరు; ఇశక్కిత్తిర్+ఆకిల్= చెప్పగలిగినచో; నన్ఱే= చక్కగా; ఇయల్ పెఱుమ్= జీవించును; ఇతు కాణ్మిన్= దీనిని ప్రత్యక్షముగా చూడుడు.

వివ:– ఓ చెలులారా! ఈమె బాధపడు వ్యాధి మీరు తలచునట్టిది గాదు. ఇది శ్రియఃపతిచే వచ్చినది. ఇది దేవతాంతరపూజచే తీరదు. శ్రియః పతియొక్క శంఖచక్రాదుల దివ్యనామము నీ బాల వినునట్లు జపించినచో ఈమె కీవ్యాధి తక్షణమే తొలగును.

3. ఇతుకాణ్మి నన్నైమీ రిక్కట్టువిచ్చి శొల్కొణ్డు నీర్
ఎతువానుమ్ శెయ్తఙ్గోర్ కళ్ళు మిఱైచ్చియుమ్ తూవేల్మిన్,
మతువార్ తుళాయ్zముడి మాయప్పిరాన్ కళzల్ వాళ్zత్తినాల్,
అతువే యివళుత్త నోయ్క్కు మరు మరు న్దాకుమే.

టీక:– అన్నైమీర్= ఓ తల్లులారా! ఇతు= ఈ పని (చేసి); కాణ్మిన్= చూడుడు; ఇ+కట్టువిచ్చి= ఈ కొరవస్త్రీయొక్క; శొల్కొణ్డు= మాట నంగీకరించి; నీర్= మీరు; ఎతు+ఆనుమ్= ఏదయినను; శెయ్తు= చేసి; అఙ్గు= అచ్చట; ఓర్= హేయమైన; కళ్ళుమ్= కల్లును; ఇఱైచ్చి= ఎఱచి (మాంసము); తూ+ఏల్+మిన్= ఉంచవద్దు; మతు= (మధువు) తేనెచే; ఆర్= పూర్ణమైన; తుళాzయ్= తిరుత్తుళాయిని; ముడి= కిరీటమున దాల్చినవాడును; మాయమ్+పిరాన్= ఉపకారియునగువావియొక్క; కళzల్= శ్రీపాదములను; వాళ్zత్తినాల్= మంగళాశాసనము చేసినచో; అతువే= అడియే; ఇవళ్= ఈమె; ఉత్త= పొందిన; నోయ్క్కు= వ్యాధికి; అరుమ్= శ్లాఘ్యమయిన; మరున్దు+ఆకుమ్= మందగును.

వివ:– ఓ చెలులారా! నామాట వినుడు, కొరవస్త్రీ చెప్పెడు మాట విని యీ శ్రీవైష్ణవగృహమును మాంసాదులచే చెడగొట్ట వలదు. శ్రియఃపతి మంగళా శాసనము విన్నచో నీమె రోగము పూర్తిగా శమించును.

విశే:– ధనుర్మాసమున అనుదినము శ్రీవిల్లిపుత్తూర్‌లో ఆండాళ్ తల్లి వద్ద మంగళాశాసన సందర్భమున విన్నవించు నీ పాశురమణి యీ సందర్భమున నుద్ధరణీయము:–

పా. మూలే! మణివణ్ణా! మార్గళిzనీరాడువాన్
మేలైయార్ శెయ్వనకళ్ వేణ్డువన కేట్టియేల్;
ఞాలత్తై యెల్లామ్ నడుఙ్గ మురల్వన
పాలన్న వణ్ణత్తు ఉన్పాఞ్చశన్నియమే
పోల్వన శఙ్గఙ్గళ్, పోయ్ప్పాడుడై యనవే
శాల ప్పెరుమ్బఱైయే, పల్లాణ్డిశైప్పారే
కోల విళక్కే, కొడియే వితానమే
ఆలినిలైయాయ్! అరు ళేలోరెమ్బావాయె,

– తిరుప్పావు

దీని యీ యనువాదము సొంపు తిలకింపుడు–

సీ॥ వ్యామోహమున నుండువాఁడవు మణివర్ణుఁ
డవు మేము జలక మాడఁగను మాగ్గ
శీర్ష మాసంబునఁ జేయవే నృత్యంబు
లార్యుల యాచార మనుసరించి
వినుము చెప్పెదము; పృథ్విసమస్త మదర ఘో
షించునదై కాంతి క్షీరమువలె
నడరు నీ పాంచజన్యమువంటి శంఖముల్
విస్తృతి గలదియై పెద్దదైన
వాద్యమును, మంగళంబును బాడునట్టి
వారు; మంగళదీపంబు, ధ్వజము మఱి వి
తానమును; గావలయు–నటుగాన దయను
వాని నీవలె నో వటపత్ర శయన!

4. మరు న్దాకు మెన్నఙ్గోర్ మాయ వలవై శొల్కొణ్డునీర్
కరుఙ్గోఱుమ్ మత్తైచ్చెఙ్గోరుమ్ కళzనిళైzత్తెన్మయన్,
ఒరుఙ్గాకవేయుల కేళుzమ్ విళ్గుzజి యుమిళ్zన్దిట్ట
పెరున్దేవన్బేర్ శొల్లకిఱ్కి లివళై ప్పెరుతిరే.

టీక:– మరున్దు= మందు; ఆకుమ్= అగును; ఎన్ఱు= ఆవి; అఙ్గు= అచ్చటి; ఓర్= ఒక; మాయమ్= వంచకియగు; అలవై= సోదెచెప్పు స్త్రీయొక్క; శొల్= మాటను; కొణ్డు= (పట్టు) కొని; నీర్= మీరు; కరుమ్ శోఱుమ్= నల్లని యన్నమును; మత్తై= ఇంకను; శెమ్+శోఱుమ్= ఎఱ్ఱని యన్నమును; కళzన్= ఆ క్షుద్రదేవతా స్థానమున; ఇళైత్తు= ఉంచి; ఎన్= ఏమి; పయన్= ప్రయోజనము; ఉలకు+ఏళుzమ్= లోకాలేడింటిని; ఒరుఙ్గు+ఆకవే= ఒక్కసారిగనే; విళ్గుzజి= మ్రింగి; ఉమిళ్zన్దిట్ట= బయలు పరచిన; పెరుమ్తేవన్= పరదేవత సర్వేశ్వరుని; పేర్= తిరునామములను; శొల్లకిఱ్కిల్= పలుక సమర్థులయినచో; ఇవళై= ఈమెను; పెఱుతిర్= పొందుదురు.

వివ:– ఓ సకియలారా! సోదెచెప్పు తెరవ యొకతె నోటికి వచ్చిన మాటను ఆడగా, దానిని నమ్మి నల్లని ఎఱ్ఱని చిత్రాన్నము పెట్టి క్షుద్రదేవతకు పూజ చేయకుడు. దానిచే మీ యభీష్టము ఫలించదు. సృష్టి సంహారకారియగు శ్రియఃపతి దివ్యనామములను ఈమెకు వినిపించినచో ఈమెకు వెంటనే చైతన్యము లభించును.

5. ఇవళై ప్పెఱుమ్బరి శివ్వణఙ్గాడుత లన్ఱన్దో,
కువళై త్తడఙ్గణ్ణుమ్ కోవైచ్చెవ్వాయుమ్బ యన్దనళ్,
కవళక్కడాక్కళి అట్టపిరా న్దిఱు నామత్తాల్,
తవళప్పొడి క్కొణ్ణు నీరిట్టిడు మిన్దణియుమే.

టీక:– ఇవళై= ఈమెను; పెఱుమ్= పొందుటకు; పరిశు= ఉపాయము; ఇ+అణఙ్గు+ఆడుతల్= ఈ దయ్యాల తంత్రము; అన్ఱు= కాదు; అన్దో= అయ్యో; కువళై= నల్ల కలువవంటిదియు; తడమ్= విశాలమును అగు; కణ్ణుమ్= నేత్రములను; కోవై= దొండపండువలె; శెమ్= ఎఱ్ఱని; వాయుమ్= క్రింది పెదవియును; పయన్దనళ్= వాడి పోయినవి; కవళమ్= కబళమున నల్ల మందుంచిన; కడా= మదించిన; కళిఱు= (కువలయాపీడ) గజమును; అట్ట= సంహరించిన; పిరాన్= శ్రీకృష్ణుని; తిరునామత్తాల్= దివ్యనామానుసంధానముతో; తవణమ్= ధవళ (పరిశుద్ధ) మైన; పొడి= (శ్రీవైష్ణవపాద) ధూళిని; కొణ్డు= కిని (వచ్చి); నీర్= మీరు; ఇట్టు+ఇడుమిన్= ఉంచుడీ; తణియుమ్= (ఈవ్యాధి) శమించును.

వివ:– అమ్మలారా! ఈ భూతవైద్య చికిత్సచే ఈమె వ్యాధి తగ్గదు. మీదుమిక్కిలి ఇట్టివి చేసినకొలదియు సువర్ణకాంతులీను నీ బాలిక దివ్యదేహము

నానాటి కింకను వన్నె తరిగి క్షీణించి పోవును. కాన ఆ పనులు వదలి శ్రీకృష్ణుని దివ్య సహస్రనామాను సంధానముతో శ్రీవైష్ణవుల శ్రీపాదధూళి నీమె శరీరమున చల్లినచో నీమె రోగ మీ క్షణముననే మటుమాయమగును.

6. తణియు మ్పొళుz తిన్ఱి నీరణఙ్గాడుతిరన్నై మీర్,
పిణియు మొళిzకిన్నతిల్లై ప్పెరుకు మితువల్లాల్,
మణియి నణి నిఱమాయ న్దమరడి నీఱుకొణ్డు,
అణియ ముయలిల్ మత్తిల్లై కణ్ణీరివ్వణఙ్గుక్కే.

టీక:– అన్నైమీర్= ఓ యమ్మలారా! తణియుమ్+పొళుzతు= విరామమునకు సమయము; ఇల్లై= లేక; నీర్= మీరు; అణఙ్గు+ఆడుతిర్= (ఈ) దయ్యాలసేవ చేయుచున్నారు; ఇతు= ఈ; పిణియుమ్= వ్యాధియును; పెఱుకుమ్+అల్లాల్= పెరుగుచున్నదే తప్ప; ఒళిzకిన్నతు+ఇల్లై= నివర్తింపలేదు; మణియిల్= రత్నము కంటె; అణి= అందమైన; నిఱమ్= మేనుగల; మాయన్= ఆశ్చర్యభూతు డగువాని; తమర్= భక్తులయొక్క; అడినీఱు= శ్రీచరణరేణువును; కొణ్డు= తెచ్చి; అణియ= అలంకరించుటకు; ముయలిల్= పూనుకొన్నచో; ఇవ్వణంగుక్కు= దేవతాస్త్రీని బోలిన యీమెకు; మత్తు= (దీనితో సమానమగు) మరొకటి (ఉపాయము); ఇల్లైకణ్డీర్= లేదుసుడీ!

వివ:– ఓ సకియలారా! మారు శివమెత్తి యాడుటచే నీమె రోగము పెరుగుచున్నదే గాని తరుగుట లేదు కాన ఆ పని వదలి శ్రీవైష్ణవ శ్రీపాదరేణువుల నీమె శరీరమున చల్లుడు, తప్పక గుణము కనిపించును. ఇంతకు మించిన మంచి యుపాయమే లేదు.

పా7. అణఙ్గు క్కరుమరున్దై న్దఙ్గోరాడుమ్ కళ్ళుమ్బరాయ్,
శుణఙ్గై యెఱిన్దు నున్తోళ్కులైక్కప్పడు మన్నైమీర్,
ఉణఙ్గల్ కెడక్కళుzతై యుతతాట్టమ్ కణ్డెన్బయన్,
వణఙ్గీర్కళ్ మాయప్పిరాన్ తమర్వేతమ్ వల్లారైయే,

టీక:– అణఙ్గుక్కు= దేవతాస్త్రీవంటి యీ నాయకికి; అరు= దుర్లభమగు; మరున్దు= మందు; ఎన్ఱు= తలచి; అఙ్గు+ఓర్+అచ్చుట; ఆడుమ్= మేకను; కళ్ళుమ్= కల్లును; పరాయ్= (దేవతాంతరమును) ప్రార్థించి; శుణఙ్గై+ఎరిన్దు= చేతుల తాళముతో నృత్యము చేసి; నుమ్= మీ; తోళ్= భుజములు; కులైక్క= అదరునటుల; పడుమ్= నృత్యము చేయుచున్న; అన్నైమీర్= అమ్మలారా! ఉణఙ్గల్= వేయించిన ధాన్యము; కెడ= పాడగునట్లు; కళుzతై= గాడిదయొక్క; ఉతడు= నోటియొక్క; ఆట్టమ్= ఆడుట (కదలికను); కణ్డు= కని; ఎన్పయన్= ఏమిలాభము? మాయమ్+పిరాన్= ఆశ్చర్యభూతు డగు స్వామియొక్క; తమర్= భక్తులగు; వేతమ్ వల్లారై= వేదార్థ విదులగు వారిని; (భాగవతులను) వణఙ్గీర్కళ్= ఆశ్రయింపుడు.

వివ:– చెలులారా! ఈమె రోగనివృత్తికై దేవతాంతరములకు కల్లు మొదలగు నిషిద్ధ పదార్థముల నిచ్చి పలుమారు నమస్కరించి మా చేతులు విరుగునట్లు తాళముచేసి, నృత్యముచేసినంత మాత్రమున లాభము కలుగదు.

పా8. వేతమ్ వల్లార్కళైక్కొణ్డు విణ్ణోర్ పెరుమాన్ తిరు
ప్పాత మ్పణిన్దు, ఇవళ్ నోయితు తీర్త్తు క్కొళ్ళాతుపోయ్,
ఏత న్బుఱైన్దల్ల శెయ్తు కళ్ళాడుకలాయ్త్తూయ్,
కీత ముళzవిట్టు నీరణఙాడుతల్ కీళ్zమైయే;

టీక:– వేతమ్వల్లార్కళై+కొణ్డు= వేదార్థమెఱిగిన భాగవతుల ద్వారా; విణ్ణోర్ పెరుమాన్= నిత్యసూరినాథునియొక్క; తిరు+పాతమ్= శ్రీపాదములును; పణిన్దు= నమస్కరించి; ఇవళ్= ఈమెయొక్క; ఇతునోయ్= ఈ వ్యాధిని; ఏతమ్= నీచపుమాటలను; పఱైన్దు= చెప్పి; అల్ల శెయ్తు= కానిపనులు చేసి; ఊడు= నడుమ; కళ్= కల్లును; కలాయ్= కలిపి; తూయ్= ఉంచి; కీతమ్= గీతము (పాట) ను; ముళzవిట్టు= పాడి; నీరు= మీరు; అణుఙ్గు+ఆడుతల్= దైవావిష్టులై (శిపము పూని) ఆడుట; కీళ్zమైయే= తక్కువగదా!

వివ:– సర్వవేదాతాత్పర్యవేత్తలగు శ్రీవైష్ణవులద్వారా భగవత్పాదార విందశరణ మొక్కటి మాత్రమే యీమె వ్యాధిని పోగొట్టగలిగినది, వైష్ణవత్వ హాని కారకము లగు దేవతాంతర విషయక శబ్దములు పల్కియు నిషిద్ధపదార్థమును గృహమందు చల్లియు ప్రయోజనము లేదు. దేవతాంతర భజన చేయుచు, తప్పెటలు తాళములు వాయించుచు దేవతావేశముచే నాడియు మానవులు మిక్కిలి పాపమునే పొందుదురు.

పా9. కీళ్మైzయినా లజ్గోర్ కీళ్zమక నిట్ట ముళzవిన్ కీళ్z,
నీళ్మైz పలశొల్లి నీరణజ్గాడుమ్ పొయ్ కాణ్కిలేన్,
ఏళ్zమై ప్పిఱప్పుక్కుమ్ శేమ మిన్నోయ్క్కు మీతే మరున్దు
ఊళ్zమైయిల్ కణ్ణపిరాన్ కళzల్వాళ్zత్తుమి నున్నిత్తే

టీక:– కీళ్మైయినాల్= నీచకృత్యముచే; కీళ్zమకన్= నీచుడొకడు; ఇట్ట= కొట్టుచున్న; ముళzవిన్ కీళ్z= వాద్యముక్రింద; పల= పలువిధములగు; నాళ్మైz= తప్పుడు మాటలను; శొల్లి= పల్కి; నీర్= మీరు; ఆణజ్గి= శివముపట్టి; ఆడుమ్= ఆడుచున్న; పొయ్= నీచకార్యములను; కాణ్గిలేన్= చూడలేను; ఏళ్మై+పిఱప్పుక్కుమ్= సప్తజన్మలకును; శేమమ్= (నా హితోక్తి) క్షేమకరము; ఇ+నోయ్కుమ్= ఈ వ్యాధికిని; మరున్దు= మందు; ఈతే= ఇదే; ఊళ్మైzయిల్= స్వరూపానురూపముగా; కణ్ణపిరాన్= శ్రీకృష్ణుని; కళzల్= శ్రీచరణములను; ఉన్నిత్తు= ధ్యానించి; వాళ్zత్తుమన్= మంగళాశాసనము చేయుడు.

వివ:– చండాలుడు తప్పెట వాయించుచుండగా దానికి తాళము వేయుచు దేవతాంతరమును స్తుతించు మీ నీచకృత్యము నాకు రుచింపదు. మనకు సదా రక్షకమై యిట్టి సామాన్య వ్యాధులను మాత్రమేగాక భవరోగమును గూడ బాపగల వాని శ్రీపాదములకు మంగళాశాసనము చేయుటమే మనకు స్వరూపానురూపము.

విశే:– క్షుద్రదేవతా పూజను నిరసించు నీ పద్యభావము దీనినే సమర్థించునుగదా!

ప॥ చక్కెర మానివేము దినఁజాలినకై వడిమానవాధముల్
పెక్కురు బక్క దైవముల వేమఱుఁ గొల్చెదరట్లు కాదయా,
మ్రొక్కిన నీకు మ్రొక్కవలె మోక్షమొసంగిన నీవ యీ వలెన్,
దక్కినమాట లేమిటికి దాశరథీ కరుణాపయోనిధీ!

– దాశరథీశతకము

పా10. ఉన్నిత్తు మత్తొరు తెయ్వ న్తొళాzళవనైయల్లాల్,
నుమ్మిచ్చై శొల్లి నుమ్ తోళ్ కులైక్కప్పుడు మన్నైమీర్,
మన్నప్పడుమ్ మఱైవాణనై వణ్దువరాపతి
మన్నై, ఏత్తుమి నేత్తుతలుమ్ తొళుzతుమే.

టీక:– అవనై+అల్లాక్= వానిని తప్ప; మత్తు+ఒరు+తెయ్వమ్= వేరు దేవతను;ఉన్నిత్తు= ధ్యానించి; తొళొzళ్= (ఈమె) ఆశ్రయింపదు; ఉమ్= మీ; ఇచ్చై= ఇచ్చను; శొల్లి= చెప్పి; తోళ్= మీ భుజములు; కులైక్కు= కదలునట్లు; పడుమ్= నృత్యముచేయుచున్న; అన్నైమీర్= ఓ తల్లులారా! పన్న+పడుమ్= అధ్యయనము చేయబడుచున్న; మరై= వేదములచే; వాణనై= ప్రతిపాదితుడును; వణ్= అందమైన; తువరాపతి= ద్వారకకు; మన్నన్నై= స్వామియు నగు కృష్ణుని, ఏత్తుమిన్= స్తుతింపుడు; ఏత్తుతలుమ్= స్తుతించిన వెంటనే; తొళుzతు= నమస్కరించి; ఆడుమిన్= (నాట్యము) చేయుడు.

వివ:– ఇతరదేవతలను మీ కోరికలు చెప్పుకొని పూజించునట్టి ఓ చెలులారా! ఈమె శ్రీకృష్ణుని తప్ప మరొకని నాశ్రయింపదు. కాన ఈమె హృదయాహ్లాద మునకై శ్రీకృష్ణునే స్తుతింపుడు, వానినే ఆశ్రయింపుడు.

*** 11. తొళుzతాడి త్తూమణివణ్ణ నుక్కాట్చెయ్తునోయ్ తీరన్ద,**
వళుzవాత తొల్పుకళ్z వణ్ కురుకూర్చ్చడకోపన్, శొల్
వళుzవాత వాయిరత్తుళ్ళి వైపత్తు వెఱికళుమ్,
తొళుzతాడి ప్పాడవల్లార్ తుక్కశీల మిలర్గళే.

టీక:– తొళుzతు= ఆశ్రయించి; ఆడి= నృత్యము చేసి; తూ= నిర్మలమగు; మణివణ్ణనుక్కు= కాంతి గల శ్రియఃపతికి; ఆళ్శెయ్తు= కైంకర్యము చేసి; నోయ్= వ్యాధి; తీర్న్ద= తీరిన వారును; వళుzవాత= నాశము లేనిదై; తొల్= స్వాభావిక మగు; పుకళ్z= కీర్తి గలవారును; వణ్= సుందరమగు; కురుకూర్= తిరునగరికి స్వామియు నగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= సాయించినదియును; వళzవాత= (కావ్య) లక్షణములకొరత లేనిదియునగు; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో చేరినదియును; వెఱికళ్= దేవతాంతరపూజను నిషేధించునదియు నగు; ఇవైపత్తు= ఈ పది పశురములను; తొళుzతు= (సర్వేశ్వరుని) ఆశ్రయించి; ఆడి= నృత్యము చేసి; పాడవల్లార్= గానము చేయగలిగినవారు; తుక్కమ్+ఇల= దుఃఖములేని; శీలర్కళే= స్వభావము గలవారగుదురు.

వివ:– సమధి కీర్తి గల మహాకవి తిరునగరి ప్రభువు, శఠకోపమహర్షియను గ్రహించిన దీ దివ్య ప్రబంధము, భగవద్విశ్లేషముచే బుట్టిన దుఃఖ మను రోగము నివర్తించునట్లుగా క్రాంతదర్శియగు నా మహర్షి నిర్మించిన యీ పదిపాశురములను ప్రేమతో నభ్యసించువారికి భగద్విశ్లేష జన్యదుఃఖము నివర్తించును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

శీలమిల్లా

అవ:– సన్నిహితులు సర్వేశ్వరుని దివ్యనామసంకీర్తన చేయగా ఆళ్వారునాయకి మూర్ఛతేరి స్వస్థచిత్తయై స్వామిని నేత్రగోచరుని చేసికొనవలెనని యారాటపడుచున్నది:–

*** 1. శీలమిల్లా చ్చిఱియనేలుమ్ శెయ్వినై యో పెరితాల్,**
ఞాల ముణ్డాయ్ ఞానమూర్తీనారాయణా వెన్ఱెన్ఱు,
కాలన్తోఱుమ్ యానిరున్దు కైతలై పూశ లిట్టాల్,
కోల మేని కాణవారాయ్ కూవియు జ్గొళ్ళాయే!

టీక:– ఞాలమ్= భూమిని; ఉణ్డాయ్= మ్రింగినవాడా! ఞానమూర్తీ= జ్ఞానస్వరూపుడా! నారాయణా= సర్వవిధబంధూ; ఎన్ఱు+ఎన్ఱు= అని(పలుమారు) పల్కి; కాలమ్+తోఱుమ్= సర్వకాలములందును; యాన్= నేను; ఇరున్దు (చేరి)= స్థిరపడియుండి; కై= చేతులను; తలై= శిరస్సున; పూశల్+ఇట్టాల్= నమస్కరించినను; కోలమ్= అందమైన; మేని= నీ దివ్యవిగ్రహమును; కాణ= (నేను) సేవించునట్లు; వారాయ్= విచ్చేయవు; కూవియుమ్+కొళ్ళాయ్= నన్ను పిలచుకొననులేవు; శీలమ్= శీలము; ఇల్లా= లేని; శిఱియన్+ఏలుమ్= చిన్నవాడను (క్షుద్రుడను) అయినను; శెయ్= (నేను) చేయు; వినై= పాపములు; పెరితు= పెద్దవి; ఓ= అయ్యో; ఆల్= ఆశ్చర్యము.

వివ:– సర్వరక్షకుడా, సర్వజ్ఞుడా, ఆపద్బాంధవుడా, అని ఎంత కాలము నుండి నిన్ను కీర్తించి యారాధించుచున్నను ఇంతవరకు నాకు ప్రత్యక్షము కాకపోతివి గదా! నన్ను నీ దగ్గర చేర్చుకొని నా కోరిక తీర్చవా? నే నింత యభాగ్యుడనా?

విశే:– ఈ భావమును బలపరచునది నమ్మాళ్వారులదే యయిన యీ పెరియ తిరువన్దాది పాశురము:–

పా. ఇప్పోతు మిన్ను మిని చ్చితితు నిన్దాలుమ్
ఎప్పొతు మీతే శొల్లెన్నెఞ్జే ఎప్పోతుమ్
కైకళzలా నేమియాన్ నమ్మేల్ వినైకడివాన్
మొయ్ కళzలే యేత్త ముయల్.

విధేయ మగు ఓ నా మనసా! మన పాపములు పోగొట్టు కొనుటకై సర్వదా సుదర్శనాంచితకరతలు డగు శ్రియఃపతియొక్క సుందర శ్రీచరణములనే కీర్తింప నుద్యోగింపుము, త్రికాలములందును వాని దివ్యనామసంకీర్తనమే యాచరింపుము.

2. కొళ్ళమాకా విన్బవెళ్ళమ్ కోతిల తన్దిడుమ్, ఎన్
వళ్ళలేయో వైయఙ్గొణ్ణ వామనావో వెన్దెన్ఱు
నళ్ళిరావుమ్ నన్బకాలుమ్ వానిరున్దోల మిట్టాల్
కళ్ళమాయా వున్నై యెన్కణ్ణాణ వన్దీయాయే.

టీక:– కొళ్ళ= (ఎంత) అనుభవించినను; మాళా= అంతము లేనిదై; కోతు+ఇల= దోషము లేని; ఇన్బమ్+వెళ్ళమ్= ఆనందసాగరమును; ఎన్+నాకు; తన్దు= ఇడుమ్= ఇచ్చుచున్న; వళ్ళలేయో= ఉదారుడా! వైయమ్= భూమిని; కొణ్డ= తన యధీనముగా చేసికొన్న; వామనా= వామనుడా; ఎన్ఱు+ఎన్ఱు= అని పలికి; నల్+ఇరావుమ్= అర్ధరాత్రియందును; నల్+పకలుమ్= ప్రకాశించు పగళ్ళయందును; నాన్= నేను; ఇరున్దు= ఉండి; ఓలమ్+ఇట్టాల్= అరచినను; కళ్ళమ్= వంచకుడవై; మాయా= ఆశ్చర్యభూతుడవైన స్వామీ; ఉన్నై= నిన్ను; ఎన్= నా; కణ్= నేత్రములచే; కాణ= సేవించునట్లు; వన్దు= వచ్చి; ఈ యాయే= (అవకాశము) ఈయకయున్నావు గదా!

వివ:– నా హృదయాలయమున నెలకొని యుండి నా కపరిమితానందము కలుగచేయుచు నా కంటి కగుపడకుండ దాగుకొనియున్న ధూర్తుడా! రేబవళ్ళు నిన్నుగూర్చి నే నాక్రోశించుచున్నను నా కొక క్షణకాలము గూడ నీ సేవ నను గ్రహింపక పోయినావు గదా!

విశే:– జగన్నియంత, జగత్పతి యగు స్వామిని ఇంతగా ధ్యానించు నీ యాళ్వారులను మనము మన హృదయాలయమున నిల్పుకొనుట లగ్గ కదా! ఇట్టి భావము నిచ్చు నొక యాధునిక కవి పద్య మిది:–

ప. మంచికి మారుపేరయిన మానిసి ! మా హృదయాలలోన ని
ర్మించి మోయి నీ కొఱకు మేలిమి బంగారు దేవళాలు; పూ
జించగ ప్రేమపుష్పములు చిత్తమునిండుగ తెచ్చినాము రా
వంచన కాదు నిక్క మిది, భారతజాతికి తండ్రి వీవెరా.

పా3. ఈవిలాత తీవినైక ళెత్తనై శెయ్‌తనన్గొల్,
తావి వైయమ్‌కొణ్ణ వెన్దాయ్ తామోతరా వెన్దెన్ఱు,
కూవి క్కూవి నెఞ్జురుకి క్కణ్ పని శోర నిన్దాల్,
పావి నీ యెన్ఱాను శొల్లాయ్ పావియేన్ కాణవన్దే.

టీక:– ఈవు+ఇలాత= నాశము లేని; తీవినై కళ్= ఘోరపాపములను; ఎత్తనై= ఎన్ని; శెయ్‌తనన్గొల్= చేసితినో; వైయమ్= భూమిని; తావి= కొలిచి; కొణ్డ= స్వీకరించిన; ఎన్దాయ్= నాస్వామి; తామోతరా= దామోదరుడా; ఎన్ఱు+ఎన్ఱు= అని చాల సార్లు పలికి; కూవి+కూవి= పిలచి పిలచి; నిన్ఱు= ఉండి; ఉరుకి= కరగి; కణ్‌పని= కంటినీరు; శోర= కారునట్లు; నిన్దాల్= ఉన్నచో; పావియేన్= పాపియగు నేను; కాణవన్దు= సేవించునట్లు వచ్చి; నీ= నీవు; పావి= ఓ పాపీ! ఎన్ఱు= అనియైన; ఒన్ఱు= ఒకటి (మాట) గూడ; శొల్లాయ్= ఆడకపోతివి గదా!

వివ:– లోకములను కొలిచిన ఓ త్రివిక్రమస్వామీ, యశోదాదేవి ఱోటగట్ట దగిన దుడుకు చేష్టలు గలవాడా! అని నిన్ను వేమఱు పిలచి దుఃఖించి

వేసరుచున్నను నీవు ప్రత్యక్షము కాకపోతివే, కనీస మొక్కమారు కనుపడి "నీవు చేసిన మహాపాపముల కంతములేదు, ఇట్టి వానిని నిన్నేమి చేసినను పాపము లేదు, ఇక నీ మొగము నాకు చూపకుము" అని కఠినముగ మందలించి శిక్షించినను నేను సంతోషించి యుందునే!

పా4. కాణ వన్దెన్ కణ్ముకప్పే తామరైక్కణ్ పిఱళz,
ఆణిశెమ్బొ న్మేని యెన్దాయ్ నిన్నరుళా య్యెన్నెన్దు,
నాణ మిల్లా చ్చిఱుతకై యేన్ నా నిఙ్గలత్తువతెన్,
వేణి వానోర్ కాణమాట్టా ప్పీడుడై యప్పనైయే.

టీక:– ఎన్దాయ్= నా స్వామీ; వానోర్= నిత్యసూరులు; పేణి= ఆశపడి; కాణమాట్టా= సేవింప దుర్లభుడ వగు; పీడు+ఉడై= గొప్ప మహిమగల; అప్పనై= స్వామి యైన నిన్ను; నాణమ్+ఇల్లా= సిగ్గు లేని; శిఱుతకైయేన్= క్షుద్రస్వభావము గల; నాన్= నేను; ఎన్కణ్ముకప్పే= నా కంటి ఎదుట; కాణవన్దు= సేవించునట్లు వచ్చి; తామరై+కణ్= పద్మనేత్రము; పిఱళz= వికసించిన; ఆణి= ఆణి; (స్వచ్ఛమయిన) శోమ్+పొన్= పచ్చని బంగారమువంటి; మేని= (తిరు) మేను గల వాడవై; నిన్ఱు+అరుళామ్= వేంచేయుమా; ఎన్ఱు+ఎన్ఱు= అని చెప్పి; ఇఙ్గు= ఇచ్చట; ఆలత్తువతు+ఎన్= అరచుటచే ఏమి (లాభము)!

వివ:– నిత్యసూరి వర్గమునకు గూడ దుర్లభుడ వగు స్వామీ! అతి క్షుద్రుడ నగు నేను సువర్ణదివ్యదేహ విరాజితుడ వగు నిన్ను "వెంటనే వచ్చి నా నేత్రగోచరుడవు కమ్ము, నీవు రానిదే నేను నిలువ లేను" అని లజ్జావిహీనుడనై అరచుటచే లాభము లేదుగదా.

విశే:– ఇట మీరాదేవి స్వామిదర్శనమునకై తహతహలాడిన తీరును వర్ణించిన యీ గీతము సైతము స్పృహణీయము:–

ప. ప్యారే దర్శన దీజ్యోఆయ్
తుమబిన రహ్యో న జాయ్;

జలబిన కమల చందబిన రజనీ;
ఐసే బిన దేఖ్యాc తుమ సజనీ;
ఆకుల వ్యాకుల ఫిరూcరైన దిన
బిరహ కలేజో ఖాయ్;
దివస నభూఖ్ నీంద నహింcరైనా
ముఖసూc కథత న ఆవేబైనా;
కహాc కహూc కుఛ్ కహత న ఆవై
మిల్‌కర్ తపత బుఝాయ్;
క్యూc తరసాఓ అంతర్‌జామీ
ఆయ్ మిలో కిర్ పాకర్ స్వామీ;
మీరా దాసీ జనమ – జనమకీ
పడీ తుమ్హారే పాయ్.

ప్రియతమా! వెంటనే దర్శనమిమ్ము. నీవు లేనిదే నిలువజాలను. కొలనునుండి దూరమైన పద్మము – చంద్రునినుండి దూరమైన రజని–వీని వంటిదే నిన్ను చూడజాలని నా యీ దుఃస్థితి. విరహవికలనై రేబవళ్ళు ఉన్నచోట తినక తిన్నచోట ఉండక తిరుగుచున్నాను. నీ విరహము నా గుండెను తినివేయుచున్నది. పగలు ఆకలి, రాత్రి నిద్ర కరవైనవి. నోట మాట వచ్చుట లేదు. ఏమి పల్కుటకును తోచుట లేదు. మనము కలసికొన్న తర్వాతనే నా యీ తపన చల్లారును. ఓ అంతర్యామీ! నా లోపలనే యుండి నన్నిట్లేల హింసించుచున్నావు. దయతో బైటికి వచ్చి నన్ను కలసికొనుము. ఈ మీరా నీ జన్మజన్మాల దాసి, నీ పాదముల పై పడుచున్నది.

సరిగా ఇట్టి–కాదు. ఇంతకు మించిన భావావేశము–భావపరంపర–గలిగిన ఆండాళ్ తల్లి అనర్ఘరచన – 143 పాశురములు గల గోదా శ్రీసూక్తి

యను నాయ్చ్చియార్ తిరుమొళి యంతయు దీర్ఘమైన కృష్ణవిరహవేదనా ప్రతిపాదనపరమే గదా! ఒక్క పాశురము మచ్చుకు:-

పా॥ విణ్ణీల మేలాప్పు విరిత్తాప్పోల్ మేక జ్గాళ్
తెణ్ణీర్ వేఙ్గడ తైవ్విరుమాలుమ్ పోన్దానే,
కణ్ణీర్కళ్ ములైక్కువట్టిల్ తుళిశోరచ్చేర్వేనై
పెణ్ణీర్మైయాడళిzక్కు మితు తమక్కోర్ పెరుమైయే.

-నాయ్చ్చియార్ తిరుమొళిz

నీలఘనశ్యాముడగు శ్రీవేంకటనాథునకు తన విరహవార్త నెరిగించి తోడితెమ్మని శ్రావణ మేఘములను గోదాదేవి యిట్లు ప్రార్థించుచున్నది:-

ఆకసమంతటను నీలవితానమువలె వ్యాపించిన ఓ శ్రావణ మేఘములారా! అన్ని వైపులను స్వచ్ఛ పుణ్యతీర్థములతో నిండియుండు వేంకటాచలమున నివసించు మాస్వామి సమానవర్ణులగు మీతో విచ్చేసిరా యేమి? కన్నీరు కుచాగ్రములపై జారగా విలపించుచున్న యీ యబల నిట్లు పీడించుట తగునా? ఇది యాతనికి ప్రతిష్ఠా కరమా?

5. అప్పనే యడలాళిzయానే యాళ్zకడలై క్కడైన్ద
తుప్పనే, ఉన్తోళ్కళ్ నాన్గుమ్ కణ్డిడ క్కూడు జ్గొలెన్ఱు,
ఎప్పొళుzతుమ్ కణ్ణనీర్ కొణ్డాని తువర్న్దు తువర్న్దు,
ఇప్పొళుzతే వన్దిడా యెన్నేళైzయే నోక్కువనే.

టీక:- అప్పనే= నా యప్పా! అడల్= (విరోధులను) అడల గొట్టెడి, ఆళిzయానే= సుదర్శనము గలవాడా; ఆళ్z= గంభీరమగు; కడలై= సముద్రమును; కడైన్ద= చిలికిన; తుప్పనే= బలిష్ఠుడా; ఉన్= నీ; తోళ్కళ్ నాన్గుమ్= భుజములు నాల్గును; కణ్డిడ+కూడుజ్గొల్+ఎన్ఱు= సేవింపవచ్చునా యని; ఎ+ పొళుzతుమ్= ఎపుడును; కణ్ణనీర్కొణ్డు= బాష్పములుకార్చుచు; ఆవి= ప్రాణము; తువర్న్దుతువర్న్దు= మిక్కిలి కృశించి; ఏళైzయేన్= చపలుడ నగు నేను; ఇ+పొళుzతే= ఇప్పుడే; వన్దిడాయ్+ఎన్ఱు= వచ్చి ప్రత్యక్ష మగుమా అని; నోక్కువన్= (ఎదురు) చూచుచున్నాను.

6. నోక్కి నోక్కి యున్నై క్కాణ్బాన్ యానెనతావియుళ్ళే,
నాక్కు నీళ్వన్ ఞాన మిల్లైనాడోఱు మెన్నుడైయ,
ఆక్కై యుళ్ళు మావియుళ్ళు మల్లపుఱత్తి నుళ్ళుమ్,
నీక్క మిన్ఱి యెఙ్గుమ్ నిన్ఱాయ్ నిన్నై యఱిన్దఱిన్దే.

టీక:- నాళ్+తోఱుమ్= ప్రతి దినమును; ఎన్నుడైయ= నాయొక్క; ఆక్కైయుళ్ళుమ్= శరీరమునను; ఆవియుళ్ళుమ్= ఆత్మయందును; అల్ల= అంతకంటె వేరైన; పుఱత్తినుళ్ళుమ్= ఇంద్రియములందును; నీక్కమ్+ఇన్ఱి= ఎడతెగక; ఎఙ్గుమ్= అన్ని వస్తువులలోను; నిన్ఱాయ్= ఉన్న ఓస్వామీ; నిన్నై= నిన్ను; అఱిన్దు+అఱిన్దు= చక్కగా తెలిసికొని; ఉన్నై= నిన్ను; కాణ్బాన్= చూచుటకై; నోక్కినోక్కి= నలుప్రక్కల చూచి; యాన్= నేను; ఞానమ్+ఇల్లై= జ్ఞానము లేక; ఎనతావి+ఉళ్ళే= నా యాత్మలోనే; నాక్కునీళ్వన్= ఆశించుచున్నాను.

వివ:- ఓ శ్రియఃపతీ! నా శరీరేంద్రియ ప్రాణాదులలో సర్వత్ర వ్యాపించిన నిన్ను జ్ఞాననేత్రముచే చక్కగా ననుభవించిన నేను నీ వీచర్మచక్షువు కగుపించ వని తెలిసికొనలేక యీ నేత్రములతోనే నిన్ను సేవింపవలె నని మిక్కిలి ఆశించుచున్నాను.

విశే:- విశ్వాంతర్యామి యైనను ఆ పరమాత్మ ఈ చర్మ నేత్రముల కగుపింపడు సుమా యనుటకీ శ్రుతిసూక్తి ప్రమాణము:-

శ్రు. "న మాంసచక్షు రభివీక్షతే తమ్."

7. అణి న్దఱిన్దు తేఱి త్తేఱి యా నెన తావియుళ్ళే
నిఱైన్ద ఞానమూ ర్తియాయై నిన్మల మాక వైత్తు

పిఱన్దుమ్ శెత్తుమ్ నిన్ఱిడఱుమ్ పెతైమైతీర్ న్దోళిzన్దేన్
నఱు న్దుళాzయి న్గణ్ణి యమ్మా నానున్నై క్కణ్డు కొణ్డే.

టీక:– నఱు= పరిమళించుచున్న; తుళాzయ్+కణ్ణి= తులసీమాలగల; అమ్మా= ఓ స్వామీ; నాన్= నేను; ఉన్నై= నిన్ను; కణ్డు కొణ్డు= మనసా సేవించి; అఱిన్దు+అఱిన్దు= (నీవే సర్వస్వము) అని తెలిసికొని; తేఱి+తేఱి= స్వస్థచిత్తుడనై; యాన్= నేను; నిఱైన్ద= నిండిన; జ్ఞానమూర్తియాయై= జ్ఞానస్వరూపుడ వగు నిన్ను; ఎనతావి యుళ్ళే= నా యాత్మయందు; నిన్మలమ్+ఆక= స్వచ్ఛముగా; వైత్తు= ఉంచి; పిఱన్దుమ్= పుట్టియు; శెత్తుమ్= చచ్చియు; నిన్ఱు= ఉండి; అడరుమ్= అల్లాడుచున్న; పేతైమై= అజ్ఞానమును; తీర్న్ఱు+ఒళిzన్దేన్= పోగొట్టుకొంటిని.

వివ:– తులసీపుష్ప మాలికాలంకృతుడ వగు నో స్వామీ, నిన్ను కన్నుల కరువు దీర సేవించి చేతినిండుగా పుష్పములను తెచ్చి నీ శ్రీపాదములను పూజించు కోర్కె గలదు. ఇంతే గాదు, తర్వాత ఆనందపరవశులమై నీ ముందు పాడి యాడునట్లు భక్తులమైన మా యెదుటకు విచ్చేయుము ప్రభూ!

విశే:– ఇట నీ పాశురము నర్థము సుసంగతము:–

పా॥ శీతక్కడలు ళ్ళ ముతన్న తేవకి
కోతైక్కుళ లాళ్ అశోతైక్కుప్పొత్తన్ద
పేతై క్కువి ప్పిడిత్తు చ్చువై త్తుణ్ణుమ్
పాతక్క మలఙ్గళ్ కాణీరే పవళవాయీర్ వన్దు కాణీరే.

"చల్లని క్షీరార్ణవమున బుట్టిన యమృతభోగ్య యగు శ్రీమహాలక్ష్మి వంటి వసుదేవుని యిల్లాలు దేవకి పుష్పాలంకృత కచభార యగు నాకు శ్రీకృష్ణుడను చిన్ని ముద్దులు మూటగట్టు శిశువు నంపెను. ఆ శిశువు కొంచెము పెరిగి పెద్దవాడై కాలిబొటనవ్రేలిని నోట బెట్టికొని తన శ్రీచరణామృతమును తానే యాస్వాదించుచున్నాడు. అట్టి నా స్వామి యొక్క చిగురుటాకునుబోలిన

దివ్యాధరమును గాంచు" దని తోడివారితో యశోద యీ పాశుర విషయమును పల్కుచున్నది.

8. కణ్డుకొ ణ్డెన్కైకళార నిన్ఱిరుప్పాతఙ్గళ్ మేల్,
ఎణ్డిశైయు ముళ్ళపూ క్కొణ్డేత్తి యుకన్దుకన్దు,
తొణ్డరోఙ్గళ్ పాడి యాడ చ్చూళ్z కడల్ ఞాలత్తుళ్ళే,
వణ్డుళాzయిన్ కణ్ణివేన్దే వన్దిడ కిల్లాయే,

టీక:– వణ్= అందమగు; తుళాzయ్క్కణ్ణి= తులసిమాల గల; వేన్దే= ఓస్వామి!; కణ్డుకొణ్డు= (విన్ను) సేవించి; ఎన్= నా; కైకళ్= చేతులతో; ఆర= (తృప్తి) కలుగగా; నిన్= నీ; తిరుప్పాతఙ్గళ్మేళ్= శ్రీపాదములమీద; ఎణ్+తిశైయుమ్+ఉళ్ళ= ఎనిమిది దిశలందును గల; పూ= పూవులను; కొణ్డు= తెచ్చి; (సమర్పించి); ఏత్తి= స్తుతించి; ఉకన్దు+ఉకన్దు= మిక్కిలి ఆనందించి; తొణ్డరోఙ్గళ్= దాసులమైన మేము; పాడి= (నీకీర్తి) పాడి; ఆడ= (నాట్యము)ఆడునట్లు; కడలమ్= కడలితో; శూళ్z= చుట్టబడియున్న; ఞానత్తుళ్ళే= భూలోకమునకు; వన్దిడకిల్లాయ్= రాకున్నావుగాదా!

వివ:– తులసీమాలాలంకృతుడ వగు మా స్వామీ! నీవీ లోకమున మాకు ప్రత్యక్షమయిన నెంత బాగుండును! నిన్ను సేవించిన మా చేతులతో తులసీమాలలు మొదలగు కుసుమమాలికలు తెచ్చి నీ పాదములపై సమర్పించి పరమప్రీతి పరవశులమై పాడుకొని నాట్యమాడుటకు కూడ వీలు కల్గియుండెడిది కదా! అయ్యో, మేమెంత మందభాగ్యులము!!!

9. ఇడకిలే నొన్ఱట్టకిల్లే నైమ్బులన్ వెల్లకిల్లేన్,
కడవ నాకి క్కాలన్తోఱు మ్పూప్పఱి త్తేత్తకిల్లేన్,
మడవెన్నెఞ్జమ్ కాతల్కూర వల్వినైయే సయర్పామ్,
తడవుకిన్ఱే నెఞ్గక్కాణ్బన్ శక్కర త్తణ్ణలైయే.

టీక:– ఇడకు= (పేదలకు) బిచ్చము పెట్టకపోతిని; ఒన్ఱు+అట్టకిల్లేన్= (దప్పికగల వారికి) నీరు గూడ ఈయనైతిని; ఐమ్+పులన్= పంచేంద్రియములను;

వెల్లకిల్లేన్= జయింపజాలనైతిని; కడవన్+ఆకి= (శాస్త్ర) వశ్యుడనై; కాలమ్+తోఱుమ్= సర్వకాలము లందును; పూ= పుష్పములను; పఱిత్తు= తీసి; ఏత్తకిల్లేన్= స్తుతింపనైతిని; మడమ్= పట్టుదల గల; ఎన్+నెఞ్జమ్= నా మనస్సున; కాతల్= ఆశ; కూర= పెరుగుచుండగా; వల్వినైయేన్= ఘోరపాపినగు నేను; అయర్ప్పాయ్= భ్రమించి; శక్కరత్తు= చక్రము గల; అణ్ణలై= స్వామిని; తడవుకిన్ఱేన్= తడవు (వెదకు) చున్నాను; ఎఙ్గు= ఎచ్చట; కాణ్బన్= (వానిని) సేవింతును.

వివ:– పేదలకు బిచ్చము పెట్టకపోగా వారి దప్పిక తీరుటకు, మంచి నీరైననీయలేదు, ఇంద్రియములను జయింపనైతిని. భగవంతుని పుష్పములతో పూజింపనైతిని. ఇట్లు కర్మజ్ఞాన భక్తు లెంత మాత్రమును లేకపోయినను సర్వేశ్వరుని సేవింపవలయు నని మాత్ర మాశించు నా కోరిక తీరు నుపాయము నాకు తెలియలేదు.

విశే:– ప్రపన్న జనకూటస్థు లగు ఆళ్వారులే యిట్లు పలుకుచుండ మన బోటివారి గతియేమి?

10. శక్కర త్తణ్ణలే యెన్ఱు తాళ్zన్దు కణ్ణీర్ తతుమ్బ
పక్కమ్నోక్కి నిన్ఱలర్ న్దేన్ పావియేన్ కాణ్గిన్ఱిలేన్
మిక్కజ్ఞానమూర్తియాయ వేతవిళక్కినై,ఎన్
తక్క ఞానక్కణ్కళాలే కణ్డు తళుzవువనే

టీక:– మిక్క= మిక్కుట మగు; ఞానమూర్తి+ఆయ= జ్ఞాన స్వరూపుడగు; వేతమ్= వేదము; విళక్కినై= తనను ప్రకాశింపజేసినట్లుండు సర్వేశ్వరుని; ఎన్= నా; తక్క= తగియున్న; ఞానమ్+కణ్కళలే= జ్ఞాననేత్రములతో; కణ్డు= అనుభవించి; తళుzవువన్= కౌగిలించుకొనినవాడనై; శక్కరమ్+అణ్ణలే+ఎన్ఱు= చక్రాయుధధారీ అని పిలిచి; తాళ్zన్దు= నమస్కరించి; కణ్ణీర్= బాష్పము; తళు(జు)మ్బ= కారునట్లు; పక్కమ్= నాల్గు ప్రక్కలు; నోక్కినిన్ఱు= చూచుచుండి; అలర్న్దేన్= భ్రమించితిని; పావియేన్= పాపిష్ఠుడ నగు నేను; కాణ్గిన్ఱిలేన్= చూడనివాడ నైతిని.

వివ:– వేదవేద్యు డగు సర్వేశ్వరుని భక్తితో మానససాక్షాత్కారము చేసికొనగల్గినాను, ఈ నేత్రములతో దర్శింపగోరి యెటు వచ్చుచున్నావో యని దశదిశలందును నిన్ను వెదకినను ఆ భాగ్యమునకు నోచుకొనని నా కంటికి నీవు కనిపించకపోతివి గదా!

11. తళుzవి నిన్ఱ కాతల్తన్నా త్తామరైక్కణ్ణన్ఱన్నై
కుళzవుమాడ త్తెన్కురుకూర్ మాఱన్ శడకోపన్శొల్,
వళుzవిలాత వొణ్డమిళ్z కళాయిరత్తుళిప్పత్తుమ్,
తళుzవ ప్పాడియాడవల్లార్ వైకున్ద మేఱువరే

టీక:– తళుzవినిన్ఱ= చేరియున్న; కాతల్తన్నాల్= ప్రీతిచే; తామరై+కణ్ణన్తన్నై= పుండరీకాక్షుని విషయమై; కుళzవుమ్= నిండిన; మాడమ్= మేడలు గల; తెన్= సుందర మగు; కురుకూర్= తిరునగరికి స్వామి యగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= పల్కినదియును; వళుzవు+ఇలాత= (ఒక భగవద్గుణము నైన) విడువక పేర్కొనునట్టి; ఒణ్= సుగ్రాహ్యార్థము కల; తమిళ్zకళ్= ద్రావిడ భాషాయగు మగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఇవై= ఈ పదియును; తళుzవ= (మదిలో) ధారణగల్గియుండునట్లు; పాడి= పాడి; ఆడవల్లార్= నృత్యముచేయదగినవారు; వైకున్దదమ్= శ్రీవైకుంఠమును; ఏఱువర్= పొందుదురు.

వివ:– దివ్యభవనోపశోభిత మగు కురుకాపురీప్రభువు శఠకోపయోగి భగవద్గుణానుభవ ప్రధానముగా శ్రియఃపతి విషయముగా ననుగ్రహించిన యీ పది పాశురములను కంఠధారణ చేసికొని గానము చేయగలవారు పరమపదమును తప్పక చేరుకొందురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

ఏఱాళుమిఱైయోనుమ్

అవ:– ఇంతటి విరహావస్థలో గూడ సర్వేశ్వరుడు తన వద్దకు రానందున వాడు వేక్షించిన వస్తువులు మాకు సైతము అక్కరలే దనుచున్నారు:–

1. ఏఱాళు మిఱైయోనుమ్ తిశైముకనుమ్ తిరుమకళుమ్,
కూఱాళుమ్ తనియుడమ్బున్ కులఙ్గులమా వశురర్కళై,
నీఱాకు మ్బుడియాక నిరుమిత్తు ప్పడైతొట్ట,
మాఱాళన్ కవరాత మణిమామై కుఱైవిలమే ॥

టీక:– ఏఱు+ఆళుమ్= వృషభవాహను డగు; ఇఱైయోనుమ్= రుద్రుడును; తిశైముకనుమ్= చతుర్ముఖుడును; తిరుమకళుమ్= శ్రీ మహాలక్ష్మియును; కూఱు= భాగముగా చేసికొని; ఆళుమ్= వాసముచేయు; తని= అద్వితీయ మగు; ఉడమ్బున్= శరీరము గలవాడును; ఆశురర్కళై= అసురులను; కులమ్కులమా= గుంపులు గుంపులుగా; నీఱు+ఆకుమ్బుడి+ఆక= భస్మ మగునట్లు; నిరుమిత్తు= నిర్మించి (సంకల్పించి); పడై= ఆయుధమును; తొట్ట= ధరించినవాడును; మాఱాళన్= బలిష్ఠుడు నైన సర్వేశ్వరుడు; కవరాత= ఆశించని; మణి= శ్లాఘ్యమయిన; మామై= కాంతిచేత; కుఱైవు+ఇలమ్= తక్కువ వారము కాము.

వివ:– వృషభవాహను డగు రుద్రుడును; చతుర్ముఖ బ్రహ్మయును, శ్రీమహాలక్ష్మియును ఆ సర్వేశ్వరుని దివ్య శరీరైక దేశమున నివసించుచున్నారు. తన దివ్యాయుధములతో అసురులను గుంపులుగుంపులుగా ఛేదించినవా డాపరాత్పరుడు. అట్టి శ్రియఃపతి నాదరింపని సర్వేశ్వరునితో నా కేమి లాభము?

2. మణి మామైకుఱై విల్లా మలర్మాత రుఱైమార్పన్,
అణిమా నత్తడవరైత్తో ళడలాళిz త్తడక్కైయన్,

పణిమాన మ్బిళైzయామే యడియేనై ప్పణికొణ్డ,
మణిమాయన్ కవరాత మడనెఞ్జాల్కు రైవిలమే.

టీక:– మణి= శ్లాఘ్య మగు; మామై= సౌందర్యముయొక్క; కుఱైవు+ఇల్లా= కొఱతలేనిదై; మలర్= పూవున (వసించు); మాతర్= (శ్రీ మహాలక్ష్మియను) స్త్రీ; ఉఱై= నివసించు; మార్పన్= వక్షస్థలముగలవాడును; అణి= అలంకారమై; మానమ్= దీర్ఘమై; తడమ్= విశాలమై; వరై= పర్వతమువలె (బలిష్ఠ మగు); తోళ్= భుజములు గలవాడును; ఆడల్= (శత్రువులను) అడలగొట్టు; ఆళిz= చక్రమును; తడమ్= విశాలమగు; కైయన్= శ్రీహస్తమున గల వాడును; పణి= కైంకర్యముయొక్క; మానమ్= సమృద్ధి; పిళైzయామే= తక్కువ గాకుండ; అడియేనై= దాసుడనైన నన్ను; పణికొణ్డ= కైంకర్యమున చేర్చుకొన్న వాడును; మణి= శ్లాఘ్యమగు; మాయన్= ఆశ్చర్యగుణయుక్తుడును అగు మాధవుడు; కవరాత= అపేక్షింపని; మడమ్= మృదువగు; నెఞ్జాల్= మనస్సుచే; కురైవు+ఇలమ్= (మేము) ప్రయోజనము లేని వారము.

వివ:– త్రిభువనసుందరి యగు ఇందిరాదేవిని వక్షస్సీమను తాల్చిన వాడును, పర్వతోపమ మహాభుజుడును, సదా శత్రు నిర్మూలకమగు సుదర్శనమును చేత బట్టినవాడును, నాకు సర్వవిధకైంకర్యములను అనుగ్రహించినవాడును నగు శ్రియఃపతి యుపేక్షించిన నా మనస్సుచే నా కెట్టి లాభమును లేదు.

3. మడనెఞ్జాల్కుఱై విల్లా మకళ్ తాయ్శెయ్ తొరుపేయ్చ్చి,
విడనెఞ్జములై శువైత్తమికుఞ్జాన చ్చిఱు కుళzవి,
పడనాక త్తణై క్కిడన్ద పరువరైత్తోళ్ పరమ్బురుడన్,
నెడు మాయన్ కవరాత నిఱైవివాల్కుఱై విలమే.

టీక:– మడమ్+నెఞ్జాల్= మృదుమనస్సు గలిగి; కుఱైవు+ఇల్లా= కొరత లేని; తాయ్మకళ్= తల్లి యశోద వేషమును; శెయ్తు= తాల్చి; ఒరు= ఒక; పేయ్చ్చి=

పిశాచి (పూతన) యొక్క; విడమ్+నెఞ్జమ్= గొప్పవిషము గల; ములై= తల్లిపాలను; శువైత్త= ఆరగించిన; మికుఞానమ్= గొప్పజ్ఞానము గల; శిఱుకుళzవి= చిన్నబిడ్డయును; పడమ్+నాకమ్+ అణై+కిడన్ద= పడగలు కల శేషుడను శయ్యపై పరుండువాడును; పరు= బలిసి; వరై= కొండవంటి వగు; తోళ్= భుజములు గల; పరమ్+పురుడన్= పరమపురుషుడగు; నెడుమాయన్= గొప్ప యాశ్చర్యభూతు డగు శ్రియఃపతి; కవరాత= కోరని; నిఱైవినాల్= (స్త్రీత్వ) పూర్తిచే; కుఱైవు+ఇలమ్= తక్కువవారము కాము.

వివ:– కంసుని పంపున యశోదరూపముతో వచ్చి తనకు విషమయ క్షీరము నొసగి చంపబూనిన పూతన ప్రాణము లొక్కగుక్కతో మ్రింగినవాడు గదా శ్రీకృష్ణుడు, అట్టి శేషశాయి పురుషోత్తము డుపేక్షించిన యీ జన్మతో నేమి ప్రయోజనము!

4. నిఱైవినాల్కుఱైవిల్లా నెడుమ్బణైత్తోళ్ మడప్పిన్నై
పొఱైయినా ల్కుమైయణైవాన్ పొరువిడైయే ళzడర్త్తుకన్ద,
కఱైయినార్ తువరుడుక్కై క్కడైయావిన్ కళిzకోఱ్కై,
శఱైయినాల్ కవరాత తళిర్నిఱత్తాల్కుఱై విలమే!

టీక:– నిరైవినాల్= పూర్తిచే; కుఱైవు+ఇల్లా= తక్కువలేనిదియు; నెడుమ్= పొడవై; పణై= బలసియున్న; తోళ్= భుజములు గలదియు; మడప్పిన్నై= మృదుప్రకృతి యునగు నప్పిన్నపిరాట్టియొక్క; ములై= స్తనమును; అణైపాన్= ఆలింగనము చేసికొనుటకై; పోరైయినాల్= క్షమచేత (క్షమించు); పొరు= యుద్ధమునకు వచ్చిన; ఏళ్zవిడై= ఏడు వృషభములను; అడర్త్తు= చంపి; ఉకన్ద= సంతోషించినవాడుమ; కఱయిన్= కర (మరక) లచే; ఆర్= నిండిన; తువర్= ఎర్రని; ఉడుక్కై= ఉడుపులుగలవాడును; కడైయావిల్= వెదురు గొట్టమును; కళిzకోల్= కొరడాయును; కై= కరమున గలవాడును; శఱైయినార్= (నడుమున) గంట గలవాడును నగు

శ్రియఃపతి; కవరాత= ఆశపడని; తళిర్నిఱత్తాల్= చిగురువంటి రంగునే; కుఱైవు+ఇలమ్= ప్రయోజనము లేని వారము.

వివ:– నప్పిన్నపిరాట్టిని (పిరాన్×పిరాట్టి) చేపట్టుటకై ఏడు వృషభములను సంహరించెను. అడవిలోని పండ్ల రసములు అంటుకొనిన చేతిమరకలు పడిన వస్త్రములు దాల్చెను. పాలు పిండుటకు వెదురుగొట్టమును, ఆవులను తోలుటకు కొరడాను చేతబట్టెను. నడుమునందు గంటను తాల్చి గోవులముందు నడచు చుండెను. ఇట్టి గోపాలుడుపేక్షించిన నా దేహ సౌందర్యలావణ్యములచే నా కేమియు ప్రయోజనము లేదు గదా!

విశే:– ఇట నీ పాశురార్థము శ్రీకృష్ణునిచే నుపేక్షిత యగు గోదాదేవి పడిన మన్మథావస్థను చక్కగా వ్యక్తము చేయునట్టిది. ఆమె తన సకురాంద్రతో నిట్టనును:–

పా॥ కణ్ణ నెన్నుమ్ కరున్దెయ్వమ్ కాట్చి ప్పడకి క్కిళప్పేనై
పుణ్ణిన్ పుళి ప్పెయ్ తాప్పోల ప్పుఱని న్టళzకు పేశాతే
పెణ్ణిన్ వఱు త్త మఱి యాత పెరుమానరైయిల్ పీతక
వణ్ణవాడై కొణ్డు ఎన్నై వాట్టమ్ తణియ వీశీరే.

(నాయ్చ్చియార్ తిరుమొళి)

శ్రీకృష్ణుడను పరదైవతమును దర్శించుకాంక్ష ప్రబలమగుచున్న నా యెదుట పైరులవలె పుండుమీద కారము చల్లినట్లు కటువాక్ప్రహారము చేయుచున్నారే? స్త్రీల దుఃఖము నెరిగి యుండని కృష్ణుని కటీతటి నున్న పీతాంబరమును దెచ్చి ఆ గాలి నాపై పడునట్లు చేసిననే నేడు నా ప్రాణము నిలచును సుడీ!

5. తళిర్ నిఱత్తా ఱ్కుఱై విల్లా త్తని చ్చిఱైయిల్ విళప్పుత్త,
కిళిమొళిzయాళ్ కారణమా క్కిళరరక్కన్నక రెరిత్త,

కళిమల ర్తుళాzయలఙ్కల్ కమళ్zముడియన్ కడల్ ఞాలత్తు,
అళిమిక్కాన్ కవరాత వఱివినా ల్కుఱై విలమే.

టీక:– తళిర్నిఱత్తాల్= స్నిగ్ధవర్ణముచే; కురైవు+ఇల్లా= తక్కువ లేనిదై; తని= క్రూరమైన; శిఱైయిల్= చెరలో (అశోకవనికలో); విళిప్పు+ఉత్త= (అందరిచే) పొగడ్తనందిన; కిళిమొళిzయాళ్= చిలుకపలుకులు గల సీతాదేవియొక్క; కారణమా= నిమిత్తముగా; కిళర్= వృద్ధి యగుచున్న; అరక్కన్= రక్కసు డగు రావణుని; నకర్= (లంకా) నగరమును; ఎరిత్త= దహించినవాడును; కడి= (తేనె) జారుచున్న; మలర్= పుష్పముగల; తుళాzయ్+అలఙ్గల్= తులసీమాలచే; కమళ్z= పరిమళించుచున్న; ముడియన్= కిరీటముగల వాడును; కడల్= సముద్రముచే చుట్టబడిన; ఞాలత్తు= భూమిలోని ప్రాణులపై; అళిమిక్కాన్= మిక్కిలి దయగలవాడును నగు స్వామి; కవరాత= ఆశింపని; అఱివినాల్= బుద్ధిచేత; కుఱైవు+ఇలమ్= కొరతగలవారముకాము.

వివ:– అశోకవనికలో చెరలో సీతాదేవి యున్నతరిని గూడ ఆమె చిలుక పలుకులు విని రాక్షసస్త్రీలు సైతము ముచ్చటపడువారు. అట్టి తన యర్థాంగలక్ష్మికిగాను రావణుని సమూలముగా జంపినవాడు గదా నా స్వామి! పరమ భోగ్యుడు, ఆశ్రితరక్షాదీక్షితుడును నగు నట్టివా డపేక్షింపని బుద్ధిచే నాకేమి రాభమ?

విశే:– ఇట శ్రీరామచంద్రునికి సీతాదేవిపైగల ప్రేయాతిశయమును వ్యక్తముచేయు నీశ్లోకభావము మననీయము. సీతను గాంచి వచ్చిన ఆంజనేయుని శ్రీరామచంద్రు డామె యోగక్షేమము లరసిన ఘట్టములోనిదీ శ్లోకము:–

శ్లో॥ మధురా మధురాలాపా కి మాహ మమ భామినీ,
మద్విహీనా వరారోహా హనుమన్! కథయస్వ మే॥

(శ్రీమద్రామాయణము)

మధురయు మధురభాషిణియు నగు నా ప్రియురాలు నా కేమి సందేశ మంపెనో వివరింపుమా! మద్విరహకాతరయై యామె యెట్లు వేగుచున్నదయ్యా?

శ్రీరామచంద్రుడు సీతాదేవిపై నెట్టి ప్రగాఢప్రేమను గలిగి యుండెనో చక్కగా చిత్రించిన దీక్రింది పద్యము. ఆమెను రావణుడు కొనిపోగా చెట్టు చెట్టును పుట్టపుట్టను వెదకుచు విలవిలలాడుచు శ్రీరామచంద్రమూర్తి తన యాత్మీయుడు తోబుట్టువు లక్ష్మణస్వామితో పల్కిన పల్కులివి:–

ప॥ ఏ జనకాత్మజన్, దశరథేశ్వరు కోడల, రాముభార్య సుం
దో జనులార! యడ్డపడరో సురలార! సురారికంచు – నం
భోజదళాక్షి శైలవనభూముల దాటుచు భీతి నేగుచో
నీ జలరాశిఁజూచి మది నెంతకలంగెనొ యేమి సేయుదున్!

(భాస్కరరామాయణము)

6. అఱివినా ల్కుఱై విల్లా వకల్ఞాల త్తవరఱియ,
నెఱియెల్లా మెడుత్తురైత్త నిఱై ఞాన త్తొరుమూర్తి,
కుఱియ మాణురు వాకిక్కొడుఙ్గోళాల్ నిలఙ్కొణ్డ,
కిఱి యమ్మాన్ కవరాత కిళరొళియా ల్కుఱై విలమే.

టీక:– అఱివినాల్= బుద్ధిచే; కుఱైవు+ఇల్లా= కొరతలేని; అకల్= విశాలమగు; ఞాలమ్+అవర్= భూమిలోనివారు; అఱియ= తెలిసికొనునట్లు; నెఱి+ఎల్లామ్= (కర్మజ్ఞానాదు లగు) ఉపాయములన్నియు; ఎడత్తు+ఉరైత్త= ఎత్తి యుపదేశించిన వాడును; నెడు ఞానత్తు= అమేయజ్ఞానవంతుడును; ఒరుమూర్తి= విలక్షణశీలుడును; కుఱియ= పొట్టి; మాణు+ఉరు+ఆకి= బ్రహ్మచారివేషము దాల్చి; కొడు= కృత్రిమమైన; కోళాల్= పరిగ్రహముచే; నిలమ్= నేలను; కొణ్డ= (కై) కొన్న; కిఱి= ఉపాయము గల; అమ్మాన్= స్వామి; కవరాత= ఒల్లని; కిళర్= వర్ధిలుచున్న; ఒళియాల్= తేజస్సుచే; కుఱైవు+ఇలమ్= కొఱమాలినవారము.

వివ:– కర్మజ్ఞానభక్తు లుపదేశించిన జ్ఞానాధికుడు శ్రీకృష్ణుడు. పొట్టిరూపుతో బలిచక్రవర్తిని మూడడుగు లడిగి మూడులోకములను ఆక్రమించుకొన్న త్రివిక్రమస్వామి వామనుడు. ఇట్టి యవతారములు దాల్చిన శ్రియఃపతి యనాదరించిన యీ తేజస్సుచే నా కేమియు లాభములేదు.

7. కిళరొళి యాల్కుఱై విల్లా వరియురువాయ్ క్కిళర్ న్దెళుzన్దు
కిళరొళియ విరణియణ తకల్ మార్వమ్ కిళిzత్తుకన్ద,
వళ రొళియ కనలాళిz మలమ్బురియన్, మణినీల
వళ రొళియాన్ కవరాత వరివళైయా ల్కుఱై విలమే.

టీక:– కిళర్+ఒళియాల్= వర్ధిల్లుచున్న తేజస్సుచే; కుఱైవు+ఇల్లా= తక్కువ లేని; అరి+ఉరువు+ఆయ్= (నర) హరిరూపియై; కిళర్న్దు+ఎళు(జు)న్దు= ఉప్పొంగి లేచి; కిళర్+ఒళియ= వృద్ధి యగుచున్న తేజస్సుగల; ఇరణియతు= హిరణ్యకశిపుని; అకల్ మార్వమ్= విశాల వక్షస్థలమును; కిళిzత్తు= చీల్చి; ఉకన్ద= సంతోషించినవాడును; వళర్+ఒళిzయ= పెరుగునట్టి తేజస్సుగల; కనల్= నిప్పులు గ్రక్కు; ఆళిz= చక్రమును; వలమ్బురియన్= వలమురి (శంఖము)ను గలిగి; మణి= శ్లాఘ్యమగు; నీలమ్= నీలమణివలె; వళర్= వృద్ధి యగు; ఒళియాన్= కాంతి గలవాడును అగు శ్రియఃపతి; కవరాత= ఆశింపని; వరి= విలక్షణ మగు; వళైయాల్= వలయములచే; కుఱైవు+ఇలమ్= న్యూనతగలవారము కాము.

వివ:– గొప్ప తేజస్సు గల నరసింహస్వామిగా నవతరించి హిరణ్యకశిపుని నిర్మూలించినట్టి శ్రియఃపతి యుపేక్షించిన కంకణములు నాకెందుకు పనికి వచ్చును!

8. వరివళైయా ల్కుఱై విల్లాప్పెరు ముళzక్కాలడఙ్గారై,
ఎరియళzలమ్బుక పూతి యిరు నిలము న్దుయర్ తవిర్త,
తెరివరియ శివన్పిరమ నమరర్కోన్ పణి న్దేత్తుమ్,
విరిపుకళాzన్ కవరాత మేకలైయా ల్కుఱై విలమే.

టీక:– అణఙ్గారై= (తన) కణగని శత్రువు యెదలలో; ఎరి= జ్వలించుచున్న; అళzలమ్= భయ మను నిప్పు; పుక= ప్రవేశించునట్లు; వరి= గీతలుగల; వళైయాల్= శంఖముచేగలిగిన; కుఱైవు+ఇల్లా= తక్కువ లేని; పెరు= గొప్ప; ముళzక్కాల్= ధ్వనిచే; ఊతి= ఊది; మున్= మునుపు; ఇరు= విశాలమగు; నిలమ్= భూమియొక్క; తుయర్= భారమును; తవిర్త= పోగొట్టిన వాడును; తెరివు+అరియ= దురభిమానముగల; శివన్= శివుడును; పిరమన్= బ్రహ్మయును; అమరర్కోన్= దేవేంద్రుడును; పణిన్దు= నమస్కరించి; ఏత్తుమ్= స్తుతింపదగినవాడును; విరి= అంతట వ్యాపించియున్న; పూకళాzన్= కీర్తిగలవాడును నగు శ్రియఃపతి; కవరాత= ఆశింపని; మేకలైయాల్= మేఖలతో (మొలనూలు); కుఱైవు+ఇలమ్= కొఱమాలినవారము.

వివ:– దుర్యోధనాదులు హడలిపోయి హతమారునట్లు శ్రీపాంచజన్యము నూది భూభారమును పోగొట్టినవాడును, బ్రహ్మరుద్రాదులచే పొగడదగిన కల్యాణగుణములు గలవాడును నగు శ్రియఃపతి యనాదరించిన ఈ మేఖలతో నాకిక పనియేమి?

9. మేకలైయా ల్కుఱై విల్లా మెలి వుత్త వకలల్ల్,
పోకమకళ్ పుకళ్z త్తన్దై విఱల్వాణన్ పుయమ్ తణిత్తు
నాకమిశై త్తుయిల్వాన్పో లుల కెల్లామ్ నన్గొడుఙ్గ,
యోకణైవాన్ కవరాత వుడమ్బినా ఱ్కుఱై విలమే.

టీక:– మేకలైయాల్= మొలనూలిచే; కుఱైవు+ఇల్లా= తక్కువ లేనిదియు; మెలిపు+ఉత్త= మృదుస్వభావము గలదియు; అకల్= విశాల మగు; అల్కుల్= కటితటి గలదియు; పోకమ్= భోగయోగ్యురాలును అగు; మకళ్= (ఉషయను) కన్యకు; పుకళ్z= కీర్తిగల; తన్దై= తండ్రియును; విఱల్= బలిష్ఠుడురు నగు; వాణన్= బాణాసురుని; పుయమ్= భుజములను; తుణిత్తు= ఛేదించి; నాకమ్+మిశై= ఆదిశేషునిపై; తుయిల్వాన్పోల్= నిద్రపోవునట్లు; ఉలకు+ఎల్లామ్= లోకమంతయును; నన్గు=

చక్కగా; ఒడుఙ్గ= తన్ను చేరునట్లు; యోకు= యోగనిద్రను; అణైవాన్= పొందినవాడును నగు శ్రియఃపతిని; కవరాత= కోరని; ఉడమ్బినాల్= శరీరముతో; కురైవు+ఇలమ్= ప్రయోజనము లేని వారమే.

వివ:– ఉషాకుమారి తండ్రి యగు బాణాసురుని వేయి భుజములను ఛేదించినవాడై శేషాహిపై పరుండి జగద్రక్షణోపాయమును యోచించునట్టి ఆ శ్రియఃపతి యంగీకరింపని శరీరము లేకపోయినను నాకు లోపములేదు.

10. ఉడమ్బినా ల్కుఱై విల్లా వుయిర్ పిరిన్ద మలైత్తుణ్డమ్,
కిడన్దనపోల్ తుణిపలనా వశురర్ కుళాzమ్ తునిత్తుకన్ద,
తడ మ్బునలశడై ముడియ న్దని యొరుకూ అమర్న్దుఱైయుమ్,
ఉడమ్బుడై యాన్ కవరాత వుయిరినా ల్కుఱై విలమే.

టీక:– ఉయిర్= ప్రాణము; పిరిన్ద= వదలిన; మలై+తుణ్డమ్= పర్వతఖండము; కిడన్దనపోల్= ఉన్నట్లున్న; ఉడమ్బినాల్= శరీరముచే; కురైవు+ఇల్లా= కొరత లేని; (గొప్ప శరీరము గల) ఆశురర్కుళాzమ్= అసురులగుంపును; పలతుణి= పలు తునకలుగా; తుణిత్తు= ఖండించి; ఉకన్ద= సంతోషించినవాడును; తడమ్= విస్తీర్ణమగు; పునల= జలముగల గంగను; శడై= జడను; ముడియన్= శిరస్సున గల రుద్రుడును; తని= వేరుగా; ఒరుకూర్= ఒక భాగమున; అమర్న్దు= అమరియుండి; ఉఱైయుమ్= నిత్యవాసము చేయుచున్న; ఉడమ్బు+ఉడైయాన్= శరీరము గల శ్రియఃపతి; కవరాత= వాంఛింపని; ఉయిరినాల్= ఆత్మలచే; కుఱైవు=ఇలమ్= ప్రయోజనముగలవారము కాము.

వివ:– పర్వతములను బోలిన రక్కసులను తునాతునకలు చేసినవాడును, రుద్రుని తన శరీరమున నుంచుకొని రక్షించినవాడును నగు శ్రియఃపతి కుపయోగింపని ఈ యాత్మ నా కెందుకు?

11. ఉయిరినాల్కుఱై విల్లా వుల కేళ్zతన్ను ళ్ళొడుక్కి,
తయిర్వెణ్ణె యుణ్డానై త్తడఙ్గురుకూర్చ్చడకోపన్,
శెయిరిల్ శొల్లి శైమాలై యాయిరత్తు ళిప్పత్తాల్,
వయిరఞ్జేర్ పిఱ ప్పఱుత్తు వైకున్దమ్ నణ్ణువరే.

టీక:– ఉయిరినాల్= ప్రాణులచే; కుఱైవు+ఇల్లా= తక్కువలేని; (సమృద్ధమైన) ఏళుz+ఉలకు= సప్తలోకములను; తన్నుళ్= తనలో; ఒడుక్కి= అణచినవాడును; తయిర్= పెరుగును; వెణ్ణెయ్= వెన్నను; ఉణ్డానై= ఆరగించువాడును అగు శ్రియఃపతి విషయముగా; తడమ్= విశాల మగు; కురుకూర్= తిరునగరికి ప్రభువగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= పలికినదియును; శెయర్+ఇల్= దోషములేనిదియును; ఇశై= గానబద్ధమై!; మాలై= శబ్దగ్రథనరూపమగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఇ+పత్తాల్= ఈ దశకముచే; వయిరమ్ శేర్= దార్ఢ్యము గల; పిఱప్పు= సంసారమును; అరుత్తు= త్రెంచి; వైకున్దమ్= శ్రీవైకుంఠమును; నణ్ణువర్= పొందుదురు.

వివ:– ప్రాణులతో నిండిన సర్వలోకములు రక్షించువాడును, గోపికల యిండ్లలో నవనీతాదులు భుజించువాడును నగు శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారులు సాయించిన యీ పది పాశురములను భక్తితో పఠించినవారు జన్మజరా మరణరూప సంసారచక్రమునుండి తప్పించుకొని పరమపదమును పొందుదురు!

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

నణ్ణాతార్ ముఱువలిప్ప

అవ:– స్వామి విశ్లేషమైన సహింపగలను గాని సంసారుల సహవాసమును మాత్రము సహింపలే ననుచున్నారు:–

1. నణ్ణాతార్ ముఱువలిప్ప నలుత్తార్ కరైన్దేఙ్గ,
ఎణ్ణారా త్తుయర్విళైక్కు మివై యెన్న వులకియత్కై,
కణ్ణాళా కడల్ కడైన్దా యునకళత్కే వరు మ్పరిశు,
తణ్ణావా తడియేనై ప్పణికణ్ణాయ్ శామాఱే.

టీక:– నణ్ణాతార్= శత్రువులు; ముఱువలిప్ప= నవ్వునట్లును; నల్= అనుకూలు రగు; ఉత్తార్= బంధువులు; కరైన్దు= మనసు కరిగి; ఏఙ్గ= దుఃఖించునట్లును; ఎణ్ణారా= తలప నశక్యమైన; తుయర్= దుఃఖములను; విళైక్కుమ్= కలిగించెడి; ఉలకు= (లోకు) లోకములయొక్క; ఇవై= ఈ; ఇయర్కై= స్వభావము; ఎన్న= ఎట్టిది; కణ్ణాళా= ఓ దయాళూ!; కడల్= సముద్రమును; కడైన్దాయ్= చిలికిన వాడా !; ఉనకళల్కే= నీ తిరువడియందే; వరుమ్+పరిశు= వచ్చి చేరునట్లు; తణ్ణావాతు= ఆలసింపక; అడియేనై= దాసుడ నగు నాకు; శామాఱు= చచ్చు (మరణించు) విధానమును; పణికణ్డాయ్= చెప్పుమా.

వివ:– లోకమున నొకని కొక విపత్తు కలుగునపుడు కనికరము చూపక శత్రువులు వీనికి తగిన శాస్తి జరిగినదని ఆనందింతురు. కాని వాని బంధువులు దుఃఖింతురు. ఇట్టి యపార దుఃఖకర మగు ఈ సంసారము ఇక నా కసహ్యమైనది. కాన పరమదయాళు వగు నీవు నా సంసారము శీఘ్రముగా నివర్తింపజేసి నీ శ్రీపాదములందు చేర్చుకొనుము.

2. శామాఱు ఙ్గెడు మాఱుమ్ తమరుత్తార్ తలై త్తలై ప్పెయ్తు,
ఏమాఱి క్కిడ న్దలత్తు మివై యెన్నవులకియత్కై,
ఆమా ఱొన్ఱఱియేనా నరవణైయా యమ్మానే,
కూమాఱే విరై కణ్డా యడియేనై క్కుఱిక్కొణ్డే.

టీక:– శామాఱుమ్= చనిపోవు విధమును; కెడుమాఱుమ్= చెడిపోవు విధమును (చూచి); తమర్= జ్ఞాతులును; ఉత్తార్= బంధువులును; తలై+తలై+పెయ్తు= పైపైనపడి; ఏమాఱి= దుఃఖించి; కిడన్దు= ఉండి; అలత్తుమ్= అరచుచున్న; ఉలకు= లోకముయొక్క; ఇవై= ఈ; ఇయర్కై= స్వభావము; ఎన్న= ఎట్టిది; ఆమాఱు= ఈ దుఃఖమును పోగొట్టెడి విధము; ఒన్ఱు= ఒకటియును; నాన్= నేను; అఱియేన్= ఎరుగును; అరవణై+ఆయ్= అనంతశాయి వైన; అమ్మానే= ఓ స్వామీ; కుఱి+కొణ్డు= (నా దుఃఖ నివృత్తికి) ఉపాయము విచారించి; అడియేనై= దాసుడ నైన నన్ను; కూమాఱు= నీ వద్దకు పిలచుకొను విధమును (చూచుటకు); విరైకణ్గాయ్= త్వరపడుమా!

వివ:– ఓ శేషశాయీ! ఒకనికి మరణము కలిగినను, ఐశ్వర్యము కలిగినను దానిని జూచి వాని బంధువులందరు మిక్కిలి దుఃఖంతురు, ఇట్టి దుఃఖకరమగు సంసారమున నేనుండలేను గాన శీఘ్రముగ నన్ను నీ వద్దకు చేర్చుకొనుము!

విశే:– ఈ సంసారబాధ పరాకాష్ఠ ఇట్లు వర్ణితము:–

శ॥ రాజ్యాద్భ్రంశో వనేవాస స్సీతా నష్టా హతో ద్విజః
ఈదృశీయం మమాలక్ష్మీ ర్నిర్దహే దపి పావకమ్ !

(శ్రీమద్రామాయణము)

సీతను పోగొట్టుకొనిన శ్రీరామచంద్రుడు తన ప్రియసుహృత్తు ప్రియసోదరుడు నగు లక్ష్మణునితో నిట్లనుచున్నాడు:– ముందు రాజ్య భ్రంశమా,

తర్వాత వనవాసమా, ఆ పైన సీత కనుపింపక పోవుటయా, చివరకు పితృసము డగు జటాయువు మరణించుటయా! ఇట్టి నా యీ అభాగ్యపరంపర సర్వమును దహించు అగ్నిహోత్రుని గుండెను గూడ దహించి తీరును గదా!

3. కొణ్డాట్టుమ్ కులమ్ పునైవుమ్ తమరుత్తార్ విళుzనితియుమ్
వణ్డార్ పూఙ్కుళzలాళు మ్మనై యొళిzయ వుయిర్మాయ్తల్;
కణ్డత్తే నులకియఱ్కై కడల్వణ్ణా వడియేనై
ప్పణ్డే పోఙ్కరుతా తున్న డిక్కే కూవిప్పణి కొళ్ళే.

టీక:– కొణ్డాట్టుమ్= కొనియాడుటను; కులమ్పునై పుమ్= ఆఖిజాత్యమును; తమర్= జ్ఞాతులును; ఉత్తార్= బంధువులును; విళుz= తానేవచ్చుచున్న; నితియుమ్= నిధిని; (సంపదను) వణ్డు= తుమ్మెదలచే; ఆర్= నిండిన; పూ= పుష్పాలంకృతమగు; కుళzలాళుమ్= కొప్పుగల భార్యను; మనై= గృహమును; ఒళిzయ= (ఇవన్నియు) వదలి; ఉయిర్= ప్రాణము; మాయ్కై= పోవుటయను; ఈ= ఈ; ఉలకు+ఇయఱ్కు= లోకస్వభావమును; కణ్డు= కని; (చూచి) ఆత్తేన్= సహింపను; కడల్వణ్ణా= సముద్ర వర్ణముగల శ్రీపతీ; ఆడియేనై= దాసుడగు నన్ను; పణ్డేపోల్= పూర్వమువలె; కరుతాతు= ఎంచక; కూవి= పిలచుకొని; ఉన్+అడిక్కే= నీ శ్రీపాదమందే; పణి= పని (కైంకర్యము); కొళ్= స్వీకరింపుము.

వివ:– శ్రీనివాసా! దారపుత్రగృహక్షేత్ర సంపదాదులు సర్వము విసర్జించి చివరకు మృత్యువు క్రూరదంష్ట్రల కెర యగు లోకుల స్వార్థ సంకుచితబుద్ధిని నేను చూడజాలను కాన త్వరగా నన్ను నీ వద్దకు చేర్చుకొని నీ పాదపరిచర్యాప్తి నను గ్రహింపుమా.

4. కొళ్ళెన్ఱు కిళర్ న్దెళుzన్ద పెరు ఞ్చెల్వమ్ నెరుప్పాక
క్కొళ్ళెన్ఱు తమమూడు మివై యెన్న పులకియఱ్కై,

వళ్ళలే మణివణ్ణా వునకళఱ్కేవరు మ్పరిశు
వళ్ళల్ శెయ్తడియేనై యునతరుళా ల్వాఙ్గాయే.

టీక:– కొళ్+ఎన్ఱు= స్వీకరింపు మని; కిళర్న్దు= పెరిగా; ఎళు(ఱు)న్ద= వచ్చిన; పెరుమ్+శెల్వమ్= గొప్ప సంపద; నెరుప్పు+ఆక= నిప్పు వంటిది (బాధాకరము) కాగా; కొళ్+ఎన్ఱు= (గ్రహింపుమని ఒకడు) కోరినచో; తమమ్= అజ్ఞానము; మూడుమ్= కప్పుచున్న; ఇవై= ఈ; ఉలకియఱ్కై= లోకస్వభావము; ఎన్న= ఎట్టిది; వళ్ళలే= ఉదారుడా!; మణివణ్ణా= మంచి దేహకాంతి గలవాడా; ఉనకళzఱ్కే= నీ శ్రీచరణములందే; వరుమ్+పరిశు= వచ్చిచేరునట్లు; వళ్ళల్= ఔదార్యమును; శెయ్తు= చూపి; అడియేనై= దాసుడ నగు నన్ను; ఉనతు+అరుళాల్= నీదైనకృపచే; వాఙ్గాయ్= (కై) కొనుమా!

వివ:– సుందరుడ వగునో ఇందిరాపతీ! ఎంత ధనసంపదయైన అయా చితముగా వచ్చినచో అది రక్షణవ్యయ విషయమున మిక్కిలి దుఃఖమునే కల్గించునని ఎరిగియు అజ్ఞానముచే మరల దానినే కోరుచున్న లోకులతీరు నాకు నచ్చలేదు. కాన నీ సహజవాత్సల్య శీలముచే త్వరగా నన్ను స్వీకరింపుము.

5. వాఙ్గునీర్ మలరులకిల్ నిఱ్పనవుమ్ తిరివనవుమ్
ఆఙ్గుయిర్కళ్ పిఱప్పిఱప్పు ప్పిణి మూప్పాల్ తకర్ ప్పుణ్ణుమ్,
ఈఙ్గితన్మేల్ వెన్నరక మివైయెన్న వులకియఱ్కై,
వాఙ్గైనైనీ మణివణ్ణా వడియేనై మఱుక్కేలే.

టీక:– వాఙ్గు= చుట్టుకొనియున్న; నీర్= నీరు గల; మలర్= నాభికమలమున పుట్టిన; ఉలకిల్= లోకములోని; నిఱ్పనవుమ్= స్థావరములును; తిరివనవుమ్= తిరుగునవియు (జంగమములు) నగు; ఆఙ్గు= అచటనున్న; ఉయిర్కళ్= ప్రాణులు; ఈఙ్గు= ఈ లోకమున; పిఱప్పు= జన్మము; శిఱప్పు= మరణము; పిణి= వ్యాధి; మూప్పాల్= వార్ధకము= వీనిచే; తకర్ప్పు+ఉణ్ణుమ్= బాధపడుదురు;

ఇతన్+మేల్= దీని తర్వాత; వెమ్= క్రూరమగు; నరకమ్= నరకము (పొందుదురు); ఇవై= ఈ; ఉలకియఱ్కై= లోకస్వభావము; ఎన్న= ఎట్టిది; మణివణ్ణా= శ్లాఘ్యమైన కాంతిగల ఓ స్వామీ; ఎనై= నన్ను; వాఙ్గ= స్వీకరింపుము; అడియేనై= దాసుడ నగు నన్ను; మఱుక్కేలే= మరచి పోవకు సుమా.

వివ:– లోకులు ఇచ్చట నున్నంతవరకు జన్మవ్యాధి జరావిపత్తి మరణాదుల యుపద్రవము పొందుదురు. తర్వాత నరకబాధలను పడుదురు. వీరి బాధలను చూడజాలను. కాన ఇక నన్ను స్వీకరింప ననుగ్రహింపుము.

6. మఱుక్కి వల్వలై ప్పడు త్తిక్కుమైత్తిట్టు క్కొన్ఱుణ్బర్,
అఱప్పొరుళై యఱిన్దోరారివైయెన్న వులకియల్కై,
వెఱిత్తుళప ముడియానే వినైయేనై యునక్కడిమై
అఱక్కొణ్డాయ్, ఇనియెన్నా రముతే కూయరుళాయే.

టీక:– మఱుక్కి= భ్రమ పెట్టి; వల్= కఠినమైన; వలై= వలలో; పడుత్తి= పడవేసి; కుమైత్తిట్టు= బాధించి; కొన్ఱు= చంపి; ఉణ్బర్= వాని ధన మనుభవింతురు; పొరుళై= ఉపాయమును; అఱిన్దు= తెలిసికొని; ఓరాల్= అనుసంధింపరు; ఇవై= ఈ; ఉలకు+ఇయఱ్కై= లోకస్వభావము; ఎన్న= ఎట్టిది?; (కాన) వెఱి= పరిమళించుచున్న; తుళపమ్= తులసీమాలను; ముడియానే= కిరీటమున గలవాడా; వినైయేనే= పాపినైన నన్ను; ఉనక్కు= నీకు; అఱ= పూర్ణముగా; అడిమె కొణ్డాయ్= దాస్య పరచుకొంటివి; ఎన్+ఆరముతే= అమృతమువలె భోగ్యభూతుడా; ఇవి= ఇకనైన; కూయ్+అరుళాయే= పిలచుకొన ననుగ్రహింపుము.

వివ:– లోకులు కొందరు ధనవంతునివద్దకు పోయి నీ సొమ్ముకై దొంగలు వచ్చుచున్నారని భయపెట్టి మాయచేసి వానిని వశపరచుకొందురు. ఆ ధనము తాము పలు కుట్రలు పన్ని కాజేసి వాని కివ్వక బాధపెట్టుచు చివరకు చంపియే వేసెదరు. ఈ లోకరీతి సహింపక నేను నీ దాసుడ నైనాను. ఇక నైన నన్ను నీ వద్దకు పిలచుకొనుము.

7. ఆయే యివ్వులకత్తు నిఱ్పనవుమ్ తిరివనవుమ్,
నీయే మత్తొరుపొరుళు మిన్ఱినీ నిన్ఱమైయాల్,
నోయే మూప్పిఱప్పిఱప్పు ప్పిణియే యెన్ఱివై యొళిzయ;
క్కూయే కొళ్ళడియేనై క్కొడువులకమ్ కాట్టేలే.

టీక:– మత్తు+ఒరుపొరుళుమ్= నీకు శరీరము కాని వస్తువు; ఇన్ఱియే= లేకనే; ఇ+ఉలకత్తు= ఈ లోకమునందలి; నిఱ్పనవుమ్= స్థావరమునకును; తిరివనవుమ్= జంగమమునకును; నీయే+ఆయ్= అంతరాత్మవై; నిన్ఱమైయాల్= ఉండుటచేతను; నీయే= (సర్వ నిర్వాహకుడవగు) నీవే; నోయ్= (మనో) వ్యాధి; మూప్పు= ముప్పు; (వార్ధకము) పిఱప్పు= జన్మము; ఇఱప్పు= మరణము; పిణి= (శరీర) వ్యాధి; ఎన్ఱు+ఇవై= అను వీనిని; ఒళిzయ= నశింపచేసి; అడియేనై= దాసుని; కూయేకొళ్= పిలచుకొనుము; కొడు= క్రూరమగు; ఉలకమ్= లోకమును; కాట్టేల్= నాకు చూపింపకుండుమా.

వివ:– స్వామీ, సర్వలోకాంతర్యామి వగు నీవు నా జన్మవ్యాధి జరామరణాదులు పోగొట్టి యీ భయానకలోకమున నుంచక నీ వద్దకు పిలచుకొనుమా!

8. కాట్టి నీకరన్దుమిళుzమ్ నిలనీర్ తీ విశుమ్బు కాల్,
ఈట్టి నీవైత్తమైత్త విమైయోర్వాళ్z తని ముట్టై,
క్కోట్టైయిల్ కళిzత్తెన్నై యున్ కొళుzఞ్శోతి యుయరత్తు,
క్కూట్టెరియ తిరువడిక్క ళెఞ్ఞాన్ఱు కూట్టుతియే !

టీక:– నీ= నీవు; కాట్టి= సృష్టించి చూపి; కరన్దు= (ప్రళయమున తన యుదర మున) దాచి; ఉమిళుzమ్= బయలు పరచుచున్న; నిలమ్= భూమి; నీర్= జలము; తీ= అగ్ని; విశుమ్బు= ఆకాశము; కాల్= గాలి; (వీనిని) ఈట్టి= గుంపుగా, చేర్చి; నీ= నీవు; వైత్తు+అమైత్త= స్థాపించి యుంచినదియును; ఇమైయోర్= దేవతలు;

వాళ్zకై= సుఖనివాసముచేయునట్టియునగు; తని= విలక్షణ మగు; ముట్టై= అణ్డమను; కోట్టైయిల్= కోటనుండి; కళిzత్తు= విడిపించి; ఎన్నై= నన్ను; ఉన్= నీ; కొళుzమ్+శోతి= మిక్కిలితేజోమయమగు; ఉయిరత్తు= మేలి పరమపదమందలి; కూట్టు+ఆరియ= పొందనశక్య మగు; తిరు+అడిక్కణ్= శ్రీచరణ సమీపమునకు; ఎఞ్ఞాన్ఱు= ఎప్పుడు; కూట్టుతి= పిలుచుకొని పోనున్నావు.

వివ:– ఈ బ్రహ్మాండము నీవు సృష్టించి రక్షించినది. పృథివ్యాదిపంచ భూతములకు నిలయము, బ్రహ్మాదులకు వాసస్థానము. యథేచ్ఛగా రాకపోకలు జరుపుట కశక్యమగు కోటవలె నున్నది. ఇట్టి దీనినుండి నన్ను విడిపించి అమేయదివ్యతేజోవిరాజితమగు పరమపదమందలి నీ శ్రీచరణముల క్రింది రేణువుగా నన్నెప్పుడు స్వీకరింతువోగదా!

విశే:– సూర్యచంద్రాదులను ప్రతికల్పమునను దాత సృష్టించుననుట కీ శ్రుతి సూక్తి ప్రమాణము:–

శ్రు॥ సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్.

9. కూట్టుతినిన్ కురైకుళzల్క ళిమైయోరుమ్ తొళాzవకై శెయ్తు
ఆట్టుతి నీయరవణై యా యడియేను మతు వఱివన్
వేట్టై యెల్లామ్ విడుత్తెన్నై యున్నిరువడియే శుమ న్దుళల;
క్కూట్టరియ తిరువడిక్కట్ క్కూట్టినైనాన్ కణ్డేనే.

టీక:– నిన్= నీ; కురై= (ఆభరణములతో) మెరయుచున్న; కళzల్కళ్= శ్రీపాదములందు; కూట్టుతి= ఇష్టమైనచో చేర్చుకొందువు; ఇమైయోరుమ్= ఇతరులు (దేవత లయినను); తొళాzవకై= ఆశ్రయింపకుండునట్లు చేసి; నీ= నీవు; ఆట్టుతి= భ్రమింప జేయుదువు; అరవణై యాయ్= ఓ యనంతశాయీ; అడియేనుమ్= దాసుడనగు నేను కూడ; అతు= ఆ విధమును; అఱివన్= ఎరుగుదును; వేట్టై+ఎల్లామ్= సంసారబంధ మంతయు; విడిత్తు= విడిపించి; ఎన్నై= నన్ను; ఉన్

తిరువడియే= నీ శ్రీపాదములనే; శుమన్దు= ధరించి; ఉళzల= సంచరించునట్లు; కూడు+అరియ= పొందనశక్యమగు; తిరువడిక్కళ్= శ్రీపాదములందు; కూట్టినై= చేర్చుకొంటివి; నాన్= నేను; కణ్డేన్= సేవించితిని.

వివ:– ఇచ్చవచ్చినవారిని నీ శ్రీచరణములందు చేర్చుకొందువు, ఇతరులను మానివేతువు. ఇది నేనెరుగుదును. నా సంసారతాపమును పోగొట్టుటకై నా శిరస్సున నీ దివ్యచరణముల నిడి యప్రాకృత దివ్యమంగళవిగ్రహముతో నా కిపుడు సేవ సాధింపగా నిన్ను సేవించి కృతార్థత బడయగంటిని!

10. కణ్డు కేట్టుత్తు మోన్దు ణ్డళలు మైఙ్కరువి
కణ్డ విన్బమ్ తెరివరియ వళవిల్లా చ్చిత్తిన్బమ్,
ఒణ్డొళియాళ్ తిరుమకళుమ్ నీయుమే నిలానిఱ్ ప,
కణ్డ శతిర్ కణ్డొళిzన్దే నడైన్దే నున్నిరువడియే.

టీక:– ఒణ్+తొడియాళ్= అందమగు తోడాలు (కంకణములు) గల; తిరుమకళుమ్= శ్రీదేవియును; నీయుమే= నీవును; నిలానిఱ్ప= వేంచేసియుండునట్లు; కణ్డ= సంకల్పించిన; శతిర్= చాతుర్యమును; కణ్డు= కని= (సేవించి)యు; కేట్టు= వినియు; ఉత్తు= స్పృశించియు; మోత్తు= ఆఘ్రాణించియు; ఉణ్డు= భుజించియు; ఉళzలుమ్= తిరుగుచున్న; ఐమ్కరువి= పంచేంద్రియములచే; కణ్డ= అనుభవింపదగిన; ఇన్బమ్= సుఖమును; తెరివు+అరియ= తెలిసికొన నలవిగానిదియు; అళవు+ఇల్లా= అవధిలేనిది యును; శిఱు= అల్పము (అగు); ఇన్బమ్= (కైవల్య) సుఖమును; ఒళిzన్దేన్= వదలితిని; ఉన్= నీ; తిరువడియై= శ్రీపాదమను; అడైన్దేన్= ఆశ్రయించితిని.

వివ:– ప్రభూ! సకలభూషణధారిణి యగు మహాలక్ష్మియు నీవును వేంచేసి యున్న యందము ననుభవించి ఐహికసుఖములతో పాటు కైవల్యానందమును గూడ తుచ్ఛముగా భావించి నీ శ్రీపాదపద్మయుగళినే యాశ్రయించినాను.

***11. తిరువడియై నారణనై క్కేశవనై ప్పరఞ్శుడరై,**
త్తిరువడి శేర్వతు కరుతి చ్చెళుzఙ్కురుకూర్ చ్చడకోపన్,
తిరువడిమే లురైత్తతమి ళాzయిరత్తుళి ప్పత్తుమ్
తిరువడియే యడైవిక్కు న్దిరువడి శేర్ న్దొన్ఱుమినే.

టీక:– తిరువడియై= స్వామియును; నారణనై= సర్వవిధబంధువును; కేశవనై= కేశి(రాక్షసు)ని చంపినవాడును; పరమ్+శుడరై= పరంజ్యోతి స్వరూపుడును నగు సర్వేశ్వరునియొక్క; తిరువడి= శ్రీపాదములను; శేర్తతు= చేరుటను; కరుతి= ఆశించి; శెళుzమ్= సమృద్ధిగల; కురుకూర్= కురుకాపురాధిపతియగు; శడకోపన్= నమ్మా ళ్వారులు; తిరువడిమేల్= (సర్వేశ్వరుని) శ్రీపాద విషయముగా; ఉరై త్త= పల్కిన; తమిళ్z= ద్రావిడభాషామయమగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఇ+పత్తుమ్= ఈ పదియును; తిరువడియే= (వాని) శ్రీపాదమునే; అడైవిక్కుమ్= పొందించును; తిరువడి= (మీరు ఆ) శ్రీపాదమును; శేర్న్దు= చేరి (పొంది); ఒన్ఱుమిన్= (దానితో) ఒకటి యగుడు (ఏకీభవించుడు)

వివ:– శ్రీమన్నారాయణుని శ్రీచరణరేణువు కావలెనని ప్రార్థించిన నమ్మాళ్వారులు అనుగ్రహించిన యీ గాథా దశకము తన ననుసంధించువారిని సర్వేశ్వరుని శ్రీపాదమూలమును చేర్చును. కాన మీరు దీనిని ఆధ్యయనముచేసి వాని శ్రీపాదములను పొందుడు.

విశే:– శ్రీమన్నారాయణ నామమహిమ నీ విధముగ తిరుమఙ్గ యాళ్వారులు వర్ణించినారు:–

పా॥ వాడినేన్ వాడి వరున్దినేన్ మనత్తాల్
పెరు న్దుయ రిడుమ్బైయిఱ్ పిఱన్దు.
కూడినేన్ కూడి యిడైవర్ తమ్మో
డవర్ తవమ్ కలవియే కరుతి,

ఓడినే నోడి యుయ్వతోర్ పొరుళా
యుణర్వెనుమ్ పరమ్పదమ్ తిరున్దు;
నాడినేన్ నాడినాన్ కణ్డుకొణ్డేన్
నారాయణా వెన్ఱుమ్ నానుమ్,

(పెరియ తిరుమొళి)

అయ్యో, దుఃఖావహ మగు శరీరమె త్తినాను, ఆత్మను శరీరమును విభజించి తెలిసికొనుటగు శక్యము కానట్లు శరీరముతో చేరిపోయినాను. విషయములు లభించనందున మనఃక్లేశముతో వాడిపోయినాను. ఇప్పటికి ఉజ్జీవించుట కుపయోగించు సర్వేశ్వరుని కృపచే జ్ఞానము కల్గినందున నారాయణా అను దివ్యనామమును కనుగొంటివి.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

ఒన్టున్దేవు

అవ:– దేవతాంతరములను వదలి శ్రీమన్నారాయణునే యాశ్రయింపు మనుచున్నారు:–

***1. ఒన్టున్తేవు ములకు ముయిరుమ్ మత్తుమ్ యాతు మిల్లా**
అన్టునామ్మక న్టన్నొడు తేవరులకో డుయిర్పడైత్తాన్,
కున్టమ్బోల్ మణి మాడనీడు తిరుక్కురుకూరతనుళ్,
నిన్టవాతిప్పిరాన్ నిఱ్కమత్తై త్తెయివమ్ నాడుతిరే.

టీక:– తేవుమ్= దేవతలును; ఉలకుమ్= లోకములను; ఉయిరుమ్= ప్రాణులును; మత్తుమ్యాతుమ్= మిగతవన్నియును; ఒన్టుమ్= ఒకటియును; ఇల్లా+అన్టు= లేని యాకాలమును; నాన్ముకన్తన్నొడు= బ్రహ్మతో గూడ; తేవర్= దేవతలను; ఉయిర్= ప్రాణులను; ఉలకు+ఓడు= లోకములతో గూడ; పడైత్తాన్= సృష్టించినవాడును; కున్టమ్+పోల్= పర్వతమువలె నున్న; మణి= రత్నమయమైన; మాడమ్= మేడలచే; నీడు= విశాలమగు; తిరుక్కురుకూర్+అతనుళ్= కురుకాపురి యను దివ్యదేశమున; నిన్ట= వేంచేసియున్న వాడును; ఆతి= కారణభూతుడునగు; పిరాన్= సర్వేశ్వరుడు; నిఱ్క= ఉండగా; మత్తు= వేరైన; ఎ+తెయ్వమ్= ఏ దేవతను; నాడుతిర్= వెదకుచున్నారు!

వివ:– దేవాది ప్రాణులును, స్వర్గాది లోకములును లేని సమయమున బ్రహ్మాది సమస్త చేతనాచేతనములను సృష్టించిన సర్వేశ్వరుడు మీ కతిసులభుడై తిరునగరిలో వేంచేసి యుండగా మీరు దేవతాంతరముల నేల భజించుచున్నారు?

విశే:– ఇట దేవతాంతర భజన చేయువారిని గూర్చిన యీ శ్లోకభావము హృద్యము:–

శ్లో॥ వాసుదేవం పరిత్యజ్య యోన్యం దేవ ముపాసతే ।
తృషితో జాహ్నవీతీరే కూపం ఖనతి దుర్మతిః.

వాసుదేవుని వదలి యితరదేవత నుపాసించువాడు దప్పిక గొని గంగాతీరమున నుండి కూడ నూయిత్రవ్వువానితో సమానము.

2. నాడి నీర్ వణఙ్గు న్దైయ్వము మమ్మైయు మున్పడైత్తాన్,
వీడిల్శీర్ ప్పుక కళాzతిప్పిరా నవన్మేవి యుఱైకోయిల్,
మాడమాళికై శూళ్zన్దళzకాయ తిరుక్కురుకూరతనై,
ప్పాడి యాడి ప్పరవి చ్చెన్మిన్గళ్ పల్లులకీర్ పరన్దే.

టీక:– నీర్= మీరు; నాడి= వెదకికొని వెళ్ళి; వణఙ్గుమ్= నమస్కరించుచున్న; తేయవమ్= దేవతలను; ఉమ్మైయుమ్= మిమ్ములను; పడైత్తాన్= సృష్టించినవాడును; వీడు= తుద; ఇల్= లేని; పుకళ్z= కీర్తిగలవాడును; ఆతి+పిరాన్+అవన్= జగదాదియగు స్వామి; మేవి= అమరియుండి; ఉఱై= నిత్యవాసము చేయుచున్న; కోయిల్= దివ్యదేశమగు; మాడమ్= మేడలచేతను; మాళికై= మాళిగలచేతను (ఇండ్ల చేతను); శూళ్zన్ద= చుట్టబడిన; తిరుక్కురుకూరతనై= తిరునగరీవాసుని; పల్= పలువిధములగు; ఉలకీర్= చేతనులారా!; పరన్దు= అంతట వ్యాపించి; పాడి= గానముచేసి; ఆడి= నృత్యము చేసి; పరవి= స్తుతించి; శెన్మిన్గళ్= పోవుడి.

వివ:– ఓ చేతనులారా! మిమ్మును మీ దేవతలను సృష్టించిన సకల కల్యాణగుణాకరుడైన శ్రీమన్నారాయణుడు వేంచేసియున్న తిరునగరిని స్తుతించి పాడుచు చేరి సుఖింపుడు.

విశే:– ఇట నా స్వామి పర దుఃఖకాతరత వర్ణించిన యీ శ్లోకార్థము మననీయము:–

శ్లో॥ వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః,
ఉత్సవేషు చ సర్వేషు పితేవ పరితుష్యతి.

శ్రీరామచంద్రుడు "రాజా రంజయతి ప్రజాః" అను ఆర్యోక్తి ననుసరించి ప్రవర్తించువాడు. కాననే వారి దుఃఖము తన దుఃఖముగా భావించి బాధపడువాడు. వారికి ఆనందము కలిగినపుడు తండ్రి వలెనే ఆనందించువాడు.

3. పరన్ద తెయ్వమమ్ పల్లులకమమ్ పడై త్తన్టుడనేవిళుzజ్గి,
కర న్దుమిళ్zన్దు కడన్దిడన్దతు కణ్డుమ్ తెళియకిల్లీర్,
శిరజ్గళా లమరర్ వణఙ్గు న్దిరుక్కురుకూర తనుళ్,
పర న్తిఱ మన్టి ప్పల్లులకీర్ తెయ్వమ్ మత్తిల్లై వేశుమినే.

టీక:– పరన్ద= వ్యాపకు లైన; తెయ్వమ్= దేవతలను; పల్= వివిధములగు; ఉలకమ్= లోకములను; పడైత్తు= సృజించి; అన్టు= ఆ ప్రళయకాలమున; ఉడనే= ఒకేసారి; విళుzజ్గి= మ్రింగి; కరన్దు= (తనలో) దాచి; ఉమిళ్zన్దు= బయలుపరచి; కడన్దు= కొలిచి; ఇడన్దతు= పాతాళమునుండి విడదీయుట (ఇనియన్నియు); కణ్డుమ్= చూచి గూడ; తెళియకిల్లీర్= నిర్మలవర్తనులు గాకున్నారు; అమరర్= దేవతలు; శిరజ్గళాల్= శిరస్సులచే; వణఙ్గుమ్= నమస్కరించుచున్న; తిరుక్కురుకూర్+అతనుళ్= తిరునగరియందు వేంచేసియున్న; పరన్= పరాత్పరునికి; తిఱమ్+అన్టి= శేషము కాకుండ; మత్తు= స్వతంత్ర మైన; తెయ్వమ్= దేవత; ఇల్లై= లేదు; పల్= పలువిధములుగ నున్న; ఉలకీర్= లోకులారా!; పేశుమిన్= అట్టిది (ఉన్నచో చెప్పుడి).

వివ:– చరాచరాత్మక సర్వ పదార్థములను సృష్టించి తన చిరుబొజ్జ నుంచుకొని రక్షించు పరాత్పరుడు తిరునగరిలో వేంచేసియున్న ఆదినాథస్వామి ఒక్కడే సుడీ. మీ మీ దేవతలందరును వానికే శేషభూతులు స్వతంత్రులు కారు. ఉన్నచో నిరూపింపుడు.

4. పేశనిన్ట శివనుక్కుమ్ పిఱమన్టనక్కుమ్ పిఱర్కుమ్
నాయకనవనే కపాలనన్మోక్కత్తు క్కణ్డుకొణ్మిన్,

తేశమా మతిళ్ శూళ్zన్దళzవాయ తిరుక్కురుకూరతనుళ్,
ఈశన్బాలో రవమ్బఱైత లెన్నావతి లఙ్గియర్ క్కే ॥

టీక:– పేశనిన్ట= (నీవు పరదేవత యని) చెప్పుచున్న; శివనుక్కుమ్= శివునకును; పిరమనన్ తనక్కుమ్= బ్రహ్మకును; పిఱర్క్కుమ్= పెర(పరుల)కును; అవనే= ఆ శ్రీమన్నారాయణుడే; నాయకన్= స్వామి; కపాలమ్= బ్రహ్మకపాలముయొక్క; నల్= విలక్షణమగు; మోక్కత్తు= మోక్షవిషయమున; కణ్డుకొళ్మిన్= తెలిసికొనుడు; తేశమ్= తేజోమయమై; మా= గొప్ప; మతిళ్= ప్రాకారముతో; శూళ్zన్దు= చుట్టబడి; అళzకాయ= అందమైయున్న; తిరుక్కురుకూరతనుళ్= తిరునగరిని వేంచేసియున్న; ఈశన్బాల్= సర్వేశ్వరుని విషయమై; ఓర్+అవమ్= ఒక దోషమును; పఱైతల్= ఆరోపించుటచే; ఇలిఙ్గియర్క్కు= (శివ) లింగధారులగు మీకు; ఎన్న+ఆవతు= ఏమి లాభము కల్గును?

వివ:– ఓ అవైష్ణవులారా! మీరు సర్వేశ్వరుడనుచున్న రుద్రునకును బ్రహ్మాది సర్వదేవతలకును మా శ్రీమన్నారాయణుడే నాథుడు, నా మాట కీకథ దృష్టాంతము. రుద్రుడు తన తండ్రి బ్రహ్మను "నాతో పాటు నీకు గూడ ఐదు శిరస్సులుండుట అక్రమము అన్యాయము" అని పలికి ఒక శిరస్సును చేతితో ఛేదించెను. "నిరపరాధి నగు నా శిరస్సు ఛేదించినందు కా కపాలము నీ చేతిని వదలదు. నీవు దానితో భిక్షమెత్తుచు జీవింతువు గాక" యని బ్రహ్మ క్రుద్ధుడై శపించెను. బ్రహ్మ కపాలమని తర్వాత పేరు వచ్చిన ప్రదేశమున రుద్రుడు నా శాపమోక్షము కావింపుమని శ్రీమన్నారాయణుని ప్రార్థింప నాయన తన శరీరమును గోటితో చీల్చి రక్తధారతో నా కపాలమును క్రింద పడునట్లు చేసెను. ఈ విధముగ రుద్రుని రక్షించిన శ్రీమన్నారాయణుడే ఆళ్వారు తిరునగరిలో వేంచేసియున్నాడు.

***5. ఇలిఙ్గత్తిట్ట పురాణ త్తీరుమ్ శమణరుమ్ శాక్కియరుమ్**
వలిన్దు వాతు శెయ్వీర్గళుమ్ మత్తుమ్ నున్దెయ్వము మాకి నిన్టాన్,

మలిన్దు శెన్నెల్ కవరి వీశుమ్ తిరుక్కురుకూరతనుళ్,
పొలిన్దునిన్ఱపిరాన్ కణ్డీ రొన్ఱు మ్బొయ్యిల్లై పోత్తుమినే.

టీక:– ఇలిఙ్గత్తు= లింగమును స్తుతించుటకై; ఇట్ట= చేయబడిన; పురాణత్తు+ఈరుమ్= పురాణమును నమ్మిన మీరును; శమణరుమ్= శ్రమణకులును (జైనులు); శాక్కియరుమ్= శాక్యులును; (బౌద్ధులు) వలిన్దు= బలాత్కారముగా; వాతు= వాదము; శెయ్‌వీర్ కళుమ్= చేయుచున్న మీరును; మత్తుమ్= మరియును; నుమ్= మీకు; తెయ్‌వముమ్= దేవతలకును; ఆకినిన్ఱాన్= అంతర్యామియైయున్నవాడు; మలిన్దు= సమృద్ధమై; శెమ్+నెల్= ఎఱ్ఱధాన్యము; కవరి= కబరి(చామరము)వలె; వీశుమ్= విసరుచున్న; తిరుక్కురుకూర్+అతనుళ్= కురుకాపురిలో; పొలిన్దు= పూర్ణుడై; నిన్ఱ= ఉన్నట్టి; పిరాన్‌కణ్డీర్= ఉపకారియేసుడీ; ఒన్ఱుమ్= (ఇందు) ఒకటియు; పొయ్= అసత్యము; ఇల్లై= లేదు; పోత్తుమిన్= (వానినే) స్తుతింపుడు.

వివ:– రుద్ర మాహాత్మ్య ప్రతిపాదకమగు లింగపురాణమును నమ్ముకొన్న మీకును జైనబౌద్ధులకును, శుష్కతర్కముతో వాదము చేయుచున్న తార్కికులకును మీరందరు దేవతగా నెంచిన బ్రహ్మాదులకును నంతరాత్మయగు శ్రీమన్నారాయణుడే ఆళ్వారు తిరునగరిలో సర్వసులభుడై యున్నాడు. వానినే మీరాశ్రయింపుడు.

6. పోత్తి మత్తోర్ తెయ్‌వమ్ పేణప్పుఱ త్తిట్టుమ్మైయిన్నే,
తేత్తి వైత్త తెల్లిరుమ్ వీడుపెత్తా లులకిల్లై యెన్ఱే,
శేత్తిల్ శెన్నెల్ కమల మోఙ్గు న్దిరుక్కురుకూరతనుళ్
ఆత్త వల్లనన్ మాయమ్ కణ్డీ రతఱి న్దఱి న్దోడుమినే.

టీక:– మత్తు+ఓర్+తెయ్‌వమ్= మరొక దేవతను; పోత్తి= స్తుతించి; పేణ= ఆశించునట్లు; ఉమ్మై= మిమ్ము; పుఱమ్+ఇట్టు= (దేవతాంతర విషయమున) పడద్రోసి; ఇన్నే= ఈ విధముగా; తోత్తి వై త్తతు= విశ్వాసమును పుట్టించినది; ఎల్లీరుమ్= ఎల్లరును;

వీడు= మోక్షమును; పెత్తాల్= పొందినచో; ఉలకు= ఈ లోకము; ఇల్లై= లేకపోవును; ఎన్ఱే= అనియే; శేత్తిల్= బురదగల భూమిలో; శెన్నెల్= ఎఱ్ఱ ధాన్యమును; కమలమ్= పద్మములును; ఓఙ్గి= వృద్ధియగు; తిరుక్కురుకూర్+అతనుళ్= తిరునగరియందలి; ఆత్తవల్లవన్= గొప్పశక్తి గల శ్రీమన్నారాయణుని; మాయమ్‌కణ్డీర్= మాయయే సుడీ; (ఇదంతయును) అతు+అఱిన్దు= అది ఎరిగి; అఱిన్దు= (ప్రపత్తి మార్గము) ఎరిగి; ఓడుమిన్= శీఘ్రముగా వెళ్ళుడు (వాని నాశ్రయింపుడు)

వివ:– శ్రీమన్నారాయణుడు 'సకలచేతనులకును తన భక్తినిచ్చిన అందరును ముక్తి నందుదురు, అపుడీ లీలావిభూతి నశించిపోవును, అని తలచి మీకు దేవతాంతర భక్తి కలిగించెను; కాన నిది వాని మాయగా నెరిగి దేవతాంతర భజనము వదలి వెంటనే వెళ్ళి తిరునగరీ నివాసుని యాశ్రయింపుడు.

విశే:– ఆ సర్వేశ్వరుని మాయామయచేష్ట నీ శ్లోకమున తెలిసికొన నగును:–

శ్లో॥ దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా
మా మేవ యే ప్రపద్యంతే మాయా మేతాంతరంతి తే॥

త్రిగుణాత్మకమగు నా దైవమాయ దాటరానిది, పరాత్పరుడనగు నన్ను శరణుజొచ్చినవారు మాత్రమే యీ మాయ నతిక్రమించి నన్ను చేరుకొందురు, అని గీతాకారుని వచనము.

7. ఓడి యోడి ప్పల పిఱప్పు మ్బిఱన్దు, మత్తోర్ తెయ్‌వమ్,
పాడి యాడి ప్పణిన్దు పల్‌పడికాల్ వళిzయేఱి క్కణ్డీర్,
కూడి వానవ రేత్త నిన్ఱ తిరుక్కురుకూరతనుళ్
ఆడు పుట్కొడి యాతిమూర్తిక్కడిమై పుకువతువే.

టీక:– ఓడి+ఓడి= తిరిగి తిరిగి; పలపిఱప్పుమ్= అనేక యోనులందును; పిఱన్దు= పుట్టి; మత్తు+ఓర్‌తెయ్‌వమ్= వేరు దేవతను; వళిఏఱి= ఆయా విధానముతో;

పాడి= కీర్తించి; ఆడి= ఆడి; పణిన్దు= నమస్కరించి; పల్పడికాల్= వివిధముగా; కణ్డీర్= చూచితిరి గదా; వానవర్= దేవతలు; కూడి= (గుంపు) కూడి; ఏత్త= స్తుతించునట్లు; తిరుక్కురుకూర్+అతనుళ్= తిరునగరిలో; నిన్ఱ= వేంచేసి యున్నవాడును; ఆడు= ఆడు (ఎగురు) చున్న; పుళ్= గరుత్మంతుని; కొడి= ధ్వజముగా గలవాడును; ఆతిమూర్తిక్కు= కారణభూతుడును అగు శ్రీమన్నారాయణునకు; అడిమైపుకువతు= కైంకర్యము చేయుడు.

వివ:– జన్మాంతరములందు అనేక పద్ధతులతో దేవతాంతర భజనము చేసిన మీరు ఆ దేవత లిచ్చు ఫలము ఎరిగియున్నారు గదా! వారి నాశ్రయించి యీ సంసారమునే అంటి పెట్టుకొని వ్రేలాడుటకంటె వారిని వదలివేసి వారు గూడ గుంపులు గట్టి స్తుతించెడి తిరునగరి నిర్వాహకుడగు గరుడధ్వజునే యాశ్రయింపుడు.

8. పుక్కడిమైయినాల్ తన్నై క్కణ్డ మార్కణ్డేయనవనై,
నక్కపిరాను మన్ఱుయ్యక్కొణ్ణతు నారాయణ నరుళే,
కొక్కలర్ తడన్దాళైzవేలి త్తిరుక్కురుకూరతనుళ్
మిక్క వాతిప్పిరాన్ నిఱ్కమత్తై త్తెయ్వమ్ విళమ్బుతిరే

టీక:– ఆడిమైయినాల్= దాస్యముతో; పుక్కు= ప్రవేశించి; తన్నై= తన్ను; కణ్డ= ప్రత్యక్షము చేసికొన్న; మార్కణ్డేయన్+అవనై= మార్కండేయుని; అన్ఱు= అపుడు; నక్కపిరానుమ్= నగ్నిదేవత యగు రుద్రుడును; ఉయ్య+కొణ్డుతు= ఉజ్జీవింపజేసినది; నారాయణన్+అరుళే= శ్రీమన్నారాయణుని కృపచేతనే; కొక్కు= కొంగవలె తెల్లనగు; అలర్= పుష్పము గల; తాళైz= మొగిలిచెట్లను; వేలి= కంచె(కోరడి)గా, గలిగిన; మిక్క= సర్వాధికుడై; ఆతి+పిరాన్= జగత్కారణు డగు శ్రీమన్నారాయణుడు; నిఱ్క= ఉండగా; మత్తు= వేరగు; ఎ+తెయ్వమ్= ఏ దేవతను; విళమ్బుతిర్= పేర్కొనుచున్నారు.

వివ:– మార్కమడేయమహర్షి గూడ ముందు రుద్రుని పరదైవ మని యాశ్రయించెను. అతని యుపదేశముచే శ్రీమన్నారాయణునే యాశ్రయించి

వాని కృపచే నుజ్జీవించెను. అట్టి శ్రియఃపతి తిరునగరియందు వేంచేసియుండగా వానిని వదలి దేవతాంతరములను భజించు కర్మ మీ కేల?

9. విళమ్బుమాఱు శమయము మవై యాకియుమ్ మత్తుమ్ తన్బాల్
అళన్దు కాణ్ద ఱ్కరియ నాకియ వాతిప్పిరా నమరుమ్
వళఙ్గొళ్ తణ్పణై శూళ్zన్దకాళzకాయ తిరుక్కురుకూరతనై,
ఉళఙ్గొళ్ ఞానత్తుళ్ వైమ్మి నుమ్మై యుయ్యకొణ్డు పోకుఱిలే

టీక:– విళమ్బుమ్= (తమతమ మతములు) వివరించుచున్న; ఆఱు= ఆరు విధములగు; శమయముమ్= మతవాదులును; అవై+ఆకియుమ్= వానితో సమాన మగు; మత్తుమ్= ఇతర కుదృష్టులును; తన్బాల్= తనవిషయమై; అళన్దు= పరిచ్ఛేదించి; కాణ్దర్క్కు= చూచుటకు; అరియన్+ఆకియ= దుర్లభుడగు; ఆతి+పిరాన్= కారణభూతుడు సర్వేశ్వరుడు; అమరుమ్= అమరి యున్నదియును; వళఙ్కొళ్= సమృద్ధమై; తణ్= చల్లని; పణై= కొలనులచే; శూళ్zన్దు= చుట్టబడి; అళzకాయ= అందమైన; తిరుక్కురు కూరతనై= కురుకాపురిని; ఉమ్మై= మిమ్ములను; ఉయ్య+కొణ్డు= ఉజ్జీవింపజేసికొని; పోకుఱిల్= పోవలసినచో; ఉళమ్కొళ్ ఞానత్తు= మానసజ్ఞానమున; వైమ్మిన్= ఉంచుడు.

వివ:– బౌద్ధచార్వాక గౌతమ జైనకాపిల పాతఞ్జలులను షణ్మతములకు చెందినవారికిని కుదృష్టులకును అలవి కాని మహామహిమ గల శ్రియఃపతికి వాసస్థానమై సకల సంపత్సమృద్ధమగు తిరునగరిని ధ్యానించుటయే మీకు జీవనోపాయము.

10. ఉఱువ తావ తెత్తేవు మెవ్వులకఙ్గళుమ్ మత్తుమ్ తన్బాల్
మఱువిల్ మూర్తియో డొత్తిత్తనైయుమ్ నిన్ఱవణ్ణమ్ నిఱ్కలే
శెఱివి ఱ్చెన్నెల్ కరుమ్బొడోఙ్గు తిరుక్కురుకూరతనుళ్
కుఱియ మాణురు వాకియ నీళ్ కుడక్కూత్తను క్కాట్చెయ్వతే

టీక:– ఎ+తేవుమ్= సకలదేవతలను; ఎ+ఉలకఙ్గళుమ్= అన్ని లోకములను; మత్తుమ్= సర్వచరాచరములను; ఇత్తనైయుమ్= ఇవన్నియును; తన్బాల్= తనయొక్క; మఱువు+ఇల్= దోషములేని; మూర్తియోడు= దివ్యవిగ్రహముతో; ఒత్తు= సమానమగు శరీరము గలిగి; నిన్ఱవణ్ణమ్= తనకున్న స్వభావము; నిఱ్కవే= చెడకుండ నుండగా; శెఱువిల్= పొలములలో; శెన్నెల్= శెన్నెల్ అను ధాన్యము; కురుమ్బు+ఒడు= చెరకుతో సమానముగా; ఓఙ్గు= పైకి లేచిన; తిరుక్కురకూర్+అతనుళ్= కురుకాపురియం దున్నవాడును; కుఱియ= పొట్టి; మాణ+ఉరవు+ఆకియ= బ్రహ్మచారి యైన వాడును; నీళ్= మిక్కిలి భోగ్యమగు; కుడమ్+కూత్తనుక్కు= కుంభనృత్యకారుడునగు స్వామికి; ఆళ్+శెయ్‌వతు= కైంకర్యము చేయుటయే; ఉఱువతు= శ్రేష్ఠము; ఆవతు= (అదే) సులభము.

వివ:– సర్వచరాచరాత్మకుడు సర్వేశ్వరుడు తన నిరవధిక మహిమతో తిరునగరియందు విరాజిల్లుచున్నాడు. ఆ స్వామి సేవయే మీకు స్వరూపాను రూపకార్యము.

11. ఆట్చెయ్ తాళిzప్పిరానై చ్చేర్న్దవన్ వణ్‌కురుకూర్ నకరాన్
నాట్కమళ్z మకిళ్zమాలై మార్పినన్ మాఱన్ శడకోపన్
వేట్కైయాల్ శొన్నపాడ లాయిరత్తు ళిప్పత్తుమ్ వల్లార్
మీట్చి యిన్ఱి వైకున్దమానకర్ మత్తతు కైయతువే

టీక:– ఆళ్+శెయితు= కైంకర్యము చేసి; ఆళిz+పిరినై= చక్రధరుడగు సర్వేశ్వరుని; శేర్న్దవన్= పొందినవారును; వణ్= అందమగు; కురుకూర్‌నకరాన్= కురుకాపురీ పతియును; నాళ్= ప్రతిదినమును; కమళ్z= పరిమళించుచున్న; మకిళ్zమాలై= పొగడమాలను; మార్పినన్= వక్షఃస్థలమున దాల్చినవాడును; మాఱన్= కుదృష్టి నిరాసకులునగు; శడకోపణ్= నమ్మాళ్వారులు; వేట్కైయాల్= అభినివేశముచే; శొన్న పల్కిన; పాడల్= గానరూపమగు; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో;

ఇ+పత్తుమ్= ఈ పదియును; వల్లార్= పఠించువారికి; మత్తు= అధ్యయనఫలమే గాక; మీట్చి= వునరావృత్తి; ఇన్ఱి= లేని; వైకున్దమ్+మానకర్= శ్రీవైకుంఠమహానగరము; కై+అతు= చేతిలోనిది.

వివ:– కైంకర్యము చేసి సుదర్శనాయుధుని సాన్నిధ్యమును పొందినారు కురుకాపురాధిపతియై పొగడపూమాలను దాల్చిన శఠకోపులు. ఆ ప్రపన్న జనకూటస్థులు పరమాభినివేశముతో పల్కిన యీ సంగీతమయ దివ్యప్రబంధమును అధ్యయనము చేయువారికి పరమపదము కరతలామలకము!

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పంచమ శతకము

శ్రీమతే రామానుజాయ నమః

పంచమ శతకము

మొదటి దశకము

కైయార్శక్కరత్తు

అవ : సర్వేశ్వరుడు తనపాపములు చూడక అకారణ కరుణాళువై తానే పరమప్రాప్యు డను తత్వజ్ఞానము నిచ్చి తమతో సంశ్లేషించిన విధమును ఆళ్వారులు వివరించుచున్నారు–

***1. కైయార్ శక్కర తైన్కరుమాణిక్కమే యెన్నెన్ను,**
పొయ్యే కైమ్మై శొల్లి ప్పుఱమే పుఱమే యాడి,
మెయ్యే పెత్తొళిఱన్దేన్ వితివాయ్క్కిన్ను కాప్పారార్,
ఐయో కణ్ణపిరా నఱై యో విని ప్పోనాలే.

టీక :– కై = శ్రీహస్తమున; ఆర్ = పూర్ణ మైన (అమరిన) శక్కరమ్= చక్రము గల; ఎన్కరుమాణిక్కమే= నీలమణి వంటిదివ్యదేహము గల నాస్వామీ; ఎన్ను అని పొయ్యే+కైమ్మై= గొప్ప అసత్యమును; శొల్లి= పల్కి; పుఱమే పుఱమే= బాహ్యవిషయములందు; అడి= మగ్నమై; మెయ్యే= యథార్థముగా అను సంధించిన ఫలమును; పెత్తు= ఒళిzన్దేన్= పొందినాను; విత= భగవత్ విధి (కృప) వాయ్క్కిన్ను= ఫలించునపుడు; కాప్పార్= అడ్డగించువారు. ఆర్= ఎవరు? కణ్ణన్+పిరాన్= ఓ కృష్ణస్వామీ; ఇని= ఇక; పోనాల్= (కన పడకుండ) పోయినచో. అఱైయో+పో= చూచెదను; ఐయో= ఆశ్చర్యము!

వివ : ఓ స్వామీ, నేను చక్రధరుడా, శ్యామసుందరుడాయని మనస్సు కలియక నోటితో మాత్రమే పల్కి శ్రీవైష్ణవునివలె నటింపగా నీ వదే చాలు నని స్వీకరించి నన్నుజ్జీవింపజేసినావు. ఇదేమి వింత. ఒక సామాన్య నైనను నీపు

కటాక్షింపదలచిన దాని కడ్డ ముండ దని దీనిచే తెలియుచున్నది గదా! శ్రీకృష్ణా, ఇక నీవు నన్నెట్లు వదలిపోదువో చూచెదను.

***2. పోనాయ్ మామరుతిన్నడువే యెన్ పొల్లామణియే,**
తేనే యిన్నముతే యెన్నెన్నే శిలకూత్తు చ్చొల్లి,
తానే లెమ్మెరుమా నవనెన్నాకి యొళిzన్దాన్,
వానే మానిలమే మత్తు ముత్తు మెన్నుళ్ళనవే.

టీక:– మా = గొప్ప; మరుతిన్నడువే= మద్దివృక్షముల నడుమకు; పోనాయ్= వచ్చి (చేరి) నవాడా; ఎన్= నా; పొల్లా= అందము లేని (అతిసుందర మగు; వ్యతిరేకలక్షణ వంటిది) మణియే= రత్నమువంటివాడా; తేనే= తేనెవంటివాడా; ఇన్= భోగ్యమైన; అముతే= అమృతమువంటివాడా, ఎన్ను+ఎన్నే= అని యని; శిల= యథార్థమువంటి; కూత్తు= అసత్యమును; శొల్ల= పలుకగా; ఎమ్+పెరుమాన్= మా స్వామి యైన; అవన్= ఆశ్రియః పతి; తాన్+ ఏల్= తాను; ఎన్+ఆకి+ఒళిzన్దాన్= నాకు పరతంత్రుడై యుండెను; వాన్= ఆకాశమును; మానిలమ్= గొప్ప భూమియును; మత్తు= మిగిలిన (అండాదులును); ముత్తుమ్= నిత్యవిభూతియును. (ఇన్నిటితో గూడి); ఎన్= నా; ఉళ్ళన= హృదయమున విరాజిల్లియున్నాడు.

వివ : యమళార్జున భంజనా, నీలమేఘశ్యామా, పరమభోగ్యుడా. అని కొన్ని భావశూన్యవాక్యములు పల్కి నటింపగా అవి నమ్మి సర్వేశ్వరుడు ఉభయవిభూతులతో గూడ నాహృదయమున ప్రవేశించెను.

విశే : ఉలూఖలబద్ధు డన్నపు డీశ్లోకభావ మనుసంధేయము.

శ్లో॥ "వర మిమ ముపదేశ మాద్రియధ్వం
నిగమవనేషు నితాంతచార ఖిన్నాః,
విచినుత భవనేషు వల్లవీనా
ముపనిషదర్థ ములూఖలే నిబద్ధమ్."

"భగవ త్తత్త్వాన్వేషణకై వేదారణ్యసంచారము చేసి వితాంత ఖిన్నులై వ్యర్థులైన యోమహర్షులారా! నా యీ యుపదేశమును మీరికనైన చెవి నిడుట లెస్స. గోపికల యిండ్లలో వెదకినచో ఉపనిషత్తుల కర్థము (ప్రతిపాద్యవిషయము) తల్లిచే ఱోట గట్టబడి లభించును" అని యొక భక్తకవిహృదయము రసపరవశమై వాక్రుచ్చెను గదా!

***3. ఉళ్ళన మత్తుళ్ళవా ప్పుఱమే శిల మాయ ఇ్జొల్లి,**
వళ్ళల్ మణివణ్ణనే యెన్నెన్నే యున్నై యుమ్ వఞ్జిక్కుమ్,
కళ్ళమనమ్ తవిర్ న్దే యున్నై క్కణ్డుకొణ్డుయ్ న్దొళిzన్దేన్,
వెళ్ళత్తణై క్కిడన్దా యిని యున్నైవి ట్టెన్గొళ్వనే.

టీక:– ఉళ్ళన= లోని భావములు; మత్తు+ఉళవా= వేరుగానుండగా, నుండగా పుఱమే= బైటికి; వళ్ళల్= ఉదారా; మణివణ్ణనే= మాణిక్యకాంతి గలవాడా; ఎన్ను+ఎన్ను= అని; శిల= కొన్ని; మాయమ్= మాయ మాటలు; శొల్లి= పల్కి; ఉన్నైయుమ్= నిన్నును; వఞ్జిక్కుమ్= వంచించు; కళ్ళమ్+మనమ్= కపట హృదయమును; తవిర్న్దు= వదలి; ఉన్నై= నిన్ను; కణ్డుకొణ్డు= సేవించి ఉయ్న్దు+ ఒళిzన్దేన్= ఉజ్జీవించినాను; వెళ్ళత్తు= క్షీరసాగరమున; అణై+కిడన్దాయ్= (శేష) శయ్యపై నున్న స్వామీ; ఇని= ఇక; ఉన్నై= నిన్ను; విట్టు= విడిచి; ఎన్= ఏమి (దేనిని) కొళ్వన్= స్వీకరింతును?

వివ:– ఓ క్షీరసాగరపతీ! మనస్సున నొకటి తలచుకొనుచు వీడు భాగవతు డని యితరులు తలచునట్లుగా నీదివ్య నామసంకీర్తనము సేయగా నాప్రభావముచే నిర్మలాంతఃకరణముతో నిన్ను సేవించి యుజ్జీవించితిని. ఇక నాకేమి కావలయును!

విశే:– ఇట విష్ణుసహస్రనామసంకీర్తన సందర్భమున శ్రీభీష్మాచార్యులు యుధిష్ఠిరునితో తత్త్వభావ ప్రకాశనపరముగా పల్కిన పల్కులు :

శ్లో॥ "జగత్ప్రభుం దేవదేవ మనంతం పురుషోత్తమమ్,
స్తువ న్నామసహస్రేణ పురుష స్సతతోత్థితః.

శ్లో॥ తమేవ చార్చయ న్నిత్యం భక్త్యా పురుష మవ్యయమ్,
ధ్యాయన్ స్తువ న్నమస్యం శ్చ యజమాన స్తమేవచ.

శ్లో॥ అనాదినిధనం విష్ణుం సర్వలోకమహేశ్వరమ్,
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్."

జగత్ప్రభువు, దేవదేవుడు, అవంతుడు నగు పురుషోత్తముని సహస్రనామములతో స్తుతించుచు మానవుడు నిద్రనుండి లేచి వానినే భక్తితో ప్రతినిత్య మర్చింపవలెను. ఆ స్వామినే ధ్యానించుచు స్తుతించుచు నమస్కరించుచు నుండవలెను. అవాదినిధనుడు, సర్వలోకమహేశ్వరుడు, లోకాధ్యక్షుడు నగు ఆ శ్రీమహావిష్ణువును స్తుతించు యజమానుడు సర్వదుఃవినిర్ముక్తు డగును.

4. ఎన్గొళ్వనున్నైవి ట్టెన్నుమ్ వాశకఙ్గళ్ శొల్లియుమ్,
వన్గళ్వనేన్ మనత్తై వలిత్తు క్కణ్ణనీర్ కరన్దు;
నిన్గ ణెరుఙ్గ వై త్తే యెనతావియై నీక్కకిల్లేన్,
ఎన్గణ్ మలిన మఱు త్తెన్నై క్కూవియరుళాయ్ కణ్ణనే

టీక :- ఉన్నై= నిన్ను, విట్టు= వదలి; ఎన్‌కొళ్వన్= దేనిని స్వీకరింతును; ఎన్నుమ్= అను; వాశకఙ్గళ్= వచనములు; శొల్లియుమ్= పల్కియు; వన్= క్రూర మగు; కళ్వనేన్= కృత్రిమత్వముగల నేను; మనత్తై= (నా) మనస్సును; వలిత్తు= లాగి; కణ్ణనీర్= (విషయాలాభముచే గల్గిన) బాష్పములను, కరన్దు= పోగొట్టి; నిన్గణ్= నీయందు; నెరుఙ్గవైత్తు= చేర్చి; ఎనతు+ఆవియై= నా యాత్మను; నీక్కకిల్లేన్= (సంసారమునుండి) వేరుచేయజాలను; కణ్ణనే= ఓకృష్ణా; ఎన్గణ్= నాలోని; మలినమ్= (అవిద్యాది) మాలిన్యమును; అఱుత్తు= భేదించి; ఎన్నై= నన్ను; కూవి+అరుళాయ్= (నీవద్దకు) పిలుచుకొన ననుగ్రహింపుమా!

వివ : ఓశ్రియఃపతీ, ఆత్మాపహారినై పాపి నగు నేను నీకంటె నాకు రక్షకులు లేరని పెదవులతో మాత్రమే పల్కుదును. కాని నామనస్సును మరలించి

నీయందుంచుటకు నాకు శక్తిలేదు. కాన నీవే అవ్యాజకృపతో నాసంసారపాశమును ఛేదించి నన్ను నీశ్రీచరణరేణువుగా చేసికొనుము.

5. కణ్ణపిరానై విణ్ణోర్ కరుమాణిక్కత్తై యముతై
నణ్ణియుమ్ నణ్ణకిల్లే న్నడువే యోరుడమ్బి లిట్టు;
తిణ్ణ మళుzన్ద క్కట్టి ప్పలశెయ్‌వినై వన్ కయిత్తాల్
పుణ్ణై మఱైయ వరిన్దెన్నై ప్పోరవైత్తాయ్ పుఱమే.

టీక :- విణ్ణోర్= నిత్యసూరులకు, అముతై= భోగ్యభూతుడవై; కరుమాణిక్కత్తై= నీలమాణిక్యమువంటి తిరుమేనుగలిగి; కణ్ణపిరానై= కృష్ణస్వామి వగు నిన్ను; నణ్ణియుమ్= పొందియు; నణ్ణకిల్లేన్= పొందజాలకున్నాను; నడువే= నడుమ కాలమున; ఓర్= హేయ మగు; ఉడ మ్బిల్= శరీరమున; ఇట్టు= (పడ) వేసి; వల= అనేకములుగా; శెయ్= చేయబడిన; వినై= పాపములను; వన్= గట్టి; కయిత్తాల్= త్రాటితో; తిణ్ణమ్= గట్టిగా; అళుzన్ద= బిగియునట్లు; కట్టి= కట్టి; పుణ్ణై= పుండు (మాంసము)ను; మఱైయ= తెలియకుండు నట్లు; పరిన్దు= (చర్మముతో) కప్పి; ఎన్నై= నన్ను; పుఱమే= భాహ్యసంసారమునకే; పోరవైత్తాయ్= పోవునట్టు వదలినావు.

వివ: నిత్యసూరి నిషేవ్యమాణుడ వగు స్వామీ! నీయతిసుందర దివ్య విగ్రహము నేను సేవించినను కర్మానుగుణముగా నతిహేయ మగు సంసారమున పడద్రోసినావు. దానిని వదలించుకొనుట చేతగాక యున్నాను. ఈ సంసారమును గూడ నీవే పోగొట్టవలెను.

6. పుఱమఱ క్కట్టిక్కొ ణ్డిరువల్వినైయాల్ కుమైక్కుమ్,
ముఱైముఱై యాక్కై ప్పుకలొళిzయక్కణ్డుకొణ్డొళిzన్దేన్
నిఱముడై నాత్తడన్దోళ్ శెయ్యవాయ్ శెయ్యతామరై క్కణ్,
అఱముయ లాళిzయఙ్గైక్కరుమేనియమ్మాన్దన్నైయే.

టీక :– పుఱమ్+అఱ= బైటి (కొన) తెలియక; కట్టి+కొణ్డు= చుట్టుకొని; ఇరు= (పుణ్యపాపరూప) ద్వివిధ మగు. వినై= కర్మములచే; ఆర్= పూర్ణ లగు సంసారులు; కుమైక్కుమ్= బాధించుచున్న; ముఱైముఱై= క్రమముగా వచ్చుచున్న; ఆక్కై= శరీరమున; పుకల్+ఒళిzయ= ప్రవేశించకుండునట్లు; నిఱమ్+ఉడై= సౌందర్యము గల తడమ్= విశాల మగు; నాల్తోళ్= నాలుగు భుజములను; శెయ్య= ఎఱ్ఱని; వాయ్= అధరమును; శెయ్య= ఎఱ్ఱని, తామరై= పద్మమువంటి; కణ్= నేత్రములను; అఱమ్= ధర్మమార్గమున; ముయల్= ప్రవర్తించునట్టి ఆళిz= సుదర్శనచక్రముతో; అమ్= అంద మగు; కై= కరమును; కరుమేని= నీలదేహమును కల; అమ్మాన్ తన్నై= ప్రభువగు స్వామిని; కణ్డు కొణ్డు+ ఒళిzన్దేన్= సాక్షాత్కరింపజేసికొనగలిగి నాను.

వివ :– అంతు తెలియని పుణ్యపాపకర్మలచే బాధ పెట్టు పంసారవాగురలో నీ శరీరముతో చిక్కుకొన్నాను. దానినుండి విముక్తి చెందుటకు దివ్యావయవ సౌందర్య విరాజితుడగు శ్రీమన్నారాయణుని సేవింపగల్గినాను.

7. అమ్మా నాళిzప్పిరా నవనెవ్విడత్తాన్ యానార్,
ఎమ్మా పావియర్కుమ్ వితివాయ్ క్కిన్ఱు వాయ్క్కుమ్ కణ్డీర్,
కైమ్మా తున్బొళిzత్తా యెన్ఱు కైతలై పూశలిట్టే,
మెయ్మ్మాలా యొళిzన్దే నెమ్బిరాను మెన్మేలానే.

టీక :– అమ్మాన్= స్వామియు; ఆళిz,= చక్రధరుడును పిరాన్= సర్వేశ్వరుడు నగు; అవన్= ఆ శ్రియఃపతి; ఎ+విడత్తాన్= ఎచట నున్నాడు? యాన్= నేను; ఆర్= ఎట్టివాడను; ఎమ్మాపావియర్క్కుమ్= ఎంత గొప్ప పాపాత్ములకును; విది= భగవత్కృప; వాయ్క్కిన్ఱు= ఫలించుకాలము వచ్చినపుడు; వాయ్క్కుమ్ కణ్డీర్= ఫలించును సుమండీ; కైమ్మా= గజేంద్రుని; తుమ్బమ్= దుఃఖము ఒళిzత్తాయ్= పోగొట్టినవాడా; ఎన్ఱు= అని పల్కి; కై= చేతులను; తలై= శిరస్సుమీద; పూశల్+ఇట్టు= మొగిడ్చి; మెయ్=

యథార్థమైన; మాలాయొళిzన్దేన్= భక్తి గలవాడ నైతిని; ఎమ్+పిరానుమ్= సర్వేశ్వరుడును; ఎన్మేల్+ఆన్= నాపై మోహము గలవా డయినాడు.

వివ :– సర్వజ్ఞుడై సర్వశక్తిసంపన్ను డగు సర్వేశ్వరు డెక్కడ? అతినికృష్టుడ నగు నేనెక్కడ? నిజస్థితి యిట్టిదైనను గజేంద్రవరదా యని నేను న్యస్త సర్వభరుడనై యంజలి గావించినంతనే నాకు తనపై భక్తిని కల్గించి నాపై వ్యామోహవంతుడైనాడు. కాన తలచినచో భగవంతు డెంత పాపి నైన కటాక్షించి తీరును.

8. మేలా త్తేవర్గళుమ్ నిలత్తేవరు మ్మేవి త్తొళుzమ్,
మాలార్ వన్దినవా ళడియేన్మన త్తే మన్నినార్,
శేలేయ్ కణ్ణియరుమ్ పెరుఞ్జెల్వముమ్ నన్మక్కళుమ్,
మేలాత్తాయ్ తన్దైయు మవరే యినియావారే.

టీక :– మేలా= పరమపదవాసు లగు; తేవర్ కళుమ్= నిత్యసూరులును; నిలమ్+తేవరుమ్= భూమిపైని శ్రీవైష్ణవులును; మేవి= ఆశ పడి; తొళుzమ్= ఆశ్రయింపదగిన; మాలార్= సర్వేశ్వరుడు; వన్దు= వచ్చి; ఇననాళ్= ఇపుడు; ఎన్మనత్తే= నా మనస్సున; మన్నినార్= అమరి యుండెను; శేలేయ్= మత్స్యములతో సమాన మగు, కణ్ణియరుమ్= నేత్రములు గల స్త్రీలును, పెరుమ్= గొప్ప; శెల్వముమ్= ఐశ్వర్యమును, నల్+మక్కళుమ్= సత్పుత్రులును; మేలా= మిక్కిలి ప్రీతిగల; తాయ్తన్దైయుమ్=తల్లియును; తండ్రియును; ఇని= ఇక మీద; అవరే= ఆ సర్వేశ్వరుడే; ఆవార్= అగును.

వివ :– పరమపదవాసు లగు నిత్యసూరులును, ఇహలోకమందలి శ్రీ వైష్ణవులును నతిభక్తితో కొలుచుచున్న సర్వేశ్వరు డిప్పుడు నా హృదయమున విజయంచేసి యున్నాడు గాన నికమీద ఆతడే భార్య, ఆతడే సర్వసంపదలు, ఆతడే బిడ్డలు, అతడే తల్లిదండ్రులు. పెక్కుమాట లేల? ఇకమీద ఆతడే నా సర్వవిధబంధువును.

విశే:– ఇట యామునాచార్యులవారు నమ్మాళ్వారులపై రచించిన యీ శ్లోకము స్మరణీయము.

శ్లో. మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్,
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం
శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా.

తల్లిదండ్రులు, ఆలుబిడ్డలు, ఐశ్వర్యము మొదలగున వన్నియు మావంశీయులకు ఆళ్వారుల పాదపద్మములే. నమ్మాళ్వారులు మాకులపతి. ప్రపన్న జనకూటస్థులు, జ్ఞానఖని, ప్రప్రథములు, పొగడపూలచే నింపుగులుకు శోభతో ప్రకాశించువారు నగు అట్టి శఠకోపయోగి శ్రీచరణ యుగళిని శిరసు వంచి నమస్కరింతును.

9. ఆవారార్ తుణైయె న్నలైనీర్ క్కడలు ళళుzన్దుమ్,
నావాయ్పోల్ పిఱవిక్కడలుళ్ నిన్ఱునార్ తుళzఙ్గ,
తేవార్ కోలత్తొడుమ్ తిరుచ్చక్కరమ్ శఙ్గినొడుమ్,
ఆవా వెన్ఱరుళ్ శెయ్ తడియేనొడు మానానే.

టీక:– తుణై+ఆవార్= సహాయభూతులు; ఆర్= ఎవరు; ఎన్ఱు= అని చింతించుచు; అలై= అలలు లేచుచున్న; నీర్= జలము గల; కడల్= సాగరమున; అళుzన్దుమ్= మునుగుచున్న; నావాయ్పోల్= ఓడయం దున్నవారివలె; పిఱవి+కడల్+ఉళ్= సంసారసాగరమున; నిన్ఱు= ఉండి; నాన్= నేను; తుళzఙ్గ= వణకు చుండగా; తేవార్= మిగుల నంద మగు; కోలత్తొడుమ్= విగ్రహము తోను; తిరు+శక్కరమ్ శఙ్గినొడుమ్= శంఖచక్రములతోను; ఆ+ఆ+ఎన్ఱు= అయ్యో అయ్యో అని; అరుళ్= దయ; శెయ్తు= చేసి (చూపి) అడియేనొడుమ్= నాతోడను; ఆనాన్= కలసి యుండెను.

వివ:– ఓడలో ప్రయాణించువారు సముద్రమున మునిగిపోవుచు తన్నె వరు రక్షింతురా యని దుఃఖించునట్లు సంసారసముద్రమున మునుగుచున్న నేను గూడ నిన్నీ విపత్తునుండి కడతేర్చువా రెవరా యని చింతించుచుండగా సర్వేశ్వరుడే హుటాహుటి బైలుదేరి వచ్చి దివ్యాయుధములు దాల్చిన దివ్యమంగళవిగ్రహముతో నాహృదయమున ప్రవేశించియుండి నన్ను దరిజేర్చినాడు సుడీ!

10. ఆనానాళుడై యానెన్ఱంఙితే కొణ్డు వన్దు,
తానే యిన్నరుళ్శెయ్ తెన్నై ముత్తవుమ్ తానానాన్,
మినా యామైయుమాయ్ నరశిఙ్గముమాయ్ క్కుఱళాయ్,
కానా రేనముమాయ్ క్కిఱ్కియామిన్నమ్ కార్వణ్ణనే

టీక:– మీనాయ్= మత్స్యమై; ఆమైయుమ్+ఆయ్= కూర్మమై; నరశిఙ్గముమ్+ ఆయ్= నరసింహస్వామియై; కుఱళ్+ ఆయ్= వామనుడై; కానార్= కానలో సంచరించు; ఏనముమ్= వరాహమై; ఇన్నమ్= ఇంకను; కఱ్కి+ ఆమ్= కల్కి అవతార మెత్తబోవు వాడై, కార్= కారుమబ్బువంటి; వణ్ణన్= కాంతి గల శ్రియఃపతి; ఆళ్+ ఉడైయాన్= నన్ను దాసుడుగా గలవాడు; ఆనాన్= ఆయెను; ఎన్ఱు= ఆని నేనుపల్కగా; అఙితేకొణ్డు= ఆమాటనే పట్టుకొని; ఉకన్దు= సంతోషముతో; వన్దు= వచ్చి; తానే= తానుగానే; ఇన్= భోగ్య మైన; అరుళ్= కృపను; శెయ్తు= చేసి; ఎన్నై= నన్ను; ముత్తవుమ్= సంపూర్ణ భోగ్యవస్తువుగా; తాన్= తాను; ఆనాన్= ఆంగీకరించెను.

వివ :– సర్వేశ్వరునకు దాసానుదాసుడను అని నేను పల్కిన నామాట నంగీకరించి స్వామి నన్ను అనుగ్రహించి మత్స్య కూర్మ వరాహాద్యవతారము లన్నియు నాకొరకే–నన్నుద్ధరించుటకే–ధరించి న న్నునుభవించినాడు. ఆహా, నాస్వామియవ్యాజకరుణ ఎంతవిశాలము!

11. కార్వణ్ణన్ కణ్ణపిరాన్ కమలత్తడఙ్కణ్ణన్నన్నై
ఏర్వళ వణ్కళzని క్కురుకూర్ చ్చడకోపన్శొన్న.

శీర్వణ్ణ వొణ్ణమిళ్zక ళివైయాయిరత్తు ళిప్పత్తుమ్
ఆర్వణ్ణత్తాలురైప్పా రడిక్కీళ్z పుకువార్ పొలిన్దే

టీక :– కార్వణ్ణన్= కాలమేఘమువంటి కాంతి గలవాడును. కమలమ్= పద్మము పలె; తడమ్= విశాల మగు, కణ్ణన్= నేత్రములు గలవాడును అగు; కణ్ణపిరాన్తన్నై= శ్రీకృష్ణుని విషయమై; ఏర్వళమ్= తగు సమృద్ధిగల; ఒణ్= సుందరమగు; కళzని= పొలములు గల; కురుకూర్= తిరునగరి కధిపతి యగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొన్న= పలికినవియు; శీర్= శ్లాఘ్య మగు; వణ్ణమ్= ప్రకారము గలనియు; ఒణ్= సుందరములును; తమిళ్zకిళ్= ద్రావిడ రూపములునగు; ఇవై= ఈ; ఆయిరత్తుళ్= వేయి పాశురములలో; ఇ+పత్తుమ్= ఈ పదిపాశురములను; ఆర్+నణ్ణత్తాల్= ఆదర (ప్రకార)ముతో; ఉరైప్పార్= చదువువారు; పొలిన్దు= సర్వగుణ పూర్ణులై; అడి+కీళ్z= స్వామి తిరువడిక్రింద; పుకువార్= ప్రవేశింతురు.

వివ:– కాలమేఘశ్యాముడై పద్మనేత్రు డగు మాధవునివిషయముగా సర్వసంపత్సమృద్ధమును ఉత్పన్నవసస్యాఢ్యమును నగు కురుకాపురి కధిపతి యగు నమ్మాళ్వారు లనుగ్రహించిన సర్వకళాపరిశోభితములగు నీపదిపాటలు పాడువారు శ్రియఃపతియొక్క శ్రీపాదమూలమును చేరుకొందురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

పొలిక పొలిక

అవ:– ఇందు శ్రీ వైష్ణవభాగవతశ్రీకి మంగళాశాసనము చేయుచున్నారు ఆళ్వారులు.

1. పొలిక పొలిక పొలిక పోయిత్తు వల్లుయిర్ చాపమ్,
నలియుమ్ నరకమున్ నైన్దు నమనుక్కిన్గు యాతొన్టుమిల్లై,
కలియుమ్ కెడుమ్ కణ్డుకొణ్మిన్ కడల్వణ్ణన్ పూతజ్గళ్ మణ్మేల్,
మలియ ప్పుకు న్దిశై పాడి యాడి యుళిzతర క్కణ్డోమ్,

టీక :– కడల్+వణ్ణన్= సముద్ర (గంభీర) స్వభావుని; (శ్రీమన్నారాయణుని) పూతజ్గళ్= దాసులు; (భూత= పూత) మణ్+ మేల్= పుడమిమీద! మలియ= సంపూర్ణముగా; పుకున్దు= ప్రవేశించి; ఇశై పాడి= శ్రావ్యముగా పాడి; ఆడి= నృత్యముచేసి; ఉళిzతర= యథేచ్ఛముగా సంచరించుటను; కణ్డోమ్= కంటిమి; ఉయిర్= చేతనుల యొక్క; వల్= క్రూర మగు చాపమ్= పాపము; పోయిత్తు= పోయినది; నలియుమ్= బాధించు; నరకముమ్= నరకము గూడ; నైన్దు= శిథిల మైనది; ఇజ్గ= ఇచట; నమనుక్కు= యమునికి; యాతు+ ఒన్టుమ్= ఏ పనియును; ఇల్లై= లేదు. కలియుమ్= కలిప్రభావమును; కెడుమ్= నశించును; కణ్డుకొళ్మిన్= కాంచుడు; పొలిక= (మిక్కుటముగా భాగవత) సమృద్ధి కలుగు గాక! పొలిక పొలిక= కలుగుగాక కలుగు గాక!

వివ:– ఓ చేతనులారా! ఈయాశ్చర్య మాకర్ణింపుడు. భువిపై శ్రీవైష్ణవులు భగవద్గుణములను భక్తితో గానము చేయుచు పరవశులై యథేచ్ఛముగా సర్వత్ర సంచరించుచున్నారు. కాననే ప్రబల పాపములు నశించినవి. నరకమునకు పోవువారును యమదండనకు లోబడువారును నిక నెవ్వరును లేరు. ఈ సమృద్ధి యిట్లే యెల్లపుడు నుండుగాక !

విశే :- ఇట నీపద్యము సందర్భోచితము.

ప॥ వరమదయానిధే! పతితపావననామ! హరే! యటంచు సు
స్థిరమతులై సదా భజన సేయు మహాత్ముల పాదధూళి నా
శిరమునఁదాల్తు; మీరటకుఁ జేరకు డంచు యముండు కింకరో
త్కరముల కాన వెట్టునట దాశరథీ! కరుణాసయోనిధీ!
- దాశరథీ శతకము.

'పొలిక పొలిక పొలిక! యని మూడుసార్లు పలుకుట

శ్రు. "ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః"

అను వేదశాంతి పాఠమును పోలినట్టిది. ఆధ్యాత్మిక ఆధిభౌతిక ఆధిదైవత సర్వసమృద్ధి కలుగుగాక యని యిందలి స్వారస్యము.

2. కణ్డోమ్ కణ్డోమ్ కణ్డోమ్ కణ్ణు క్కినియన కణ్డోమ్,
తొణ్డీ రెల్లీరుమ్ వారీర్ తొళుzతు తొళుzతు నిర్నార్తుమ్.
వణ్డార్ తణ్ణన్తుళాzయాన్ మాతవన్ పూతఙ్గళ్ మణ్మేల్,
పణ్డాన్ పాడి నిన్దాడిప్పరన్దు తిరికిన్ఱనవే.

టీక :- పణ్డు= తుమ్మెదలచే; ఆర్= నిండి; తణ్= చల్లని; ఆమ్= అందమగు; తుళాzయాన్= తులసీమాలాలంకృతుడగు; మాతవన్= మాధవుని; పూతఙ్గళ్= దాసులు; తాన్= తాము; మణ్మేల్= ఈభూమిమీద; పణ్ పాడి= గానము చేసి; నిన్ఱు= నిలచియుండి; ఆడి= ఆడి; పరన్దు= (అంతట) వ్యాపించి; తిరికిన్ఱనర్= తిరుగుచున్నారు; కణ్ణుక్కు= కండ్లకు; ఇనియన= ప్రీతికర (విషయ) మును; కణ్డోమ్= కంటిమి; కణ్డోమ్ కణ్డోమ్= కంటిమి; కంటిమి; తొణ్డీర్= ఓ భాగవతులారా; ఎల్లీర్= ఎల్లరును; వారీర్= రండు; తొళుzతు తొళుzతు= ఆశ్రయించి ఆశ్రయించి; నిన్ఱు= ఉండి; ఆర్తుమ్= (ఆనందముతో) మంగళాశాసనము చేసెదము.

వివ:- ఓ భాగవతులారా! భగవద్గుణానుసంధానము చేయుచు భూలోకమందంతట వ్యాపించి సంచరించుచున్న శ్రీవైష్ణవుల నత్యానందముతో సేవించితిమి. మనము గూడ నా సర్వేశ్వరునకు మంగళా శాసనము చేసెదము రండు.

విశే:- కణ్డోమ్ కణ్ణోమ్ కణ్ణోమ్ అని మూడుసార్లు పలుకుట

శ్రు॥ "అహ మన్న మహ మన్న మహ మన్నమ్" -అని ముక్త పురుషుడు పరమాత్మ సన్నిధిని చేరిన తర్వాత సాయుజ్యరూప బ్రహ్మానందము ననుభవించుచు దానిని ప్రకటించునపుడు పల్కిన పల్కులను పోలినట్టిది. "బద్ధ సంసారి నగు నేనిపు డింత బ్రహ్మానంద మనుభవించుటదే పరమాత్మతో నాకు సామ్యము లభించినది" అనుకొనుచున్నాడు ముక్తపురుషుడు. కాననే యాత డాయానందము పట్టలేక 'నేనే పరమాత్ముడను, నేనే పరమాత్ముడను, నేనే పరమాత్ముడను' అని మూడుసార్లు పలుకుచున్నాడు. 'అన్నం' అనగా పరమాత్ముడు.

3. తిరియుమ్ కలియుకమ్ నీఙ్గి త్తేవర్కళ్ తాము మ్పుకున్దు
పెరియ కితయుక మ్పత్తి ప్పేరిన్బవెళ్ళ మ్పెరుక,
కరియ ముకిల్వణ్ణ నెమ్మాన్ కడల్వణ్ణన్ పూతఙ్గళ్ మణ్మేల్,
మలియ ప్పుకు న్దిశై పొడి యెఙ్గు మిడ జ్కొణ్డనవే.

టీక:- తిరియుమ్= (వస్తు స్వభావములను) మార్చెడి; కలియుకమ్= కలియుగము; నీఙ్గి= తొలగి; పెరియ= గొప్ప; కితయుకమ్= కృతయుగము; పత్తి= ప్రవేశించి; తేవర్కళ్= నిత్యసూరులు; తాముమ్= తామే పుకున్దు= ప్రవేశించునట్లును; పేర్= గొప్ప; ఇన్బమ్+వెళ్ళమ్= ఆనందసాగరిము; పెరుక= పెరుగు (వృద్ధి చెందు) నట్లును; కరియ= నీల మగు; ముకిల్= మేఘముపంటి; వణ్ణన్= కాంతి గల; కడల్వణ్ణన్= సముద్రస్వభావముగల; ఎమ్మాన్= మనస్వామియొక్క; పూతఙ్గళ్= భక్తులు; మణ్మేల్= భూమిపై; మలియ= విస్తరించునట్లు; పుకున్దు= ప్రవేశించి;

ఇశై పాడి= గానము చేసి; ఎఙ్గుమ్= అంతటను; ఇడమ్+కొణ్డనరే= ప్రవేశించినారు గదా!

వివ:– పాపావహ మగు నీ కలియుగము తొలగి కృతయుగము ప్రవేశించునట్లును, నిత్యసూరులు పరమపదమునుండి భూలోకమునకు దిగివచ్చునట్లును, భగవద్గుణానుభవముచే బ్రహ్మానందరసప్రవాహ మంతట వ్యాపించునట్లును శ్రీవైష్ణవు లంతట వ్యాపించి తద్దివ్యనామ సంకీర్తనము చేయుచున్నారు.

విశే:– సాక్షాదాదిశేషావతారమూర్తి భగవద్రామానుజాచార్యుల వారు అపూర్వదివ్యస్తుతి ప్రబంధమును, సకల సత్కావ్యలక్షణ పరిపూర్ణమును, భగవద్గుణానుభవమహిమ ప్రకాశనపరమును నగు తమ గద్యత్రయ ప్రబంధమున శ్రీమన్నారాయణస్వామివారి యసంఖ్యేయ కల్యాణగుణసంపద నిట్లు పేర్కొన్నారు.

గద్య। ''స్వాభావికానవధికాతిశయ జ్ఞానబలైశ్వర్య వీర్యశక్తి తేజఃసౌశీల్య వాత్సల్యమార్దవార్జవ సౌహార్ద సామ్య కారుణ్య మాధుర్యగాంభీర్యౌదార్యచాతుర్య స్థైర్యధైర్యశౌర్యపరాక్రమ సత్యకామ సత్యసంకల్ప కృతిత్వ కృతజ్ఞతాద్యసంఖ్యేయ కల్యాణగుణగణౌఘ మహార్ణవమ్.

– శ్రీరంగ గద్యము.

స్వామివారి కొన్ని కల్యాణగుణము లివి: జ్ఞానము= సర్వవిషయ నిత్యసాక్షాత్కారము; బలము= శ్రమలేకయే సర్వమును ధరించుట; ఐశ్వర్యము= సర్వనియంతృత్వము; వీర్యము= సర్వమునకు నుపాదానకారణమై యుండి కూడ అవికృతస్వభావముతో నుండుట; శక్తి= స్వేతర సర్వదుర్ఘటన శక్తి; (ఇతరులు తనపని చేయలేక పోవుట) తేజస్సు= పరాభిభవ న సామర్థ్యము; సౌశీల్యము= గొప్ప కొద్ది భేదము లేక అందరితో కలసి మెలసి యుండుట; వాత్సల్యము= ఆశ్రితుల దోషములు లెక్కచేయనంతప్రీతి; ఆర్జవము= త్రికరణ శుద్ధి;సౌహార్దము= సర్వహితైషిత; సామ్యము=

పక్షపాతరాహిత్యము; కారుణ్యము= అవ్యాజకృప; మాధుర్యము= ఉపాయదశలో గూడ రంజకతచే రసాశ్రయుడై యుండుట; ఔదార్యము= దేశకాలపాత్ర విచక్షణ లేక దానము చేయుట; చాతుర్యము= సర్వోపాయ కుశలత; స్థైర్యము= శరణాగతరక్షణలో దృఢత్వము; ధైర్యము= తనవారితో వియోగము సంభవించినను ప్రతిజ్ఞ వదలకుండుట; పరాక్రమము= శత్రుసైన్యమును చీల్చి చెండాడుట; సత్యకామత= సత్యభోగ్యత; సత్య సంకల్పము= ఆమోఘసంకల్పము; కృతిత్వము= ఆశ్రితరక్షణలో కృత కృత్యత; కృతజ్ఞత= శరణుజొచ్చిన వారియెడ సదా కృతజ్ఞుడై యుండుట.

ఇట్టివే ఇంకను అనేకకల్యాణగుణములకు మహాజలధి గదా శ్రీమన్నారాయణుడు!

ఈ గుణము లన్నియు స్వామివారికి నిత్యములు అను విషయము స్వాభావిక అను విశేషముచే వ్యక్తము. ఈ గుణములు అవధి లేనివి అనుటను అనవధికాతిశయ అను విశేషణము సూచించును.

4. ఇడఙ్గొళ్ శమయత్తై యెల్లా మెడుత్తు క్కళైవన పోలే,
తడఙ్గడల్ ప్పళ్ళి ప్పెరుమాన్ తన్నుడై ప్పూతఙ్గళేయాయ్,
క్కిడన్దు మిరున్దు మెళుzన్దు ఙ్గీత మ్పలవల పాడి,
నడన్దు మ్పరన్దుమ్ కునిత్తుమ్ నాడకమ్ శెయ్కిన్ఱనవే.

టీక:– ఇడమ్+కొళ్= వ్యాపించియున్న; శమయత్తై+ఎల్లామ్= దుర్మతముల నన్నిటివి; నన్నిటివి; ఎడుత్తు= ఎత్తి; (తీసి) కళైవనపోలే= సమూలనాశము చేయువారివలె; తడమ్= విశాల మగు; కడల్= సముద్రమున; పళ్ళి= పవ్వళించియున్న; పెరుమాన్తన్నుడై= సర్వేశ్వరుని యొక్క; పూతఙ్గళే= భక్తులు; ఆయ్= వ్యాపించి; కిడన్దుమ్= పవళించియును; ఇరున్దుమ్= కూర్చుండియు; ఎళుzన్దుమ్= లేచియు; పల పల= వివిధము లగు; కీతమ్= గీతములను; పాడి= గానము చేసి; నడన్దుమ్= నడచియు; పఱన్దుమ్= పరుగెత్తియు; కునిత్తుమ్= నృత్యము చేసియు; నాడకమ్= నాటకమును; శెయ్కిన్ఱన= చేయుచున్నారు.

వివ:– శ్రీవైష్ణవభాగవతులు భూలోకమంతట వ్యాపించి పూర్వమున్న బాహ్యకుదృష్టిమతములను నిరసించి సర్వేశ్వరుని దివ్యగుణ పరంపరను రసాలంకారరీతుల కనుగుణముగ రాగతాళాదులను కూర్చి గానము చేయుచు నృత్యము చేయుచున్నారు.

5. శెయ్‌కిన్ఱ తెన్‌కణ్ణు క్కొన్ఱే యొక్కిన్ఱ తివ్వులకత్తు,
వైకున్దన్‌పూతజ్గళేయాయ్ మాయత్తినా లెజ్గుమ్మన్ని;
ఐయ మొన్ఱిల్లై యరక్క రశురర్ పిఱన్దీరుళ్ళీరేల్,
ఉయ్యుమ్ వకై యిల్లై తొణ్డీ రూళిz పేర్తిడుమ్ కొన్ఱే

టీక:– వైకున్దన్= వైకుంఠనాథువి; పూతజ్గళే= భక్తులు; ఆయ్= వ్యాపించి; మాయత్తినాల్= తమయిచ్ఛచే; ఇ+ఉలకత్తు= ఈ లోకమున; ఎజ్గుమ్= అంతట; మన్ని= అమరియుండి; శెయ్‌కిన్ఱతు= చేయు కృత్యము; ఎన్‌కణ్ణుక్కు= నానేత్రములకు; ఒన్ఱే= ఒక విధముగా, ఒక్కిన్ఱతు= తోచుచున్నది; తొణ్డీర్= ఓ చపలు లారా! అరక్కర్+అశురర్= రాక్షసులుగాను అసురులుగాను; పిఱన్దీర్+ఉళ్ళీరేల్= పుట్టియుండినచో; ఉయ్యుమ్+వకై= (మీరు) ఉజ్జీవించువిధము; ఇల్లై= లేదు; ఊళిz (ఈకవి) కాలమును; పేర్‌త్తు= నశింపజేసి; కొన్ఱిడుమ్= (మిమ్ము) చంపుదురు; ఒన్ఱు ఐయుమ్= దీనిలో ఒక ఆబద్ధమును; ఇల్లై= లేదు.

వివ:– ఓ సంసారులారా! రాక్షసప్రకృతుల మగు మాకు దైవభక్తి ఎట్లంటు నందురా? అట్లే పలికినట్లయిన ఈ లోకమందంతట వ్యాపించి యున్న వైష్ణవులు మిమ్ము తప్పక రూపు మాపెదరు. కాన మీదుస్స్వభావమువదలి ఆ భక్తులనే ఆశ్రయింపుడు. తద్ద్వారా విష్ణువునకు మీరు చేరువ కాగలరు.

***6. కొన్ఱుయి రుణ్ణుమ్ విశాతి ఏపకై పశి తీయన వెల్లామ్,**
నిన్ఱి వ్వులకిల్ కడివార్ నేమిప్పిరాన్‌తమర్ పోన్దార్,

నన్ఱిశై పాడియు న్తుళ్ళి యాడియుమ్ ఞాల మ్పరన్దార్,
శెన్ఱు తొళుz తుయ్‌మిన్ తొణ్డీర్ శిన్దైయై చ్చెన్నిఱుత్తియే

టీక:– ఉయిర్= ప్రాణులను; కొన్ఱు= చంపి; ఉణ్ణుమ్= భక్షించుచున్న; విశాతి= వ్యాధియు; పకై= పగయు; పశి= ఆకలియు; తీ+అన= (ఇవి మొదలగు) దోషములు; ఎల్లామ్= అన్నియు; ఇ+ఉలకిల్‌నిన్ఱు= ఈ లోకమునుండి; కడివాన్= పోగొట్టుటకై; నేమి+పిరాన్= చక్రధరు డగు సర్వేశ్వరుని; తమర్= భక్తులు; పోన్దార్= వచ్చి (అవతరించి) నారు; నన్ఱు= చక్కగా; ఇశై పాడి= గానము చేసి; తుళ్ళి= ఎగిరి; ఆడియుమ్= నృత్యము చేసియు; ఞాలమ్= భూమియందు; పరన్దార్= వ్యాపించిరి; తొణ్డీర్= ఓచపలు లారా! శిన్దైయై= (మీ) మనస్సును; శెమ్= చక్కగా; నిఱుత్తి= నిలిపి; శెన్ఱు= వెళ్ళి; తొళుzతు= (వారిని) ఆశ్రయించి; ఉయ్‌మిన్= ఉజ్జీవింపుడీ!

వివ:– ఓసంసారులారా! ఇహలోక దుఃఖనిరాసమునకై శ్రీవైష్ణవులు పరమపదమునుండి నేరుగా నవతరించి శ్రవణానందముగా భగవద్గుణాను భవమును చేయుచు నంతట వ్యాపించినారు. మీరుగూడ మీమనస్సును సంసారమునుండి మరలించి వారి నాశ్రయించి తరింపుడు.

7. నిఱు త్తి మ్ముళ్ళత్తు క్కొళ్ళుమ్ తెయ్‌వజ్గ ళుమ్మై యుయ్యక్కొళ్.
మఱుత్తు మవనోడేకణ్డీర్ మార్కణ్డేయనుమ్ కరియే,
కఱుత్త మన మొన్ఱుమ్ వేణ్డా కణ్ణనల్లాన్ తెయ్‌వ మిల్లై
ఇఱుప్ప తెల్లా మవన్‌మూ ర్తియా యవర్కే యిఱుమినే

టీక:– నుమ్+ఉళ్ళత్తు= మీమనస్సులందు; నిఱుత్తి+కొళ్ళుమ్= నిలుపుకొన్న; తెయ్‌వజ్గళ్= దేవతలు; ఉమ్మై= మిమ్ము; ఉయ్యక్కొళ్= రక్షించుటయనునది; మఱుత్తుమ్= తిరిగియు; అవ నోడేకణ్డీర్= ఆసర్వేశ్వరుని అనుగ్రహముచేతనే సుడీ; మార్కణ్డేయనుమ్= (దీనికి) మార్కండేయ ఋషియే; కరి= సాక్షి; కఱుత్త= దేవతాంతరమందు పరత్వబుద్ధి గల; మనమ్= మనస్సు; ఒన్ఱుమ్= కొంచెమును;

వేణ్డా= వలదు; కణ్ణన్+అల్లాల్= శ్రీకృష్ణుని మించిన; తెయ్‌వమ్= దైవము; ఇల్లై= లేదు; ఇఱుప్పతు+ఎల్లామ్= నిత్య నైమి త్తికకర్మ లన్నియు; అవన్‌మూర్తియామ్= (దేవతాంతరములు) ఆ సర్వేశ్వరునికి శరీరము లని యెంచి; అవర్‌క్కే= ఆ దేవతలకే; ఇఱుమిన్= సమర్పింపుడీ.

వివ:– ఓ అవైష్ణవులారా! మీరు భజించిన దేవతలుగూడ సర్వేశ్వరుడు తమ కిచ్చిన శక్తిచేతనే మిమ్ము రక్షింతురుకాన శ్రీమన్నారాయణుని మాత్రమే పరదేవతగా సమ్ముడు. మీకర్మలో దేవతాంతర విషయ మేదైన నున్ననదియును సర్వదేవతాంతర్యామి యగు శ్రీమన్నారాయణుసకే చెందును.

విశే :– దీని కీశ్లోక ముపష్టంభకము.

శ్లో॥ ఆకాశా త్పతితం తోయం యథా గచ్ఛతి సాగరమ్,
సర్వదేవనమస్కారః కేశవం ప్రతి గచ్ఛతి.

ఆకాశమునుండి పడిన నీరంతయు సాగరమున జొచ్చినట్లే సర్వ దేవతానమస్కారములును కేశవునకే చెందును గదా!

8. ఇఱుక్కు మిఱై యిఱు త్తుణ్ణ వెవ్వులకుక్కుమ్ తన్మూర్తి,
నిఱు త్తినాన్ తేయ్‌వఙ్గళాక వత్తెయ్‌వనాయకన్దానే,
మఱు త్తిరుమార్పనవన్దన్ పూతఙ్గళ్ కీతఙ్గళ్ పాడి,
వెఱుప్పిన్ఱి ఞాలత్తు మిక్కార్ మేవిత్తొళుzతుయ్‌మినీరే.

టీక:– ఇఱుక్కుమ్= అనుష్ఠింపదగిన; ఇఱై= కర్మలచే; ఇఱుత్తు= ఆరాధించి; ఉణ్డ= (ఇష్టార్థసిద్ధి) పొందుటకై ఎ+ఉలకు క్కుమ్= సమస్త చేతనులకును; తన్‌మూర్తి= తన శరీరము లగు దేవతలను; అ+తెయ్‌వమ్+నాయకన్‌తానే= ఆ దేవాధిదేవుడే; తెయ్ వఙ్గళ్+ఆక= దేవతలుగా; నిఱుత్తినాన్= నిలిపెను; (కాన) మఱు= మచ్చను; తిరుమార్పన్= దివ్యవక్షస్సీమను దాల్చిన; అవన్ తన్= ఆ శ్రియఃపతియొక్క; పూతఙ్గళ్= భక్తులు; కీతఙ్గళ్+పాడి= (భగవద్గుణములు) పాటలుగా పాడి; వెఱుప్పు+ఇన్ఱి= వెరపు

లేక, ఞాలత్తు= పుడమిపై; మిక్కార్= నిండియున్నారు; నీర్= మీరు; మేవి= (వారిని) సమీపించి; తొళుzతు= ఆశ్రయించి; ఉయ్‌మినీళ్= ఉజ్జీవించుడీ.

వివ:– త్రిగుణములు గల చేతనులు తమయిష్టానుసార ముపాసించుటకై బ్రహ్మరుద్రాదులను సర్వేశ్వరుడే నియమించినాడు. కాన మీరు వారిని వదలి సత్త్వప్రకృతి గలిగి శ్రీవత్సలాంఛనుని గుణానుభవము చేయుచున్న శ్రీవైష్ణవుల నాశ్రయించి యుజ్జీవింపుడు.

9. మేవి త్తొళుzతుయ్‌మినీర్‌కళ్ వేతప్పుని తవిరుక్కై,
నావిల్కొ ణ్డచ్చుతన్దన్నై ఞానవితి పిళైzయామే,
పూవిఱ్పుకై యుమ్ విళక్కుమ్ శాన్దముమ్ నీఱుమ్మలిన్దు
మేవిత్తొళుz మడియారుమ్ పకవరుమ్ మిక్కతులకే.

టీక:– వేతమ్= వేదసారమై; పునితమ్= పునీతమైన; ఇరుక్కై= పురుష సూక్తాది ఋక్కులను; నావిల్‌కొణ్డు= నాల్కపై నుంచు కొని; (అనుసంధించి) ఞానవితి= భక్తితో చేయదగిన కైంకర్యమున; (అన్వయించి); పిళైయామే= తప్పక; పూవిల్= పూలతోగూడిన; పుకైయుమ్= ధూపమును; విళక్కుమ్= దీపమును; శాన్దముమ్= చందనమును; నీరుమ్= జలమును; మలిన్దు= సంపాదించుకొని; మేవి= సమీపించి; అచ్చుతనై= అచ్యుతుని; తొళుzమ్= ఆశ్రయించి; ఉయ్‌మినీర్‌కిళ్= ఉజ్జీవింపుడి.

వివ:– ఓ సంసారులారా! ఇపు డీలోకమంతయు పురుషసూక్తాదుల నధ్యయనము చేయుచు పుష్పధూప దీపాదులచే భగవత్కైంకర్యము చేయుచున్న భక్తులచేతను, భగవద్గుణానుసంధానము చేయుచున్న భాగవతులచేతను నిండియున్నది గాన మీరును వారి నాశ్రయించి యుజ్జీవింపుడు.

10. మిక్క వులకుకళ్ తోఱు మ్మేవి క్కణ్ణన్ తిరుమూర్తి,
నక్కపిరానో డయను మిన్దిరనుమ్ ముతలాక,
తొక్క వమరర్ కుళాzఙ్గ ళెఙ్గుమ్పరన్దన తొణ్డీర్,
ఒక్క త్తొళుzకిత్తి రాకిల్ కలియుక మొన్ఱు మిల్లైయే.

టీక:– నక్కపిరాన్+ఓడు= నగ్నదేవత యగు రుద్రునితో గూడ, అయనుమ్= అజుడును; ఇన్దిరనుమ్= ఇంద్రుడును; ముతల్+ఆక= మొదలైన; తొక్క= చేరియున్న; అమరర్ కుళాzజ్గళ్= దేవసమూహములు; కణ్ణన్= శ్రీకృష్ణుని; తిరుమూర్తి= తిరుమేనును! మేవి= ఆశ్రయించి; మిక్క= సమృద్ధిగల; ఉలకుకళ్ తోరుమ్= ప్రతిలోకమునను; ఎజ్గుమ్= అంతట; పరన్దన= సంపత్స మృద్ధి పొందిరి; తొణ్డీర్= విషయాంతరాసక్తులారా! ఒక్క= వారితో; (కలసి విష్ణువును) తొళుzకిత్తిర్+ఆకిల్= ఆశ్రయించినచో; కలియుకమ్= కలియుగమ్। ఒన్ఱుమ్= కొంచెమును; ఇల్లై= లేదు(నిలువదు)

వివ:– ఓ చేతనులారా! బ్రహ్మరుద్రేంద్రాది సర్వదేతలును శ్రీమన్నారాయణు నాశ్రయించియే తమతమ యైశ్వర్యమును పొందిరి. కాన మీరును వానినే యాశ్రయించినచో క్షేమము నందవచ్చును. మీరందరు శ్రీవైష్ణవులైనచో కలిపురుషున కీకలియుగమున తావే లేదు.

11. కలియుక మొన్ఱు మిన్ఱి క్కే తన్నడియార్కరుళ్ శెయ్యుమ్,
మలియుమ్ శుడ రొళి మూర్తి మాయప్పిరాన్ కణ్ణన్ఱన్నై,
కలి వయల్ తెన్నన్కురుకూర్ కారిమాఱన్ శడకోపన్,
ఒలి పుకళా యిర త్తిప్ప త్తుళ్ళత్తై మాశఱుక్కుమే.

టీక :– తన్+అడియార్క్కు= తన భక్తులకు; కలియుకమ్= కలిదోషము; ఒన్ఱుమ్= ఒకటియు; ఇన్ఱిక్కే= లేకుండునట్లు; అరుళ్శెయ్యుమ్= కృప జేయువాడైన; మలియుమ్= వృద్ధినందుచున్న; శుడర్+ఒళి= గొప్ప తేజస్సు గల; మూర్తి= దివ్యమూర్తితో; మాయమ్+పిరాన్= ఆశ్చర్య చేష్టాన్వితు డగు; కణ్ణన్తన్నై= శ్రీకృష్ణుని విషయముగా; కలి= సమృద్ధమగు; వయల్= పొలములు గల; తెన్= దక్షిణ మందలి; ఆమ్= అందమగు; కురుకూర్= కురుకా నగరమందలి; కారి= కారి పుత్రు లగు; మాఱన్= కుదృష్టులను నిరసించు; శడకోపన్= నమ్మాళ్వారులు; (కృవజేసిన) ఒళి=

ప్రసిద్ధ మగు. పుకళ్z= కీర్తి గల; ఆయిరత్తు= వెయ్యిలో; ఇ+పత్తు= ఈ దశకము; ఉళ్ళత్తు= మదిలోని; మాశు= దోషమును; అఱుక్కుమ్= పోగొట్టును.

వివ:– భక్తానుగ్రహతత్పరుడై నిరవధికతేజోమయ దివ్యసుందర విగ్రహు డగు శ్రీకృష్ణుని విషయముగా సకల సంపత్సమృద్ధమైన కురుకాపురి కధీశులు నమ్మాళ్వారు లనుగ్రహించిన యీపది పాశురముల నధ్యయనము చేయువారు దేవతాంతరపరత్వబుద్ధి వదలి శ్రీవైష్ణవు లగుదురు.

విశే:– ఇట నీ శ్లోక ముపయుక్తము.

శ్లో. కలౌ కృతయుగం తస్య కలి స్తస్య కృతేయుగే,
యస్య చేతసి గోవిందో హృదయే యస్య నాzచ్యుతః.

వివ:– ఎవని హృదయమున గోవిందు డుండునో వానికి కలియుగముననే

కృతయుగము కనిపించును. ఎవని హృదయమున నచ్యుతు డుండడో వానికి కృతయుగమును కలియుగమే యగును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

వేయ్‌మరుతోళిణై

అవ:- మడలూర్‌కై అను వ్యాపారము చేసి యైన సర్వేశ్వరుని చేర యత్నించుచున్నది ఆళ్వారునాయకి :

***1. మాశఱు శోతి యెన్ శెయ్యవాయ్ మణిక్కున్ఱత్తై,**
ఆశఱు శీలనై యాతిమూ ర్తియైనాడియే,
పాశఱ వెయ్‌తి యఱివిళz న్దైనైనాళై యుమ్,
ఏశఱు మూరవర్ కవ్వై తోళిz యెన్ శెయ్యుమే

టీక:- మాశు= మాపు (మాలిన్యము), అఱు= లేని; శోతి= తేజస్సు గలవాడును; శెయ్య= ఎఱ్ఱని; వాయ్= క్రీబెదవి కలవాడును; ఎన్= నాస్వామియు; మణి+కున్ఱత్తై= మాణిక్యపర్వతము వంటివాడును, ఆశు= దోషము; అఱు= లేని; శీలనై= స్వభావము గలవాడును; ఆతి= జగత్కారణము నగు; మూర్తియై= స్వామిని; నాడి= నెదకి; పాశఱవు= దుఃఖమును; ఎయ్‌తి= పొంది; అఱివు= బుద్ధిని; ఇళzన్దు= పోగొట్టుకొని; ఎనైనాళైయుమ్= ఎన్నోవాళ్ళుగా ఉంటిమి గదా; తోళిz= ఓసఖీ; ఏశఱుమ్= నిందించుటలో దృఢపడిన; ఊర్+అవర్= ఊరువారి; కవ్వై= అపవాదము; ఎన్‌శెయ్యుమ్= ఏమి చేయును?

వివ:- ఆళ్వారునాయకి తనచెలియతో నిట్లు పలుకుచున్నది. "నేను మడలూర్‌కై అను కృత్యము చేయుట తప్పు అనుట నిజమే. కాని నిర్మల మగు దివ్యాపయవసౌందర్యమును సౌశీల్యాది కల్యాణగుణములును చూచి యట్టివానిని పొంద లేక మతిపోగొట్టుకొని ఖేదించుచున్నమనకు లోకులనిందతో నేమి పని?

విశే:- మడల్ : తాటిమట్ట= గరికమ్మ; భర్త దేశాంతరమున నుండగా వానివిరహము సహింపలేక తాటికమ్మతో స్తనాదులు ఛేదించుకొని భార్య నడువీథులలో

వివస్త్రయై చేయుకృత్యము ద్రావిడకావ్యశాస్త్రసిద్ధము. తనభార్య చేసిన యీయకృత్యమునకు తానే కారణ మని ఆమెవద్దకు భర్తవెంటనే వచ్చివేయును. దీనినే మడలూర్‌కై అందురు.

2. ఎన్ శెయ్యు మూరవర్‌కవ్వైతోళిz యినినమ్మై,
ఎన్ శెయ్య తామరైక్కణ్ణ నెన్నై నిఱై కొణ్డాన్,
మున్ శెయ్య మామై యిళzన్దు మెని మెలి వెయ్‌తి,
ఎన్ శెయ్యవాయుఙ్గరుఙ్గణ్ణుమ్ పయప్పూర్‌న్దనవే.

టీక:- ఎన్= నాస్వామి యగు; శెయ్యతామరై+కణ్ణన్= ఎఱ్ఱతామరపూవులవలె నందమగునేత్రములతో నొప్పారు సర్వేశ్వరుడు, ఎన్నై= నా; నిఱై= గుణపూర్ణతను; కొణ్డాన్= హరించెను; మున్= మునుపటి; శెయ్యమామై= చక్కని సౌందర్యమును; ఇళzన్దు= పోగొట్టుకొని; మేని= శరీరము; మెలివెయ్‌తి= వాడి పోయి; ఎన్= నా; శెయ్యవాయుమ్= ఎఱ్ఱని యధరమును; కరుమ్+కణ్ణుమ్= నల్లని నేత్రములును; పయప్పు= వైవర్ణ్యమును; ఊర్‌న్దన= పొందినవి; తోళిz= ఓసఖీ; ఇవి= ఇకమీద; నమ్మై= మమ్ములను; ఊరవర్‌కవ్వై= ఊరివారి యపవాదము; ఎన్= ఏమి; శెయ్యుమ్= చేయును?

వివ:- ఓసఖీ, పద్మాక్షుడగు నాస్వామి తనయందమును నాకు చూపి తనయెడ వ్యామోహము కల్గించి నామానభంగము చేసినాడు. నాశరీరలావణ్యము నశించి నామేను పాలిపోయినది. నన్ను పాండురోగ మావేశించినది. ఇక లోకుల యపవాదము నేనెందుకు లెక్క సేతును?

విశే :- మీరాదేవి గూడ నిట్టి యార్తికే చిక్కి తన స్వామి గిరిధర గోపాలునిపై పెక్కు విరహగీతములు పాడెను. రాలనుసైతము కరగించు నా గీతములలో మచ్చు కొకటి:-

గీ. హేరీ, మైంతో దరదదివాణీ మేరో దరద నజాణై కోయ్
ఘాయల్‌కీ గతి ఘాయల్ జాణై జో కోఇ ఘాయల్ హోయ్॥

జౌహరి కీ గతి జౌహరి జాణై కీజిన జౌహరి హోయ్॥
నూలీ ఊపర్ సేజ్ హమారీ సోవణ్ కిస్ బిధ హోయ్॥
గగనమండల్‌పర్ సేజ్ పియాకీ కిస్ విధి మిల్‌ణాహోయ్॥
దరద్‌కీమార్ బన్‌బన్ డోలూఁబైద్ మిల్యా నహిఁ కోయ్॥
మీరాకే ప్రభు పీర్ మిటైకీ బైద్ సాఁవలియా హోయ్॥

మీరాదేవి విరహదుఃఖపీడితయై తనసఖితో నిట్లు వల్కుచున్నది :-

ప్రియవిరహా ర్తితో నాకు పిచ్చి యెక్కుచున్నది, నాబాధ ఎవరికి తెలియును? పీడితునిబాధ పీడితునకే తెలియును గాని యితరుల కెట్లు తెలియును? రత్నపరీక్షకుని యవస్థ అట్టివారికే బోధపడును గాని యితరుల కెట్లు తెలియును? శూలమే నాశయ్య. నాకెట్లు నిద్రపట్టును? నాప్రియతముని శయ్య గగనమండలమున నున్నది. దాని నెట్లు చేరుకొందును?

నావిరహార్తి మాన్పు మందుకై చెట్టుచెట్టును పుట్టపుట్టను వెదకుచు తిరుగుచున్నాను. శ్యామకృష్ణుడు నాకు వైద్యము చేసినపుడే నాబాధ నివర్తించును.

3. ఊర్న్ద శకడ ముతైత్త పాతత్తన్ పేయ్‌ములై,
శార్న్దు శువైత్త శెవ్వాయ నెన్నై నిఱై కొణ్డాన్,
పేర్న్దుమ్ పెయర్న్దు మవనోడన్ఱి యోర్ శొల్లి లేన్,
తీర్న్ద వెన్ తోళిz యెన్‌శెయ్యు మూరవర్ కవ్వైయే.

టీక:- ఊర్న్ద= దొర్లుచు వచ్చిన; శకడమ్= శకటాసురుని; ఉతైత్త= తన్నిన; పాతత్తన్= శ్రీపాదము గల్గి; పేయ్= రక్కసియొక్క, ములై= స్తనములను; శార్న్దు= చేరి; శువైత్త= (పాలు) త్రాగిన; శెమ్= ఎఱ్ఱని; వాయన్= అధరము గల కృష్ణుడు; ఎన్నై=నా; నిఱై= గుణపూ ర్తిని; కొణ్డాన్= అపహరించెను; పేర్న్దుమ్ పెయర్న్దుమ్= పోయివచ్చియు; అవనోడన్ఱి= ఆ సర్వేశ్వరునితో తప్ప; ఓర్+ శొల్+ ఇలన్= ఒకమాట కలదానను కాను; తీర్న్ద= (నాకుప్రతికూల అయి) తీరిన; ఎన్‌తోళిz= నాచెలీ; ఊరవర్‌కవ్వై= ఊరివారి అపవాదు; ఎన్‌శెయ్యుమ్= (సన్నేమి చేయును?)

వివ:- పూతనాశకటాసురాది దుష్టసంహారము చేసిన శ్రీకృష్ణుడు నన్ను మోహపెట్టి నామానమును హరించినాడు. అయినను నేను విందింపను; నీవు గూడ ఇతరులవలెనే ఆయనను వదలి మరొకరిని చేపట్టి సుఖపడు మని నాకుపదే శించుచున్నావు. కాని లోకుల దూరును నేను లెక్కచేయను.

4. ఊరవర్‌కవ్వై యెరువి ట్టన్నై శొల్‌నీర్ మడుత్తు,
ఈరనెల్ విత్తిముళైత్త నెఞ్జ ప్పెరుఞ్జెయుళ్,
పేరమర్ కాతల్ కడల్ పురైయ విళైవిత్త,
కారమర్ మేని నఙ్కణ్ణన్ తోళిz కడియనే

టీక:- ఊరవర్= ఊరువారి; కవ్వై= అపవాదమను నట్టి; ఎరువు= ఎరువును; మ ఇట్టు= ఇడి (వేసి) (దానిలో) అన్నై= తల్లియొక్క, శొల్= సలుకులనునట్టి; నీర్= నీరు; మడుత్తి= కట్టి; ఈరమ్= ఆశయను; నెల్= ధాన్యము; విత్తి= చల్లి; ముళైత్త= మొలచిన నెఞ్జమ్= మనస్సను నట్టి; పెరుమ్= గొప్ప; శెయుళ్= పొలములో; పేర్= గొప్పదై; అమర్= అమరిన; కాతల్= ప్రేమను; కడల్ పురైయ= సముద్రమువలె (పుష్కలముగా); విళైవిత్త= పండించిన, కారమర్= మేఘమువలెనున్న, మేని= దివ్యశరీరము గల; నమ్‌కణ్ణన్= మనకృష్ణుడు; కడియనే= క్రూరుడా? తోళిz= ఓచెలీ! (చెప్పుము)

వివ:- ఓ సకియా, శ్రీకృష్ణుడు నాకంటికి కనుపించక పోయినను లోకుల నిందచేతను నాతల్లి మాటలచేతను నాయాశను నశింపకుండ వృద్ధి పొందునట్లు చేసెను. కాన వావిని కఠినహృదయు డని నిందించుట నీకు తగదు సుమా!

విశే :- ఇట నీశ్లోకార్థము మననయోగ్యము.

శ్లో. ధ్యాయతో విషయాన్ పుంస స్సంగ స్తేషూపజాయతే,
సంగా త్సంజాయతే కామః కామాత్ క్రోధోఽ భి జాయతే.

-భగవద్గీత

విషయములను ధ్యానింప ధ్యానింప వానిపై సంగము కలుగును; ఆ సంగమువలన కామము కలుగును. కామమువలన క్రోధము కలుగును.

5. కడియర్ కొడియన్ నెడియమా లులజ్కొణ్డ
అడియన్ అఱివరుమేని మాయత్తన్, ఆకిలుమ్
కొడియ వెన్నెఞ్జ మవనెన్నే కిడక్కు మెల్లే,
తుడికొ ళిడై మడత్తోళీz యన్నై యెన్ శెయ్యుమే

టీక:– కడియన్= (తనపని) త్వరలో చేపికొనువాడును; కొడియన్= (ఇతరులను) దుఃఖపెట్టువాడును; నెడియమాల్= గొప్ప మహిమ గలవాడును; ఉలకమ్= లోకములను; కొణ్డ= (కొలచి) తీసికొనిన; అడియన్= శ్రీపాదములు గలవాడును; అఱివు= బుద్ధికి; అరి= దురవగాహ మగు; మేని= తిరుమేను గలవాడును; మాయత్తన్+ఆకిలుమ్= ఆశ్చర్యగుణచేష్టితు డైనను; కొడియ= పట్టుదల గల; ఎన్+నెఞ్జమ్= నామనస్సు; అవనే+ఎన్ఱు= ఆశ్రీకృష్ణుడే (శరణము) అని; కిడక్కుమ్= (నమ్మి) ఉండును; మడమ్= ఆత్మగుణములును గల; తోళీz= ఓసఖీ! అన్నై= తల్లి; ఎన్శెయ్యుమ్= ఏమి చేయును?

వివ:– ఆ కృష్ణుడు తనపనినే చూచుకొనును గాని ఒకరిబాధ చూడడు గదా! లోకము లన్నియు కొలిచి తీసికొన్న అంత గొప్పవానికి నాసంగతి ఎట్లు పట్టును? వానిని చూచుట దుర్లభము. అయినను వానిని వదలి మరొకవై పుకు దృష్టి మరలదు, నాతల్లి నాయీదుఃఖమును సైపలే కున్నది. పాప మామెమాత్రము అంతకంటె నేమి చేయును?

6. అన్నై యెన్ శెయ్యిలె నూర్న్ శొల్లి లెన్ తోళిzమీర్,
ఎన్నై యిని యుమక్కాశై యిల్లై యకప్పట్టేన్,
మున్నై యమరర్ ముతల్వన్ వణ్డువరాపతి
మన్నన్, మణివణ్ణన్ వాశుతేవన్ వలైయుళే

టీక:– మున్నై= ప్రాచీను లగు; అమరర్= నిత్యసూరులకు; ముతల్వన్= నిర్వాహకుడును; వన్= అంద మగు; తువరా వతి= ద్వారకకు; మన్నన్= రాజును; మణివణ్ణన్= మాణిక్యము వంటి కాంతిగల వాడును అగు; వాసుతేవన్= వాసుదేవుని; వలైయుళ్= వలలో; అకప్పట్టేన్= చిక్కుకొన్నాను; ఇని= ఇక; ఎన్నై= నా విషయమై; ఉమక్కు= మీకు; ఆశై= ఆస; ఇల్లై= లేదు. అన్నై= తల్లి; ఎన్= ఏమి; శెయ్యిల్= చేపినను; ఎన్= ఏమి (లాభము) ఊర్= ఊరివారు; ఎన్ శొల్లిల్= ఏమి పలికినను; ఎన్= ఏమి (లాభము)

వివ:– ఓ చెలీ! ద్వారకాధీశు డగు శ్రీకృష్ణుని ప్రేమపాశమున నేను తగులుకొన్నాను. ఇక నన్ను దానినుండి మీరు ఎంత ప్రయత్నించియు వదలింపజాలరు. నాతల్లి యెంత ప్రయత్నించినను లోకులు నన్నెంత నిందించినను లాభ మెంతమాత్రము నుండదు.

7. వలైయు ళకప్పడు త్తైన్నై నన్నెఞ్జ జ్కావి కొణ్డు
అలైకడల్ పళ్ళియమ్మానై యాళిzప్పిరాన్ఱన్నై,
కలైకొళకలల్కుల్ తోళిz నఙ్కణ్కళాఱ్కణ్డు,
తలైయిల్ వణఙ్గవు మాఙ్కొలో తైయలార్ మున్నే.

టీక :– ఎన్నై= తన్ను; వలైయళ్= వలలో; అకప్పడుత్తి= బంధించి; నల్= అనుకూల మగు; నెఞ్జమ్= (నా) మనస్సును; కూవి+కొణ్డు= పిలచి; అలై= అలలు గల (రేగుచున్న), కడల్= సముద్రమున; పళ్ళి= పవళించిన; అమ్మానై= స్వామియు; ఆళిz+పిరాన్ తన్నై= చక్రధరుడు నగు సర్వేశ్వరుని; కలైకొళ్= సుందరవస్త్రధారిణివై; అకల్= విశాలమగు; అల్కుల్= నితంబ ప్రదేశము గల; తోళిz= చెలీ; నమ్కణ్కళాల్= మన కన్నులతో; కణ్డు= సేవించి; తైయలార్= (నన్ను నిందించు) స్త్రీలయొక్క; మున్బు= ఎదుట; తలైయిల్= శిరస్సుచే; వణఙ్గవుమ్+ఆఙ్గొలో= నమస్కరింపనగునా?

వివ :– ఓ సుందరాంగీ, నన్నును నామనస్సును కైవసము చేసికొని వెళ్ళి క్షిరసాగరమున పవ్వళించియున్న చక్రధరుని– నన్ను నిందించుచున్న

యీలోకులు సిగ్గుచే తలవంచుకొనునట్లు– సేవించు భాగ్యము నా కెప్పుడు లభించునో గదా!

పా 8. పేయ్ముఱై యుణ్డు శకడ మ్బాయ్న్దు మరుతిడై
పోయ్ ముతల్ శాయ్త్తు, పుళ్వాయ్ పిళన్దు కళిఱట్ట;
తూ ముఱువల్ తొణ్డైవాయ్ ప్పిరానై యెన్నాళ్కొలో,
యాముఱుకిన్ఱతు తోళిz యన్నైయర్ నాణవే,

టీక:– పేయ్= పూతనయొక్క; ముఱై= చనుబాలు; ఉణ్డు= త్రాగి; శకడమ్= శకటాసురుని; పాయ్న్దు= తన్ని; మరుతు= మద్దివృక్షముయొక్క; ఇడై= నడుమకు; పోయ్= పోయి; ముతల్ శాయ్త్తు= (దానిని) సమూలముగా పడద్రోసి; పుళ్= పక్షి (బకాసురుని) యొక్క; వాయ్= నోటిని; కిళన్దు= చీల్చి; కళిఱు=కువలయా పీడమును; అట్ట= చంపిన; తూ= స్వచ్ఛ మైన; ముఱువల్= మందహాసము గలిగిన; తొణ్డై= దొండ పండువంటి; వాయ్= అధరము గల; పిరానై= స్వామిని; తోళిz= ఓచెలీ; అన్నైయర్= నాతల్లి; నాణ= సిగ్గుపడునట్లు; నామ్= మనము; ఉఱుకిన్ఱతు= పొందుట; ఎన్నాళ్ కొళో= ఏ దినముననో గదా!

వివ:– ఓ సఖీ! నన్ను నిందించుచున్న నాతల్లి సిగ్గుపడునట్లు పూతనను, శకటాసురుని, బకాసురుని, కువలయాపీడమును, సంహరించిన మందహాస సుందరవదనారవిందాంచితు డగు శ్రీకృష్ణుని మన మెప్పుడు పొందగలమో తెలియుట లేదు.

9. నాణునిఱైయు ఙ్కవర్న్దెన్నై నన్నెఞ్ఞ ఙ్కావి క్కొణ్డు;
శేణుయర్ వానత్తిరుక్కు న్దేవపిరాన్ఱన్నై,
ఆణైయెన్ తోళిz యులకుతోఱలర్ తూత్తి ఆమ్
కోణైకళ్ శెయ్తు కుతిరియాయ్ మడలూర్తుమే.

టీక:– ఎన్నై= నా; నాణుమ్= సిగ్గును; విఱైయుమ్= (స్త్రీసహజ) గుణములను; కవర్న్దు= పోగొట్టి; నల్= స్వాధీనమైన; నెఞ్ఞమ్= మనస్సును; కూవి+కొణ్డు= పిలచి; శేణుయర్= మిక్కిలి ఉన్నత ప్రదేశస్థిత మగు. వానత్తు= పరమపదమున; ఇరు; క్కుమ్= (నివసించుచు) ఉన్నట్టి; తేవపిరాన్ తిన్నై= నిత్యసూరి స్వామిని; తోళిz= ఓ చెలియా; ఉలకుతోఱు= లోకమంతటను; అలర్= అపవాదునూ; తూత్తి= వ్యాపింపజేసి; ఆయ్= అసాధ్యమగు; కోణైకళ్= కొంటెపనులు; శెయ్తు= చేసి; కుతిరియాయ్= లజ్జవీడి; మడల్= మడల్ అను పని జేసి; ఊర్ తుమ్= సంచరించెదను; ఆణై= (దీనికి) అడ్డము; ఎన్= ఏమి?

వివ:– ఓచెలీ; నన్ను మానభంగము చేసి నాగుణములు చెడగొట్టి నా మనస్సును అపహరించికొనిపోయి పరమపదమున కూర్చుని యున్నాడు గదా సర్వేశ్వరుడు; ఇంతవరకు నన్ను వచ్చి రక్షింపనందున వాని నందరును నిందించునట్లు చేసెదను. వాని కపవాదు వచ్చునట్లు చేసెదను. అప్పటికి గాని నాకసి తీరదు,

10. యామడలూర్న్దు వెమ్మాళిz యఙ్గైప్పిరానుడై,
త్తూ మడల్ తణ్ణన్దుళాzయ్ మలర్ కొణ్డు శూడువోమ్,
యామడ మిన్ఱి త్తెరువుతోఱయల్ తైయలార్,
నామడ ఙ్గాప్పళిz తూత్తి నాడు మిరైక్కవే.

టీక:– యామ్= మనము; మడమ్+ఇన్ఱి= అణగియండక; తేరువుతోఱు= వీథి యంతయును; ఆయల్ తైయలార్= ఇతర స్త్రీలయొక్క; నా= నాలుకను; మడఙ్గా= చేరని; పళిz= నిందను; తూత్తి= వ్యాపింపజేసి; నాడుమ్= దేశమంతయు; ఇరైక్క= భ్రమించునట్లు; (అరచి) యామ్= మనము; మడల్+ఊర్న్దు= మడల్ అను పని చేసి; ఆళిz= సుదర్శనమును; ఆమ్= అంద మగు; కై= హస్తమున (దాల్చిన) ఎమ్= మన; పిరానుడై= స్వామి యొక్క; తూ= స్వచ్ఛ మగు; మడల్= దళముగల; తణ్= చల్లని; అమ్= అంద మైన; తుళాzయ్= తులసియొక్క; మలర్= పూవులను; కొణ్డు= తెచ్చి; శూడువోమ్= శిరస్సున తాల్చెదము.

వివ :- ఓచెలీ, మనము మానావమానములకు తిలోదకము లిచ్చి సర్వేశ్వరుని లోకులయెదుట పలురీతులుగ నిందించి స్వామి ధరించి వదలిన తులసిని మనము తాల్చి వాని కపవాదు వచ్చునట్లు సంచరింతము.

***11. ఇరైక్కు ఙ్కరు ఙ్గడల్ వణ్ణన్ కణ్ణపిరాన్దన్నై,**
విరైక్కొళ్ పొళిzల్ కురుకూర్ చ్చడకోపన్ శొన్న
నిరైక్కొ ళన్దాతి యోరాయిరత్తు ళిప్పత్తుమ్,
ఉరైక్క వల్లార్క్కు వైకున్ద మాకు న్దమ్మూరెల్లామ్.

టీక:- ఇరైక్కుమ్= ఘోషించుచున్న; కరుమ్=. నల్ల; కడల్= కడలివంటి; వణ్ణన్= కాంతి గల; కణ్ణపిరాన్ తన్నై= శ్రీకృష్ణుని విషయముగా; నిరై+కొళ్= పరిమళభరిత మగు; పొళిzల్= తోటలు గల; కురుకూర్= కురుకాధిపతి; శడకోపన్= నమ్మాళ్వారులు; శొన్న= ప్రసాదించిన నిరై+కొళ్= శబ్దార్థ పూర్తిగల; అన్దాతి= అంత్యపద మనంతర పద్యాదిని గల; ఓర్= సాటి లేని; ఆయిరత్తుళ్= వేయిటిలో; ఇ+పత్తుమ్ము= ఈ పది పాశురములును; ఉరైక్క వల్లార్క్కు= ఆధ్యయనము చేయువారికి; తమ్= తమ; ఊర్+ఎల్లామ్= ఊళ్ళన్నియు; వై కున్దమ్+ఆకుమ్= శ్రీవైకుంఠమే యగును.

వివ:- సర్వేశ్వరుని విషయముగా చేసికొని శఠకోపయోగి యనుగ్రహించిన ద్రావిడచరమ దివ్యప్రబంధ మగు నీతిరువాయ్‌మొళిz లోని యీ దశకమును భక్తితో పఠించువా రెచ్చట నున్నను శ్రీవైకుంఠ మందువలెనే బ్రహ్మానంద మందుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవ దశకము

ఊరెల్లామ్‌తుఞ్జి

అవ:- క్షీరాబ్ధిలో యోగనిద్రాముద్రితుడైన పరవాసుదేవుడు తన్ను రక్షించుటకే ఉపాయ మాలోచించుచున్నాడని తలచి ఆళ్వారులు ప్రాణధారణము చేయుచున్నారిందు.

1. ఊరెల్లామ్ తుఞ్జి యుల కెల్లామ్ నల్లిరుళాయ్,
నీఱెల్లామ్ తేఱి యోర్ నీళిరవాయ్ నీణ్డతాల్,
పారెల్లా ముణ్డ నమ్పామ్బణై యాన్ వారానాల్,
ఆరెల్లే వల్వినైయే నావి కాప్పారినియే.

టీక :- ఊర్+ఎల్లామ్= ఊరంతయు; తుఞ్జి= నిద్రించి; ఉలకు+ ఎల్లామ్= లోక మంతయు; నల్+ఇరుళ్+ఆయ్= కారు చీకటియై; నీర్+ఎల్లామ్= జల మంతయు; తేఱి= నిశ్శబ్దమై; ఓర్= ఒకటియై; నీళ్= పొడ వగు; ఇరవు+ఆయ్= రాత్రియై; వీణ్గతు= పెరిగినది; పార్+ఎల్లామ్= భూమి యంతయు; ఉణ్డ= మ్రింగినవాడును; నమ్= మన స్వామియు; పామ్బు+అణైయాన్= శేషశాయియు నగు సర్వేశ్వరుడు; వారాన్= రాడు; ఎల్లే= ఓచెలీ; వల్= క్రూర మగు; వినైయేన్= పాపము గలనాయొక్క, ఆవి= ప్రాణమును; ఇని= ఇక; కాప్పార్= కాపాడువారు; ఆర్= ఎవరు?

వివ :- ఊరంతయ మాటు మణగినది; లోక మంతట గాఢాంధకార మాక్రమించినది. రాత్రి యీ విధముగా పెరుగుచుండగా నాశ్రియఃపతి వచ్చి నన్ను రక్షింపక పోయెను. ఇక నన్నెవరు కాపాడుదురు?

2. ఆవి కాప్పా రినియా రాళ్zకడల్ మణ్‌విణ్ మూడి,
మావికారమా యోర్ వల్లిరవాయ్ నీణ్డతాల్,

కావి శేర్‌పణ్ణ నెన్ కణ్ణనుమ్ వారానాల్,
పావియేన్ నెఞ్జమే నీయుమ్ పాఙ్గల్లైయే.

టీక:– ఆళ్= అగాధ మగు; కడల్= సముద్రమును; మణ్= భూమిని; విణ్= ఆకాశమును; మూడి= కప్పివేసి; మా= గొప్ప; వికారమ్+ఆయ్= వికారము గలదై; నల్= క్రూర మగు; ఓర్+ఇరవు+ ఆయ్= ఒక రాత్రిరూపము తాల్చి; నీణ్ణతు= (చీకటి) వ్యాపించినది; కావిశేర్= నల్లకలువను బోలిన; పణ్ణన్= కాంతి గల; ఎన్= నా; కణ్ణనుమ్= శ్రీకృష్ణుడును; వారాన్= రాలేదు; పావియేన్= పాపి నగు నాయొక్క; నెఞ్జమే= ఓ మనసా; నీయుమ్= నీవును; పాఙ్గు+అల్లై= అనుకూలము కావైతివి; ఇని= ఇక; ఆవి= నాప్రాణమును; కాప్పార్= రక్షించువారు; ఆర్= ఎవరు?

వివ:– ఓ మనసా! ఇది ఆకస మనియు, ఇది భూమి యనియు, సముద్ర మనియు తెలియనీయక కప్పివేసి గాఢాంధకారము భయంకర రాత్రిరూపము తాల్చి సాగుచున్నది. నాదుఃస్థితి నరయుటకు శ్రీకృష్ణ డిట్టి పరిస్థితిలో గూడ నన్ను చేరరాలేదు. నీవు గూడ నాచేతికి చిక్కకుండ పోయినావు గదా! ఇక నన్నెవరు రక్షింతురు?

3. **నీయుమ్ పాఙ్గల్లైకాణ్ నెఞ్జమే నీళిరవుమ్,**
ఓయుమ్ పొళుzతిన్ఱి యూళిzయాయ్ నీణ్డరాల్
కాయుమ్ కడుమ్ శిలై యెన్ కాకు త్తన్ వారానాల్,
మాయుమ్ వకై యఱియేన్ వల్‌వినై యేన్ పెణ్‌పిఱన్దే.

టీక:– నెఞ్జమే= ఓ మనసా! నీయుమ్= నీవును; పాఙ్గు+అల్లై కాణ్= అనుకూలము కాకపోతివి గదా! నీళ్= పొడవగు; ఇరవుమ్= రాత్రియు; ఓయుమ్+పొళుzత+ఇన్ఱి= విరామము లేక; ఊళిz+ఆయ్= (ఒక) యుగమై; నీణ్డతు= పెరిగినది; కాయుమ్= (శత్రువులను) దహించు; కడుమ్= క్రూర మగు; శిలైయన్= బాణములు గల; ఎన్‌కాకుత్తన్= నా కాకుత్థుడు; (శ్రీరాముడు) వారాన్= రాడు;

వల్= క్రూర మగు; వినైయేన్= పాపము గల నేను; పెణ్= పిల్లగా; పిఱన్దు= పుట్టియును; మాయుమ్= మాసిపోవు; (మరణించు) వకై= తీరును; అఱియేన్= ఎరుగనైతిని.

వివ:– ఓమనసా నావశములో నుండవలసిన నీవు నాకు ద్రూరమైనావు. రాత్రి యుగమై పెరుగుచున్నది. ఆయినను నాకై శ్రీరాముడు రాలేదు. ఈ బాధను భరింప లేక ప్రాణమును వదలివేయవలె నను కొన్నను దాని కుపాయము తోచుట లేదు గదా!

విశే:– మనస్సు ఒక్కటే మానవుని బంధమోక్షములకు కారణము అని పేర్కొన్న ఈ వచన మెంత గొప్పది!

శ్లో॥ **"మన ఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః,**
బంధాయ విషయాసంగి ముక్త్యై నిర్విషయం మనః."

4. **పెణ్‌పిఱన్దా రెయ్‌తుమ్ పెరుమ్ తుయర్ కాణ్గిలే నెన్ఱు,**
ఒణ్ శుడరోన్ వారా తొళిత్తాన్, యిమ్మణ్ణళన్ద
కణ్ పెరియ శెవ్వాయెఙ్గా రేఱు వారానాల్,
యెణ్ పెరియ శిన్నైనోయ్ తీర్ప్పారా రెన్నైయే.

టీక:– పెణ్‌పిఱన్దార్= స్త్రీలుగా జన్మించినవారు; ఎయ్‌తుమ్= అనుభవించు; పెరుమ్‌తుయర్= ఈ గొప్ప దుఃఖమును; కాణ్గిలేను= చూడలేను; ఎన్ఱు= అని; ఒణ్= అంద మగు; శుడరోన్= తేజస్సు గల సూర్యుడు; వారాతు= రాక; ఒళిత్తాన్= దాగుకొని యున్నాడు; ఇ +మణ్= ఈ భూమిని; అళన్ద= కొలిచినవాడును; పెరియ కణ్= విశాలనేత్రములు గలవాడును; శెమ్= ఎఱ్ఱని; వాయ్= అధరము గలవాడును; ఎన్= నాకు (స్వామియు) కార్= మేఘవర్ణముగల; ఏఱు= శ్రేష్ఠుడునుఅగు సర్వేశ్వరుడు; వారాన్= రాలేదు; ఎన్నై= నా; ఎణ్+పెరియ= లెక్కకు మించిన; శిన్నై నోయ్= మనోవ్యాధిని; తీర్‌ప్పార్= తీర్చువారు; ఆర్= ఎవరు?

వివ:– వియోగార్తలగు నీ స్త్రీలబాధ నేను చూడజాల నని సూర్యు డుదయించుటయే మానివేసినాడు. సుందరాంగుడు వామను డింకను రాడాయెను; ఇక నాకార్చువా రెవరు? తీర్చువా రెవరు?

5. ఆ రెన్నై యారాయ్వా రన్నైయరుమ్ తోళిzయరుమ్,
నీ రెన్నే యెన్నా తే నీళిzరవుమ్ తుఞ్జువరాల్,
కారన్నమేనిన ఙ్కణ్ణనుమ్ వారానాల్,
పేరెన్నై మాయాతాల్ వల్వినై యేన్ పిన్నిన్జే.

టీక :– అన్నైయరుమ్= తల్లులును; తోళిzయరుమ్= సఖురాండ్రును నీర్= (నా) స్వభావము; ఎన్జే= ఎట్టిది (అని) ఎన్నాతే= తలచక; నీళ్= పొడవగు; ఇరవుమ్= రాత్రి యంతయు; తుఞ్జునర్= నిదురించుచున్నారు. కార్+అన్న= మేఘమువంటి; మేని= దేహము గల; ఎన్కణ్ణనుమ్= నాకృష్ణుడును; వారాన్= రాడు; నల్= క్రూరమగు; వినైయేన్= పాపము గల నాయొక్క; పిన్= వెనుక; నిన్ఱు= ఉండి; పేర్= నాపేరు; ఎన్నై= నన్ను; మాయాతు= మరణింప నీయదు; ఎన్నై= నన్ను; ఆరాయ్దార్= విచారించువారు, ఆర్= ఎవరు?

వివ:– నా బంధువులు నాబాధ విచారింపక చక్కగా నిద్రించుచున్నారు. శ్యామసుందరుడు శ్రీకృష్ణు డింకను రాలేదు. ఇక మరణించుట యొక్కటే నాకు మిగిలిన యుపాయము. నాపేరు మాత్రమే యీ భువిపై నిలువబోవుచున్నది. అయ్యో! ఇట్టి ప్రమాదస్థితిలో గూడ నన్ను రక్షింప నెవరును రారు గదా!

***6. పిన్నిన్ఱ కాతల్నోయ్ నెఞ్జమ్ పెరితడుమాల్,**
మున్ని న్ఱిరా వూళిz కణ్పుతైయ మూడిత్తాల్,
మున్నిన్ఱ శక్కర తైన్మాయవనుమ్ వారానాల్,
ఇన్నిన్ఱ నీళావి కాప్పారా రివ్విడత్తే.

టీక:– కాతల్= ఆస (కామము) అను; నోయ్= వ్యాధి, పిన్= వెనుక; నిన్ఱు= నెఞ్జమ్= మనస్సును; పెరితు= మిక్కిలి; అడుమ్= బాధించుచున్నది; ఇరా= రాత్రియును; ఊళిz= యుగమువలె; మున్= ముందుగా; నిన్ఱు= ఉండి; కణ్= నేత్రయుగములు; పుతైయ= కన్పింపకుండునట్లు; మూడిత్తు= కప్పినడి; మన్నిన్ఱ= అమరియున్న; శక్కరమ్= సుదర్శనచక్రముగల; మాయవనుమ్= అశ్చర్యచేష్టితు డగు స్వామి; వారాన్= రాడు; ఇన్నిన్ఱ= ఈ విధముగా నున్న; నీళ్= నిత్య మగు; ఆవి= ఆత్మను; ఇ+ఇడత్తు= ఇచ్చట; కాప్పార్= రక్షించువారు; ఆర్= ఎవరు?

వివ:– కామ మొక ప్రక్కను, రాత్రి యొక ప్రక్కను నన్నాక్రమించి పీడించుచున్నవి. ఇట్టి ప్రాణప్రమాదస్థితిలో గూడ చక్రధారి నన్ను రక్షింప రాకయున్నాడు. ఇక నాకిచ్చట దిక్కేది?

7. కాప్పారా రివ్విడత్తు క్కఙ్గిరుళి నుణ్ తుళియాయ్,
శేట్పాల తూళిzయాయ్ చ్చెల్గిన్ఱ కఙ్గుల్వాయ్,
తూప్పాల వెణ్శఙ్గు శక్కర త్తన్ తోన్ఱానాల్,
తీప్పాల వల్వినై యేన్ తెయ్వఙ్గా ళెన్ శెయ్ కేనో.

టీక:– ఇవ్విడత్తు= ఇచ్చట; కాప్పార్+ఆర్= రక్షించువా రెవరు? కఙ్గు= దట్టమగు; ఇరుళ్= చీకటిని; నుణ్= సన్నని; తుళి= చినుకులను; ఆయ్= కలదై; శేణ్పాల= దీర్ఘస్వభావము గల; ఊళిzయాయ్= యుగమై; శెల్కిన్ఱ= నడచుచున్న; కఙ్గల్వాయ్= రాత్రియందు; తూ+పాల= నిర్మల మైన; వెణ్= తెల్లని; శఙ్గు= శంఖమును; శక్కరత్తన్= సుదర్శన చక్రధారి; తోన్ఱాన్= కనుపించడు; తెయ్వఙ్గాళ్= ఓ దేవతలారా! తీ+పాల= అగ్నివలె దహించునట్టి; వల్ వినైయేన్= క్రూరపాపము గల నేను; ఎన్ శెయ్కేన్= ఏమి చేసెదను?

వివ:– సుదీర్ఘ యుగమును బోలిన యీ కాళరాత్రియం దొకవైపు చీకటి యును, మరొకవైపు చినుకులును నన్ను పట్టి బాధించుచున్నవి. ఇప్పుడు

నన్నెవరు రక్షింతురు? నేను నమ్మిన చక్రధరుడును రాడు; అదేమి పాపమో! ఓ దేవతలారా! నే నేమి చేయుదును?

విశే:- ఇట గజేంద్రుని యీ యార్తి స్మరణీయము.

ప॥ ఏ రూపంబున దీని గెల్తు నిటమీ దేవేల్పు జింతింతు? నె
వ్వారిం జీరుదు? నెవ్వరడ్డ; మి క నివ్వారిప్రచారోత్తమున్
వారింపం దగువార లెవ్వ? రఖిల వ్యాపార పారాయణుల్
లేరే? మ్రొక్కెద దిక్కుమాలిన మొ ఆలింపం బ్రపుణ్యాత్మకుల్.
(ఆంధ్రమహాభాగవతము)

8. తెయ్వజ్గా ళెన్ శెయ్కే నోరిరవే ఊzళిzయాయ్,
మెయ్ వన్దు నిన్నైన తావి మెలివిక్కుమ్,
కైవన్ద శక్కర త్తెన్కణ్ణనుమ్ వారానాల్,
తైవన్ద తణ్ తెన్టల్ వెఇ్ఞ్జుడరిల్ తానడుమే.

టీక:- తెయ్వజ్గాళ్= ఓ దేవతలారా! ఎన్ శెయ్కేన్= ఏమి చేతును; ఓర్+ఇరవు= ఒక రాత్రి; ఏళ్z+ఊళిzయాయ్= ఏడు యుగములై; మెయ్వన్దు= (నన్ను చంప) నిశ్చయించి; వన్దు= వచ్చి; ఎనతు+అవి= నా యాత్మను; మెలివిక్కుమ్= బాధించు చున్నది; కైవన్ద= కరమున నమరియున్న; శక్కరమ్= చక్రము గల; ఎన్కణ్ణనుమ్= నా కృష్ణుడును; వారాన్= రాడు; తైవన్ద= పుష్యమాసమున వచ్చెడి; తణ్= చల్లని; తెన్టల్= మలయమారుతము; పెమ్= తీక్ష్ణుగు; శుడరిల్= అగ్నికంటెను; అడుమ్= (మిక్కిలి) బాధించుచున్నది.

వివ:- ఓ దేవతలారా! ఒకరాత్రి యేడు యుగములుగా పెరిగిపోయినది. నన్ను చంపదలచియే చల్లని గాలి నిప్పులు విసరుచు నామీద పడుచున్నది. ఈ ఘోరవిపత్సమయమున గూడ సర్వేశ్వరుడు వచ్చి నన్ను రక్షింపడాయెను! ఇక నే నేమి సేతును!

విశే:- వరాహస్వామి భూదేవితో పల్కిన చరమ శ్లోకవార్త గూడ నాయెడ వమ్మయ్యెనే యని ఆళ్వారులు బాధపడుచున్నారు. ఆ శ్లోకము లివి.

శ్లో॥ "స్థితే మనసి సుస్వస్థే శరీరే సతి యో నరః,
ధాతుసామ్యే స్థితే స్మర్తా విశ్వరూపం చ మా మజమ్."

శ్లో॥ "తత స్తం హ్రియమాణం తు కాష్ఠపాషాణ సన్నిభమ్,
అహం స్మరామి మద్భక్తం నయామి పరమాం గతిమ్."

"శరీరము స్వస్థముగా, మనస్సు నిర్మలముగా నున్నప్పుడు సప్తధాతువులు సామ్యస్థితిలో నుండగా విశ్వరూపుడు నజుడు నగు నన్ను స్మరించు మద్భక్తుడు అంత్యకాలమున కాష్ఠపాషాణములవలె నచలస్థితిలో నున్నను నేను వానిని స్మరించి నాసన్నిధికి చేర్చుకొందును" అని గదా స్వామి ప్రతిజ్ఞ!

9. వెఇ్ఞ్జుడరిల్ తానడుమాల్ వీఙ్గిరుళి నుణ్ తుళియాయ్,
అఇ్ఞ్జుడర వెయ్యో నణినెడున్దేర్ తోన్దాదాల్,
శెఇ్ఞ్జుడర్ త్తామరైక్కణ్ శెల్వనుమ్ వానారాల్,
నెఞ్జిడర్ తీర్పా రినియార్ నిన్దురుకుకిన్ఱేనే.

టీక :- వీఙ్గు= వర్ధిలుచున్న; ఇరుళ్= చీకటిని; నుణ్= సన్నని తుళియాయ్= చినుకులు గల రాత్రి; తాన్= తాను; వెమ్= వేడి యగు; శుడరిల్= అగ్ని కంటె; ఆడుమ్= (అధికమై) బాధించును; అమ్= అంద మగు; శుడర్= తేజస్సు గల; వెయ్యోన్= సూర్యుని; అణి= అంద మైన; నెడు= గొప్ప; తేర్= తేరు (రథము) తోన్దాతు= కన్పించుట లేదు; శెమ్ శుడర్= ఎఱ్ఱని కాంతితో; తామరై+కణ్= తామరపూవు వంటి కన్నులు గల; శెల్వనుమ్= శ్రీమంతుడును; వారాన్= రాడు; నిన్దు= నిలచి; ఉరుకుకిన్ఱేన్= కరగుచున్నాను; నెఇ్ఞ+ఇడర్= మనోదుఃఖము; ఇని= ఇక; తీర్పార్+ఆర్= తీర్చువా రెవరు?

వివ :– చల్లని యీ వానచినుకులు నన్ను నిప్పులవలె కాల్చుచున్నవి; ఈ చీకటిలో నాకేమియు కనపడుట లేదు; సూర్యోదయము ఎప్పటి కగునో బోధపడుట లేదు. రాజీవాక్షు డగు శ్రియఃపతి వచ్చు జాడయే కనుపించదు. ఇప్పు డీ దుఃఖముతో కరగిపోవుచున్న న న్నెవరు కాపాడగలరు?

10. నిన్ఱురుకు కిన్ఱేనే పోల నెడువానమ్,
శెన్ఱురుకి నుణ్ తుళియాయ్ చ్చెల్గిన్ఱ కఙ్గుల్వాయ్,
అన్ఱోరుకాల్ వైయ మళన్దపిరాన్ వారా నెన్ఱు,
ఒన్ఱోరుకాల్ శొల్లా తులకో వుఱఙ్గుమే.

టీక :– నిన్ఱు= స్థిరముగా నుండి; ఉరుకు కిన్ఱేపోల= కరగుచున్న నావలెనే; నెడు= గొప్ప; వానమ్= ఆకసము సైతము; శెన్ఱు= దుఃఖపడి; ఉరుకి= కరగి; నుణ్= సన్నని; తుళియాయ్= చినుకులతో అన్ఱు= అపుడు; ఒరుకాల్= ఒకప్పుడు; వైయమ్= భూమిని; అళన్ద= కొలచిన; పిరాన్= ఉపకారి స్వామి; వారాన్= (నావద్దకు) రాడ; ఎన్ఱు= అని; (యైన) ఒన్ఱు= ఒక మాటయు; ఒరుకాల్= ఒకప్పుడును; శొల్లాతు= పలుకక; ఉలకు= లోకము; ఉఱఙ్గుమ్= (హాయిగా) నిద్రించుచున్నది; ఓ= ఆశ్చర్యము.

వివ:– చిటపట చినుకులు పడుచున్న యీరాత్రిపూట నేనవస్థపడుచుండగా

ఆ త్రివిక్రము డిచ్చటికి వచ్చునా రాడా యని ఒక్క మాట యైన నాతో చెప్పకుండ లోక మంతయు గుర్రు పెట్టి నిద్రపోవుచున్నదే? ఇదే మాశ్చర్యము!

11. ఉఱఙ్గువాన్పోల్ యోకు శెయ్త పెరుమానై,
శిఱన్ద పొళిzళ్ శూళ్z కురుకూర్చడకోపన్ శొల్,
నిఱ క్కిళర్న్ద వన్దాతి యాయిరత్తు ళిప్పత్తాల్
ఇఱన్దుపోయ్ వైకున్దమ్ శేరావా రెఙ్జనేయో.

టీక:– ఉఱఙ్గువాన్ పోల్= నిద్రించునట్లు నటించి; యోకు= యోగము (జగద్రక్షణోపాయచింత) శెయ్త= చేయుచున్న; పెరుమానై= స్వామివిషయమై; శిఱన్ద= మేలైన; పొళిzల్= తోటలతో; శూళ్z= చుట్టబడిన; కురుకూర్= కురుకాపురిలో; శడకోపన్= శఠవాయువును కోపించు నీమహర్షి; శొల్= అను గ్రహించినట్టి; నిఱమ్= గానముచే; కిళర్న్ద= గొప్ప దైన; అన్దాతి= అంతాదిరూప మగు; ఆయిరత్తుళ్= సహస్రగాథా పరిమిత గ్రంథమున; ఇప్పత్తాల్= ఈదశకము (చదువుట)చే; ఇఱన్దుపోయ్= మరణించిన తర్వాత; వైకున్దమ్= వైకుంఠుని; శేరావాఱు= చేరని నిధము; ఎఙ్గనేయో= ఎట్టిది?

వివ:– జగద్రక్షణవిధానము చింతించుచు క్షీరసాగరమున శయనించి యున్న స్వామివిషయముగా కురుకాపురాధిపతి శఠకోపమహర్షియనుగ్రహించిన యీ గాథాదశకము పఠించువారు ఆ పరమపదమున వైకుంఠుని చేరితీరెదరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

ఎఙ్జనేయోవన్నైమార్కాళ్

అవ:– ఆళ్వారులు తమబంధువులతో "నామన స్సాభగవంతుని యందే లగ్న మయి మరలిరాకున్నది. అది నావశము తప్పిపోయినది. ఇందుకు మీరు మాపై కోపించినను లాభము లేదు" అనుచున్నారు.

***1. ఎఙ్జనేయో వన్నై మీర్కా ళెన్నై మునివతునీర్,**
నఙ్గళ్ కోల త్తిరుక్కుఱుఙుడి నమ్బియై నాన్ కణ్డపిన్,
శఙ్గినోడుమ్ నేమియోడుమ్ తామరైక్కణ్ణళోడుమ్,
శఙ్గనివా యొన్టినోడుమ్ శెల్కిన్ఱ తెన్నెఞ్జమే.

టీక:– అన్నై మీర్కాళ్= తల్లులారా! నీర్= మీరు; ఎన్నై= నన్ను; మునివతు= కోపించుట; ఎఙ్జనేయో= ఎట్లు? (ఏల) నఙ్గళ్= మన; కోలమ్= సుందర మగు; తిరు+కుఱుఙ్గుడినమ్బియై= తిరుక్కురుంగుడిలో విరాజిల్లి యుండు స్వామిని; నాన్= నేను; కణ్డపిన్= సేవించిన తర్వాత; శఙ్గినోడుమ్= శంఖముతోను; నేమియోడుమ్= చక్రముతోను; తామరై+కణ్ణళోడుమ్= పద్మనేత్రముల తోను; శెమ్= ఎర్రని; కని= పండు వంటి; ఒన్టు= అద్వితీయ మగు; వాయోడుమ్= అధరముతోను; ఎన్+నెఞ్జమ్= నామనస్సు; శెల్కిన్ఱతు= సంచరించుచున్నది.

వివ:– ఓచెలులారా, భగవద్గుణ గానమాధురి నెరుగక మీరునాపై నేల కోపపడుచున్నారు? తిరుక్కురుంగుడినంబిని సేవించినప్పుడే మనస్సునా వశము తప్పి ఆస్వామివారి శంఖచక్రాదులందును నేత్రాది దివ్యావయవములందును సంలగ్నమై పోయినది.

2. ఎన్నైఞ్జినాల్ నోక్కిక్కాణీ రెన్నై మునియాతే,
తెన్నఞ్జోలై త్తిరుక్కుఱుఙ్గుడినమ్బియై నాన్ కణ్డపిన్,

మిన్ను సూలుమ్ కుణ్డలముమ్ మార్పిల్ తిరుమఱువుమ్,
మన్ను పూణుమ్ నాన్దుతోళుమ్ వన్దెఙ్గమ్ నిన్టిడుమే

టీక:– ఎన్నై= నన్ను; మునియాతే= కోపింపక; ఎన్+నెఞ్జి నాల్= నామనస్సుతో; (భక్తిగల నామనస్సునంటి దృష్టితో;) నోక్కి+కాణీర్= చూడుడు; తెన్= దక్షిణమందలి; నల్= స్పృహణీయ మగు; తిరుక్కుఱుంగుడినమ్బియై= ఆ పేరుగలస్వామిని; నాన్= నేను; కణ్డపిన్= సేవించిన తర్వాత; మిన్ను= ప్రకాశించుచున్న; సూలుమ్= యజ్ఞోపవీతమును; కుణ్డలముమ్= కుండలములు; (అను చెవిపోగులును;) మార్పిల్= వక్షమును; తిరుమఱువుమ్= శ్రీవత్సమును; మన్ను= అమరియున్న; పూణుమ్= ఆభరణము(లు)ను నాన్గు తోళుమ్= నాలుగు భుజములును; ఎఙ్గుమ్= ఎచటికేగినను; వన్దు= (నాయెదుటికి) వచ్చి; నిన్టిడుమ్= నిలుచుచున్నవి.

వివ :– ఓసకియలారా, నేను నంబిని సేవించిననాటినుండి వాని కుండల యజ్ఞోపవీతాదిసర్వాభరణములును నాకంటియెదుటనే యున్నవి, నావలె వానియందు భక్తిగలిగి మీరు సేవింపదలచినచో మీకును అవి యన్నియు తప్పక కనపడును.

3. నిన్టిడుమ్ తిశైక్కుమ్ నైయు మెన్ఱన్నై యరుమ్మునితిర్,
కున్ఱమాడ త్తిరుక్కుఱుఙ్గుడినమ్బియై నాన్ కణ్డపిన్,
వెన్టివిల్లుమ్ తణ్డుమ్ వాళుమ్ శక్కరముమ్ శఙ్గముమ్,
నిన్ఱు తోన్టి క్కణ్ణుళ్ నీఙ్గా వెన్నెఞ్జుళ్ళుమ్ నీఙ్గావే

టీక:– నిన్టిడుమ్= ఏపనియు చేయుకుండును; తిశైక్కుమ్= భ్రమించి తిరుగుచుండును; నైయుమ్= (సదా మనస్సు శిథిలమై) బాధపడుచుండును; ఎన్ఱు= అని; అన్నైయరుమ్ = తల్లు లగు మీరు కూడ; మునితిర్= కోపించుచున్నారు; కున్ఱమ్= కొండగుట్టలవంటి; మాడమ్= మేడలతో నిండిన; తిరుక్కుఱుఙ్గుడినమ్బియై = ఆస్వామిని; నాన్= నేను; కణ్డపిన్= సేవించిన తర్వాత; వెన్టి= జయము నిచ్చు;

విల్లుమ్= శార్ఙ్గమును; తణ్ణుమ్= (కౌముదకీగదా) దండమును; వాళుమ్= (నందకమను) వాలు (ఖడ్గము)ను; శక్కరముమ్= చక్రమును; శఙ్గముమ్= శ్రీపాంచజన్యమును; కణ్ణుళ్= నేత్రములలో; తోన్ఱి నిన్ఱు= కనుపించి; నీఙ్గా= ఎడబాయవు; ఎన్ నెఞ్ఞుళ్ళుమ్= నామదినుండియు; నీఙ్గావే= ఎడబాయవు.

వివ:– ఓచెలులారా! మీరు మతి పోగొట్టుకొని ఏ పనియు చేయకుండ నున్నా నని నన్ను నిందించుచున్నారు. నేను నంబిని సేవించినప్పటినుండి వానిపంచాయుధములు నాకంటిలో మెదలుచున్నవి. వాని నే నెటుల మరతును!

4. నీఙ్గనిల్లా కణ్ణనీర్ కళెన్దన్నై యరుమ్మునితిర్,
తేన్గొళ్ శోలై త్తిరుక్కురుఙ్గుడినమ్బియై నాన్ కణ్డపిన్,
పూన్దణ్మాలై త్తణ్డుళాzయుమ్ పొన్ముడియుమ్ వడివుమ్,
పాఙ్గుతోన్ఱుమ్ పట్టునాణుమ్ పావియేన్ పక్కత్తవే.

టీక :– కణ్ణనీర్కళ్= బాష్పములు; నీఙ్గన్+ఇల్లా= ఎడతెగవు; ఎన్ఱు= అని; అన్నైయరుమ్= తల్లు లగు మీరును; మునితిర్= కోపించుచున్నారు; తేన్కొళ్= తేనె గల; శోలై= తోపులతో విండిన; తిరుక్కురుంగుడినంబియై= తిరుక్కురుంగుడినంబిని; నాన్= నేను; కణ్డపిన్= సేవించిన తర్వాత; తణ్= చల్లని; తుళాzయుమ్= తులసియు; పొన్= అంద మగు; ముడియుమ్= కిరీటమును; వడివుమ్= తిరుమేనియు; పాఙ్గు= చక్కగా; తోన్ఱుమ్= ప్రకాశించు; పట్టుమ్= పట్టు (పుట్టమును); నాణుమ్= మొలత్రాడును; పావియేన్= పాపి నగు నాయొక్క; పక్కత్తవే= ప్రక్కనేయున్నని.

వివ:– నాకంటినుండి బాష్పములు కారుచున్న వని మీరు నన్ను కోపించు చున్నారు. ఆ నంబి దివ్యాంబరాభరణాదు లెల్లపుడు నాకండ్లకు కట్టియే యున్నవి. కాని వాని ననుభవించు భాగ్యముమాత్రమే నాకు లేదు. అయ్యో! నేనేమి సేతును?

5. పక్కమ్ నోక్కి నిఱ్కుమ్ నైయుమెన్ఱన్నై యరుమ్మునితిర్,
తక్క కీర్తి త్తిర్కుఱుఙ్గుడినమ్బియై నాన్ కణ్డపిన్,

తొక్క శోతి త్తొణ్డైవాయుమ్ నీణ్డ పురువఙ్గళుమ్,
తక్క తామరైక్కణ్ణుమ్ పావియే నావియి న్మేలనవే,

టీక :– పక్కమ్ నోక్కి= (ఈమె) ప్రక్కలందు చూచుచు; నిఱ్కుమ్= నిలచును; నైయుమ్= దుఃఖించును; ఎన్ఱుమ్= అని; అన్నైయరుమ్= తల్లు లగు మీరును; మునితిర్= కోపించు చున్నారు; తక్క= తగిన; కీర్తి= కీర్తిగల; తిరుక్కుఱుఙ్గుడినమ్బియై= ఆ స్వామిని; నాన్కణ్డపిన్= నేను సేవించినతర్వాత; తొక్క= చేరిన; శోత= జ్యోతి (తేజస్సు) గలదియు; తొణ్డై= దొండపండువంటి; వాయుమ్= అధరమును; నీణ్డ= దీర్ఘ మైన; పురువఙ్గళుమ్= (భ్రూ) కనుబొమలును; తక్క= తగి యున్న; తామరై+కణ్ణుమ్= పద్మముల వంటి నేత్రములును; పావియేన్= పాపి నగు నాయొక్క; ఆవియిన్ మేలనవే= ఆత్మమీదనే యున్నవి.

వివ:– ఈమె సర్వేశ్వరుడు వేంచేసియుండునట్టి ప్రక్కలు చూచుచు దుఃఖించుచున్న దని మీరు నన్ను నిందించిన లాభమేమి? తేజో రాశివలె మెరయు స్వామివారి దివ్యాధరమును, పద్మనేత్రములును, సుదీర్ఘ భ్రూలతలును ఎప్పుడును నాయాత్మమీదనే యున్నవి. ఆయినను నా దౌర్భాగ్య మడ్డుపడి వాని సౌందర్యము నే సనుభవింపలేకున్నాను.

విశే:– అశోకవనికలో రామవిరహకృశాంగి యగు సీతాదేవి స్థితిగూడ నిట్టిదే గదా! ఆమెగూడ తనపరిసరముల నున్న రాక్షసస్త్రీలను చూడదు. ప్రకృతి రమణీయము లగు పుష్ప ఫలద్రుమములపై నంతకంటె తనదృష్టి ప్రసరింపనీయదు. తదేకచిత్తయై శ్రీరాము నొక్కనే తన హృదయనేత్రగోచరుని చేసికొనుచుండును. భావింపు డీశ్లోకరత్నము.

శ్లో॥ "నైషా పశ్యతి రాక్షస్యో నేమాన్ పుష్పఫలద్రుమాన్,
ఏకస్థ హృదయా నూనం రామమే వాzనుపశ్యతి.

6. మేలుమ్ వన్బళిzనఙ్గుడి క్కివ ళెన్దన్నై కాణకొడాళ్,
శోలై శూళ్zతణ్ తిరుక్కుఱుఙ్గుడి నమ్బియైనాన్ కణ్డపిన్,
కోలనీళ్ కొడి మూక్కుమ్ తామరైక్కణ్ణఙ్కనివాయుమ్,
నీలమేనియుమ్ నాన్గుతోళు మెన్నెఞ్జుమ్ నిరైన్దనవే.

టీక :– ఇవళ్= ఈ మగువ; నమ్+కుడిక్కు= మన (గొప్ప) వంశమునకు, మేలుమ్= ఇక మీద; వన్= చెడ్డ; పళిz= నిందకు (కారణము అగును) ఎన్ఱు= అని తలచి; అన్నై= తల్లి; కాణకొడాళ్= (ఇతరులను) చూడనీయదు; శోలై= తోటలతో; శూళ్z= చుట్టబడిన; తణ్= చల్లని; తిరుక్కుఱుఙ్గుడినమ్బియై= ఆ ప్రభువును; నాన్= నేను; కణ్డపిన్= (కన్నులార) దర్శించినతర్వాత; కోలమ్+నీళ్= అందమై పొడవైన; కొడిమూక్కుమ్= తీగెవంటి ముక్కును; తామరై+కణ్ణుమ్= పద్మనేత్రములును; కనివాయుమ్= (దొండ పండువంటి) పెదవియు; నీలమ్+మేనియుమ్= శ్యామల విగ్రహమును; నాన్గుతోళుమ్= చతుర్భుజములును; ఎన్+నెఞ్జుమ్= నామనస్సున; నిఱైన్దన= నిండియున్నవి.

వివ:– "ఈమె సిగ్గులేక నంబి నాశించుచున్నది. ఇది మనవంశమువ కప్రతిష్ఠాకరము" అని నాతల్లి నన్ను నంబిని చూడనీయదు, అయినను నాస్వామిని సేవించినప్పటినుండి వాని నేత్రనాసికాదులందు విరాజిల్లుచున్న దివ్యసౌందర్యము నాహృదయము నాకట్టుకొన్నది.

7. నిఱైన్ద మ్బళిz నఙ్కుడి క్కివళె న్దన్నై కాణకొడాళ్,
శిఱన్దకీర్తిత్తిరుకుఱుఙ్గడినమ్బియై నాన్ ణ్డపిన్,
నిఱైన్ద శోతి వెళ్ళమ్ శూళ్zన్దనీణ్డ సొన్మేనియొడుమ్,
నిఱై న్దెన్నుళ్ళే నినొళిzన్దాన్ నేమియుఙ్గై యుళతే.

టీక:– ఇవళ్= ఈమ్; నమ్కుడిక్కు= మనకులమునకు; నిఱైన్ద= పరిపూర్ణమగు; వన్పళిz= క్రూరాపవాదమునకు కారణము; ఎన్ఱు= అవి తలచి;

అన్నై= (నా) తల్లి; కాణకొడాళ్= స్వామిని చూడనీయదు. శిఱన్ద= శ్లాఘ్య మయిన; కీర్తి= కీర్తి గల; తిరుక్కుఱుఙ్గడినమ్బియై= స్వామిని; నాన్= నేను; కణ్డపిన్= కన్నతర్వాత; నిఱైన్ద= పూర్ణమగు; శోతివెళ్ళత్తిన్= కాంతి ప్రవాహముచే; శూళ్zన్ద= చుట్టబడిన; నీణ్డ= శ్రేష్ఠమై; పొన్= స్పృహణీయ మైన; మేనియొడుమ్= దివ్యవిగ్రహముతోగూడ, ఎన్+ఉళ్ళే= నాహృదయమున; నిరైన్దు= విండి; నిన్ఱు+ఒళిzన్దాన్= వేంచేసియున్నాడు; నేమి= సుదర్శనము; అమ్= అందమగు; కై= (స్వామి) శ్రీహస్తమున; ఉళతు= ఉన్నది.

వివ:– సర్వేశ్వరునియందే సర్వభారము నుంచి వాని కటాక్షమున కెదురుచూచునట్టి వంశసంప్రదాయము మనది. కాని తద్విరుద్ధ ముగా తత్ప్రాప్తికి స్వప్రయత్నము చేయుచున్న యీమె మన కులమునకు గొప్ప అప్రతిష్ఠ కల్గించునని తలచి నాతల్లి నంబిని నన్ను కన్నెత్తి చూడనీయదు. అయినను మూర్తీభూతసౌందర్యము గల దివ్యదేహము గలస్వామి సుదర్శనకరతలాంచితుడై నాహృదయపుండరీకమున సదా వెలుగొందుచున్నాడు.

8. కైయుళ్ నన్ముకమ్ వైక్కుమ్నైయుమెన్దన్నై యరుమ్మునితిర్,
మెయ్కొళ్మాడ త్తిరుక్కుఱుఙ్గుడినమ్బియై నాన్కణ్డపిన్,
శెయ్య తామరై క్కణ్ణుమల్కులుమ్ శిత్తిడై యుంవడి వుమ్ మెయ్కోళ్
నీళ్ కుళzళ్ తాళ్zన్ద తోళ్కళుమ్ పావియేన్ మున్నిఱ్కుమే.

టీక :– కైయుళ్= కరములమీద; నల్= అంద మగు; ముకమ్= ముఖమును; వైక్కుమ్= ఉంచుకొని యుండును; నైయుమ్= ద్రవీభూతహృదయురా లగుమ; ఎన్ఱు= అని; అన్నైయరుమ్= తల్లియగు మీరును; మునితిర్= కోపించుచున్నారు; మెయ్! కొళ్= నల్ల రంగు గల; మాడమ్= మేడలుగల; తిరుక్కుఱుఙ్గుడినమ్బియై= నంబిని; నాన్= నేను; కణ్డపిన్= చూచిన తర్వాత; శెయ్య= ఎఱ్ఱని; తామరై= కమలమువంటి; కణ్ణుమ్= నేత్రములును; అల్కులుమ్= నితంబమును; శిఱు= చిన్న (సన్నని) ఇడైయుమ్= సడుమును; వడివుమ్= దివ్యశరీరమును; మెయ్కోళ్= సుందరమై;

నీళ్= పొడవగు; కుళzల్= కేశ పాశమును; పావియేన్= పాపి నగు నాయొక్క; మున్= ముందు (ఎదుట) నిఱ్కుమ్= నిలచును.

వివ:- ఓ సఖులారా! దివ్యసుందర ముఖారనిందమున హస్తమును చేర్చి దుఃఖించుచున్నానని మీరు నన్ను కోపించుచున్నను తిరుక్కుఱుంగుడి నగరము నంతయు తన యపూర్వశోభచే నుజ్జ్వలము చేయుచున్న దివ్యదేహసౌందర్య లావణ్యములుగల స్వామిని సేనించినప్పటి నుండి వానికమల నేత్రములు పిడికిట నిముడు నడుము మొదలగునవి నా కండ్ల యెదుటనే మెరయుచున్నవి సుడీ!

విశే:- ఇట స్వామివారి భుజములను పరామర్శించునపు డీశ్లోక భావము గుర్తుకురాకతప్పదు, సీతాదేవి సర్వలోక విద్రావణుడగు రావణాసురునితో "లోకనాథుడగు శ్రీరామచంద్రుని భుజము నుపధానముగా చేసికొని శయనించిన నేను ఇతరుడెవని భుజమునో ఎట్లాధారము చేసికొందును" అన్న మాట లివి:-

శ్లో॥ "ఉపధాయ భుజం తస్య లోకనాథస్య సత్కృతమ్,
కథం నామోపధాస్యామి ? భుజ మన్యస్య కస్యచిత్,
-(సుందరకాండము)

9. మున్నిన్ఱా యెన్ఱు తోళిzమార్కళు మన్నైయరు మ్మునితిర్,
మన్ను మాడ త్తిరుక్కుఱుఙ్గుడినమ్బియై నాన్ కణ్డపిన్,
శెన్ని నీణ్ముడియాతియా యులప్పి లణికల త్తన్,
కన్నల్ పాలము తాకి వన్దెన్నైఇ్జమ్ కళిzయానే.

టీక:- మున్+నిన్ఱాయ్+ఎన్ఱు= (ఎల్లర) ముందు నిలచినా వని; తోళిzమార్కళుమ్= చెలికత్తెలును; అన్నైయరుమ్= తల్లులును; మునితిర్= కోపించుచున్నారు; మన్ను= స్థిర మైన; మాడమ్= మేడలు గల; తిరుక్కుఱుఙ్గుడి= ఆ నగరమునందలి; నమ్బియై= స్వామి వారిని; నాన్= నేను; కణ్డపిన్= దర్శించిన తర్వాత; శెన్ని= శిరస్సు నందలి; నీళ్= దీర్ఘ మగు; ముడి= కిరీటము; ఆతియా= మొదలగు; ఉలప్పు+ఇల్= లెక్క లేని; అణి= అలంకరించు కొన్న; కలత్తన్= దివ్యాభరణములు గలవాడును; కన్నల్= శక్కర వలెను; పాల్= పాలవలెను; అముతు= అమృతముపలెను; ఆకి= భోగ్యుడగు నంబి; ఎన్ వెఇ్జమ్= నామనస్సున; వన్దు= వచ్చి (నిలచి) కళిzయాన్= వదలిపోడు.

వివ:- అసూర్యంపశ్య యగు నీబాలిక యందరు చూచునట్లు వీథిలో నిలబడుచున్న దని మీరు నన్ను తిట్టిపోసినను చేయగలిగిన దేమియు కనిపింపదు. కిరీటకుండలాది దివ్యాభరణభూషితుడై మిక్కిలి భోగ్యభూతు డగు నంబి నామనస్సులోనే వేంచేసియుండి నన్నీవిధముగ; సిలుగులు పెట్టుచున్నాడు.

10. కళిzయ మిక్క తోర్ కాతల ళివ ళెన్ఱన్నై కాణకొడాళ్,
వళుzవిల్ కీర్తితిరుక్కుఱుఙ్గుడినమ్బియై నాన్ కణ్డపిన్
కుళుzమి త్తేవర్కుళాzఙ్గళ్ కైతొళzచ్చోతి వెళ్ళత్తినుళ్ళే
ఎళుzవ తోరురు వెన్నైఇ్జ ళ్ళెళుzమార్కు మఱివరితే

విశే:- ఇవళ్= ఈమె; ఓర్= అద్వితీయమై; కళిzయమిక్కతు= మిక్కిలి అతిశయించిన; కాతల్= వ్యామోహము కలది; ఎన్ఱు= అని; అన్నై= తల్లి; కాణకొడాళ్= చూడనీయదు; వళుzవు+ఇల్= నాశము లేని; కీర్తి= కీర్తిగల; తిరుక్కుఱుఙ్గుడినమ్బియై= నంబిని; నాన్= నేను; కణ్డపిన్= సేవించిన తర్వాత; తేవర్= నిత్యసూరుల యొక్క; కుళాzఙ్గళ్= సమూహములు; కుళుzమి= గుంపుగా చేరి; కైతొళz= ఆశ్రయించునట్లు; శోతివెళ్ళత్తినుళ్ళే= కాంతిప్రవాహ మధ్యమున; ఎళుzవతు= ఉజ్జ్వలముగా ప్రకాశించుచున్న; ఓర్= విలక్షణమగు; ఉరు= దివ్యదేహము; ఎన్నైఇ్జళ్= నామదిలో; ఎళుzమ్= ప్రకాశించుచున్నది; ఆర్క్కుమ్= (భక్తిహీను లగు) ఎవ్వరికైనను; అఱివు+అరితు= ఎరుగ నశక్యము.

వివ:- నమ్బిమీద వ్యామోహము మిక్కుటముగానున్న యీ పిల్లను వీథిలోనికి పంపరాదని తల్లి యింటిలో నన్ను బంధించినది. నిత్యసూరులు

బారులు తీర్చి స్తుతించుచుండగా మూర్తీభవించిన సౌందర్యముతో నసాధారణకాంతిప్రవాహమున తేలియాడు నంబియొక్క దివ్యదేహము నామనస్సులో వెలుగొందుచున్నది. భక్తిహీను లగు మీ కంటి కది కాన్పింపదు.

విశే:- స్వామివారి యసాధారణరూపసంపద యాయనయొక్క దివ్యమహిమను వ్యాఖ్యానించు నని శ్రుతి యిట్లు వాకొనుచున్నది:-

శ్లో॥ "రూపమే వాస్యై త న్మహిమానం వ్యాచష్టే"

***11. అఱి వరియ పిరానై యాళిzయ జ్జైయనై యే యలత్తి,**
నఱియ నన్మలర్ నాడి నన్కురుకూర్ చ్చడకోపన్ శొన్న,
కుఱికొళాయిరత్తళ్ళివై పత్తున్దిరుక్కుఱుఙ్గడియతన్మేల్,
అఱియక్కత్తవల్లార్ వైట్టణ వ రాళ్zకడల్ ఞాలత్తుళ్ళే.

టీక:- అఱివు+అరియ= తెలిసికొన నసాధ్యుడును; పిరానై= స్వామియు; ఆళిz= సుదర్శనమును; అమ్+కైయనై= ఆంద మగు శ్రీహస్తమున దాల్చిన వాడును నగు తిరుక్కురుంగుడి నంబి విషయమై; అలత్తి= ప్రేమతో నరచి; నఱియ= పరిమళించుచున్న; నల్= అంద మైన; మలర్= పుష్పమును; నాడి= వెదకి (తెచ్చి) నన్కురుకూర్= సుందరకురుకాపురీపతి యగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొన్న= పల్కిన; ఆయిరత్తుళ్= వేయిలో; కుఱికొళ్= (స్వామివారి దివ్యాభరణ) చిహ్నములను ప్రతిపాదించుచున్న; తిరుక్కుఱుఙ్గుడి యతన్మేల్= తద్దివ్యదేశవిషయ మగు; ఇప్పత్తుమ్= ఈ పదింటిని; కత్తు+అఱియవల్లార్= అభ్యసించి తెలిసికొన దగిన వారు. ఆళ్z= అగాధ మగు; కడల్= సముద్రముచే (చుట్టబడిన); ఞాలత్తుళ్ళే= భూమియందే; వైట్టణవర్= వైష్ణవులు (అగుదురు.)

వివ:- ఈ స్వామి దవ్యవైభవము ఆవాఙ్మనోగోచరము. సుదర్శనధారియగు నీ పరిపూర్ణదైవము విషయముగా దివ్యార్థసంపద యను

భవ్యపరిమళముతో నొప్పారునట్టి యీవాక్సు మములతో నీదశకము ననుగ్రహించినవారు శఠకోపమహర్షి. దివ్యసుందరాభరణాదుల కాంతిసముదాయము వర్ణించు నీ దశకమును భక్తితో నభ్యసించు శ్రీవైష్ణవులు భాగవతోత్తములుగా పరిగణింపబడి యీలోకమున ప్రాకృత శరీరముతోనే సర్వేశ్వరుని సర్వగుణ సంపదను అనుభవించెదరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

కడల్ ఞాలమ్‌శెయ్ తేనుమ్

అవ:- "కృష్ణవిశ్లేషము సహింపజాలని గోపికలు నందగోకులమున కృష్ణచేష్టితముల ననుకరించి జీవించినారు. అట్లే నాపుత్రిక ఆళ్వారునాయకి గూడ సర్వేశ్వరుని చేష్టితత్తెములను అనుకరించి చూపుచున్నది." అని ఆమెతల్లి చెలిక త్తెలతో పల్కుచున్నది.

***1. కడల్ఞాలమ్ శెయ్‌తేనుమ్ యానే యెన్నుమ్,**
కడల్ఞాల మావేనుమ్ యానే యెన్నుమ్,
కడల్ఞాల జ్గొణ్డేనుమ్ యానే యెన్నుమ్,
కడల్ఞాల జ్కీణ్డేనుమ్ యానే యెన్నుమ్,
కడల్ఞాల ముణ్డేనుమ్ యానే యెన్నుమ్,
కడల్ఞాల త్తీశన్ వన్దేరక్కొలో;
కడల్ఞాల త్తీర్కివై యెన్ శొల్లుకేన్
కడల్ఞాల త్తెన్‌మకళ్ కఱ్కిన్ఱవే.

టీక:- కడల్= సాగరావృత మగు; ఞాలమ్= భూమిని; శెయ్ తేనుమ్= చేసినది (సృష్టించినది); యానే= నేనే; ఎన్ఱుమ్= అనును; (పల్కును) కడల్ఞాలమ్= సాగరావృత భూచక్రమునకు; ఆవేనుమ్= అంతర్యామియు; యానే యెన్ఱుమ్= తానేయనును; కడల్ఞాలమ్= సాగరవేష్టితోర్విని; కొణ్డేనుమ్= (బలిచక్రవర్తినుండి) తీసికొన్నదియును; యానేయెన్ఱుమ్= నేనే యనును; కడల్ఞాలమ్= సముద్రము గల భూమిని; కీణ్డేనుమ్= (పాతాళమునుండి) ఉద్ధరించి నదియు; యానేయెన్ఱుమ్= (ప్రళయమున) మ్రింగినదియు; యానే యెన్ఱుమ్= నేనే యనును; కడల్ఞాలత్తు= సముద్రావృత భూమికి; ఈశన్= స్వామి; (శ్రియఃపతి) వన్దు= వచ్చి; ఏఱక్కొలో=

ఆవేశించెనో? ఎన్‌మకళ్= నాపుత్రిక; కఱ్కిన్ఱ= చెప్పుచున్న; ఇవై= ఈ మాటలను; కడల్ ఞాలత్తీర్‌క్కు= సముద్రావృత భూమిపై నున్న మీకు; ఎన్= ఏమి; శొల్లుకేన్= చెప్పుదును?

వివ:- ఓపడతులారా, నాబిడ్డను సర్వేశ్వరు డావేశించినాడని యీమెపల్కునట్టి మాటలచేత తెలియుచున్నది. ఈమె యొకప్పుడు సప్తసాగరవేలావలయిత మగు నిలాతలము నంతయు తానే సృష్టించినా నని పల్కును. ఆ భూమికి అంతర్యామి తానే యనును. ఆ పుడమిని మహాబలినుండి తీసికొన్నది తానే యనును. పాతాళమునుండి ఆ భూమిని తానే ఉద్ధరించినా నవి పల్కును. దానిని ప్రళయసమయమున మ్రింగినది కూడ తానే యని నమ్మ బల్కును. ఈ విశాల సాగరావృత యగు నుర్విికి అధిపతి శ్రియఃపతి యీమె నావేశించెనా యని తోచుచున్నది, ఇంతకంటె మీ కేమి చెప్పగలను?

2. కఱ్కుం కల్వి క్కెల్లై యిలనే యెన్నుం,
కఱ్కుం కల్వి యావేనుం యానే యెన్నుం,
కఱ్కుం కల్వి శెయ్‌వేనుం యానే యెన్నుం,
కఱ్కుం కల్వి తీర్పేనుం యానే యెన్నుం,
కఱ్కుం కల్వి చ్చారముం యానే యెన్నుం,
కఱ్కుం కల్వి నాతన్ వన్దేఱక్కొలో,
కఱ్కుం కల్వి యీ ర్కివై యెన్ శొల్లుకేన్,
కఱ్కుం కల్వి యెన్ మకళ్ కాణ్గిన్ఱవే,

టీక:- కఱ్కుమ్= నేర్వదగిన; కల్విక్కు= (వేద) విద్యకు ఎల్లై= ఎల్ల (హద్దు:ఉపనిషత్తు) కు; ఇలన్= వాసస్థానమును; ఎన్నుమ్= అని పల్కును; కఱ్కుమ్+కల్వి= అభ్యసింప దగిన విద్యకు; ఆవేనుమ్= నిర్వాహకుడును; యానే యెన్నుమ్= నేనే యనును; కఱ్కుమ్ కల్వి= అభ్యసింపదగిన విద్యను; శెయ్ వేనుమ్=

(సృష్టి) చేయువాడును; యానే యెన్నుమ్= నేనే యని చెప్పును; కఱ్ఱుమ్ కల్వి= ఆభ్యానయోగ్యవిద్యకు; తీర్పేనుమ్= తాత్పర్య నిర్ణేతయును; యానేయెన్నుమ్= నేనేయనును; కఱ్ఱుమ్‌కల్వి= అభ్యసనీయవిద్యయొక్క; శారముమ్= సార (ఫల) మును; యానే యెన్నుమ్= నేనే యనును; కఱ్ఱుమ్ కల్వి= అభ్యసనీయ విద్యా ప్రతిపాద్యుడగు; నాతన్= నాథుడు; (సర్వేశ్వరుడు) వన్దు= వచ్చి; ఏఱక్కొలో= (నాబిడ్డను) ఆవేశించెనో; కఱ్ఱుంకల్వియీర్‌క్కు= అభ్యసింపదగిన విద్య గల మీకు; కఱ్ఱుంకల్వి= విద్యాభ్యాస యోగ్య వయస్సుగల; ఎన్‌మకళ్= నాబిడ్డ; కాణ్గిన్న= అనుసంధించుచున్న; ఇవై= ఈ మాటలను; ఎన్‌శొల్లుకేన్= ఏమి (ఎట్లు) పల్కెదను?

వివ:– నాబిడ్డ వేదాంతవేద్యుడును, వేద నిర్వాహకుడును, విద్యా ప్రవర్తకుడును, విద్యాతాత్పర్య నిర్ణాయకుడును, ఫలభూతుడును నేనే యని వలుకుచున్నది. దీనిని జూడ సర్వేశ్వరు డీమె నావేశించెనేమోయని తోచుచున్నది. ఈ లేతవయసున నీమె నేర్చిన మాటలను విద్యా విహీనులగు మీకెట్లు చెప్పెదను?

3. **కాణ్గిన్ఱ నిల మెల్లాం యానే యెన్నుం,**
కాణ్గిన్ఱ విశు మ్బెల్లాం యానే యెన్నుం,
కాణ్గిన్ఱ వెన్దీ యెల్లాం యానే యెన్నుం,
కాణ్గిన్ఱ విక్కాత్తెల్లాం యానే యెన్నుం,
కాణ్గిన్ఱ కడ లెల్లాం యానే యెన్నుం.
కాణ్గిన్ఱ కడల్వణ్ణ నేఱక్కొలో;
కాణ్గిన్ఱ వులక త్తీ ర్కెన్ శొల్లుకేన్,
కాణ్గిన్ఱ వెన్ కారికై శెయ్‌కిన్ఱవే.

టీక:– కాణ్గిన్ఱ= చూడబడుచున్న; నిలమ్+ఎల్లామ్= భూమియంతయు; యానే= నేనే; ఎన్ఱుమ్= అని పల్కును; కాణ్గిన్న= కనబడునట్టి; విశుమ్బు+ఎల్లామ్= ఆకాశ మంతయును; యానే యెన్ఱుమ్= నేనే యనును; కాణ్గిన్ఱ= కనిపించు;

వెమ్+తీ+ఎల్లామ్= వేడి అగ్ని అంతయు; యానే యెన్ఱుమ్= నేనే యనును; కాణ్గిన్ఱ= కనపడుచున్న; ఇక్కాత్తు+ఎల్లామ్= ఈ వాయు వంతయు; యానే యెన్ఱుమ్= నేనే యనును; కాణ్గిన్ఱ= కనపడు; కడలెల్లామ్= సముద్రమంతయు; యానేయెన్ఱుమ్= నేనే యనును; కాణ్గిన్ఱ= కనుపడు; కడల్‌వణ్ణన్= సముద్రకాంతి గల సర్వేశ్వరుడు; ఏఱక్కొలో= ఆవేశించెనో; కాణ్గిన్ఱ= సకలపదార్థములను చూచుచున్న; ఎన్‌కారికై= నాకొమరిత; శెయ్‌కిన్ఱ= చేయు పనులను; ఎన్‌శొల్లుకేన్ ఏమని వివరింతును?

వివ:– నాయీబిడ్డ కనుపించిన భూమి యంతయు తానే యని పలుకును. ఆకాశము తానే యనును. వాయువు, సముద్రము గూడ తానే యనును. సముద్రవర్ణుడైన సర్వేశ్వరు డీమె నావేశించెనేమో యనిపించుచున్నది. సకలపదార్థములను చూచుచున్న నాబిడ్డ చేయునిట్టి పనుల నేమని వివరింతును?

4. **శెయ్‌కిన్ఱ కితి యెల్లామ్ యానే యెన్నుం,**
శెయ్‌వానిన్ఱనకళుం యానే యెన్నుం,
శెయ్‌తు మున్నిఱన్దవుం యానే యెన్నుం,
శెయ్‌కై ప్పయ నుణ్బేనుం యానే యెన్నుం,
శెయ్‌వార్‌కళై చ్చెయ్‌వేనుం యానే యెన్నుం,
శెయ్యకమలక్కణ్ణ నేఱక్కొలో,
శెయ్యవులక త్తీర్ క్కివైయెన్ శొల్లుకేన్,
శెయ్యకనివా యిళమాన్టిఱ త్తే.

టీక:– శెయ్‌కిన్ఱ= చేయబడు; కితి+ఎల్లామ్= (యాగాది) కృతు (క్రియ) లన్నియు; యానే యెన్నుమ్= నేనేయనును; శెయ్యాన్= (ఇక మీద) చేయ దగినవై; నిన్ఱనకళుమ్= ఉన్నవియును. యా నే యె న్ను మ్= నేనే యనును; మున్= మునుపు; శెయ్‌తు= చేసి; ఇఱన్దవుం= పోయినవియు, యానే యెన్నుం= నేనే యనును; శెయ్‌కై= కర్మములయొక్క; పయన్= ఫలమును; ఉణ్బేనుం= భుజించువాడును; యానే

యెన్నుం= నేనే యనును; శెయ్‌వార్‌కళై= (కర్మం) ననుష్ఠించు వారిని; శెయ్‌వేనుమ్= ప్రేరణచేయువారును; యానేయెన్నుమ్= నేనేయనును; శెయ్య= ఎఱ్ఱని; కమలమ్+కణ్ణన్= పద్మనేత్రుడు; ఏఱక్కొలో= ఆవేశించెనో; శెయ్య= ఋజుస్వభావము గల; ఉలకత్తీర్‌క్కు= లోకు లగు మీకు; శెయ్య= ఎఱ్ఱని; కని= పండువంటి; వాయ్= అధరము గలదియు; ఇళమ్+మాన్= చిన్నలేడి (చూపులవంటి చూపులు గలదియు నగు) ఈమెయొక్క; తిఱత్తు= వ్యాపారములను గూర్చిన; ఇవై= ఈ వింతలను; ఎన్‌శొల్లుకేన్= ఏమి పల్కుదును?

వివ:– భూతభవిష్యద్వర్తమాన కాలములందు చేయదగిన క్రియలు నిర్వర్తించదగినదియును తత్ఫలభోక్తయును తానే యని యీనా కొమ్మత పల్కును. ఆయావ్యాపారములను చేయువారిని ప్రేరేపించు వదియును తానే యనును. ఈపెను సర్వేశ్వరు డావేశించియుండును. ఈబాలిక మాటలు వరిశ జీలించని మీకు నేనెట్లు నచ్చజెప్పగలను?

5. తిఱమ్బామల్ మణ్గాక్కిన్ఱేన్ యానేయెన్నుం,
తిఱమ్బామల్ మలై యెడుత్తేనే యెన్నుం,
తిరమ్బామ లశురరై క్కొన్ఱేనే యెన్నుం,
తిఱజ్గాట్టి యన్ఱైవరై క్కాత్తేనే యెన్నుం,
తిఱుమ్బామ ఱ్కడ ర్కడైన్దేనే యెన్నులు,
తిఱమ్బాత కడల్వణ్ణ నేఱక్కొలో,
తిఱమ్బాత వులకత్తీ ర్కెన్ శొల్లుకేన్,
తిఱమ్బా తెన్ తిరుమక ళెయ్‌తినవే.

టీక:– తిఱమ్బామల్= (తన యాజ్ఞకు) అడ్డులేకుండ; యానే= నేనే; మణ్= భూమిని; కాక్కిన్ఱేన్= కాపాడుచున్నాను; ఎన్నుమ్= అనును; తిఱమ్బామల్= చలింపక; మలై= గోవర్ధనగిరిని; ఎడుత్తేనే యెన్నుమ్= ఎత్తినా నని చెప్పును; తిఱమ్బామల్= తప్పక; ఆశురరై= అసురులను; కొన్ఱేనే యెన్నుమ్= చంపినా ననును; తిఱమ్= ఉపాయములను; కాట్టి= చూపి; అన్ఱు= అపుడు; (భారతయుద్ధమున) ఐవరై= ఐదుగుర (పాండవుల)ను; కాత్తేనేయెన్ఱుమ్= రక్షించినానని చెప్పును. తిఱమ్బామల్= సంకల్పించిన తీరును తప్పకుండ; కడల్= సాగరమును; కడైన్దేనేయెన్నుమ్= చిలికినానని చెప్పును; తిరమ్బాత= (ఆశ్రిత రక్షణలో) చలింపని; కడల్‌వణ్ణన్= సలిగరకాంతి గల సర్వేశ్వరుడు; ఏఱక్కొలో= ఆవేశించెనో యేమో; తిఱమ్బాత= చలింపని; ఉలక త్తీర్‌క్కు= లౌకికు లగు మీరు; తిరు= శ్రీ (దేవి)తో సమాన యగు; ఎన్= నా; మకళ్= పుత్రిక; తిఱమ్బాతు= తప్పక; ఎయ్‌తిన= పొందిన (వ్యాపారములను); ఎన్‌శొల్లుకేన్= ఏమని వివరింతును?

వివ:– ఈనాకొమరిత యావజ్జగత్తును రక్షించినది నేనే యని పల్కును. గోవర్ధనగిరి నెత్తి గోపకులమును రక్షించినది నేనే యనును, అసురసంహారము చేసినదియును, పాండవులను రక్షించినదియును తానే యనును, దేవదానవసమర సమయమున పాండవులను నేనే రక్షించినాననును. ఇవి యన్నియు చూడగా ఈమెను సర్వేశ్వరు డావేశించె ననియే ధ్రువపడుచున్నది. నామాట మీరు నమ్మనిచో నే నేమి చేయగలను?

విశే:– సర్వజగత్తుకు నియంత సర్వేశ్వరు డొక్కడే యని ఈ శ్రుతి నొక్క వక్కాణించుచున్నది :–

శ్లో॥ "భీషాస్మా ద్వాతః పవతే, భీషాదేతి సూర్యః, భీషాస్మా
దగ్ని శ్చేన్ద్రశ్చ, మృత్యు ర్ధావతి పంచమ ఇతి.

అ పరమపురుషునికి భయపడి వాయువు వీచును, ఆయనభయము చేతనే సూర్యు డుదయించును. ఇంద్రాగ్ను లా సర్వనియంతకు జంకియే స్వస్వకార్య ప్రవృత్తు లగుచున్నారు. వేయేల? మృత్యువు గూడ తన పనికై పరుగిడుచున్నది.

ఆళ్వారునాయకి ప్రియవిరహముతో తపించి ఆ పరమ పురుషునితో తాదాత్మ్య భావము చెందినది. గోపికలుగూడ నిట్లే కృష్ణవియోగార్తలై కృష్ణావతారమును తామే తాల్చి ఆ లీలామానుషమూర్తి చేసిన వివిధక్రీడల ననుకరించినారు గదా! అనుభవించి తరింపు డీ పద్య భావమును.

ప॥ "పూతనయై యొక్క పొలఁతి చరింపంగ
శౌరియై యొక కాంత చన్ను గుడుచు,
బాలుఁడై యొక భామ పాలకు నేడ్చుచో
బండి నేనని లేమఁ బాఱఁదన్ను,
సుడిగాలి నని యొక్క సుందరి గొనిపోవ
హరి నని వర్తించు నబ్జముఖియు,
బకుఁడు నేనని యొక్క పడఁతి సంరంభింపఁ
బద్మాక్షుఁ డని కొమ్మ పరిభవించు,
నెలమి రామకృష్ణు లింతు లిద్దఱు గాఁగ
గోపవత్సగణము గొంద ఱగుదు,
రసురవైరి ననుచు నబల యొక్కతె చీరుఁ
బసుల మనెడు సతుల భరత ముఖ్య!
-(ఆంధ్రమహాభాగవతము)

6. ఇనవే మలై యేన్దినేన్ యానే యెన్నుం,
ఇన వేఱుకళ్ శెత్తేనుం యానే యెన్నుం,
ఇనవా న్కన్టు మేయ్త్తేనుం యానే యెన్నుం;
ఇనవా నిరై కాత్తేనుం యానే యెన్నుం,
ఇనవాయర్ తలైవనుం యానే యెన్నుం,

ఇని త్తేవర్ తలైవన్ వన్దేఱక్కొలో.
ఇనవేల్ కణ్ నల్లీర్కివై యెన్ శొల్లుకేన్,
ఇనవేల్ కణ్ణి యెన్మక ఱుత్తనవే.

టీక :- ఇనమ్= గుంపులుగానున్న; వేయ్= వెదురులు గల; మలై (గోవర్ధన) గిరిని; ఏన్దినేన్= ఎత్తినది; యానే= నేనే; ఎన్టుమ్= అనును; ఇనమ్= గుంపులుగా నున్న; ఏఱుకళ్= వృషభములను; శెత్తేనుమ్= చంపినవాడును; యానే యెన్నుమ్= నేనే యనును; ఇనమ్= గుంపులుగా నున్న; వాన్ కన్టు= పెద్ద దూడలను; యానే= నేనే; మేయ్త్తేనే ఎన్టుమ్= మేపినా ననును; ఇనమ్= గుంపులుగానున్న; ఆనిరై= ఆ (వుల) మందను; యానే= నేనే; కాత్తేనే యెన్నుమ్; రక్షించినా ననును; ఇనమ్= గుంపుగా నున్న; ఆయర్= గొల్లలకు; యానే= నేనే; తలైవనే యెన్నుమ్= ప్రధాని ననును; ఇని= సంఘముగా నున్న; తేవర్= నిత్యసూరులకు; తలైవన్= ప్రధాని; (సర్వేశ్వరుడు) వన్దు= వచ్చి; ఏఱక్కొలో= (ఈమెను) ఆవేశించినాడో; ఇనమ్= పరస్పరము సమానమై; వేల్= ధనుస్సువలె నున్న; కణ్= నేత్రములు గల; నల్లీర్క్కు= విలక్షణ లగు మీకు; వేల్= ధనుస్సుతో; ఇనమ్= సమాన మగు; కణ్ణి= నేత్రములు గల; ఎన్మకళ్= నాబిడ్డ; ఉత్తన= పొందిన; ఇవై= ఈ స్వభావములను; ఎన్= ఎట్లు; శొల్లుకేన్= పల్కుదును?

వివ :- వెదురు కుదుళ్ళు నిండుగా పెరిగిన గోవర్ధనపర్వతము నెత్తిగోగోపీ గోపకులను నేనే రక్షించినానని నాయీ బిడ్డ పలుకును. నప్పిన్నపిరాట్టి యని ప్రసిద్ధమైన నీళాదేవిని పరిణయ మాడుటకు పందెముగా నొడ్డిన మహాబలిష్ఠములగు వృషభములను మట్టు పెట్టినది తానేయని పలుకును. అట్టి నిత్యసూరినాథుడు నాబిడ్డ నిపుడావేశించి యుండును. విల్లువలె వంగిన భ్రూలతలతో నద్వితీయసుందరిగా విశ్వవిశ్రుతురాలగు నాయీబిడ్డ చేయు చేష్టలను, ఇప్పటి యీమె స్వభావమును నేనేమని వివరింతును?

7. **ఉత్తార్క ళెన క్కిల్లై యారు మెన్నుం;**
ఉత్తార్క ళెన క్కిజ్గెల్లారు మెన్నుం,
ఉత్తార్కళై చ్చెయ్‌వెనుం యానే యెన్నుం,
ఉత్తార్కళై యళిzప్పేనుం యానే యెన్నుం,
ఉత్తార్కళు క్కుత్తేనుం యానే యెన్నుం,
ఉత్తారిలి మాయన్ వన్దేఱక్కొలో,
ఉత్తీర్క ట్కెన్‌శొల్లి చ్చొల్లుకేన్ యాన్
ఉత్తె న్నుడైప్పేతై యురైక్కిన్ఱవే.

టీక :– ఎనక్కు= నాకు; యాతుమ్= ఎవరును; ఉత్తార్కళ్= సోపాధిక బంధువులు; ఇల్లై= లేరు; ఎనక్కు= నాకు; ఇజ్గు= ఇచట; ఎల్లారుం= ఎల్లరును; ఉత్తార్కళ్= నిరుపాధికబంధువులు; ఎన్నుం= అని చెప్పును; యానే= నేనే; ఉత్తార్కళై= బంధువులను (బంధువు లగునట్లు); శెయ్‌వేనుమ్= చేయుదును; ఎన్నుం= అని పల్కును; యానే= నేనే; ఉత్తార్కళై= (ప్రయోజనాంతరపరులై నన్ను) పొందినవారిని; అళిzప్పేనుమ్= (సంసారమున) పడ ద్రోయుదు నని; ఎన్నుం= అనును; యానే= నేనే; ఉత్తార్కట్కు= (అనన్య ప్రయోజనులై నన్ను) చేరిన వారికి; ఉత్తేనుం= బంధువును; ఎన్నుం= అనును; ఉత్తార్= (తనతో) సమానుల; ఇలి= లేని; మాయన్= ఆశ్చర్యగుణవంతుడు; (సర్వేశ్వరుడు) వన్దు= వచ్చి; ఏఱక్కొలో= ఆవేశించెనో; (యేమో అనును) ఉత్తీర్కట్కు= బంధువులగు మీకు; ఎన్నుడై= నాయొక్క; పేతై= పిల్ల; ఉత్తు= (బాధను) పొంది; ఉరైక్కిన్ఱ= చెప్పుచున్న; (మాటలను) ఎన్‌శొల్లి= ఏమని; శొల్లుకేన్= వివరింతును?

వివ :– లోకరీతిగా నాకాప్త బంధువు లెవరును లేరు, శరణాగతిశాస్త్ర రీత్యా నాకందఱును బంధువులే. నేనే యెల్లరను బంధువులుగా చేసికొంటిని. ధనాదులను గోరువారిని నేను సమీపింపనీయను. అనన్య ప్రయోజనులై నావద్దకు

వచ్చిన వారిని నేను చేరెదను; అను నిట్టి పలుకులను నా యీ బిడ్డ సర్వేశ్వరుడు తన నావేశించినందున పలికియుండ వచ్చును. ఈనాబాధను మీకెట్లు తెలియజెప్పగలను?

8. **ఉరైక్కిన్ఱ ముక్కట్పిరాన్ యానే యెన్నుం,**
ఉరైక్కిన్ఱ తిశై ముకన్ యానే యెన్నుం,
ఉరైక్కిన్ఱ వమరరుం యానే యెన్నుం,
ఉరైక్కిన్ఱ వమరర్‌కోన్ యానే యెన్నుం,
ఉరైక్కిన్ఱ మునివరుం యానే యెన్నుం,
ఉరైక్కిన్ఱ ముకిల్వణ్ణ నేఱక్కొలో,
ఉరైక్కిన్ఱ వులక త్తీర్కెన్ శొల్లుకేన్,
ఉరైక్కిన్ఱ వెన్కోమళవొ ణ్కొడిక్కే.

టీక :– ఉరైక్కిన్ఱ= (సర్వేశ్వరుని శరీరమని) చెప్పబడిన; ముక్కణ్ పిరాన్= త్రిణేత్రుడు; యానే యెన్నుం= నేనే యనును; ఉరైక్కిన్ఱ= (అతనికి తండ్రిగా) చెప్పబడిన; తిశైకముకన్= చతుర్ముఖ బ్రహ్మ; (తిశై=దిశ) యానే యెన్నుం= నేనే యనును; ఉరైక్కిన్ఱ= (బ్రహ్మసృష్టిగా) పేర్కొనబడిన; అమరరుమ్= దక్షాదులుమ; యానే ఎన్నుం= నేనేయనును; ఉరైక్కిన్ఱ= (వేదార్థముల) నుపదేశించు; మునివరుమ్= (మన్వాది) మునులును; యానే యెన్నుం= నేనే యనును; ఉరైక్కిన్ఱ= (దేవతాశ్రేష్ఠుడు) అనబడిన; అమరర్‌కోన్= దేవేంద్రుడును; యానే యెన్నుమ్= నేనే యనును; ఉరైక్కిన్ఱ= (ఘనశ్యాము డని) పేర్కొనబడు; ముకిల్‌వణ్ణన్= మేఘనీల శరీరుడు; ఏఱక్కొలో= (ఈమె) నావేశించె నేమో; ఉరైక్కిన్ఱ= (ఈమె సంగతి) వివరింపుమని (వేధించుచున్న) ఎన్= నా బిడ్డయు; కోమలమ్= సుకుమారియు; ఒణ్= సుందరియు (అగు) కొడిక్కు= తీగ (వంటి యీ ఆళ్వారు నాయకి) యొక్క; ఇవై= ఈ స్వభావములను; ఎన్ శొల్లుకేన్= ఏమని పల్కుదును?

వివ :– బ్రహ్మరుద్రేంద్రాది సర్వదేవతలును నేనే యని నాయీబిడ్డ పల్కును. దక్షాది ప్రజాపతులును, మన్వాదులును నేనే యనును ఈ నాపిల్లను సర్వేశ్వరు డా వేశించి యీమాటలు పల్కించి యుండును. ఈమెసంగతి యిట్లేల నున్నదో చెప్పు మని నన్ను నిర్బంధించుచున్న మీకింతకంటె నేమని చెప్పుదును?

9. **కొడియ వినై యాతు మిలనే యెన్నుమ్,**
కొడియ వినై యావేనుమ్ యానే యెన్నుమ్.
కొడియ వినై శెయ్‌వేనుమ్ యానేయెన్నుమ్,
కొడియ వినై తీర్పేనుమ్ యానే యెన్నుమ్,
కొడియా నిలఙ్గై శెత్తేనే యెన్నుమ్,
కొడియ పుళ్ళుడై యవ నేఱక్కొలో,
కొడియ వులకతీర్ క్కివై యెన్ శొల్లుకేన్,
కొడియేన్ కొడియెన్మకళ్ కోలఙ్గళే.

టీక:– కొడియ= బాధించుచున్న; వినై= పాపము; యాతుమ్= ఏమియు; ఇలన్= కలదానను కాను; ఎన్నుమ్= అనును; కొడియవినై= క్రూరపాపములకు; ఆవేనుమ్= నిర్వాహకురాలును; యానేయెన్నుమ్= నేనే యనును; కొడియవినై= చెడ్డ పాపములను; శెయెవేనుమ్= (ప్రతికూలురకు) చేయించునదియును; యానే యెన్నుమ్= నేనే యనును; యానే= నేనే; కొడియవినై= (భక్తుల) క్రూర పాపములను; తీర్‌పేనుమ్= తీర్చునదియును; ఎన్నుమ్= అనును; కొడియాన్= క్రూరుని; (రావణుని) యొక్క; ఇలఙ్గై= లంకను; శెత్తేన్= మట్టు పెట్టితిని; ఎన్నుమ్= అనును; కొడియ= (శత్రువులయెడ) క్రౌర్యముగల; పుళ్+ఉడైయవన్= పక్షి వాహనముగాగల స్వామి; ఏఱక్కొలో= ఈమె నావేశించి యుండెవేమో; కొడియ= క్రూరస్వభావు లగు; ఉలక త్తీర్‌క్కు= లోకు లగు మీకు; కొడియేన్= పాపి నగు నాయొక్క; కొడి= తీగెవంటి; ఎన్= నా; మకళ్= బిడ్డయగు నీమెయొక్క; కోలఙ్గళ్= మనోహరము లగు; ఇవై= ఈ చేష్టలను; ఎన్= ఏమని; శొల్లుకేన్= వివరింతును?

వివ:– నాకెట్టి పాపమును అంట దని, ప్రపంచమున నున్న పాప మంతయునాతీప్రకోపముయొక్క పరిణామమే యని యీబాలిక చెప్పును. ప్రతికూలురయెడ పాపాచరణము చేయునది గూడ తానే యనును. భక్తులపాపము పోగొట్టునది నేనే యని రావణసంహారిని తానే యని పల్కును .ఇదంతయు చూడ నీమెను గరుడవాహనుడే తప్పక ఆవేశించి యీమాటలు పల్కించుచున్నా డని తోచును.

విశే:– సర్వమునకు సర్వేశ్వరు డగు శ్రీమన్నారాయణుడే నియామకు డని యీ శ్రుతి ఘంటాపథముగ పల్కుచున్నది.

శ్లో॥ **"స బ్రహ్మా సశివ స్సేంద్ర స్సోఽక్షరః పరమ స్స్వరాట్"**
ఆ సర్వనియంతయే చతుర్ముఖుడు; ఆయనయే రుద్రుడు,
ఆయనయే యింద్రుడు, ఆయనయే ముక్తపురుషుడు.

10. **కోలఙ్గొళ్ శువఱ్కముమ్ యానే యెన్నుమ్,**
కోలమిల్ నరకముమ్ యానే యెన్నుమ్,
కోలమ్ తికళ్z మోక్కముమ్ యానే యెన్నుమ్,
కోలఙ్గొ ళుయిర్‌కళుమ్ యానేయెన్నుమ్,
కోలఙ్గొళ్ తనిముతల్ యానే యెన్నుమ్,
కోలఙ్గొ ముకిల్వణ్ణ నేఱక్కొలో,
కోలఙ్గొళ్ ళులక త్తీ ర్కెన్ శొల్లుకేన్,
కోలన్దికళ్z కోతై యెన్ కూన్దలుక్కే.

టీక:– కోలఙ్గొళ్= ఆందము (సుఖము గల) శువర్‌క్కముమ్= స్వర్గమునకును; యానే యెన్నుమ్= తానేనిర్వాహకురాలననును; యానే= నేనే; కోలమ్+ఇల్= సుఖము లేని; నరకముమ్= నరకమునకు నిర్వాహకురాలును;

యానేయెన్నుమ్= తానేయనును; యానే= నేనే; కోలమ్కొళ్= (అపరిచ్ఛిన్న) సుఖము గల; మోక్కముమ్= మోక్షమునకు నిర్వాహకురాలను; ఎన్నుమ్= అనును; కోలమ్+కొళ్= జ్ఞానానందస్వరూపులగు; ఉయిర్కళుమ్= జీవాత్మలకును; యానే= నేనే నిర్వాహకురాలను; ఎన్నుమ్= అనును; కోలమ్+కొళ్= విచిత్రస్వభావము గలదై; తని= ఆ ద్వితీయ మగు; ముతల్= కారణ మగు మూలప్రకృతికిని; యానే= నేనే; నిర్వాహకురాలను; ఎన్నుమ్= అనును; కోలమ్+కొళ్= (ఇంద్రధనుస్సు మొదలగు) వైచిత్ర్యము గల; ముకిల్= మేఘమువంటి; వణ్ణన్= కాంతి గల సర్వేశ్వరుడు; ఏఱక్కొలో= ఈమె నావేశించెనో యేమో; కోలమ్కొళ్= పరమ సుందరులై; ఉలకత్తీర్క్కు= లౌకికు లగు మీకు; కోలమ్= మనోహరముగా; తికళ్z= ప్రకాశించునట్టి; కోతై= మాలలు దాల్చిన; ఎన్= నాబిడ్డ యగు; కూన్దలుక్కు= మంచికేశపాశము గల యీమెకు; ఎన్= ఎట్లున్న దని; శొల్లుకేన్= పల్కుదును?

వివ :– నాబిడ్డ సుఖము నిచ్చు స్వర్గమును దుఃఖము నిచ్చు నరకమును నేనే నిర్వహింతు ననును. బ్రహ్మానందానుభవము నిచ్చు మోక్షము నకును జ్ఞానానందస్వరూపు లగు జీవాత్మలకును నేనే యధికారి నని పలుకును. విచిత్రస్వభావము గల మూలప్రకృతిని నడపునది గూడ తానే యనును. ఇంద్రధనుస్సులోని రంగులతో మెరయుచున్న మేఘవర్ణకాంతి గల సర్వేశ్వరుడు ఈ బాలిక నావేశించినందుననే యీమె యిట్టి మాటలు పలుకుచున్న దని నావిశ్వాసము. సుందరసుమమాలికలచే తనకేశపాశము నలంకరించుకొన్న యీనాబిడ్డ యెట్టి యనిర్వచనీయస్థితిలో నున్నథో మీకు నేనెట్లు వివరింపగలను!

***పా. కూన్దల్ మలర్ మఙ్గైక్కు మ్మణ్మడన్దైక్కుమ్,**
కులవాయర్ కొళుఉ న్దుక్కుమ్ కేళ్వన్దన్నై,
వాయ్న్ద వళుఉ తివళనాడన్ మన్ను కురుకూర్
చ్చడకోపన్ కుత్తేవల్ శెయ్తు;
ఆయ్న్ద తమిళ్ఉ మాలై యాయిరత్తు

ళివైయు మోర్పత్తుమ్ వల్లార్, ఉలకిల్
ఏయ్న్ద పెరుఞ్జెల్వత్తరాయ్,
తిరుమాలడియార్కళై ప్పూశిక్క నోత్తార్కళే.

టీక :– కూన్దల్= సుందరకేశపాశము గల; మలర్మఙ్గైక్కుమ్= కమలవాసిని యగు స్త్రీ (లక్ష్మి) కిని. మణ్ మడన్దైక్కుమ్= భూదేవికిని; ఆయర్= గోపకులయొక్క; కులమ్= వంశమునకు; కొళుఉ న్దుక్కుమ్= చిగురువంటి దాని (నప్పిన్నపిరాట్టి) కిని. కేళ్వన్ తన్నై= నాయకు డగు స్వామివిషయముగా; వాయ్న్ద= (భావనచే స్వామిని) సమీపించిన; వళుzతివళనాడన్= వళుzతివళనాడు అను దేశమున; మన్ను= విరాజిల్లిన; శడకోపన్= నమ్మాళ్వారులు; కుత్తేవల్= అంతరంగకైంకర్యముగా; శెయ్తు= చేసి (అనుష్ఠించి) ఆయ్న్ద= (వేదార్థపరిశీలనతో) అనుగ్రహించిన; తమిళ్zమాలై= ద్రావిడశబ్ద సందర్భరూప మగు; ఆయిరత్తుళ్= సహస్రగాథలలో; ఇవైయుం= ఈ; ఓర్= విలక్షణ మగు; పత్తుం= దశకమును; వల్లార్= అధ్యయనము చేయువారు; ఉలకిల్= లోకమున; ఏయ్న్ద= పొగడదగిన; పెరుం= గొప్ప; శెల్వత్తరాయ్= శ్రీవైష్ణవశ్రీ గలవారై; తిరుమాల్= లక్ష్మి పతియొక్క; అడియార్కళై= దాసులను; పూశిక్క= పూజింపదగిన; నోత్తార్కళే= నోము నోచిన (భాగ్యముపడసిన) వా రగుదురు.

వివ:– సుందరకేశపాశవిరాజిత యగు ఇందిరాదేవికిని, భూదేవికిని, గోపకులాలంకార యగు నీళాదేవికిని నాయకు డగు శ్రీమన్నారాయణుని మనస్సాక్షాత్కారము చేసికొని వారియెడ నంతరంగకైంకర్యము ననుష్ఠించిన వేదార్థములను పరిశీలించి శ్రీవైష్ణవభాగవతలోకోజ్జీవనార్థమై నమ్మాళ్వారు లనుగ్రహించిన సహస్రగాథలలోని యీదశకము నధ్యయనము చేయువారు గొప్ప శ్రీవైష్ణవ శ్రీతో విరాజిల్లుచు శ్రియఃపతిదాసులను ఆరాధింపదగిన భాగ్యము పడయగలరు.

విశే:– ఇట నీశ్లోకము ప్రకరణోచితము.

శ్లో॥ వైకుంఠేతు పరేలోకే శ్రియా సార్ధం జగత్పతిః,
ఆస్తే విష్ణు రచింత్యాత్మా భక్తై ర్భాగవతై స్సహ

లక్ష్మీదేవితో నవినాభూతుడై భక్తులతోను భాగవతోత్తములతోను కలసి శ్రీమహావిష్ణువు పరమపదమున విరాజిల్లుచుండును సుదీ!

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

నోత్తనోన్బిలేన్

అవ:- వానమామలలో వేంచేసియున్న శ్రియఃపతిని తనవద్దకు పిలుచుకొను మని యిందు ప్రపత్తి చేయుచున్నారు ఆళ్వారులు.

***1. నోత్త నోన్బిలే నుణ్ణరివిలే నాకిలు మిని యున్నై విట్టు, ఒన్ఱుమ్**
ఆత్తకి క్కిన్ఱిలే నరవినణై యమ్మానే,
శేత్తు త్తామరై శెన్నెలూడు మలర్ శిరీవరమఙ్గలనకర్,
వీ త్తిరున్ద వెన్దా యునక్కుమికై యల్లేనజ్గే.

టీక:- నోత్త= (ఫలముగోరి) నోచిన; నోమ్బు+ఇలేన్= నోము రూపజ్ఞానపూర్వక) మైన; అఱివు= జ్ఞానము; ఇలేన్= కలవాడను కాను; ఆకిలుమ్= ఆయినను; ఇని= ఇక మీద; ఉన్నై= నిన్ను; విట్టు= వదలి; ఆత్త= జీవించి యుండుటకు; కిఱ్కిన్నిలేన్= సమర్థుడను గాను, అరవు= ఆదిశేషుని; అణై= శయ్యగా గల; అమ్మానే= స్వామీ; శేఱు+తామరై= బురదలో తామరలును; శెన్నెల్+ఊడు= ఎర్రధాన్యముతోను; మలర్= వికసించి (ప్రకాశించి) యున్న; శిరీవర మఙ్గలనకర్= అను పేరు గల వానమామలలో; వీత్తు+ఇరున్ద= వేంచేసియున్న; ఎన్దాయ్= నాస్వామీ; అఙ్గు= అచ్చటనున్న; ఉనక్కు= నీకు; మికై= (నీ రక్ష్యవర్గమున) టై టివాడను; అల్లేన్= కాను.

వివ:- ఓ శేషశాయీ, నేను కర్మయోగము నెరుగను. జ్ఞాన మంత కంటె నెరుగను, క్షణకాలము గూడ నిన్ను వీడజాలను, నీయందు నాకు గల భక్తి అమేయము; అఖండము. ఆ భక్తి గూడ నాకు నిన్ను చేరు సాధనము కాదు. ఆశ్రితరక్షణకై వానమామలలో విరాజిల్లుచున్న నీకు నీయాశ్రితకోటిలో చేరిన నన్ను రక్షింపక తీరదు సుమీ!

విశే:– ఇట నీశ్లోకభావము స్మరణీయము.

శ్లో॥ న ధర్మ నిష్ఠోఽస్మి న చాత్మ వేదీ
న భక్తిమాం స్త్వచ్చరణారవిందే,
అకించనోఽనన్యగతి శ్శరణ్య
స్త్వత్పాదమూలం శరణం ప్రపద్యే.

స్వామీ, నాకు ధర్మనిష్ఠ లేదు; ఆత్మజ్ఞాన మంతకంటె లేదు. నీచరణారవిందభక్తి అసలే లేదు. ఆకించనుడను, అనన్యగతికుడను అయి త్వత్పాదమూలము నొక్కదానినే శరణు చేరినాను.

2. అఙ్గుత్తే నల్లే నిఙ్గుత్తే నల్లేనున్నై క్కాణు మవావిల్ వీళ్zన్దునాన్
ఎఙ్గుత్తేను మల్లే నిలఙ్గై శెత్త వమ్మానే
తిఙ్గళ్ శేర్ మణిమాడ నీడు శిరీవరమఙ్గలనకరుఱై,
శఙ్గుశక్కరత్తాయ్ తిమియేను క్కరుళాయే.

టీక:– అఙ్గుత్తేన్= ఆచట (వైకుంఠమున) నున్నవాడను; అల్లేన్= కాను; ఇఙ్గుత్తేన్+అల్లేన్= ఇచట (సంసారులలో) నున్నవాడను కాను; ఉన్నై= నిన్ను; కాణుమ్= కాంచవలె నను; అవావిల్= ఆశలో; వీళ్zన్దు= పడి; నాన్= నేను; ఎఙ్గుత్తేనుమ్= ఎచ్చటను స్థిరముగ నున్నవాడను; అల్లేన్= కాను; ఇలఙ్గై= లంకను; శెత్త= నాశము చేసినన అమ్మానే= స్వామీ; తిఙ్గళ్= చంద్రమండలమును; శేర్= చేరిన; మణిమాడమ్= మణిఖచిత భవనములతో; నీడు= సమృద్ధమైన; శిరీవరమఙ్గలనకర్= వానమామలలో, ఉఱై= నిత్య నివాసము చేయు; శఙ్గుశక్కరత్తాయ్= ఓశంఖచక్రాంచిత స్వామీ; తమియేసుక్కు= ఒంటివాడ నగు నన్ను; అరుళాయ్= కృపజూడుమా!

వివ:– చంద్రమండలమును తాకునట్టి దివ్యభవనసంపదతో నొప్పారు వానమామలలో వేంచేసియున్న శ్రియఃపతీ! నిన్ను సేవింప మక్కువ పడి గూడ వ్యర్థుడ నైనాను, అటు నిత్యసూరులకు చెంద లేదు. ఇటు సంసారులకు చెందలేదు.

రెంటికి చెడిన రేవడ నైతిని. నామనస్సు కుదురుగా లేదు. అది నీయనుగ్రహముచేతనే ఒకచో కుదురుకొనును. కాన నన్నునుగ్రహింపుము.

3. కరుళప్పుట్కొడి శక్కరప్పడైవాన నాడ వెఙ్గార్ ముకిల్ వణ్ణా.
పొరుళల్లాత వెన్నై ప్పొరుళాక్కి యడిమై కొణ్డాయ్.
తెరుళ్కొళ్ నాన్మఱై వల్లవర్ పలర్ వాళ్z శిరీవర మఙ్గలనకర్
అరుళ్ శెయ్ తఙ్గిరున్దా యఱియే నొరు కైమ్మాఱే.

టీక:– కరుళ= (శత్రువులను) కోపించు; (గరుడ; కరుళ) పుళ్= పక్షిని; కొడి= ధ్వజముగాను; శక్కరమ్+పడై= సుదర్శన మాయధముగను; వానమ్= పరమపదమును; నాడ= వాసస్థానముగా గలవాడవై; ఎన్= నాకు స్వామివై; కార్= వర్షాకాలమందలి; ముకిల్= మేఘమువంటి; వణ్ణా= (ఔదార్య) స్వభావము గలవాడా; పొరుళ్+ అల్లాత= వస్తువు కాని; (జ్ఞానములేని) ఎన్నై= నన్ను; పొరుళ్+ఆక్కి= వస్తువుగా చేసి; (జ్ఞానవంతుని చేసి) అడిమై కొణ్డాయ్= దాసునిగా చేసికొంటిని; తెరుళ్కొళ్= (ప్రాప్య ప్రాపక) జ్ఞానవంతులును; నాన్మఱై= నాల్గువేదములను; వల్లవర్= అభ్యసించినవారును అగు; పలర్= అనేక శ్రీవైష్ణవులు; వాళ్z= నిత్య వాసము చేయుచున్న; శిరీవరమఙ్గలనకర్క్కు= వానమామలనివాసులకు; అరుళ్శెయ్తు= కృపచేసి; అఙ్గు= అచట; ఇరున్దాయ్= వేంచేసి యున్న స్వామీ; ఒరుకైమ్మాఱు= దానికి ఒక ప్రత్యుపకారము; అఱియేన్= ఎరుగను.

వివ:– గరుడధ్వజుని వాహనముగా గల దేవనాయకా, చక్రధారివై పరమపదమున నిత్యసూరివర్గము తైలధారావదవిచ్ఛిన్న ప్రీతి రూపాపన్న స్మృతిపరంపరారూప పరమభక్తితో నిన్ను సేవించుచుండగా కొలువుండునట్టివాడవు గదా నీవు. అట్టి నీవు వానమామలకు దిగి వచ్చి జ్ఞానహీనుడ నైన నాకర్థపంచకజ్ఞానము కల్గించి కృతార్థత కల్పించితివి గదా! ఇట్టి నీకు నేనేమి ప్రత్యుపకారము చేసెదను!!

4. మాఱు శేర్ పడై నూత్తువర్మఙ్గ వోరైవర్కా యన్ఱుమాయప్పోర్ పణ్ణి,
నీఱు శెయ్త వెన్దాయ్ నిలఙ్గీణ్డ వమ్మానే;
తేఱు ఞానత్తర్ వేదవేళ్వియరా చ్చిరీవరమఙ్గలనకర్,
ఏఱి వీ త్తిరున్దా యున్నై యెఙ్గెయ్త క్కూవువనే.

టీక:– మాఱుశేర్= శత్రువులైవచ్చిన; పడై= ఆయుధధారులకు; నూత్తువర్= (దుర్యోధనాదులు) నూర్గురను; మఙ్గ= నశించు నట్లు; ఓర్= ఒంటరిగానున్న; ఐవర్క్కు= (పాండవులు) ఐదుగురి మీద; ఆయ్= (ప్రీతి కలవాడవు) అయి; అన్ఱు= అపుడు; మాయ= కృత్రిమ మగు; పోర్= యుద్ధమును; పణ్ణీ= చేసి; నీఱు+శెయ్త= నీఱు (భస్మము) గావించిన; ఎన్దాయ్= స్వామీ; నిలమ్= (పాతాళము నుండి) భూమిని; కీణ్డ= వేరు చేసిన; (ఉద్ధరించిన) అమ్మానే= ఓస్వామీ; తేఱు= నిర్మల మగు; ఞానత్తర్= జ్ఞానము కలవారి యొక్క; వేతమ్= వేదప్రోక్తమగు; వేళ్వి= (దేవతా) అర్చన; ఆఱా= (అవిచ్ఛిన్నముగా) నడచుచున్న; శిరీవరమఙ్గలనకర్ వాన మామలను; ఏఱి= ఎక్కి; వీత్తిరున్దాయ్= విజయంచేసియున్నవాడా; ఉన్నై= నిన్ను; ఎఙ్గు= ఎచ్చట; ఎయ్త= పొందుటకు; కూవువన్= పిలచెదను?

వివ:– ఘోరకృత్యములతో బాల్యమునుండి పాండవులను బాధించివాడు దుర్యోధనుడు. ఆతనిని సోదరులతో కలిపి మూలోచ్ఛేదము చేసి పాండవులను కాపాడిన స్వామీ! జ్ఞానాధికులెల్లపుడును భగవదారాధన చేయునట్టి వానమామలపై వేంచేసియున్న నిన్ను పొందుటకు నేనేమి యుపాయము చేసెదను?

5. ఎయ్త క్కూవుత లావతే యెనక్కెవ్వ తెవ్వత్తుళాయు మాయ్ నిన్ఱు,
కైతవఙ్గళ్ శెయ్యుమ్ కరుమేని యమ్మానే,
శెయ్త వేళ్వియర్ వైయ త్తేవఱా చ్చిరీవరమఙ్గలనకర్,
కైతొళz విరున్దా యతు నానుమ్ కణ్డేనే.

టీక:– ఎనక్కు= నాయొక్క; ఎయ్త= (పురుషార్థప్రాప్తికి) సాధనముగా; కూవుతల్= (నిన్ను) పిలచుట; ఆవతే= (స్వరూపానురూపము) అగునా? ఎవ్వ= ఎంతటి; తెవ్వత్తుళ్= శత్రువులందైనను; ఆయుమ్+ఆయ్నిన్ఱు= ప్రవేశించియుండి; కైతవఙ్గళ్= కృత్రిమములను (నా స్తికమతోపదేశమును) శెయ్యుమ్= చేయుచున్న; కరుమేని= నీలశరీరము గల. అమ్మానే= స్వామీ; శెయ్త= చేసిన; వేళ్వి= భగవదారాధన గలవారై; వైయమ్= భూలోక మందలి; తేవర్= దేవత (శ్రీవైష్ణవు)లు; అఱా= నిత్యనివాసము చేయు; శిరీవరమఙ్గలనకర్= వానమామల నివాసులు; కైతొళz= ఆశ్రయించునట్లు; ఇరున్దాయ్= వేంచేసియుంటివి; ఆతై= దానిని; నానుమ్= నేనును; కణ్డేన్= చూచితిని.

వివ:– ఓస్వామీ! శత్రువు లెంత బుద్ధిమంతు లైనను వారిలో చేరి నీసౌందర్యాదులచే సమ్మోహితులను గావించి వారిని జైనబౌద్ధాది నాస్తికమతములందు జొప్పించుట నీచాతుర్యము గదా! అట్టి నిన్నారాధించి కృతార్థులగు శ్రీవైష్ణవులు నిన్నే ఆశ్రయించునట్లు వానమామలయందు వేంచేసియున్నావు గదా నీవు. నిన్ను మోక్షఫల మిమ్మని యాచించుట గూడ నాకు స్వరూపవిరుద్ధము గదా!

విశే:– మహాభారతమున శ్రీకృష్ణపరమాత్మనుగూర్చి భీష్మాచార్యుడు పలికిన పలుకులు ఇట స్మరణీయము :–

శ్లో॥ సర్వే వేదా స్సర్వ ఇజ్యా స్సశాస్త్రా;
స్సర్వే యజ్ఞా స్సర్వ ఇజ్యశ్చ కృష్ణః;
విదుః కృష్ణం బ్రాహ్మణా స్తత్వతో యే
తేషాం రాజన్ సర్వయజ్ఞా స్సమాప్తాః

సర్వవేదములు, సర్వనిద్యలు, సర్వశాస్త్రములు, సర్వయజ్ఞములు, సర్వ ఇజ్యలు శ్రీకృష్ణుడే. ఆ పరమాత్మను యథార్థముగా తెలిసికొన్న వారికి సర్వయజ్ఞములు చేసిన ఫలము లభించుమ.

*6. ఏనమాయ్ నిల జ్జీణ్ణ వెన్నప్పనే కణ్ణా యెన్ను మెన్నైయాళుడై,
వాసనాయకనే మణిమాణిక్క చ్చుడరే,
తేన మామ్బొళిzల్ తణ్ శిరీవరమజ్గల త్తవర్ కైతొళzవుఱై,
వాసమామలైయే యడియేన్ తొళz వన్దరుళే.

టీక:- ఏనమాయె= వరాహమై; నిలమ్= భూమిని; కీణ్ణ= ఉద్ధరించిన; ఎన్నప్పనే= నాస్వామీ; కణ్ణా= శ్రీకృష్ణుడా; వానమ్= పరమపదవాసులకు; నాయకనే= నాయకుడా; ఎన్నుమ్= ఎల్లపుడును; ఎన్నై= నిన్ను; ఆళ్+ఉడై= దాసునిగా చేసికొన్నవాడా; మణి= శ్లాఘ్య మగు; మాణిక్కమ్= మాణిక్యమును బోలిన; శుడరే= తేజస్సు గలవాడా! తేన్= తేనె నిండిన; మామ్+పొళిzల్= మామిడి తోటలు గల; తణ్= చల్లని; శిరీవరమజ్గలత్తవర్= వాసమామల యందలివారు; తొళz= ఆశ్రయించునట్లు; ఉఱై= నివసించువాడవై; వానమ్= పరమపదమున మా= గొప్ప; మలైయే= పర్వతమువలె వేంచేసియున్న స్వామీ; అడియేన్= దాసుడ నగు నేను; తొళz= (నిన్ను) ఆశ్రయించునట్లు; వన్దరుళే= నావద్దకు వేంచేయ ననుగ్రహింపుము.

వివ:- వరాహమవై భూమి నుద్ధరించి తద్దివ్యదేశవాసు లందరు నిన్నాశ్రయించి యుజ్జీవించునటుల వానమామలలో విరాజిల్లి యుండి నిత్యసూరులతోపాటు నన్ను కూడ దాసునిగా చేసికొన్న స్వామీ! నేను నిన్ను ప్రత్యక్షముగా సేవించునట్లు నావద్దకు వేంచేయ ననుగ్రహింపుమా!

విశే:- ఇట గోదాదేవి యనుగ్రహించిన యీపాశురార్థము ప్రసంగరమణీయము.

పా॥ అన్ఱివ్వులకు మళన్దాయడి పోత్తి,
శెన్ఱఙ్గు తైన్నిలజై శెత్తాయ్తిఱళ్ పోత్తి,
పొన్ఱచ్చకట ముతైత్తాయ్పుకళ్z పోత్తి,
కన్ఱు కుణిలా వెఱిన్దాయ్కళzల్ పోత్తి,

కున్ఱు కుడై యా వెడుత్తాయ్కుణమ్ పోత్తి,
వెన్ఱు వకై కొడుక్కుం నిన్కై యిల్వేల్ పోత్తి
ఎన్ఱె న్ఱున్ శేవకమే యే త్తి ప్పఱై కొళ్వాన్
ఇన్ఱు యాం వన్దో మిరజ్జేలోరెమ్బావాయ్

– తిరుప్పావు

దీనియనువాదపద్య మెంత మధురము :

సీ. అప్పు డీలోకంబు సంతయుఁ గొలిచిన
యడుగులు మంగళ మందుఁగాక!
యరిగి యచ్చట రమ్య మగు లంకఁ జెరచిన,
బలము భద్రంబును బడయుఁగాక!
సంధు లూఁడఁగఁదన్ని శకటంబుఁగూల్చిన
పొగడితకును సేమ మగును గాక!
బంతి కర్రగ దూడఁ బట్టి వేవిసరు నీ
పదములకు శుభంబు పరఁగుఁగాక!
గొడుగగునట్లుగాఁ గొండ నెత్తినవాని
సుగుణంబు మేలొంది నెగడుఁగాక!
పగతుర గెల్చి పారఁగఁ ద్రోలు నీచేతి
యాయుధంబునకు శ్రీలడరుఁగాక!

గీ. ఈ ప్రకారంబుగా భవదీయ మైన
వీరచరితంబు వినుతి గావించి మేము
వాద్యము గ్రహించుటకు నేడు వచ్చినాము
గనుక మామాఁదఁ గనికరం బునుపఁదగును.

7. వన్దరుళి యెన్నెఞ్జిడ జ్గొణ్ద వానవర్కొళుzన్దే ఉలకుక్కోర్
మున్దైత్తాయ్తన్దైయే ముళుz వేళుzలకు ముణ్డాయ్.
శెన్దొళిzలవర్ వేతవేళ్వియఱా చ్చిరీవరమఙ్గలనకర్,
అన్దమిల్ పుకళాz యడియేనై యకత్తేలే

టీక:– వన్దరుళి= పరమపదమునుండి విచ్చేసి; ఎన్నెఞ్జు= నామదిని; ఇడమ్కొణ్డ= నివాసముగా చేసికొన్న; వానవర్= నిత్యసూరులకు; కొళుzన్దే= చిగురుపంటివాడవై; (నిర్వాహకుడవై) ఉలకుక్కు= లోకములకు; ఓర్= విలక్షణుడవై; మున్దై= అనాది యగు; తాయ్ తన్దైయే= తల్లిగా, తండ్రిగా ఉన్నవాడవై; ముళుz= సంపూర్ణ మగు; ఏళుzలకుమ్= సప్తలోకములను; ఉణ్డాయ్= మ్రింగినవాడవై; శెమ్= పవిత్ర మగు; తొళిzలవర్= వృత్తిగల శ్రీవైష్ణవులయొక్క; వేతమ్= వైదికమగు; వేళ్వి= భగవదారాధనము; ఆఱా= ప్రవర్తిల్లునట్టి, శిరీవరమఙ్గలనకర్=వానమామలలో; అన్దమిల్= అవధిలేని; పుకళాzయ్= కీర్తితో నిజయంచేసియున్న స్వామీ; అడియేనై= దాసుడ నగు నన్ను; అకత్తేలే= వదలిపెట్టకుమీ!

వివ:– సర్వచేతనులకును సర్వవిధబంధువై వారియాపదలు తీర్చి రక్షించుచుండు నీవు నాహృదయమున నిత్యనివాసము చేయుచున్నావు గదా! అనన్యప్రయోజను లగు శ్రీవైష్ణవులు నిత్యకైంకర్యము చేయుచుండగా వానాద్రిపై విరాజిల్లి యుండు స్వామీ! ఇక నైన నన్నుపేక్షింపక అంగీకరింపుము. నాపై కృపామృతవర్షము గురియుము.

8. అక త్త నీవై త్త మాయవ ల్లైమ్బలఙ్గళా మనై నన్గఱిన్దనన్
అకత్తియెన్నై యుమ్ నీయరుం శేత్తిల్ వీళ్zత్తికణ్డాయ్,
పకఱ్కతిర్ మణిమాడ నీడు శిరీవరమఙ్గై వాణనే, ఎన్నుం
వుకఱ్కరియ వెన్దాయ్ పుళ్ళిన్వాయ్ పిళన్దానే.

టీక:– పకల్కతిర్= మిక్కిలి ప్రకాశించుచున్న; మణి= మణిఖచిత మగు; మాడఙ్గళ్= మేడలచే; నీడు= సమృద్ధమైన; శిరీవరమఙ్గై= వానమామలకు; వాణనే= ప్రభూ; ఎన్నుం= ఎల్లపుడునున పురఱ్కు= (భక్తివిహీనులు) ప్రవేశించుటకు; అరియ= దుర్లభుడ వగు; ఎన్దాయ్= ఓస్వామీ; పుళ్ళిన్= బకాసురుని; వాయ్= నోటిని; పిళన్దానే= చీల్చినవాడా; అకత్త= (విరోధులను) దూరముగా నుంచుటకై; నీ= నీవు వైత్త= ఏర్పరచిన; మాయం= ఆశ్చర్యకరములును; వల్= క్రూర మగు; ఐం+వులన్గళాం+ అవై= పంచేంద్రియములను; నన్గు= చక్కగా; అఱిన్దనన్= ఎరిగితిని; ఎన్నైయుం= నన్నును; నీ= నీవు; అకత్తి= చేరదీసి; అరుం= తప్పించుకొనలేని; శేత్తిల్= (విషయములను) బురదలో; వీళ్zత్తికణ్డాయె= పడద్రోసితివి.

వివ:– భక్తివిహీనులకు దుర్లభుడవై వానమామలలో వేంచేసియున్న స్వామీ, ప్రతికూలురు నిన్ను చేరకుండ సంసారకూపముననే పడియుండునట్లు పంచేంద్రియములను సృష్టించితివి. నన్ను కూడ ఈ సంసారమునందే పడత్రోసెద వేమో అని భయపడుచున్నాను. నాపాపపటలిని బకాసురుని చీల్చినట్లు చీల్చి చెండాడుము స్వామీ!

9. పుళ్ళిన్ వాయ్ పిళన్దాయ్ మరుతిడై పోయినా యెరుతేళzడర్త,ఎన్
కళ్ళమాయవనే కరుమాణిక్కచ్చుడరే।
తెళ్ళియార్ తిరునాన్మఱైకళ్ వల్లార్ మలితణ్ శిరీవరమఙ్గై
ఉళ్ళిరున్ద వెన్దా యరుళా యుయ్యుమా ఱెనక్కే

టీక:– పుళ్ళిన్= బకాసురుని; వాయ్= నోటిని; పిళ్న్దాయ్= చీల్చిన వాడా; మరుతు= మద్దివృక్షముయొక్క; ఇడై= నడుమకు. పోయినాయ్= పోయినవాడా; ఎరుతుఏళ్z= ఎద్దులనేడిటిని; అడర్త్త= అణచిన; కళ్ళం= వంచకుడ వైన; ఎన్మాయనే= ఆశ్చర్యావహుడపగు నా స్వామీ; కరు= నీలమగు; మాణిక్కం= మాణిక్యముపంటి; శుడరే= తేజస్సు గలవాడా; తెళ్ళియార్= విరుద్ధజ్ఞానము గలిగి; తిరు= (భగవత్స్వరూపనిరూపణచే) శోభిల్లుచున్న నాన్మఱైకళ్= చతుర్వేదములను;

వల్లార్= నేర్చిన వైష్ణవులు; మలి= నివసించు; తణ్= చల్లని; శిరీవరమఱ్ఱై= వానమామలయొక్క; ఉళ్= లోపల; ఇరున్ద= వేంచేసియున్న; ఎన్దాయ్= ఓస్వామీ; ఎనక్కు= నాకు; ఉయ్యుమ్+ఆఱు= ఉజ్జీవించు విధానమును; అరుళాయ్= అనుగ్రహింపుమా!

వివ:– బకాసురాది సర్వశత్రులను సంహరించి వైదిక శ్రీవైష్ణవశ్రీ సంశోభిత మగు వానాద్రిలో నిస్సమాభ్యధికుడవై నిరవధిక తేజోయుతుడవై విరాజిల్లియుండు స్వామీ! ఈ దాసునికి ఉజ్జీవనో పాయ మనుగ్రహింపుమా!

10. ఆరెనక్కు నిన్బాతమే శరణాక త్తన్దొళిzన్గాయ్, ఉనక్కోర్కై
మ్మాఱు నానొన్ఱిలే నెనతావియు మునతే,
శేఱుకొళ్ కరుమ్బు మ్బెరుమ్ శెన్నెలుమ్ మలితణ్ శిరీవరమఱ్ఱై,
నాఱు పూన్దణ్డుళాzయ్ ముడియాయ్ తెయ్వనాయకనే.

టీక:– శేఱుకొళ్= వండు మన్ను గల స్థలములందు; కరుమ్బుమ్= చెరకును; పెరుమ్= గొప్ప; శెన్నెలుమ్= ఎర్రధాన్యమును; మలి= నిండిన; తణ్= చల్లని; శిరీవరమఱ్ఱై= వానమామలలోనున్న; నాఱు= పరిమళించు; పూ= అంద మైన; తణ్= చల్లని; తుళాzయ్= తులసిని; ముడియాయ్= కిరీటమున దాల్చినవాడా; తెయ్వనాయకనే= నిత్యసూరి నాథుడా; ఎనక్కు= నాకు; ఆఱు+ఉపాయము నిచ్చునపుడు; నిన్పాతమే= నీశ్రీపాదములనే; శరణ్+ఆక= ఉపాయముగా; తన్దొళిzన్దాయ్= ఇచ్చితివి; ఉనక్కు= నీకు; నాన్= నేను; ఓర్= ఒక; కైమ్మాఱు= ఉపకారమును; ఒన్ఱు= ఒకవిధము చేతను; ఇలేన్= చేయజాలను; ఎనతు= ఆవియుమ్= ఆత్మయును; ఉనతే= నీదే సుమీ.

వివ:– నిరతిశయభోగ్య మగు వానమామలలో వేంచేసిన దేవనాయకా, ఉపాయాంతరాపేక్షా విహీనుడ నగు నాకు నీశ్రీపాదములనే ఉజ్జీవనోపాయముగా ననుగ్రహించినావు. దీనికి నేనేమి ప్రత్యుపకారము చేయగలను? నాయాత్మగూడ నీదే కాన దానిని సమర్పించు నధికారము నాకు లేదు స్వామి!

విశే:– ఈ శ్రీపాదవైభవ మన్నమాచార్యులవా రిట్ల కీర్తించినారు గదా!

ప॥ ఈ పాదమే గదా యిల యెల్ల గొలిచినది,
ఈ పాదమే గదా యిందిరాహ స్తముల కిత వైనది,
ఈ పాదమే గదా యిందరును మ్రొక్కెడిది,
ఈ పాదమే గదా యీ గగన గంగ పుట్టినది.

11. తెయ్వనాయకన్ నారణన్ తిరువిక్కిరమనడియిణైమిశై,
కొయ్కొళ్ పూమ్బొళిzల్ శూళ్z కురుకూర్ చ్చడకోపన్
శెయ్త వాయిరత్తు ళ్ళివైతణ్ శిరీవరమఱ్ఱైమేయ పత్తుడన్,
వైకల్ పాడవల్లార్ వానోర్ క్కారావముతే.

టీక:– తెయ్వనాయకన్= నిత్యసూరి నిర్వాహకుడును; నారణన్= సర్వనిధ బంధువును; తిరివిక్కిరమన్= త్రివిక్రమావతారుడును నగువాని; అడియిణైమిశై= శ్రీపాదద్వంద్వముమీద; కొయ్కొళ్= కోసి సమర్పింపదగిన; పూమ్= పూవులు గల; పొళిzల్= తోటలచే; శూళ్z= చుట్టబడిన; కురుకూర్= కురుకానగరిలోని; శడకోపన్= నమ్మాళ్వారులు; శెయ్త= చేసిన; ఆయిరత్తుళ్= వేయిలో; తణ్= చల్లని; శిరీవరమఱ్ఱై= వానమామలను; మేయ= ప్రతిపాదించిన; ఇవైపత్తు= ఈ పదిని; ఉడన్= (భక్తి) కలిగి; పాడవల్లార్= గానము చేయువారు; వానోర్క్కు= నిత్యసూరులకు; వైకల్= ప్రతిదినమును; ఆరా= స్వామిపై ఆశలు కల్గించు; అముతు= అమృతమువలె భోగ్యముగా నుందురు.

వివ:– సుమపుష్పలము లగు నుద్యానములతో, నిండిన తిరునగరి కధిపతి యగు నమ్మాళ్వారులు వానమామల కధిపతియగు దేవ నాయకస్వామిని గూర్చి యనుగ్రహించిన యీ పదిపాశురములను భక్తితో గానము చేసినవారు నిత్యసూరి పరిషదభిమానపాత్రు లగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

ఆరావముతాయడియే

అవ:- తిరుక్కడన్దై (కుంభకోణము)లో ఆరావముతమ్ అను స్వామిని సేవించి అచ్చట గూడ తను మనోరథము పూర్తి కానందున ఆళ్వారులు మిక్కిలి ఖేదపడుచున్నారు.

***1. ఆరావముతే యడియే నుడలమ్ నిన్బా లన్బాయే,**
నీరా యలైన్దు కరైయ వురుక్కుకిన్ఱ నెడుమాలే,
శీరార్ శెన్నెల్ కవరివీశుమ్ శెళుzనీర్ తిరుక్కుడన్దై,
ఏరార్ కోలమ్ తికళzక్కిడన్దాయ్ కణ్డే నెమ్మానే.

టీక:- ఎమ్మానే= ఓస్వామీ; ఆరా= తృప్తి కల్గింపని; అముతే= అమృతమువంటివాడా; అడియేన్= దాసుడ నగు నాయొక్క; ఉడలమ్= శరీరము; నిన్బాల్= నీవిషయ మైన; అన్బాయ్= ప్రీతి స్వరూపమై; నీరాయ్= (ఆప్రీతి) నీరై; (కరగి) అలైన్దు= చంచలమై; కరైయ= మిక్కిలి శిథిలమగునట్లు; ఉరుక్కుకిన్ఱ= కరగించుచున్న; నెడుమాలే= సర్వేశ్వరుడా; శీర్= సౌందర్యముచే; అర్= నిండిన; శెన్నెల్= ఎర్రధాన్యము; కవరి= చామరము వలె; వీశుమ్= వీచుచున్న; శెళz= సమృద్ధ మగు; నీర్= జలము గల; తిరుక్కుడన్దై= కుంభకోణమున; ఏరార్= సౌందర్య పూర్ణమగు; కోలమ్= అలంకారము; తికళz= ప్రకాశించునట్లు; కిడన్దాయ్= పవ్వళించితివి; కణ్డేన్= (దీనిని) సేవించితిని.

వివ:- నీ సౌందర్యాదుల నెంత యనుభవించినను తృప్తి కల్గింపని అమృతమువంటి స్వామీ, నిన్ను చూడగనే నాశరీరము పరవశమై నామనస్సు నీరై కరగిపోవుచుండును. నాతో మాటాడ కుండ కుంభకోణమున పవ్వళించి యున్నావు గదా! నీయలంకారము సేవింపగనే యెంతటివారి మనస్సైన కరుగక

మానదు. ఎర్రధాన్యపుకంకులు చామరములవలె గాలి వీచుచుండునది సుడీ యా దివ్యక్షేత్రము!

2. ఎమ్మానేయెన్ వెళ్ళై మూర్తి యెన్నై యాళ్వానే
ఎమ్మా వురువుమ్ వేణ్డు మాత్తా లావా యెళిz లేఱే;
శెమ్మా కమలమ్ శెళుzనీర్ మిశై కణ్మలరుమ్ తిరుక్కుడన్దై,
అమ్మా మలర్కణ్వళర్కిన్ఱానే యెన్నాన్ శెయ్‌కేనే.

టీక:- ఎమ్మానే= ఓ నాస్వామీ; ఎన్= నా విషయమున; వెళ్ళై= పరిశుద్ధ మగు; మూర్తి= స్వభావము గలవాడా; ఎన్నై= నన్ను; ఆళ్వానే= వరిపాలించువాడా; మా= శ్లాఘ్యము లైన; ఎ+ఉరువుమ్= ఏ యవతారములందు గూడ; వేణ్డుమ్+ఆత్తాల్= ఇచ్ఛానుసారముగా; ఆవాయ్= పరిగ్రహించువాడా; ఎళిzల్= గొప్ప కాంతి గలవాడవై; ఏఱే= వృషభమువలె మదించినవాడా; శెమ్= ఎర్రని; మా= శ్లాఘ్య మగు; కమలమ్= పద్మములు; శెళుz= సమృద్ధమైన; నీర్‌మిశైకణ్= జలముమీద; మలరుమ్= వికసించుచున్న; తిరుక్కుడన్దై= కుంభకోణమున; మా= విలక్షణమగు; అ+మలర్= ఆ పద్మమువంటి; కణ్= నేత్రములను; వళర్‌కిన్ఱానే= మూసికొని విద్రించువాడా! నాన్= నేను; ఎన్‌శెయ్ కేన్= ఏమి చేసెదను?

వివ:- నాయజ్ఞానాదులు పోగొట్టి నన్ను సాత్వికునిగా చేపి నాతో సంశ్లేషించుచు నన్ను వశపరచుకొనుటకై మత్స్యాద్యవతారములు తాల్చిన స్వామీ; ఇప్పుడు తిరుక్కుడందయందు నాతో మాటాడక నిద్రించుచున్నావు. నిన్ను పొందుటకై నేనేసాధప చేసెదను?

3. ఎన్నాన్ శెయ్‌కేన్ యారేకళైక ణెన్నైయెన్ శెయ్‌కిన్ఱాయ్,
ఉన్నాలల్లాల్ యావరాలు మొన్ఱు జ్ఞుఱై వేణ్డేన్,
కన్నార్ మతిళ్ శూళ్z కుడన్దై క్కిడన్దా యడియే నరువాణాళ్,
శెన్నా ళెన్నాళన్నా ళునతాళ్ పిడిత్తే శెలక్కాణే॥

టీక:– నాన్= నేను; ఎన్‌శెయ్‌కేన్= ఏమి చేసెదను; కళైకణ్= నాకు రక్షకులు; యారే= (నీకంటె) ఎవరగుదురు! ఎన్నై= నన్ను; ఎన్‌శెయ్‌కిన్ఱాయ్= ఏమి చేయుచున్నావు? ఉన్నాల్;+అల్లాల్= నిన్ను తప్ప; యావరాలుమ్= ఎవ్వరిచేతను; ఒన్ఱు= ఒక విధమగు; కుఱైయుమ్= కొరతయును; వేణ్డేన్=(పూర్తి చేసి యిమ్మని) యాచింపను; కన్+ఆర్= తామ్రమయ మైన; మతిళ్= ప్రాకారములచే; శూళ్z= చుట్టబడిన; కుడన్దై= కుంభకోణమున; కిడన్దాయ్= పవళించినవాడా; అడియేన్= దాసుని; అరు= ఆత్మ; వాళ్‌నాళ్= ఉజ్జీవించు దినముగా. శెల్+నాళ్= జరిగెడు దినము. ఎన్నాళ్= ఏదియో; అన్నాళ్= ఆ దినము వరకు; ఉనతాళ్= నీశ్రీపాదములను; పిడిత్తే= ఆశ్రయించియే; శెల= గడచునట్లు; కాణ్= కటాక్షింపుము.

వివ:– కుంభకోణమున శయనించి నాతో మౌనముగా నున్న స్వామీ! నీవు తప్ప నాకొక సాధనము లేదు, రక్షకు డంతకంటె లేడు. మరొకని వద్దకు వెళ్ళి నాకోరిక తీర్పు మని కోరను. ఇట్టి నావిషయమున నీయుద్దేశము తెలియదు. నిన్ను పొందవలెనను నాకోరిక నీ విప్పుడు తీర్చక పోయినను, అది తీరువరకు నీ శ్రీచరణములను నేను వదలకుండునట్లు కటాక్షింపుము.

4. శెలక్కాణ్గిఱ్పార్ కాణు మళవుమ్ శెల్లుజ్గీర్తియాయ్
ఉలప్పిలానే యెల్లా వులకు ముడైయ వొరు మూర్తి,
నలత్తాల్ మిక్కార్ కుడన్దై క్కిడన్దా యున్నైక్కాణ్బాన్నాన్
అలప్పాయ్, ఆకాశత్తైనోక్కి యళుzవన్ తొళుzవనే.

టీక:– శెల= పైపైన తెలిసికొనుటకు; కాణ్గిప్పార్= జ్ఞాన సంపాదన చేయగలవారు; కాణుమ్+అళవుమ్= కనిపెట్టిన అవధికంటె; శెల్లుమ్= అధిక మయిన; కీర్తియాయ్= కీర్తి గలవాడా; ఉలప్పు= (నీగుణాదులకు) నాశము; ఇలానే= లేనివాడా; ఎల్లా+ఉలకుమ్= ఎల్లలోకములును; ఉడైయ= నీకు శేషముగాగల; ఒరు= సాటి లేని; మూర్తి= ఆకారము గల స్వామీ; నలత్తాల్= (నీయందలి) ప్రేమచే; మిక్కార్= అధికమగు వారు నివసించు; కుడన్దై= కుంభకోణమున; కిడన్దాయ్= పవళించినవాడా; నాన్= నేను; ఉన్నై= నిన్ను; కాణ్బాన్= సేవించుటకై; అలప్పాయ్= (మతి) కలిగిన వాడనై; ఆకాశత్తై= ఆకసమును; నోక్కి= చూచి; అళుzవన్= ఏడ్చెదను; తొళుzవన్= నమస్కరించెదను;

వివ:– ఎంత గొప్ప జ్ఞానవంతులకును నగోచర మైన స్వరూప గుణాదులు గలవాడవై, సర్వలోకేశ్వరుడవై, భక్తిమంతులగు శ్రీవైష్ణవులు నివసించియున్న కుంభకోణమున పవ్వళించి యున్న నిన్ను సేవింపవలెనని మిక్కిలి యాశతో నీవు పరమపదమునుండి యిచ్చటికి వేంచేయు మార్గమగు నాకాశమును చూచి నమస్కరించుచున్నాను.

5. అళుzవన్ తొళుzవ నాడి క్కాణ్బన్పాడి యలత్తువన్,
తళుz లివ్వనైయార్ పక్కమ్ నోక్కి నాణి క్కవిళ్zన్దిరుప్పన్,
శెళుz వొణ్ పళzన క్కుడన్దై క్కిడన్దాయ్ శెన్దా మరైక్కణ్ణా,
తొళుzవ నేనై యునతాళ్ శేరుమ్ వకైయే శూళ్zకణ్డాయ్,

టీక:– ఆళుzవన్= ఏడ్చెదను; తొళుzవన్= నమస్కరించెనను; ఆడి= నృత్యము చేసి; కాణ్బన్= చూచెదను; పాడి= గానము చేసి; అలత్తువన్= అరచెదను; తళుz= కొగిలించుకొని యున్న; వల్= క్రూరమైన; వినైయాల్= (నీయందు భక్తి యను) పాపముచే; పక్కమ్ నోక్కి= (శ్రియఃపతికై) నాలుగు ప్రక్కలను చూచి; నాణి= (వాడు రాకపోవుటచే) సిగ్గు పడి, కనిళ్zన్దు+ఇరు ప్పన్= తలవంచు కొనియుందును; శెళుz= సమృద్ధమై; ఒణ్= సుందర మగు; పళzనమ్= జలప్రదేశముచే నిండిన; కుడన్దై= కుంభకోణమున; కిడత్తాయ్= పవ్వళించినవాడా; శెమ్= ఎఱ్ఱని; తామరై= పద్మమువంటి; కణ్ణా= నేత్రములు గలవాడా; తోళుzవనేనై= నీచుడ నగు నన్ను; ఉనతాళ్= నీ శ్రీపాదములందు; శేరుమ్‌నకై= చేరు విధమునకు; శూళ్zకణ్డాయ్= ఉపాయ మాలోచింపుము!

వివ:– కుంభకోణమున శయనించిన శ్రియఃపతి నిన్ను చేరవలెనను నాశతో దుఃఖించుచు నమస్కరించి త్వద్గుణగానముచే పరవశుడనై యుండి నలుప్రక్కల జాచుచున్న నన్ను నీశ్రీపాదమూలము చేరననుగ్రహింపుమా?

6. శూళ్zకణ్డా యెన్ తొల్లై వినైయై యఱుత్తున్నడి శేరుమ్;
ఊళ్z కణ్ణిరున్దే తూరా క్కుళి తూ త్తైనైనాళకన్ఱిరుప్పన్
వాళ్zతొల్ పుకళాzర్ కుడన్దైక్కిడన్దాయ్ వానోర్ కోమానే,
యాళిzనిశై యే యముతే యఱివిన్పయనేయరియేఱే,

టీక:– వాళ్z= ఉజ్జీవనముచే గల్గిన; తొల్= అనాది యగు; పుకళాzర్= కీర్తిగల శ్రీవైష్ణవులున్న; కుడన్దై= కుంభకోణమున; కిడన్దాయ్= పవ్వళించినవాడా; వానోర్= నిత్యసూరులకు; కోమానే= నిర్వాహకుడా; యాళిzన్= వీణయొక్క; ఇశైయే= గానమువలె భోగ్యుడా; అరియేఱే= పురుషశ్రేష్టుడా; అఱివిన్ పయనే= జ్ఞానఫల మైన సుఖ స్వరూపుడా; ఉన్= నీ; అడి= శ్రీచరణములను; శేరుమ్= చేరదగిన; ఊళ్z= శేషశేషిభావసంబంధమును; కణ్డు+ఇరున్దే= తెలిసికొనియుండి; తూరా= (ఎంత యనుభవించినను) తృప్తి చెందని; కుళిz= ఇంద్రియములను; తూత్తు= (విషయానుభవములచే) నిండించి; ఎననాళ్= ఎన్నినాళ్ళు; ఆకన్ఱిరుప్పన్= ఎడబాసి యుందును; ఎన్= నా; తొల్లై= అనాదియగు; వినై= పాపములను; అఱుత్తు= ఛేదించి; ఉన్= నీ; అడి= తిరువడికళును; శేరుమ్= చేరునట్లు; శూళ్zకణ్డాయ్= ఉపాయమాలోచింపుమా!

వివ :– శ్రీవైష్ణవ శ్రీసమృద్ధ మగు కుంభకోణమున నిత్యసూరి సంసేవ్యుడవై యున్న శ్రియఃపతీ! నేను సంసారులవలె కాక నీకే శేషభూతుడవని యెరిగిన తర్వాత నిక నెంతకాలమిచటనుండి యింద్రియాధీనుడనై నిన్ను వదలియుందును? త్వరలో నా పాపములను పోకార్చి నన్ను నీ శ్రీచరణయుగళిని చేర్చుకొమ్ము స్వామీ!

7. అరియ్ఱేయెన్న మ్బొఱ్ఱుదరే శెఙ్గట్కరుముకిలే,
ఎరియే పవళక్కున్ఱే నాత్తోళెన్దా యునతరుళే;
పిరియా వడిమై యెన్నై క్కొణ్డాయ్ కుడన్దై త్తిరుమాలే,
తరియే నినియున్ శరణమ్త న్దెన్ శన్మజ్గళై యాయ్.

టీక:– అడియేఱే= పురుషశ్రేష్ఠుడా! ఆమ్= స్పృహణీయ మగు; పొన్= బంగారము వంటి; శుడరే= కాంతి గల్గి; ఎన్= నాకు సేవసాధించినవాడా; శెమ్= ఎర్రని; కణ్= నేత్రములు గలవాడా! కరుముకిలే= కొరుమేఘము వంటి వాడా; ఎరియే= నిప్పు వంటి; పవళమ్+కున్ఱే= పవడపు కొండవంటి వాడా; నాల్ తోళ్= నాలుగు భుజములు గల; ఎన్ తాయ్= నా స్వామీ ఉనతు= నీ; అరుళ్= కృపచే; ఎన్నై= నాచేత; పిరియా= ఎడతెగక; ఆడిమై= సేవలను; కొణ్డాయ్= గ్రహించినవాడా; కుడన్దై= కుంభకోణమందలి; తిరు మాలే= శ్రియఃపతీ; ఇవి= ఇకపై; తరియేన్= ధరింప (వహింప) లేను; ఉన్శరరుమ్= శ్రీచరణములను; తన్దు= ఇచ్చి; ఎన్శన్మమ్= నాజన్మము; కళైవియాయే= వేళ్ళతో తెంచివేయుమా!

వివ:– సుందరుడవై, స్పృహణీయుడవై, సాగరగంభీరుడవై, అవిచాల్యుడవై, నన్ననుగ్రహించి దాస్యపరచుకొని కుంభకోణమున శయనించియున్న యోశ్రియః పతీ! ఇక నిన్ను వదలి క్షణ మైన నుండ జాలను, త్వరలో నీశ్రీచరణశరణము నిచ్చి నాసంసారము నశింపజేయుము

***8. కళైవాయ్తున్బ జ్గళైయా తొళిzవాయ్ కళైకణ్మత్తిలేన్,**
వళైవాయ్ నేమిప్పడై యాయ్ కుడన్దైక్కిడన్ద మామాయా,
తళరా వుడల మెనతావి శరిన్దు పోమ్పోతు
ఇశైయా తునతా ళొరుజ్గ ప్పిడిత్తు ప్పోతవిశై నీయే.

టీక:– వళై= చుట్టును; వాయ్= ముఖములు (అంచులు) గల; నేమి= సుదర్శనమును; వడైయాయ్= ఆయుధముగా గలవాడా? తున్బమ్= నాదుఃఖమును;

కశైవాయ్= (నీవు) పోగొట్టినను సరే; కళైయాతు+ఒళిzవాయ్= పోగొట్టకున్నను సరే; మత్తు= వేరు. కళైకణ్= రక్షకుని; ఇలేన్= కలవాడనుకాను; కుడన్దై= కుంభకోణమున (శయనించిన) మా= మంచి; మాయా= సౌందర్యవంతుడా; ఎనతు= నా; ఉడలమ్= ఒడలు; తళరా= శిథిలమై; అవి= ప్రాణము, శరిన్దు పోమ్బోతు= శిథిల మైపోవునపుడు; ఇళైయాతు= దౌర్బల్యము పొందక; ఉనతాళ్= నీశ్రీచరణములనే; ఒరుఙ్గ= ఒక విధముగా; పిడిత్తు+పోత= ఆశ్రయించునట్లు; నీ= నీవు; ఇశై= సంకల్పింపుమా!

వివ:– తిరుక్కుడందలో పవళించిన స్వామీ! ఆశ్రితవిరోధివిరాసమునకై సర్వతోముఖ మగు సుదర్శనమును శ్రీకరమున దాల్చిన నీవు తప్ప నాకు వేరుపాయము లేదు, నాదుఃఖములను తొలగింపుము. తొలగింపక పొమ్ము, అది నీయిష్టము, శరీరేంద్రియములు శిథిలమై ప్రాణము పోవుచున్న యీతరుణమున నిర్మలాంతఃకరణముతో నిన్ను ధ్యానించునట్లు నన్నుగ్రహింపుము.

విశే:– ఇట లక్ష్మణస్వామి శ్రీరామచంద్రునితో నివేదించినయీపల్కులు స్మరణీయము.

శ్లో॥ "భవాం స్తు సహ వైదేహ్యా గిరిసానుషు రంస్యతే.
అహం సర్వం కరిష్యామి జాగ్రత స్స్వపత శ్చ తే"

స్వామీ, నీవు వైదేహీసహితుడవై పర్వతసానువులలో రమించు చుండుము నీవు నిద్రలో నున్నను మెలకువలోనున్నను మీ సర్వకైంకర్యములు నేను నెరవేర్చెదను.

9. ఇశైవి తైన్నై యున్తాళిణ్కై కీళిzరుత్తు మమ్మానే,
అశైవి లమరర్ తలైవర్ తలైవా వాతిప్పెరుమూర్తి,
తిశైవిల్ వీశుమ్ శెళుzమామణికళ్ శేరుమ్ తిరుక్కుడన్దై,
అశైవి లులక మ్బరవ క్కిడన్దాయ్ కాణ వారాయే,

టీక:– ఎన్నై= నన్ను; ఇశైవిత్తు= స్వాధీనపరచుకొని; ఉన్తాళ్+ఇణై+కీళ్z= నీశ్రీచరణయుగళిక్రింద; ఇరుత్తుమ్= నిలిపియుంచిన; అమ్మానే= స్వామీ; ఆశైవు= నాశము; ఇల్= లేని; ఆమరర్= నిత్యసూరులకు; తలైవర్= ప్రధానులైనవారికి; (అనంతగరుడ విష్వక్సేనాదులకు) తలైవా= నాయకుడా! అతి= జగదాదివై; పెరు= సర్వాధికుడ వగు; మూర్తి= సర్వేశ్వరా; తిశై= దిక్కులందు; విల్= తేజస్సు; వీశుమ్= వీచుచున్న; శెళుzమ్= నమృద్ధములై; మా= శ్లాఘ్యములైన; మణికళ్= రత్నములు; శేరుమ్= చేరియున్న; తిరుక్కుడన్దై= తిరుక్కుడందలో; ఆశైవు= క్రమము; ఇల్= లేక; వరవ= స్తుతించునట్లు; కిడన్దాయ్= పవ్వళించినవాడా; కాణ= నేను సేవించునట్లు; వారాయ్= విచ్చేయుమా!

వివ:– సంసారమం దాసక్తి గల నాకు వైరాగ్యము చేకూర్చి నాయందతిప్రేమను కలుగచేసి నన్ను నీ కైంకర్యప్రవణుని చేసికొన్న స్వామీ! ఆద్వితీయకాంతిచే ధగధగలాడు వివిధజాతిరత్నములు వీథులలో రాసులుగా పోసియున్న కుంభకోణమున సుందరముగా శయనించిన నీయప్రాకృతలావణ్యమును సేవింపనిచ్చి నన్ను కృతార్థునిచేయుమా!

10. వారా వరువాయ్ వరుమెన్ మాయా మాయా మూర్తియాయ్,
ఆరావముతా యడియే నావి యకమే తిత్తిప్పాయ్,
తీరా వినైకళ్ తీరవెన్నై యాణ్డాయ్ తిరుక్కుడన్దై
యూరాయ్, ఉనక్కాట్పట్టు మడియే నిన్న ముళzల్వేనే.

టీక :– వారా= (నాకు సేవ నిచ్చుటకై) రానట్టి; అరువాయ్= రూప రహితుడా; ఎన్= నామదిలో; వరుమ్= వచ్చి ప్రత్యక్షమగుచున్న; మాయా= ఆశ్చర్యభూతుడా; మాయా= (జన్మమరణాది) దోషములు లేని; మూర్తియాయ్= దివ్యమంగళవిగ్రహుడా; ఆరా+అయితాయ్ (చాలునవి) తృప్తి కల్గింపవి అమృతమువలె భోగ్యుడవై; అడియేన్= నా; ఆరి= ప్రాణము నివసించు; ఆకమే= హృదయమున;

తీత్తిప్పాయ్= తీయగ నుండువాడా! తీరా= నశింపని; నినైకళ్= పాపములు; తీర= నశించునట్లు; ఎన్నై= నన్ను; ఆణ్డాయ్= రక్షించు వాడా; తిరుక్కుడ్డనై కుంభకోణమును నివాసముగా గలవాడా; ఉనక్కు= నీకు; అళ్పట్టుమ్= దాసుడనై కూడ; ఇన్నమ్= ఇంకను; అడియేన్= దాసుడ నగు నేను; ఉళzల్వేనో= తిరుగుదునా? (తిరుగను).

వివ:– స్వామీ? అతిలోకదివ్యమంగళవిగ్రహముతో, నా చర్మచక్షువుల కింతవరకు సేవ ననుగ్రహింపని నీవు నామనోనేత్రమున కక్కజము కల్గించునట్లుగా ప్రత్యక్షమయి నాకు బ్రహ్మానందము కల్గించినావు గదా! ఇపుడు ఆనీవే నాతో మనసిచ్చి మాట్లాడక తిరుక్కుడన్దలోవేంచేసి యుండిగూడ నిన్నాశ్రయించిన నామనోరథము నీడేర్పకుండుటకు కారణము తెలియరాకున్నదే?

***11. ఉళzలై యెన్బిల్ పేయ్చ్చిములై యూడవళై యుయిరుణ్డాన్,**
కళzల్ కళవైయే శరణాక క్కొణ్డ కురుకూర్చ్చడ కోపన్,
కుళzల్ మలియ చ్చొన్న వోరాయిరత్తుళిప్పత్తుమ్
మళzలై తీర వల్లార్ కామర్ మానేయ్ నోక్కియిర్కే

టీక:– ఉళzలై= అడ్డకర్రలవంటి; ఎన్బిల్= ఎమకలు గల; పేయిచ్చి= రక్కసియొక్క; మలైయూడు= చనుబాలద్వారా; అవళై= ఆ పూతనయొక్క; ఉయిర్= ప్రాణమును; ఉణ్డాన్= ఆరగించిన శ్రీకృష్ణుని; కళzల్కళ్+అవైయే= ఆశ్రీచరణములనే; శరణాక= శరణముగా; కొణ్డ= గ్రహించిన; కురుకూర్+శడకోపన్= తిరునగరికధిపతి యగు నమ్మాళ్వారులు. కుళzళిల్= వేణుగుణముకంటె; మలియ= మధురతరముగా; శొన్న= పల్కిన (పాడిన) ఓరాయిరత్తుళ్= ఒకవేయికి చెందిన; ఇప్పత్తుమ్= ఈపదియు; మళzలై= ఔదాసీన్యమును; తీర= వదలి; వల్లార్= అనుసంధింపగలవారు; మాన్+ఏయ్= లేడి వంటి; నోక్కియర్క్కు= చూపులు గల స్త్రీలకు; కామర్= కాముని బోలినవారు (శ్రీవైష్ణవులకు భోగ్యభూతులు) అగుదురు.

వివ:– శ్రియఃపతి శ్రీచరణములనే శరణముగా నమ్మిన నమ్మాళ్వారులు చేతనోజ్జీవనార్థమై ప్రసాదించిన యీపది పాశురములను సోమరి తనమును వీడి యభ్యసించువారు భగవద్భాగవతులకు భోగ్యభూతు లగుదురు.

విశే:– ఆవంశీధరుని వేణుగానప్రస క్తిలో నీపద్యముదాహరణీయము.

ప॥ "ముదితా! యేతటినీపయఃకణములన్ మున్ వేణు వింతయ్యె; నా
నది సత్పుత్రుని గన్నతల్లివగిదిన్ నందంబుతో నేఁడు, స
మ్మదహంసధ్వని పాటగా, వికచపద్మశ్రేణి రోమాంచమై
యొదవన్, తుంగతరంగహస్తనటనోద్యోగంబు గావింపదే!"
–ఆంధ్రమహాభాగవతము

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ శతకము

మానోయ్ నోక్కినల్లీర్

అవ:- తిరువల్లవాళ్zదివ్యదేశమును మనసా సాక్షాత్కరించుకొని ఆ స్వామికి తనయవస్థ నన్యాపదేశముగా ఆళ్వారులు విన్నవించుకొనుచున్నారు.

***1. మానేయ్ నోక్కు నల్లీర్ వైకలుమ్ వినైయే న్మెలియ,**
వానార్ వణ్కముకు మ్మతుమల్లికై కమళుzమ్,
తేనార్ శోలైకళ్ శూళ్z తిరువల్లవాళుzఱైయుమ్,
కోనారై యడియే నడి కూడువ తెన్నుకొలో.

టీక:- మానేయ్= లేడిని బోలిన; నోక్కు= చూపులు గల; నల్లీర్= ఓసుందరులారా; వినైయేన్= పాపి నగునేను; వైకలుమ్= ప్రతిదినమును; మెలియ= బాధపడునట్లు; వాన్= (ఆకసము వరకు) పెరిగి; ఆర్= పూర్ణమై; వణ్= సుందరమైన; కముకుమ్= పోకచెట్లును; మతు= తేనె స్రవించుచున్న; మల్లికై= మల్లెపూవులతో; కమళుzమ్= పరిమళించునదియును; తేన్= తేనెతో; ఆర్= నిండిన; శోలైకళ్= తోటలతో; శూళ్z= చుట్టుకొన బడినదియు నగు; తిరువల్లవాళ్z= ఆను పేరుగల యూరిలో; ఉఱైయుమ్= నిత్యవాసము చేయు; కోనారై= ప్రభు వగు శ్రీహరియొక్క అడి= శ్రీపాదములను; అడియేన్= దాసుడనైన నేను; కూడువతు= పొందుట; ఎన్నుకొలో= ఎప్పుడో (గదా!)

వివ:- ఓసఖులారా! తిరువల్ల వాళ్zనగరము నందలి తోటలో నున్న పుష్పాదులమీదుగా వచ్చుచున్న గాలి పరిమళభరితమై వీచుచున్నది. శ్రియఃపతి నెడబాసియున్న నాకు ఆ పరిమళము మిక్కిలి అసహ్య మగు బాధను కలిగించుచున్నది. మన మెన్నటికి అ నగరమందలి శ్రియఃపతి యొక్క శ్రీపాదములను సేవించెదమో పలుకుడు.

2. ఎన్నుకొళ్ తోళిzమీర్కా ళెమ్మైనీర్ నలిన్దెన్ శేయ్తీరో,
పొన్తికళ్z పున్నై మకిళ్z పుతుమాతవి మితణవి,
తెన్నల్ మణ జ్గమళుzన్దిరువల్లవాళ్zనకరుళ్
నిన్ఱ పిరాన్, అడినీఱడియో జ్గొణ్డు శూడువతే.

టీక:- తోళిzమీర్కాళ్= ఓచెలులారా! నీర్= మీరు; ఎమ్మై= మమ్ములను; నలిన్దు= బాధించి; ఎన్యశెతీర్= ఏమి చేయుచున్నారు! పొన్= బంగారముపలె; తికళ్z= ప్రకాశించు కేసరములు గల; పున్నై= పొన్నపూవులు; మకిళ్z= పొగడపూవులు; పుతు= అపుడు వికసించిన; మాతవి= మాధవీపుష్పములు; (వీని) మీతు= మీదుగా; అణవి= (వానిని) తాకి; (వచ్చుచున్న) తెన్నల్= మలయ మారుతము; మణమ్ కమళుzమ్= మిక్కిలి పరిమళించుచున్న; తిరువల్లవాళ్= అను పేరు గల; నకరుళ్= నగరమున; నిన్ఱ= వేంచేసి యున్న; పిరాన్= స్వామియొక్క; అడినీఱు= శ్రీచరణ రేణువును; కొణ్డు= కొని (వచ్చి); శూడువతు= (శిరస్సున) ధరించుట; ఎన్నుకొల్= ఎప్పుడు?

వివ:- ఓచెలులారా! దుఃఖము శమించునట్లు నన్నోదార్చకపోగా నీవచ్చటికి పోవల దని నిషేధించి నన్ను మీరేల బాధింతురు? పొన్నపూవులు, ఫొగడపూవులు, మొల్ల పూవులు మొదలగువని నమృద్ధముగా వికసించి వానిమీదుగా ప్రవహించు మలయమారుతము వాని పరిమళమును తనతో తెచ్చుచుండగా మిగులనొప్పారుచుండు తిరువల్ల వాళ్zలో వేంచేసియున్న శ్రియః పతియొక్క స్పృహణీయ మగు శ్రీచరణరేణువును తెచ్చి నావిరహబాధ శమించునట్లు నామీద చల్లుడు.

విశే:- ఇట శ్రీవేంకటేశ్వరుని ఘంటావతారమై వేంకటాచార్యులని ప్రసిద్ధి గాంచిన వేదాంతదేశికుల యీశ్లోకరత్నము ప్రసంగోచితము.

శ్లో॥ "సంతః శ్రీరంగపృథ్వీశ చరణత్రాణశేఖరాః,
జయంతి భువనత్రాణపదపంకజరేణవః."

- పాదుకాసహస్రము

శ్రీరంగనాథుని పాదుకలు శిరసావహించి లోకత్రాణపారీణములగు రేణువులను తమ శ్రీచరణములందు దాల్చిన భాగవతోత్తముల శ్రీవైష్ణవశ్రీకి నిత్యశ్రీర్నిత్యమంగళమ్.

3. శూడుమలర్కుళzలీర్ తుయరాట్టియేనై మెలియ,
సాడున ల్వేతవొలి పరవై త్తిరైపోల్ ముళzజ్గ,
మాడుయర్ న్దోమ ప్పుకై కమళుzన్దణ్డిరువల్లవాళ్z
నీడురైకిన్ట పిరాన్ కళzల్ కాణ్గుజ్గొల్ నిచ్చలుమే.

టీక:– శూడు= ధరింపబడిన; మలర్=పూవులు కూడిన; కుళzలీర్= కొప్పులు గల చెలులారా! తుయరాట్టియేనై= పాపి నై ననన్ను; మెలియ= బాధించుటకై; పాడు= పాడుచున్న; నల్= శ్రేష్ఠ మగు; వేతమ్= సామవేదము యొక్క; ఒలి= ధ్వని; పరవై= సముద్ర తీరమందలి; తిరైపోల్= ఆలలవలె; ముళzజ్గ= ఘోషించగా; మాడు= సమీపమున; ఉయర్న్దు= పైకిలేచి; ఓమమ్+పుకై=హోమముయొక్క పొగ; కమళుమ్= పరిమళించు; తణ్= చల్లని; తిరువల్లవాళ్z= తిరువల్ల వాళ్zలో; నీడు+ఉఱైకిన్ట= నిత్యవాసము చేయుచున్న; పిరాన్= సర్వేశ్వరుని; కళzల్= శ్రీపాదములను; నిచ్చలుమ్= నిచ్చలు; (నిత్యము) కాణ్డుజ్గొల్= సేవింపనగునా?

వివ:– ఓసఖులారా! తిరువల్లవాళ్zలో నిత్యాగ్నిహోత్రపరాయణుల సామవేదధ్వనియు, హవిస్సుయొక్క సువాసనయు శ్రియఃపతి నెడబాసియున్న నన్ను మిక్కిలి పీడించుచున్నవి, కాన మనము శీఘ్రముగా వెళ్ళి తన్నగరాధినేత నీడుఱై కిన్టపిరాన్ స్వామియొక్క శ్రీపాదములను సదా సేవింతము రండు.

విశే:– శ్రియఃపతియే సర్వేశ్వరు డనుటను.

శ్లో॥ "హ్రీ శ్చ తే లక్ష్మీ శ్చ పత్న్యౌ."

శ్రీభూనీళలు నీపత్నులు– అను శ్రుతియు–

వేదములలో సామవేదము శ్రేష్ఠము అనుటను.

శ్లో॥ "వేదానాం సామవేదోఽహమ్"
అను గీతాసూ క్తియు ధ్రువపరచుచున్నది.

4. నిచ్చలుమ్ తోళిzమీర్కా ళెమ్మైనీర్ నలిన్దెన్ శెయ్తీరో,
పచ్చిలై నీళ్కముకు మ్బలవుమ్ తెఙ్గుమ్ వాళైzకళుమ్,
మచ్చణి మాడఙ్గళ్ మీతణవు న్దణ్డిరువల్లవాళ్z
నచ్చరవి నణైమేల్ నమ్బిరానతు నన్నలమే.

టీక :– కోళిzమీర్కాళ్= ఓచెలులారా! నీర్= మీరు; ఎమ్మై= మమ్ము; నలిన్దు= బాధించి; ఎన్శెయ్తీర్= ఏమి చేయుచున్నారు; నల్= విలక్షణ మగు; అవి= (నా) ఆత్మ; పశు= పచ్చని; ఇలై= ఆకులు గల; నీళ్= పొడ వగు; కముకుమ్= పోకచెట్లును; పలవుమ్= పనసచెట్లును; తెఙ్గుమ్= టెంకాయచెట్లును; వాళైzకళుమ్= అరటిచెట్లును; మచ్చు= పైమిద్దెలచే; అణి= ఆలఁకరిఁపబడిన; మాడఙ్గళ్= మేడలయొక్క; మీతు= పైన; ఆణవుమ్= కప్పుకొనియున్నట్టి; తణ్= చల్లని; తిరువల్లవాళ్z= ఆ నగరమునందలి; నచ్చు= (శత్రువులపై) విషము నుమియునట్టి; అరవు+అణై మేల్= శేషశయ్యమీదనున్న; నమ్బిరానతు= స్వామి వశమున నున్నది.

వివ :– చెలులారా! పోకచెట్లు, పనసచెట్లు, కొబ్బరిచెట్లు మొదలగునవి పై మేడలవరకు పెరిగియుండుటచే నంతట నీడ గలిగి చల్లనైన తిరువల్ల వాళ్zలోని యనంతశాయి యగు సర్వేశ్వరునిది నాయాత్మ. మీమాటలు నాచెవి కెక్కవు. నన్నేల వేధింతురు?

5. నన్నల త్తోళిzమిర్కాళ్ నల్లవన్దణర్ వేళ్వి ప్పుకై,
మైన్నలఙ్గొ ణ్డు యర్విణ్ మఱైక్కు న్దణ్డిరువల్లవాళ్z
కన్నల జ్గట్టితన్నై క్కనియై యిన్నముతన్దనై,
ఎన్నలఙ్గొళ్ శుదరై యెన్ఱుకొల్ కణ్గళ్ కాణ్బతువే,

టీక:– నల్+నలమ్= మంచి స్నేహము గల; తోళిమీర్కాళ్= చెలియలారా! నల్ల= అనన్యప్రయోజను లైన; అన్దణర్= వైదికులయొక్క; వేళ్వి= యాగమునుండి లేచిన; పుకై= పొగ; మై= కాటుకయొక్క; నలమ్కొణ్డు= నలుపు రంగుతో; ఉయర్= పైకిలేచి; విణ్= ఆకసమును; మఱైక్కుమ్= కప్పివేయుచున్న; తణ్= చల్లని; తిరువల్లవాళ్z= ఆనగరమున విజయంచేసినవాడును; కన్నల్= చెరుకురసముయొక్క; అమ్= పిప్పి లేని; కట్టితన్నై= గడ్డవంటివాడును; కనియై=పండువంటివాడును; ఇన్= భోగ్య మగు; అముతమ్తన్నై= అమృతమువంటివాడును; ఎన్= నా; నలమ్= సౌందర్యాదులను; కొళ్= అపహరించిన; శుడరై= తేజస్స్వరూపుడును ఆగు శ్రియః పతిని; కణ్గళ్= (నా) కన్నులు; కాణ్బతు= చూచుట; ఎన్ఱుకొలో= ఎప్పుడో (గదా)

వివ:– చెలులారా! శ్రీవైష్ణవులు భగవత్కైంకర్యరూపముగా చేయుచున్న యాగధూపము పై కెగసి ఆకసమంతయు కప్పిన తిరువల్ల వాళ్zలో ముగ్ధమధురముగా విరాజిల్లి యున్న స్వామని నే నెపుడు సేవింతునో గదా!

6. కాణ్బ తెఞ్ఞాన్ఱుకొలో వినైయేన్ కనివాయ్ మడవీర్,
పాణ్కురల్ వణ్డినొడు పశు న్దెన్ఱలు మాకి యెఙ్గుమ్,
శేణ్ శినైవి యోఙ్గు మర చ్చెళుzఙ్గానల్ తిరువల్లవాళ్z,
మాణ్గుఱళ్ కోలప్పిరాన్ మలర్ తామరై ప్పాతఙ్గళే.

టీక:– కని= దొండపండువంటి; వాయ్= అధరము గల; మడవీర్= ఇంతులారా! పాణ్= గానరూప మగు; కురల్= కంఠధ్వని గల; వణ్డినొడు= తుమ్మెదలతోగూడ; ఎఙ్గుమ్= అంతట; వశుమ్+తెన్ఱలుమ్+ఆకి= కొత్తమలయమారుతము గల; శేణ్= పెరిగియున్న; శినై= కొమ్మలు గలిగి; ఓఙ్గు= ఎత్తయిన; మరమ్= వృక్షములు గల; శెళzమ్= రమణీయ మగు; కానల్= (సముద్రతీర మందు) కాననములు గల; తిరువల్లవాళ్z= ఆనగరములోని; మాణ్= బ్రహ్మచారియై;

కుఱళ్= పొట్టియై; కోలమ్= సుందరరూపము గల; పిరాన్= స్వామియొక్క; మలర్= వికసించిన; తామరై= పద్మము వంటి; పాతఙ్గళ్= శ్రీపాదములను; వినైయేన్= పాపి నగు నేను; కాణ్బతు= సేవించుట; ఎఞ్ఞాన్నుకొలో= ఎప్పుడో (గదా!)

వివ:– ఓయిందువదనలారా! తుమ్మెదలు శ్రోత్రపేయముగా ఝంకరించుచు మలయమారుతము మెలమెల్లగా వీచుచున్న గొప్ప వృక్షములు గల ఉద్యానరాజిచే విరాజిల్లుచుండు తిరువళ్ళవాళ్ అను నగరమున వేంచేసియున్న స్వామివారి శ్రీపాదయుగము నేనెపుడు సేవింతునో!

7. పాతఙ్గళ్ మేలణి పూన్దొళz క్కూడుఙ్గొల్ పావైనల్లీర్,
ఓతనెడు న్దడత్తు ళ్ళుయర్ తామరై శెఙ్గళుzనీర్,
మాతర్క ళ్వాళ్zముకముమ్ కణ్డు మేన్దు న్దిరువల్లవాళ్z
నాతనిఞ్ఞాల ముణ్డ నమ్బిరాన్ఱన్నై నాడొఱుమే

టీక:– పావై నల్లీర్= నాయెడ స్నేహము గల చెలియలారా! ఓతమ్= సాగరము వలె; నెడుమ్= గొప్ప; తడత్తుళ్= తటాకములందు; ఉయర్= వృద్ధి సందియున్న; తామరై= తామరపూవులును; శెమ్కళుzనీర్= ఎఱ్ఱకలువలును; మాతర్కళ్= స్త్రీలయొక్క వాళ్z= అంద మగు; ముకముమ్= ముఖములతోను; కణ్ణుమ్= నేత్రములతోను; ఏన్దుమ్= ఒప్పియున్న; తిరువల్లవాళ్z= అచట వేంచేసియుండు; నాతన్= నాథుడును; ఇ+ఞాలమ్= ఈభూమిని; ఉణ్డ= మ్రింగిన; నమ్+పిరాన్తన్నై= మన కుపకారియు నగు స్వామిని; నాళ్+తొఱుమ్= ప్రతిదినమును; పాతఙ్గళ్మేల్= తిరువడికళుపై; పూ= పూవులను; అణి= ఉంచి; తొళz+కూడుఙ్గొల్= ఆశ్రయింపవచ్చునా?

వివ:– ఆ దివ్యదేశనివాసిను లగు నింతులయొక్క ముఖములవంటి పద్మసరోవరములతో నిండి కనువిందు గొల్పుచున్న తిరువల్లవాళ్z నగరిలో విరాజిల్లుచుండు స్వామివారి శ్రీపాదములను కుసుమరాజితో పూజించి యెప్పు డాశ్రయింతుమోగదా!

8. నాడొఱుమ్ వీడిన్ఱియే తొళz క్కూడుఙ్గొల్ నన్నుతలీర్,
ఆడుఱు తీఙ్కరుమ్బుమ్ విళై శెన్నెలు మాకి యెఙ్గుమ్,
మాడుఱు పూన్దడమ్ శేర్వయల్ శూళ్zతణ్ తిరువల్లవాళ్z,
నీడుఱై కిన్ఱపిరాన్ నిలన్దావియ నీళ్ కళzలే.

టీక:– నల్= మంచి; నుతలీర్= నుదురులు గల బాలలారా! ఎఙ్గుమ్= అంతట; ఆడు= గానుగ ఆడుటకు; ఉఱు= తగిన; తీ= తీయని; కరుమ్బుమ్= చెరుకు పంటయు; విళై= పండిన; శెన్నెలుమ్= ఎర్రధాన్యమును; ఆకి= కలిగి; మాడు= చుట్టుపట్టుల; ఉఱు= చేరిన; వయల్= పొలములతో; శూళ్z= చుట్టుకొనియున్న; తణ్= చల్లని; తిరువల్లవాళ్z= ఆ నగరిలో; నీడుఱై కిన్ఱపిరాన్= ఆపేరుగల స్వామియొక్క; నిలమ్= భూమిని; తావియ= కొలిచిన; నీళ్= పొడవైన; కళzల్= శ్రీపాదములను; నాడొఱుమ్= ప్రతిరోజును; వీడు+ఇన్ఱియే= తెంపు లేక; తొళz= కూడుఙ్గొల్= ఆశ్రయింప నవకాశము వచ్చునా?

వివ:– చెరకు తోపులతోను, ఎర్రధాన్యముతోను నిండి పంటపొలములు చెరువులు మొదలగు సర్వసస్యసంపన్నిలయ మగు తిరువల్లవాళ్zలో విరాజిల్లియుండు శ్రీమన్నారాయణుని శ్రీ చరణములను మనము నిత్యము శరణు జొచ్చి యుజ్జీవించుటకు కాల మెప్పు డనుకూలించును ? విచారించి తెల్పుడు.

9. కళzల్వళై పూరిప్ప యాఙ్కణ్డు కైతొళzక్కూడుఙ్గొలో,
కుళzలెన్న యాళు మెన్న క్కుళిర్ శోలై యుళ్తే నరున్ది
మళzలై వరివణ్డుక ళిశై పాడుమ్ తిరువల్లవాళ్z
శుళzలిల్మలి శక్కర ప్పెరుమానతు తొల్లరుళే.

టీక :– కుళిర్= చల్లని; శోలైయుళ్= తోటలలోని; తేన్= తేనెను; అరున్ది= త్రావి; మళzలై= ముగ్ధమై; వరి= అందమగు; వణ్డు= తుమ్మెదలు; కుళzల్+ఎన్న= వేణుగాన మను నట్లును; యాళ్z+వన్నవుమ్= వీణాధ్వని యన్నట్లును; ఇశై=

స్వరముతో; పాడుమ్= గానము చేయుచున్న; తిరువళ్ళవాళ్z= ఆ నగరమందలి; కుళzలిల్= భ్రమణముచే; మలి= ప్రకాశించు; శక్కరమ్= చక్రము గల; పెరుమానతు= సర్వేశ్వరుని; తొల్= అనాది యగు; అరుళ్= కృపచేత; కళzల్= (మునుపు) జారిపోయిన; వళై= కంకణములు; పూరిప్ప= (చేతులలో) పూర్తి యగునట్లు; యామ్= మనము; కణ్డు= సేవించి; కైతొళz= నమస్కరించుట; కూడుఙ్గొల్= సాధ్యమగునా ?

వివ:– సుమధుర మగు మధువు త్రావి శ్రుతిసుభగముగా ఝంకరించు చున్న తుమ్మెదలతో నిండిన తోటలు గలది ఆ నగరి. ఆచట వెంచేసియున్న సర్వేశ్వరుడు ఆనందముచే నాయొడలు పొంగిపోవునట్లు నన్నెపుడు కటాక్షించునో గదా!

10. తొల్లరుళ్ నల్విన్నైయాల్ శొలక్కూడుఙ్గొల్ తోళzమీర్ కాళ్.
తొల్లరుళ్ మణ్డుమ్ విణ్ణుమ్ తొళzనిన్ఱ తిరునకరమ్;
నల్లరు ళాయిరవర్ నలనేన్దుమ్ తిరువల్లవాళ్z
నల్లరుళ్ నమ్బెరుమాన్ నారాయణన్ నామఙ్గళే.

టీక:– తోళzమీర్కాళ్= ఓ ముగుదలారా; తొల్= సహజ మగు; అరుళ్= కృపను; మణ్డుమ్= భూలోకవాసుటను; విణ్ణుమ్= స్వర్లోక (పరమపద) వాసులును; తొళz= ఆశ్రయించునట్లు; నిన్ఱ= (స్వామి) వేంచేసియున్న; తిరు= దివ్యశ్రీగల; నకరమ్= నగరమును; నల్= శ్రేష్ఠ మగు; అరుళ్= దయ గల; ఆయిరవర్= వేయిమంది శ్రీవైష్ణవులు; నలన్= భగవద్గుణ సంపదను; ఏన్దుమ్= స్తుతించునట్టి; తిరువల్లవాళ్z= ఆ నగరమున నివసించు; నల్= మంచి; అరుళ్= కరుణకు నిధాన మగు; నమ్+పెరుమాన్= ప్రసిద్ధ డగు సర్వేశ్వరుడైన; నారాయణన్= శ్రీమన్నారాయణుని; నామఙ్గళ్= తిరునామములను; తొల్= తొలి; అరుళ్= (భగవంతుని) అనుగ్రహలబ్ధమగు; నల్= మంచి; వినై యాల్= సుకృతముచే; శొల+కూడుఙ్గొల్= కీర్తింవనవకాశము నాకు లభించునే !

వివ:- నిత్యసూరులతోపాటు భూదేవత లగు శ్రీ వైష్ణవులును గూడ వచ్చి యాశ్రయించి స్తుతించుచున్న ఆనగరమున వేంచేసియున్న కరుణావరుణాలయు డగు శ్రీమన్నారాయణస్వామివారి దివ్యనామములను వానికృప గలిగి నే నెప్పుడు కీర్తింప గందునో గదా!

***11. నామఙ్గ ళాయిర ముడై య నమ్బెరు మానడిమేల్.**
శేమఙ్గొళ్ తెన్కురుకూర్ చ్చడకోపన్ తెరిన్దురైత్త;
నామఙ్గళాయిరత్తు ళ్ళివైపత్తున్దిరువల్లవాళ్z;
శేమఙ్గొళ్ తెన్నకర్ మేల్ శెప్పువార్ శిఱన్దార్ పిఱన్దే.

టీక:- నామఙ్గళ్= తిరునామములు; ఆయిరమ్= వేయియు; ఉడైయ= కలిగియున్న; నమ్+పెరుమాన్= మన సర్వేశ్వరుని; అడి మేల్= శ్రీచరణ విషయముగా; శేమమ్కొళ్= క్షేమంకరత్వ బుద్ధిని స్వీకరించినట్టి; తెన్కురుకూర్= అంద మైన తిరునగరిలోని; శడకోవన్= నమ్మాళ్వారులు; ఉరైత్త= పలికిన; నా మఙ్గళ్= తిరునామ (దివ్య సంకీర్తన) ములవంటి; ఆయిరత్తుళ్= సహస్రగాథలలో; తిరువల్ల వాళ్= ఆపేర ప్రసిద్ధ మయిన; శేమమ్ కొళ్= ప్రాకారావృత మగు; తెన్నకర్ మేల్= సుందర దివ్యదేశ విషయ మైన; ఇవైపత్తుమ్= ఈ దశకమును; శెప్పువార్= చెప్పు (అనుసంధించు) వారు; పిఱన్దు= జన్మించి; శిఱన్దార్= ఉత్కృష్ట లగుదురు.

వివ:- సహస్రనామ ప్రతిపాద్యు డగు శ్రియఃపతి శ్రీచరణములనే యుపాయోపేయముగా నమ్మిన నమ్మాళ్వారులు తిరువల్లవాళ్z అను దివ్యదేశమును గురించి యనుగ్రహించిన యీ పదిపాశురముల ననుసంధించువారు తమ చికీర్షితార్థము లన్నియును బడయగలరు.

విశే:- శ్రీమన్నారాయణ నామమహిమను కులశేఖరాళ్వారు లిట్లు వాకొన్నారు.

శ్లో॥ "హేమర్త్యాః పరమం హితం శృణుత వో వక్ష్యామి సంక్షేపతః
సంసారార్ణవ మాపదూర్మి బహుళం సమ్యక్ప్రవిశ్యస్థితాః;,
నానాజ్ఞాన మపాస్య చేతసి నమో నారాయణాయే త్యముం
మంత్రం సప్రణవం ప్రణామసహితం ప్రావర్తయధ్వం ముహుః,
-(ముకుందమాల)

ఓ మర్త్యులారా! నశ్వరశరీరు లగు మీకందరకు పరమహితమును సంగ్రహించి పల్కుచున్నాను, చెవు లొగ్గి యాలకింపుడు. విపత్తరంగ సంకుల మగు సంసార సాగరమున మీరు కుత్తుకబంటిలోతున నున్నారు. ఇతరజ్ఞాన మంతయు పోనెట్టి శిరసున నంజలి యిడి "నమో నారాయణాయ" అను తిరుమంత్రమును ఓంకారముతో కలిపి మదిలో ననారతము స్మరింపుడు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

పిఱన్దవారుమ్ వళన్దవారుమ్

అవ:- భగవద్గుణానుసంధానరూప కైంకర్యమునకు గూడ శక్తిచాలని ఆళ్వారులు శక్తినిచ్చి యనుగ్రహింపుమని శ్రియఃపతిని ప్రార్థించుచున్నారు.

***1. పిఱన్దవాఱుమ్ వళర్న్దవాఱుమ్ పెరియ పారతమ్**
కై శెయ్‌తు, ఐవర్కు
త్తిఱఙ్గల్ కాట్టి యిట్టు చ్చెయ్‌తు పోవ మాయఙ్గళుమ్,
నిఱన్ద నూడుపు క్కెనతావియై నిన్ఱని న్ఱురుక్కి యుణ్గిన్ఱ, ఇ
చ్చిఱన్ద వాన్ శుడరే యున్నై యెన్ఱుకొల్ శేర్వతువే.

టీక:- పిఱన్ద+ఆఱుమ్; పుట్టిన విధమును; వళర్న్ద+ఆఱుమ్= పెరిగిన విధమును; పెరియ= గొప్ప; పారతమ్= భారత యుద్ధమున; కైశెయ్‌తు= (నేనలను) వ్యూహముగా నేర్పరచి; ఐవర్‌క్కు= పంచపాండవులకు; తిఱఙ్గళ్= ఉపాయములను; కాట్టి యిట్టు= నేర్పించి; శెయ్‌తు= (ఇట్లు) చేసి; పోన= (పరమపదము నకు) పోయిన; మాయఙ్గళుమ్= ఆశ్చర్య చేష్టలును; నిఱన్దన్= మర్మమైన; ఊడుపుక్కు= (నాహృదయము) లోన ప్రవేశించి; ఎనతావియై= నాయాత్మను; నిన్ఱు నిన్ఱు= విడువకుండ నుంచి; ఉరుక్కి= కరగించి; ఉణ్గిన్ఱ= నశింపజేయుచున్నవి; ఇ+ శిఱన్ద= ఇట్టి శ్లాఘ్య మైన; వాన్= అపరిచ్ఛిన్న మైన; శుడరే= తేజోమయ స్వరూపుడా; ఉనై= నిన్ను; శేర్వతు= చేరుట; ఎన్ఱుకొల్= ఎప్పుడో!

వివ:- స్వామీ! ఆశ్రితరక్షణార్థమై నీ వవతరించిన విధమును; తర్వాత బాల్యమున పూతనాశకటాసురాది దుష్టరాక్షససంహారము చేసి గొల్ల యిండ్లలో పాలువెన్నల నారగించిన నిధమును; ప్రౌఢుడవైన తర్వాత భారతయుద్ధమున భీష్మద్రోణకర్ణాదులు నశించుటకు పాండవుల కుపాయము నేర్పిన విధమును

చివరకు పరమపదమునకు చేరిన విధమును నన్ను మిక్కిలి బాధించుచున్నవి! ఈ వ్యసనము తీరునట్లు అప్రాకృత జ్యోతిస్స్వరూపుడ వగు నిన్నెప్పుడు చేరుకొందునో!

2. వతువై వార్తైయు ళేఱు పాయ్న్దతుమ్ మాయ మావినై వాయ్ పిళన్దతుమ్,
మతువై వార్ కుళzలార్ కురవై పిణైన్ద కుళzకుమ్, అతువిత
వుతు వెన్నలావనవల్ల వెన్నైయున్ శెయ్‌కై నైవిక్కుమ్
ముతువైయ ముతల్వా, ఉన్నై యెన్ఱు తలైప్పెయ్‌వనే.

టీక:- వతువై= వివాహముయొక్క; వార్తైయుళ్= ప్రసంగమున; ఏఱు= వృషభములను; పాయ్న్దతుమ్= చంపుటయు; మాయమ్= కృత్రిమము డగు మావినై= కేశియను గుఱ్ఱముయొక్క; వాయ్= నోటిని; పిళన్దతుమ్= చీల్చుటయును; మతువై= తేనెను; వార్= ప్రవహింపజేయుచున్న; కుళzలార్= కొప్పులు గల గోపికలయొక్క; కురవై= రాసక్రిడలో; పిణైన్ద= చేతులను చేర్చుకొన్న; కుళzకుమ్= సామర్థ్యమును; (వీనిలో) ఆతు= అది; ఇతు= ఇది; ఉతు= మధ్యస్థమయినది; ఎన్నలావన= అని చెప్పదగనవి ఆల్ల= లేకుండునట్లు; ఉన్‌శెయ్‌కై= నీచేష్టలన్నియు; ఎన్నై= నన్ను; నైవిక్కుమ్= బాధించును; వైయమ్= జగత్తుకు; ముతుముతల్వా= మొట్టమొదటి కారణభూతుడా; ఉన్నై= నిన్ను; ఎన్ఱు= ఎప్పుడు; తలై+పెయ్‌వన్= పొందెదను!

వివ:- నీళను పెండ్లియాడుటకై వృషభములను చంపుట, కేశిని సంహరించుట, గోపికలతో చేసిన రాసక్రీడ మొదలగు చేష్టితము లన్నియు నాకు క్లేశము కల్గించుచున్నవి. అవి తీరునట్లు ని న్నెప్పుడు కలిసికొందునో!

3. వెయ్యుమ్ పూఙ్గుళల్ వేయ్‌ములై యుణ్డ పిళ్ళైత్తేత్త ముమ్వేర్‌న్దోర్ శాడిఱ
చ్చెయ్యపాతమొన్ఱాల్ శెయ్‌త నిన్‌శిఱు చ్చేవకముమ్,
నెయ్యుణ్వార్తైయు ళన్నై కోల్ కొళ్ళనీయుమ్ తామరై క్కణ్గళ్‌నీర్ మల్‌కి
పైయవేనిలైయుమ్ వన్దెన్నెఞ్జై యురుక్కుఙ్గళే.

టీక:– పెయ్యుమ్= ఉంచబడిన; పూ= పూలచే నలంకరింపబడిన; కుళల్= కొప్పు గల; పేయ్= పిశాచి పూతనయొక్క; ములై= స్తన్యమును; ఉణ్డ= ఆరగించిన పిళ్ళై= బాల్యమందలి; తేత్తముమ్= తెలివియు; శెయ్య= ఎఱ్ఱని; పాతమ్+ఒన్ఱాల్= ఒక శ్రీపాదముచేతనే; ఓర్= ఒక; శాడు= శకటాసురుని; పేర్న్దు= ఎగిరిపడి; ఇఱ= చచ్చు నట్లు; శెయ్త= చేసిన; నిన్= నీ; శిఱు+శేవకముమ్= చిన్నతనమందలి శౌర్యమును; నెయ్= నేతిని; ఉణ్= (దొంగిలించి) ఆరగించినా డని; (గోపికలుపలికిన) వార్తైయుళ్= మాట వచ్చినపుడు అన్నై= తల్లి; (యశోత) కోల్= కోల; (నిన్ను కొట్టుటకు కొరడా) కొళ్ళ= తీసికొనగా; నీ= నీవు; ఉన్= నీ; తామరై+కణ్కళ్= పద్మనేత్రములలో; నీర్= నీరు; మల్క= కారునట్లు; పైయ= భయముతో నిలచిన; నిలై యుమ్= ఉనికియు; వన్దు= వచ్చి; ఎన్నెఞ్జై= నామనస్సును; ఉరుక్కుఞ్గళ్= కరగించుచున్నవి.

వివ:– స్వామీ! నీవు పూతనాశకటాసురాదిశత్రువులను చిన్నతనమున చంపిన శౌర్యసామర్థ్యములను కృష్ణుడు తమయిఁట దూరి వెన్న దొంగిలించినా డని గోపికలు చెప్పగా రోషముతో యశోదాదేవి నిన్ను కొట్టుటకు చిన్నకర్రతో రాగా నీవేడ్చుచు నొక మూల దాగియున్న విధము నన్ను ద్రవీభూతహృదయుని గావించుచున్నది.

విశే:– కృష్ణుని దుందుడుకు చేష్టలను వర్ణించు నీపద్యము సందర్భోచితము, ఇవి సత్యభామ శ్రీకృష్ణునితో ప్రణయరోషావిష్టయై యన్న మాటలు.

ఉ. గట్టివచేతలుం బసలు కల్లదనంబులు నీవు పుట్టఁగాఁ
బుట్టిన; వెందులేని వలుపోకలమాయలు నీకు వెన్నతోఁ
బెట్టినవౌ టెఱింగియును బేలతనంబున నిన్ను నమ్మి నా
గుట్టను తేజము న్మిగులఁ గోల్పడిపోతి నిఁకేమి సేయుదున్?

–పారిజాతాపహరణము

4. కళ్ళవేడత్తై క్కొణ్డుపోయ్ ప్పుఱమ్బుక్కవాఱు ఙ్గలన్ద శురరై
ఉళ్ళమ్బేత ఞ్జెయ్‌ది ట్టుయిరుణ్డ వుపాఙ్గళుమ్,
వెళ్ళ నీర్చడై యానుమ్ నిన్నిడై వేఱలామై విళఙ్గనిన్ఱతుమ్
ఉళ్ళ ముళ్‌కుడై న్దెన్నుయిరై యురుక్కి యుణ్ణుమే.

టీక:– కళ్ళమ్+వేడత్తై= కపటవేషమును; కొణ్డుపోయ్= ధరించిపోయి; పురమ్= త్రిపురములను; పుక్క+ఆఱుమ్= ప్రవేశించిన విధమును; ఉళ్ళమ్= ఉల్లమున; పేతమ్= భేదముమ; శెయ్‌తు+ఇట్టు= చేసి; (కల్గించి) ఉయిర్+ఉణ్డ= (వారి) ప్రాణములు తీసిన;ఉపాయఙ్గళుమ్= ఉపాయములును; వెళ్ళమ్+నీర్+శడైయానుమ్= గంగాజలము జటాజూటమున గల రుద్రుడును; నిన్నిడై= నీయందు; వేఱలామై= వేరుగాకుండ నుండి; విళఙ్గనిన్ఱతుమ్= ప్రకాశించుచున్నదియు; ఉళ్ళమ్= (నా) మదిలో; కుడైన్దు= ప్రవేశించి; ఎన్+ఉయిరై= నాయాత్మను; ఉరుక్కి= కరగించి; ఉణ్ణుమ్= నశింపజేయును.

వివ:– వేదవిరుద్ధబుద్ధవేషముతో నీవు త్రిపురములు ప్రవేశించి యచటి వైదిక బ్రాహ్మణులకు నాస్తికమత ముపదేశించి ఉభయభ్రష్టులను చేసి వారిని చంపించిన విధానమును, గంగాధరు డగు రుద్రున కంతర్యామివై యుండి వానిని రక్షించిన విధమును తలచినపుడు నాయాత్మ కరగి పోవుచున్నది.

5. ఉణ్ణ వానవర్‌కోను క్కాయ రొరుప్పడుత్త వడిశి లుణ్డతుమ్,
వణ్ణమాల్ వరైయై యెడుత్తు మళైzకాత్తతుమ్,
మణ్ణై మున్బడై త్తుణ్డు మిళ్zన్దు కడ న్దిడన్దు మణన్ద మాయఙ్గళ్,
ఎణ్ణ న్దోఱు మెన్నెఞ్జెరివాయ్ మెళుz కొక్కుమ్ నిన్దే

టీక :– వానవర్‌క్కు= దేవేంద్రునికి; ఉణ్ణ= భుజించుటకై; ఆయర్= గోపకులు; ఒరుప్పడుత్తు= క్రుమ్మరించినన అడిశిల్= అన్నమును; ఉణ్డతుమ్= ఆరగించుటయును; వణ్ణమ్= వివిధవర్ణములు గల; మాల్= గొప్ప; వరైయై= గోవర్ధనగిరిని; ఉడుత్తు=

ఎత్తి; మళైz= వర్షమును; కాత్తతుమ్= అడ్డగించుటయును; మున్= మునుపు; మణ్ణై= భూమిని; పడైత్తు= సృష్టించి; ఉణ్డు= మ్రింగి; ఉమిళ్zన్దు= బయలుపరచి; కడన్దు= కొలిచి; ఇడన్దు= విడదీసి మణన్ద= (భూదేవితో) సంశ్లేషించిన; మాయజ్గళుమ్= ఆశ్చర్యచేష్టలును; (ఇవన్నియు) నిన్ఱు= ఉండి ఎణ్ణుమ్+తోఱుమ్= తలచినప్పుడెల్ల; ఎన్ నెఞ్జు= నామనస్సు; ఎరివాయ్= నిప్పులో బడిన; మెళుకుక్కు= మైనముతో; ఒక్కుమ్= సమాన మగును.

వివ:– నెలకు మూడు వానలు గురిపించి సర్వసస్యసమృద్ధి కల్గింపవలెనని గోపకులు ఇంద్రయాగము చేయనుండిరి; అపుడు ఈ పూజవ్యర్థముగ దేవేంద్రున కేల చేయుట, గోగోపకులను రక్షించు ఈ గోవర్ధన గిరికే చేయు డని గోపవృద్ధుల కుపదేశించినావు నీవు, యాగద్రవ్యము లన్నియు గోవర్ధనగిరికే నివేదింపజేసి తదంతర్యామివై వానిని నీవే ఆరగించినావు గదా ! అందుకు క్రుద్ధుడైన దేవేంద్రుడు తనకు బలియాయ నయున కోపగించి యఖండశిలావర్షము కురియింప గొడగువలె గోవర్ధనగిరి నెత్తి గోగోపకులను రక్షించిన నీదివ్యచేష్టితములను తలచి నామనస్సు కరగుచున్నది.

6. నిన్ఱవాఱు మిరున్దవాఱుమ్ కిడన్దవాఱుమ్ నినై ప్పరియన,
ఒన్ఱలా వురువా యరువాయ నిన్ మాయజ్గళ్;
నిన్ఱు నిన్ఱు నినైకిన్ఱే నున్నై యెజ్గనమ్ నినై కిఱ్పన్ పావియే
ఱ్కొన్ఱు నజ్గురై యాయ్ ఉలకముణ్డ వొణ్ శుడరే

టీక:– నిన్ఱ+ఆఱుమ్= (నీవు) నిలచిన విధమును; ఇరున్ద+ఆఱుమ్= కూర్చున్న విధమును; కిడన్ద+ ఆఱుమ్= పవ్వళించిన విధమును; నినైప్పరియన= తలంప నశక్యములు; ఒన్ఱు+అలా ఒకటికాని; (అనేకములగు) ఉరువాయ్= ప్రకారములు గలవియు; ఆరుఆయ= నేత్రగోచరములు కానివియు; అగు; నిన్+మాయజ్గళ్= నీ ఆశ్చర్యచేష్టితములను; నిన్ఱునిన్ఱు= కష్టపడి; నినైకిన్ఱేన్= ధ్యానించుచున్నాను; ఉన్నై= నిన్ను; ఎజ్గనమ్= ఎట్లు; నినైకిఱ్పన్= ధ్యానింతును; ఉలకమ్= లోకములను; ఉణ్డ= ఆరగించిన; ఒణ్ శుడరే= అత్యు జ్జ్వలుడవగు స్వామీ; పావియేఱ్కు= పాపి నగు నాకు; ఒరునన్గు= ఒక మంచి యుపాయమును; ఉరైయాయ్= చెప్పుమా!

వివ:– ఓ కృష్ణా! యశోద యింట నున్నంతసేపు మెదలక పవళించి యుండి ఆమె యెటకైన వెళ్ళినపుడు లేచి అల్లరిచేయుచుండు వాడవు, అమె సవ్వడి వినునపుడు మరల మెదలకుండ నుండువాడవు. ఇట్టి నీపనులు తలచినకొలది యచ్చెరువు కల్గించుచున్నవి. బుద్ధి కగోచరములై యనంతము లగు నీచేష్టలను నేను తెలిసికొను జ్ఞానము నాకిమ్ము స్వామీ!

7. ఒణ్ శుడరో డిరుళుమాయ్ నిన్ఱవాఱుమున్మై యో
డిన్మైయాయ్వన్దు, ఎన్
కణ్గొళా వకై నీకరన్దెన్నై చ్చెయ్కిన్ఱన,
ఎణ్గొళ్ శిన్దైయుళ్ నైకిన్ఱే నెన్కరియ మాణిక్కమే, ఎన్కణ్గట్కు
త్తిణ్గొళ్ళ వొరునా ళరుళా యున్ తిరువురువే.

టీక:– ఉణ్మై+ఓడు= (ఆశ్రితులకు) యథార్థ మైనవాడవై; ఒణ్ శుడరోడు= సుందరతేజస్సుతో; నిన్ఱవాఱుమ్= (ప్రకాశించుచు) ఉన్న విధమును; ఇన్మైయాయ్= (అనాశ్రితులకు) లేనివాడవై; ఇరుళుమ్+ఆయ్= చీకటివలె; (ప్రకాశించని వాడవై) నిన్ఱవాఱుమ్= నిలచిన విధమును; వన్దు= (నాయెదలోనికి) వచ్చి; ఎన్= నా; కణ్= కన్నులకు; కొళావకై= తెలియకుండునట్లు; కరన్దు= మరగియుండి; నీ= నీవు; ఎన్నై= నన్ను; శెయ్కిన్ఱన= చేయుచున్నవానిని; ఎణ్ కొళ్= ధ్యానించుచున్న; శిన్దైయుళ్= మనస్సులో; నైకిన్ఱేన్= ద్రవించుచున్నాను; ఎన్= నా; కరియమాణిక్కమే= నీలరత్నకాంతితో నొప్పారుచున్న స్వామీ; ఎన్ కణ్గట్కు= నా నేత్రములకు; ఉన్తిరు+ ఉరువు= నీదివ్యదేహము; తిణ్కొళ్ళ= చక్కగా కనపడునట్లు; ఒరు నాళ్= ఒక దినము; అరుళాయ్= అనుగ్రహింపుమా!

8. తిరువురువు కిడన్దవాఱుమ్ కొప్పూళ్చెzన్దామరై మేల్ తిశైముకన్.
కరువుళ్ వీ త్తిరున్దు పడై త్తిట్ట కరుమఙ్గళుమ్,
పొరువి లున్తనినాయక మవై కేట్కున్దోఱు మెన్నెఞ్జమ్నిన్ఱు నెక్కు,
అరువి శోరుక్కణ్ణీ రెన్శెయ్ కేనడియేనే.

టీక:– తిరు= ఆందమగు; ఉరువు= తిరుమేనితో; కిడన్దవాఱుమ్= (సాగరమున) శయనించిన విధమును; కొప్పూళ్z= నాభియందలి; శెమ్+తామరై మేల్= ఎర్రతామరపూవుమీద నున్న; తిశైము కన్= బ్రహ్మయను; కరువుళ్= స్థానమున; వీత్తిరున్దు= వేంచేసియుండి; పడైత్తిట్ట= సృజించిన; కరుమఙ్గళుమ్= కర్మములును; పొరువు+ఇల్= ఒప్పు లేని; ఉన్= నీ; తని; నాయకమ్= ఏకాధి పత్యమును తెలుపు; అవై= ఆవ్యాపారములను; కేట్కుమ్తోఱుమ్= వినునపు డెల్ల; ఎన్+నెఞ్జమ్= నామనస్సు; నిన్ఱు= ఉండి; నెక్కు= శిథిలమై; కణ్+నీర్= కన్నీరు; ఆరువి= ప్రవాహిమువలె; శోరుమ్= కారుచున్నది. అడియేన్= దాసుడ నగు నేను; ఎన్శెయ్కేన్= ఏమి చేసెదను!

వివ:– ఓశ్రియఃపతీ! నీవు ప్రళయకాలమున మహాసముద్రమున శయ నించియు బ్రహ్మ కంతర్యామివై యీ జగత్తును సృష్టించియు చేసిన వ్యాపారములకు నామనస్సు మిగుల ద్రవించుచున్నది.

9. అడియై మూన్ఱైయిరన్ద వాఱు మఙ్గేనిన్ఱాళ్z
కడలుమ్ మణ్ణుమ్ విణ్ణుమ్,
ముడియ వీరడియాల్ ముడిత్తుక్కొణ్డ ముక్కియముమ్,
నొడియ మాఱవై కేట్కున్దోఱు మెన్నెఞ్జమ్ నిన్ఱనక్కే కరైన్దుకుమ్,
కొడియ వల్వినైయే నున్నై యెన్ఱుకొల్ కూడువతే॥

టీక:– అడియైమూన్ఱు= మూడడుగులను; ఇఱన్దవాఱుమ్= యాచించిన విధమును; అఙ్గే నిన్ను= అచ్చటఉండి, ఆళ్zకడలుమ్= అగాథ సముద్రమును,

మణ్ణుమ్= భూమియును; విణ్ణుమ్= ఆకాశమును; ఈర్+అడియాల్= రెండడుగులతో; ముడియ= అణగిపోవునట్లు; ముడిత్తుక్కొణ్డ= నెరవేర్చుకొన్న; ముక్కియముమ్= మహిమయును; ఆవై= వానిని; నొడియుమ్+ఆఱు= నుడువు (పల్కు) పద్ధతియు; కేట్కుమ్+తోఱుం వినునపు డెల్ల; ఎన్నెఞ్జమ్= నా మనస్సు; నిన్ఱనక్కే= నీవిషయముననే; కరైన్దు= కరగి; ఉకుం= శిథిలమగుచున్నది; వల్కొడియ= మిగుల క్రూర మగు; వినై యేన్= పాపముగల నేను; ఉన్నై= నిన్ను; కూడువతు= పొందుట; ఎన్ఱు కొల్= ఎప్పుడో (గదా)

వివ:– స్వామీ; నీవు వామనుడవై యవతరించి మహాబలివద్దకేగి మూడడుగుల భూమి యాచించి రెండడుగులచే సర్వలోకములను కొలిచి గ్రహించిన నీమహిమ వినునపుడు నామన మాశ్చర్యానందములలో మునుకలు వేయుచున్నది. ఇట్టి యతిమానుషచేష్టితములతో నొప్పారు మహిమ గల నిన్ను నేనెపుడు పొందగలను!

10. కూడినీరై క్కడైన్దవాఱు మముత న్దేవరుణ్డ, అశురరై
వీడుమ్ వణ్ణఙ్గళ్ శెయ్తు పోన విత్తకముం
ఊడు పుక్కెన తావియై యురుక్కి యుణ్డిడుకిణ్ఱ, నిన్ఱనై
నాడుమ్ వణ్ణమ్ శొల్లాయ్ నచ్చునాకణైయానే.

టీక:– కూడి= (దేవ దాసవులను) కూడి; నీరై= సముద్రమును; కడైన్దవాఱుమ్= చిలికిన విధమును; తేవర్= దేవతలు; అముతమ్= అమృతమును; ఉణ్డ= భుజించునట్లు; అశురరై= అసురులను; వీడుమ్= విడిపించిన; వణ్ణఙ్గళ్= ప్రకారములను; శెయ్తుపోన= చేసిన; మాయఙ్గళుమ్= ఆశ్చర్యచేష్టలును; ఊడు= లోన; పుక్కు= చొచ్చి; ఎనతు+ఆవియై= నాయాత్మను; ఉరుక్కి= కరగించి; ఉణ్డిడు కిన్ఱ= చంపుచున్నవి; నచ్చు= విషముమియు; నాకు= నాగము (శేషుడు); అణైయానే= ప్రక్కగా గల స్వామీ; నిన్తన్నై= నిన్ను; నాడుమ్వణ్ణమ్= పొందు విధానమును; శొల్లాయ్= (నాకు) చెప్పుమా!

వివ:– క్షీరసాగరమును మథించి యమృతము తీసి దేవతల కీయబోగా ఆసురులు దానిని తమకును పంచిపెట్టు మని కోరినారు, అప్పుడు మోహినియను స్త్రీయవతారమెత్తి యా యసురసమూహమును వంచించిన నీదివ్యచేష్టలు తలచి నామనస్సు కరగిపోవుచున్నది. నేను నిన్ను పొందునుపాయము నీవే చెప్పుము.

11. నాకణైమిశై నమ్బిరాన్ శరణే శరణ్నమ క్కెన్ఱు నాడొఱుమ్
ఏకశిన్దైమనాయ్ క్కుమకూర్ చ్చడకోపన్ మాఱన్;
ఆక నూత్తవన్దాతి యాయిరత్తుళ్ళివైయు మోర్ పత్తుమ్ వల్లార్,
మాక వైకున్దత్తు మకిళ్వేzయ్తువర్ వైకలుమే.

టీక:– నాక+అణై= శేషశయ్యపై; మిశై= పవ్వళించిన; నమ్+పిరాన్= మనస్వామియొక్క; శరణే= శ్రీచరణమే; నమక్కు= మనకు శరణ్= శరణము; ఎన్ఱు= అని; నాళ్+తొఱుమ్= ప్రతి దినమును; ఏకమ్+న్దైయన్+అయ్= తదేక చింతన గలిగి; కురుకూర్= తిరునగరికి స్వామియగు; మాఱన్= మారనను వంశనామము గల; శడకోపన్= శఠకోపమహాముని; ఆక= తాముజ్జీవించునట్లు; నూత్త= అనుగ్రహించిన; అన్దాతి= అంతాదిరూప మగు; ఆయిరత్తుళ్= సహస్రమున; ఓర్= సాటి లేని; ఇవై పత్తుమ్= ఈ గాథాదశకమును; వల్లార్= అధ్యయనము చేయగలవారు; మాకమ్= పరమాకాశమను; వైకున్దత్తు= శ్రీవైకుంఠమున; వైకలుమ్= సదా; మకిళ్వ= ఆనందమును; ఎయ్తుపర్= పొందుదురు.

వివ:– అనంతశాయి యగు శ్రియఃపతియొక్క శ్రీచరణ యుగళియే మనకు శరణ్య మని నమ్మి నమ్మాళ్వారు లనుగ్రహించిన యీ పది పాశురముల నధ్యయనము చేయువారు శ్రీవైకుంఠము చేరి బ్రహ్మానంద సబ్రహ్మచారు లగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

గమనిక :– 'ఆళ్వారు' అను పదమున 'ళ' ఉచ్చారణకై యిందు 'ళzవా డినాము.'ఽ'ను 'హ'గా ఉచ్చరింతురు. 'త'ను 'ద'గను 'క'ను 'హ'గను సందర్భానుసారము పలుకవలెను. నక్షత్ర చిహ్నితములను రెండేసిమార్లు పఠించవలెను.